


# కలవారి కోడలు

- గోగినేని మణి





# కలవారి కోడలు

- గోగినేని మణి

**కొత్త సీరియల్ ప్రారంభం**

**శ్రీనిలయం ముందు కారు ఆగింది.**

**మేం కారు దిగగానే ఆత్మీయుల స్పర్శలా హాయనిపించే ప్రాతఃకాలపు పిల్లగాలి పూల పరిమళాలను వెదజల్లుతూ పరామర్శ చేసింది.**

**సరిగ్గా అప్పుడే ఎక్కడినుండో ఓ కోయిల "కూ..." అంటూ రాగం తీసింది మాకు స్వాగతం చెబుతున్నట్లుగా.**

**ఆ ప్రశాంత ప్రభాత సమయంలో కోయిల తీయని పలకరింపుకూ, చల్లగాలి అలరింపుకూ మనసు పులకించింది. ప్రకృతి కూడా మమ్మల్ని మౌనంగా, మధురంగా ఆశీర్వదిస్తున్న అనుభూతి కలిగింది!**

**ఒక క్షణం కళ్ళెత్తి పరిశీలనగా చూశాను.**

**శ్రీనిలయం...**

**ఇంకా పూర్తిగా కరిగిపోని తెలిమంచు తెరల మధ్య మేలి ముసుగు ధరించిన మహారాజ్ఞిలా మనోజ్ఞంగా ఉంది! అందంగా, అట్టహాసంగా ఉన్న ఆ భవనం నిజంగా 'శ్రీ'కి నిలయమే సుమా అన్నట్లుగానూ ఉంది! ఆ ఆవరణంతా శోభాయమానమూ, పరిమళభరితమూ కావిస్తున్న రంగు రంగుల క్రోటన్సు, రకరకాల పూల మొక్కలూ మాకు ఆహ్వానం పలుకుతున్నట్టుగా చిరుగాలి అలలకు అందంగా తలలూపుతున్నాయి!**

నేటి నుండీ జీవితం కొత్త మలుపు తిరిగి కొత్త పరిసరాలలో, కొత్త వ్యక్తుల మధ్య కొనసాగబోతోంది!

ఒక క్షణం ఏదో తెలియని సంకోచంతో మనసు రెపరెలాడింది.

బెరుకుగా నిలబడిపోయిన నా వేపు విష్ణు చిరునవ్వుతో చూసి నా అరచేతిని పట్టుకుని మెల్లగా నొక్కారు. ఆ స్నేహపూర్వక స్పర్శ నుంచి... చూపు నుండి నాకేదో ఉత్సాహం అంది వచ్చినట్లయింది! నా సంకోచం చెల్లా చెదరైపోయింది!

నేను కోరుకున్న, నన్నే కావాలనుకున్న వ్యక్తితోనే జీవితాన్ని పంచుకోగలుగుతున్న అదృష్టవంతురాలిని! విష్ణు సహచర్యంలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆనందంగా ఉండగలననే నమ్మకం నాకుంది!

ఆ క్షణం శ్రీనిలయం చేతులు చాపి ఆదరంగా ఆహ్వానిస్తున్న ఆత్మబంధువులా కనిపించింది!

అవును..ఈ శ్రీనిలయం నా ఆశల నందనోద్యానం!

నా సుందర స్వప్నాలను నిజం చేసే మధుర బృందావనం!

నలుగురున్న ఇల్లు నవ్వులతో నందనవనాన్నే మరిపిస్తుందని నా అభిప్రాయం. అందుకే ఎక్కువ మంది ఉన్న ఇంటికి కోడలుగా వెళ్ళాలనేది నా కోరిక! ఆ కోరికకు పునాది తోడబుట్టినవాళ్ళు లేకుండా నేను ఒంటరిగా పెరగటమే అయివుంటుంది.

నన్ను మనసారా ఇష్టపడుతున్నట్లుగా తెలిసిన వ్యక్తినే పెళ్ళి చేసుకోవాలనేది నా మరో కోరిక. పెద్దల నిర్ణయించే పెళ్ళిలో పిల్లల ఇష్టానికే కాకుండా కట్నకానుకలు, కుటుంబ సాంప్రదాయాలు లాంటి విషయాలెన్నింటికో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. ఒక్కోసారి మిగతా విషయాలన్నీ నచ్చితే, పిల్లల ఇష్టాన్ని పక్కన పెట్టేసి పెళ్ళి నిర్ణయించేస్తుంటారు కూడా! పిల్లలే ప్రేమించి పెళ్ళిచేసుకుంటే, వాళ్ళ మొదటి ప్రాధాన్యతా, చివరదీ కూడా ప్రేమదే అవుతుంది. వాళ్ళ ఇల్లు మరో బృందావనమే అనిపిస్తుంది!

నా రెండు కోరికలూ తీరాయి. కాబట్టి ఈ శ్రీనిలయం నాకు నందనవనమూ, బృందావనమూ!

విష్ణుననుసరించి ఉత్సాహంగా రెండడుగులు వేయగానే "పెదబాబూ... ఆగండాగండీ..." అంటూ దండలతో పరుగున వచ్చినామెను చూడగానే ఆ ఇంట్లో పని చేసే ముత్యాలని పోల్చుకున్నాను. అంతా 'పిచ్చమ్మ' అని పిలుస్తారట. ఆ ఇంట్లో వాళ్ళెవర్నీ ఇంతకు మునుపు నేను చూడకపోయినా గానీ విష్ణు ద్వారా విన్నందువల్ల అందరూ నాకు తెలిసిన వ్యక్తులే అనిపిస్తోంది!


ముత్యాలు సన్నగా, పొట్టిగా ఉంది. చీరె కట్టుకుని పైన మళ్ళీ షర్టు వేసుకుంది. రెండు జడలు! బాగా బిగించి అల్లి చివర పూలు దారంతో పువ్వులాగా ముడివేసినందువల్లనే అనుకుంటా అవి రెండూ తలకి రెండు పక్కలా నిలబడిపోయినట్లుగా తమాషాగా ఉన్నాయి. చేతికి తాటాకం రిస్టువాచీ! మొహంలో వయసు వచ్చినా వదిలిపోని పసితనం! అదేనేమో పిచ్చి అంటే...!

ఏవో చిన్న చిన్న పూలుగుత్తుల్నీ, ఆకుల్నీ కలిపి తనే సొంతంగా కట్టింది కాబోలు, ఆ దండల్ని చూపిస్తూ "పెదబాబూ...మీ పెళ్ళి సూడలేదుగా...వీటినేసుకుంటే మేవూ సూసినట్లే అవుద్దిగా..." అంటూ నసిగింది.

"దండలు మా బాగా కట్టావుగానీ దారికడ్డం నెగు..." వెనక నుండి డ్రైవరు కసిరాడు.

"ఎలా కడితేనేంరా...వాసన చూడు...ఎలా గుమాయించేత్తన్నాయో..." తనూ కసరినట్లు జవాబుచెప్పి, విష్ణు వేపు అభ్యర్థనగా చూస్తూ "పెదబాబూ..." అంది.

విష్ణు ఆ దండల్ని అందుకుని విడదీయబోతే ఒక చోట చిక్కుముడి పడి విడివడలేదు ఇక ఒకటి అలాగే నా మెడలో వేసి, దానికే వేళ్ళాడుతున్న రెండో దండని



నా చేతుల్లో పెట్టారు. దానిని నేను విష్ణు మెడలో వేయగానే ''బలే...బలే..'' అంటూ చప్పట్లు కొడుతూ చిన్నపిల్లలా గెంతింది! తనే మా పెళ్ళి జరిపించిన పెద్దలా ఠీవిగా మా ముందు నడుస్తూ ''రండి...'' అంది.

మేం వేసుకున్న దండలకు కూడా విడివడని ముడి పడిపోవడం నాకు గమ్మత్తుగా అనిపించింది! ఆ దండల నుండి ఏదో మత్తైన వాసనలు! దండలు ఎలా ఉంటేనేం, వాసన ముఖ్యమంటూ..ఆకారం కంటికి అంతరంగానికే విలువ ఇవ్వాలనే విషయాన్ని తెలిసో తెలియకోగానీ ఎంత చక్కగా చెప్పిందీ..!


మనిషి పిచ్చిదేనేమో...మనసు మాత్రం మంచి ముత్యమే!

విష్ణు కూడా ఆమె మాటల్ని కొట్టిపారెయ్యకుండా ఆదరంగా మన్నించటమూ నాకు నచ్చింది!

మెడలో నుండి తీసిన దండల్ని చేతిలో పట్టుకుని గుమ్మం దగ్గరకు రాగానే ఆవతల వేపు నిలబడిన అమ్మాయి మాకు హారతి ఇచ్చి ''పేర్లు చెప్పందే లోప లకురానివ్వం...గా...'' అంది చిరునవ్వుతో చూస్తూ.

విష్ణు పిన్ని కూతరు నీరజ అయి ఉంటుందని అనుకు న్నాను. చామన చాయ రంగుతో చక్కని ముఖకవళిక లతో అందంగా, కళగా ఉంది! పక్కనున్న అయిదారు గురు ఆడవాళ్ళు కూడా ''అవును...పేర్లు చెప్పాలి...'' అన్నారు మావేపు నవ్వు మొహాలతో చూస్తూ.

''పేర్లు చెప్పాలి. అంతేగా! నీరజ, వైదేహి, రుక్మిణమ్మగారు, రామాయమ్మ



గారు...'' అంటూ విష్ణు అక్కడున్న వాళ్ళ పేర్లే కాబోలు చెబుతూంటే, అంతా ఫక్కున నవ్వేసారు. ''చమత్కారం చాల్లే...మా పేర్లు కాదు...మీవి...'' అని ఎవరో అంటున్న మాటలు పూర్తి కానే లేదు...

''పరిహాసాలు చాలు గానీ వాళ్ళను లోపలకు రానివ్వండి...'' పదునైన బాణాల్లా దూసుకు వచ్చిన ఆ మాటలకు అంతా ఉలిక్కిపడి తలలు తిప్పి వెనక్కి చూశారు.

హాలులో నుండి మేడ పైకి వెళ్ళే మెట్ల మధ్యలో నిలబడి ఉన్న ఆమె అత్తయ్య అని గ్రహించాను. విష్ణుకు తల్లి పోలికలే ఎక్కువన్నమాట. జానెడు అంచు ఉన్న జరీ చీరెలో చాలా అందంగా, హుందాగా ఉన్న అత్తయ్య వేపు ఒక క్షణం కళ్ళార్పకుండా చూశాను. అత్తయ్య కళ్ళల్లో ఏదో ప్రత్యేకత ఉంది! కరుణకు పుట్టినిళ్ళా అనిపించేట్లుగా ఉన్నాయి! మాటల్లో... ఎందుకంత కాఠిన్యం...!

ఒకే ఒక సెకను సేపు నన్ను నిశితంగా చూసీ చూడనట్లుగా చూసి వెంటనే పైకి వెళ్ళిపోయారు! ఆ చూపుల్లో ఇష్టమూ లేదు... అయిష్టమూ లేదు. ఏదో నిర్లిప్తత! అక్కడున్న వాళ్ళ అందరి వదనాలపై క్షణం క్రితం విరిసిన నవ్వుల పువ్వులు వాడిపోయాయి! తప్పు చేసి పట్టుబడ్డవాళ్ళలా అందరూ తలలు వంచుకుని మెల్లగా వెళ్ళిపోయారు.

విష్ణు పెళ్ళి సాంప్రదాయంగా, అత్యంత వైభవంగా జరగాలనే కోరిక అత్తయ్యకు ఉందని నాకూ తెలుసు. తన కోరికకు విరుద్ధంగా విష్ణు రిజిష్టర్ మ్యారేజి చేసుకున్నందుకే కోపం వచ్చిందా...? తండ్రి అనారోగ్యంతో మంచం పట్టి ఉన్న పరిస్థితులలో విష్ణు నిర్ణయం సమంజసమైనదేగా! రిజిష్టర్ మ్యారేజీ చేసుకుని వచ్చిన వాళ్ళకు పేర్లు చెప్పటంలాంటి సాంప్రదాయకమైన ముచ్చట్లు మాత్రం ఎందుకూ అని అత్తయ్యకు చిరాకు కలిగిందా... లేక అసలు ఈ పెళ్ళే ఇష్టం లేదా? విష్ణు మాటల్ని బట్టి ఇంట్లో వాళ్ళకి తన పెళ్ళి ఇష్టం లేదేమోననే ఆలోచన అప్పటి వరకూ నాకు రాలేదు. అప్పుడే అనుమానం వచ్చింది. కాసేపటిలోనే అది నిజమని నమ్మకంగా అనిపించింది!

పైన అత్తయ్య గదిలోకి వెళ్ళి ఆశీర్వాదం కోసం అత్తయ్య కాళ్ళకు నమస్కరించబోతోంటే ''ఇవన్నీ ఏమిటి...'' అన్నారు కాళ్ళను వెనక్కి జరుపుకుంటూ. ''అమ్మా...'' అంటూ విష్ణు ఏదో చెప్పబోతుంటే ''తర్వాత మాట్లాడుకోవచ్చులే... ముందు మీ గదిలోకి వెళ్ళి రెస్టు తీసుకోండి...'' నిర్లిప్తంగా అన్నారు. నాకయితే... కోపంగా కాకుండా కూల్‌గా ''గెటవుట్'' అనే విధానం ఒకటి ఉందని మొదటిసారిగా అర్థమైంది! మనసంతా చేదుగా అయింది!

విష్ణు నిస్సహాయంగా నిట్టూర్చి వచ్చేస్తుంటే, అక్కడే టీపాయ్ మీద పెట్టిన దండలను తీసుకుని గుమ్మం దాటుతూ ఒక క్షణం వెనక్కి తల తిప్పి చూశాను.

అత్తయ్య చెంపల మీదుగా కన్నీళ్ళు కారుతున్నాయ్! నాకు మనసులో కలవరం రేగింది! పక్క గదిలోనే మామయ్యగారున్నారు. ఇద్దరం మంచం మీదే పక్కన రెండు నిమిషాలు కూర్చున్నాం. ఆయన మా వేపు తదేకంగా చూశారు గానీ ఆ చూపుల్లో ఏ భావమూ లేదు. వెంటనే అటువేపు ఒత్తిగిల్లి పడుకున్నారు. ఎవరినీ గుర్తుపట్టకుండా పూర్తిగా కోమా, మెలకువా కాని స్థితిలో ఆరు నెలలుగా అలాగే ఉంటున్నారట! ఆయన పాదాల్ని తాకి నమస్కరించి నిశ్శబ్దంగా వచ్చేశాం.

ఆ ఇంటి వాతావరణంలోనే ఏదో అసహజత్వం ఉందనిపించింది. నా భ్రమో, నిజమో తెలియదు మరి!

ఇక్కడకు రాగానే అందరి పలకరింపులు, పరిచయాలతో ఎంతో సందడిగా, హడావుడిగా ఉంటుందనుకున్నాను. అత్తయ్యనే కాదు, ఎవరి చూపుల్లోనూ ఆప్యాయత, ఆహ్వానం లేవు. పైగా ఏదో విస్మయం! వాళ్ళ అంచనాకు తగ్గట్టుగా విష్ణుకు నేను సరిజోడీగా లేనేమో!

అప్పుడే అటువేపు గదిలో నుంచి బయటకు వచ్చిన కృష్ణప్రసాద్‌కు విష్ణు నన్ను పరిచయం చేస్తోంటే అతను కూడా నన్ను చూసీ చూడనట్లుగా చూసి ''డాక్టర్ యశ్వంత్‌గారిని రిసీవ్ చేసుకోవడానికి వెళ్తున్నాన్నయ్యా...'' అని హడావుడిగా చెప్పేసి వెళ్ళిపోయాడు.

విష్ణు పిన్ని కామాక్షిగారయితే నన్ను తదేకంగా పరికించి చూసి ఎందుకోగానీ గట్టిగా నిట్టూర్చారు! నా కర్థం కాలేదు!

అత్తయ్య గదికి ఎదురుగా హాలుకి అటువేపుగా ఉన్న గదిలోకి తీసుకెళ్ళి ''నిన్నటి వరకూ ఇది నాగది మాత్రమే. ఈ రోజు నుండి మనిద్దరి సామ్రాజ్యం...'' నవ్వుతూ అన్నారు. నేను నిర్లిప్తంగా ఉండిపోయాను.

అన్ని ఆధునిక సదుపాయాలతో గది చాలా అందంగా విశాలంగా ఉంది. బెడ్ మీద ఆకుపచ్చని ఆకులు రాలిపడినట్లుగా ప్రింట్ ఉన్న వైట్ కలర్ బెడ్ షీటూ... కిటికీలకు నీలిరంగు కర్టెన్లు.... గోడలకు జలపాతం దగ్గిర వయ్యారంగా నిలబడిన యువతి, పూల గుత్తుల మధ్య నవ్వుల్ని విరజిమ్ముతున్న ఇద్దరు చిన్నారుల పెయింటింగ్స్ రెండూ...ఒక వార చిన్న సోఫాల మధ్యగా గాజు టీపాయ్ మీదున్న ఫ్లవర్ వాజ్‌లో ఎర్రెర్రగా నవ్వుతున్న తాజా రోజాపూలు... అన్నింటినీ ఒక నిమిషంలోనే పరికించి చూశాను.

నిర్లిప్తంగా నిలబడిపోయిన నా రెండు భుజాలపై విష్ణు చేతులు వేసి, ''సుజనా, ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని నేనూహించలేదు! లేకపోతే పెళ్ళికి తొందరపడకుండా కొన్నాళ్ళు ఆగేవాడినే. నిన్ను ఇబ్బంది పెట్టాననిపిస్తోంది. నాలుగురోజులు గడిస్తే అమ్మ... తప్పకుండా మామూలవుతుంది. నువ్వు.... నాకోసం... అంతవరకూ...''

ఇక ఏం మాట్లాడాలో తోచనట్లుగా మధ్యలో ఆగిపోయారు.

విష్ణు మాటల్లోని అనునయానికి కరిగిపోయాను. విష్ణు అండ చాలు అనుకున్నాను. మనసు కొంచెం తేలికపడినా గానీ లోలోపల మాత్రం ప్రశ్నలు చెలరేగుతూనే ఉన్నాయి! పెళ్ళికి తొందరపడకుండా కొన్నాళ్ళు ఆగాల్సిందేమోనని ఎందుకనుకుంటున్నారు? మామయ్యగారి ఆరోగ్యం ఎప్పటికి కుదుటపడుతుందో చెప్పలేమని డాక్టర్లు అన్నారనేగా పెళ్ళి నిర్ణయించుకున్నారు! అసలు ఇంట్లో వాళ్ళంతా ఎందుకలా ముభావంగా ఉన్నారో...! నా సందేహాలకు సమాధానం కొంత ఆ మధ్యాహ్నామే లభించింది.


విష్ణు కాసేపటిలోనే ఎవరినో అర్జంటుగా కలవాలని ఫోను వస్తే హడావుడిగా తయారైపోయారు. ఆ ఇంట్లోకి అడుగుపెట్టిన కాసేపటిలోనే విష్ణు లేకుండా ఒంటరిగా ఉండాలంటే కొంచెం దిగులుగా అనిపించింది.

''సుజనా... నువ్వు మొహమాటంగా ఉండకు. నువ్వు ఎవరి ఇంటికో అతిథిగా రాలేదు. ఇది నీ ఇల్లు కూడా. నీకేం కావాల్సినా నీరజను అడుగు. తప్పనిసరి కాబట్టి వెళ్ళాల్సి వస్తోంది...'' అని అంటూ రవిగారు బయలుదేరే సమయానికల్లా నేనూ మనింట్లో ఉంటాగా...'' అంటూ నవ్వారు.

రవిగారెవరన్నట్లుగా ఆశ్చర్యంగా చూశాను.

అక్కడే ఉన్న ఆ రోజు పేపరును తీసి సూర్యాస్తమయం అని రాసి టైము వేసి ఉన్న చోటు చూపించారు. నాకూ నవ్వొచ్చింది.

నీరజ నాకేం కావాలో బాధ్యతగా పదే పదే కనుక్కుంది. సూట్‌కేసుల్లోని నా బట్టలు తీసి సర్దుకోవడం, కాఫీ, టిఫిన్లులాంటి పనులయ్యాక ఇల్లంతా తిప్పి చూపించింది. ఆ ఇంటిని చూస్తుంటే నాకు తెలియని కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టినట్లుగా అయోమయంగా అనిపించింది. ప్రతీ చిన్న విషయం పట్ల కూడా ఎంతో శ్రద్ధ తీసుకొని ఎంతో అందంగా, కళాత్మకంగా తీర్చిదిద్దినట్లుగా తెలుస్తోంది! అలంకరణ



కోసం అక్కడక్కడా ఉంచిన వస్తువుల్ని ఎక్కడెక్కడి నుండి ఏయే దేశాల నుండి, ప్రదేశాల నుండి తెచ్చారో, నీరజ వివరంగా చెప్పింది. విష్ణు వాళ్ళిల్లు శ్రీనిలయం చాలా గొప్పగా ఉంటుందని విన్నానని భవానీ ఆంటీ నాతో చెప్పింది గానీ ఇంతలా ఉంటుం దని ఊహించలేకపోయాను. ఇల్లే కాదు, విష్ణు మాటల్ని బట్టి ఇంట్లో వాళ్ళ ప్రవర్తనా వేరే విధంగా ఉంటుందని ఊహించాను. అందరూ మా చుట్టూ చేరి పరిచయాలూ, పరిహాసాలతో సందడి చేస్తారని అను కుంటే... జరగకూడనిదేదో జరిగినట్లుగా పరిస్థితి ఇలా ఉంది! నా అంచనా అన్ని విషయాల్లోనూ తప్పింది!

ఊహలెప్పుడూ వాస్తవ విరుద్ధంగా ఉంటాయి కాబోలు!

పక్కింటి అమ్మాయిలు నన్ను చూడడానికి వచ్చా రని నీరజ నన్ను హాలులోకి తీసుకెళ్ళింది. చదువుకుం టున్న అమ్మాయిల్లా ఉన్నారు. కాలేజీకి వెళ్తూ వచ్చారు కాబోలు. చేతుల్లో పుస్తకాలు ఉన్నాయి. నీరజ నన్ను కూర్చోబెట్టి పరిచయం చేసి పనిమీద లోపలకు వెళ్ళిపోయింది. వాళ్ళు కళ్ళప్పగించి చూస్తూంటే నేనే ఏం చదువుతున్నారు? లాంటి ప్రశ్నలు వేస్తూ మాటలు కలిపాను.

రెండు నిమిషాలకే వెళ్ళి వస్తామంటూ లేచి నిలబ డేసరికి నేనూ సరేనంటూ తలవూపి లోపలకి వచ్చే స్తుంటే, వాళ్ళిద్దరి మాటలూ నా చెవిని బడ్డాయ్.

వెళ్తనే ఒకమ్మాయి చాలా మెల్లగా "శ్రీలక్ష్మి కంటే అందంగా ఉంటుందని అనుకున్నానే..." అని అంటే, ఇంకో అమ్మాయి కూడా గుసగుసగా "శ్రీలక్ష్మి లాంటి వాళ్ళే చాలా అరుదుగా ఉంటారు... అంతకన్నా అందమైనవాళ్ళు ఉండనే ఉండరేమో..." అంటోంది.

శ్రీలక్ష్మి ఎవరో...?! వాళ్ళ స్నేహితురాలో, బంధు వుల అమ్మాయో అయివుంటుందని అనుకున్నాను. విష్ణు ఇష్టపడి పెళ్ళి చేసుకున్న అమ్మాయి కూడా అంత అందంగా ఉంటుందని వాళ్ళు ఊహించారు కాబోలు! అయినా అదేం పోలిక అని మనసులోనే నవ్వుకున్నాను కానీ... నా జీవితాన్ని ఓ కుదుపు కుదిపే ప్రముఖ పాత్ర శ్రీలక్ష్మిదని ఆ తర్వాత తెలిసి వచ్చింది!

ఆ మధ్యాహ్నం నా దగ్గరకు కామాక్షి అత్తయ్య, నీరజ రెండు సూట్‌కేసులు తెచ్చారు. ఒక దానిలో పది వరకూ ఖరీదైన పట్టుచీరలూ, రెండో దానిలో నగలూ ఉన్నాయి. చీరలన్నిటినీ మడతలు కొంచెంగా విప్పి పమిటకొంగులూ చూపించి నీరజ "ఎలా ఉన్నాయి?" అని అడిగితే "బావున్నాయి" అన్నాను.

ఆ తర్వాత నీరజ నగల బాక్సులన్నిటినీ తెరిచి చూపిస్తోంటే కామాక్షి అత్తయ్య వాటి గురించి చెప్పు కొచ్చారు. వాటికి చాలా చరిత్ర కూడా ఉంది మరి! అప్పుడెప్పుడో ఒకసారి అత్తయ్య కోయంబత్తూరు వెళ్ళి నప్పుడు...తెలిసిన జమీందారి గారి భార్య మెడలోని కెంపుల హారాన్ని చూసి ఇక్కడయితే అంత బాగా చేయరేమోనని అక్కడే చేయించారట. ముత్యాల హారాన్ని కాష్మీరులో, పచ్చలసెట్‌ని బెంగుళూరులో, ఇంకొకటి ఇంకోచోట...అలా ఆ నగలన్నిటిని ఎప్పటి నుండో, ఎక్కడెక్కడో నచ్చినవి కొంటూ, చేయిస్తూ వచ్చారట!

నగలపట్ల అత్తయకున్న శ్రద్ధకూ, అభిరుచికీ ఆశ్చర్యంగా అనిపించింది. అయితే అవి చూపిస్తూ వాటి గురించి చెబుతున్నప్పుడు చిన్నత్తయ్య మాటి మాటికీ నిట్టూర్చడం, తనలో తానుగా 'ఎవరికేది ప్రాప్తమో...' అని స్వగ తంలా గొణుక్కోవడం నాకర్థం కాలేదు!

అవన్నీ నాకెందుకు చూపిస్తున్నారా అని అనుకుంటూంటే అత్తయ్య నా కోసమే వాటిని పంపించారని నీరజ చెప్పగానే ఒక క్షణం బిత్తరపోయాను! ఒక క్షణం నా వేపు నిదానంగా చూడ డానికీ గానీ, పలుకరించటానికి గానీ ఇష్టపడని అత్తయ్య... నాకోసం... ఇంత విలువైన నగల్ని, చీరెల్నీ ఇవ్వటం ఏమిటి....?! విడ్డూరంగా ఉంది!

ఒక్క నిముషానికే నాకు విషయం కొంత అర్థమైంది!

కోడలికి ఇచ్చే నగలనే అంత శ్రద్ధగా ఎప్పటి నుండో చేయించారంటే, విష్ణు పెళ్ళిని ఏ రీతిలో ఎంత వైభవంగా చేయాలని అనుకున్నారో ఊహించగ లను! సహజంగా ఏ కోటీశ్వరుల అమ్మాయో తన కోడలుగా వస్తుందని అత్తయ్య అనుకుని ఉంటారు. అందుకే అంత ఖరీదైన నగలు తమ స్థాయికి తగ్గట్టుగా చేయించారన్నమాట! అయితే అనుకోని విధంగా విష్ణు నాలాంటి సామాన్య కుటుంబం నుండి వచ్చిన అమ్మాయిని పెళ్ళి చేసుకోవటంతో అత్తయ్య ఆశలన్నీ తలక్రిందులైపోయాయి కాబోలు! మామూలు కథే!

తమ స్థాయి ఏమిటో నాకు తెలియజేయటానికే, తన అయిష్టతను స్పష్టం చేయటానికీ కూడా అత్తయ్య తను ఇవ్వకుండా ఇలా పంపించారని నాకు అనిపిం చింది!

వాటిని సూట్‌కేసుల్లో యథాప్రకారం సర్దేసి నీరజ వేపుకి జరిపి చెప్పాను "ఇతంత జరీ ఉన్న పట్టుచీరెల్ని కట్టుకోవటమూ, ఇలాంటి నగల్ని పెట్టుకోవటమూ నాకు అలవాటు లేదు. ఇష్టమూ ఉండదు. అత్తయ్యకు ఇచ్చెయ్యండి."

చిన్నత్తయ్య కళ్ళు ఇంత చేసుకుని నా వేపు విడ్డూ రంగా చూశారు. "పెళ్ళిలో కోడలికి నగలు, చీరెలు ఇవ్వంటం సాంప్రదాయం కదా, వద్దనటం ఏమిటీ..." నీకు తెలుసా...అవి ఎంత ఖరీదైనవో...."

ఆమె మాటలు పూర్తికాకముందే నేను చెప్పేశాను "అవి ఖరీదైనవయినా నాకు ఉపయోగపడనప్పుడు అనవసరమే కదాని వద్దంటున్నాను."

నా కంఠస్వరంలోని స్థిరత్వాన్ని నీరజ గమనిం చింది కాబోలు అందుకే చిన్నత్తయ్య మళ్ళీ ఏదో అన బోతోంటే వారించింది. ఇద్దరూ ఆ సూట్‌కేసుల్ని తీసు కొని వెళ్ళిపోయారు.

అత్తయ్య ఆప్యాయంగా ఇవ్వలేదనే కాదు, నాకు నగల పట్ల ఆసక్తి లేకపోవటమూ నిజమే. దానికి కారణం నాన్నగారే!

ఒకసారి నా చిన్నప్పుడు నా పుట్టిన రోజున పక్కింటి అమ్మాయి తన పుట్టిన రోజుకి కొనుక్కున్న గొలుసులాంటిదే నాకూ కొనమని గొడవ చేశాను. వీలు చూసుకొని కొంటానని నాన్నగారు అన్నా విని పించుకోలేదు. అలిగి కూర్చున్నాను. అప్పుడు నాన్న గారు నన్ను ఒడిలో కూర్చోబెట్టుకుని అనునయంగా చాలా సేపు కబుర్లు చెప్పారు.

నగలతో వచ్చే అందం కంటే చక్కని చిరునవ్వు, మంచి ప్రవర్తనతో పొందే గుర్తింపు విలువైనదంటూ ఉదాహరణలుగా రెండు కథలు చెప్పారు. ఆ తర్వాత మహాత్మాగాంధీ, స్వామీ వివేకానందల జీవితాల్లోని కొన్ని సంఘటనల్నీ నా మనసులో హత్తుకునేట్లుగా ఎంత బాగా చెప్పారంటే... ఆ తర్వాతెప్పుడూ కూడా నేను నగలు కావాలని నాన్నగారికి అడగలేదు. కొను క్కోవాలనే కోరిక కలగలేదు కూడా!

ఆ రోజే నాన్నగారు నన్ను పుస్తకాల షాపుకి తీసు కెళ్ళి రెండు మూడు కథల పుస్తకాలతో పాటు వివేకా నందుని జీవిత చరిత్ర కొన్నారు. ఆ పుస్తకంలో అట్ట తర్వాత మొదటిపేజీలో ఒక మంచి వాక్యం రాశారు.

చిరునవ్వే చంద్రకిరణం!

చిన్నారికి అదే అందమైన ఆభరణం!

ఆ పుస్తకాన్ని అప్పుడు చదవలేదు గానీ ఆ తర్వాత మాత్రం చాలాసార్లు చదివాను. నాన్నగారు నాకు ఇచ్చిన విలువైన కానుకగా ఆ పుస్తకాన్ని భద్రంగా


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్ : 040-23747777 , 9391999999



FREE online Registration &
Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | ఏలూరు |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

దాచుకున్నాను. పుస్తకాలు చదివే నా అలవాటుకు నాన్నగారే బాట వేశారు. ఎప్పుడు బజారుకెళ్ళినా నేను ఇష్టంగా కొనుక్కునేవి పుస్తకాలే!

***

సాయంకాలం విష్ణు ఇంటికి వచ్చాకనే నాలోకి ఉత్సాహం, ఊపిరీ వచ్చాయి!

విష్ణు తన రిస్టువాచీలో టైము చూసుకుంటూ ''సారీ...అరగంట లేటయింది'' అన్నారు. పేపరులోని సూర్యాస్తమయ వేళ దాటి అరగంటయిందని అలా అన్నారని అర్థమైంది.

''అరగంట కాదు... యాభై నిమిషాలు...'' అన్నాను.

''అదెలా?'' అన్నారు కళ్ళెగరేస్తూ

''నిమిషాలు లెక్కబెట్టుకుంటూ ఎదురు చూస్తున్న నా మీద జాలిపడి రవిగారు తన షెడ్యూలు ప్రకారం కాకుండా ఇరవై నిమిషాలు ముందుగానే బయలుదేరి పోయారు. మీరది గమనించలేదు కాబోలు!''

విష్ణు నవ్వేశారు. ''ఈ రోజు ప్రతి నిముషం విలువైనదేనని చెప్పకనే చెప్పటం.... అవునా? నీలో ఛమక్ చాలా ఉందే...!!'' అంటూ నా చెంపపై చూపుడు వేలితో గీత గీసి హడావుడినభినయిస్తూ బాత్‌రూములోకి వెళ్ళారు.

విష్ణు తాకిన చెంపకి చేయి ఆనించుకుని రెండు నిముషాలు అలాగే ఉండిపోయాను.

విష్ణు స్నానం చేసి వచ్చేలోపు కాలక్షేపానికి టివి ఆన్ చేశాను. విష్ణు గదిలోకి వస్తూనే ''సుజనా నువ్వొక మాట ఇవ్వాలి'' అన్నారు సీరియస్‌గా.

''ఏమిటి?'' అడిగాను.

''రోజంతా పగలు నీ ఇష్టమే కానీ నేను ఇంట్లో ఉన్నప్పుడు ఈ గదిలో ఏదైనా ప్రత్యేకమైన ప్రోగ్రామ్‌ని ఇద్దరం చూడాలనుకుంటే తప్ప నువ్వు టివి ఆన్ చేయకూడదు! నీ చూపులు దేనిమీద ఉండకూడదు! కేవలం...'' తనమీదే ఉండాలన్నట్లుగా చూపుడు వేలుని తన వేపుకి చూపించి ''సరేనా?'' అని అడిగారు.

నేను చిరునవ్వుతో ''థేంక్స్. అలాగేనని మాట ఇస్తున్నాను...ఎప్పుడూ తప్పను!'' అన్నాను.

''థేంక్స్ దేనికీ?''

''ఎందుకంటే...మీ షరతు నాకు అడగకుండానే ఇచ్చిన వరం లాంటిది కనుక!''

అద్దంలో చూస్తూ క్రాఫ్ దువ్వుకుంటూ ''నువ్వు చాలా మంచి అమ్మాయివి...'' అన్నారు.

''ఇందులో మంచితనం ఏముందీ?'' అర్థం కాక అడిగాను.

''లేకపోవడం ఏమిటి...'మీరుంటే టీవి చూడకూడదా...ఈ ఇంట్లో నాకా మాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవా...పెత్తనం అంతా మీదేనా? నేను మనిషిని కాదా? నాకు ఇష్టాయిష్టాలు ఉండవా?' అని గొంతు పెంచి వాదించకుండా వెంటనే నా మాటని మన్నించావు కదా!''

విష్ణు తమాషాగా మాట్లాడుతూ చేసిన అభినయానికి పెద్దగా నవ్వేశాను.

''పొరపాటు పడ్డారు. రోగి కోరిన పథ్యాన్నీ వైద్యుడూ చెప్పాడన్నట్లుగా నా కిష్టమైన దాన్ని మీరూ అడిగారు కాబట్టి ఆనందంగా ఒప్పేసుకున్నాను. నాకు నచ్చని విషయమైతే, ఇదిగో సరిగ్గా మీరన్నట్లుగానే నానా రభస చేసేస్తాను! తెలుసుకోండి'' హెచ్చరికలా అన్నాను.

''ఓ....అంత సత్తా ఉందా...?! చూద్దాం... అలాంటి సీను కూడా ఎదురవుతుందేమో!'' అంటూ నవ్వారు.

క్రిందకి డైనింగు హాలు దగ్గరకు ఇద్దరం వెళ్ళాం.

అందరం కలిసి ఒక్కసారే భోజనం చేసినా గానీ మాటలు లేవు. ఎవరికి వాళ్ళు నిశ్శబ్దంగానే ముగించారు. నేను గదిలోకి వచ్చి కూర్చున్న గంట తర్వాత విష్ణు వచ్చారు. చేతిలో చిన్న సూట్‌కేసు ఉంది.

(మిగతా వచ్చేవారం)

# మహాలక్ష్మి దీవెన కార్తీక దీపారాధన

## సందేహాలు - సమాధానాలు

**వై.వి.ఆర్.దాస్,భవానీపురం,విజయవాడ.**

స్త్రీలు, శూద్రులు వేదాలు చదవకూడదా?

వేదాలు అపౌరుషేయాలు. పంచ భూతాల వంటివే! ఇవి ఎవరి స్వార్జితం కాదు. దైవదత్తమైనవి. మానవజీవన విధానాలను సమగ్రంగా వివరించిన జ్ఞానమూర్తులు, త్యాగధనులు, ఋషుల విజ్ఞానసర్వస్వమిది. వివక్షతో కూడిన ఒకనాటి కాలం చెల్లింది. గార్గి , మైత్రేయి వంటి స్త్రీలు వేదాధ్యయనం ద్వారా పండితులయ్యారని మరువరాదు. వేదం విశ్వజనావళిది. వేదాలను ఇప్పటికే అనేకభాషల్లో అనువదించారు. ఒకనాడు ఎవరిని వేదాలదరి చేరనీయకుండా అడ్డుకున్నారో వారే ఈనాడు వేదాధయనంలో నిష్ణాతులవుతున్నారు. యూరప్‌దేశీయులు కూడా వీటిపై పరిశోధనాత్మక గ్రంథాలను వెలువరించారు.

**శిరీష , నూజివీడు**

దైవ నామస్మరణ చేస్తే కోర్కెలు నెరవేరతాయా?

సకల జీవరాసుల్లో మానవ జన్మ అత్యుత్తమమైనదని అందరికీ తెలిసిందే! మరి ఆలోచనాశక్తి, భాషా సామర్థ్యమున్న ఈ మానవ జన్మకు సార్థకత ఏమిటి? అని ఆలోచించుకుని ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను మనసా,వాచా కర్మణా నిర్వహించాలంటే దైవ సంకల్పం, దైవబలం ఉండాల్సిందే! ప్రస్తుత వస్తు వినియోగ ప్రపంచంలో తమ కోర్కెలు నెరవేర్చుకోవడం కోసం దేవుణ్ణి పూజించటం, దైవ నామస్మరణ స్వార్థచింతనే! ఇది క్షంతవ్యం కాదు. కానీ పశ్చాత్తాపంతో దేవుని శరణుకోరితే ప్రాయశ్చిత్తం కలుగుతుంది. ప్రశాంత చిత్తంతో మాత్రమే ఇష్ట దైవాన్ని సేవించాలి. దేవుని సేవించాక కర్తవ్యాన్ని ఆయనకే వదిలివేయాలి. మానవ ప్రయత్నం చేయాలి. కోరికలు కోరడం కోసం దేవాలయాలకు వెళ్ళడం సరికాదు. బిడ్డ ఆకలి తీర్చే మార్గం తల్లికి తెలుసు. దైవం తన కార్యం నెరవేరుస్తుంది. దైవబలం వల్ల చిత్తశుద్ధి, ఏకాగ్రత, సేవాదృక్పథం, సమాజహితం ప్రతి మనిషిలో పెంపొందుతాయి. భగవంతుని దీవెనే భక్తికి ప్రతిఫలం. అదే సకల ఐశ్వర్యాలను మనిషికి సమకూరుస్తుంది.

**సాయిలత, వరంగల్.**

కార్తీకమాసం పుణ్య ఫలాన్ని తెలియజేయండి?

శ్రీమహావిష్ణువు యోగనిద్ర నుండి మేల్కొనే మాసం కార్తీక మాసం. కార్తీక దీపారాధనలతో మహాలక్ష్మి దీవెనలకు అర్హులవుతారు. ఈ వెన్నెల మాసంలో ప్రాతఃకాల పుణ్యస్నానాలు, విష్ణుపూజలు చేయాలి. కార్తీక శుద్ధ విదియనాడు సోదరి ఇంటికెళ్ళి పలకరించి వారికి పసుపుకుంకుమలిచ్చి వారి చేతివంట ఆరగిస్తే యమదోషాలు తొలగిపోతాయి. విష్ణువు వైకుంఠాన్ని వదిలి కాశీవిశ్వేశ్వరుణ్ణి పూజించేందుకు తరలివెళ్ళే కార్తీక శుద్ధ చతుర్దశి గొప్పదినంగా ప్రతీతి.

**సర్వశుద్ధి గుర్నాథరావు,విశాఖపట్నం**

తాళిబొట్టు అర్థమేమిటి?

హిందూమత జీవన విధానంలో వజ్ర సమన్వితమైన ఆలోచన తాళిబొట్టు. హిందూమత పెద్దలు ఎంతో దూరదృష్టితో ఏర్పాటు చేసిన ఈ కట్టుబాటు ఆదర్శనీయమై, పరమపవిత్రమై వివాహ వ్యవస్థకు ఒక రాజముద్రగా నిలిచింది. పరపురుషులు, అవివాహితులు అన్య దృష్టితో చూడకుండా స్త్రీలపట్ల తాళిబొట్టు ఒక పవిత్ర భావన కలగజేస్తుంది. తాళిబొట్టు ధరించిన స్త్రీలు మాతృ సమానులని, వారిని గౌరవనీయ దృష్టితో చూడాలని, వారితో హాస్యోక్తులు పలుకరాదనీ తాళిబొట్టు, నల్లపూసలు, కాలిమెట్టెలు పరపురుషులకు నిత్యం గుర్తు చేస్తాయి. అర్థాంగిగా స్త్రీకి తన కర్తవ్యాలను ఇది బోధిస్తుంది. పుట్టింటికి పేరు తేవాలని, అందరి తలలో నాలుకలా మెలగాలని, శాంతం, సహనం ఉండాలని స్త్రీలకు ఇది గుర్తు చేస్తుంది.

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

సందేహాలు-సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500033



# కలవారి కోడలు

- గోగినేని మణి

2వ వారం

**"సుజనా...అమ్మ ఇచ్చిన నగలు వద్దన్నావట.. ఎందుకనీ?" అని అడిగారు.**

**"కోడలు కోరుకునేది రవ్వంత అభిమానమే గానీ రవ్వల నగలు కాదని తెలుసుకుంటారని!"**

**"రవ్వంత అభిమానమైనా లేకుండా ఎవరైనా కానుకలు ఇస్తారా?" చురుగ్గా చూస్తూ అన్నారు.**

**"ఇస్తారని నాకూ ఈ రోజేగా తెలిసింది! తమ స్థాయి, స్థోమతు తెలియజేయడానికి ఇవ్వొచ్చునేమో!"**

**"సుజనా..." అంటూ ఏదో చెప్పబోయిన విష్ణు ఎందుకనో ఆగిపోయి నిట్టూర్చారు. బీరువా తీసి ఆ సూట్‌కేసును లోపల పెడుతూ "నీక్కావలిసినవి తీసుకొని మిగతావి లాకర్‌లో పెడదా. ప్రస్తుతానికి ఇక్కడే పెడుతున్నాను" అన్నారు.**



"పెట్టండి. నన్ను పెట్టుకోమని మాత్రం ఎప్పుడూ చెప్పకండి" స్థిరంగానే అన్నాను.

"సరే. నీకేదయినా నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తానేమో గానీ నచ్చని పనిని చేయమని నేనూ ఎప్పుడూ చెప్పను!" అంటూ వచ్చి బెడ్ మీద కూర్చున్నారు.

"సుజనా.... ఈ ఇంటి పరిస్థితి అర్థం కావడానికి నీకు కొన్నాళ్ళు పడుతుంది. నీకు కొన్ని విషయాలు చెప్పాలి. ఇప్పుడు కాదు. నిదానంగా తర్వాతెప్పుడో చెబుతాను. నా మీద బాధ్యతల బరువు ఎక్కువగానే ఉంది. బాబాయ్ యాక్సిడెంట్‌లో చనిపోయాక పిన్నినీ, నీరజనూ ఇక్కడకు తీసుకువచ్చాం. మంచి వ్యక్తితో నీరజ పెళ్ళి జరగాలి. ఈ సంవత్సరంలో తమ్ముడి చదువు పూర్తవుతుంది. హాస్పిటల్ కట్టాలి. తన పెళ్ళి జరగాలి. నాన్నగారు ఏ సలహా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. బిజినెస్‌లన్నీ ఒడిదుడుకుల్లో ఉన్నాయి. వాటిని తట్టుకోవాలి. ఇవన్నీ సరే, ఇంట్లో నేను ఒంటరివాడినైపోయాను. అదే సమస్యగా అనిపించింది! అందుకే... నువ్వు తోడుంటేనే నాకు శక్తి, ఉత్సాహం వస్తాయని...పెళ్ళిని ఇంకా వాయిదా వేయలేక తొందరపడ్డాను!" విష్ణు కంఠం బరువుగా మారింది.

ఇంత మంది ఉన్న ఇంట్లో విష్ణుకు ఒంటరితనమేమిటి..? అర్థ కాలేదు. ఎప్పుడో నిదానంగా చెబుతానన్నారు కదాని నేనేమీ అడగలేదు. మౌనంగానే ఉండిపోయాను.

అత్తయ్య ఇచ్చిన నగలు వద్దన్నందుకు విష్ణు మనసుకు కష్టంగా అనిపించిదా అని అనుమానం వచ్చింది.

నాకు నగల పట్ల ఆసక్తి లేకపోయినా, అత్తయ్య అభిమానంగా ఇచ్చి ఉంటే నేను కాదని అనలేకపోయేదాన్నేమో! ఆప్యాయంగా కాకపోయినా మామూలుగానయినా మాట కలపని అత్తయ్య నగలు పంపిస్తే ఎలా తీసుకోగలను?

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?"

విష్ణు ప్రశ్నకి నిట్టూర్చాను.

"ఈ ఇంట్లో వాళ్ళెవరికీ మీకు సరిజోడీగా నేను నచ్చలేదనుకుంటాను. ఎవరి చూపుల్లోనూ కనీసం పాస్ మార్కులు కూడా లేవు!"

"ఎవరికైనా మనమీద ఇష్టం ఏర్పాడాలంటే, మనమేమిటో తెలియటానికి కొంత సమయం పడుతుంది. అవునా?" అన్నారు.

"అవును గానీ... చూసిన వెంటనే అయిష్టం కలగటానికి... ఏదో కారణం ఉంటుందిగా? మీరు ఇష్టపడి పెళ్ళి చేసుకున్న అమ్మాయి ఇలా ఉందేమిటీ? అన్న ఆశ్చర్యమే కాబోలు అందరిలోనూ కనిపిస్తోంది! ఇప్పుడు ఆలోచిస్తుంటే నాకూ ఆశ్చర్యంగా ఉంది. మీకు మాత్రం ఎలా నచ్చానా అని!" బెడ్ వెనక ఆనుకుని కూర్చున్న నేను రెండు కాళ్ళు ముడుచుకుని వాటిపై తల ఆనించాను.

"నీకిలాంటి సందేహం కూడా ఉందా...?! ఎంతటి వాళ్ళయినా సరే నిన్నిష్టపడకుండా ఉండలేరని మనసులో గర్వపడుతూంటావని నేను అనుకుంటున్నానే!" అంటూ అటువేపు కూర్చున్న విష్ణు ఏటావాలుగా పడుకుని ఒక చేయిపై తల ఆనించి చిరునవ్వుతో చూశారు. "అందరి సంగతీ నాకు తెలియదు కానీ నాకు మాత్రం... బ్రహ్మదేముడు నా ఇష్టాలన్నీ తెలుసుకుని మరీ సృష్టించిన అమ్మాయివి నువ్వని నీతో ఎరిచయం కలిగిన కొన్నాళ్ళకే స్పష్టమైపోయింది! అందుకే గదా నీ ప్రేమ కోసం ఒకటే ఆరాటపడి, నువ్వు కాదంటావేమోనని బెంగపడి... అంగీకరించగానే ఆనందంలో ఎగిసిపడి....పెళ్ళయిన తర్వాత నీ చేయి అందుకోగానే గర్వంతో మిడిసిపడి... ఇపుడు నీ ముందు సాగిలపడి..."

విష్ణు అలా అల్లరిగా చెబుతోంటే "ఇంకా.. మరీ పడిపోకండి.. చాలు..." అంటూ నవ్వేశాను. ఆ క్షణాలలో నా మనసు చుక్కల లోకం వరకు వెళ్ళి చక్కర్లు కొట్టేసి వచ్చింది!!

విష్ణు వెంటనే లేచి కూర్చుని హుషారుగా "హమ్మయ్య... నువ్వు మంచి మూడ్‌లోకి వచ్చేశావు కాబట్టి ఇప్పుడు చెప్పు...ప్రోగ్రాం ఏమిటి... ఏం చేద్దాం?"అన్నారు ఆ కంఠస్వరంలో ఏదో కొంటెతనం!

"భజన!" అన్నాను నవ్వు రాకుండా పెదవుల్ని నొక్కిపెట్టి.

విష్ణు గట్టిగా నిట్టూర్చారు. "పొద్దుటి నుండీ నేను మనసులో చేస్తున్నదదేగా, సుజన...సుజన అంటూ భజనే!"

"నేనూ అంతే మీ సాక్షాత్కారం కోసం ఎదురు చూస్తూ మనసులో విష్ణునామ సంకీర్తనే!" ఇద్దరికీ నవ్వొచ్చింది.

రెండు నిమిషాల తర్వాత "అమ్మ ఇచ్చిన నగలు వద్దన్నావు సరే, మొదటిసారిగా నా కానుకగా నీకేం కావాలో చెప్పు సుజనా. అడగకుండానే ఇవ్వొచ్చుగానీ నీ కిష్టమైనవి ఇవ్వడం బావుంటుందని!" అనడిగారు.


నేను వెంటనే అప్రయత్నంగా "ఈ ప్రేమ ఎప్పటికీ ఇలాగే ఉండాలి! అది చాలు!" అన్నాను.

విష్ణుతో నా పెళ్ళి ప్రసక్తి వచ్చినప్పుడు నాన్నగారు వెలిబుచ్చిన భయాలు, సంశయాలు నా మనసు మీద నాకు తెలీకుండానే ప్రభావం చూపినట్లున్నాయి. అందుకే నిముషమైనా ఆలోచించకుండా అలా అడిగాననుకుంటాను.

విష్ణు భుజాలు ఎగరువేస్తూ "సారీ... అలాంటి హామీ మాత్రం ఇవ్వలేను!" అనేసరికి తుళ్ళిపడ్డాను. అలాంటి సమాధానాన్ని ఊహించలేదు మరి!

"ఎందుకనీ?" ఆశ్చర్యంగా అడిగాను.

నా వేపు సీరియస్‌గా చూస్తూ "ఎప్పటికీ ఈ ప్రేమ ఇలాగే ఉండాలంటే ఎలా వీలవుతుందో నువ్వే చెప్పు. అనుభవాలతో రోజు రోజుకీ



"పెరుగుతుంటుందిగా, క్వాంటిటీలో తేడా రాదూ?"

విష్ణు మాటలకి హాయిగా నవ్వాను.

నా చేయి పట్టుకుని అరచేతిలో గీతలు గీస్తూ అన్నారు "నువ్వు అడిగినట్లుగా మాట ఇస్తే మాత్రం ఏం లాభం? ఆ మాట తప్పనని ఇంకో మాట కూడా ఇవ్వాలి. అవునా? ప్రేమించి ప్రేమను పొందినట్లుగానే ప్రేమను ప్రేమతో నిలబెట్టుకోవాలి! అది ఇద్దరి చేతుల్లోనూ ఉంటుంది!"

నిజమే కదా అనిపించింది.

పెదవులు పలికే మాటలు చాలు ఇక... చేతులు చెప్పే సంగతులు వినమని చెబుతున్నట్లుగా విష్ణు చూపుల్లోని చిరునవ్వులు వచ్చాయి! తన చేతులు నా చుట్టూ బిగుసుకున్నాయి.

శశికిరణాలు సోకగానే కన్నె కలువ మొగ్గ పూవై విరిసి పరవశించినట్లుగా విష్ణు చేతుల్లో ఇష్టంగా ఇమిడిపోయాను.

***

మరునాడు ఉదయమే తొందరగా మెలకువ వచ్చేసింది.

విష్ణు గాఢంగా నిద్రపోతున్నారు. నేను మెల్లగా లేచి స్నానపానాదులన్నీ ముగించుకున్నాను. మునుపు మా ఇంట్లో అయితే ఇలా పెందరాళే లేచినప్పుడు వెనక పెరట్లో ఉన్న అరుగు మీద కాసేపు కూర్చునేదాన్ని. వెలుగు రేకలు విచ్చుకుంటున్న సమయంలో ఆరుబయట కూర్చోవటం... అక్కడే ఉన్న వేప చెట్టు మీది పక్షుల కలకల ధ్వనుల్ని వినటం చాలా ఇష్టంగా ఉండేది! ఆ పక్షులన్నీ అంత గోలగోలగా ఏం కబుర్లు చెప్పుకుంటున్నాయో అనే ఆలోచనలూ వచ్చేవి!

మెల్లగా తలుపులు తీసుకొని బయటకు వచ్చాను. ఎవరూ లేవలేదేమో, అలికిడి లేదు. వెనక వేపున్న బాల్కనీలోకి వచ్చి నిలబడ్డాను. ప్రశాంతంగా, హాయిగా అనిపించింది!

వెనక వేపు అవుట్ హౌస్ ఉంది. శ్రీనిలయం కట్టేటప్పుడు అజమాయిషీ చేస్తూ అన్ని పనులూ చూసిన మామయ్యగారి స్నేహితులు నారాయణరావుగారి కోసమే ఆ అవుట్ హౌస్ కట్టారని విన్నాను.

రెండుగదుల డాబాకి ముందు పెంకుల వసారా ఉంది. ముందు తులసికోట, కొంచె పక్కగా అటువేపుకి చుట్టూ సిమెంట్ చప్టా ఉన్న నుయ్యి... ఇంకో పక్కగా జాజిపందిరి, నిత్యమల్లి, మందారలాంటి పూల మొక్కలూ... పర్ణశాలలా ముచ్చటగా ఉంది!

శ్రీనిలయం కంటే ఆ అవుట్ హౌస్ నా అభిరుచికి దగ్గరగా ఉన్నట్లనిపించింది! అవుట్ హౌస్‌లో వాళ్ళు శ్రీనిలయం ముందు వేపు గేటు నుండీ కాకుండా బయటకు రాకపోకలు సాగించడానికి ప్రత్యేకంగా పక్కనే చిన్న గేటు ఉంది. శ్రీనిలయానికి పక్కన కూడా వీధి ఉండటంతో అక్కడ చిన్న గేటు పెట్టటానికి వీలయింది.

ఆ ఇంట్లో నారాయణరావుగారు, రుక్మిణమ్మగారలతో పాటు వారి మనుమడు శంకరం ఉంటాడని విన్నాను. నారాయణరావుగారి అబ్బాయి ఉద్యోగ రీత్యా ఒరిస్సాలో ఉండడంతో శంకరం తాతగారి దగ్గరుండి చదువుకుంటున్నాడట.

నేను మెల్లగా అటూ ఇటూ పచార్లు చేస్తూ అటు వేపు చూసేసరికి పట్టుపంచెలాంటిది కట్టుకుని ముందు ఏదో పుస్తకాన్ని ఉంచుకుని ఉచ్ఛస్వరంతో సంస్కృత శ్లోకాలు పఠిస్తున్న శంకరం కనిపించాడు. వింటూ రెండు నిమిషాలు నిలబడిపోయాను. ఆ శ్లోకాలు శబ్ద సౌందర్యానికీ, శంకరం కంఠ మాధుర్యానికీ ముగ్ధురాలినైపోయాను! నారాయణరావుగారు నుయ్యి పక్కనున్న చెట్ల మొదలులో ఏదో పనిచేస్తున్నారు. చంటి పిల్లనెత్తుకున్న రుక్మిణమ్మ

## సందేహాలు – సమాధానాలు

# పురాతన శాస్త్రాల్లో స్త్రీలకు పిత్రార్జిత హక్కు

**మణి, పార్వతీపురం.**

**మన పురాతన శాస్త్రాలు స్త్రీలకు పిత్రార్జితంలో హక్కు ఇచ్చాయా?**

స్త్రీలకు పిత్రార్జితంలో హక్కు శాస్త్ర సమ్మతమే. త్రేతాయుగకాలంలోనే యాజ్ఞవల్క్య మహర్షి రచించినట్లుగా విశ్వసిస్తున్న 'యాజ్ఞవల్క్య స్మృతి'లోనే స్త్రీలకు పిత్రార్జితంలో హక్కు వర్ణింపజేశారు. స్వాతంత్ర్యానంతర ప్రభుత్వాలు కూడా ఈ స్మృతిని ఆధారం చేసుకుని స్త్రీలకు ఈ హక్కులను కల్పించాయి. మన రాష్ట్రంలో 1980వ దశకంలోనే ప్రభుత్వం స్త్రీలకు పిత్రార్జితంలో హక్కు కల్పించింది. ఒకనాడు కన్యాశుల్క ఆచారం తర్వాత తిరిగి వరదక్షిణ లేదా వరకట్న ఆచారం వచ్చాక స్త్రీలకు పిత్రార్జిత హక్కుపై చైతన్యం వృద్ధి చెందింది. కొడుకులతో సమానంగా కుమార్తెలకు స్థిర,చరాస్థులలో సమాన హక్కు ఉంటుందని యాజ్ఞవల్క్యుడు పేర్కొన్నాడు. భగవతి 'గార్గి' కూడా దీనిని సమర్థించారు. ప్రేమానురాగాలను బట్టే పురాతన కాలంలో ఈ స్మృతిని స్వచ్ఛందంగా పాటించి స్త్రీధనాన్ని కుటుంబీకులు వారికి పంచేవారు. కానీ కాలక్రమేణా స్వార్థచింతన, స్త్రీలపట్ల చిన్నచూపు వంటి కారణాల వల్ల పిత్రార్జిత వాటా పొందటానికి ఈనాడు చట్టం అండదండలు స్త్రీలకు అవసరమని ప్రభుత్వాలు కూడా గుర్తించాయి.

**హేమంత్, ప్రొద్దుటూరు (కడపజిల్లా)**

**షోడశ మహాదానాలంటే ఏవి ? వివరించండి.**

గోవు, భూమి, తిలలు, హిరణ్యము, రత్నము, విద్య, కన్య, దాసి, శయ్య, గృహము, అగ్రహారము, రథము, గజము, అశ్వము, మేక, మహిషము. వీటినే షోడశ మహాదానాలంటారు. వీటిలో దాసి, అగ్రహారము,రథము, గజము, అశ్వదానాలు గత కాలపు గుర్తులు మాత్రమే. ప్రస్తుతం విద్య, గోవు, మేక, తిలాదానాలు స్వేచ్ఛగా జరుగుతున్నాయి. మిగిలినవన్నీ బంధువులు, ఆప్తుల మధ్యనే జరుగుతున్నాయి. జామాతకు, కుమారునికి లేదా తమ ఇష్టులకు వాహనాలను (మోటారు సైకిళ్ళ, కార్లు,లేదా విమానాలను) కానుకలుగా ఇవ్వడం సాంప్రదాయంగా మారింది. పండితులకు గజారోహణం, అశ్వారోహణం ఉంది గానీ వాటి దానాలు అమలులో లేవు. దేవస్థానాల మధ్య మాత్రం పరస్పరం గజ,అశ్వ దానాలు జరుగుతున్నాయి. పితృకర్మలు ఆచరించే వారు ఈనాటికీ గోవును బ్రాహ్మణునికి దానంగా ఇస్తున్నారు. శని ప్రభావ నివారణకు తిలాదానం నిత్యం జరిగేదే. విద్యాదానం ఈనాడు విస్తృతంగా కొనసాగుతోంది. ప్రభుత్వంతోపాటు, అనేకమంది మంచిమనసున్న సంపన్నులు, ట్రస్టులు ఇతర రూపాలలో ధార్మిక సంస్థలను స్థాపించి విద్యార్థుల ఫీజులు చెల్లించి విరివిగా విద్యాదానం చేస్తున్నారు. మరికొందరు అంబోతులను ఆచ్ఛోయడం ఈనాటికీ చూస్తున్నాం. డబుల్‌కాట్ (శయ్య)లు, రత్నాలు, గృహాలు, భూములను ఈనాటికీ శక్తి సామర్థ్యాలున్న గృహస్థులు తమ జామాతలకు, కుమార్తెలకు కానుకలుగా ఇస్తూండటం కొనసాగుతోంది. కన్యాదాన సంప్రదాయం ఈనాటికీ వివాహ మహోత్సవాలలో కొనసాగుతున్నదే. వీటన్నింటికీ మించి అన్న, వస్త్ర (వీటిలో లేవు) దానాలు సర్వత్రా జరుగుతున్నాయి.

**మాధురి, ద్రాక్షారామం (తూ.గో.జిల్లా)**

**గోవు కాళ్ళకింద నుండి వెళ్ళడంవల్ల కలిగే ఫలితమేమిటి?**

హిందూమతం గోవును ఆరాధ్యదేవతగా పూజిస్తుంది. క్షీర సాగర మథనంలో జనించిన కామధేను ప్రతిరూపంగానే గోమాతను కొలుస్తారు. ఆదిమ కాలంలో మనిషి మచ్చిక చేసుకున్న జంతువుల జాబితాలో ఇది ఒకటి. దీనివల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ తెలిసినవే. అంతకంటే మించి గోవు సకల పుణ్యక్షేత్రాలకు, ముక్కోటి దేవతలకూ ప్రతీక. అట్టి గోవుకు నమస్కరించినా, పూజించినా ఎంతో పుణ్యం కలుగుతుంది. గోవు కాళ్ళ మధ్యనుంచి వెళ్ళి అనంతరం గోవును పూజించడం వల్ల సకల పుణ్య క్షేత్రాలను, తీర్థాలను దర్శించినంత పుణ్యం లభిస్తుంది.

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

**సందేహాలు–సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వినీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033**

గారు ఒక నిమిషంలోపే లోపలకు, వరండాలోకీ రెండు సార్లు తిరుగుతూ కనిపించారు. ఇద్దరు చిన్న పిల్లలు కూడా అరుస్తూ పరుగులు పెడుతున్నారు. బంధువులో లేక పక్క ఊళ్ళోనే ఉండే వాళ్ళమ్మాయో వచ్చింది కాబోలు.

ఇల్లు అంటే అలా ఉండాలి! నాకెందుకో అప్పుడు హైస్కూలులోని నా స్నేహితురాలు వనజా వాళ్ళిల్లు జ్ఞాపకం వచ్చింది. వనజా వాళ్ళది ఉమ్మడి కుటుంబం. వాళ్ళింటికి ఎప్పుడెళ్ళినా ఇంటికి నిండుగా మనుషులు కనిపించేవాళ్ళు. పిల్లల అల్లరి సరేసరి. మేమిద్దరం కూర్చుని మాట్లాడుకుంటుంటే ''అత్తా, జడవెయ్యి'' అని ఒకరు, ''కథ చెప్పవా'' అని ఇంకొకరు వచ్చి వనజ మీద పడుతూ విసిగించేవాళ్ళు. ''మీ ఇంటికి వస్తే ప్రశాంతంగా, హాయిగా ఉంటుంది. మా ఇల్లు చూడు ఎంత గందరగోళంగా ఉంటుందో...'' అని వనజ చిరాకుపడేది. నాకేమో పెద్దవాళ్ళ కబుర్లతో, పిల్లల అల్లరితో వాళ్ళిల్లు సందడిగా, ముచ్చగా అనిపించేది!

ఎవరికైనా అంతేగా...కోరుకున్నదే కొరవడుతుందా లేక కొరవడినదాని మీదే కోరిక పెరుగుతుందా?! ఇక లోపలకు వచ్చేశాను.

బద్ధకంగా కదులుతూ విష్ణు ''సుజీ...'' అని పిలిచారు.

''క్యా...జీ...'' సరదాగా అన్నాను కిటికీ కర్టెన్లు జరుపుతూ.

విష్ణు నన్ను 'సుజీ' అని పిలవడం అదే మొదటిసారి. నా పెదవులపైన చిరునవ్వు వచ్చింది.

''ఏమిటీ... నీలో నువ్వే నవ్వుకుంటున్నావ్?'' అడిగారు.

''ఏదో గుర్తుకొచ్చి...'' అన్నాను.

''అదేమిటో చెప్పొచ్చుగా?''

పక్కన కూర్చుంటూ చెప్పాను. ''కాలేజీలో నా క్లాస్‌మేట్ ఒకమ్మాయి నన్నొకసారి 'సుజీ' అని పిలిస్తే, నన్నందరూ 'సుజనా' లేదా 'సుజా' అంటారు అలాగే పిలువు'' అని చెప్పేసరికి, ''ఏం సుజీ అంటే ఏమయిందీ...ఆ పిలుపు శ్రీవారికి రిజర్వ్ చేశావా?'' అంది. నేను కాదనకుండా నవ్వి ఊరుకునేసరికి అందర్నీ పిలిచి ''చూడండి... ఇదప్పుడే రాబోయే ఆయన తనని ఎలా పిలవాలో అప్పుడే ఆలోచించి పెట్టుకుంది. ఇంకెవరూ అలా పిలవకూడదని చెబుతోంది!'' అంటూ గోల చేసింది. అనుకోకుండా ఇప్పుడు మీరు సరిగ్గా అలానే పిలిచేసరికి నాకది గుర్తొకొచ్చింది!'' అన్నాను.

''చూశావా...నువ్వు చెప్పనక్కర్లేకుండానే నీ ఆలోచనని నేనెలా తెలుసుకున్నానో!'' కళ్ళెగరేస్తూ అన్నారు.

''నా మనసులో మాట మీకు తెలియకుండా ఎలా ఉంటుందీ... మీరున్నది అక్కడే గదా మహాశయా!'' చూపుడు వేలితో విష్ణు చెంపపై నొక్కుతూ సరదాగా అన్నాను.

''అవును కదా!'' అంటూ నవ్వారు. ''నేనీ పూట టిఫిన్ చేయను. ఇంకో గంట సేపు పడుకుంటాను. పెందరాళే భోజనం చేసి ఆఫీసుకు వెళ్తాను. నువ్వు క్రిందకు వెళ్ళి టిఫిను చేసెయ్యి'' అన్నారు ఒకవేపుకి ఒత్తిగిల్లుతూ.

నేను కొంచెం దిగులుగా చూశాను. విష్ణు పక్కనుంటేనే నాకు ఉల్లాసంగా ఉంటుంది. ఇంట్లో వాళ్ళెవరూ చనువుగా పలుకరించకపోవటం వలనేమో, పిలవని పేరంటంలా వేరెవరి ఇంటికో వచ్చినట్లుగా ఇబ్బందిగా అనిపిస్తోంది.

నా చూపుల్లో భావాన్ని గ్రహించినట్లుగా విష్ణు అన్నారు. ''నువ్వీ గదికే పరిమితమవుతానంటే ఎలా సుజీ! నా కోసం... నువ్వే అందరితో కలవడానికి ప్రయత్నించు...'' అర్థిస్తున్నట్లుగా ఉన్న విష్ణు కంఠస్వరంలోకి అంతలోనే అల్లరి వచ్చింది. ''నువ్వు నాలుగు రోజులు కొంచెం ఓపిక పట్టాలి... అంతే... ఆ తర్వాత ఇంట్లో వాళ్ళంతా నాలాగే నీ బుట్టలో పడిపోవటం ఖాయం! నే చెబుతున్నాగా, చూడు అలాగే జరుగుతుంది!''

నేను కొంచెం అలిగినట్లుగా మొహం పెట్టి ''మీరు...నా బుట్టలో పడిపోయాననుకుంటున్నారా?'' అన్నాను.

''కాదా మరీ? ఇంటా బయటా ఇ...న్ని సమస్యలున్నా కూడా ఈ పరిస్థితిలో నీతో పెళ్ళికి ఆరాటపడిపోయానంటే అర్థమేమిటి? అంతలా నువ్వు నన్ను పడగొట్టటం వలనే కదా!''

నేను నిట్టూరుస్తూ సీరియస్‌గా ''అయితే సరే, ఇక మీరు చెప్పిన పనిలోనే ఉంటాను.'' అన్నాను.

విష్ణు సాలోచనగా చూస్తూ ''నేను...ఏం పని... చెప్పాను?'' అనడిగారు.

''ఈ ఇంట్లో వాళ్ళందరికీ సరిపడా బుట్టలు అల్లే పని!''

విష్ణు నవ్వుతూ ''గుడ్-మంచి అమ్మాయివి. ఆ పని మీదే ఉండు...'' అన్నారు.

నేను తలుపులు జారవేసి మెల్లగా బయటకు వచ్చాను.

క్రిందకు వచ్చేటప్పటికి నీరజ ఎదురొచ్చింది. విష్ణు టిఫిన్ చేయరన్న సంగతి చెబితే ''సరే, మనిద్దరం చేద్దాం పద'' అంది.

ఇద్దరం డైనింగు హాలు దగ్గరకు వెళ్ళే సరికి అక్కడ అత్తయ్య ఉన్నారు. ఎదురుగా ఉన్న కుర్చీల్లో మేం ఇద్దరం కూర్చోగానే ఒక నిముషం తర్వాత లేచి వెళ్ళిపోయారు! ప్లేటులో సగం దోశె మిగిలే ఉంది!

నా మొహానికి విసురుగా చన్నీళ్ళు కొట్టినట్లుగా అయింది!

నా ఎదురుగా కూర్చోవటం కూడా అత్తయ్యకు ఇష్టం లేదా? అలాంటప్పుడు పెళ్ళికి ఎందుకు అంగీకరించారు? తల్లిదండ్రులకు మా పెళ్ళి పట్ల అభ్యంతరముందిగానీ, నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తున్నానని గానీ విష్ణు ఎప్పుడూ ఒక్కమాట అయినా అనలేదు! పైగా మాటల సందర్భంలో తల్లిదండ్రులు తన ఇష్టానికి ప్రాముఖ్యతనిస్తారే తప్ప అంతస్థుల తారతమ్యం గురించి అస్సలు ఆలోచించరని చెప్పారొకసారి. పెళ్ళికి అభ్యంతరం చెప్పకుండా ఇప్పుడిలా ప్రవర్తించటమేమిటి? నాకేం అర్థం కాలేదు. నన్ను పలుకరించటానికి ఇష్టపడలేదు గానీ కోడలికని చేయించిన విలువైన నగలన్నిటినీ నాకు పంపించారు! నా మీద ఇష్టం లేనప్పుడు ఇవ్వకుండా ఉండొచ్చుగా..?! ఆలోచిస్తుంటే అయోమయంగా ఉంది!

వంటావిడ శాంతమ్మ మా ఇద్దరి ముందు టిఫిన్ ప్లేటులు తెచ్చి పెట్టింది. నాకయితే అస్సలు తినాలనిపించలేదు. లేచి వెళ్ళటమూ బావుండదని మౌనంగా తలవంచుకుని ప్లేటులో చేయి పెట్టాను.

నీరజ మెల్లగా ''వదినా..'' అంది. ''ఇంట్లో వాళ్ళందరికీ దోశెలు ఒకలా ఉంటే ఇష్టం ఉండదు. పెద్దమ్మకు మెత్తగా ఉండాలి. అన్నయ్యలిద్దరికీ కరకరలాడాలి. మిగతా వాళ్ళకి అటూ ఇటూ కాకుండా ఉండాలి. అందుకే శాంతమ్మ ఒక్కోసారి తికమక పడిపోతూంటుంది. పెద్దమ్మకు దోశె బాగా లేనట్లుంది.''

నాకు సాంత్వన కలిగించటానికే అలా వివరణ ఇస్తోందని తెలుస్తోంది.

నేను బాధపడితే మాత్రమేం అనుకోకుండా వేరే

ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చిస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040 - 23747777, 9391999999

FREE online Registration & Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com



అమీర్‌పేట్ | నెల్లూరు
కూకట్‌పల్లి | తిరుపతి
దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు
విజయవాడ | (చెన్నయ్) టి.నగర్
గుంటూరు | బెంగుళూర్
తెనాలి | సేలం
విశాఖపట్నం | మధురై
రాజమండ్రి | వెల్లూరు
కాకినాడ | తిరుచి
ఖమ్మం | పాండిచ్చేరి
ఒంగోలు | ఈరోడ్
ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

విధంగా సర్ది చెప్పడానికి ప్రయత్నించటం... 'వదినా' అని మొదటిసారిగా పిలవడం...నాకు నిజంగానే కొంత ఉపశమనాన్ని కలిగించింది! ఆ మాత్రపు ఆదరాన్నయినా చూపించే వ్యక్తి ఆ ఇంట్లో ఇంకొకరున్నందుకు నాకు కొంత ఓదార్పునూ ఇచ్చింది! అప్పటి వరకూ బాధ్యతగా మాత్రమే పలకరిస్తున్న నీరజలో సానుభూతితో కూడిన ఆప్యాయత కనిపించింది.

ఇద్దరం హాల్లో కూర్చున్నాం.

ఏవో పండ్ల ముక్కలూ, కాఫీ కప్పునూ ట్రేలో పెట్టుకుని పైకి అత్తయ్య గదిలోకి కాబోలు వెళ్తున్న శాంతమ్మని చూసి నీరజ ''పెద్దమ్మకి నచ్చకో, ఆకలి లేకో మామూలుగా కంటే ఒక్క ముద్ద తక్కువ తిన్నా సరే ఈ శాంతమ్మ ఒకటే ఇదయిపోతుంది'' అంది. ''నీకు తెలుసా?'' అంటూ శాంతమ్మ గురించి వివరాలు చెప్పింది.

''పేరుకి తగ్గట్టుగా నెమ్మదిగా, నిదానంగా కనిపిస్తుంది గానీ పౌరుషం, పట్టుదల మాత్రం ఎక్కువే! కొడుక్కి పదిసంవత్సరాల వయసులో కాబోలు వాళ్ళాయన పెళ్ళి చేసుకున్నానంటూ ఎవరినో తీసుకువస్తే, శాంతమ్మ ఏం ఆలోచించకుండా ఆరాత్రి పదిగంటలప్పుడు కొడుకు చేయి పట్టుకుని బయటకు వచ్చేసిందట! ఆ రాత్రి గుళ్ళో పడుకుని ఉదయమే బస్సులో బయలుదేరి పెద్దమ్మ దగ్గరకు వచ్చేసింది. దూరపు బంధుత్వం ఉంది కదాని సహాయం అడగకుండా ఏదయినా పని చూపించమని అడిగింది! కొడుకుని చదివించుకుంటూ అప్పటి నుండీ ఇక్కడే ఉండిపోయింది. శాంతమ్మ వాళ్ళ అబ్బాయి రంగా కర్ణాటకలో ఇప్పుడు మెడిసిన్‌లో పిజి చేస్తున్నాడు తెలుసా! సెలవులకు వచ్చినప్పుడు భలే సందడి చేస్తుంటాడులే!''

''అయితే శాంతమ్మ కొడుకు డాక్టరా?'' అన్నాను.

''అవును'' అంటూ నీరజ తలవూపింది.

శాంతమ్మ వ్యక్తిత్వం ఆశ్చర్యం కలిగించింది! పుట్టింటి వాళ్ళ అండదండలుగానీ, చదువు, ఆస్తిపాస్తులు ఏమీ లేకపోయినా ఆత్మవిశ్వాసం, అభిమానంతో ఇల్లు విడిచి వచ్చేసింది! కొడుకు కోసమని అయినా భర్త పంచన పడిఉండాలని అనుకోలేదు! చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడే వాళ్ళు శాంతమ్మ లాంటి వ్యక్తులను చూసి నేర్చుకోవాలనిపించింది.

ముత్యాలు మా ఇద్దరికీ ఫ్రూట్ జ్యూస్ తీసుకు వచ్చింది.

కాళ్ళు చాపుకుని మా ఎదురుగానే కింద చతికిల పడింది.

''ఈ పిచ్చమ్మది ఇంకో రకం కథ'' అంటూ నీరజ నవ్వింది.

''వీళ్ళమ్మ పెద్దమ్మ దగ్గర పనిచేసేది. దీనికి పెళ్ళి చేశారు గానీ భరించలేనంటూ వాడు పంపించేశాడట! వాడు మాత్రం ఏం చేస్తాడులే పాపం! మాంసం తెచ్చి కూరవండమంటే, వండి అతనొచ్చే లోపునే కొంచెం కొంచెంగా మొత్తం తినేసి ఆపసోపాలు పడుతూ పడుకుని, రాగనే అతన్ని కడుపు నొప్పి మందు తెమ్మని గొడవ చేసిందట! అలాంటి పిచ్చిపనులతో విసిగిపోయి తీసుకొచ్చి పుట్టింట్లో వదిలి వెళ్ళిపోయాడు. మళ్ళీ వచ్చి 'పిచ్చి వేషాలేయకుండా బుద్ధిగా ఉంటే తీసుకెళ్తానని' అడిగితే, 'పిచ్చి పనులేవో పిచ్చి వాళ్ళకి తెలుస్తాయి గానీ నీకేం తెలుస్తాయి, రాను పొమ్మ'ని చెప్పేసింది. ఇక వాళ్ళమ్మ పెద్దమ్మ దగ్గిర 'మీరే దిక్కు' అని పడేసింది!''

''ఏం ముత్యాలూ అలా చేశావా?'' అన్నాను నేను నవ్వుతూ.

''పిచ్చమ్మని కాకుండా మీరేటమ్మా అలా పిలుస్తున్నారూ...'' అంటూ సిగ్గుపడిపోయింది.

''నేను అలాగే పిలుస్తాను. అందర్నీ కూడా అలాగే పిలవమని చెబుతాను..'' అన్నాను చిరునవ్వుతో.

''ఏటో...మీదో పిచ్చి...'' అంది అమాయకంగా చూస్తూ.

నీరజ, నేను పెద్దగా నవ్వాం.

పది రోజులు గడిచిపోయాయి. ఆరోజే విష్ణు ఢిల్లీ వెళ్ళారు. తిరిగి వచ్చేటప్పటికి నాలుగైదు రోజులు పడుతుందని చెప్పారు.

ఇంట్లో నేను చేయాల్సిన పనేమీ కనిపించలేదు. వంటగదిలోకి వెళ్తే ''అయ్యో....మీరెందుకమ్మా చేయడం'' అంటూ శాంతమ్మ అడ్డం పడుతుంది. ఆమెకే ఇంకొకావిడ సహాయంగా ఉంటుంది మరి. మొక్కల పనికి యాదయ్య ఉన్నాడు. శాంతమ్మ, ముత్యాలు మాత్రమే ఇంట్లో ఉంటారు. మిగతా వాళ్ళు ఎవరి పనులు వాళ్ళు చేసుకుని ఇళ్ళకు వెళ్ళిపోతుంటారు.

నీరజ కూడా ఏదో కంప్యూటర్ కోర్సు చేస్తోంది. ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్తుంది. అత్తయ్య ఉదయం పూట మాత్రం డైనింగ్ హాలు పక్కనున్న వరండాలో కూర్చుంటారు. అక్కడొక స్టాండు ఉయ్యాల, నాలుగైదు కేన్ కుర్చీలు ఉన్నాయి. పేపరు చూస్తూనో, శాంతమ్మకు సలహాలు ఇస్తూనో ఉయ్యాలలోనే అత్తయ్య కూర్చుంటారు. వెనుక వేపున్న చెట్లన్నీ కనిపిస్తూ గాలి ధారాళంగా వస్తూంటుంది. అక్కడ కూర్చోవడం అత్తయ్యకు ఇష్టమని నీరజ చెప్పింది. ఆ టైములో ఎవరైనా అత్తయ్యకోసం వస్తే అక్కడే కూర్చుని మాట్లాడతారు. మామయ్యగారిని చూడడానికి డాక్టరు రోజూ సాయంకాలం పూట వస్తారు. కాంపౌండరు మాత్రం రెండు పూటలా వచ్చి వెళ్తుంటాడు.

చిన్నత్తయ్యకి రోజులో సగభాగం పూజ గదిలోనే గడిచిపోతుంది. నాకే రోజంతా ఏం చేయాలో తోచని పరిస్థితి. ఖాళీ సమయాల్లో ఇష్టమైన కాలక్షేపంగా పుస్తకాలు చదువుకోవడం, పాటలు వినడం బావుంటుంది గానీ రోజంతా ఏ పనీ లేకుండా గడపటం కొంచెం కష్టమే. ఈ మాటే విష్ణుతో అంటే ఇంకా చదువుకోవటమా, ఇష్టమైన సంగీతం అదీ ఏమైనా నేర్చుకోవటమా అనేది తర్వాత ఆలోచించి చేయొచ్చు గానీ ప్రస్తుతానికి తనకి కొంచెం సహాయంగా ఉండమని అన్నారు.

విష్ణు ఇచ్చిన కంపెనీల లిస్టు దగ్గిర పెట్టుకుని వాటికి సంబంధించిన సమాచారం అంతా నెట్ ద్వారా తెలుసుకొని ప్రింటవుట్లు తీసి ఉంచుతున్నాను. ఈ పనితో కొంచెం బాగానే ఉంది.

***

సాయంకాలం పూట గేటుకి కొంచెం దగ్గరగా గోడ వారగా వరసగా ఉన్న రకరకాల గులాబీ మొక్కల్ని చూస్తూ నిలబడ్డాను.

ఆటో ఆగిన శబ్దానికి అటు వేపు చూశాను.


ఒకమ్మాయి, పెద్దావిడ దిగి లోపలకు వచ్చారు. ''సుజనా... నువ్వు.. ఇక్కడ... ఇదేమిటీ?'' ఆ పలకరింపుకు ఆశ్చర్యంగా చూశాను.

వనజ!

హైస్కూలు చదువు తర్వాత వాళ్ళు వేరే ఊరుకు మకాం మార్చెయ్యటంతో మళ్ళీ కలవలేదు. చాన్నాళ్ళకు కనిపించడంతో ఆనందంగా అనిపించింది. ఆప్యాయంగా చేయి పట్టుకున్నాను.

పక్కనున్న ఆవిడ తన అత్తగారని చెప్పింది. ''ఇది మా అత్తగారిల్లు...'' అని నేనగానే ఆవిడ ఆశ్చర్యంగా కళ్ళు ఇం...త..చేసుకొని చూశారు.

(మిగతా వచ్చేవారం)





# కలవారి కోడలు

- గోగినేని మణి

3వ వారం

ఏదో ఆలోచిస్తున్నట్టుగా తల పంకించి "ఏమిటీ...మీనాక్షి కొడుకుల పెళ్ళిళ్ళు చేసేసిందా...నన్ను పిలవకుండానే..." అంటూ చకచకా అడుగులు వేశారు.


ఎవరో వచ్చారన్న సంగతి యాదయ్య వెళ్ళి చెప్పినట్లున్నాడు....అత్తయ్య గుమ్మం దగ్గరకు ఎదురొచ్చారు.

"నేను రాకుండానే...శ్రీనిలయంలో శుభకార్యాలు జరుగుతాయని అనుకోలేదు! నీతో ఏంటి గానీ...శ్రీలక్ష్మినిలా పిలు... నేను ముస్తాబు చేయాలని అనేదిగా...సంగతేమిటో తేల్చుకుంటాను...." అంటూనే నా వేపోక సారి చూసి "ఈ అమ్మాయి నీ కోడలా..?" అత్తయ్యను అడిగారు.

అత్తయ్య మొహంలోకి అదొకలాంటి నిర్లిప్త భావన వచ్చింది. కొంచెంగా తల తిప్పుకుని "విష్ణు భార్య..." అన్నారు చాలా మెల్లగా.

నా వెన్ను మీద ఎవరో ఛెళ్ళున చరిచినట్లుగా ఉలిక్కిపడ్డాను!

అత్తయ్య అవునని అనకుండా విష్ణు భార్య అని చెప్పటంలో వేరే ఉద్దేశ్యం ఏమైనా ఉందా? లేక యాధాలాపంగా అన్నారా...?



ఆవిడ ఇంకేదో అనబోతోంటే అత్తయ్య అడ్డం పడుతూ "నువ్వు లోపలకు రా ముందు సావిత్రీ..." అంటూ ఆవిడ చేయి పట్టుకున్నారు. ఎందుకో గానీ అత్తయ్య గొంతు రుద్ధమవటమే కాదు, కళ్ళ నిండుగా నీళ్ళు వచ్చాయి!

"మా గదిలో కూర్చుందాం...రా..." అంటూ వనజను తీసుకు వచ్చాను.

వనజ అంతా కలయజూస్తూ "అబ్బా...మీ ఇల్లు ఎంత గొప్పగా... ఎంత విశాలంగా...ఎంత బావుందో! నువ్వు అదృష్టవంతురాలివి!" అంది.

"అవును...చాలా విశాలం! ఎవర్ని పలకరించాలన్నా ఫర్లాంగు దూరం నడక తప్పనిసరి!" జోక్‌గా అంటూ నవ్వాను.

శ్రీనిలయాన్ని చూసి నన్ను అదృష్టవంతురాలనటం...నాకు నచ్చదు! విష్ణు గురించి తెలిసి ఆమాట అంటే...నాకు సమ్మతంగా, ఆనందంగా ఉంటుంది! మా చిన్న డాబా ఇంట్లో ఎంత సౌకర్యంగా, హాయిగా ఉండేదాన్నో...ఇక్కడా ఇంత పెద్ద భవంతిలోనూ అలాగే ఉన్నాను! నాకు తేడా ఏం లేదు మరి!

"ఇప్పుడు చెప్పు...శ్రీలక్ష్మి ఎవరు..?" వనజను కూర్చోబెట్టి అడిగాను.

"బావుందీ...! మీ ఇంట్లో వాళ్ళెవరో అని నేననుకుంటుంటే...నువ్వు నన్నడుగుతావేంటీ..?" అంది ఆశ్చర్యంగా చూస్తూ. "మేం ఇక్కడకు

బంధువుల పెళ్ళికని వచ్చాం. ఈ రోజు వెళ్ళి పోవాలి. మా అత్తగారేమో మీనాక్షిని, శ్రీలక్ష్మిని చూసి చాలానాళ్ళయింది. చూసి వెళ్దాం అంటూ ప్రయాణం రేపటికి వాయిదా వేసింది. దారి పొడవునా ఆవిడేవో కబుర్లు చెబుతున్నారు కానీ నేను సరిగా వినలేదు. మా అత్తగారు, మీ అత్తగారికి స్నేహితురాలని మాత్రం తెలుసు. ఆవిడ ఎప్పటెప్పటివో ఎవరెవరవో సంగతులు చెబుతూనే ఉంటారు. నేను 'ఊ' కొడతానే గానీ, వాళ్ళెవరు...వీళ్ళెవరు అని వివరాలడగను. అడిగితే, అమ్మో...వాళ్ళ పుట్టుపూర్వోత్తరాలన్నీ వినలేక నేను తలపట్టుకోవాల్సిందే!" అంటూ నవ్వింది.

సంవత్సరం క్రితమే తనకి పెళ్ళయిందని, అతనికి వరంగల్‌లో ఉద్యోగం కాబట్టి అక్కడే ఉంటున్నారని చెప్పింది.

"వేరే కాపురం...అంటే మీ ఇద్దరే కదా, నీ కోరిక తీరిందన్నమాట!" అన్నాను.

ఆ రోజుల్లో వనజ 'ఉమ్మడి కుటుంబంలోకి మాత్రం వెళ్ళను. వేరే కాపురం అని కండిషన్ పెట్టి ఒప్పుకున్న వాళ్ళనే చేసుకుంటానని సరదాగా అనేది.

"ఏం అనుకోవాలో నాకే తెలియడం లేదు. తీరీ తీరని కోరికలా అయింది!" అంది.


"అదేమిటి?"

"ఏం చెప్పమంటావులే...మా అత్తగారికి కొంచెం కామన్‌సెన్స్ తక్కువ..." అంటూ నవ్వింది.

"మేం ఇద్దరం వరంగల్‌లో బిక్కు బిక్కుమంటూ ఉంటామనే అపోహతో ఆవిడ వారం పదిరోజులకోసారి వచ్చేసి ఊళ్ళో ఉన్న బంధువులందర్నీ భోజనాలకి పిలిచేస్తుంది!"

"ఎందుకలా?"

"ఎందుకేమిటి...చెప్పానుగా కామన్ సెన్స్ కొంచెం తక్కువని! ఆపైన ఆవిడకి



ఇం..తంత గిన్నెలతో ఇం..తం..త వండి వడ్డించాలనే సరదా ఒకటుంది! అందుకే అందర్నీ అలా పిలుస్తుంది. ఆయన ఇంట్లో ఉన్న ఒక్క ఆదివారాన్నీ సంతర్పణ కిందం మార్చేస్తుంది! ఇప్పుడు మా అత్తగారి పల్లెలోని బంధువుల పిల్లలిద్దరు కాలేజీ చదువుకి వచ్చారు. వాళ్ళ వాళ్ళు హాస్టల్లో చేరుద్దామనుకుంటుంటే, ఈవిడేమో మా దగ్గరుంచమని వాళ్ళని ఒప్పిస్తున్నారు! ఆవిడ తరచూ రాలేకపోయినాగానీ వాళ్ళు మాకు తోడుగా ఉంటారట! మొహమాటంతో నేనేమో గట్టిగా కాదని చెప్పలేక పోతున్నాను. అత్తగారు మంచిదైనంత మాత్రాన సరిపోదు, కామన్ సెన్స్ కూడా ఉండాలని నాకిప్పుడు అర్థమైంది!" అంటూ పెద్దగా నవ్వింది.

"నీ కష్టాలు గొప్ప సరదాగా ఉన్నాయి..." అంటూ నేను నవ్వాను.

"అవును గానీ, వేరే కాపురం అని నేనంటే, నువ్వు ఉమ్మడి కుటుంబమే ఇష్టమని అనే దానివిగా గుర్తుందా? ఇప్పుడు నీ కోరికా తీరినట్లేగా?" వనజ అడిగింది.

నవ్వి ఊరుకున్నాను.

నిజం చెప్పాలంటే...నాదీ తీరీ తీరని కోరికలాగే అయింది! ఇంట్లో ఇంత మంది ఉన్నా నేను ఒంటరినే కదా!

ముత్యాలు స్వీటు, హాటు ఉన్న ప్లేటు, ఫ్రూటు జ్యూస్ గ్లాసులు తీసుకు వచ్చింది.

కాసేపటిలోనే వనజను రమ్మంటున్నారని పిలుపు వచ్చింది.

వనజ వెళ్ళగానే ఎన్నో సందేహాలు మళ్ళీ మనసునాక్రమించాయి.

పక్కింటి అమ్మాయిల మాటల్లో శ్రీలక్ష్మి అని పేరు వినిపించినప్పుడు వాళ్ళకు తెలిసిన అమ్మాయి కాబోలనుకున్నాను. కానీ ఇప్పుడు వనజ అత్తగారి మాటల్ని బట్టి శ్రీలక్ష్మి ఇక్కడ ఇంట్లో అందరికీ తెలిసిన అమ్మాయనిపిస్తోంది. విష్ణు ఎప్పుడూ చెప్పలేదెందుకనో! బహుశా విష్ణు వాళ్ళ బంధువుల అమ్మాయి కావచ్చు. విష్ణు ఇంట్లో వాళ్ళందరి గురించి చెప్పారు గానీ బంధువులందరి గురించి ఏం చెబుతారు? కానీ...జానికమ్మగారు శ్రీలక్ష్మి ఈ ఇంటి అమ్మాయే అయినట్లుగా అత్తయ్యతో 'శ్రీలక్ష్మిని పిలు' అన్నారేమిటో...?! పైగా నేను కోడలినని చెప్పగానే కొడుకులిద్దరి పెళ్ళిళ్ళు అయిపోయాయా అన్నట్లుగా ఆవిడ ఎందుకు మాట్లాడినట్లో! అన్నీ సందేహాలే!

నీరజ ఇంటికి రాగానే "శ్రీలక్ష్మి ఎవరు?" అనడిగాను.

ఒక క్షణం నా వేపు విచిత్రంగా చూస్తూ "నీకు తెలియదా?" అంది. నాకు ఇంకా ఆశ్చర్యంగా అనిపించింది. "నాకెలా తెలుస్తుంది?" అనగానే "అన్నయ్య చెప్పలేదా?" అంది లేదన్నట్టుగా తల ఊపాను.

"అనవసరమని అన్నయ్య ఊరుకున్నప్పుడు మనం మాత్రం మాట్లాడుకోవడం ఎందుకూ?" అంది గట్టిగా నిట్టూర్చి.

నాకు విషయం ఏమిటో అర్థం కాక ఆత్రుత ఇంకా పెరిగిపోయింది. "సందర్భం రాక చెప్పి ఉండకపోవచ్చు. నువ్వు చెప్పటానికేం?"

"సరే వదినా...చెబుతాను. అయితే ఇప్పుడు కాదు. రేపు తీరుబడిగా చెబుతాను. చూపిస్తాను. ఇక అన్నయ్యను అడగొద్దు." అంటూ వెళ్ళిపోతూ మళ్ళీ వెనక్కి వచ్చింది. "ఒక్క మాట అడగనా...ఏమనుకోవుగా?"

"అంత సంశయమెందుకూ, అడుగు..." అన్నాను.

"అదే...అదీ...అన్నయ్యకీ, నీకూ పరిచయం ఎక్కడా, ఎలా అని..."

# సందేహాలు - సమాధానాలు

## కార్తీకమాస పుణ్యఫలం

**శిరీష, తాడేపల్లిగూడెం**

*కార్తీకమాస పూజలు, వనభోజన పుణ్యఫలం గురించి చెప్పండి?*

కార్తీకమాసం అత్యంత పవిత్రమైనది. శ్రద్ధాళువులై వ్రతాలు, పూజలు ఆచరిస్తే కుటుంబానికి అనంత పుణ్యఫలం దక్కుతుంది. ఈ మాసంలో ఏ పూజలు చేసినా పుణ్యమే. ముఖ్యంగా శివారాధన. శివునికి దీపమాలలు సమర్పించాలి. కుసుమ నూనెతో దీపారాధన ద్వారా శివానుగ్రహ పాత్రులవుతారు. నువ్వుల నూనెతో దీపం వెలిగించి సకల కుటుంబ సౌఖ్యాలు పొందవచ్చు. ఈ మాసమంతా శివునికి ప్రీతికరమైనదే. మరీ ముఖ్యంగా సోమవారం. ఆ రోజు నిష్ఠాగరిష్ఠులై ఉండాలి. వన భోజనాలు చేయడం ఇటీవలి సంవత్సరాలలో ఒక పెద్ద వినోదంగా మారింది. ఐతే ఈ వినోదంలోనూ పుణ్యఫలం దాగివుంది. ఈ మాసంలో ఉసిరిచెట్టు కింద భోజనం చేస్తే దోషనివారణతోపాటు ప్రతి రోజు కార్తీక మాస వ్రతం చేసిన ఫలితం దక్కుతుంది. శ్రీమహావిష్ణువును తులసి ఆకులతో పూజించి, ఉసిరి చెట్టుకింద బంధుగణంతో భోజనాది కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలి. ముఖ్యంగా ఈ మాసంలో చేసే పూజలు, లేదా వ్రతాల కోసం సూర్యోదయానికి ముందుగానే స్నానాదికాలు పూర్తి చేసుకోవాలి. ఒంటిపూట భోజనం చేయాలి. ఈ నెలలో నువ్వుల దానం ఎంతో మంచిది. ఈ నెలంతా తులసిని బాగా పూజించాలి. తులసి చెట్టుకు ఆవునెయ్యితో దీపారాధన చేయాలి. మడిగా వ్యవహరించి ఉపాష నుండి తర్వాత ఆత్మారాముణ్ణి శాంతింపజేయాలి.

**వై.గౌరీ శంకర్, కర్నూలు**

*సంతానానికి వివాహ యోగం రప్పించడం ఎలా?*

కడుపున పుట్టిన సంతానానికి ఎన్ని సంబంధాలు చూసినా పెళ్ళి కుదరకపోతే వాటి దోషాల నివారణకు ఆస్తిక ధర్మ మార్గముంది. తలిదండ్రులకు వివాహ సంబంధమైన దోషాలు కొన్ని ఉండి ఉండవచ్చు. సంతానంలో కుజ దోషాలు ఉండే అవకాశాలుంటాయి.ఈ దోషాలను పరిహరించాలంటే దేవుని కళ్యాణాలు చేయించాలి. దేవాలయాలలో దేవుని కళ్యాణాలకు హాజరు కావాలి. ఆ కళ్యాణాలను ఆసాంతం భక్తిశ్రద్ధలతో తిలకించి శ్రవణానందం పొందాలి. గృహస్థు దోషాల నివారణకు సీతారాముల కళ్యాణం, శివ పార్వతుల కళ్యాణం, తిరుమల, లేదా ద్వారకా తిరుమలలో కళ్యాణాలు చేయించాలి. కుజ దోషముంటే మంగళగౌరీ వ్రతాన్ని చేయించాలి.

**ఆర్.వి.ఆర్. ప్రసాద్, వనస్థలిపురం**

*జంతు బలి శాస్త్ర సమ్మతమా ?*

రాతియుగంలో మనిషి మాంస భక్షణ జీవన విధానం మనకు తెలిసిందే. ప్రకృతి మార్పులను చూసి ఎప్పుడూ భయపడేవాడు. తనకు తెలియని అతీత శక్తిని శాంతింపజేసేందుకు జంతు బలి పద్ధతి ఆరంభించాడు. అదే మూఢనమ్మకంగా మారింది. యివి ఈ హైటెక్ సమాజంలో కూడా కొనసాగుతున్నాయి. బౌద్ధ,జైన మతాలు జంతు బలులతో కూడిన యజ్ఞయాగాదులను వ్యతిరేకించాయి. మూఢనమ్మకాలను అడ్డుపెట్టి క్షుద్ర దేవతలకు జంతు బలులు, నరబలులు దేశంలో ఈనాటికీ ఏదో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. అలవికాని మూఢ నమ్మకాలకు కట్టుబడమని శాస్త్రం చెప్పలేదు. అందుకే చట్టం తన పని తాను చేస్తుంది. అహింసే పరమ ధర్మమని మహాత్మాగాంధీజీ ప్రవచించారు. యాజ్ఞవల్క్య స్మృతి కూడా అహింసా జీవనం, సత్య నిష్ఠ, దానగుణం, భూతదయ, ఇంద్రియ నిగ్రహం వంటి మానవ ధర్మాలకే పెద్ద పీట వేసింది. మనదేశంలో మతం, సంస్కృతి, సంప్రదాయాలు,నమ్మకాలు ఒకదానితో మరొకటి ముడిపడి ఉంటాయి. ప్రతి సందర్భంలోనూ వీటిని ఒకటిగా చూడరాదు. జీవావరణ సమతుల్యంతోపాటు, భూమిపై ఉన్న రకరకాల జీవరాశులను కాపాడే బాధ్యత మన కర్తవ్యం.

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

సందేహాలు-సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500033

పెదవుల మీదకు చిరునవ్వు వచ్చింది. ఒక క్షణం ఏం చెప్పాలో తోచలేదు. నేనూ మెల్లగా నసుగుతూనే చెప్పాను. "నాన్నగారి స్నేహితులు లాయర్ రామబ్రహ్మంగారి దగ్గరకు మీ అన్నయ్య సలహాల కోసం వస్తూంటారనుకుంటా కదా, ఆ అంకులే ఒకసారి ఏదో భూముల అమ్మకం గురించి మాట్లాడాలని ఆ పని మీద మా ఇంటికి నాన్నగారి దగ్గరకు మీ అన్నయ్యను తీసుకువచ్చారు. అలా...పరిచయం..."

నీరజ నిర్లిప్తంగా చూసింది. తన మొహంలో కనిపించిన భావమేమిటో అంతుపట్టలేదు. నీరజ వెళ్ళగానే విశ్రాంతిగా పక్క మీద వాలిపోయాను.

శ్రీలక్ష్మిని చూపిస్తానని నీరజ చెప్పింది. అంటే... ఈ ఊళ్ళోనే ఉంటుందన్నమాట! విష్ణును ఈ విషయంగా అడగవద్దని అన్నది ఎందుకనో...?!

విష్ణుతో నా పరిచయం గురించి అడిగింది. ఒక్క మాటలో క్లుప్తంగా చెప్పాను. అంతకు మించి తనతో ఏం చెప్పగలను!

మనసు ఆరోజులలోకి జారిపోయింది.

***

ఆరోజు....

వర్షం పడి వెలిశాక వాతావరణం ఆహ్లాదంగా ఉంది. నాన్నగారు అరగంటలో వచ్చేస్తానని చెప్పి బయటకు వెళ్ళారు. నాన్నమ్మ పక్కింటివాళ్ళకి మనవడు పుట్టాడని చూసి రావటానికి వెళ్ళింది. నేను సరదాగా మొక్కల చుట్టూ ఉన్న గడ్డి పరకల్ని తీసి పాదులు చేస్తున్నాను. ఇంతలో పద్మ హడావుడిగా పెరట్లో ఉన్న నా దగ్గరకు వచ్చింది. ముందు హాలు గది గడియ వేసుకోమని నాన్నమ్మ చెప్పింది కానీ... ఈ కాస్త పనీ అయ్యాక ఎలాగూ ఇంట్లోకి వెళ్తాగదా అనుకుంటూ బద్ధకించాను. "అంకుల్ ఇంట్లో లేనట్లున్నారే...ఇప్పుడెలా? ఇనిస్టిట్యూట్ నుంచి వస్తోంటే వెంటపడి గొడవ చేస్తున్నాడని చెప్పానే...అతన్ని తీసుకువచ్చాను..." అంది కంగారు కంగారుగా.

పద్మ రోజూ సాయంకాలం పూట కంప్యూటర్ క్లాసులకి వెళ్తోంది. ఎవరో అతను వెంటబడి ప్రేమా, దోమా అంటూ వేధిస్తున్నాడని చెప్పింది. పద్మకు తల్లి లేదు. సవతి తల్లి నోరు చాలా పెద్దది. పద్మలో ఏ తప్పు కనిపిస్తుందా అని అరవడానికి సిద్ధంగా ఉంటుంది. ప్రేమా గీమా అంటూ ఏవైనా పిచ్చి వేషాలేస్తే, చదువు మానిపించి ఇంట్లో కూర్చోబెడతానని వార్నింగ్ ఇచ్చిందావిడ. ఇప్పుడితను పక్క పక్కనే నడుస్తూ రావడం...మాట్లాడబోవటం...ఎవరైనా చూసి పిన్నికి చెబితే ఎంత రభస అవుతుందో అని పద్మ భయపడుతుంటే...నేనే ఒక సలహా ఇచ్చాను.

మా ఇల్లు దారిలోనే కాబట్టి ఫ్రెండ్ ఇంట్లో కూర్చుని మాట్లాడుకుందాం రమ్మని చెప్పి తీసుకువస్తే, నాన్నగారితో గట్టిగా చివాట్లు పెట్టిద్దామని అన్నాను. అందుకే ఇప్పుడు అతన్ని తీసుకువచ్చిందన్నమాట.

నుదుటి మీద పడుతున్న జుట్టును వెనక్కితోసి, "నాన్న లేకపోతేనేం, నేనున్నాగా, చూడు...ఎలా దుమ్ము దులిపేస్తానో..." అన్నాను రెండు అరచేతుల్నీ కలిపి దులుపుకుంటూ.

"ఏయ్...మొహానికి మట్టి అంటుకుందే..." పద్మ అంటే, "ఇవేమైనా పెళ్ళిచూపులా, ఫర్వాలేదులే... పద..." అన్నాను.

"ఎందుకొచ్చిన గొడవలే గానీ... ఏదో మామూలుగా మాట్లాడు...గట్టిగా కోప్పడకు.." అంది బెదురుగా చూస్తూ.

పద్మకి భయమెక్కువ. చాలా పిరికిది. వెంటబడి వస్తున్నవాడితో గట్టిగా మందలిస్తూ మాట్లాడటానికీ భయమే. ఇంట్లో వాళ్ళతో ఏ మాట అయినా చెప్పుకోవటానికీ భయమే! బొత్తిగా నోరు లేదు!

"నీకెందుకు...నేను మాట్లాడతాగా...నువ్వుండు...." అంటూ లోపలకి వచ్చాను.

వీరనారిలా చాలా ఆవేశంగా వచ్చిన నేను...హాలు గది గుమ్మం దగ్గరే రెప్పవేయటం కూడా మరిచిపోయినట్లుగా విభ్రాంతిగా-ఒక క్షణం నిలబడిపోయాను!

సోఫాలో కొంచెం వెనక్కి ఆనుకుని కూర్చుని మాగజైన్ తిరగేస్తున్న అతనిని చూసి...ఇదేమిటి పద్మను అల్లరిపెట్టే ఆకతాయి కుర్రాడిలా ఉన్నాడేమిటనుకున్నాను.

నిజం చెప్పాలంటే....మోహనరాగమూ...హో...మూర్తివంతమాయె అన్నట్లుగా ఉన్నాడు. పసిమి రంగులో, చక్కని కనుముక్కు తీరులో అందంగా మాత్రమే కాదు, చదువు సంస్కారం కలవాడిలా ఉన్నాడు! ఇతని గురించి పద్మ కాకుండా ఇంకెవరైనా అలా చెప్పి ఉంటే అస్సలు నమ్మేదాన్ని కాదేమో! పద్మ తమాషాకైనా అసత్యాలు...అతిశయోక్తులు గానీ చెప్పదని నాకు తెలుసు..

ఆకారానికీ, అంతరంగానికీ పొంతన లేకపోవటమనే విషయానికి ఇతనే నిర్వచనంలా ఉన్నాడు! ఎలా ఉంటే ఏమిటి....ప్రవర్తన సవ్యంగా లేనప్పుడు ఖండించాల్సిందే!

అతను కూర్చున్న సోఫాకు ఎదురుగా కుర్చీని ఆనుకుని నిలబడి ఒకే ఒక క్షణం నిశితంగా చూశాను. ఇతనేమిటి....పద్మను అల్లరి చేయటమేమిటి..ఛ...ఛ...నిజం కాదు అనిపించింది. మళ్ళీ పద్మ అబద్ధం చెప్పే రకం కాదుగా...అనుకుంటూ..."ఏం చదివారు...?" అనడిగాను. స్టూడెంటులా అనిపించలేదు...అందుకే "ఏం చదువుతున్నారు?" అనడగలేదు.

అతని కళ్ళల్లో కొంచెం విస్మయం కనిపించింది. చేతిలోని మేగజైన్ టీపాయ్ మీద పెట్టేస్తూ "ఏదో మామూలు చదువే...ఫుల్‌స్టాప్ పెట్టి చాలానాళ్ళయింది..." అన్నాడు.

"ఉద్యోగం...?" ఇంటర్వ్యూ చేస్తున్నదానిలా అడిగాను.

లేదన్నట్లుగా తల అడ్డంగా ఊపుతూ పెదవులు విరిచాడు.

"నిరుద్యోగులన్నమాట...!" అంటూ నేనూ కూర్చుని విసురుగా "పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం ఉందా...?" అనడిగాను.

"అబ్బే...ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదండి..." పెదవుల మీదికి చిరునవ్వు వచ్చింది.

ఉద్యోగం లేదు కాబట్టి పెళ్ళి ఆలోచన లేకపోవటం బాగానే ఉంది. మరి ప్రేమ మాత్రం ఎందుకూ...కాలక్షేపం కాబోలు!

"ప్రేమ... అంటే.. మీ ఉద్దేశ్యం ఏమిటి?" సూటిగా అడిగాను. నేను తీసుకోబోయే క్లాస్‌కి నాందీ సూచనగా.

"ప్రేమంటే...ప్రేమే...నాకేం కోపం లేదు..." అతని కళ్ళల్లో కనిపించిన అల్లరి నవ్వుకు నాకు చాలా ఆవేశం వచ్చేసింది.

"ఉద్యోగం లేదు...పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం లేదు! మరి ప్రేమంటూ ఆడపిల్లల వెంటబడటం మాత్రం ఎందుకండీ...? కాలక్షేపమా?" నేను అంత ఆవేశంగా అడుగుతున్నా...అతనేం బెదురు లేకుండా తాపీగా చిదానంద స్వామిలా చిరునవ్వుతోనే చూస్తుండటంతో నాకు చిర్రెత్తింది.

"ప్రేమనేది...అపురూపమైన మధుర భావన! అది ఏ ఇద్దరి మధ్యనైనా పువ్వు వికసించినంత


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040-23747777 , 9391999999



FREE online Registration &
Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | ఏలూరు |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

సహజంగా కలగాలి...! వెంటబడి వేధిస్తే...మొగ్గ వికసిస్తుందా...ప్రేమ పుడుతుందా..? పైకి సంస్కారవంతుల్లా కనిపిస్తున్నారు..ఇలా ఆకతాయిలా...''

నా మాటలకు మధ్యలోనే అడ్డు వచ్చి ''ప్రేమ గురించి...ఏంటన్నారూ...మీరు చెప్పింది ఏదో బావున్నట్లుందే...మళ్ళీ ఓ సారి చెప్పండి...'' అనేసరికి నేను కోపం ఆపుకోలేకపోయాను.

''మీకు..వేళాకోళంగా ఉందా....ప్రేమా అంటూ వెంటబడటం...మీకు చెలగాటమే కావచ్చు. అమ్మాయలకది ఎంత సంకటంగా ఉంటుందో మీకెందుకు అర్థం కాదు..?'' ప్రేమించానని అనగానే మీ అందానికి అమ్మాయిలు పడిపోతారని మీ ఉద్దేశ్యం... అవునా?''

అతని పెదవుల మీది చిరునవ్వు మాత్రం చెక్కు చెదరలేదు. ''థేంక్స్...'' అన్నాడు.

''దేనికీ?'' అర్థంకాక అడిగాను.

''మీరిచ్చిన కాంప్లిమెంటుకి! ఒకమ్మాయి నోటి నుండి నా అందం గురించిన మాట వినటం ఇదే మొదటి సారి మరి!'' అన్నాడు.

''అందం గురించి కాదు, మీ ప్రవర్తనను ప్రశంసిస్తే అప్పుడు ఆనందించండి...మీరంటే ఆసక్తి చూపించే అమ్మాయి వెంటపడాలి గానీ ఇష్టం లేదు అని మొత్తుకుంటున్న వాళ్ళని ఇబ్బంది పెట్టడం...''

వెనక నుండి ''సుజనా...సుజనా..'' అంటూ పద్మ మెల్లగా పిలవడం వినిపించి మాటలు ఆపి అటు వేపు చూశాను. అరచేత్తో నుదురు మీద కొట్టుకుంటూ దగ్గరకు రమ్మని పిలిచింది.

పద్మ దగ్గరకు వెళ్ళి, ''నువ్వు మాట్లాడలేవు సరే, నేనడుగుతున్నా నువ్వెందుకే అంత కంగారు పడిపోతున్నావ్?'' అన్నాను కొంచెం చిరాగ్గా.

''అది కాదే బాబూ... నీ ధోరణి నీదే గానీ నేను పిలుస్తున్నా నువ్వు వినిపించుకోవటం లేదు. నేను తీసుకు వచ్చింది ఇతన్ని కాదే...ఇతనెవరో నాకు తెలియదు!'' అంది.

ఒక క్షణం నాకు మతిపోయినట్లయింది. తెల్ల మొహం వేశాను.

ఛీ...ఛీ...వెనకా ముందూ ఆలోచించకుండా ఇంత తెలివితక్కువగా ప్రవర్తించానేమిటీ...నన్ను నేనే తిట్టుకున్నాను. అయినా పద్మ లోపలకు వచ్చిన ఆ కాస్త టైములోనే అతనేమయ్యాడూ, ఇతనెప్పుడు వచ్చాడూ...ఎవరి కోసమో...అయోమయంగా అనిపించింది.

అతని దగ్గరకు వచ్చి మెల్లగా ''సారీ...నా ఫ్రెండుని ఎవరో...అల్లరి చేస్తుంటే...తొందరపడి..'' అంటూ నసుగుతుంటే అతను చిరునవ్వుతో ''మీరు చెప్పకుండానే సీన్ నాకర్థమైంది! నేను వచ్చేటప్పటికి ఇక్కడున్న అతన్ని 'విశ్వనాథంగారున్నారా?' అనడిగితే తడబడుతూ 'ఉన్నారు' అని చెప్పి కంగారుగా వెళ్ళిపోయాడు. మీరు అతని గురించే మాట్లాడుతున్నారని ఊహించాను'' అన్నాడు.

''మీరు... నాన్నగారి కోసం వచ్చారా? ఇంతకు ముందే బయటకు వెళ్లారు. కాసేపటిలోనే వచ్చేస్తానని చెప్పారు...'' అన్నాను.

''లాయరు రామబ్రహ్మంగారితో కలిసి వస్తానని చెప్పాను! ఎవరో ముఖ్యమైన క్లయింట్ రావటంతో ఆయన ఆగిపోయారు...'' అంటూ తన పేరు 'విష్ణు' అని చెబుతూ పరిచయం చేసుకున్నారు.

నేనూ పద్మని పిలిచి పరిచయం చేసి సంగతంతా చెప్పి ''మీరు...వేరే అని ఎందుకు చెప్పలేదూ?'' అని అడిగాను.

''నేను...నేనేగా...వేరే అని ఎలా చెబుతానూ?'' తమాషాగా అనేసరికి నవ్వాం. పద్మని అక్కడే కూర్చోమని చెప్పి నేను లోపలకి వెళ్ళి మూడు గ్లాసులతో నిమ్మకాయ జ్యూస్ తెచ్చాను.

రెండు నిమిషాల తర్వాత విష్ణు పద్మ చేతికి తన ఫ్రెండ్ సిఐ నెంబరు ఇచ్చి ''మళ్ళీ ఎప్పుడైనా అల్లరి చేస్తే ఫోన్ చేసి చెప్పండి. వెంటనే స్టేషనుకి తీసుకెళ్ళి పెళ్ళి చేస్తారు...ప్రేమ పిచ్చి వదిలిపోతుంది! అయినా మీకు అంత అవసరం రాకపోవచ్చునేమో...మీ ఫ్రెండ్ ఝాన్సీ రాణియే ఆ పనిచేయగలరు!'' అన్నారు.

''ఝాన్సీ రాణి ఎవరూ?'' పద్మ అడిగింది. నాకూ ఆ సందేహం వచ్చింది.

''ఇంకెవరు...'' అంటూ నా వైపు చిరునవ్వుతో చూశారు. ''ఆ మధ్య రోటరీ క్లబ్ వాళ్ళు కండక్ట్ చేసిన ఎలక్యూషన్ కాంపిటీషన్‌లో మీ స్పీచ్ విన్నాను. ఆరోజు మీకు నేను పెట్టుకున్న పేరది!''

నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది. అతను చెప్పిన విషయమంతా విన్నాక. కాలేజీ స్టూడెంట్స్‌కు రోటరీ క్లబ్ వాళ్ళు 'సమాజం పట్ల యువతీ యువకుల బాధ్యత' అనే టాపిక్ మీద వక్తృత్వ పోటీ నిర్వహించారు. కళాక్షేత్రం హాలుకి ఫ్రెండుని కలవటానికి వచ్చి వెళ్ళిపోతున్న విష్ణు నా స్పీచ్ మొదలయ్యేసరికి ఇంటరెస్టింగ్‌గా అనిపించి, నిలబడే వింటూ ఉండిపోయారట. వెళ్తూ 'ప్రైజు ఈ ఝాన్సీరాణికి వచ్చిందో లేదో ఫోను చేసి చెప్పమని' ఫ్రెండుతో అన్నారట. ఇద్దరికీ నా పేరు తెలియనందున అలా అనుకున్నామని అన్నారు. మరునాడు నా పేరుతో పాటు ప్రైజు నాకే వచ్చిందనే విషయం ఫ్రెండు తెలియజేశాడట. ఇదంతా చెప్పి ''మంచి కొటేషన్స్‌తో మీ స్పీచ్ ప్రవాహంలా సాగిపోవటం, మాటల్లో కనిపించిన ఆవేశం నాలాంటి వాళ్ళనే కాదు, జడ్జీలను కూడా బాగా ఇంప్రెస్ చేశాయనుకుంటా, అందుకే ఫస్ట్ ప్రైజు వచ్చింది! ఇప్పటికీ నాకు ఒక వాక్యం బాగా గుర్తుండిపోయింది. అది...'ప్రతీ యువతీ, యువకుడూ నైతికత అనే కరవాలాన్ని ధరించి ఎక్కడ అన్యాయం, అక్రమం కనిపించినా ఖండించే ధైర్యం, సాహసం కలిగి ఉండాలి!' కరెక్ట్‌గానే చెప్పానా...?'' అని అడిగేసరికి సంభ్రమాశ్చర్యాలతో నాకు ఒక క్షణం నోట మాట రాలేదు!

నా శరీరం మొత్తం గాలిలోకి లేచి గిర్రున తిరిగినట్లనిపించింది! నిజాయితీగా చేశారనిపించే ప్రశంసకి ఇం...త పారవశ్యం కలుగుతుందా..?!

ఇంతలో నాన్నగారు వచ్చారు.

విష్ణు వస్తారని నాన్నగారికి ముందే తెలుసు కాబోలు. ''మీరు వచ్చేలోగా వచ్చేద్దామనుకుని వెళ్ళాను...సారీ...లేటయింది'' అన్నారు.

''ఫరవాలేదు...నేనే కొంచెం ముందుగా వచ్చినట్లున్నాను.'' అని విష్ణు అన్నారు.


పద్మ, నేను లోపలకు వచ్చేశాం. పద్మ ఇంటికి వెళ్తానంటూ బయలుదేరింది. ''నీకు బొత్తిగా జికె శూన్యమని నాకీ రోజే తెలిసిందే...'' అంది నవ్వు మొహంతో.

''ఎందుకనో?''

''లేకపోతే ఏమిటి...అతన్ని చూడగానే ఆవారా టైపు కాదని ఎవరికైనా ఇట్టే తెలుస్తుంది. నీకు తెలియలేదటే ఏమనుకోవాలే? అయినా నలకూబరుడు లాంటి అబ్బాయి నన్ను ప్రేమించానంటూ వెంటబడితే...మా పిన్నినీ, ఈ పాడు ప్రపంచాన్నీ వదిలేసి పక్షిలా అతని వెంట అడవికైనా ఎగిరిపోతాను గానీ 'రక్షించవే బాబూ' అంటూ నీకు మొరపెట్టుకుంటానా చెప్పు...''

''నీ మాటల మీదున్న నమ్మకంతో నేను దాడి చేస్తే నాకు జనరల్ నాలెడ్జి శూన్యమంటావా? సరిగ్గా ఆ సమయానికే వాడెవడో వెళ్ళిపోవడం...ఇతను రావటం జరుగుతాయని నేనెలా అనుకుంటానూ! నీ ఉద్దేశ్యం ఏమిటే...అబ్బాయి అందంగా ఉంటే చాలా, ఏం ఆలోచించకుండా ఓకే చేసేస్తావా? అందమైన విలన్లూ ఉంటారు తెలుసా? అసలు నీకే జికె జీరో అని నాకనిపిస్తోంది!''

(మిగతా వచ్చేవారం)





# కలవారి కోడలు

- గోగినేని మణి

**4వ వారం**

“అందం కాదు, చూస్తుంటే పెద్దమనిషి తరహా తెలియటం లేదా?”

“నీకు...వయసు మీరిన వాడిలా...పెద్ద మనిషిలా అనిపించాడా? నాకలా కనిపించలేదే!” సరదాగా జోక్ చేశాను.

“అయితే ఇంకేం అతనికి పెళ్ళి అయిందో, లేదో వాకబు చేయమని అంకుల్‌కి చెబుతానుండు. అసలే నిన్నతను బాగా మెచ్చేసుకున్నాడు కూడా కదా!” అని నవ్వుతూనే “అమ్మో...చాలా టైమయిపోయింది. ఇంకా లేటయితే మా పిన్ని ముందు నా పెళ్ళి చేసేస్తుంది” అంటూ వెళ్ళిపోయింది.

రెండు నిమిషాల తర్వాత నాన్నమ్మ లోపలకు వస్తూ “ఎవరే ఆ అబ్బాయి” అని నన్నడిగింది. నేను పరధ్యానంగా “నలకూబరుడు” అనేశాను. “ఏమిటీ...బకాసురుడా, అలాంటి పేరు కూడా పెట్టుకుంటారా?” అంది విస్తుపోతూ.

నాకు నవ్వొచ్చింది. “ఛ...అదేం కాదులే...మనకి తెలిసిన వాళ్ళు కాదు. నాన్న కోసం వచ్చారు.”

“అబ్బాయి చందమామలా ఉన్నాడు!” తనలో తను అనుకుంటున్నట్లుగా మెల్లగా అంది.

***

ఆ రాత్రి భోజనాల దగ్గర నాన్నగారు అతని గురించి చెప్పారు. రెండు రోజుల క్రితం రామబ్రహ్మం అంకుల్ ఇంటికి నాన్నగారు వెళ్ళినప్పుడు విష్ణును పరిచయం చేశారట. వాళ్ళది హైదరాబాదు. ఇక్కడకు మూడు గంటల ప్రయాణంలో ఉన్న ఊరిలో వాళ్ళకి భూములేవో ఉన్నాయి. కౌలు చేస్తున్న రైతులు వీళ్ళకేమీ ఇవ్వటం లేదు. బిజినెస్‌లో వచ్చిన ఒడిదుడుకుల వల్ల డబ్బు అవసరం కొద్దీ ఆ భూముల్ని అమ్మేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఆ ఊళ్ళో నాన్నగారికి తెలిసిన వాళ్ళు ఉన్నారు. అందుకని నాన్నగారిని కూడా వెంటబెట్టుకుని వెళ్తే, తెలిసిన వాళ్ళ ద్వారా ఆ భూములకు మంచి రేటు రావచ్చని రామబ్రహ్మం అంకుల్ సలహా ఇవ్వటంతో ఆ విషయం మాట్లాడడానికే విష్ణు మా ఇంటికి వచ్చారని నాన్నగారు చెప్పారు.

అనుకున్నట్లుగానే నాన్నగారు కూడా వాళ్ళిద్దరితో కలిసి ఆ ఊరు వెళ్ళి సాయంకాలానికి వచ్చారు. “వెళ్ళిన పని అయిందా?” అని నాన్నమ్మ అడిగింది.

నాన్నగారు చెప్పిన సంగతులు వింటోంటే ఆశ్చర్యంగా అనిపించింది! ఆ ఊళ్ళోని వాళ్ళ భూముల్ని మంచి ధరకే కొనటానికి కొందరు ముందుకు వచ్చినా విష్ణు మనసు మార్చుకున్నారట! దానికి కారణం కౌలు చేస్తున్న రైతుల పరిస్థితిని స్వయంగా చూసి తెలుసుకోవటమే.

ఆ రైతులు కొన్ని సంవత్సరాల నుండీ విష్ణు వాళ్ళకి కౌలు ఇవ్వకపోవటం నిజమే. అయితే వాళ్ళకి వస్తున్న రాబడి కూడా చాలా కొద్దిగా అంతంత మాత్రంగానే ఉండటంతో వాళ్ళు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నారు. ఈ రెండు సంవత్సరాల నుండీ పంటలు బాగా పండటంతో వాటికి కూడా మంచి రేటు వచ్చింది. వాటిని ఇప్పుడు అమ్మటం వలన విష్ణు వాళ్ళకి లాభమే గానీ కౌలు చేస్తున్న రైతులకు మాత్రం తేరుకోలేని దెబ్బ అవుతుంది. కొన్ని సంవత్సరాలుగా ఎన్నో కష్టనష్టాల కోర్చి సాగుచేస్తున్న రైతుల దగ్గర్నుండి లాభాలు వస్తున్న తరుణంలో ఆ భూముల్ని తీసేసుకోవడం విష్ణుకు చాలా దారుణంగా అనిపించి, వాళ్ళకే వదిలెయ్యాలని నిర్ణయించుకున్నారట! ఆర్థికంగా ఇబ్బందులున్న పరిస్థితుల్లో అటువంటి నిర్ణయం తీసుకోవటం సమంజసం కాదని, బాగా ఆలోచించుకోమని అంకుల్ విష్ణుకు నచ్చచెప్పబోతే...విష్ణు స్థిరంగా ఒకే మాట చెప్పారట.

“ఇన్నాళ్ళూ రైతులు కౌలు ఇవ్వటం లేదని అనుకుంటున్నామే తప్ప వాళ్ళెలాంటి పరిస్థితుల్లో ఉన్నారో మేం పట్టించుకోలేదు. ఇప్పుడు చూశాకనే తెలిసింది... ఆ భూముల మీద న్యాయమైన హక్కు వాళ్ళదేనని! ఉచితంగా పొందినట్లు అనిపించకుండా ఏదో నామమాత్రపు ధర నిర్ణయించి, వాళ్ళ అప్పులన్నీ తీరాక కొంచెం కొంచెంగా ఇవ్వొచ్చునని చెబుతాను. అమ్మా, నాన్న కూడా నా నిర్ణయాన్ని ఎప్పుడూ కాదనరు” అని.

ఇదంతా చెప్పి నాన్నగారు అన్నారు. “ఆ భూముల్ని కౌలు చేస్తున్న రైతులకే రాసి ఇచ్చేస్తామని అతను చెప్పినప్పుడు వాళ్ళ సంబరం చూడాలి....అంతా ఇంతా కాదు! పరిస్థితులన్నీ బాగున్నప్పుడయితే ఫరవాలేదు గానీ...వాళ్ళకే బాగా లేకపోయినా అటువంటి నిర్ణయం తీసుకోవటం మాత్రం చాలా గొప్ప విషయంగా అనిపించింది!”

నాన్నగారి కళ్ళల్లో ప్రశంస స్పష్టంగా కనిపించింది.

నాన్నమ్మ కూడా ''అవున్నిజమే...'' అంటూ తలాడించింది.


నలకూబరుడిలో దానకర్ణుడి అంశ కూడా ఉందన్నమాట అనుకున్నాను.

***

వారం రోజుల తర్వాత భవానీ ఆంటీ ఫోన్ చేస్తే రామబ్రహ్మం అంకుల్ వాళ్ళింటికి వెళ్ళాను. ఆంటీకి సంగీతం వచ్చు. తనకి వచ్చిన విద్యని ఎవరికైనా నేర్పాలనే సరదా కూడా ఉంది. వాళ్ళమ్మాయి కరుణకి నేర్చుకోవాలనే ఆసక్తి లేదు. ఆపైన ఇప్పుడు బెంగుళూరులో జాబ్ చేస్తోంది. అందుకే పాటలంటే నాకున్న ఆసక్తిని గమనించి ఆంటీ నేర్పిస్తానని అంటే...వారానికి రెండు సార్లు వచ్చి లలిత సంగీతం నేర్చుకుంటున్నాను. ఆ తర్వాత ఆంటీకి కాసేపు నేను స్పోకెన్ ఇంగ్లీషు నేర్పించాలి. ఆ విధంగా మేమిద్దరం ఒకరికొకరం గురువులం, శిష్యులం!

''ఏమిటి ఆంటీ రేపు క్లాసుకి వస్తాగా, ఈ రోజు రమ్మని ఫోన్ చేశారేం?'' అడిగాను.

''నీ ఫ్రెండ్ కరుణ వచ్చింది. మళ్ళీ రేపు వెళ్ళిపోతుందని రమ్మన్నాను'' అన్నారు. లోపలి నుండి కరుణ ''ఏయ్ సుజనా...వచ్చావా!'' అని పలకరిస్తూ వచ్చి కూర్చుంది. ఆంటీ ముభావంగా ఉండడం చూసి 'విషయం ఏమిటన్న' ట్లుగా కరుణ వేపు చూశాను. ''మామూలే, కొత్త సంగతేం కాదులే'' అంటూ నవ్వింది.



కరుణ చదువు పూర్తి చేసి ఉద్యోగం చేస్తోంది కాబట్టి ఇక పెళ్ళి చేసెయ్యాలని భవానీ ఆంటీ తాపత్రయపడుతున్నారు. కరుణ పెళ్ళి వద్దంటూ మొండికేస్తోంది. భవానీ ఆంటీ ఇద్దరు అక్కయ్యల పిల్లలిద్దరూ కూడా భర్తలతో ఏవో మనస్పర్థలొచ్చి విడాకులు తీసుకున్నారు. వాళ్ళని చూసినందువలనేమో కరుణకు పెళ్ళి పట్ల వైముఖ్యం ఏర్పడిందనుకుంటాను.

''కన్నవాళ్ళని, పుట్టిపెరిగిన ఇల్లు వాకిలినీ వదిలిపెట్టి ఎవరింటికో వెళ్ళి వాళ్ళు చెప్పినట్లు బ్రతకటమెందకూ...స్వేచ్ఛగా, హాయిగా నేనిలాగే ఉంటాను!'' అని కరుణ అంటుంది. ఎవరకో సమస్యలొస్తే, అలాంటివి మనకెదురవకుండా జాగ్రత్తలు తీసుకోవటానికి ప్రయత్నించాలే తప్ప పూర్తిగా పెళ్ళే మానుకుంటాననటం ఏమిటని ఆంటీ అంటారు. నాకూ అదే కరెక్టనిపిస్తుంది. ఇప్పుడేదో మంచి సంబంధం వచ్చిందట. కరుణ పాత పాటే పాడుతోందని ఆంటీ చిరాగ్గా అన్నారు.

నేనూ కరుణకి నచ్చచెప్పటానికి ప్రయత్నించాను. ''కరుణా...నీ పట్టుదల ఏంటో నాకూ అర్థం కావటం లేదే! పెళ్ళితో పుట్టి పెరిగిన ఇల్లు వదిల పెట్టాలని అంటున్నావు. ఏం, నువ్వు ఇప్పుడు మాత్రం ఉద్యోగం పేరుతో వేరే ఊళ్ళో ఉండడం ఏదా? ఆడపిల్లయినా, మగపిల్లయినా చిన్నప్పటి నుండీ ఇంట్లో తల్లిదండ్రుల మాటను, స్కూల్లో మాష్టర్ల ఆదేశాల్నీ, ఆఫీసుల్లో బాస్‌ల ఆజ్ఞల్నీ వినాల్సిందేగా? అలాగే భార్యాభర్తలిద్దరూ కూడా ఒకరి మాటను ఒకరు వింటారు....మన్నిస్తారు.సర్దుబాటును స్వేచ్ఛ పోగొట్టుకోవటమని ఎందుకనుకోవాలీ? పెళ్ళి అంటే మధురమైన స్నేహబంధమనుకోవాలి గానీ ఒకరికి బందీగా మారటమనుకోవటమేమిటీ..? పెళ్ళిని కాదనుకుంటే జీవితాంతం మన వెంట ఉండే ప్రియనేస్తాన్ని పోగొట్టుకోవటమే అవుతుంది...జీవితంలోకి రాబోతున్న వసంతాన్ని వద్దని చేతులడ్డం పెట్టటంలా ఉంటుంది!'' నాటకీయంగా మాట్లాడుతున్నానేమోనని నాకే అనిపించి నవ్వొచ్చింది.

''ఇంకో మాట కూడా చెప్పనా? పెళ్ళితో మనకు అత్తవారిల్లూ ఏర్పడుతుంది. బంధువులూ, ఆత్మీయులూ రెట్టింపవుతారు! ఒకరికి ఇద్దరమైనట్లే సుఖ సంతోషాలూ రెట్టింపు పెరుగుతాయి! అర్థమైందా...?'' అంటూ నవ్వాను.

''చాలా బాగా చెప్పారు...'' ఆ మాటలకి వెనక్కి తిరిగి చూశాను.

నవ్వు మొహంతో...విష్ణు!

అక్కడకు ఎప్పుడు వచ్చారో గమనించలేదు. ఆశ్చర్యంగా చూస్తుంటే ఆంటీ చెప్పారు.

విష్ణు ఇక తరచూ వైజాగ్ రావాల్సిన పనులుండటంతో హోటల్లో రూము తీసుకోవాలనుకుంటుంటే,

ఖాళీగా ఉంటున్న మేడమీద గదిలో ఉండొచ్చని అంకుల్ విష్ణుకు నచ్చజెప్పి ఎలాగో ఒప్పించారట. అంతకు ముందు రోజే విష్ణు వచ్చారని అర్థమైంది.

కరుణకు ఫోన్ వస్తే సెల్ తీసుకొని లోపలకు వెళ్ళింది. ఏదో తీసుకురావటానికేమో ఆంటీ కూడా "ఇప్పుడే వస్తాను..." అంటూ లోపలకి వెళ్ళారు.

"ఏమిటలా చూస్తున్నారు? మీ ఉపన్యాసం ఎక్కడ ఉంటే నేనూ అక్కడ ప్రత్యక్షమై పోతున్నాననా...?" అంటూ నా ఎదురుగా ఉన్న సోఫాలో విష్ణు కూర్చున్నారు.

నాకు కొంచెం సిగ్గుగా అనిపించింది. నేనేం మాట్లాడినా ఉపన్యాస ధోరణిలోకి దిగిపోతానని పరిహాసం కాబోలు! ఆ మాటే అన్నాను.

"ప్రేమ, పెళ్ళి గురించి...మీ అభిప్రాయాలు నచ్చాయి. నిజం చెప్పాలంటే నేను మీ మాటలకు అభిమానినైపోయాను! వేళాకోళం కాదు!" కళ్ళల్లో మాత్రం అల్లరి నవ్వు కనిపిస్తోంది.

"మీరు కాదని అన్నా గానీ, మిమ్మల్ని చూస్తుంటే వేళాకోళం చేస్తున్నారని తెలిసిపోతోంది!" అన్నాను.

"అయితే మీరు చాలా పొరబడుతున్నారు. నా మాటల్లో మీకు పరిహాసం కనిపిస్తే, అది రవ్వంతే...ప్రశంసే మరింత!" అన్నారు చిరునవ్వుతో.

నేను ఇంకేం మాట్లాడలేదు. నా పెదవుల పైకి చిరునవ్వు వచ్చింది.

మొత్తానికి ఏ కారణం వల్లనయితేనేం కరుణ పెళ్ళికి ఒప్పుకుంది. కాకపోతే ఒక సంవత్సరం వరకూ పెళ్ళి తలపెట్టకూడదని షరతు పెట్టింది. దానికి ఆంటీ కూడా సంతోషంగానే అంగీకరించారు. కరుణ నాతో ఒక మాట అంది. "ఈ సంవత్సరంలో నీ పెళ్ళి అయిపోతే, పెళ్ళి గురించి అప్పుడు నీ అభిప్రాయం స్వానుభవంతో చెప్పు" అని.

"దీనికి అనుభవం అక్కర్లేదు. ఒంటరిగా ఉన్నా, పెళ్ళి చేసుకున్నా సమస్యలనేవి ఏవో ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. కాదనటం లేదు. కాకపోతే ఆ సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకునే నేర్పు, ఓర్పు ఉండాలంతే!" మళ్ళీ ఉపన్యాస ధోరణిలోకి దిగిపోతున్నానిపించి విష్ణు వేపు చూస్తూ నవ్వేశాను. నేనే ఉద్దేశ్యంతో నవ్వానో విష్ణుకూ అర్థమైనట్లుంది. తనూ నవ్వారు.

విష్ణు నవ్వు ఆహ్లాదకర అనుభూతిని కలగిస్తుందని మొదటిసారిగా నాకనిపించింది!

***

బిజినెస్ పనుల మీద విష్ణు తరచూ వైజాగ్ వస్తున్నారు. అంకుల్ వాళ్ళింట్లో నేను రెండు మూడు సార్లు కలవడం జరిగింది. హైద్రాబాద్‌లో ఉండే విష్ణు వాళ్ళ లాయరు పరమేశం గారే విష్ణుకు రామబ్రహ్మం అంకుల్‌ని పరిచయం చేశారట. విష్ణు వాళ్ళ వ్యవహారాలకు సంబంధించి సలహాలు, సూచనలు అంకులే ఇస్తున్నారనుకుంటాను.

ఎవరితోనైనా సరే మృదువుగా, మర్యాదగా మాట్లాడే విష్ణు మాటతీరును, తెలివితేటల్నీ, మంచితనాన్నీ అంకుల్ మెచ్చుకోవటం విన్నాను. అంకుల్ మాటలు నూటికి నూరుపాళ్ళు నిజమని నేనూ అనుకున్నాను.

ఆరోజు...

ఉదయమే లేచి తలస్నానం చేసి కొత్త బట్టలు వేసుకున్నాను. నాయనమ్మ నా చేత దేముడి ముందు కొబ్బరికాయ కొట్టించింది. ప్రతీరోజూ స్నానం చేశాక నాన్నమ్మ పూజ చేసుకునే విగ్రహాల ముందు కూర్చుని అయిదు నిమషాలు నేనూ ధ్యానం చేస్తాను. పుట్టిన రోజున మాత్రం దీపారాధన, కొబ్బరికాయ కొట్టడం నాన్నమ్మ నాతోనే చేయిస్తుంది.

ఆ సంవత్సరం నాన్నగారు లేకుండా జరుగుతున్న మొదటి పుట్టినరోజు. ముందు రోజే విష్ణు, రామబ్రహ్మం అంకుల్ వాళ్ళతో నాన్నగారు నెల్లూరు వెళ్ళారు. విష్ణు వాళ్ళ బిజినెస్ వ్యవహారం అయినా, నాన్నగారూ ఉంటే తనకి కొంచెం సహాయంగా ఉంటుందని అంకుల్ మరీ మరీ అనడంతో వెళ్ళక తప్పింది కాదు.

పద్మని రమ్మన్నాను. పదిగంటలప్పుడు వచ్చింది. మధ్యాహ్నం వరకూ ఉండి నాతో కలిసి భోజనం చేసి వెళ్ళింది. మామూలుగా అయితే సాయంకాలం నేనూ, నాన్నగారూ బీచ్‌రోడ్‌లోని కాళికా ఆలయానికి వెళ్ళేవాళ్ళం. ఒక్కదానికీ వెళ్ళాలనిపించలేదు. నాయనమ్మ చేసిన చేగోడీలనీ, సున్నుండలనీ నాలుగు పాకెట్స్‌లో సర్దాను. రాజవ్వకి, ఆమె మనవలకీ కొన్న బట్టల్ని తీసుకొని నాన్నమ్మకి చెప్పి బయటకు వచ్చాను.

నేను ఇంటర్‌లో చేరిన మొదటి సంవత్సరం అనుకుంటాను రాజవ్వతో నాకు పరిచయం కలగింది. స్కూటీ సడన్‌గా ఆగిపోతే, దగ్గరలో ఉన్న మెకానిక్ షెడ్‌లో ఇచ్చి బస్సు ఆ రూటులో ఏది వస్తుందా అని ఆలోచిస్తూ నిలబడ్డాను. చెట్టు క్రింద వేరుశనగకాయలు బుట్ట పెట్టుకొని కూర్చున్న అవ్వ "ఎండలో నిలబడినావేటి తల్లీ...నీడలోకి రామ్మా..." అని పిలిచింది. అది చాలా చిన్న విషయమే కావచ్చు...కానీ నాకు మాత్రం ఆమె పిలుపులోని ఆదరానికి చాలా సంబరం కలిగింది!


ఎవరి గొడవ వాళ్ళు చూసుకోవటమనేది మామూలే. పక్కవాళ్ళ పట్ల అవసరంలో సానుభూతినీ, ఆప్యాయతనీ చూపించేవాళ్ళు మాత్రం విశిష్ట వ్యక్తులే! ఆరోజు ఆ చిన్నమాటలో అవ్వ కనబరిచిన ఆప్యాయతే మా మధ్య పరిచయానికి నాంది అయింది! నేను వెంటనే అవ్వ పక్కనే చెట్టు నీడలో నిలబడి మాటలు కలిపాను. వేరు శెనగకాయలూ కొని బ్యాగ్‌లో వేసుకున్నాను. అప్పటి నుండీ రెండు మూడు రోజులకోసారయినా రెండు నిమిషాలు అవ్వ దగ్గర ఆగి క్షేమసమాచారాలడిగి వేరుశెనగకాయలు కొనడం రివాజయిపోయింది.

అవ్వ కొడుకు యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అతనికి ముగ్గురు పిల్లలు. అవ్వ కోడలు కూలి పనికి వెళుతుంది. ఒక అబ్బాయిని నాన్నగారే సాగర్ నగర్‌లోని తన స్కూలులో ఫీజులు కట్టి చదివిస్తున్నారు. చిన్నపిల్లలు ఇద్దరూ ఇంటికి దగ్గరలో ఉన్న బడికి వెళ్తున్నారు. నా ప్రతి పుట్టిన రోజుకి అవ్వకి, పిల్లలకి బట్టలు, స్వీట్సు ఇవ్వడం అలవాటుగా మారింది. పార్టీలకి ఖర్చు పెట్టే మొత్తంలో నుండి కొంతలో కొంతయినా తగ్గించుకొని, దానిని అవసరమైన వాళ్ళకు సహాయంగా అందివ్వాలనే నాన్నగారి అభిప్రాయాన్ని ఆచరణలో పెట్టటానికి నాకిది మార్గంగా తోచింది.

బాగా మబ్బులు పట్టాయి. పావుగంటలో వెళ్ళి వచ్చెయ్యవచ్చని బయలుదేరి పోయాను. బీచ్‌రోడ్ మొదలుకి వచ్చేసరికి చినుకులు పడడం ప్రారంభం అయింది. ఇంకొంచెం ముందుకి వెళ్ళేసరికి పెద్దదయిపోయింది. ఏం చేయాలో తోచక స్కూటీ ఆపి మూసేసి వున్న కిళ్ళీబడ్డీ ముందు నిలబడిపోయాను. రెండు నిమిషాల్లోనే తగ్గిపోయేసరికి, బయలుదేరబోతున్న నేను పక్కన ఆగిన కారుని గమనించలేదు.

విష్ణు కారు దిగి వచ్చి "మీరేమిటి...ఇక్కడ..." అనగానే నేనూ ఆశ్చర్యంగా చూస్తూ "మీరు ఊరు వెళ్ళారనుకున్నానే..." అన్నాను.

చివరి నిమిషంలో డ్రాపయ్యానని చెప్పారు. తను కూడా ఉంటే అవతల వాళ్ళకి తన నిర్ణయం వెంటనే చెప్పాల్సిన మొహమాటం ఉంటుందని



ఖాళీగా ఉంటున్న మేడమీద గదిలో ఉండొచ్చని అంకుల్ విష్ణుకు నచ్చజెప్పి ఎలాగో ఒప్పించారట. అంతకు ముందు రోజే విష్ణు వచ్చారని అర్థమైంది.

కరుణకు ఫోన్ వస్తే సెల్ తీసుకొని లోపలకు వెళ్ళింది. ఏదో తీసుకురావటానికేమో ఆంటీ కూడా ''ఇప్పుడే వస్తాను...'' అంటూ లోపలకి వెళ్ళారు.

''ఏమిటలా చూస్తున్నారు? మీ ఉపన్యాసం ఎక్కడ ఉంటే నేనూ అక్కడ ప్రత్యక్షమై పోతున్నాననా...?'' అంటూ నా ఎదురుగా ఉన్న సోఫాలో విష్ణు కూర్చున్నారు.

నాకు కొంచెం సిగ్గుగా అనిపించింది. నేనేం మాట్లాడినా ఉపన్యాస ధోరణిలోకి దిగిపోతానని పరిహాసం కాబోలు! ఆ మాటే అన్నాను.

''ప్రేమ, పెళ్ళి గురించి...మీ అభిప్రాయాలు నచ్చాయి. నిజం చెప్పాలంటే నేను మీ మాటలకు అభిమానినైపోయాను! వేళాకోళం కాదు!'' కళ్ళల్లో మాత్రం అల్లరి నవ్వు కనిపిస్తోంది.

''మీరు కాదని అన్నా గానీ, మిమ్మల్ని చూస్తుంటే వేళాకోళం చేస్తున్నారని తెలిసిపోతోంది!'' అన్నాను.

''అయితే మీరు చాలా పొరబడుతున్నారు. నా మాటల్లో మీకు పరిహాసం కనిపిస్తే, అది రవ్వంతే...ప్రశంసే మరింత!'' అన్నారు చిరునవ్వుతో.

నేను ఇంకేం మాట్లాడలేదు. నా పెదవుల పైకీ చిరునవ్వు వచ్చింది.

మొత్తానికి ఏ కారణం వల్లనయితేనేం కరుణ పెళ్ళికి ఒప్పుకుంది. కాకపోతే ఒక సంవత్సరం వరకూ పెళ్ళి తలపెట్టకూడదని షరతు పెట్టింది. దానికి ఆంటీ కూడా సంతోషంగానే అంగీకరించారు. కరుణ నాతో ఒక మాట అంది. ''ఈ సంవత్సరంలో నీ పెళ్ళి అయిపోతే, పెళ్ళి గురించి అప్పుడు నీ అభిప్రాయం స్వానుభవంతో చెప్పు'' అని.

''దీనికి అనుభవం అక్కర్లేదు. ఒంటరిగా ఉన్నా, పెళ్ళి చేసుకున్నా సమస్యలనేవి ఏవో ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. కాదనటం లేదు. కాకపోతే ఆ సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకునే నేర్పు, ఓర్పు ఉండాలంతే!'' మళ్ళీ ఉపన్యాస ధోరణిలోకి దిగిపోతున్నానిపించి విష్ణు వేపు చూస్తూ నవ్వేశాను. నేనే ఉద్దేశ్యంతో నవ్వానో విష్ణుకూ అర్థమైనట్లుంది. తనూ నవ్వారు.

విష్ణు నవ్వు ఆహ్లాదకర అనుభూతిని కలగిస్తుందని మొదటిసారిగా నాకనిపించింది!

***

బిజినెస్ పనుల మీద విష్ణు తరచూ వైజాగ్ వస్తున్నారు. అంకుల్ వాళ్ళింట్లో నేను రెండు మూడు సార్లు కలవడం జరిగింది. హైద్రాబాద్‌లో ఉండే విష్ణు వాళ్ళ లాయరు పరమేశం గారే విష్ణుకు రామబ్రహ్మం అంకుల్‌ని పరిచయం చేశారట. విష్ణు వాళ్ళ వ్యవహారాలకు సంబంధించి సలహాలు, సూచనలు అంకులే ఇస్తున్నారనుకుంటాను.

ఎవరితోనైనా సరే మృదువుగా, మర్యాదగా మాట్లాడే విష్ణు మాటతీరును, తెలివితేటల్నీ, మంచితనాన్నీ అంకుల్ మెచ్చుకోవటం విన్నాను. అంకుల్ మాటలు నూటికి నూరుపాళ్ళు నిజమని నేనూ అనుకున్నాను.

ఆరోజు...

ఉదయమే లేచి తలస్నానం చేసి కొత్త బట్టలు వేసుకున్నాను. నాయనమ్మ నా చేత దేముడి ముందు కొబ్బరికాయ కొట్టించింది. ప్రతీరోజూ స్నానం చేశాక నాన్నమ్మ పూజ చేసుకునే విగ్రహాల ముందు కూర్చుని అయిదు నిమషాలు నేనూ ధ్యానం చేస్తాను. పుట్టిన రోజున మాత్రం దీపారాధన, కొబ్బరికాయ కొట్టడం నాన్నమ్మ నాతోనే చేయిస్తుంది.

ఆ సంవత్సరం నాన్నగారు లేకుండా జరుగుతున్న మొదటి పుట్టినరోజు. ముందు రోజే విష్ణు, రామబ్రహ్మం అంకుల్ వాళ్ళతో నాన్నగారు నెల్లూరు వెళ్ళారు. విష్ణు వాళ్ళ బిజినెస్ వ్యవహారం అయినా, నాన్నగారూ ఉంటే తనకి కొంచెం సహాయంగా ఉంటుందని అంకుల్ మరీ మరీ అనడంతో వెళ్ళక తప్పింది కాదు.

పద్మని రమ్మన్నాను. పదిగంటలప్పుడు వచ్చింది. మధ్యాహ్నం వరకూ ఉండి నాతో కలిసి భోజనం చేసి వెళ్ళింది. మామూలుగా అయితే సాయంకాలం నేనూ, నాన్నగారూ బీచ్‌రోడ్‌లోని కాళికా ఆలయానికి వెళ్ళేవాళ్ళం. ఒక్కదానికీ వెళ్ళాలనిపించలేదు. నాయనమ్మ చేసిన చేగోడీలనీ, సున్నుండలనీ నాలుగు పాకెట్స్‌లో సర్దాను. రాజవ్వకి, ఆమె మనవలకీ కొన్న బట్టల్ని తీసుకొని నాన్నమ్మకి చెప్పి బయటకు వచ్చాను.

నేను ఇంటర్‌లో చేరిన మొదటి సంవత్సరం అనుకుంటాను రాజవ్వతో నాకు పరిచయం కలగింది. స్కూటీ సడన్‌గా ఆగిపోతే, దగ్గరలో ఉన్న మెకానిక్ షెడ్‌లో ఇచ్చి బస్సు ఆ రూటులో ఏది వస్తుందా అని ఆలోచిస్తూ నిలబడ్డాను. చెట్టు క్రింద వేరుశనగకాయలు బుట్ట పెట్టుకొని కూర్చున్న అవ్వ ''ఎండలో నిలబడినావేటి తల్లీ...నీడలోకి రామ్మా...'' అని పిలిచింది. అది చాలా చిన్న విషయమే కావచ్చు...కానీ నాకు మాత్రం ఆమె పిలుపులోని ఆదరానికి చాలా సంబరం కలిగింది!


ఎవరి గొడవ వాళ్ళు చూసుకోవటమనేది మామూలే. పక్కవాళ్ళ పట్ల అవసరంలో సానుభూతినీ, ఆప్యాయతనీ చూపించేవాళ్ళు మాత్రం విశిష్ట వ్యక్తులే! ఆరోజు ఆ చిన్నమాటలో అవ్వ కనబరిచిన ఆప్యాయతే మా మధ్య పరిచయానికి నాంది అయింది! నేను వెంటనే అవ్వ పక్కనే చెట్టు నీడలో నిలబడి మాటలు కలిపాను. వేరు శెనగకాయలూ కొని బ్యాగ్‌లో వేసుకున్నాను. అప్పటి నుండీ రెండు మూడు రోజులకోసారయినా రెండు నిమిషాలు అవ్వ దగ్గర ఆగి క్షేమసమాచారాలడిగి వేరుశెనగకాయలు కొనడం రివాజయిపోయింది.

అవ్వ కొడుకు యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అతనికి ముగ్గురు పిల్లలు. అవ్వ కోడలు కూలి పనికి వెళుతుంది. ఒక అబ్బాయిని నాన్నగారే సాగర్ నగర్‌లోని తన స్కూలులో ఫీజులు కట్టి చదివిస్తున్నారు. చిన్నపిల్లలు ఇద్దరూ ఇంటికి దగ్గరలో ఉన్న బడికి వెళ్తున్నారు. నా ప్రతి పుట్టిన రోజుకి అవ్వకి, పిల్లలకి బట్టలు, స్వీట్సు ఇవ్వడం అలవాటుగా మారింది. పార్టీలకి ఖర్చు పెట్టే మొత్తంలో నుండి కొంతలో కొంతయినా తగ్గించుకొని, దానిని అవసరమైన వాళ్ళకు సహాయంగా అందివ్వాలనే నాన్నగారి అభిప్రాయాన్ని ఆచరణలో పెట్టటానికి నాకిది మార్గంగా తోచింది.

బాగా మబ్బులు పట్టాయి. పావుగంటలో వెళ్ళి వచ్చెయ్యవచ్చని బయలుదేరి పోయాను. బీచ్‌రోడ్ మొదలుకి వచ్చేసరికి చినుకులు పడడం ప్రారంభం అయింది. ఇంకొంచెం ముందుకి వెళ్ళేసరికి పెద్దదయిపోయింది. ఏం చేయాలో తోచక స్కూటీ ఆపి మూసేసి వున్న కిళ్ళీబడ్డీ ముందు నిలబడిపోయాను. రెండు నిమిషాల్లోనే తగ్గిపోయేసరికి, బయలుదేరబోతున్న నేను పక్కన ఆగిన కారుని గమనించలేదు.

విష్ణు కారు దిగి వచ్చి ''మీరేమిటి...ఇక్కడ...'' అనగానే నేనూ ఆశ్చర్యంగా చూస్తూ ''మీరు ఊరు వెళ్ళారనుకున్నానే...'' అన్నాను.

చివరి నిమిషంలో డ్రాపయ్యానని చెప్పారు. తను కూడా ఉంటే అవతల వాళ్ళకి తన నిర్ణయం వెంటనే చెప్పాల్సిన మొహమాటం ఉంటుందని



అనిపించిందట. ముందుగా అంకుల్ మాట్లాడి వస్తే ఆలోచించి నిర్ణయించుకునే సమయం ఉంటుందని అలా చేశానని చెప్పారు. నాకు తెలియని బిజినెస్ వ్యవహారం కాబట్టి నేను వివరాలడగకుండా విని ఊరుకొన్నాను.

నా విషయం అడిగినప్పుడు ఫ్రెండ్స్‌ని కలవటానికి వచ్చానని చెప్పి దూరంగా కనిపిస్తున్న ఇద్దరు పాపలని చూపించేసరికి విష్ణు ఆశ్చర్యంగా "నిజంగానా..?" అన్నారు. నేను క్లుప్తంగా విషయం చెప్పాను. చెప్పకుండా ఉండటానికి వీల్లేని పరిస్థితి మరి. పుట్టినరోజని తెలిసి విష్ణు "నిజమా, అనవసరంగా మీ నాన్నగారిని ఊరుకు పంపించేశానే..." అని "నేను మీ ఇంటి దగ్గర ఉంటాను. తొందరగా రండి..." అంటూ కారు స్టార్టు చేసి వెళ్ళిపోయారు.

నేను ఇంటికి వచ్చేసరికి నాన్నమ్మ విష్ణు పక్కనే కూర్చుని ఏదో చెబుతూంది. విష్ణు టీపాయ్ మీదున్న నా పేపర్ కటింగ్‌ల ఫైలును చూస్తున్నారు. నేను లోపలకు రాగానే దానిని చూపిస్తూ "ఇదేమిటీ?" అని అడిగారు. ఉదయం ఆ ఫైలులో ఓ పేపర్ కటింగ్ పెట్టి హాలులోనే మరిచిపోయను కాబోలు.

"నాకు అదొక హాబీ! ప్రముఖుల దగ్గర్నుండి సామాన్యుల వరకూ వాళ్ళు చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేస్తూ వాళ్ళ ఇంటర్వ్యూలు ఏ పేపరులో, పత్రికలో పడినా నేను కట్ చేసి ఫైలు చేస్తుంటాను" చెప్పాను.

"దేనికీ?"

"దేనికంటే...ఏం ఉందీ...మంచి కొటేషన్ చదివినప్పుడు ఒక చోట రాసి ఉంచుతా. అలాగే గొప్ప వ్యక్తుల ఉదంతాలు కూడా. మనకు స్ఫూర్తి నిచ్చి, మనమేదైనా చేయాలని అనుకున్నప్పుడు మార్గాన్ని చూపిస్తాయి కదాని. హాస్పిటల్స్‌నీ, విద్యాసంస్థల్నీ పేదల కోసం స్థాపించిన కోటీశ్వరుల గురించే కాదు, సామాన్యులు చేసే సేవా కార్యక్రమాలను తెలుసుకున్నప్పుడు చాలా గొప్ప ఉత్తేజం కలుగుతుంది! మామూలు ఉద్యోగస్థులైన దంపతులు పదిమంది అనాథ పిల్లలకి ఆశ్రయమిచ్చి చదువు చెప్పిస్తున్నారట! గుడి ముందు కూర్చుని బిక్షాటన చేసే అవ్వ తను సంపాదించినదంతా చిన్నపిల్లల బడికి మధ్యాహ్న భోజన పథకానికి ఇచ్చిందట..." విష్ణు నా వేపు వింతగా చూస్తోంటే ఇక అక్కడికి ఆ టాపిక్‌కి ఫుల్‌స్టాప్ పెట్టి "మా నాన్నమ్మ చేసిన పిండి వంటలు రుచి చూద్దురు గాని..." అన్నాను.

"నువ్వు కూర్చో...నేను తెస్తాను..." అంటూ నాన్నమ్మ లేచి వెళ్ళింది. "కొంచెం గట్టిగా మాట్లాడితేనే గానీ మీ నాన్నమ్మగారికి వినిపించదని అనుకుంటున్నానే...మీరు మామూలుగా మాట్లాడినా బాగానే వినిపించిందే..!" విష్ణు ఆశ్చర్యపడ్డారు.

నేను నవ్వాను. "నాన్నమ్మకి ఎడమ చెవి వినిపించదు. నేనిటు కూర్చున్నా గదా, అందుకని మెల్లగా మాట్లాడినా వినిపించింది! మొన్నీ మధ్య మా బంధువులబ్బాయి వచ్చాడు. నాన్నమ్మకి అతని మాటలు సరిగా వినిపించక ఏమిటంటూ మళ్ళీ మళ్ళీ అడిగేది. అతను నాతో యాధాలాపంగా "మా అమ్మకీ మధ్య సరిగా వినిపించట్లేదు. వినిపించదు గదాని ఊరుకోదు. అన్నీ తనకే కావాలి...అరిచి అరిచి చెప్పేసరికి మాకు శోష వచ్చినంత పనవుతోంది" అన్నాడు. అప్పుడతను నాన్నమ్మకి కుడివేపున ఉండడంతో శుభ్రంగా వినిపించాయా మాటలు! దాంతో అతన్ని చెడామడా దులిపేసింది. "వినిపించక మీ అమ్మ బాధపడుతూంటే..కొంచెం గట్టిగా మాట్లాడటానికే నీకంత చావుగా ఉందట్రా...చిన్నప్పటి నుండీ...నీకు మాటి మాటికీ రోగాలొస్తుంటే చాకిరీ చేయటానికీ...నిన్ను చదివించటానికీ...ఎన్ని యాతనలు పడిందో మరిచిపోయవట్రా..." అని చివాట్లు పెట్టేసరికి బిత్తరపోయాడు! ఆ తర్వాత...నాన్నమ్మకి ఎటువేపున్నప్పుడు ఎలా మాట్లాడాలో జాగ్రత్త పడ్డాడు...!"

విష్ణు కూడా నవ్వారు.

నాన్నమ్మ ఆ రోజు చేసిన చక్కెర పొంగలి, గారెలతో పాటు ఇంట్లో ఉన్న చేగోడీలు, లడ్డూలు కూడా తెచ్చిపెట్టింది. విష్ణు కాదనకుండా అన్నీ ఒక్కొక్కటి తిని చాలా బావున్నాయని అన్నారు.

విష్ణు మాటల మధ్య ప్రోగ్రాం ఏమిటని అడిగితే, ఏమీ లేదన్నాను. నాన్నగారితో కలిసి గుడికి వెళ్ళి రావటం తప్ప అంతకు మించి ఇంకేం ప్రోగ్రాం ఎప్పుడూ ఉండదని చెప్పాను.

విష్ణు లేచి నిలబడి నాన్నమ్మకి ఎటు నిలబడి చెప్పాలా అని చూపుడు వేలితో అటూ ఇటూ అన్నట్లుగా లెక్క వేస్తుంటే నాకు నవ్వొచ్చింది.

"మామ్మగారూ....సుజనని కాసేపు అలా గుడికి తీసుకుని వెళ్ళొస్తాను..." అనుమతి కోరినట్లుగా అడిగేసరికి నాన్నమ్మ వెంటనే ఆనందంగా అంగీకరించేసింది.

నాన్నమ్మ ఎప్పుడైనా చుట్టు పక్కల వాళ్ళింటికే తప్ప ఇంకెక్కడికీ రాదు. నన్ను గుడికి వెళ్ళి రమ్మని రెండు మూడుసార్లు చెప్పింది గానీ...నాకే ఒక్కదాన్నీ నాన్నగారు లేకుండా వెళ్ళడం ఇష్టం లేక ఊరుకొన్నాను.

విష్ణుతో వెళ్ళటానికి కొంచెం సంకోచంగా అనిపించింది. అది గమనించే కాబోలు విష్ణు మీ పుట్టిన రోజున్న సంగతి నాకు ముందుగా తెలిసి ఉంటే...ప్రయాణం రెండు రోజులు వాయిదా వేసే వాడిని. పొరపాటు జరిగిందని నేను ఫీలవకుండా ఉండాలంటే... మీరు తప్పనిసరిగా రావాల్సిందే...!" అన్నారు.

ఇంకేమనకుండా బయలుదేరాను.

గుడిలో దేవి విగ్రహం ముందు ఇద్దరం పక్క పక్కనే నిలబడి నమస్కరించటం....అదో కొత్త అనుభూతి!

కారును ముందుకి పోనిస్తుంటే "ఇటెక్కడికి...?" అనడిగాను.

"మీ నాన్నమ్మగారి అనుమతితో మీరిప్పుడు నా ఆధీనంలోకి వచ్చేశారు. నేనేం చేసినా కాదనటానికి లేదు!" అంటే, విష్ణు వేపు చురుగ్గా చూశాను. "దుర్మార్గాలేం చేయన్లెండి! సందర్భాన్ని బట్టి ఓ చిన్న గిఫ్టు. కాదనటానికి లేదని అంటున్నానంతే!"

లేపాక్షి ముందు కారు ఆపారు. షాపంతా నిదానంగా రెండు సార్లు తిరిగి చూసి అప్పుడు ఒక రాధాకృష్ణుల విగ్రహాన్ని ప్యాక్ చేయంచారు. చాలా బావుంది. షాపింగ్‌కి ఆడవాళ్ళే ఎక్కువ సమయం తీసుకుంటారని మామూలుగా అంటూంటారు. అందుకే నేను విష్ణు తీరిగ్గా చూస్తోంటే "ఇంతసేపా...?" అనడిగాను. "ఇష్టమైన వాళ్ళకి ఇష్టంగా ఇచ్చేదాని కోసం కొంచెం టైము స్పేర్ చేయాల్సిందే...హడావుడి పడకూడదు!" అన్నారు.

కారును బీచ్‌రోడ్‌లో ఎవరూ లేనిచోట దూరంగా ఆపారు. కాసేపు కూర్చుందామంటే నేనేం మాట్లాడలేదు. మౌనంగా అనుసరించాను.

చీకటిగా ఉంది. మనుష్య సంచారం లేదు. సముద్రం వేపు చూస్తుంటే విష్ణు "మీ మౌన సంభాషణ సాగరుడితోనేనా....నేనూ ఉన్నానిక్కడ!" అన్నారు. "చూపు అటు వేపున్నా చెవి మీ వేపే ఉందిగా, చెప్పండి..." అన్నాను.


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చి వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్: 040 - 23747777, 9391999999

FREE online Registration & Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

అమీర్‌పేట్ | నెల్లూరు
కూకట్‌పల్లి | తిరుపతి
దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు
విజయవాడ | (చెన్నయ్) టి.నగర్
గుంటూరు | బెంగుళూర్
తెనాలి | సేలం
విశాఖపట్నం | మధురై
రాజమండ్రి | వెల్లూరు
కాకినాడ | తిరుచి
ఖమ్మం | పాండిచ్చేరి
ఒంగోలు | ఈరోడ్
ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

"డిగ్రీ తర్వాత ఏమిటి...ఏం చేయాలని?"

"పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేద్దామని అనుకుంటున్నాను. జాబ్ మాత్రం నాన్నగారి స్కూలులోనే చేయాలని ఉంది!" అంటూ సాగర్ నగర్‌లోని నాన్నగారి స్కూలు గురించి చెప్పాను.

ఫస్ట్ స్టాండర్డ్ నుండి టెన్త్ వరకూ ఉన్న ఆ స్కూలుకు చాలా ప్రత్యేకతలున్నాయి. విశాలమైన ప్లే గ్రౌండు, మంచి లైబ్రేరీ లాంటి అన్ని సదుపాయాలూ ఉన్నాయి. ప్రతీరోజూ ఆటలు ఉంటాయి. క్లాస్ బుక్స్ మాత్రమే కాకుండా అన్ని రకాల జనరల్ బుక్స్‌ని చదివేట్లుగా ప్రోత్సహిస్తారు. ఎవరికి ఏ కళ పట్ల అభిరుచి ఉందో తెలుసుకుని దానిలో ప్రావీణ్యం సంపాదించే విధంగా శిక్షణ ఇప్పిస్తారు. విద్యార్థుల చదువు...డాక్టర్లు,ఇంజనీర్లు కావటమే వాళ్ళ ధ్యేయంగా కాకుండా సమాజం పట్ల బాధ్యత గల పౌరులుగా నైతిక విలువలూ, వ్యక్తిత్వం కలవాళ్ళుగా తీర్చిదిద్దబడే విధంగా కూడా సాగుతుంది! నాన్నగారి స్నేహితులు చంద్రశేఖరం గారు ఒక సదాశయంతో నెలకొల్పిన ఈ స్కూలు గురించి తెలుసుకున్నాక నాన్నగారు హైద్రాబాద్‌లో చేస్తున్న లెక్చరర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇక్కడకు వచ్చేసి ఆ స్కూలులోనే పనిచేస్తూ పార్టనర్‌షిప్ కూడా తీసుకున్నారు.

ఈ విషయాలన్నీ విష్ణుకు ముందే తెలుసో లేదో తెలియదు గానీ నేను మాత్రం చాలా ఉత్సాహంగా చెప్పుకుపోయాను.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాక...

"నేను ఇక్కడకు రావాల్సిన పని ఇక ఉండదనుకుంటున్నాను. ఈ మధ్యలో ఇక్కడకు రావటం ఇష్టంగానూ, తిరిగి వెళ్ళేటప్పుడు కష్టంగానూ ఉంటోంది!" అని "కారణం ఏమిటో అడగరేం? నాకు బాగా నచ్చిన ఈ ఊరు, సాగరతీరం, మీరు..." అంటూ నా వేపు చిరునవ్వుతో చూశారు.

"మీరు" అనే మాటని విష్ణు అన్నారా...లేక నాకలా వినిపించినట్లుగా భ్రమ కలిగిందా...?! తత్తరపాటుతో కూడిన సందేహం వచ్చింది!

"సుజనా...ప్రేమ గురించి...అది ఇద్దరి మధ్య సహజంగా కలగాలి కానీ అడిగి తీసుకునేది కాదన్నావు. నిజమే...అయితే అడిగి తెలుసుకోవాలి కదా! పెళ్ళి గురించి మీ నాన్నగారితో మాట్లాడే ముందు నీ ఇష్టమేమిటో తెలుసుకోవాలనుకుంటున్నాను!"

విష్ణు హఠాత్తుగా, అలా సూటిగా అడిగేసరికి ఒక క్షణం నా గుండె వేగంగా కొట్టుకోవటం మొదలుపెట్టింది!

ప్రే...మ! ఆ మాట విష్ణు నోటి వెంట నిజంగానే వచ్చిందా...?!

నేను ఆశించింది కాదని అనలేను గానీ ఊహించింది మాత్రం కాదు!

ఏం చెప్పాలో వెంటనే తోచలేదు. మనసులోని అలజడి కొంచెం సర్దుకున్నాక మెల్లగా "నాన్నగారితో మాట్లాడండి..." అన్నాను. సమయం తీసుకొని ఆలోచించాల్సిన విషయంగా ఆ సమయంలో నాకస్సలు అనిపించలేదు. అందుకే వెంటనే స్పందించాను!

రిలీఫ్‌గా ఫీలయినట్లుగా రెండుచేతుల మీదా వెనక్కు వాలి కూర్చుని "చీకటి...ఎవరూ లేకపోవటం నీకు భయంగా ఉందా?" అన్నారు.

"ఒంటరిగా లేరుగా, మీరున్నారుగా..."

"అందుకనేగా నిన్నా ప్రశ్న అడిగానూ...!" విష్ణు పెదవులపైకి వచ్చిన మందహాసం గిలిగింతల్ని రేపింది. కొంచెంగా తల తిప్పుకుని "నాకేం భయం ఉండదు...నా మీద నాకు చాలా నమ్మకం! నా చుట్టూ ఓ గీత ఉంటుంది. దాటి లోపలకు ఎవరూ రాలేరు!" అన్నాను.

"వస్తే...?"

"షాక్ కొడుతుంది!" తమాషాగా అంటూ నవ్వేశాను.

విష్ణు నా అరచేతిని అందుకొని తన చెంపకు ఆనించి "గిరి దాటి లోపలకు వచ్చాను. నాకేం షాక్ తగల్లేదే...అదే, చెంప ఛెళ్ళుమనిపించటం...అవునా...లేదే...?" అన్నారు.

మళ్ళీ గుండె వేగం హెచ్చిపోయింది! విష్ణు స్పర్శ వెన్నెల్లా చల్లగానూ, నీరెండలా వెచ్చగానూ...రెండు విధాలుగా ఉండటం...వింతగా ఉంది!

చేయి విడిపించుకుని లేచి నిలబడి మెల్లగా "నా ఇష్టం మీద గీత లోపలకు రావటం...వేరుకదా!" అంటూ కారు వేపు చకచకా అడుగులు వేశాను.

కారు ఇంటి వేపు వస్తోంటే...విష్ణు ఏదో ఆలోచనలో ఉన్నట్లుగా కనిపించారు. ఇద్దరం మౌనంగా ఉండిపోయాం.

ఇంటి ముందు కారు ఆగాక నేను తలుపు తీసుకొని దిగుతోంటే విష్ణు అన్నారు "నువ్వేదో ఇబ్బందిగా ఫీలయినట్లుగా కనిపిస్తున్నావు అవునా?"

"ఇబ్బంది అంటే...అది రవ్వంతే...ఇష్టమే మరింత!" విష్ణును అనుకరిస్తూ చెప్పి డోర్ వేసేసి చకచకా లోపలకు వచ్చేశాను.

భోజనాల దగ్గర నాన్నమ్మ "ఆ అబ్బాయికి మన వంటలు నచ్చినట్లు లేదే. ఏమీ తినలేదు" అంది.

"ఇంట్లో ఉన్న రకాలన్నీ పెట్టేస్తే ఎవరైనా ఎలా తినగలుగుతారు? అన్నీ రుచి చూసి చాలా బావున్నాయని అన్నారు. అంతే కాదు నాన్నమ్మోయ్.... నువ్వు కూడా బాగా నచ్చావుట! నిన్ను తన అమ్మమ్మగా దత్తత తీసుకుంటానంటూ ఆ విషయం నాన్నగారు రాగానే మాట్లాడతానన్నారు."

నా మాటలకు నాన్నమ్మ ఫక్కుమని నవ్వుతూ "విడ్డూరం కాకపోతే అమ్మమ్మగా దత్తత తీసుకోవటమేమిటే పిచ్చిపిల్లా!" అంది.

కొంచెం ఆలోచిస్తే అర్థమయ్యేదిగా, రేపెలాగూ తెలుస్తుందిలే...మనసులోనే నవ్వుకుంటూ అనుకున్నాను.

నా గదిలో టేబుల్ పై పెట్టుకున్న రాధాకృష్ణుల విగ్రహాన్ని చూస్తూ పడుకున్నాను. విష్ణు నవ్వు మొహమే కనుపించింది!

***

మరునాడు విష్ణు ఫోన్ చేశారు. ఏ విషయమూ తెలుసుకోవాలని చాలా తొందరగా ఉందట. అందుకని ఈ విషయం నాన్నగారితో మాట్లాడమని రామబ్రహ్మం అంకుల్‌తో రాత్రి ఫోన్‌లో చెప్పానని అన్నారు. నవ్వి ఊరుకొన్నాను.

ఆ సాయంకాలానికి నాన్నగారు వచ్చేశారు. ఈ విషయం నాన్నగారెప్పుడు ప్రస్తావిస్తారా అని నేనపు చాలా ఆతృతగా ఎదురు చూశాను. భోజనాలప్పుడు నాన్నమ్మతో అనగానే నాన్నమ్మ మొహం ఆనందంతో ఇం...తయిపోయింది. "నిజంగానా... మన సుజన చాలా అదృష్టవంతురాలు! ఇద్దరి ఈడూజోడూ ముచ్చటగా ఉంటుంది!" అంది.

ఆశ్చర్యంగా నాన్నగారి దగ్గర్నుండి ఎటువంటి స్పందనా లేదు. ఏదో ఆలోచనలో ఉన్నట్టుగా కనిపించారు. నాన్నగారికి ఇష్టం లేదా అని అనుమానం కూడా వచ్చింది. రామబ్రహ్మం అంకుల్ లాగే విష్ణు గురించి నాన్నగారు కూడా రెండుమూడుసార్లు ప్రశంసిస్తూ మాట్లాడారు. మరిప్పుడు ఎందుకు అలా ఉన్నారు? అర్థం కాలేదు.

(మిగతా వచ్చేవారం)

కవిత
poem

## ముగ్గురమ్మలు



భాష నేర్చుకోవాలి
పుట్టిన ప్రతివాడూ
స్వభాష మాతృభాష
నేర్చుకోవాలి-
చదవడం రాయడం
మాట్లాడటం నేర్చుకోవాలి
నేల తల్లి ఒడిలో
జీవిస్తున్నంత సహజంగా
నిబ్బరంగా శ్రద్ధగా
ఆకలికి ఆహారం
దాహానికి నీరు
స్వీకరించినట్లు-
ప్రాంతం ఏదైనా
జీవితం ఏదైనా
తల్లిభాష తల్లి భాషే!
తెలుగో హిందీయో ఆంగ్లమో
భాషేదైనా కావొచ్చు
ఆస్వాదించొచ్చు
కానీ –
పుట్టిన బిడ్డ స్వేచ్ఛగా స్వచ్ఛంగా
గాలి పీల్చుకునేంత
నిష్కల్మషంగా
కన్నతల్లిని
జన్మ భూమిని
మాతృభాషని
శ్వాసించాల్సిందే!

–వి.సూర్యారావు


సెల్: 92484 89732



# కలవారి కోడలు

- గోగినేని మణి

5వ వారం



నాన్నమ్మ నిద్ర పోయాక పడక కుర్చీలో వాలుగా పడుకున్న నాన్నగారు నన్ను పిలిచారు. ఏదో మాట్లాడటానికని తెలుస్తూనే ఉంది. నాన్నగారికి దగ్గరగా మోడా లాక్కుని కూర్చున్నాను.

''ఏంటి నాన్నా....ఆలోచిస్తున్నారు?'' అడిగాను.

చాలా మెల్లగా ''అదే...నీ పెళ్ళి గురించి....విష్ణు అడిగారు కదా?'' అన్నారు.

''మీకు ఇష్టం...లేదా?'' నా గొంతు కొంచెం వణికింది.

''విష్ణు గురించి ఏ అభ్యంతరమూ లేదు. ఆనందంగానే ఉంది. వాళ్ళ కుటుంబం గురించి మనకేమీ తెలియదు. రామబ్రహ్మం ఫోను ద్వారానే పరమేశ్వరం గారినీ, ఇంకా తనకు తెలిసిన ఇద్దరు ముగ్గురినీ వాకబు చేస్తే అందరూ చాలా మంచి కుటుంబం అనే చెప్పారు.

మరి అభ్యంతరమేమిటో...ప్రశ్నార్థకంగా చూశాను.

''నీ పెళ్ళి అనుకోగానే ఎందుకోగానీ నాకు నా అనుభవాలే గుర్తుకొస్తున్నాయి. అందుకే కొంచెం ఆలోచనలో పడ్డాను. సుజీ...మీ అమ్మ గిరిజ సహజంగా చనిపోలేదు. చం...ప...బడింది!'' అన్నారు. నాన్న గొంతు అదో మాదిరిగా ఉంది.

''ఏమిటి నాన్నా....ఏమంటున్నారు?'' నివ్వెరపాటుతో అడిగాను.

''సుజీ...సందర్భాన్ని బట్టి నీకు కొన్ని విషయాలు చెప్పటం అవసరమనిపిస్తోంది...'' పైకి చూస్తూ అన్నారు. ఆ రోజుల్ని కళ్ళ ముందుకు తెచ్చుకుంటున్నట్లుగా ఒక క్షణం నిశ్శబ్దంగా ఉండి మొదలు పెట్టారు.

''ఎవరో బంధువుల పెళ్ళిలో నన్ను చూసిన కమలాకరంగారు వాళ్ళమ్మాయి గిరిజతో నా పెళ్ళి చేయటానికి మాట్లాడమని మా ఇంటికి ఓ పెద్దమనిషిని పంపించారు. కమలాకరంగారు పేరున్న పెద్ద పారిశ్రామికవేత్త. ఆయనతో సంబంధం అంటే మా వాళ్ళు పొంగిపోయి ఆనందంగా అంగీకరించారు. ఆస్తిపాస్తులున్న అందమైన అమ్మాయి...నాకూ ఏం అభ్యంతరం లేకపోయింది.


పెళ్ళయ్యాక నేను వాళ్ళతోపాటు ఉండి వాళ్ళ వ్యాపారాలు చూడమనే ప్రతిపాదన వస్తే నేను అంగీకరించలేదు. గిరిజ పేర, నా పేర జాయింట్ అకౌంట్‌లో కొంత డబ్బు వేశారు. అది మా కాపురం చెడిపోవటానికి ప్రధాన కారణం అయిందనుకుంటాను. గిరిజకు విపరీతమైన షాపింగ్ అలవాటు ఉంది. లెక్కలేకుండా చీరెలు, నగలు, ఏవో వస్తువులు కొంటూంటే...నేను, అమ్మ మొదట్లో మెల్లగానే అభ్యంతరం చెప్పాం. గిరిజకి ఎవరి మాటా వినని మొండితనం ఉండేది. నా డబ్బు, నా ఇష్టం అని మాట్లాడేసరికి మేం చేయగలిగిందేం లేక ఊరుకున్నాం. ధనవంతుల ఇంట గారాబంగా పెరిగిన అమ్మాయికి అది సహజమేనని సరిపెట్టుకున్నాం. నాలాంటి మధ్యతరగతి వాడయితేనే అటువంటి మొండితనాన్ని సహించి సర్దుకుంటాడనే ఉద్దేశ్యంతోనే కమలాకరంగారు మా పెళ్ళి చేసి ఉంటారనీ నాకనిపించింది.

గొప్ప ఇంట్లో పెరిగి వచ్చిన కోడలికి కొన్ని సౌకర్యాలుంటేనే బావుంటుందని మా నాన్న ఊళ్ళో ఉన్న పొలం అమ్మి ఇల్లు కట్టారు. మా ఇద్దరి పేర ఉన్న డబ్బంతా గిరిజ ఖర్చు చేసేసిందని మాకు తెలియదు. వాళ్ళకి ఒక్క మాట అయినా చెప్పకుండా మేం ఆ డబ్బుతోనే ఇల్లు కట్టుకున్నామని గిరిజ తల్లిదండ్రులు బంధువులందరి దగ్గరా ఆరోపణలు చేశారు. అటూ ఇటూ ఉన్న మధ్యవర్తులు, బంధువుల వల్ల మనస్పర్థలు పెరిగి పెద్దవయ్యాయి. గిరిజ

కూడా నిజం చెప్పకుండా తల్లిదండ్రుల ఆరోపణలకే సపోర్టు ఇస్తున్నట్లుగా ప్రవర్తించింది. వాళ్ళకి భయపడిందో ఏమో తెలియదు. సంవత్సరం వయస్సున్న నిన్ను తీసుకుని పుట్టింటికి వెళ్ళిన గిరిజ తర్వాత మళ్ళీ మా ఇంటికి రాలేదు. కోడలిని పంపించమని అడగటానికి వెళ్ళిన అమ్మానాన్నలతో వాళ్ళందరూ చాలా అవమానకరంగా మాట్లాడటంతో మేం చేయ గలిగిందేమీ లేకపోయింది.

కమలాకరంగారి అబ్బాయి పెళ్ళయింది. మాకు పిలుపు లేదు. దిగులు తోనో, ఎందువలనో గానీ నాన్న ఆరోగ్యం పాడయింది. నాన్న చనిపోయినపుడూ గిరిజ రాలేదు. కానీ కొంత కాలం తర్వాత వదినతో గొడవ పెట్టుకుని గిరిజ 'మా ఇంటికి నేను వెళ్ళిపోతాను' అంటూ బయలుదేరితే 'నువ్వు రావని వాళ్ళకి తెగేసి చెప్పాక ఇప్పుడు వెళ్తే మన పరువేం గాను' అని వాళ్ళన్నయ్య బలంగా నెట్టాడట. తగలరాని చోట దెబ్బ తగిలిందో ఏమోగాని క్రిందపడిన గిరిజ మరి లేవలేదు. ఈ విషయాలు ప్రత్యక్షంగా చూసిన వాళ్ళింట్లో నౌకర్లే తర్వాత చెప్పారు. మేం పెట్టిన హింసలవల్లే అనారోగ్యం పాలయి చివరకు ప్రాణాలే పోగొట్టుకుందని వాళ్ళ అప్పుడు మమ్మల్నే నిందించారు.

నిన్ను నా దగ్గరకు తెచ్చుకోవాలనే ప్రయత్నాలు ఫలించలేదు. కానీ తర్వాత గిరిజ నాన్నమ్మగారే 'తల్లి లేని పిల్ల తండ్రి కూడా లేనట్లుగా బ్రతకటమెందుకూ?' అని కొడుకుతో, మనవడితో ఘర్షణ పడి నిన్ను నా కప్పగించారు! మంచి మనసున్న ఆ మహాతల్లి నాకు చేసిన మహోపకారం అది! ఆవిడ ఆస్తిపాస్తుల పెట్టుబడితోనే కమలాకరంగారు గొప్పవాడయ్యారు. అందుకేనేమో ఆవిడ మాట జవదాటటానికి ఆయన సాహసించరు. తర్వాత గిరిజ ఆస్తిపాస్తుల్నీ, నగల్నీ అన్నింటినీ నాకే అప్పగించి, మేజర్ అయ్యాక నీకు చెందాలనే ఏర్పాటు చేయించారావిడ. గిరిజ సుఖంగా కాపురం చేసుకోవాలనే విషయం కంటే తన ఆస్తిపాస్తులు భద్రంగా ఉంచాలనేదానికే ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చి లేనిపోని ఆరోపణలతో మేం విడిపోవటానికి గిరిజ తల్లిదండ్రులే కారణమయ్యారు. కానీ వాళ్ళ నాన్నమ్మగారు మాత్రం నన్నే ఎక్కువ నమ్మి నిన్నూ, నీ ఆస్తిపాస్తుల్నీ



నాకప్పగించారు!

నిన్ను కేవలం నా సంపాదనతోనే పెంచాలనుకున్నాను. వాళ్ళిచ్చిన ఆస్తిపాస్తుల నుండి నేను ఇప్పటి వరకూ పైసా అయినా ముట్టుకోలేదు. స్థలాల విలువ ఇప్పుడు కోట్లలో ఉంది. నగలన్నీ లాకరులోనే ఉన్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రాబడి, టాక్సులు వగైరా వ్యవహారాలన్నీ రామబ్రహ్మమే చూస్తున్నాడు.''

నాన్నగారు రెండు నిమిషాలు మౌనంగా కళ్ళు మూసుకుని ఉండిపోయారు.

నాకిదంతా విచిత్రంగా ఉంది!!

ఫోటోలో చూసిన అమ్మ రూపం అస్పష్టంగా కళ్ళ ముందు కదిలింది! మనసు మార్చుకుని అమ్మ నాన్నగారి దగ్గరకు రావాలనుకున్న తరుణంలో దురదృష్ట వశాత్తు ప్రాణాలనే పోగొట్టుకుంది! అమ్మ వెనుక ఇలాంటి విషాదం ఉన్నందువలనేమో నాన్నగారు, నాన్నమ్మల నోటివెంట ఎప్పుడో తప్ప అమ్మ గురించిన కబుర్లు ప్రస్తావనకు వచ్చేవి కాదనుకుంటాను.

ఒక క్షణం నా మనసు ఆర్తిగా 'అమ్మా' అని పలవరించింది!

''ఇదంతా.. కథలా వింతగా ఉంది నాన్నా...'' అన్నాను.

నాన్నగారు నిట్టూర్చారు. ''నిజమేనమ్మా...కొందరి జీవితాల్లో కథల్ని మించిన మలుపులు ఉంటాయి! ఆ మలుపుల్లో కొందర్ని అదృష్టం వరిస్తే, కొందర్ని దురదృష్టం వెంటాడుతుంది! కమలాకరం గారి కుటుంబాన్ని చూశాకనే ఆస్తిపాస్తులనేవి మనుష్యుల్లో ఎంతటి అహంకారానికి కారణాలవుతాయో మాకర్థం అయింది! అందరూ అంతేనని అనలేం...మినహాయింపులు ఎప్పుడూ ఉంటాయి! నిన్ను సాదాసీదాగా పెంచటమే కాదు, మనలాంటి మధ్యతరగతి కుటుంబాల్లో యోగ్యుడైన వ్యక్తిని చూసి పెళ్ళి చేసి ఆ తర్వాతెప్పుడో ఈ ఆస్తిపాస్తుల వివరం చెప్పి అప్పగించాలని అనుకున్నా...''

ఒక నిమిషం మళ్ళీ మౌనంగా ఉండిపోయారు. ఆ రోజుల్ని తలచుకుంటుంటే ఇప్పటికీ నాన్నగారి మనసు బరువెక్కుతోంది కాబోలు!

''మా నాన్న చనిపోయే ముందు రోజుల్లో తరచూ ఒక మాట అంటూ బాధపడుతూండేవాళ్ళు. ''గొప్ప వాళ్ళ సంబంధం వచ్చిందనే మురిపెంలో వెనకా ముందు ఆలోచించలేకపోయాం. కయ్యానికైనా వియ్యానికైనా సమాన స్థాయి ఉండాలన్న పెద్దల మాటను పెడచెవిన పెట్టినందుకు నీ జీవితం అన్యాయమైపోయింది. మనది వాళ్ళతో సమానస్థాయి కానందువల్లే 'మేం చేసిన తప్పేమిటి?' అని వాళ్ళని నిలదీసి అడిగే అవకాశం మనకు లేకుండా పోయిందీ అని. అంతస్థుల తారతమ్యం వల్లే అహంకారంతో వాళ్ళు గిరిజ ఆస్తిని మేం ఖర్చు చేయలేదనీ, డబ్బు కోసం వేధించలేదనీ మేం చెప్పిన మాటల్ని వినలేదు. నిజానిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా అమ్మానాన్నల్ని అవమానించారు. ఆ అవమాన భారమే నాన్ననీ కృంగదీసింది....'' ఒక క్షణం ఆగి మళ్ళీ అన్నారు.

''విష్ణు లాంటి వ్యక్తి అల్లుడు కాబోతున్నందుకు ఒక వేపు సంతోషంగానూ ఉంది. వాళ్ళ కుటుంబంతో నీకేమైనా ఇబ్బందులు ఎదురవుతాయేమోనని భయమూ కలుగుతోంది! నా జీవితంలో అనుభవాలు అలాంటివి మరి...''

నాన్నగారు చెబుతోంటే ఏమనాలో నాకూ తోచలేదు. నిశ్శబ్దంగా ఉండిపోయాను. నా వేపు చూస్తూ అన్నారు. ''సుజీ...అందుకే నేనొక నిర్ణయానికి వచ్చాను. నేను ముందు అనుకున్నట్లుగా కాకుండా, నీ ఆస్తిపాస్తుల వివరాలన్నిటితో నిన్ను వాళ్ళింటికి సమానస్థాయి కోడలుగానే పంపించడం బావుంటుందని అనుకుంటున్నాను...''

''వద్దు నాన్నా...అలాంటి ఆలోచనే వద్దు....'' నేను వెంటనే అన్నాను. ''రామబ్రహ్మం అంకుల్ ద్వారా విష్ణుకు ఈ విషయాలేం తెలియవుగా..?''

''రామబ్రహ్మానికి తప్ప వాళ్ళింట్లో వాళ్ళకి కూడా ఎవరికీ తెలియదు'' అన్నారు.

''విష్ణు నన్నిలాగే మీ కూతురిగానే ఇష్టపడ్డారు. విశ్వనాథం గారి అమ్మాయిగానే నేను వాళ్ళింటికి వెళ్తాను గానీ కమలాకరంగారి మనవరాలిగా కాదు...'' నాన్నగారితో స్థిరంగా అన్నాను.

నాన్నగారిని చూస్తుంటే నాకు అద్భుతంగా ఉంది. ఇంత ఆస్తి ఉండీ నాన్నగారు చాలా సామాన్యంగానే ఒక మామూలు ఉద్యోగస్థుడిలా నిరాడంబరంగా బ్రతికారా...?!

నన్ను వైభవంగా కాకుండా, వ్యక్తిత్వం కల అమ్మాయిగానే పెంచాలనుకున్నారు! అది చాలా గొప్ప విషయంగా అనిపించింది! అమ్మతో తన ఎడబాటుకు కారణమైన ఆస్తిపాస్తుల్ని తాకకుండా కేవలం తన స్వార్జితంతోనే నాన్నగారు నన్ను పెంచారు!

నా మనసంతా ఓ విధమైన భావోద్వేగంతో నిండిపోయింది! నేను లేచి క్రింద కూర్చుని నాన్న ఒళ్ళో తలపెట్టుకుని అన్నాను. ''నాన్నా...విష్ణు వాళ్ళింట్లో పెద్దవాళ్ళు నన్ను చిన్నచూపు చూసినా అవమానించినా...నేను...నేనుగానే ఎదుర్కొంటాను. ఈ ఆస్తిపాస్తుల అర్హత నాకు వద్దు..అది నాకు ఆనందాన్ని కలిగించదు కూడా! ఆ వ్యవహారాలన్నీ మీవే. ఎప్పుడు ఏం చేయాలన్నది తర్వాతెప్పుడో ఆలోచించి నిర్ణయించండి. అక్కడ...వాళ్ళింట్లో వాళ్ళ మధ్య కాకుండా మీ దగ్గరే పెరగడం నా అదృష్టం! నాకు దక్కిన వరం! అది చాలు నాకు!''

అప్రయత్నంగా నా కళ్ళు తడి అయ్యాయి.

నాన్నగారు ఏదో ఆలోచిస్తున్నట్లుగా మెల్లగా ''నీ ఇష్టప్రకారమే చేస్తాను...'' అన్నారు. అమ్మ ద్వారా సంక్రమించిన ఆస్తిపాస్తులేవో అప్పుడప్పుడూ అనుకునే మాటల్ని బట్టి నాకు తెలుసును గానీ... వాటి విలువ కోట్లలో ఉంటుందని ఇప్పుడే తెలిసింది! ఆశ్చర్యంగా అనిపించిందే తప్ప అదనంగా ఆనందమేమీ కలుగలేదు. విష్ణులాంటి వ్యక్తిని భర్తగా పొందగలుగుతున్నానన్న ఆనందమే మనసంతా నిండి ఉంది!!

***

మరునాడు సాయంకాలం నేను కాలేజీ నుండి ఇంటికి వచ్చేసరికి నాన్నగారు రామబ్రహ్మం అంకుల్ వాళ్ళింటికి వెళ్ళారని నాన్నమ్మ చెప్పింది. పెళ్ళికి అంగీకారమేనని విష్ణుకు చెప్పటానికే వెళ్ళారట. ఇంతలోనే విష్ణు దగ్గర్నుండి ఫోను వచ్చింది.

''సుజనే... ఏదైనా సమస్య ఉంటే చెప్పొచ్చుగా...?'' సీరియస్‌గా అన్నారు.

దేని గురించి మాట్లాడుతున్నారో నాకర్థం కాలేదు. అదే అడిగాను.

''మీ నాన్నమ్మగారితో మాట్లాడి ఏ విషయమూ చెబుతానని రాబ్రహ్మంగారితో మీ నాన్నగారు అన్నారట. ఇంట్లోనే ఉన్నవాళ్ళతో మాట్లాడటానికి ఎంతసేపు పడుతుంది...?''

విషయం తెలిసి నాకు నవ్వొచ్చింది. పెళ్ళి గురించి అన్నమాట!

''మీరు అనుకున్నట్లుగానే పెళ్ళి అంటే...పనిష్మెంటని కొందరు పెద్దవాళ్ళు అనుకుని పిల్లలకి పెళ్ళి పేరుతో శిక్ష పడకూడదని జాగ్రత్తగా ఆలోచిస్తారు! ఆ పైన మీరేమో చాలా పై మెట్టు మీద ఉన్నారు! అంత ఎత్తుకి నన్ను పంపించటానికి నాన్నగారికేవో సంకోచాలు ఉన్నాయి! అందుకే కొంచెం సమయం పట్టింది!'' తమాషాగా అయినా నిజమే చెప్పాను.

''పెళ్ళంటే...పనిష్మెంటని నా ఉద్దేశ్యమా...ఎప్పుడు చెప్పానూ..?!'' విష్ణు గొంతులో ఆశ్చర్యం.

''మీకు గుర్తులేదేమో...పద్మకి మీ సెల ఫ్రెండు ఫోను నెంబరు ఇచ్చి 'మళ్ళీ ఆ రౌడీ అల్లరిచేస్తే ఫోన్ చేసి చెబితే చాలు, స్టేషనుకు తీసుకువెళ్ళి శుభ్రంగా పెళ్ళి చేసి పంపిస్తార'ని చెప్పారు! మీరే కాదు చాలా మంది అలాగే అంటుంటారు. ఎవరైనా క్రిందపడి దెబ్బతగిలించుకుంటే...మిగతా పిల్లలు 'అయిందా పెళ్ళి...' అంటూ నవ్వుతారు. అల్లరి చేసే పిల్లల్ని కూడా 'మీ నాన్నకి చెబితే బాగా పెళ్ళి చేస్తాడు' అంటూ కొందరు పెద్దవాళ్ళు బెదిరిస్తారు! ఎవరో కొంతమంది దురదృష్టవంతులకి పెళ్ళితో జీవితం శిక్షగా మారటం జరుగుతూండటం నిజమే కావచ్చు! అయితే మాత్రం...జీవితంలోని అతి ముఖ్యమైన మధురమైన ఘట్టాన్ని...పనిష్మెంటుతో పోల్చటం..ఏం బావుంటుంది? నా కస్సలు నచ్చదు!''

''భలే ఝలక్ ఇచ్చావే...'' అంటూ విష్ణు పెద్దగా నవ్వారు. ''వాడుకగా అందరూ అనే మాట నేనూ అన్నాను కాబోలు! సరే...నీ మాటను ఒప్పుకుని..ఇక నుండీ ఆ అర్థంతో పెళ్ళి మాటను ఉపయోగించను!

కవిత poem

## చెట్టమ్మ




పక్షి వాలితే
ఆ బరువును సైతం
మోయలేనంతటి
సుకుమారి కొమ్మ
ఎన్ని కొమ్మల్లైనా
భరించగలిగేంతటి
సహనశీలి
చెట్టమ్మ!

–మాధవీ సనారా

94401 03134

ఇంతకీ...నాప్రశ్నకి సమాధానం రాలేదు...

"నాన్నగారు ఈ పాటికి అక్కడికి..." అని నేనం టూండగానే వచ్చారు..." అంటూ ఫోన్ ఆఫ్ చేశారు.

నేను కూని రాగాలు తీస్తూ పుస్తకాలు సర్దుకుం టుంటే నాన్నమ్మ వచ్చి "నా మనవడు వచ్చా డు...రా..." అంది.

ఎవరో బంధువులు కాబోలనుకుంటూ "మనవ డంటే ఎవరూ...ఆ మధ్యన వచ్చిన ప్రకాశమా?" అన డిగాను.

"నన్ను దత్తత తీసుకోవాలనుకున్న మనవడు.." అంది నాన్నమ్మ ముసి ముసి నవ్వుతో.

"అబ్బో....నీకు అర్థమైపోయిందన్నమాట!" అంటూ నాన్నమ్మ బుగ్గని సాగదీసి "విష్ణు వచ్చారా?" అంటూ హాలు గది దగ్గరకు వచ్చాను.

సోఫాలో కూర్చున్న విష్ణు చూపుడు వేలుతో గాలిలో ఏదో రాస్తున్నారు. విష్ణుకున్న ఆ అలవా టును ఇంతకు ముందు రెండు మూడు సార్లు గమ నించాను. ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడూ, ఒక్కోసారి వింటున్నప్పుడూ చూపుడు వేలు గాలిలో ఏదో రాస్తున్నట్లుగా కదులుతూ ఉంటుంది.

నేను వెళ్ళి ఎదురుగా కూర్చుంటూ "ఏమిటలా వేలితో...ఏం రాస్తుంటారు?" అన్నాను.

విష్ణు చిరునవ్వుతో "మొన్న మొన్నటి వరకూ యాథాలాపంగా ఏం మాట్లాడుతుంటే అదో లేక ఏదో ఒకటి...ఇప్పుడు మాత్రం...మనసులో మార్మోగు తున్న ఒకే ఒక్క పదం...దానిని రాయటం అలవాట యింది!" అన్నారు.

ఏమిటో అది అన్నట్లుగా చూశాను.

"ఇష్టమైన అమ్మాయి పేరు...సుజన..అని... నిజం!" అన్నారు.

నా చూపులు ఒక క్షణం కిందకి వాలిపోయాయి. మాట మారుస్తూ "నాన్న అటు వస్తే మీరిటు వచ్చారేం?" అనడిగాను.

"నాక్కావలసిన సమాచారం తెలుసుకున్నాకనే ఇటు వచ్చాను. రేపు...నేను నెల్లూరు వెళ్ళాలి...అం దుకే నీకు చెప్పి వెళ్తానని...వాళ్ళకి చెప్పే ఇటు వచ్చాను. ఉదయం ఆంటీ షాపింగు వెళ్తోంటే నేనూ వెళ్ళాను. నీకోసం ఇది తీసుకున్నాను..." అంటూ పక్కనే ఉన్న ఒక పాకెట్‌ను నా చేతిలో పెట్టారు.

తీసి చూశాను. చిన్న బోర్డరు, అక్కడక్కడా చిన్న చిన్న పూలూ..ఎంబ్రాయిడరీ వర్కు ఉన్న నీలం రంగు జార్జెట్ చీర! చాలా బావుంది కానీ ఏమిటో మొహమాటంగా అనిపించింది.

"ఇప్పుడు...ఇది..." అంటోంటే విష్ణు చిరున వ్వుతో అన్నారు. "ఎంగేజ్‌మెంట్ గిఫ్టుగా అనుకో..." మళ్ళీ వెంటనే "ఒక వేళ మీ నాన్నగారు అభ్యంతరం చెబితే ఒక ఫ్రెండ్‌గా ఇవ్వాలనుకున్నాను. మొత్తానికి ఈ రోజంతా నన్ను బాగా టెన్షన్ పెట్టారు!" అన్నారు.

"టెన్షన్..ఎందుకూ?"

"ఎందుకంటే...సరిగ్గా చెప్పలేను. కానీ చాలా టెన్షన్ పడ్డాను! నేను బాగా ఇష్టపడిన అమ్మాయి ఒక వేళ దొరకదేమోనని...అయి ఉంటుంది!"

విష్ణు వేపు ఆశ్చర్యంగా, చాలా ఇష్టంగా చూశాను.

తర్వాత...వాళ్ళ కుటుంబంలోని అందరి గురించీ వివరాలు చెప్పారు. తన తల్లిదండ్రులు తన ఇష్టాన్ని కాదన టమనేది ఉండదనీ, అంతస్థుల తేడా అనే సమస్యే రాదనీ భరోసాగా అన్నారు. నా మనసు కొంచెం తేలిక పడింది.

కుటుంబ సభ్యుల గురించీ, ప్రత్యే కంగా తల్లి గురించి చెప్పేటప్పుడూ విష్ణు కళ్ళల్లోకి వచ్చిన మెరుపుల్ని గమ నించాను. వాళ్ళందరి మధ్యా ఉన్న ఆత్మీయతా అనుబంధాలకి ఆనం దంగా అనిపించింది!

***

అవసరాన్ని బట్టి నెల్లూరులో రెండుమూడురోజులుండి ఆ తర్వాత ఇంటికి వెళ్తానని, తల్లిదండ్రులతో మాట్లాడిన తర్వాత పెళ్ళి ఎప్పుడు ఏమిటి అనేవి నిర్ణయించుకోవచ్చని విష్ణు చెప్పారు. నా ఫైనల్ ఎగ్జామ్స్ అయిన తర్వాతనే కాబట్టి తొందరేం లేదని నాన్నగారూ వాళ్ళూ అనుకు న్నారు.

విష్ణు వెళ్ళిన వారం పదిరోజుల వరకూ ఫోను చేయకపోయేసరికి నాకు ఆందోళన కలిగింది. ఇంట్లో వాళ్ళు ఈ పెళ్ళికి అంగీకరించలేదా...ఆ విషయం చెప్పటానికి ఇబ్బందిగా ఉండి ఫోన్ చేయలేదా? అంకుల్ ఫోన్ చేస్తే సెల్ ఆఫ్ చేసి ఉందని అన్నారు. "కొన్నాళ్ళు ఎదురు చూద్దాం...వాళ్ళేం ఆలోచించుకుంటున్నారో టైము తీసుకోనిద్దాం" అని సలహా ఇచ్చారు. అంతకు మించి చేసేదేముందని నాకే అనిపించింది. నా ఆలో చనలు మాత్రం పరి పరివిధాలుగా పోతున్నాయి. స్థిమితంగా ఉండటం లేదు.

పదిహేనురోజుల తర్వాత అంకుల్‌కి విష్ణు దగ్గ ర్నుండి ఫోను వచ్చింది. విష్ణు నాన్నగారికి పెరాలసిస్ రావటం వలన హాస్పిటల్‌లో చేర్పించారు. ఆ హడావు డిలో ఉన్నారట. ఈ విషయం తెలిసి అందరం బాధ పడ్డాం. ఆ తర్వాత విష్ణు మాతోనూ మాట్లాడారు.

షుమారుగా నెలరోజుల పైనే హాస్పిటల్‌లో ఉంచి విష్ణు నాన్నగారిని ఇంటికి తీసుకువచ్చారు. కాలూ, చెయ్యి కొంచెం స్వాధీనంలోకి వచ్చినా గానీ ఆయన ఆరోగ్యంలో తేడా వచ్చింది. ఎవరినీ గుర్తుపట్టన ట్లుగా కోమాలాంటి స్థితిలో ఉన్నారట!

నేను పూర్తిగా ఎగ్జామ్స్ మీద దృష్టి పెట్టి చదు వులో మునిగిపోయాను. నా ఎగ్జామ్స్ అయిన రెండు రోజులకి విష్ణు వచ్చారు.

విష్ణులో ఏమిటో చాలా మార్పు వచ్చింది. ఆశ్చ ర్యంగా అనిపించింది. అలసటగానేకాదు, ఏదో శక్తికి మించిన భారాన్ని మోస్తున్నట్లుగా కనిపించారు! విష్ణు మనసులోని దిగులునంతటినీ దోసిళ్ళతో తోడి పారెయ్యగలిగే శక్తి నాకు ఉంటే ఎంత బాగుండునూ అనుకుంటూ నిట్టూర్చాను.

విష్ణులో అంత మార్పుకు తండ్రి అనారోగ్యమే కాకుండా బిజినెస్‌లో చిక్కులు కూడా తోడయ్యా యేమో అనిపించి ఆ మాట విష్ణును అడిగాను. వెనక్కి జార గిలబడి తలక్రింద రెండు చేతులూ పెట్టుకుని గట్టిగా నిట్టూర్చి "ఒక రకంగా కాదు సుజ నా...ఏమిటో చాలా రకాలుగా ఒత్తిడి ఉంది. ప్చ్....అ వన్నీ తర్వాత మాట్లాడుకుందాంలే..." అన్నారు. తర్వాత మళ్ళీ నీ సంగతులు ఏమిటని అడిగారు.

విష్ణు వెళ్ళిన తర్వాత ఫోను చేయకపోవడంతో నేను అనుభవించిన ఆందోళనంతా వెళ్ళగ్రక్కాను. నిజమే, తండ్రికి బాగా లేదు. కానీ, ఆ ఒక్కమాట అయినా చెబితే సరిపోయేదిగా! నాన్నగారు ఏ విష యమూ చెప్పకుండా ఒక్కరోజు ఆలస్యం చేసినందుకే టెన్షన్ పడ్డానంటూ సీరియస్ అయ్యారు మరి! నా పరిస్థితి ఎందుకు ఊహించలేకపోయారు...?

నేనింత సీరియస్‌గా అడుగుతోంటే విష్ణు చిరున వ్వుతో వినటం నాక్కొంచెం కోపం తెప్పించింది. చురుగ్గా చూస్తూ, "మీకు మాత్రం తమాషాగా అనిపి స్తోందా...?" అనడిగాను.

"నీ చివాట్లు...నాకలవాటేగా...ఇష్టం కూడానూ!"

"చివాట్లు..ఇష్టమా...?!"

'అవును అందమైన అమ్మాయి చీవాట్లు అల్లం పెస రట్టంత కమ్మగా ఉంటాయి!" అంటూ నవ్వి "అయితే నీకు బాగా కోపం వచ్చిందన్నమాట!" అన్నారు.

"కోపం...అది రవ్వంతే...బాధే మరింత!" అంటూ నేనూ నవ్వాను.


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ !

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చ్‌స్ వెనుక,
అమీర్‌పేట, హైదరాబాద్. 500 073.
ఫోన్స్ : 040-23747777 , 9391999999



FREE online Registration & Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట్ | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | ఏలూరు |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

***

విష్ణు ఇంట్లో పరిస్థితి చక్కబడే వరకూ పెళ్ళి ఆలోచన లేదు కాబట్టి నేనూ ఏదైనా కంప్యూటర్ కోర్సు చేయాలని అనుకున్నాను. నాన్నగారు విష్ణు సలహా కూడా తీసుకోమన్నారు. విష్ణు కూడా అంతా నీ ఇష్ట మేనని నీ ఆలోచన బావుందని అనటంతో పద్మ వెళ్ళే ఇనిస్టిట్యూట్‌లోనే నేనూ చేరాను. సంగీత సాధనకి మరికొంచెం సమయాన్ని కేటాయించగలుగుతు న్నాను.

రిజల్ట్సు వచ్చిన రోజు ఫస్ట్ క్లాస్ వచ్చినందుకు విష్ణు కంగ్రాట్స్ చెప్పారు. ఫ్లవర్ బొకే, కేకు షాపు నుండి వచ్చే ఏర్పాటు చేశారు. విష్ణు మాటల్లో మును పటి హుషారు మాత్రం కనిపించటం లేదు. విష్ణు ఉన్న పరిస్థితుల్లో అది సహజమేనని అనిపించింది.

నాకు మాత్రం...విష్ణు ఆలోచనలతోనే తెల్లవారు తుంది. నిద్రలేవగానే...తన మాటల్ని, నవ్వునీ గుర్తుకు తెచ్చుకుంటూ బద్ధకంగా కాసేపు పక్కమీదే ఉండిపోతాను. పగలంతా ఏ పని చేస్తున్నా లోలోపల ఏం చేస్తున్నారో...ఎలా ఉన్నారో అని విష్ణు ఆలోచ నలే! నిద్రపోయే ముందూ అంతే...నిద్రలోనూ అవే కలలు...అదే కలవరం!

ఇలాగే రోజులు వారాలుగా, నెలలుగా గడిచిపో తున్నాయి.

ఒక రోజు విష్ణు హఠాత్తుగా వచ్చి పెళ్ళి ఆలోచన చెప్పారు. తండ్రి ఆరోగ్యం ఎప్పటికి మెరుగుపడు తుందో డాక్టర్లకే తెలియటం లేదని అందుకే రిజిస్ట్రారు ఆఫీసులో పెళ్ళి జరగటం బావుంటుందని అనుకున్న ట్లుగా చెప్పారు.

ఆంటీ, అంకుల్, నాన్నగారు అందరూ కలిసి కూర్చుని మాట్లాడుకుని ఆ పరిస్థితిలో విష్ణు ఆలోచన సరియైనదేనని అనుకున్నారు. నన్నడిగితే అభ్యంతరం లేదని చెప్పాను.

నాన్నమ్మకే కొంచెం అసంతృప్తిగా ఉంది...చుట్టప క్కాలు లేకుండా రిజిస్టర్ మ్యారేజి ఏమిటని. కానీ చేయగలిగిందీ ఏమీ కనిపించక సరే అంది.

ఆ తర్వాత నెలా పదిహేనురోజులకే రిజిస్ట్రారు ఆఫీసులో రామబ్రహ్మం అంకుల్, ఆంటీ, కరుణ, నాన్నగారు, పద్మల సమక్షంలో విష్ణు, నేనూ దంపతు లమయ్యాం.

మంగళసూత్రం ఉండాల్సిందేనని నాన్నమ్మ పురో హితులు నిర్ణయించిన సుముహూర్తానికి ఇంట్లో దేముడి ముందు విష్ణుతో నా మెడలో మూడు ముళ్ళు వేయించింది. విష్ణు ఏమీ అభ్యంతరం చెప్పలేదు.

మా వెంట విష్ణు వాళ్ళింటికి ఎవరైనా రావటం అనవసరమేనని, తర్వాతెప్పుడో వీలు చూసుకొని వస్తామని చెప్పారు.

తలుపు చప్పుడైంది.

నందనవనంలో విహరిస్తున్నట్లుగా మైమరిచిపో యిన మనసు ఊహలనుంచి బయటకు వచ్చింది. తలుపు తీసేసరికి నవ్వు మొహంతో ముత్యాలు నిల బడి ఉంది. రుక్మిణమ్మగారు పంపించారంటూ జాజి మొగ్గల మాలను నా చేతికి అందించింది.

***

పద్మ పుట్టినరోజని గుర్తుకు వచ్చి ఉదయమే ఫోన్ చేశాను.

నాలుగు నిమిషాలు సరదాగా మాట్లాడి ఫోన్ పెట్టేశాక విష్ణు "పద్మ సంగతులు ఏమిటి?" అడి గారు.

"మీ నలకూబరుడి సంగతులేమిటీ అని పద్మ అడిగింది..." అంటూ నవ్వాను.

"నలకూబరుడు...ఎవరు?" ఆశ్చర్యంగా చూశారు. "అది మీకు మేం పెట్టుకున్న పేరు.." అంటూ ఆ రోజు పద్మ అన్న మాటల్ని చెప్పాను." పద్మకిపుడు పెళ్ళిచూపుల సీన్లు జరుగుతున్నాయి. మొన్న ఒక సంబంధం వచ్చి తప్పిపోయింది. దానికీ నచ్చలేదు కాబట్టి శుభం అనుకుందట! నేను పెళ్ళి చూపుల రోజు వేసుకున్న లక్కీ డ్రెస్ ఇమ్మని అడుగు తోంది...తొందరగా సెటిల్ అయిపోతుందని!"

"అదేమిటి...నీకు పెళ్ళి చూపులు ఎప్పుడు జరి గాయి?" ఆశ్చర్యంగా అడిగారు.

నాకు నవ్వొచ్చింది.

"మొదటిసారి మీరు మా ఇంటికి వచ్చిన రోజు... నాకు పెళ్ళి చూపులు జరిగాయని పద్మ సరదాగా అంటుంది. ఆరోజు నేను వేసుకున్నది లక్కీ డ్రెస్సట...!"

"ఆ డ్రెస్ వేసుకోవటమే కాదు...నుదుటి మీద మట్టి మరకలు, ముక్కు మీద కొంచెం కోపం కూడా అతికించుకోమని చెప్పు...సరిపోతుంది..." అని నవ్వుతూ "ఈ రోజు టిఫిన్ ఏమిటీ?" అనడిగారు ఏవో ఫైల్సు చూసుకుంటూ.

అంతకుముందు క్రిందకు వెళ్ళినప్పుడు శాంతమ్మ రుబ్బిన పెసర పిండిని గిన్నెలోకి తీయడం చూశాను. అందుకే వెంటనే "అందమైన అమ్మాయి చీవాట్లు లాంటివి..." చెప్పాను.

ఒక క్షణం ఆలోచించి....అర్థమైనట్లుగా "అల్లం పెసరట్లా...!" అంటూ నవ్వేశారు.

"ఇద్దరికీ ఇక్కడికే తీసుకురా..." హుషారుగా అన్నారు.

నేను ఛెంగుమంటూ క్రిందకు వెళ్ళి...శాంతమ్మ వేస్తానంటే...వద్దని చెప్పి.....నేనే జాగ్రత్తగా వేసి తీసు కువచ్చాను. అన్నీ రెడీగా ఉన్నప్పుడు వేయటం పెద్ద పని కాకపోయినా...నేనే వేశానని చెప్పాను.

"నీ చేయి తగిలినందువల్లనే కాబోలు ఇంత రుచిగా ఉన్నాయి!" సరదాగా అన్నారు. ఇద్దరం కబుర్లు చెప్పుకుంటూ తినటమూ నాకు చాలా బావుంది!

"ఇలాంటి చిన్న చిన్న పనులు చూస్తూ కాలక్షేపం చేయటం కాకుండా నీకిష్టమైన వ్యాపకం...స్కూలు పెట్టే విషయం గురించి ఆలోచిస్తున్నాను. కాకపోతే కొన్నాళ్ళు....నా పనులన్నీ ఓ కొలిక్కి వచ్చే వరకూ ఆగాలి మరి...!"

"నిజంగానా...?" ఆనందంగా అడిగాను.

అవునన్నట్లుగా తల ఊపగానే....విష్ణు మెడ చుట్టూ చేతులు వేసి చెంపకు పెదవుల్ని ఆనించాను. నేను "థేంక్స్..." చెప్పే పద్ధతి అదని విష్ణుకూ తెలుసు!

విష్ణు కూడా నా నడుం చుట్టూ చేతులు వేసి, "అసలే తనివి తీరని కొత్త మోజు...! ఆపైన నువ్విలా కవ్వించావంటే...ఆలోచించుకో నీకే కష్టం...రోజంతా ఇలా నీ చేతుల్లో బందీగా ఉండిపోవాల్సి వస్తుంది...!" అన్నారు.

"ఫరవాలేదు...నాకది ఇష్టమైన కష్టమే..." అంటూ నవ్వాను.

ఇద్దరం నవ్వుకుంటూ తలుపులు తీసేసరికి అత్తయ్య తన గది గుమ్మం ముందు నిలబడి ఉన్నారు.

నవ్వు మొహాలతో బయటకు వచ్చిన మమ్మల్ని చూడగానే అత్తయ్య మొహంలోకి ఏదో అప్రియ భావం వచ్చినట్లుగా అనిపించింది! నిజమేనా...లేక నేను పొరబడుతున్నానా...తెలియటం లేదు.

విష్ణు తల్లికి వెళ్ళొస్తానంటూ చెప్పి చకాచకా మెట్లు దిగి వెళ్ళిపోయారు.

అత్తయ్య అక్కడి నుండే నీరజను రమ్మని కేక పెట్టి లోపలకు వెళ్ళిపోయారు. కాళ్ళు నేలకి అంటుకు పోయి కదల్లేనట్లుగా రెండు నిముషాలు అక్కడే నిల బడిపోయిన నేను తర్వాత మెల్లగా లోపలకు వెళ్ళిపో యాను.




(మిగతాది వచ్చేవారం)



# కలవారి కోడలు

- గోగినేని మణి

6వ వారం

**కాసేపటి తర్వాత బయటకు వచ్చేసరికి ముత్యాలు, డ్రైవర్లు అత్తయ్య గదిలో నుండి సామాన్లను క్రిందకు చేరవేస్తూ కనిపించారు. ఆ గది ముందే ఉన్న నీరజను పిలిచి విషయం ఏమిటని అడిగాను. నీరజ సమాధానానికి నాకు షాక్ తగిలినట్లయింది.**

**అత్తయ్యకు ఎందుకనో అక్కడ ప్రశాంతంగా లేదట! క్రింద ఉన్న బెడ్ రూముల్లోకి మారుతున్నారని చెప్పింది. ఆపైన మామయ్యగారిని చూడటానికి డాక్టర్లు వస్తుంటారు కాబట్టి క్రిందయితే అనువుగా ఉంటుందనీ అత్తయ్య అనుకున్నారట.**

అత్తయ్యకు ప్రశాంతంగా ఎందుకులేదు...? ఆ మాటే నా మనసులో గుచ్చుకుంది. గది ఎదురుగా ఉంది కాబట్టి తరచూ నన్ను చూడాల్సి రావటమే కారణమా? అలాంటి ఆలోచన రాగానే మనసు విల విల లాడిపోయింది! అంత తప్పు నేనేం చేశాను? విష్ణు తన మాట వినకుండా నన్ను పెళ్ళి చేసుకున్నందుకైతే కోపం విష్ణు మీద కదా ఉండాలి...?!

మధ్యాహ్నం భోజనం చేయాలనిపించలేకపోయినా ఏవో కారణాలు చెప్పటం.... అదంతా ఎందుకని తిన్నాననిపించి వచ్చేశాను. బాగా నిద్ర పట్టింది. లేచి స్నానం చేసేసరికి కొంచెంగా మనసూ తేటపడినట్లుగా అనిపించింది.

ఊరు నుండి ఎవరో బంధువుల పెళ్ళికి వచ్చిన వాళ్ళు నన్ను చూడటానికి ఇక్కడికి వచ్చారని నీరజ నన్ను క్రిందకు రమ్మని చెప్పింది.

''సరే...పద'' అంటూ నేను వస్తుంటే ''అది కాదు... వాళ్ళంతా మన దగ్గర బంధువులు... నువ్వు కొత్త పెళ్ళికూతురివి కదా...చీరె మార్చుకొని...ఏవైనా చిన్ననగలు...'' అని నసుగుతూ చెప్పింది.


చిన్నచిన్న పువ్వుల ప్రింట్ వున్న పింక్ కలర్ చీరె కట్టుకుని ఉన్నాను. మెడలో సన్నని చైను, చేతికి రెండేసి గాజులు అంతేమరి. పెళ్ళి అనుకున్నాక నాన్నమ్మ రెండు మూడు రకాల నెక్లెస్‌లు కొనిపించింది. సింపుల్‌గా ఉండేవే తీసుకున్నాను. ఎక్కడికో ఫంక్షన్‌కి వెళ్తున్నట్లుగా మళ్ళీ అలంకరణ మొదలు పెట్టటం అనవసరమనిపించింది. ''ఏం...వద్దులే.. పద...'' అన్నాను. నీరజ నగలేమైనా పెట్టుకోమని ఎందుకు సలహా ఇచ్చిందో తర్వాత అర్థమైంది.

గలగల మాట్లాడుకుంటున్న వాళ్ళంతా నన్ను చూడగానే నిశ్శబ్దమైపోయారు! నన్ను అక్కడ ఓ సోఫాలో కూర్చోమని చెప్పి ఇనిస్టిట్యూట్‌లో తనకేదో పని ఉందని చూసుకొని వస్తానంటూ నీరజ వెళ్ళిపోయింది.

ఎవరూ ఏం మాట్లాడకుండా నా వేపే కళ్ళప్పగించి చూడటం కొంచెం ఇబ్బందిగా అనిపించింది. పెద్దవాళ్ళు కూర్చున్న వేపుకి చూస్తూ చేతులు జోడించి అందరివేపూ పలుకరిస్తున్నట్లుగా చిరునవ్వుతో చూశాను. బదులుగానైనా ఎవరిలోనూ చిరునవ్వు లేదు!

రెండు నిముషాలకి చలనం వచ్చినట్లుగా మళ్ళీ కబుర్లు మొదలుపెట్టారు. పెళ్ళికి వెళ్ళి వచ్చినందు వల్ల కాబోలు అందరూ ఖరీదైన పట్టుచీరెలతో, నగలతో ధగధగలాడిపోతున్నారు! ఇద్దరు లంగా ఓణీ వేసుకున్న అమ్మాయిలయితే బంగారపు తొడుగు అనిపించేట్లుగా అన్ని రకాల నగలు పెట్టుకున్నారు.

అక్కడ లేని ఎవరిగురించో ఒకావిడ ''ఖర్చు పెట్టటానికి చేతులు రానప్పుడు ఊరుకోవచ్చుగా, అంత నాసిరకంగా నెక్లెసు చేయించటమెందుకూ'' అనగానే చిన్నత్తయ్య ''రాజ్యం గురించి కొత్తగా



అనుకునేదేముందిలే...ఎప్పుడూ అంతేగా... బియ్యం బియ్యంలాగే కదలకుండా ఉండాలి... బిడ్డలు మాత్రం బీరగింజల్లా ఉండాలి...అనే రకం కదూ!'' అన్నారు.

అందరూ పెద్దగా నవ్వారు.

నాకు కొంచెం దగ్గిరగా కూర్చున్నావిడ తన పక్కన కూర్చున్నావిడ మీదుగా చిన్నత్తయ్య వేపుకి ఒంగి కొంచెం మెల్లని స్వరంతో ''చేయించిన నగలు...మీనాక్షి...కోడలికి ఇవ్వలేదా?'' అని అడిగారు. చిన్నత్తయ్య నిట్టూరుస్తూ మెల్లగానే ''ఇవ్వకపోవటమేమిటీ...అన్నీ ఇచ్చింది! నగలు పెట్టుకోవటం అలవాటూ లేదట...ఇష్టమూ ఉండదట!'' అన్నారు.

నా ఎదురుగా కూర్చున్న నా వయసు అమ్మాయి ముసిముసిగా నవ్వింది. వేళాకోళంగా కాబోలు! పక్కనే కూర్చున్నావిడ కూడా అలాగే నవ్వుతూ ''స్థోమతును బట్టి నగలు పెట్టుకుంటారు... లేక పోతే ఊరుకుంటారు...అంతేగానీ అలవాటు, ఇష్టం లేకపోవట మేమిటీ...విడ్డూరం కాక పోతే!'' అన్నారు.

ఆ అమ్మాయికి ఆవిడ తల్లే అయిఉంటారని అనుకున్నాను. అందరూ మాట్లాడుకోవటానికి ఒక మంచి టాపిక్ దొరికినట్లయింది కాబోలు ఇక అంతే మొదలుపెట్టారు.

''పాపం... తండ్రి బడిపంతులు కదా...నగలు చేయించలేని స్థితిని బయటకు రానీయకుండా నగలంటే ఇష్టం లేదని చెప్పటం...మంచి మాటే కదూ...కన్నవాళ్ళకి చిన్నతనం లేకుండా...తెలివైన అమ్మాయి...''

ఆవిడ మాటలు వింటూంటే...వగచినట్టు, వాత పెట్టినట్టూ మాట్లాడటమంటే ఏమిటో ఆ క్షణం తెలిసింది!

''అవేం తెలివితేటలులే...చీరె, సారెతో ఎంత ఘనంగా అత్తారింటికి పంపిస్తే, పుట్టింటివాళ్ళకి అంత గౌరవం, గొప్ప ఉంటాయి! తల్లి లేదు....తండ్రికి తెలియకపోతే, ఇంట్లో ఒక ముసలావిడ ఉంటుందని అన్నారే...ఆవిడయినా... పిల్లకి ఒంటి మీద ఇంత బంగారం పెట్టి పంపిస్తేనే పద్ధతిగా ఉంటుందని చెప్పొద్దూ...''



"సరేలే...పెద్దవాళ్ళ అవసరం లేదు...ఈ కాలపు పిల్లలకే అంత తెలివి తేటలుంటున్నాయి! మద్దిపాటి అనంతయ్య మూడో కూతురు నీలవేణి లేదూ...తెలివి తేటలంటే ఆ పిల్లవే! ఇద్దరు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేసేసరికి అనంతయ్య పనయిపోయింది. నీలవేణి పెళ్ళికి వియ్యాలవారు పిల్లకి ఎంత బంగారం ఉందని అడగలేదు గదాని...నగలేమీ కొనకపోయేసరికి ఆ పిల్లే ఊరుకోలేదు...అత్తారింటికి బోసిగావెళ్తే ఎంత నామర్దా అని పేచీ పెట్టింది! ఆ మాటా నిజమేగా, ఇక అనంతయ్య మాత్రం ఏం చేస్తాడు... అప్పులో అప్పు అనుకుంటూ బంగారమూ కొన్నాడు!"

నాకు చాలా విచిత్రంగా ఉంది! కన్నవాళ్ళ కష్ట సుఖాలతో తనకేం సంబంధం లేదన్నట్లుగా అప్పు చేయించి నగలు కొనిపించు కోవటం...తెలివితేటలా...?! స్వార్థం కాదా? పరోక్షంగా నన్ను ఎగతాళి చేయాలనే ఉద్దేశ్యంతో అలా మాట్లాడుతున్నారా... లేక నిజంగానే వాళ్ళ అభిప్రాయాలు అలానే ఉంటాయా...?!

ఇంతలో ఇంకొకామె నాకు చనువుగా ఓ సలహా ఇచ్చారు. "ఇదిగో అమ్మాయ్...నేను చెబుతున్నాను... విను... జీతం రాళ్ళ మీద బ్రతికే వాళ్ళకి నగలూ... నాణేలూ కొనలాంటే కష్టమే...గొప్పలకు పోయి అప్పులు చేయకపోవటం మంచిపనే! నువ్వు పుట్టింటి నుండి ఏం తీసుకురాలేదని అనుకునేవాళ్ళెవరూ లేరిక్కడ! నీ సుకృతం కొద్దీ ఈ ఇంట్లోకి వచ్చి పడ్డావు! మీ అత్తగారిచ్చిన నగలన్నీ శుభ్రంగాపెట్టుకుని తిరుగు..."

"అవును... మీ ఊళ్ళో అయితే ఫరవాలేదు గానీ...ఇక్కడ నిన్ను మీనాక్షమ్మ కోడలనే అంటారు.... ఏ బంధువుల పెళ్ళికయినా ఇలాగే వెళ్తే... మీ అత్తమామలకే పరువు తక్కువ!" అని ఇంకొకరు అన్నారు.

అత్తయ్య కొంచెం అసహనంగా ఏదో అనబోతోంటే...."నువ్వూరుకో మీనాక్షీ...మనింటికి వచ్చిన అమ్మాయికి మన పద్ధతులు చెప్పాలిగా..." ఎవరో పెద్దావిడ కోప్పడ్డారు.

"ఇప్పుడీ మాటలన్నీ ఎందుకు... అవసరమనిపిస్తే అక్కయ్య చెబుతుంది కదా..." చిన్నత్తయ్య చిరాకు పడగానే ఇంకొకావిడ "అవున్లే కందకు లేని దురద కత్తిపీటకెందుకూ...అన్నారు మరి!" అంటూ నిట్టూర్చింది.

నాకు నగల పట్ల ఆసక్తిలేదని చెబుతూ పుట్టింటి వాళ్ళ పేదరికాన్ని దాచే ప్రయత్నం చేస్తున్నానని వీళ్ళందరి నిశ్చితాభిప్రాయం! నగలంటే ఇష్టం ఉండకపోవటమనే మాటను మించిన అసత్యం మరొకటుండదని వీళ్ళందరూ బాగా నమ్ముతున్నారన్నమాట! నాకు కొంచెం నవ్వు వచ్చింది...కోపమూ వచ్చింది!

వాళ్ళ బంధుత్వాల గురించి చెబుతూ పరిచయాలు గానీ, నా విషయాల్ని అడిగే పలకరింపులు గానీ ఏమీ లేవు! అటువంటి మర్యాద ఏమీ లేదు గానీ...నన్ను గిచ్చి ఆనందించాలనే ఉబలాటాన్ని మాత్రం చూపించారు! ఏ ఇద్దరు ముగ్గురో నిశ్శబ్దంగా చూస్తున్నారు తప్ప మిగతా అందరిదీ మాత్రం ఒకటే ధోరణి!

నేను... అనంతయ్యగారి మూడో కూతురు అంటూ మాట్లాడిన ఆవిడ వేపు చూస్తూ మెల్లగా అడిగాను. "మీరు ఇందాక చెప్పారే...నీలవేణి అని తెలివైన అమ్మాయి గురించి...ఆ అమ్మాయి అత్తవారింట్లో సమస్యలేమీ లేకుండా బాగానే ఉండంటారా?"

ఆవిడ మొహం చిట్లించి చూస్తూ "ఆ పిల్ల అత్తారింట్లో ఎలా ఉందో...ఆ గొడవెందుకూ?" అడిగారు.

"అంటే....కన్నవాళ్ళ సమస్యలను పట్టించుకోకుండా నగలే ముఖ్యమన్నట్లుగా పేచీపెట్టిన అమ్మాయి అత్తవారింట్లో కూడా...వాళ్ళ పరిస్థితులు ఆలోచించకుండా తాహతకు మించిన కోరికలతో సమస్యల్ని కొని తెచ్చుకుంటుందేమోనని నా కనిపించింది. అందుకే అడిగాను. ఆ అమ్మాయి చాలా తెలివి తక్కువగా నగల్లేకుండా అత్తవారింటికి వెళ్ళటం నామర్దా అనుకుంది! మంచి ప్రవర్తన ద్వారానే పుట్టింటివాళ్ళకు గౌరవం తీసుకురావచ్చనే మాట మరిచిపోయినట్లుంది! మీ లాంటి పెద్ద వాళ్ళయినా మందలించి ఆ నీలవేణికి ఈ మంచి మాట చెప్పొచ్చు కదండీ...!"

నేనలా మాట్లాడతానని ఎవరూ ఊహించలేదనుకుంటా... ఒకే ఒక క్షణం షాక్ తగిలిన వాళ్ళలా బిగుసుకు పోయారు!

ఇక అక్కడ కూర్చోవాలనిపించలేదు. అక్కడున్న ట్రేలో వాళ్ళందరూ తాగిన ఖాళీ కాఫీ కప్పుల్ని పెట్టి వంటగదిలో పెట్టటానికి లేచాను.

నేను వచ్చేస్తుంటే... మాటల విసుర్లు వినిపించాయి.

"అమ్మో... పైకి కనిపించేంత మెత్తని కాదన్న మాట..."

"పెద్ద చిన్న లేకుండా ఎదిరించినట్లుగా ఏం మాట్లాడిందో..."

"ఏమీ లేకపోతేనే ఇలా ఉంది... ఆస్తిపాస్తుల్ని వెంటబెట్టుకు వచ్చుంటే ఇంకెలా ఉండేదో..."

నాకు వినబడకూడదనే ఉద్దేశ్యం వాళ్ళకున్నట్లు లేదు. నేను వినాలనే అలా చురకలేస్తున్నట్లుగా మాట్లాడుతున్నారనిపించింది.

సమాధానం చెప్పకుండా ఉండటం నా వల్ల కాలేదు!

నాలుగడుగులు వేసిన దాన్ని ఆగి కొంచెంగా వెనక్కి చూస్తూ అన్నాను. "నా అభిప్రాయం చెప్పటం ఎదిరించటమవుతుందని నేననుకోలేదండీ....ఎంత ఉన్నవాళ్ళకైనా అహంకారం ఉండకూడదు...కానీ ఎవరికైనా అభిమానం మాత్రం ఉండాలి!"

ఒకే ఒక సెకనుసేపు నా చూపులు అత్తయ్య వేపుకు మళ్ళాయి. ఆ చూపుల్లో కోపం ఏమీ లేదు. రేఖా మాత్రంగా ప్రశంస కనిపించటం...నా భ్రమేనా...లేక నిజమేనా అని అనుమానం వచ్చింది.

అప్పుడే ఎదురు వచ్చిన శాంతమ్మకు ఆ ట్రే అందించి నేను నా గది లోకి వచ్చేశాను... అప్పుడే లీలగా నాకు ఇంకో మాట వినిపించింది. ఎవరో

కవిత poem



## మాటలే...

మాటలే మనిషిని బ్రతికిస్తాయి
మాటలే శవాలని కదిలిస్తాయి
మాటలే చాలామందిని నడిపిస్తాయి
మాటలే... కొన్నిసార్లు ఆయుధాలు
మాటలే అన్నిసార్లు నినాదాలు
మాటలే చరిత్ర సృష్టిస్తాయి
మాటలే చరిత్రను తిరగరాస్తాయి
అందుకే మాట్లాడు మిత్రమా
ఎందుకు మౌనంగా పగని దాచుకుంటావు
ఎందుకు ద్వేషం పెంచుకుంటావు
ఎందుకు అసూయ పడతావు
ఎందుకు హింసని సృష్టిస్తావు
ఎందుకు ప్రక్కవాడిని హింసిస్తావు
ఒక్కమాట కొన్ని జీవితాలు వెలిగిస్తుంది
మాటలే వసంతాలు పూయిస్తుంది
మాట మరణాన్ని జయిస్తుంది
నీకు విజయాన్ని అందిస్తుంది
మాటలు పచ్చని వనాలు
మాటలు పసిపాప నవ్వులు
మాటలు... వేదమంత్రాలు
నీ మాటే నీ చరిత్ర నిర్మిస్తుంది
నీ మాటే నిన్ను శిఖరాగ్రం చేరుస్తుంది.
నాలుగు మంచి మాటలు వినని బ్రతుకు వ్యర్థం
మాట్లాడలేని మనిషి జీవితం దరిద్రం
మాట విశ్వవ్యాప్తం ... ప్రేమతత్వం
అడవి గుండె మాట్లాడుతుంది
వినే గుండెతో ప్రకృతి మాట్లాడుతుంది
గత చరిత్ర కోసం వర్తమానం మాట్లాడుతుంది
మాటలు దూరాలను దగ్గర చేస్తాయి
మాటలు అంతరాలు చెరిపేస్తాయి
నీది కాని జీవితం ఇది
అంతులేని బాధల నిధి... ఇది
ఏ హృదయాన్ని కదిలించినా కన్నీళ్ళే
ఏ కష్టం చెప్పినా నవ్వే వాళ్ళే...!!
అందుకే మనసారా మాట్లాడు మిత్రమా
మనసుతో మనిషిగా మాట్లాడు.
కొన్ని రోజుల బ్రతుకు మనది
తర్వాత మాట్లాడేవి నీ జ్ఞాపకాలే
వీటిని సృష్టించేది...
నీ చేతలు.. మాటలే

–కోనే సతీష్
సెల్: 95537 84387

అన్నదానికి సమాధానానికి ఇంకెవరో అన్నారు కాబోలు..."చాల్లే... శ్రీలక్ష్మితో పోలికేమిటి... ఇద్దరికీ నక్కకీ, నాగలోకానికీ ఉన్నంత తేడా ఉంటేనూ..." అని

శ్రీలక్ష్మి ఎవరు... నాతో పోలిక ఎందుకూ...నీరజ శ్రీలక్ష్మి గురించి చెబుతానని, చూపిస్తానని అంది. తీరుబడిగా నీరజ కనిపించక పోవటంతో నేనే అడిగే వీలు చిక్కలేదు. అడగాలి...అనుకున్నాను.

ఆ రోజు నాకు తెలియని ఓ కొత్త సమాజాన్ని చూసిన అనుభూతి కలిగింది! ఎదుటివాళ్ళని నొప్పించటానికి ఏ మాత్రం సంకోచించని ధన గర్వం కొందరిలో ఏ రీతిలో ఉంటుందో మొదటి సారి చూశాను. కమలాకరం గారింట్లో నాన్నగారు ఇలాంటి పరిస్థితులెన్ని చూశారో అనుకోగానే మనసు అర్థమైపోయింది!

ఆ రోజు ఇంటికి వచ్చిన వాళ్ళందరూ... తాతల తండ్రుల భర్తల సంపాదనతో ఒక అంతస్థునీ, హోదానీ అనుభవిస్తున్న వాళ్ళే! అదేదో తమ ప్రయోజకత్వమే అన్నట్లుగా అహంకారానికి మాత్రం తక్కువ లేదు! పై మెట్టుమీద ఉన్నవాళ్ళు ఆ అవకాశం, అదృష్టం కలిసివచ్చినందుకు సంతోషించవచ్చు గానీ క్రిందనున్న వాళ్ళని తక్కువగా చూడటమెందుకో...! ఎదుటివాళ్ళని తక్కువ చేసి మాట్లాడటంలోనే తమ గొప్పతనం ఉంటుందనే తప్పు అభిప్రాయం వలనేమో!

"ఈ రోజు శాంతమ్మ మొహంలో చిన్న నవ్వు చూశాను.." అంటూ నీరజ వచ్చింది.

"శాంతమ్మ నవ్వటం కూడా వార్తేనా?" ఆశ్చర్యంగా అడిగాను.

"కాదా...నువ్వు గమనించలేదు కాబోలు. శాంతమ్మ ఎప్పుడూ తన పనిని అదేదో తపస్సు అన్నట్లుగా చేసుకుంటూ ఉంటుంది. మాటలే ఉండవు... ఇక నవ్వులేమిటిలే! వాళ్ళబ్బాయి రంగా వచ్చిన రోజుల్లో మాత్రం అతని జోక్స్‌కి కొంచెం నవ్వుతుంది. ఇక మిగతా రోజుల్లో... మామూలే... శాంతం! ఈ వేళ నవ్వు మొహంతో ఒక మాట చెప్పింది!" అంది.

"ఏమిటో అది..?"

"చెన్నూరు నుండి వచ్చిన బంధువులికి నువ్వు చిన్న జర్క్...అంటే మెత్తగానే వాత పెట్టినట్లుగా సమాధానం చెప్పావట!" అంది నీరజ నవ్వుతూ.

"ఛ...ఛ..వాత...అదేం కాదు...నా అభిప్రాయం చెప్పానంతే!" అన్నాను.

"వాత అనే మాట శాంతమ్మ అన్లేదులే... నేనే అన్నాను. వాళ్ళేదో మాట్లాడుతోంటే నువ్వు సరిగ్గా సమాధానం చెప్పావంది!"

అప్పుడు నాకు వాళ్ళు కూడా శ్రీలక్ష్మి గురించి అనుకోవటం గుర్తుకు వచ్చి "శ్రీలక్ష్మి.. ఎవరో ఏమిటో చెబుతాననీ...చూపిస్తాననీ అన్నావ్?" అని అడిగాను.

ఎందుకోగానీ నీరజ నిశ్శబ్దమైపోయింది. అప్పటివరకూ మొహంలో కనుపించిన దరహాస ఛాయలు మాయమైపోయాయి!

"ఇప్పుడు..అన్నయ్య వచ్చేవేళ కూడా అయిందిగా. రేపు నాకు ఇనిస్టిట్యూట్‌కి వెళ్ళే పని కూడా లేదు...చెబుతాను..." మెల్లగా అంది.

ఏదో కథ కూడా ఉందా...నిదానంగానే చెప్పాలి కాబోలనుకున్నాను.

***

బెడ్ పక్కనున్న సోఫాలో కూర్చున్న విష్ణు ఏదో ఆలోచనలో ఉన్నట్టుగా కనుపించారు. అలవాటుగా కుడిచేయి చూపుడు వేలు గాలిలో కదులుతుంటే నేను పక్కనే కూర్చుని "ఏమిటంత ఆలోచన ఏమైనా సమస్యలా?" అని అడిగాను.

మాట్లాడలేదు.

చూపుడు వేలును పట్టుకుని "ఆర్చేదానివా...తీర్చేదానివా నీకెందుకన్నట్లుగా సమాధానం చెప్పరేం?" సీరియస్‌గా అన్నాను.

చిరునవ్వుతో చూసి "ఫైనాన్షియల్ ప్రాబ్లమే. తీర్చేదానివి కాకపోవటమేమిటి... నువ్వు తల్చుకుంటూ చిటికెలో అయిపోదూ!" అన్నారు.

ఒకక్షణం నేను ఉలిక్కిపడ్డాను. అమ్మ ఆస్తి గురించి చెప్పవద్దనుకున్నాంగా, నాన్నగారు అప్పుడే ఎందుకు చెప్పారో...!

"ఏమిటి ఆలోచిస్తున్నావ్.. ఈ రిజర్వ్ బ్యాంకు నాకు అప్పు ఇవ్వదా?" అన్నారు నా చేయిని పట్టుకుంటూ.

అప్పుడు నాకు గుర్తుకువచ్చి 'అదా సంగతి' అనుకున్నాను.

ఒక సారి అంకుల్ వాళ్ళింట్లో విష్ణును కలిసినప్పుడు "ఈ ఊళ్ళో మీ పనులు పూర్తయ్యాయా?" అనడిగాను. "అప్పిచ్చేనాథుడి కోసం వెతుకులాటలో ఉన్నాం. దొరికితే మూడొంతుల పని పూర్తయనట్లే!" తమాషాగా అంటే...అప్పుడు కాలేజీలో నా ఫ్రెండ్స్ అందరూ నన్ను రిజర్వ్ బ్యాంకు అంటారనే విషయాన్ని నేను చెప్పాను.

నా క్లాస్‌మేట్స్‌లో చాలామంది ఇంట్లో వాళ్ళు ఫీజులకీ, బుక్స్‌కనీ ఇచ్చిన డబ్బును సినిమాలకీ, రెస్టారెంట్స్‌కీ ఖర్చుచేసేసి, ఫీజులు కట్టాల్సిన సమయానికి అప్పుకోసం చూస్తుంటారు. ఎవరైనా బర్త్‌డే పార్టీలని పిలిస్తే తప్ప రెస్టారెంట్స్‌కి నేను ఫ్రెండ్స్‌తో వెళ్ళను. ఎప్పుడైనా నాన్నగారు, భవానీ ఆంటీ వాళ్ళతో మాత్రం అప్పుడప్పుడు వెళ్ళటమే అలవాటు. అందువల్లే నాన్నగారు నాకు ప్రతి నెలా ఇచ్చే పాకెట్‌మనీ అలా ఉండిపోతుంటుంది. అప్పుడు అడిగిన వాళ్ళకు సర్దుబాటు చేస్తుంటాను కాబట్టి వాళ్ళు నాకు రిజర్వ్ బ్యాంక్ అని పేరుపెట్టారు.

ఈ విషయం విష్ణుకు చెప్పి "మీక్కూడా ఉపయోగపడతానేమో చూసుకోండి..." సరదాగా అన్నాను.

"మీ ఫ్రెండ్స్‌కి ఉన్న లోన్ ఫెసిలిటీ నాకూ శాంక్షన్ చేస్తున్నారంటే...నన్నూ మీ ఫ్రెండ్స్ జాబితాలోకి చేర్చినందుకు థేంక్స్...అవసరం వచ్చినప్పుడు తప్పకుండా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటాను..." అల్లరిగా నవ్వుతూ అన్నారు.

అది గుర్తుకు వచ్చే విష్ణు అలా అన్నారని అర్థమైంది.

మా పెళ్ళికి ముందు నాన్నగారు నా చేతిలో చెక్ బుక్ పెడుతూ "పది లక్షలు నీపేర ఉన్నాయి. నీ పెళ్ళి కోసమని కొంచెం కొంచెంగా పొదుపు చేసిన మొత్తమిది. విష్ణు తీసుకోరని తెలుసు. మీ ఇద్దరికీ ఉపయోగ పడేవిధంగా ఏం చేసినా...మీ ఇష్టమే" అన్నారు.

నేను అనాలోచితంగా వెంటనే "ఇదేమిటి నాన్నా...మీరూ ఇలా చేస్తున్నారు?" అనేశాను.

నాన్నగారి పెళ్ళిలో కమలాకరం గారు చేసినట్లే నాన్నగారూ చేస్తున్నారనే అర్థంతో మాట్లాడానని అప్పుడు నాకు స్ఫురించింది

అప్పటి పరిస్థితులకీ, ఇప్పటికీ పోలికే లేదు!


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్: 040 - 23747777, 9391999999

FREE online Registration & Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

అమీర్‌పేట, కూకట్‌పల్లి, దిల్‌షుఖ్‌నగర్, విజయవాడ, గుంటూరు, తెనాలి, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, ఖమ్మం, ఒంగోలు
నెల్లూరు, తిరుపతి, కర్నూలు, (చెన్నయ్) టి.నగర్, బెంగుళూర్, సేలం, మధురై, వెల్లూరు, తిరుచి, పాండిచ్చేరి, ఈరోడ్, ఏలూరు
చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

నీకు వివేకం, విచక్షణా జ్ఞానం ఉన్నాయి. విష్ణు వ్యక్తిత్వం గురించీ తెలుసు. మీరిద్దరూ ఒకరికొక రుగా ఉన్నంతకాలం ఇతరుల ప్రమేయంతో వచ్చే సమస్యలూ మిమ్మల్నేమీ చేయలేవు! ఎటువంటి సమస్యలొచ్చినా పరిష్కరించుకునే సామర్థ్యం నీలో ఉందనే నా నమ్మకం! మీ అమ్మ నాకు సపో ర్టుగా ఉండి ఉంటే నా జీవితం బాగానే ఉండేది. తను తెలుసుకుని సరిదిద్దుకుందామనుకునేసరికి జీవితమే చేజారిపోయింది!''

నాపై నాన్నగారికున్న నమ్మకానికి అప్పుడు చాలా సంతోషం కలిగింది!

''ఈ డబ్బుతో మనం ఏం చేయాలి... ఏ విధంగా ఖర్చు పెట్టాలన్నది మాత్రం పూర్తిగా మీ ఇష్టప్రకారమే జరగాలి... అది నా కోరిక!'' అని విష్ణుకు చెబితే ''సరే.. ఆలోచిద్దాం'' అన్నారప్పుడు.

ఇప్పుడు మళ్ళీ ఆ విషయాన్ని గుర్తుచేశాను. ''చూద్దాం... తొందరేముందీ!'' అన్నారు.

విష్ణు వాళ్ళ బిజినెస్ వ్యవహారాల గురించి నాకేమీ తెలియదు. మామయ్య గారి అనారోగ్యం వల్ల కొన్నింటినుండి తప్పుకోవటం, కొన్నింటిని పార్ట్‌నర్స్ నుండి పూర్తిగా తీసుకోవటం చేయాల్సి ఉండడంతో పెద్ద మొత్తంలో డబ్బు అవసరమని అప్పుడు విన్నాను. ఎంత సమకూరిందీ, ఇంకా ఎంత అవసరం లాంటి విషయాలూ నేను అడగ లేదు... విష్ణు చెప్పనూలేదు. బిజినెస్ చికాకుల్లో ఉన్న విష్ణుకు నేను చేయగల సాయం ఒక్కటే... నా వేపు నుండి ఎటువంటి సమస్యలూ లేకుండా చూడటమే! అందుకే... ఇంట్లో నా కెటువంటి అప్రి యమైన అనుభవాలు కలిగినా విష్ణుకు చెప్పకుండా ఉండాలని నిర్ణయించుకొన్నాను.

ఆ మరునాడు అవసరాన్ని బట్టి ఢిల్లీ వెళ్ళాల్సి ఉంటుందని విష్ణు చెప్పారు.

మరునాడు ఉదయం ప్రయాణం నిర్ణయమైం దనీ రెండు మూడు రోజులు ఉండాల్సి రావచ్చనీ విష్ణు చెప్పారు. మధ్యాహ్నాలు భోజనానికి ఎప్పుడో గానీ ఇంటికి రావటం లేదు గనుక ఉదయమే తన బట్టలు చిన్న సూట్‌కేసులో సర్దిపెట్టుకున్నారు.

''సాయంకాలం వచ్చినప్పుడు నీకు కొంత పని అప్ప చెప్పి వెళ్తాను. రోజంతా నీకు కంప్యూటర్ ముందే గడిచిపోతుంది... కాలక్షేపం గురించి చింతించాల్సిన పనేం లేదు. బాగా చేస్తే....''

నేను మధ్యలోనే అడ్డం వెళ్ళి ''ఏం ఇస్తారు?'' అనడిగాను.

''ఇంకొంచెం ఎక్కువ వర్క్ ఇస్తాను!'' అంటూ నవ్వేశారు.

''బావుంది... మీ ఆఫీసులో కూడా ఇదే పద్ధ తా...బాగా పని చేసిన వాళ్ళకి శాలరీ కాకుండా పనే పెంచుతారన్నమాట!'' అంటూ నేనూ నవ్వాను.

***

మధ్యాహ్నం నేను నా భోజనం ముగించి వచ్చే స్తున్నప్పుడు...అత్తయ్య గుమాస్తా ఇచ్చిన మందుల కవరుని తీసుకుని తన గదిలోకి వెళ్ళబోతూ కాలికి చీర అడ్డం తగలటం వలనో మరెందుచేతనో ముందుకు తూలి పడబోయారు. దగ్గరలోనే ఉన్న నేను చటుక్కున పట్టుకుని అప్రయత్నంగా ''అత్తమ్మా...'' అన్నాను.

ఒకే ఒక సెకను సేపు నిర్విణ్ణురాలైనట్లుగా నా వేపు చూసిన అత్తయ్య ''వద్దు...నన్నలా పిల వొద్దు...'' రుద్ధ కంఠంతో అంటూ వేగంగా లోపలకి వెళ్ళిపోయారు.

చిన్నతనంలోనే 'అమ్మ' అనే పిలుపుకు దూరమై పోయినందువలనేమో పెళ్ళాయ్యాక అత్తగారికే 'అమ్మ' అని చేర్చి 'అత్తమ్మ' అని పిలవాలని మన సులో అనుకునేదాన్ని. అందువల్లనే అనుకుంటూ అనుకోకుండానే ఆ మాట నా నోటి వెంట వచ్చింది.

ఈ మాత్రానికే అత్తయ్యకు అంత దుఃఖం ఎందుకు వచ్చింది...? నేను వరసపెట్టి పిలవటాన్నే అత్తయ్య సహించలేకపోతోందంటే...నా మీదెంత అయిష్టత ఉందో తెలుస్తోంది! అత్తయ్య చూపు లో...నా పట్ల కోపం, కాఠిన్యం కనుపించవు...ఏదో నిర్లిప్తత, వేదన తొంగి చూస్తుంటాయి! నా తప్పే మిటో నాకర్థం కావటం లేదు.

షాక్ తగిలినట్లుగా ఒక క్షణం అక్కడే బొమ్మలా నిలబడిపోయిన నేను తేరుకుని మెల్లగా నా గది లోకి వచ్చాను.

అత్తయ్య నన్ను పలుకరించలేదని, నేనూ రోషంతో దూరంగా ఉండి పోవటం సమంజసం కాదని దగ్గరయ్యే ప్రయత్నం చేయాలని నిన్ననే నేను అనుకున్నాను. అలాంటి ప్రయత్నాలేవీ ఫలిం చవని ఈ రోజు తేట తెల్లమైపోయింది!

అప్పుడొకసారి విష్ణు నాకు కొన్ని విషయాలు చెప్పాలనీ, సమయం చూసి చెబుతానని అన్నారు. తీరుబడిగా ఉన్నప్పుడు ఆ మాట గుర్తు చేయాలి. అత్తయ్యకు నా పట్ల ఉన్న అయిష్టతకు కారణం తెలుస్తుందేమో...!

నాన్నగారి దగ్గర్నుండి ఫోన్ వస్తే... మనసు లోని దుఃఖం గొంతులో కనుపించకుండా మాట్లా డటానికి కొంచెం కష్టపడాల్సి వచ్చింది! ఎప్పటి లానే బావున్నానని, ఇక్కడ అంతా బావుందనీ చెప్పాను. విష్ణుతో నాకు నిజంగానే హాయిగా, అంతా బావుంది కాబట్టి అలా నిస్సంకోచంగా చెప్పగలుగుతున్నాను. అత్తయ్య ఇప్పటివరకూ నన్ను పలుకరించలేదనే విషయం తెలిస్తే... నాన్న గారెంత ఆందోళనకు గురవుతారో ఊహించగలను! ప్రస్తుతానికీ విషయాలు నాన్నగారికి తెలియకపోవ టమే మంచిదనే ఉద్దేశ్యంతో ఇక్కడికి ఎప్పుడు వస్తా రని మాట మాత్రంగానైనా అడగటానికి సాహసం చేయలేకపోతున్నాను.

***

నాలుగు గంటల సమయంలో నీరజ ఒక ఆల్బమ్ తీసుకుని నా దగ్గరకు వచ్చింది. శ్రీలక్ష్మి గురించి చెబుతానని, చూపిస్తానని అన్న మాట గుర్తుకు వచ్చింది. ఫోటోనా అనుకుంటూ ఆల్బమ్ తెరిచాను.

మామిడికాయలు గుత్తులుగా వేళ్ళాడుతున్న గున్నమామిడి చెట్టు క్రింద...పట్టులంగా ఓణీ డ్రెస్సులో, నిండుగా అన్ని నగలూ పెట్టుకున్న అమ్మాయి ఫోటో మొదటి పేజీలో ఉంది.

నేను ఎప్పుడో ఎక్కడో చదివిన వాక్యం చటు క్కున గుర్తుకు వచ్చింది.

స్తంభించిన విద్యుల్లత... దిగివచ్చిన దేవత!

నేనలా కళ్ళార్పకుండా చూస్తుంటే ''శ్రీలక్ష్మి'' అంది నీరజ

''శ్రీలక్ష్మి ఎవరు....?'' ఉద్వేగంతో అడిగాను.

''కోదండం మామయ్య కూతురు'' అంది.

(మిగతా వచ్చేవారం)





# కలవారి కోడలు

- గోగినేని మణి

7వ వారం

నేను ఆల్బమ్ పేజీలన్నీ చకచకా తిరగేశాను.

ఇంట్లో వాళ్ళు అత్తయ్య మామయ్యలతో పాటు, నాకు తెలియని ఎవరెవరితో కలిసి ఉన్న శ్రీలక్ష్మి ఫోటోలు చాలానే ఉన్నాయి. నగలతో లంగా ఓణీ, చీరెలాంటి సాంప్రదాయ దుస్తుల్లోనే కాక రకాల మోడ్రన్ దుస్తుల్లో ఉన్న ఫోటోలూ ఉన్నాయి. పండుగలు, పుట్టిన రోజుల పార్టీలపుడు అలా రకరకాల సందర్భాల్లో తీసినవనుకుంటాను. వీణ వాయిస్తూ... హాలులోని మెట్లమధ్యలో నిలబడి కొంచెంగా వెనక్కి తిరిగి చిరున వ్వుతో చూస్తూ... డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని తల ఎత్తి పెద్దగా నవ్వుతూ... పూలమొక్కల మధ్య చిలిపి నవ్వుతో... అలా ఎన్నెన్నో భంగిమల్లో ఉన్న ఆ ఫోటోలన్నీ శ్రీలక్ష్మి అపురూపమైన అందాన్ని పట్టి చూపిస్తున్నాయి. శ్రీలక్ష్మి నవ్వులో, కళ్ళల్లో ఏదో సమ్మోహన్ శక్తి ఉంది!

"శ్రీలక్ష్మి ఇపుడు ఎక్కడ ఉంది?" ఆల్బమ్ మూసేస్తూ అడిగాను.

"ఆ కథే చెబుతాను.." అంటూ నిట్టూర్చింది.. "నేను చూసినవే కాదు, విన్నవీ అన్నీ కలిపి చెబుతాను..." అంది.

"అమ్మా వాళ్ళది ఇక్కడికి కొంచెం దగ్గరలో ఉండే చెన్నూరు. అమ్మా పెద్దమ్మల అన్నయ్య అంటే... కోదండం మామయ్య ఆ ఊళ్ళోనే ఉంటాడు. జానికత్తయ్య పురిటికని వాళ్ళ పుట్టింటికి వెళ్ళిన రోజుల్లో అక్కడికి వెళ్ళిన మామయ్య అత్తయ్యకు కొంచెం నలతగా ఉందని హాస్పటల్‌లో చూపించటానికని వెంటబెట్టుకుని ముందుగా పెద్దమ్మా వాళ్ళింటికి వచ్చాడు. హాస్పటల్‌కి బయలుదేరుతూండగానే అత్తయ్యకు ఇంట్లోనే ప్రసవం అయిపోయింది. అమ్మాయి పుట్టింది.

ఆ రోజు పెదనాన్నకి ఒక మంచి కబురు అందింది. ఒక పెద్ద కంపెనీ కంట్రాక్టు దక్కింది. పెద్ద పెద్ద వాళ్ళు పోటీపడుతున్న ఆ కంట్రాక్టు తనకి రాదని పెదనాన్న ఆశ వదులుకున్న సమయంలో అనుకోని విధంగా అదృష్టం కలిసివచ్చింది. ఇంట్లో ఆడపిల్ల పుట్టిన వేళా విశేషమనే అందరూ అనుకున్నారు.

రెండేళ్ళ తర్వాత జానికత్తయ్యకు మళ్ళీ ఆడపిల్లలు కవలలు పుట్టారు. అత్తయ్యకు అందర్నీ చూసుకోవడం కష్టమౌతుందని పెద్దమ్మాయిని తన దగ్గరకు తీసుకువచ్చింది. అలా రెండేళ్ళ వయసు నుండే శ్రీలక్ష్మి పెద్దమ్మ దగ్గర పెరిగింది. అపుడపుడూ చెన్నూరు వెళ్ళి వస్తూండేది. చెన్నూరులో శ్రీలక్ష్మి నాలుగురోజులెక్కువ ఉన్నా పెద్దమ్మ బెంగపెట్టుకుని వెంటనే తీసుకువచ్చేసేది.

ఇక పెదనాన్నయితే... శ్రీలక్ష్మి ఎదురురాందే బయటకు కదిలేవారే కాదు. శ్రీలక్ష్మి ఎపుడూ పట్టు బట్టలతో, నిండుగా నగలతో కళకళలాడుతూ కనుపించాలని అనేవారు. శ్రీలక్ష్మి పుట్టినప్పటి నుండీ పెదనాన్న ఏ బిజినెస్‌లోకి ప్రవేశించినా తిరుగులేకుండా అయింది. పట్టిందల్లా బంగారమైంది! దీంతో పెదనాన్నలో శ్రీలక్ష్మి తమ ఇంటిలో పుట్టినందువల్లే, తను ఎదురు కావటం వల్లే అలా కలిసివస్తున్నదనే సెంటిమెంటు బాగా స్థిరపడిపోయింది!

శ్రీలక్ష్మి కొంచెం అలిగినట్టుగా కనుపించినా పెదనాన్న హైరానా పడిపోయి... కారణం తెలుసుకుని, ఆ కోరిక క్షణాలమీద తీర్చేవారు. ఆడింది ఆట... పాడింది పాట అంటారే, అలా అంత అల్లారుముద్దుగా పెరిగింది. వీణ నేర్చుకోవాలనుందని శ్రీలక్ష్మి మాటవరసకు అనగానే సాయంకాలనికల్లా వీణ, సంగీతం మాష్టారు ఇంట్లో సిద్ధం! కాకపోతే ఆ సంగీత సాధన ఎన్నాళ్ళో జరగలేదు... మానేసింది.

శ్రీలక్ష్మి కాలేజిలో చేరిన సంవత్సరం పెద్దమ్మ ఆరోగ్యం పాడయింది. మోకాళ్ళు వాచి అటూ ఇటూ కూడా తిరగలేకపోయేది. కొన్ని నెలల పాటు మందులు వాడుతూ మసాజ్ చేయించుకోవాలని అన్నారు. పెదనాన్న నర్సుని ఏర్పాటు చేస్తానంటే శ్రీలక్ష్మి తనే దగ్గరుండి చూసుకుంటానంటూ కాలేజి మానేసింది. ఎవరెంత చెప్పినా వినలేదు. చదువులో ఒక సంవత్సరం వెనకబడినందువల్ల నష్టమేమీలేదని, పెద్దమ్మని దగ్గరుండి చూసుకోవటమే తనకి సంతృప్తినిస్తుందని చెప్పి అలాగే చేసింది. వేళకి మందులివ్వటం, వాపులున్నచోట తైలంతో మర్దనా చేయటమే కాకుండా కాలక్షేపానికి పుస్తకాలు చదివి వినిపించటం, ఇష్టమైన భక్తి గీతాల్నీ పాడటం.. అలా రోజంతా పెద్దమ్మనే అంటిపెట్టుకుని ఉండేది.

శ్రీలక్ష్మి ఇంట్లో ఉంటే ఇల్లంతా నవ్వులతో మారుమ్రోగుతున్నట్లుగా ఉండేది! ఎపుడూ ఏవో అల్లరి పనులు, తమాషాలు చేస్తుండేది.

ఒకసారి ఉదయం బాగా కడుపు నొప్పిగా ఉందని చెప్పింది గానీ హాస్పటల్‌కి వెళ్దామంటే వినలేదు. ఆ వాతావరణం నచ్చదని పెదనాన్న ఫ్రెండు డాక్టరు రమణరావుగారికి ఫోన్ చేసి 'నాకు చాలా భయంగా ఉంది అంకుల్... మీ హాస్పటల్ పనులు ఇంకెవరికైనా అప్పచెప్పి ఈ రోజంతా నా దగ్గరే ఉండేట్లుగా రండి....' అని రిక్వెస్టు చేసింది. ఆయన హడావిడిగా అలాగే రోజంతా ఉండేట్లుగా వచ్చేసరికి శ్రీలక్ష్మి 'నొప్పి ఏంలేదు... అంతా తమాషానే' అంటూ లేచి కూర్చుంది.

'నిన్న మా మామయ్య ఈ రోజు ఖాళీగా ఉంటానని, ఇద్దరం కలిసి కాలక్షేపం చేద్దాం రమ్మని



పిలిస్తే, 'అలాంటి కోరిక నాకూ ఉందిగానీ కుది రేట్లు లేద'ని సమాధానం చెప్పేస్తారా?' అని డాక్ట రుగారిని శ్రీలక్ష్మి దబాయించి తర్వాత 'మీరు ఎప్పుడూ హాస్పటల్ డ్యూటీకే అంకితమైపోతే ఎలా... అపుడపుడూ అయినా ఆటవిడపులా సరదా కాలక్షేపం ఉండొద్దా..?' అంటూ నవ్వేసింది.

రమణరావు గారు కూడా నవ్వుతూ నిజమే నని అంగీకరించారు. పెదనాన్నతో చెస్ ఆడుతూ కాలక్షేపం చేసి సాయంకాలానికి డాక్టరుగారు ఇంటి కెళ్ళారు.

బంధువులకీ, పెద్దమ్మ పెదనాన్నల స్నేహితు లకీ అందరికీ శ్రీలక్ష్మి అంటే అభిమానమే! పనివా ళ్ళందరూ కూడా ఆప్యా యంగా 'చిన్నమ్మ' అని పిలిచే వాళ్ళు. వాళ్ళ కష్టసుఖాలన్నీ శ్రీలక్ష్మికే చెప్పుకునే వాళ్ళు. పెదనాన్న దగ్గర శ్రీలక్ష్మి మాటకి తిరుగు ఉండదని వాళ్ళకీ తెలుసు. శ్రీలక్ష్మి కూడా వయసుకి చిన్న అయినా ఎంతో బాధ్యతగా వాళ్ళందరి అవసరాలు కనిపెట్టి చూసేది.

అందరూ కలిసి కూర్చున్నపుడు, భోజనాలు చేసేటపుడు చిన్నన్నయ్య, శ్రీలక్ష్మి పోటీపడి జోక్స్ చెబుతూ ఎంత సందడి చేసేవాళ్ళో! ఆ రోజుల్లో... బంధువులు, స్నేహితులు రాకపోకలతో శ్రీని లయం ఎంత కళకళలాడేదో...!

నీరజ నిట్టూరుస్తూ మౌనంగా ఉండిపో యింది.



నాకు అర్థం కాలేదు. ''శ్రీలక్ష్మి ఇపుడు.... ఎక్కడ ఉంది?'' ఆతృతగా అడిగాను.

''శ్రీలక్ష్మి లేదు... చనిపోయింది'' బొంగురు గొంతుతో అంది.

నేను షాక్ తగిలినదానిలా ఉలిక్కిపడ్డాను. ''అదేమిటి... అంత చిన్న అమ్మాయికి అనారోగ్యం ఏమిటి..?'' అయోమయంగా చూస్తూ అడిగాను.

నీరజ ఇంకొక తూటా పేల్చింది.

''ఆత్మహత్య చేసుకుంది'' జలజలా రాలిన కన్నీళ్ళను తుడుచుకుంది.

''ఆ...త్మ...హ...త్యా...?!'' నా గొంతు పెగల లేదు. మాట చాలా మెల్లగా నూతిలో నుండి వచ్చి నట్టుగా కీచుగా వచ్చింది.

అవును అన్నట్లుగా నీరజ నిర్లిప్తంగా తలవూపింది.

ఏ లోటూ లేకుండా ఇంతమంది మధ్య అంత అపురూపంగా పెరిగిన శ్రీలక్ష్మికి ఆత్మహత్య చేసుకోవాల్సినంత కష్టం ఏమొచ్చింది....?!

నా చూపుల్లోని ప్రశ్నను చదివిన నీరజ మళ్ళీ మెల్లగా మొదలు పెట్టింది.

''శ్రీలక్ష్మి పుట్టిన నాడే పెదనాన్నా 'మా విష్ణుకు భార్య పుట్టింది... విష్ణుకు తగ్గట్టుగా 'శ్రీలక్ష్మి' అని నామకరణం కూడా చేసేసినట్లే.... నువ్వు కాదనకూడదు'... అంటూ కోదండం మామయ్యతో అంటే మామయ్య కూడా ఆనందంగా అంగీకరించాడు.

శ్రీలక్ష్మిని బంధువులు, తెలిసినవాళ్ళు అందరూ ఈ ఇంటి కాబోయే కోడలనే అనుకునే వాళ్ళు. ఈ విషయంలో ఎవరికీ ఎపుడూ సందేహమే రాలేదు. ఒక్కసారి మాత్రం...'' అంటూ నీరజ ఒక నిముషం ఆగింది.

''పెదనాన్నకి మునుపటి హుషారు తగ్గి కొంచెం అనారోగ్యంగా ఉండటంతో విష్ణు అన్నయ్యకే బిజినెస్ వ్యవహారాలని కొంచెం కొంచెంగా అప్ప చెబుతున్నారు. ఆరోజు పనిమీద బయటకు వెళ్తున్న అన్నయ్యను వచ్చేటపుడు చెన్నూరులో వున్న శ్రీలక్ష్మినీ తీసుకురమ్మని పెద్దమ్మ పురమాయించింది.

ఆరోజు ఇక్కడే మా బంధువుల్లో బాగా పెద్దావిడ... నారాయణమ్మ మామ్మ ఉంది. అన్నయ్య, శ్రీలక్ష్మి కారు దిగివస్తోంటే, హాల్లో కూర్చున్నావిడ లేచి గుమ్మం దగ్గరకు ఎదురెళ్ళి 'ఇద్దరూ రతీ మన్మ ధుల్లా చూడ ముచ్చటగా ఉన్నారు. మీ పెళ్ళివరకూ నేను ఉంటానో ఉండనో... ఇపుడే పేర్లు చెప్పి లోపలకు రండి... నా ముచ్చట తీరుతుంది' అంది సరదాగా నవ్వుతూ.

ఎందుకోగానీ అన్నయ్యకు చిరాకు వచ్చింది. ''ఎందుకు మామ్మా.... పిల్లలకి చిన్నప్పటినుండీ వరసలు కలిపి వాళ్ళ మనసులకి సంకెళ్ళు వేయాలని అనుకుంటారు? వాళ్ళ ఇష్టాయిష్టాలు ఎలా ఉంటాయోనని ఎందుకు ఆలోచించరు..?'' అంటూ అన్నయ్య లోపలకు వెళ్ళిపోయాడు.

శ్రీలక్ష్మి మొహం చిన్నబోయింది కానీ ఏం మాట్లాడలేదు. శ్రీలక్ష్మి లోపలకు వెళ్ళాక మామ్మ ''మీరీమధ్య అభిప్రాయం మార్చుకున్నారని నాకు తెలీదు. చిన్నప్పటి నుండి అనుకుంటున్న సంగతేకదాని సరదాకి అలా అన్నానంతే...'' అంటూ నొచ్చుకుంది.

''మేం నిశ్చయించటమే కాదు, వాళ్ళిద్దరికీ కూడా ఒకరంటే ఒకరికి ప్రాణం! ఏదో ప్రయాణపు ఒడలికలో ఉండి.. ఇలాంటివెందుకని అలా అన్నాడు...'' అంటూ పెద్దమ్మ సర్ది చెప్పింది.

ఆ తర్వాత పెద్దమ్మ అన్నయ్యని ''పెద్దావిడ సరదాగా ఏదో అంటే ఏం పోయింది, పెళ్ళిని ముందే ఇలాంటివి ఇష్టం ఉండదని మెల్లగానే చెప్పొచ్చుగా, చిరాకెందుకూ?'' అంటూ మందలించింది. అన్నయ్య మౌనంగానే ఉండిపోయాడు. అపుడు కూడా శ్రీలక్ష్మి అంటే పెళ్ళిచేసుకోవాలనే అభిప్రాయం లేదనే మాట చెప్పలేదు.

ఆ తరువాత పెదనాన్న వైద్యం కోసం పెద్దమ్మ, పెదనాన్న కేరళ వెళ్ళారు. అపుడు శ్రీలక్ష్మి చెన్నూరులో ఉంటే పిలిపించి ఇక్కడ ఉంచారు. వారం రోజుల తర్వాత తిరిగి వచ్చిన పెద్దమ్మా శ్రీలక్ష్మిని చూసి 'ఆరోగ్యం బాగా లేదా?' అంటూ కంగారు పడి డాక్టరుని పిలిపించారు. మామూలు నీరసమేనని కంగారు పడాల్సిందేం లేదని డాక్టరు చెప్పేవరకూ ఇద్దరూ స్థిమిత పడలేదు. 'వైద్యం కోసం వెళ్ళేటపుడు నువ్వెందుకని అనుకున్నాగానీ ఒంటరిగా ఈ ఇంట్లో ఉండటానికి ఇంత బెంగపడుతావనుకోలేదే... ఇక నిన్ను తీసుకెళ్ళకుండా నేను కూడా ఎక్కడికీ వెళ్ళను.. సరేనా...' అంటూ పెద్దమ్మ శ్రీలక్ష్మికి మాట ఇచ్చింది. ''ఆ మరునాడే...'' నీరజ తలవొంచుకుని చేతిగోళ్ళవేపు చూసుకుంటూ ఆగిపోయింది.

నేను నీరజ చేయి పట్టుకుని ''ఆగిపోయావేం...?'' అడిగాను.

''ఆ రోజు గుర్తుకువచ్చేసరికి మాట రావటం కష్టంగా ఉంది... చెబుతాను...'' అంటూ మళ్ళీ ఒక నిముషం ఆగింది.

''పెద్దమ్మ పేర వచ్చిన కవరును తీసుకుని నేను వెళ్ళేసరికి శ్రీలక్ష్మికి పెద్దమ్మ జడవేస్తోంది. శ్రీలక్ష్మికి జడవేయటం పెద్దమ్మకి ఇష్టమైన అలవాటు. 'అత్తమ్మా....' అంటూ ఏదో చెప్పబోయిన శ్రీలక్ష్మి మాటలు ఆపేసింది. పెద్దమ్మని చిన్నపుడు అత్తా, అత్తయ్యా... అని పిలిచేది. కొంచెం పెద్దయ్యాక 'నువ్వు అత్తవే అయినా నన్ను అమ్మలా పెంచుతున్నావు కాబట్టి నిన్ను 'అత్తమ్మా' అని పిలుస్తాను...' అంటూ అలానే పిలవటం మొదలు పెట్టింది.

నేను తెచ్చిన కవరును శ్రీలక్ష్మి కిచ్చి పెద్దమ్మ చదవమంది.

అది విష్ణు అన్నయ్య రాసిన ఉత్తరం. 'ఫోను చేయకుండా ఉత్తరం రాశాడేమిటీ... వాడికి అంత ఓపికెలా వచ్చిందీ.. ఏదో విశేషమే ఉండివుంటుంది. ఫోనులో అయితే నేను చెప్పే సమాధానం వెంటనే చెప్పేస్తానని... అది ఇష్టంలేకే ఉత్తరం రాశాడు కాబోలు..' పెద్దమ్మ స్వగతంలా అనుకుంది.

శ్రీలక్ష్మి ఉత్తరం చదువుతూంటే పెద్దమ్మ, నేను తెల్లమొహాలేసాం.


సుజన అనే అమ్మాయిని ఇష్టపడుతున్నానని, పెళ్ళి చేసుకోవాలని అనుకుంటున్నట్లుగా రాసి, ఒకటి రెండు రోజుల్లో ఇంటికి వచ్చినపుడు అన్ని వివరాలూ చెబుతానన్నాడు.

'నీకు తమాషాలు చేయటం అలవాటయిపోయిందంటూ విసుక్కుని పెద్దమ్మ కళ్ళజోడు పెట్టుకుని ఆ ఉత్తరాన్ని చదివి నిర్ఘాంతపోయింది! పెద్దమ్మ చేతినుండి జారి క్రిందపడిన కాగితాన్ని తీసుకుని నేనూ చదివాను. తమాషా ఏం లేదు.. అందులో అలాగే ఉంది!

శ్రీలక్ష్మి పెద్దమ్మ ఒడిలో తలదాచేసుకుంది.

పెద్దమ్మకి దుఃఖం, ఆవేశం పెరిగిపోయాయి. 'శ్రీలూ.... ఇదంతా నిజమని నువ్వు నమ్మకు. వాడేదో తమాషాకి నిన్ను ఏడిపించాలని అనుకుని అలా రాసివుంటాడంతే. చిన్నప్పటినుండీ తననే మనసులో నిలుపుకుని.. ప్రాణానికి ప్రాణంలా ప్రేమిస్తున్న నిన్ను కాదని.. వేరొకరి మెడలో మూడుముళ్ళు ఎలా వేస్తాడు.. నేనెలా ఒప్పుకుంటాను..? నువ్వు కాకుండా ఈ ఇంటికి పెద్దకోడలుగా... ఎవరూ.. ఇంకెవరూ... రాలేరు. అవసరం అయితే నేను ఆజ్ఞ లాగే చెబుతాను నా మాట కాదని ఏ చిన్నపని అయినా... ఎపుడయినా చేశాడా... ఇప్పుడూ అంతే...' అని పెద్దమ్మ అంటోంటే శ్రీలక్ష్మికీ ఏడుపు తన్నుకు వచ్చేసింది.

'వద్దు... అత్తమ్మా... అలా మాట్లాడకు. బావ చేసిన పనిలో తప్పేమి లేదు. బావ ప్రేమించిన



నాకు అర్థం కాలేదు. "శ్రీలక్ష్మి ఇపుడు..... ఎక్కడ ఉంది?" ఆతృతగా అడిగాను.

"శ్రీలక్ష్మి లేదు... చనిపోయింది" బొంగురు గొంతుతో అంది.

నేను షాక్ తగిలినదానిలా ఉలిక్కిపడ్డాను. "అదేమిటి... అంత చిన్న అమ్మాయికి అనారోగ్యం ఏమిటి..?" అయోమయంగా చూస్తూ అడిగాను.

నీరజ ఇంకొక తూటా పేల్చింది.

"ఆత్మహత్య చేసుకుంది" జలజలా రాలిన కన్నీళ్ళను తుడుచుకుంది.

"ఆ...త్మ...హ...త్యా...?!" నా గొంతు పెగలలేదు. మాట చాలా మెల్లగా నూతిలో నుండి వచ్చినట్టుగా కీచుగా వచ్చింది.

అవును అన్నట్లుగా నీరజ నిర్లిప్తంగా తలవూపింది.

ఏ లోటూ లేకుండా ఇంతమంది మధ్య అంత అపురూపంగా పెరిగిన శ్రీలక్ష్మికి ఆత్మహత్య చేసుకోవాల్సినంత కష్టం ఏమొచ్చింది....?!

నా చూపుల్లోని ప్రశ్నను చదివిన నీరజ మళ్ళీ మెల్లగా మొదలు పెట్టింది.

"శ్రీలక్ష్మి పుట్టిన నాడే పెదనాన్నా 'మా విష్ణుకు భార్య పుట్టింది... విష్ణుకు తగ్గట్టుగా 'శ్రీలక్ష్మి' అని నామకరణం కూడా చేసేసినట్లే.... నువ్వు కాదనకూడదు'... అంటూ కోదండం మామయ్యతో అంటే మామయ్య కూడా ఆనందంగా అంగీకరించాడు.

శ్రీలక్ష్మిని బంధువులు, తెలిసినవాళ్ళు అందరూ ఈ ఇంటి కాబోయే కోడలనే అనుకునే వాళ్ళు. ఈ విషయంలో ఎవరికీ ఎపుడూ సందేహమే రాలేదు. ఒక్కసారి మాత్రం..." అంటూ నీరజ ఒక నిముషం ఆగింది.

"పెదనాన్నకి మునుపటి హుషారు తగ్గి కొంచెం అనారోగ్యంగా ఉండటంతో విష్ణు అన్నయ్యకే బిజినెస్ వ్యవహారాలని కొంచెం కొంచెంగా అప్ప చెబుతున్నారు. ఆరోజు పనిమీద బయటకు వెళ్తున్న అన్నయ్యను వచ్చేటపుడు చెన్నూరులో వున్న శ్రీలక్ష్మినీ తీసుకురమ్మని పెద్దమ్మ పురమాయించింది.

ఆరోజు ఇక్కడే మా బంధువుల్లో బాగా పెద్దావిడ... నారాయణమ్మ మామ్మ ఉంది. అన్నయ్య, శ్రీలక్ష్మి కారు దిగివస్తోంటే, హాల్లో కూర్చున్నావిడ లేచి గుమ్మం దగ్గరకు ఎదురెళ్ళి 'ఇద్దరూ రతీ మన్మథుల్లా చూడ ముచ్చటగా ఉన్నారు. మీ పెళ్ళివరకూ నేను ఉంటానో ఉండనో... ఇపుడే పేర్లు చెప్పి లోపలకు రండి... నా ముచ్చట తీరుతుంది' అంది సరదాగా నవ్వుతూ.

ఎందుకోగానీ అన్నయ్యకు చిరాకు వచ్చింది. "ఎందుకు మామ్మా..... పిల్లలకి చిన్నప్పటినుండీ వరసలు కలిపి వాళ్ళ మనసులకి సంకెళ్ళు వేయాలని అనుకుంటారు? వాళ్ళ ఇష్టాయిష్టాలు ఎలా ఉంటాయోనని ఎందుకు ఆలోచించరు..?" అంటూ అన్నయ్య లోపలకు వెళ్ళిపోయాడు.

శ్రీలక్ష్మి మొహం చిన్నబోయింది కానీ ఏం మాట్లాడలేదు. శ్రీలక్ష్మి లోపలకు వెళ్ళాక మామ్మ "మీరీమధ్య అభిప్రాయం మార్చుకున్నారని నాకు తెలీదు. చిన్నప్పటి నుండి అనుకుంటున్న సంగతేక దాని సరదాకి అలా అన్నానంతే..." అంటూ నొచ్చుకుంది.

"మేం నిశ్చయించటమే కాదు, వాళ్ళిద్దరికీ కూడా ఒకరంటే ఒకరికి ప్రాణం! ఏదో ప్రయాణపు ఒడలికలో ఉండి.. ఇలాంటివెందుకని అలా అన్నాడు..." అంటూ పెద్దమ్మ సర్ది చెప్పింది.

ఆ తర్వాత పెద్దమ్మ అన్నయ్యని "పెద్దావిడ సరదాగా ఏదో అంటే ఏం పోయింది, పెళ్ళిని ముందే ఇలాంటివి ఇష్టం ఉండదని మెల్లగానే చెప్పొచ్చుగా, చిరాకెందుకూ?" అంటూ మందలించింది. అన్నయ్య మౌనంగానే ఉండిపోయాడు. అపుడు కూడా శ్రీలక్ష్మి అంటే పెళ్ళిచేసుకోవాలనే అభిప్రాయం లేదనే మాట చెప్పలేదు.

ఆ తరువాత పెదనాన్న వైద్యం కోసం పెద్దమ్మ, పెదనాన్న కేరళ వెళ్ళారు. అపుడు శ్రీలక్ష్మి చెన్నూరులో ఉంటే పిలిపించి ఇక్కడ ఉంచారు. వారం రోజుల తర్వాత తిరిగి వచ్చిన పెద్దమ్మా శ్రీలక్ష్మిని చూసి 'ఆరోగ్యం బాగా లేదా?' అంటూ కంగారు పడి డాక్టరుని పిలిపించారు. మామూలు నీరసమేనని కంగారు పడాల్సిందేం లేదని డాక్టరు చెప్పేవరకూ ఇద్దరూ స్థిమిత పడలేదు. 'వైద్యం కోసం వెళ్ళేటపుడు నువ్వెందుకని అనుకున్నాగానీ ఒంటరిగా ఈ ఇంట్లో ఉండటానికి ఇంత బెంగపడుతావనుకోలేదే... ఇక నిన్ను తీసుకెళ్ళకుండా నేను కూడా ఎక్కడికీ వెళ్ళను.. సరేనా...' అంటూ పెద్దమ్మ శ్రీలక్ష్మికి మాట ఇచ్చింది. "ఆ మరునాడే..." నీరజ తలవొంచుకుని చేతిగోళ్ళవేపు చూసుకుంటూ ఆగిపోయింది.

నేను నీరజ చేయి పట్టుకుని "ఆగిపోయావేం...?" అడిగాను.

"ఆ రోజు గుర్తుకువచ్చేసరికి మాట రావటం కష్టంగా ఉంది... చెబుతాను..." అంటూ మళ్ళీ ఒక నిముషం ఆగింది.

"పెద్దమ్మ పేర వచ్చిన కవరును తీసుకుని నేను వెళ్ళేసరికి శ్రీలక్ష్మికి పెద్దమ్మ జడవేస్తోంది. శ్రీలక్ష్మికి జడవేయటం పెద్దమ్మకి ఇష్టమైన అలవాటు. 'అత్తమ్మా....' అంటూ ఏదో చెప్పబోయిన శ్రీలక్ష్మి మాటలు ఆపేసింది. పెద్దమ్మని చిన్నపుడు అత్తా, అత్తయ్యా... అని పిలిచేది. కొంచెం పెద్దయ్యాక 'నువ్వు అత్తవే అయినా నన్ను అమ్మలా పెంచుతున్నావు కాబట్టి నిన్ను 'అత్తమ్మా' అని పిలుస్తాను...' అంటూ అలానే పిలవటం మొదలు పెట్టింది.

నేను తెచ్చిన కవరును శ్రీలక్ష్మి కిచ్చి పెద్దమ్మ చదవమంది.

అది విష్ణు అన్నయ్య రాసిన ఉత్తరం. 'ఫోను చేయకుండా ఉత్తరం రాశాడేమిటీ... వాడికి అంత ఓపికెలా వచ్చిందీ.. ఏదో విశేషమే ఉండివుంటుంది. ఫోనులో అయితే నేను చెప్పే సమాధానం వెంటనే చెప్పేస్తానని... అది ఇష్టంలేకే ఉత్తరం రాశాడు కాబోలు..' పెద్దమ్మ స్వగతంలా అనుకుంది.

శ్రీలక్ష్మి ఉత్తరం చదువుతూంటే పెద్దమ్మ, నేను తెల్లమొహాలేసాం.

సుజన అనే అమ్మాయిని ఇష్టపడుతున్నానని, పెళ్ళి చేసుకోవాలని అనుకుంటున్నట్లుగా రాసి, ఒకటి రెండు రోజుల్లో ఇంటికి వచ్చినపుడు అన్ని వివరాలూ చెబుతానన్నాడు.

'నీకు తమాషాలు చేయటం అలవాటయిపోయిందంటూ విసుక్కుని పెద్దమ్మ కళ్ళజోడు పెట్టుకుని ఆ ఉత్తరాన్ని చదివి నిర్ఘాంతపోయింది! పెద్దమ్మ చేతినుండి జారి క్రిందపడిన కాగితాన్ని తీసుకుని నేనూ చదివాను. తమాషా ఏం లేదు.. అందులో అలాగే ఉంది!

శ్రీలక్ష్మి పెద్దమ్మ ఒడిలో తలదాచేసుకుంది.

పెద్దమ్మకి దుఃఖం, ఆవేశం పెరిగిపోయాయి. 'శ్రీలూ.... ఇదంతా నిజమని నువ్వు నమ్మకు. వాడేదో తమాషాకి నిన్ను ఏడిపించాలని అనుకుని అలా రాసివుంటాడంతే. చిన్నప్పటినుండీ తననే మనసులో నిలుపుకుని.. ప్రాణానికి ప్రాణంలా ప్రేమిస్తున్న నిన్ను కాదని.. వేరొకరి మెడలో మూడుముళ్ళు ఎలా వేస్తాడు.. నేనెలా ఒప్పుకుంటాను..? నువ్వు కాకుండా ఈ ఇంటికి పెద్దకోడలుగా... ఎవరూ.. ఇంకెవరూ... రాలేరు. అవసరం అయితే నేను ఆజ్ఞ లాగే చెబుతాను నా మాట కాదని ఏ చిన్నపని అయినా... ఎపుడయినా చేశాడా... ఇప్పుడూ అంతే...' అని పెద్దమ్మ అంటోంటే శ్రీలక్ష్మికీ ఏడుపు తన్నుకు వచ్చేసింది.

'వద్దు... అత్తమ్మా... అలా మాట్లాడకు. బావ చేసిన పనిలో తప్పేమి లేదు. బావ ప్రేమించిన



అమ్మాయితోనే పెళ్ళికి అంగీకరించాలి...' అంటూ వెక్కిళ్ళు పెట్టింది.

'ప్రేమేమిటి... చిన్నప్పటి నుండీ నిన్ను ప్రేమించలేదా? ఇపుడు ఇంకెవరిమీదో కొత్తగా అంత ప్రేమ పుట్టుకొచ్చేసిందా..? నేను ఎప్పటి నుండో పెళ్ళిపనులు కూడా మొదలుపెట్టాక... ఇపుడిలా అంటాడా...! నగలు చేయించటం దగ్గర్నుండి ఎన్ని పనులు చేసుకువస్తున్నాను! నేను వాడికి ఖచ్చితంగా చెబుతాను.. ఇంకెవరినో చేసుకుంటే తనకి భార్య వస్తుందేమోగానీ... నాకు మాత్రం కోడలు కాదని... కాలేదని!'

పెద్దమ్మ మాటలకు శ్రీలక్ష్మి ఇంకా కదిలిపోయి కన్నీళ్ళు పెట్టింది. పెద్దమ్మ చేతిని తన చేతిలో పెట్టుకుని 'బావ ఇష్టపడిన అమ్మాయితోనే బావ పెళ్ళి జరగటానికి నువ్వు అంగీకరించాలి. మనసులో కోపం పెట్టుకోకుండా పెద్ద కోడలికని చేయించిన నగలన్నీ ఆ అమ్మాయికే ఇవ్వాలి. నాకు మాట ఇవ్వావు..' అంది.

'ఎందుకిలా మీరిద్దరూ తొందరపడిపోతున్నారు? అన్నయ్య ఉత్తరంలో రాసింది తమాషానా, లేక నిజంగా నిజమేనా... ఇవన్నీ అన్నయ్య వచ్చాక వివరాలు తెలుసుకున్నాక మాట్లాడుకోవచ్చుగా?' అన్నాను నేను.

పెద్దమ్మ తలవూపుతూ అవును శ్రీలూ.... నీరజ చెప్పిందీ నిజమే. విష్ణు వచ్చాక అసలు సంగతేమిటో అడుగుదాం. నాకు బాగా తెలుసు. నా మనసు కష్టపెట్టే చిన్న పనయినా విష్ణు చేయలేడు. నా కిష్టం లేదని చెబితే వాడికిష్టమైన పని అయినా మానేస్తాడు! నీకు మాత్రం తెలియదా.. నేను కొత్తగా చెప్పాలా...' అంటూ ఒడిలో తలపెట్టి పడుకున్న శ్రీలక్ష్మి తల నిమురుతూ అనునయించింది.

అమ్మతో అయినా, పెద్దనాన్నతోగానీ ఈ మాట ఎక్కడా అనవద్దని పెద్దమ్మ నాకు వార్నింగ్‌లా చెప్పింది. 'అలాగే' అన్నాను.

ఒకరు బాధపడితే మరొకరు తట్టుకోలేరనే ఉద్దేశ్యంతోనే కాబోలు, పెద్దమ్మ, శ్రీలక్ష్మి ఇద్దరూ పైకి మామూలుగా కనుపించటానికి ప్రయత్నం చేశారు.

***

మరునాడు ఉదయం...

శ్రీలూ... శ్రీలక్ష్మి...' అంటూ పెద్దమ్మ పెట్టిన కేక శ్రీనిలయం అంతా ప్రతిధ్వనించింది. అందరం పైకి పరుగులు పెట్టాం.

పెదనాన్న కోసం తెచ్చి ఉంచిన నిద్రమాత్రలు మింగి శ్రీలక్ష్మి ఆత్మహత్య చేసుకుంది.

విషయం తెలిసి... ముందు పెదనాన్న కొయ్యబారిపోయారు. మరుక్షణమే 'ఈ ఇంటి దేవత... మా.. శ్రీ... మహాలక్ష్మి వెళ్ళిపోయిందా.. విష్ణు ఎందుకిలా చేశావ్....' అంటూ పెదనాన్న విరుచుకుపడిపోయారు. పెరాలసిస్ వచ్చింది.

పెద్దమ్మకి స్పృహ తప్పింది. ఇల్లంతా గందరగోళమైపోయింది.

అంతలో అనుకోకుండా విష్ణు అన్నయ్య వచ్చాడు. పరిస్థితి చూసి అయోమయమైపోయాడు. కాసేపటిలోనే పెద్దమ్మకి స్పృహ వచ్చింది. రోదిస్తూనే అన్నయ్యను పట్టుకుని నిలదీసింది.

'నువ్వు ప్రేమించిన అమ్మాయితో నీ పెళ్ళి జరగటానికి వీలుగా, అడ్డుగా ఉండకూడదని శ్రీలక్ష్మి వెళ్ళిపోయిందిరా... నువ్వు లేని జీవితం వద్దనుకుంది.. మా గురించి ఆలోచించకుండా.... నీ సుఖం కోరి... వెళ్ళిపోయింది...' అలా పెద్దమ్మ ఏడుస్తుంటే అన్నయ్య తలవొంచుకుని కన్నీళ్ళు కారుస్తూ ఉండిపోయాడు.

'ఇలా జరుగుతుందని.. ఊహించలేకపోయాను..' అని ఒకే ఒక్క మాట అన్నాడు.

'చిన్నప్పటి నుండీ నిన్నే భర్తగా భావించిన అమ్మాయి.... నువ్వు కాదంటే ఏమైపోతుందని ఎందుకు ఆలోచించలేదురా..? ఈ ఇల్లు కట్టినపుడు.. పెద్ద కోడలి పేరుతో కలిపి శ్రీనిలయం అని పెట్టామని మీ నాన్నగారు అందరితో చెప్పటం వినలేదూ..? బంధువులు, స్నేహితులు.. అందరితో శ్రీలక్ష్మి మా కాబోయే పెద్ద కోడలని మేం చెప్పటం నువ్వెన్నిసార్లు వినలేదూ...? ఒక్కసారైనా ఇన్నేళ్ళల్లో నీకిష్టం లేదని చెప్పావా... ఇపుడు హఠాత్తుగా నీ అభిప్రాయం మార్చుకొని ఆ అమాయకురాలి మనసును ముక్కలు చేశావ్...' పెద్దమ్మ ఆరోపణల్ని ఖండించలేని వాడిలా అన్నయ్య నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

పెదనాన్నని హాస్పటల్‌లో చేర్చారు.

ఆ రోజుని తలుచుకుంటే.. నాకు ఇప్పటికీ వెన్నులోంచి వణుకు వచ్చినట్లుగా భయంగా... బాధగా ఉంటుంది.. శ్రీలక్ష్మి అంటే అందరికీ అభిమానమే. ఊళ్ళోని తెలిసిన వాళ్ళందరూ వచ్చేశారు. ఇల్లు కిటకిటలాడిపోయింది. పెదనాన్న హాస్పటల్‌లో ఉన్నారు. ఇక్కడ ఇంట్లో మాటిమాటికీ ఏడుపులతో పెద్దమ్మకి స్పృహ తప్పుతూ ఉంది. అన్నయ్య అయితే పాపం నిజంగా మతిపోయిన వాడిలాగే అయిపోయాడు.''

ఇక చెప్పేందుకేమీ లేదన్నట్లుగా చెంపలమీదుగా జారుతున్న కన్నీళ్ళను తుడుచుకుంటూ ఉండిపోయింది నీరజ. రెండు క్షణాలు అలా నిశ్శబ్దంగా గడిచాక ఆల్బమ్ తీసుకుని వెళ్ళిపోయింది.

దిగ్భ్రాంతితో శిలలా కూర్చుండిపోయిన నాలో కాసేపటికిగానీ చలనం రాలేదు. కన్నీటితో నా చెంపలూ తడిసిపోయాయన్న విషయం గమనింపులోకి వచ్చింది. శ్రీలక్ష్మితో నాకెటువంటి బాంధవ్యం లేకపోయినా... మరణవార్త నన్ను బాగా కలచివేసింది. సహజమరణం కాకుండా ఆత్మహత్య కావటం... మరింత వేదనని కలిగించింది.

కన్నీళ్ళు ఆగటం లేదు... దుఃఖంతో పక్కమీద వాలిపోయాను.

నా భ్రమలూ.. తెరలూ తొలగిపోయాయి..! నిజాలు తెలిసి వచ్చాయి.

శ్రీలక్ష్మి... పేరుని విని... ఎవరో బాగా తెలిసిన వాళ్ళ అమ్మాయో... బంధువుల అమ్మాయో అనుకున్నాను. చిన్నప్పటి నుండే విష్ణు కాబోయే భార్యగా ఈ ఇంట్లోనే శ్రీలక్ష్మి పెరిగిందా.. అపురూపమైన అందమే కాదు, అంతటి మంచి మనసూ ఉన్న శ్రీలక్ష్మిని విష్ణు ఎందుకు కాదన్నారు... కేవలం నన్ను ప్రేమించటం వలనేనా...?! ఇది.. నిజంగా.. నమ్మలేని నిజమా..?

అత్తయ్య నన్ను దూరంగా ఉంచటానికి కారణం ఇపుడు స్పష్టమైపోయింది! నేను విష్ణుకు భార్యనేగానీ అత్తయ్య మాత్రం తన కోడలిగా అంగీకరించలేదు... అందుకు ఆమె మనసు ఒప్పుకోలేదు. నిజమే... ఆమె దుఃఖంలో న్యాయముంది.

నేను అనుకోకుండా.. సరిగ్గా శ్రీలక్ష్మిలాగే 'అత్తమ్మా' అని పిలవటాన్ని తట్టుకోలేకపోయారు... శ్రీలక్ష్మిని గుర్తుచేస్తూ అలా పిలిచే

## బాధ్యతలు తెలుసు

కమల్‌హాసన్ ఏం చేసినా సంచలనమే. ఎప్పటికప్పుడు ఆయన చేయబోయే తదుపరి చిత్రాలకు సంబంధించి ఆసక్తి ఉంటూనే ఉంటుంది. ఇప్పుడు ఆ ఇంట్లో సంచలనాలకు తెరతీస్తోంది ఆయన పెద్ద కుమార్తె శ్రుతి హాసన్. శ్రుతిని పలకరిస్తే ''మాకు చిన్నప్పటి నుంచి స్వేచ్ఛనిచ్చి పెంచారు నాన్న. ఎవరి బాధ్యతలు ఏమిటో తెలియజెప్పి మరీ పెంచారు. మా ఇంట్లో చిన్నమ్మాయి సుబ్బులక్ష్మికి కూడా బాధ్యతల గురించి తెలుసు. ప్రస్తుతానికి నా దృష్టి మొత్తం నా కెరీర్ మీదే. నా గురించిన పూర్తి నిర్ణయం తీసుకున్నాకే నాన్నకు చెబుతుంటాను. నాకు పూర్తి సమ్మతమైతే ఆయన ఎప్పుడూ అడ్డంకులు చెప్పరు'' అని ఆత్మవిశ్వాసంతో చెబుతోంది శ్రుతిహాసన్. సిద్ధార్థ్ సరసన ఈ అమ్మడు నటించిన 'అనగనగా ఓ ధీరుడు' సంక్రాంతికి విడుదలకానుంది. ఈ సినిమాతో తెలుగువారికి కూడా పరిచయం కానుందీ సుందరి.



అర్హత నాకు లేదని ఖచ్చితంగా చెప్పేశారు.

నన్ను చూడగానే అందరిలోనూ కనుపించిన ఆశ్చర్యానికి అర్థం ఇప్పటికి నాకు తెలిసింది! శ్రీలక్ష్మిని కాదని విష్ణు ప్రేమించి పెళ్ళిచేసుకున్న అమ్మాయి ఇంకెంత అందంగా ఉంటుందో అని అందరూ అనుకుని ఉంటారు. నన్ను చూడగానే వాళ్ళ అంచనా తప్పిన ఆశ్చర్యం అదన్నమాట!

శ్రీలక్ష్మి, విష్ణు చెన్నూరు నుండి వచ్చినపుడు బంధువులావిడ సరదాగా పేర్లు చెప్పమని అడిగితే ఏమిటీ పద్ధతులంటూ విష్ణు చిరాకుపడిన సంగతి.. మేమిద్దరం ఈ ఇంటికి వచ్చినరోజు గుమ్మం దగ్గర అందరూ పేర్లు చెప్పమని పరిహాసాలు చేస్తున్నపుడు అత్తయ్యకు గుర్తుకువచ్చి చిరాకు పడ్డారు కాబోలు! సహజమే మరి!

శ్రీలక్ష్మిని పెళ్ళి చేసుకోవాలనే ఉద్దేశ్యం లేనపుడు ఆ విషయం అత్తయ్యతోనైనా విష్ణు ఎందుకు చెప్పలేదు? అత్తయ్య దగ్గర బెరుకు, భయం ఏమీ లేవు. పైగా ఎంత చిన్న పని అయినా సరే తల్లికి చెప్పటం. అన్నీ ఆలోచనలు పంచుకోవటం చిన్నప్పటినుండీ విష్ణుకున్న అలవాటని విష్ణు మాటల ద్వారా నేనూ గ్రహించాను. మరి శ్రీలక్ష్మి విషయంలోనే విష్ణు ఎందుకిలా ప్రవర్తించారు?

కొన్ని విషయాలు చెప్పాలి... సమయం చూసుకుని చెబుతాను అని విష్ణు ఇంతకుమునుపు అన్నారు. అంటే శ్రీలక్ష్మి విషయమేనా..?

విష్ణు శ్రీలక్ష్మిల పెళ్ళి కాదేమోననే సందేహం బంధువుల్లో ఎవరికీ లేదు. శ్రీలక్ష్మి లాంటి అమ్మాయిని ఎవరైనా ఎందుకు కాదంటారు..? అందుకేనేమో నా స్నేహితురాలు వనజ అత్తగారు 'ఇది నా అత్తగారిల్లు' అని చెప్పినపుడు ఇద్దరు కొడుకుల పెళ్ళిళ్ళు మీనాక్షమ్మ చేసేసిందా అని విస్తుపోయారు. అంటే... ఆవిడ నన్ను రెండో కోడలిగా పొరబడిందని ఇపుడు తెలుస్తోంది. బంధు మిత్రులందరికీ కూడా శ్రీలక్ష్మే ఈ ఇంటి పెద్ద కోడలని అంత నమ్మకం ఉందన్నమాట.

ఆ రోజు నాకు నగలన్నీ చూపిస్తూ చిన్నత్తయ్య మాటిమాటికీ నిట్టూర్చటం నాకు గుర్తుకువచ్చింది. శ్రీలక్ష్మి కోసం చేయించిన నగలు నాకు ఇవ్వాల్సి వచ్చినందుకే ఆవిడ ఎవరేకేది ప్రాప్తమో అనుకున్నారు కాబోలు.

అత్తయ్య తన దగ్గరే అపురూపంగా, గారంగా పెరిగిన శ్రీలక్ష్మి కోసం... కాబోయే కోడలని... అలా ఎప్పటినుండో అన్ని నగల్ని చేయించి ఉంచారు. శ్రీలక్ష్మి చనిపోయాక.. మా ప్రేమే తన మరణానికి కారణమని తెలిసినా.... మా పెళ్ళికి అత్తయ్య అభ్యంతరం చెప్పకపోవటానికి కారణం... శ్రీలక్ష్మికి మాట ఇవ్వటమే! ఆ మాట ప్రకారమే ఆ నగలన్నీ నాకు పంపించారు. నేనేమో... అత్తయ్య వాళ్ళ స్థాయికి తగిన కుటుంబం నుండి వచ్చిన దానిని కాదనే చిన్నచూపుతో అత్తయ్య నాకు స్వయంగా నగలు ఇవ్వలేదనీ... తమ స్థాయి, సాంప్రదాయం కోసమే పంపించారని అనుకున్నాను!

ఆ రోజు... బంధువుల పెళ్ళికి వెళ్ళి వస్తూ నన్ను చూడటానికి వచ్చిన వాళ్ళది చెన్నూరే. అంటే... అత్తయ్య తరపు వాళ్ళు... శ్రీలక్ష్మికీ దగ్గర బంధువులే వాళ్ళందరూ. శ్రీలక్ష్మిని కాదని విష్ణు నన్ను చేసుకున్నందుకు వాళ్ళందరికీ నా పట్ల అయిష్టం. ఉండటం సహజమే! విష్ణు ఏ కోటీశ్వరుల అమ్మాయినో చేసుకుని ఉంటే ఆస్తిపాస్తుల కోసం ఆశపడ్డాడని సరిపెట్టుకునే వాళ్ళేమో! అలా కాకుండా ఓ మాష్టారి అమ్మాయిని చేసుకోవటం వాళ్ళకి అర్థంకాని విషయమే! అందుకే వాళ్ళు నా పట్ల కలిగిన చులకన భావాన్ని ఏమాత్రం సంకోచించకుండా మాటల్లో చూపించేశారు!

ఇపుడు ఆలోచిస్తుంటే... అందరి ప్రవర్తనా సమంజసంగానే అనిపిస్తోంది! నాదే కేవలం... నాదే తప్పు. తెలియకుండా అయినా సరే, నేనే శ్రీలక్ష్మి మరణానికి కారణమయ్యాను. విష్ణు.. ఎందుకు చేశారిలా...?

నీరజ మాటలని బట్టి అత్తయ్య, శ్రీలక్ష్మిల మధ్య ఉన్న అనుబంధం ఎంత గాఢమైనదో అర్థమౌతోంది! శ్రీలక్ష్మి మరణానికి పరోక్షంగా కారణమైన నేను... విష్ణు పక్కన శ్రీలక్ష్మి స్థానంలో ఉండి నవ్వుతూ తుళ్ళుతూ కనుపించటాన్ని అత్తయ్య భరించలేక పోయారు... మనసులో ముల్లు గుచ్చుకున్నట్లుగా విలవిలలాడిపోయారు! మా గది సరిగ్గా తన గదికి ఎదురుగా ఉండటంతో తరుచూ నన్ను చూడాల్సిరావటాన్ని సహించలేకనే బెడ్‌రూమును క్రిందకు మార్పించుకున్నారు. అదీ అసలు విషయం.

నేను నేనుగా ఉండకూడదని.. నన్నెవరో.. పదునైన ఆయుధంతో నిర్దాక్షిణ్యంగా.. ఖండఖండాలుగా.. కకావికలం చేస్తున్నట్లుగా.. ఏమిటీ బాధ...? ఎలా తట్టుకోవాలి..?

అత్తవారిల్లు... ఈ శ్రీ నిలయంలా... ఇంద్రభవనంలా ఉండాలని కలలోకూడా నేను కోరుకోలేదు.

నన్ను అభిమానించేవాళ్ళు నలుగురు ఉండే ఇల్లు.... ఆప్యాయతానురాగాలు పరిమళించే పొదరిల్లు... కావాలని మాత్రమే నేను కలలు కన్నాను.

నా కోరిక.. ఎందుకిలా గగన కుసుమం అయిపోయింది?

నేను ఎప్పటికీ... ఇలా వీళ్లందరిలో.. దోషిలా నిలబడాల్సిందేనా? అపరాధ భావంతో కృంగిపోతూ... రోజులు భారంగా దొర్లించాల్సిందేనా..?!

ఎందుకు విష్ణూ.... నాకిలాంటి శిక్ష వేశారు..?

కళ్ళు వర్షిస్తూనే ఉన్నాయి.... దిండు తడిసిపోయింది.

అలసిపోయిన కనురెప్పలు మూతబడ్డాయి.

***

అడుగుల చప్పుడుకి నా కలత నిద్ర చెదిరిపోయింది.

విష్ణు వచ్చినట్లున్నారు. బాత్‌రూముకి వెళ్ళటం, రావటం తెలుస్తూనే ఉంది. నేను మాత్రం అలాగే పడుకుని ఉండిపోయాను.

ఉదయమే సర్ది ఉంచుకున్న సూట్‌కేసులో కాగితాలేవో పెట్టుకున్నారు కాబోలు, సూట్‌కేసును మూసేస్తూ "ఈ వేళపుడు పడుకున్నావేంటీ?" అన్నారు.

నేను మాట్లాడలేదు. "మెలకువగానే ఉన్నావని తెలుస్తోందిగానీ ఇక లే..." అంటూ పక్కకు వచ్చి కూర్చున్నారు. "ఈ నాలుగు రోజులూ మీ ఇంటికి వెళ్తావా?" అంటూ నా మీద చేయి వేసిన విష్ణు సెల్ ఫోన్ మోగితే తీసుకోవటానికి లేచారు.

నేను అటు పక్కకి తిరిగాను.

ఒక అడుగు అటువేసిన విష్ణు "ఏమిటి సుజీ... ఏమైంది.. బాగా ఏడ్చినట్లుగా ఎందుకలా ఉన్నావ్...?" ఆదుర్దాగా అడుగుతూ బెడ్ దగ్గరికి వచ్చారు.

నేను లేచి నిలబడ్డాను.

నా మనసులో సుళ్ళు తిరుగుతున్న ప్రవాహం కట్టలు తెంచుకుని బయటకు పొంగివచ్చింది! విష్ణు రెండు భుజాలు పట్టుకుని "శ్రీలక్ష్మి గురించి.. ముందుగా నాకెందుకు చెప్పలేదు?" నిలదీస్తున్నట్లుగా అడిగాను.

విష్ణు విభ్రాంతిగా చూసి... ఒక నిముషం కళ్ళు మూసుకుని తెరిచారు.

"శ్రీలక్ష్మి గురించి.. తన మరణ వార్త గురించి... పెళ్ళికి ముందు నీకు చెప్పటం అవసరమని నేను అనుకోలేదు. సమయం చూసి నిదానంగా ఎపుడో చెబుదామనుకున్నాను. ఈ విషయం నువ్వు ఈ ఇంటికి వచ్చినరోజే చెప్పాను..." విష్ణు గొంతు గద్గదమైంది.

విష్ణు భుజాలను పట్టుకున్న నా చేతులు ఇంకా బిగిసాయి.

ఆవేశం... ఆవేదన పెరిగిపోయాయి. "ఎందుకు విష్ణు... ఎందుకు చేశారిలా? ఈ ఇంట్లో అందరి మధ్యా నన్ను దోషిగా ఎందుకు నిలబెట్టారు? మీతో కలిసి జీవించలేకపోతే, ఇక జీవితమే అనవసరమనుకునేంతగా మిమ్మల్ని ప్రేమించిన శ్రీలక్ష్మిని.. చిన్నప్పటి నుండీ మిమ్మల్నీ భర్తగా తలుచుకుని.. అందరిమధ్య ఈ ఇంటి కాబోయే కోడలిగా పెరిగిన శ్రీలక్ష్మిని.. ఎందుకు కాదన్నారు... ఎలా అనగలిగారు...? మీకు అన్యాయమనిపించ లేదా...?"

విష్ణు మొహంలో.. ఒక క్షణం అవ్యక్తమైన ఆవేదన రెపరెపలాడింది? నిస్సహాయంగా చూస్తూ "సుజీ.. అది... ఎలా చెప్పాలో తెలియటం లేదు..." అంటోంటే నేను అడ్డం వెళ్ళాను.

"ఈ ఒక్క మాటకి సమాధానం చెప్పండి. శ్రీలక్ష్మి అంటే మీకూ చిన్నప్పటి నుండీ ఇష్టమే కదూ...? మన పరిచయం ముందు వరకూ శ్రీలక్ష్మిని పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యంతోనే ఉన్నారు కదూ..? చెప్పండి..." ఆవేశంతో విష్ణును వూపేస్తూ అడిగాను.

"అ...వు...ను"

విష్ణు నోటి వెంట ఆ సమాధానం రాగానే నా ప్రపంచం ఒక్కసారిగా తల్లక్రిందులైపోయినట్లయింది! చీకట్లు కమ్ముకున్నాయ్! విష్ణును పట్టుకున్న చేతుల్లోని శక్తి అంతా హరించుకుపోయింది.

క్రిందకు.. నేల మీదకు జారిపోయాను...

(మిగతా వచ్చేవారం)



# కలవారి కోడలు

- గోగినేని మణి

8వ వారం

ఒళ్లంతా నొప్పులుగా, భారంగా ఉంది. మెలకువ వస్తూ, పోతూ ఉన్నట్లుగా ఉంది. ఏమైంది నాకు..? అప్పుడప్పుడూ మందులేవో మింగుతున్నట్లు తెలుస్తోంది. పక్కకు ఒత్తిగిలబోయిన నేను అత్తయ్య మాటలు వినిపించి కదలకుండా అలాగే ఉండిపోయాను.

''నేను కూర్చుంటాను గానీ నువ్వెళ్లి కాసేపు నడుం వాల్చు... ఇంతమందిమి ఉన్నాం... ఆ చాదస్తం కాకపోతే నువ్వే ఎందుకు కనిపెట్టుకుని కూర్చోవటం... రెండురోజులుగా నీకు నిద్ర లేదు..'' చిన్నత్తయ్య అలా మాట్లాడుతోంటే నాకు ఆశ్చర్యమనిపించింది.

అంతకుముందు అత్తయ్య కంఠస్వరం వినిపించింది. అంటే చిన్నత్తయ్య మాట్లాడుతున్నది అత్తయ్యతోనా..?! వీళ్లిద్దరూ ఈ గదిలో ఎందుకు ఉన్నారు? అత్తయ్య కనిపెట్టుకుని చూస్తున్నది ఎవరిని.... నన్నా...?!

''సమయానికి విష్ణులేడు... ఒళ్లెరగని అంత జ్వరంతో అలా పడివుంటే... నాకు గదిలో కూర్చున్నా స్థిమితంగా ఉండటం లేదు...''

అత్తయ్య మాటలు పూర్తికాకముందే చిన్నత్తయ్య మళ్లీ అన్నారు ''బావుంది... కంగారు పడాల్సిన పనేం లేదని డాక్టరు చెప్పారు కదా అక్కయ్యా! ఈ ఇంటికి వచ్చి ఇన్నాళ్లయినా నువ్వు పలుకరించడం చూడనేలేదు! ఇప్పుడేమో... తిండి తిప్పలూ కూడా మానేసినట్లుగా పక్కనే కూర్చుంటున్నావు... ఏమిటో... విచిత్రంగానే ఉంది!''

తనలో తానే అనుకుంటున్నట్లుగా అత్తయ్య కంఠం చాలా మెల్లగా వినిపించింది. ''శ్రీలక్ష్మి ఇంకా ఇక్కడే తిరుగుతున్నట్లుగా అనిపిస్తోంది నాకు! మర్చిపోలేక పోతున్నాను... నాకెవరిమీదా కోపం లేదు... తప్పు చేసినందుకు బాధ పడుతున్నాను... అంతే! ముందు ముందు ఏం జరుగుతుందో అనే ఆలోచన లేకుండా... అంతా నీ చేతుల్లోనే ఉన్నట్లుగా భ్రమలో పడి... చిన్నప్పటి నుండీ 'కోడలు' అంటూ తన మనసులో లేనిపోని ఆలోచనలు, ఆశలు కల్పించటం... నా తప్పేగా...''

నేను స్పృహలో లేననే ఉద్దేశ్యంతోనే ఇద్దరూ మెల్లగా మాట్లాడుకుంటున్నారు కాబోలు.

శ్రీలక్ష్మి మరణానికి నేనే కారణమని అత్తయ్య అనుకోవటం లేదు! అది తన తప్పేనని తననే నిందించుకుంటున్నారు! నన్ను పలుకరించకపోవటానికి కారణం... బాధే గానీ నామీద కోపమేమీ లేదట!

నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది!

అత్తయ్య పట్ల గౌరవాభిమానాలు పెరిగిపోయాయి!

ఇంటికి వచ్చిన వాళ్లు మనకి అయిష్టులైనా, నచ్చని వ్యక్తులైనా గానీ మర్యాద కోసం పలుకరిస్తాం. అత్తయ్య అలాంటి కనీస మర్యాదనైనా నా పట్ల చూపించలేదని ఇన్నాళ్లూ అనుకుంటున్నానే గానీ అత్తయ్యలో ఇంతటి దుఃఖం, ఆవేదన గూడు కట్టుకుని ఉన్నాయని ఊహించలేకపోయాను!

''ఏమిటి... మీరిద్దరూ ఇక్కడే ఉన్నారా... ఇక నాకేం పనిలేదు. వదిన దగ్గర నేనుంటాను. మీరెళ్లండి..'' నీరజ వచ్చినట్లుంది... వాళ్లతో చెబుతోంది.

నేను అలాగే కళ్లు మూసుకుని కదలకుండా ఉండిపోయాను.

నుదుటి మీద చల్లని చేతి స్పర్శ తగిలి... ఒక్కసారి ఒళ్లంతా ఏదో కుదుపు... చిన్న పులకింత...! ''ఫర్వాలేదు... టెంపరేచర్ మామూలుగానే ఉన్నట్లుంది...'' అని అత్తయ్య మాటలే! జ్వరం తగ్గిందో లేదో తెలుసుకోవటానికి నా నుదురు మీద చేయి వేశారన్నమాట!!

ఒక్క ఉదుటున లేచి అత్తయ్య రెండు చేతులూ పట్టుకుని.... మనసులోని దుఃఖమంతా తీరేలా ఏడ్చేయ్యాలనిపించింది! నిగ్రహించుకున్నాను.

నాకు తెలీదు... నిజంగా తెలియదు... విష్ణుకు నిశ్చయమైన అమ్మాయి శ్రీలక్ష్మి ఉందనే విషయం నాకు... నిజంగానే నాకు తెలియదు... ఈ తప్పు నాకు తెలియకుండానే జరిగింది... గట్టిగా... అరిచి చెప్పబోతున్నట్టుగా మనసులోనే అనుకున్నాను.

నీరజ నా చేయి పట్టుకోగానే నేను మెల్లగా కళ్లు తెరిచాను.

నీరజ చాలా సంభ్రమంగా ''హమ్మయ్య.... నీకు మెలకువ వచ్చిందా...'' అంటూ ఏవో రెండు మూడు టాబ్లెట్స్ నా చేత మింగించింది. టెంపరేచర్ చూసింది.

''అబ్బ... ఇప్పటికి నార్మల్‌కి వచ్చింది! ఈ రెండు రోజులూ అందరం ఎంత కంగారు పడ్డామో నీకు తెలియదు! నువ్వు స్పృహలో లేవు... హఠాత్తుగా జ్వరం వచ్చేసింది. అన్నయ్యకేమో ప్రయాణం మానటానికి వీల్లేని పరిస్థితి! అన్నయ్య ఒక్కడూ వెళ్లటం కాదుగా, ఆయనెవరికో వీలు కాదేమోనని సందేహంగా అంటే, అన్నయ్యే తప్పనిసరని చెప్పి ఒప్పించాడట. అందుకనే వెళ్లలేక, మానుకోలేక సతమతమవుతుంటే... నేనే అందరం ఉన్నాం కదా, కంగారెందుకని వెళ్లమని చెప్పాను. వెళ్లాడేగానీ మనసంతా ఇక్కడే ఉన్నట్లుంది. గంటకోసారి ఫోను చేస్తున్నాడు. మీ నాన్న గారు కూడా రెండు సార్లు చేశారు. ఇంత జ్వరం ఉందని తెలిస్తే కంగారు పడతారేమోనని తలనొప్పిగా ఉండి నిద్రపోతున్నావని చెప్పాను. ఇప్పుడు ఫోను చేసి మాట్లాడు...''

నీరజ అలా గడగడా చెప్పుకుపోతోంది. అప్రయత్నంగా నాకు కళ్ల వెంబడి నీళ్లు జాలువారాయి.

నీరజ నా పక్కనే కూర్చుంది. ''నేను అనవసరంగా... జరిగిపోయిన విషయాలు చెప్పి నీ మనసు పాడుచేశానేమోనని బాధపడ్డాను. నీకు హఠాత్తుగా అంత జ్వరం వచ్చేసరికి... కంగారు పడ్డాను. జరిగిపోయిన వాటిని మనమేమీ సరిచేయలేం... మన చేతుల్లో లేనిదాని కోసం అనవసరంగా బాధపడటం ఎందుకు చెప్పు... అందుకే అన్నయ్య నీకు చెప్పలేదు... నువ్వింక అదంతా మరిచిపో వదినా...'' నొచ్చుకుంటున్నట్లుగా అంది.

నేనేం మాట్లాడకుండా నిర్లిప్తంగా ఉండిపోయాను.

రెండు రోజులకి నీరసం తగ్గింది. మామూలుగానే ఉన్నాను. కానీ మనసులోని భారం.. ఏదో అపరాధ బావం అలాగే ఉంది!

శ్రీనిలయంలో.. ఎటు చూసినా నాకు శ్రీలక్ష్మే కనిపిస్తోంది. నేను చూసిన ఆల్బమ్‌లోని ఫొటోలు నా మనసులో అంత గాఢమైన ముద్ర వేశాయి కాబోలు! మేడ మెట్ల మీదుగా తను పరుగులు పెడుతూంటే.... తన కాలి పట్టీల మువ్వల శబ్దం నాకు వినబడుతున్నట్లుగా... అందరి మధ్యా కూర్చుని కబుర్లు చెబుతూ పెద్దగా నవ్వుతుంటే... ఆ నవ్వులు ఇల్లంతా ప్రతిధ్వనిస్తున్నట్లుగా... ఏమిటీ భ్రమలు...?!

నా పరిస్థితి ఎప్పటికీ ఇలాగే ఉంటుందా...! శ్రీలక్ష్మితో నాకేమీ పరిచయం లేదు. కేవలం తన గురించి విన్నానంతే. అయినా నాకే ఇంత దుఃఖం ఉంటే... గాఢమైన అనుబంధం ఉన్న అత్తయ్యకీ, ఈ ఇంట్లో వాళ్లందరికీ ఇంకెలా ఉంటుంది....?! నాకు తెలియకుండానే అయినా నా వల్ల తప్పు జరిగింది కాబట్టే నాకింత వేదన కలుగుతోంది...?!

విష్ణు ఊరు నుండి వచ్చారు. తలఎత్తి తన వేపు సూటిగా చూడటానికి కూడా ఏదో సంకోచంగా అనిపించింది! ఎందుకో తెలియదు. తల వొంచుకుంది. మౌనంగా కూర్చుండిపోయాను.

విష్ణు నా గడ్డం కింద అరచేతిని ఉంచి నా తల పైకెత్తి నా వేపు సూటిగా చూస్తూ ''సుజీ... నేనేం చెప్పినా... నీకు నిజమే చెబుతానని నమ్ముతావు కదూ....?''అన్నాడు.

నేను అవునన్నట్లుగా తలవూపాను

ఏం చెబుతారు... చిన్నప్పటినుండీ ఇష్టపడిన శ్రీలక్ష్మి మీద ఎందుకు వైముఖ్యం వచ్చింది... నా పట్ల ప్రేమ కలగటానికి కారణం ఏమిటి.... ఏం చెబుతారు...?!

విష్ణు బెడ్‌కి ఆనుకుని నా పక్కనే కూర్చున్నారు. ఒక నిముషం చూపుడి వేలితో గాలిలో గీతలు గీస్తూ... ఏదో ఆలోచిస్తున్నట్లుగా మౌనంగా ఉండిపోయారు.


తర్వాత చాలా మెల్లగా తనలో తను అనుకుంటున్నట్లుగా మొదలు పెట్టారు.


''శ్రీలక్ష్మి చిన్నప్పటినుండీ మా మధ్యే ఇక్కడే పెరిగింది. శ్రీలక్ష్మి అంటే అందరికీ అభిమానమే. నాకూ అంతే. ఆ ఇష్టంలో ప్రత్యేకత ఏమీ లేదు. శ్రీలక్ష్మి పట్ల నా కాబోయే భార్యగా నా ఊహలెపుడూ అలా సరదాగా సాగలేదు. బహుశా చిన్నప్పటినుండీ ఇక్కడే పెరగడం ఒక కారణం అయి ఉండొచ్చు. ఈ ఇంటి కోడలిగా, నా కాబోయే భార్యగా తన మీద ముద్ర పడిపోయింది. మేం పెద్దయ్యాక అయినా మా పెద్దవాళ్లెపుడూ మా ఇష్టాలేమిటో కనుక్కోలేదు. నేను కూడా పెద్దల నిర్ణయాన్ని గౌరవించి మౌనంగా ఉండిపోయాను.

ఒకసారెపుడో నేను పరధ్యానంగా ఏపిల్ కోస్తూ వేలు కోసుకున్నాను. అప్పుడే బజారుకు వెళ్లొచ్చిన శ్రీలక్ష్మి అమ్మకి తను కొనుక్కున్న కొత్త చీరెను చూపిస్తూ, నా వేలినుండి కారుతున్న రక్తాన్ని గమనించి, చటుక్కున ఆ చీరె ఒకవేపు నా వేలికి చుట్టేసింది. శ్రీలక్ష్మిది చాలా సున్నితమైన మనసు. కొంచెం బాధ కూడా తట్టుకోలేదు. నా వేలే కాదు, ఎవరిది...

అమ్మదయినా, నీరజద

యినా కంగా





రుతో అలాగే చేసి ఉండేది. కానీ అది గమనించకుండా అందరూ అది శ్రీలక్ష్మికి నాపట్లవున్న ప్రేమకి తార్కాణమంటూ సరదాగా చెప్పుకుని నవ్వుకున్నారు! చెప్పుకుంటే ఇలాంటివి చాలానే ఉంటాయి!

శ్రీలక్ష్మి సరదాగా కబుర్లు చెబుతూ అందర్నీ నవ్వించటమే కాదు, చాలా చిలిపి పనులూ చేస్తుండేది. అలా తను చేసిన తమాషా పనే ఈ విషాదానికి కారణం అయింది! అది తెలుసుకోకపోవటం, అలా ఊహించలేకపోవటంలో నా తప్పూ ఉంది!

ఆ రోజు నేను పనిమీద ఎక్కడికో వెళ్తోంటే... తిరిగి వచ్చేటపుడు దారే కాబట్టి చెన్నూరు వెళ్లి శ్రీలక్ష్మిని తీసుకురమ్మని అమ్మ పురమాయించింది.

సాయంకాలం చల్లగా, హాయిగా ఉంది. అటూ ఇటూ చెట్లు... నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు మీద నడవటం బావుంటుందనిపించి డ్రైవరును ఫర్లాంగు దూరంలో కనిపిస్తున్న చెట్టు దగ్గరకు వెళ్లి ఆగమని చెప్పాను.

కొంచెం దూరం నడిచే సరికి శ్రీలక్ష్మి "అబ్బ... నడవటం బోర్‌గా ఉంది బావా..." అంటూ రోడ్డు వారగా ఉన్న పెద్ద చెట్టు దగ్గరకు వెళ్లి ఆనుకుని నిలబడింది.

"నాలుగడుగులకే నీకు విసుగొచ్చిందా... జీవితాంతం నాతో కలిసి ప్రయాణం చేయాలి మరి!" సరదాగా అన్నాను.

శ్రీలక్ష్మి ఫక్కున నవ్వింది. "నువ్విలా రోడ్డు మీద నడుస్తూ ఉంటే... నేనూ నీకు తోడుగా నడుస్తూ ఉండాలా?" అంది. వెంటనే కొంచెం సీరియస్‌గా చూస్తూ "బావా.. నేనొకటి అడుగుతాను... ఏమనుకోకుండా నిజంగా నిజమే చెబుతావా?" అనడిగింది.

"నేను నిజం చెప్పనేమోననే అనుమానం నీకెందుకు వచ్చిందీ... అడుగు..."' అన్నాను. ఒక విషయం ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఉండి తర్వాత మెల్లగా "నేను... ఎవరినైనా ఇష్టపడి... పెళ్లి చేసుకోవాలనుకుంటే... నువ్వు బాధ పడతావా... కోపం వస్తుందా....? నిజం... నిజమే చెప్పాలి...." అంది.

ఊహించని ప్రశ్నకి ఆశ్చర్యపోయాను.

శ్రీలక్ష్మి వైపు నిశితంగా చూశాను. చూపులు క్రిందకు వాల్చేసింది.

నేను పెద్దగా ఆలోచించకుండా వెంటనే చెప్పేశాను "నువ్వు ఎవరినైనా ఇష్టపడి పెళ్లి చేసుకుంటానంటే నేనెందుకు బాధపడతాను...? నీ ఇష్టం నాకూ ఇష్టమే! నువ్వీ మాట చెప్పకుండా మనసులోనే బాధపడితే కోపం వస్తుందిగానీ... చెప్పావు కాబట్టి కోపమేమీ లేదు! అయినా కోపం తెచ్చుకోవాల్సిన సంగతేముందీ?"

నేను శ్రీలక్ష్మితో ఎపుడూ ఒంటరిగా కూర్చుని మాట్లాడలేదు. అవసరానికే తప్ప మా మధ్య కబుర్లు ఉండవు. మేమిద్దరమే మాట్లాడుకున్నది ఆ రోజు మాత్రమే.

నా మాటలు వింటూనే ఎందుకోగానీ శ్రీలక్ష్మి ఫక్కున నవ్వింది. నేను "ఎందుకూ...." అనడిగితే "ఏం లేదులే.... ఏదో గుర్తుకొచ్చి.."అంది.

"ఏం గుర్తుకు వచ్చింది?" అనడిగితే "తరువాత చెబుతాలే.." అంటూ మళ్లీ నవ్వింది. తను ఇష్టపడ్డ వ్యక్తి ఎవరు, ఏమిటి అనడిగితే "అది తర్వాత చెబుతా" అంది. "ఈ విషయం అత్తమ్మకి నా ద్వారానే తెలియాలి. నేను చెప్పేంతవరకూ నువ్వు మాత్రం ఎవరితోనూ చెప్పటానికి వీల్లేదు... సరేనా...?" అంటూ నా దగ్గర మాట తీసుకుంది.

అమ్మ మా పెళ్లి గురించి ఎన్నిరకాలుగా ఆలోచనలు చేస్తోందో నాకు తెలుసు. ఎవరింటికి పెళ్లికి వెళ్లినా... అన్ని విషయాలను శ్రద్ధగా పరిశీలించటం ఒక అలవాటయిపోయింది. ఏమైనా లోటు పాట్లు గమనిస్తే, అలాంటివి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, బాగున్న ఏర్పాట్లను ఇంకా మెరుగ్గా ఎలా చేయవచ్చో... ఇలా అమ్మ ఆలోచిస్తోండేది! శ్రీలక్ష్మి నిర్ణయం అందరికంటే అమ్మనే ఎక్కువగా కృంగదీస్తుందని నాకు తెలుసు. శ్రీలక్ష్మి ఆనందమే ముఖ్యం కాబట్టి తను ప్రేమించిన వ్యక్తితో పెళ్లి జరిపించటమే మంచిదని అమ్మకి నచ్చచెప్పి... చిన్నప్పటినుంచీ పెంచినందుకు కూతురే అనుకుని పెళ్లిచేసి పంపించమని ధైర్యం చెప్పాలని మనసులోనే అనుకున్నాను.

నువ్వు స్టేజిపై మాట్లాడుతుండగా మొదటిసారి చూసినపుడు... నీలోని అందమైన ఆవేశం, మాటతీరు నన్ను ఆకట్టుకున్నాయి! అనుకోకుండా మీ ఇంటికి రావాల్సిన పని కలగటం... ఆ తరువాత మళ్లీ మళ్లీ లాయరుగారింట్లో కలుసుకోవటంతో నీతో పరిచయం పెరిగింది. మంచి వ్యక్తిత్వం గల అమ్మాయిగా నీపట్ల నాకు ఆకర్షణ, ఇష్టం ఏర్పడ్డాయి! నాకు తెలిసిన ఎందరో అందమైన అమ్మాయిల్లో లేని ప్రత్యేకతలేవో నీలో నాకు కనిపించాయి! శ్రీలక్ష్మి తన ప్రేమ విషయం నాకు చెప్పి ఉండకపోతే... నేను అమ్మవాళ్ల నిర్ణయానికి కట్టుబడి నా ఇష్టాన్ని మనసులోనే ఉంచుకుని, నిన్ను ఒక మంచి స్నేహితురాలిగా మాత్రమే గుర్తుంచుకునే వాడిని! శ్రీలక్ష్మికి ఇంకెవరినో పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం ఉందని తెలియగానే... నాకున్న సంకెళ్లు విడిపోయి... మనసుకేదో స్వేచ్ఛ లభించినట్లయింది! అందుకే నిస్సంకోచంగా నా ఇష్టాన్ని నీకు చెప్పగలిగాను!

తన ప్రేమ విషయాన్ని విని అమ్మ తట్టుకోలేదేమోననే సంకోచంతో శ్రీలక్ష్మి చెప్పలేక పోతోందేమోననే సందేహం కలిగింది. ముందుగా నేనే నా విషయం అమ్మకి చెబితే, అప్పుడు శ్రీలక్ష్మి బెరుకులేకుండా నిర్భయంగా తన గురించీ అమ్మకు చెబుతుందనే ఆలోచన వచ్చింది. ఫోనులో అయితే అమ్మకు సమాధానాలు చెప్పాల్సి వస్తుందని, ఉత్తరం రాయటమే బాగుంటుందని నెల్లూరు నుండి రాశాను.

నేను ఇంటికి వెళ్లే సరికి.. శ్రీలక్ష్మి ఆత్మహత్య చేసుకుందనే పిడుగులాంటి వార్త విన్నాను! ఇల్లంతా గందరగోళంగా ఉంది! నాన్న గారిని హాస్పిటల్‌లో చేర్చాల్సి వచ్చింది! శ్రీలక్ష్మి అలా ఎందుకు చేసిందో అర్థం చేసుకోలేని అయోమయంలో నేనుంటే... అమ్మ నిందారోపణలు మరింత బాధించాయి!

అప్పుడు హఠాత్తుగా నాకో ఆలోచన వచ్చింది... శ్రీలక్ష్మి నాతో చెప్పిన తన ప్రేమ



## అందరూ లేచి కూర్చున్నారు

నిన్నటితరం మాస్ పాటల ప్రియులకు ఎల్.ఆర్. ఈశ్వరి స్వరాన్ని కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హస్కీ వాయిస్‌తో ఎలాంటి పాటకైనా ఊపుతెచ్చే ఈ గాయని విదేశాల్లో జరిగిన ఓ సంఘటనను గుర్తు తెచ్చుకుంటూ... "లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి నేను వెళ్లాను. అప్పటికే రాత్రి 12 అయింది. అక్కడి స్టేజీ మీద నేను పాడే అవకాశం అప్పటికి ఇంకా రాలేదు. ఆడిటోరియం మొత్తం నిద్రలోకి జారుకుంటోంది. వారిని గమనించిన గురువుగారు అక్కినేని గారు 'ఇప్పుడు ఏం పాడుతావ్ ఈశ్వరి. బయలుదేరడం మంచిదేమో. ఎవరూ వినేస్థితిలో లేరు' అన్నారు. అందుకు నేను 'ఫర్వాలేదు గురువుగారూ. ఇంతదూరం వచ్చింది పాడటానికే కదా. నేను పాడి వస్తాను పదండి' అన్నాను. నేను స్టేజీ మీదకు వెళ్ళి 'లే లే లే లేలేలే నా రాజా...' అనగానే ఆడిటోరియం మొత్తం చప్పట్లు. ఆ పాటను నేనెప్పుడూ చూసి పాడను. నేను అరవమ్మాయినైనా లిరిక్స్ నాకు బాగా గుర్తుంటాయి. నాకు తెలుగన్నా, తెలుగు పాటలన్నా చాలా ఇష్టం" అని పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

విషయం నిజం కాదేమో... తమాషా చేసిందని! అందుకే తను చెప్పగానే నేను నిజమేనని నమ్మి నాకేం కోపం, బాధ లేదని చెబుతోంటే... నవ్వాపుకోలేక నవ్వించిందన్నమాట! తను తమాషా చేస్తే... నేను సీరియస్‌గా మాట్లాడిన మాటలు అందరికీ ఆ తర్వాతెపుడో చెప్పి నవ్వించాలి అనుకుంది కోబోలు! శ్రీలక్ష్మి చేసే తమాషా పనుల గురించి తెలిసినా నాకెందుకో ఆ ఆలోచన అప్పుడు రాలేదు. నిజమేనని నమ్మాను. ఈ మాట అప్పుడు... అనర్థం జరిగిపోయాక చెప్పటం వలన ప్రయోజనమూ లేదు... సమంజసమూ కాదనిపించి మౌనంగా ఉండిపోయాను. ఒకవేళ నేనిలా పొరబడ్డానని చెప్పినా... మనమధ్య పెరిగిన పిల్ల ఎవరో ఏమిటో చెప్పకుండా ప్రేమించానని అంటే అది తమాషాయేనని ఎలా తెలుసుకోలేకపోయావురా అని అమ్మ నిలదీస్తుంది! దానికి నా దగ్గర సమాధానం లేదు!

'నువ్వు లేని జీవితమే వద్దనుకుని.... నీ ప్రేమకు అడ్డంకి కాకూడదని తనే వెళ్లిపోయింది'. అంటూ అమ్మ నన్ను పట్టుకుని విలపిస్తోంటే.... 'ఎందుకింత పిచ్చితనంగా ప్రవర్తించావ్.... శ్రీలక్ష్మీ... ఎందుకింత తొందరపడ్డావ్...' అని మనసులోనే నేను మథనపడటం తప్ప చేయగలిగిందేమీ లేకపోయింది!

శ్రీలక్ష్మి మరణం, నాన్న గారి ఆనారోగ్యంతో ఇంటా బయటా పరిస్థితులన్నీ అస్తవ్యస్తమైపోయాయి. చదువైందగ్గర్నుండి బిజినెస్‌లో నాన్న గారికి తోడుగా ఉంటున్నాను. కానీ పూర్తిగా నాన్న గారి సలహాలు ప్రమేయం లేకుండా నేనే బిజినెస్ వ్యవహారాలు చూసుకోవాల్సి రావటంతో పార్టనర్స్‌తో చిక్కులు ఎక్కువయ్యాయి. ఇక ఇంట్లో పరిస్థితి చెప్పనే అక్కర్లేదు! శ్రీలక్ష్మి మరణంతో... ఇంట్లో వాళ్లందరిమధ్యవున్న అపురూపమైన ఆత్మీయానుబంధమేదో తెగిపోయి ఎవరికి వారేగా నిశ్శబ్దమైపోయారు! మరమనుషుల్లా తిరుగుతూ పనులు చక్కబెట్టుతున్నారంతే. అటువంటి పరిస్థితికి నాకు తెలియకుండానే నేను కారణమయ్యాను! అన్నిటికంటే అమ్మ మౌనమే నాకు మరింత శిక్షగా మారింది!

అవసరమైతే తప్ప మాట్లాడటం లేదు. మాట్లాడినప్పుడు అమ్మవేపు నేను సూటిగా చూడలేకపోయేవాడిని.

రోజులు గడిచేకొద్దీ ఇంట్లో నాకు ఊపిరాడనట్లుగా ఉండటంతో... నీ తోడు కావాలనిపించి పెళ్లికి సిద్ధపడ్డాను. అయితే నీ పరిస్థితి ఇంత ఇబ్బందికరంగా ఉంటుందని మాత్రం ఊహించలేకపోయాను. లేకపోతే ఇంకా కొన్నాళ్లు ఆగేవాడినే!

ఇప్పుడు చెప్పు... సుజీ... నేను తెలిసి చేసిన తప్పేమైనా ఉందా? శ్రీలక్ష్మికి నేను అన్యాయం చేశానంటావా...? విష్ణు కంఠం బరువుగా ఉంది.

శ్రీలక్ష్మి మరణానికి కారణమయ్యానేమోనని నాలుగు రోజులుగా నేననుభవిస్తున్న వ్యథ విష్ణు మనసులో ఎప్పటినుంచో ఉందన్నమాట!

నా మనసు ఆర్ద్రమైంది.

కళ్లు తుడుచుకుని విష్ణు భుజంపై తల వాల్చాను. అంతకుమించి నేను ఏం చెప్పగలను!

నా సమాధానం అర్థమైనట్లుగా విష్ణు నా భుజం చుట్టూ చేయి వేశారు.

***

శ్రీలక్ష్మి నాకూ ఆత్మీయురాలే అనిపించేది! తన ఆలోచనలు నన్ను వదిలిపెట్టడంలేదు! తన గురించి అందరితోనూ మాట్లాడాలని, నా గురించి వాళ్లేమనుకుంటున్నారో తెలుసుకోవాలనీ అనిపించేది! శ్రీలక్ష్మి దూరమై చాలానాళ్లయినా, తను నిన్నో, మొన్నో మరణించినట్లుగా తన జ్ఞాపకాలు అందరిలోనూ ఇంకా తడితడిగానే ఉన్నాయి!

శాంతమ్మ దగ్గర శ్రీలక్ష్మి ప్రస్తావన తెస్తే, చిన్నవయసులోనే అంత గొప్ప మనసు ఎవరికీ ఉండదంటూ శ్రీలక్ష్మి జ్ఞాపకాలను నెమరేసుకుని కళ్లు తుడుచుకుంది. శాంతమ్మ ఎవరికీ చెప్పకపోయినా కొంచెం నలతగా ఉన్నా, తలనొప్పి వచ్చినా శ్రీలక్ష్మి మాత్రం తెలుసుకునేది... వంటగదిలోకి రావద్దంటూ వార్నింగ్ ఇచ్చి రెస్టు తీసుకునే వరకూ వూరుకునేది కాదట!

తోటమాలి యాదయ్య అలాగే చెప్పాడు. ఒకసారి పరధ్యానంగా పనిచేస్తుంటే శ్రీలక్ష్మి గమనించి సంగతేమిటంటూ ఆరా తీసింది. ఇంట్లో పరిస్థితి గురించి చెప్పాడు. పురిటికని పుట్టింటికి వచ్చిన కూతురిని అత్తారింటికి పంపించాలని పెద్దయ్యగారినడిగి డబ్బు తీసుకున్నాడు. కానీ ఆ డబ్బులు సారా కొట్లో జమచేశాడు. ఆ విషయం చెప్పి డబ్బులు అడగలేడు... అడగకపోతే ఇంకో మార్గమూ లేదు. ఈ విషయం విన్న శ్రీలక్ష్మి ఆ డబ్బు తను ఇస్తానంటే... చిన్నపిల్లల దగ్గర తీసుకోకుడదని అన్నాడట. అందుకని అప్పుడే బయటకు వెళ్లబోతున్న చంద్ర ప్రసాద్ గారిని శ్రీలక్ష్మి పిలిచి 'మావయ్యా... ఈ ఇంట్లో నా స్థానం ఏమిటి.. నేనెవరిని?' అని అడిగింది. ఆయన నవ్వుతూ 'నువ్వు ఈ ఇంటి కాబోయే పెద్దకోడలివి... యజమానురాలివమ్మా' అని చెప్పే సరికి 'నిజం కదా, కానీ ఈ తాత చూడు... నా కేమీ అధికారం లేనట్లుగా ఎవరికీ ఏమీ ఇవ్వకూడదంటున్నాడు' అంటూ ఫిర్యాదు చేసింది.

దాంతో విషయం తెలుసుకున్న చంద్ర ప్రసాద్ గారు అతన్ని మందలించి మళ్లీ డబ్బులిచ్చారట. 'పనివాళ్ల కష్టసుఖాలను ఆ తల్లి అలా కనిపెట్టి చూసేది' అంటూ ఆకాశం వేపు చూస్తూ యాదయ్య చేతులెత్తి దండం పెట్టుకున్నాడు!

అలా అందరి మనసుల్లోనూ అంతటి అపురూపమైన స్థానాన్ని సంపాదించుకున్న శ్రీలక్ష్మి నిజంగా చాలా అదృష్టవంతురాలు! కానీ... అందరి ఆప్యాయతానురాగాలతో యువరాణిలా పెరిగిన శ్రీలక్ష్మి చేజేతులా ప్రాణాన్ని తీసుకునే పరిస్థితిని ఎదుర్కోవలసి వచ్చినందుకు ఒక రకంగా దురదృష్టవంతురాలు!

వీళ్లందరూ నా గురించి ఏమనుకుంటున్నారు..? దేవతలాంటి శ్రీలక్ష్మి మరణానికి నేనే కారణమని నిందిస్తూ, శపిస్తూ ఉంటారా....? ఎంత వద్దనుకున్నా తరచూ ఇలాంటి ఆలోచనలే మనసును ముట్టడిచేస్తూ బలహీన పరుస్తున్నాయి!

నా ప్రమేయం ఇసుమంతైనా లేకుండా జరిగిన విషయానికి నేనెలా బాధ్యురాలిని అవుతాను! అని నన్ను నేనే ఓదార్చుకోవటం తప్ప చేయగలిగిందేమీలేదు!

రోజులు గడిచిపోతున్నాయి.

శ్రీనిలయంలో ఘనీభవించిన నిర్లిప్తత, నిశ్శబ్దం క్రమేపీ కరుగుతున్నాయి. సందడి ప్రారంభం అయింది. దానికి కారణం కృష్ణ ప్రసాద్ పెళ్లి నిశ్చయమవటమే. కోదండంగారికి శ్రీలక్ష్మి తర్వాత కవల పిల్లలు అమ్మాయిలు పుట్టారు. ఒక మ్మాయి రజితను నెల్లూరులో ఉండే దూరపు బంధువులకు పెంపకానికి ఇస్తే, ఇంకొక అమ్మాయి వినుత చెన్నూరులో కోదండం గారి దగ్గరే ఉంటోం


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చ్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040 - 23747777, 9391199999

FREE online Registration & Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

అమీర్‌పేట్ | నెల్లూరు
కూకట్‌పల్లి | తిరుపతి
దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు
విజయవాడ | (చెన్నయ్) టి.నగర్
గుంటూరు | బెంగుళూర్
తెనాలి | సేలం
విశాఖపట్నం | మధురై
రాజమండ్రి | వెల్లూరు
కాకినాడ | తిరుచి
ఖమ్మం | పాండిచ్చేరి
ఒంగోలు | ఈరోడ్
ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

దట. ఇప్పుడు కృష్ణ ప్రసాద్‌కి మామయ్య కూతురు రజితతోనే పెళ్లి నిశ్చయమైంది.

కృష్ణ ప్రసాద్‌కి ఇంకో రెండు మూడేళ్ల వరకూ పెళ్లి చేసుకోవాలని లేదు. ఆ పైన మెడిసిన్ చదివిన అమ్మాయినే చేసుకోవాలనే ఉద్దేశ్యమూ ఉంది. ఈ ఇంటికి పెద్దకోడలుగా రావాల్సిన ఒక కూతురు చనిపోయింది. ఇంకొక అమ్మాయైనా రెండో కోడలుగా రావాల్సిందేనని కోదండంగారు గట్టిగా పట్టుబట్టటంతో కృష్ణ ప్రసాద్ తన అభిప్రాయాన్ని మార్చుకోక తప్పలేదు. “నేను చేసిన పొరపాటు తమ్ముడికి ఇలాంటి ఇబ్బంది తెచ్చిపెట్టింది”అన్నాడు విష్ణు బాధపడుతూ.

“వ్యాధికి మందు ఉంటుందిగానీ విధికి ఉంటుందా అని సామెత ఉంది! కొన్ని కొన్ని సంఘటనలు అలా జరిగిపోతుంటాయి... మనం చేయగలిగిందేం ఉండదు.....” అన్నాను నచ్చచెబుతున్నట్లుగా.

విష్ణు ఫక్కున నవ్వేసరికి ఆశ్చర్యంగా చూశాను.

“ఇప్పుడు నీ మాటలు నీవిలా లేవు! అచ్చం కామాక్షి పిన్ని మాటల్లా ఉన్నాయి!” అన్నారు. మళ్లీ నవ్వుతూ.

అవును మరి... ఆవిడ ప్రతీ మాటకూ ఒక సామెతను జోడిస్తుంటారు. అందుకే విష్ణుకు నా మాటలు ఆవిడ మాటల్లా అనిపించాయన్నమాట! నాకూ నవ్వొచ్చింది.

ఒక నిముషం తర్వాత “నేను చాలా అదృష్టవంతుడిని...” అన్నారు.

“ఎందుకనో...?”

“నిన్ను... పొందగలిగినందుకే! నీకు ఆవేశం కొంచెం ఎక్కువని అనుకునేవాణ్ణి. ఆవేశమే కాదు, సహనం, వివేకం కూడా ఎక్కువేనని తెలిసింది. అందువలనే అయిదారు రీళ్ల విరహబాధ తప్పింది!”

మధ్యలో అడ్డం వెళ్లి “రీళ్లేమిటి...?” ఆశ్చర్యంగా అడిగాను.

“సారీ... రీళ్లు కాదు... ఏళ్లు! సినామాల్లో మామూలేగా, అపార్థం చేసుకున్న హీరోయిన్ హీరో చెప్పబోతున్న మాటల్ని ఆవేశంతో ‘వినను... వినను...’ అంటూ ఛీ కొట్టి వెళ్లిపోయి అదే... అయిదారు రీళ్ల సినిమా తర్వాత... అసలు విషయం తెలుసుకుని పశ్చాత్తాపపడి దగ్గరవుతుంది! ఆరోజు నీ ఆవేశం దుఃఖం చూసి నేను చాలా టెన్షన్ పడ్డాను... నువ్వు నేను చెప్పే మాటల్ని నిజమేనని నమ్ముతావా.... సరిగ్గా అర్థం చేసుకుంటావా అని! నువ్వు నమ్మావు, అర్థం చేసుకున్నావు కాబట్టి ఎడబాటు తప్పిందికదా!” చిరునవ్వుతో అన్నారు.

నేను నిట్టూర్చాను. “ఆలోచిస్తే... శ్రీలక్ష్మి చాలా తొందరపడిందని నాకనిపించింది. ప్రేమయినా... ఇంకేదైనా సరే జీవితం కంటే ఎక్కువ కాదుగదా! మిమ్మల్ని తప్ప ఇంకెవర్నీ భర్తగా అంగీకరించలేదనుకుంటే... ఆ విషయం మీతో అయినా అత్తయ్యతో అయినా మాట్లాడకుండా మీ ప్రేమకు అడ్డం అవుతానేమోనని ప్రాణాలు తీసుకోవటం... చాలా తొందరపాటే కదూ? తన మరణం తన ఆప్తులను ఎంత కృంగదీస్తుందో ఒక క్షణం ఆలోచించివుంటే అలా చేసివుండేది కాదుగా...!” అన్నాడు.

ఎవరికైనా ఎవరినైనా ప్రేమించే హక్కు ఉంటుంది. సమస్య వస్తే పరిష్కారం కోసం ప్రయత్నించాలిగానీ ప్రాణాలనే బలి ఇవ్వటం వలన ప్రయోజనం ఏముంటుందీ...!

విష్ణు ఏదో ఆలోచనలోకి జారిపోయినట్లుగా నిశ్శబ్దంగా ఉండిపోయారు. కుడిచేతి చూపుడువేలు అలవాటు ప్రకారం గాలిలో రాస్తుంటే... ఆ చేతిని పట్టుకుని “ఏమిటంత ఆలోచన?” అనడిగాను.

“తమ్ముడి పెళ్లి గురించే. కొన్నాళ్లు బిజినెస్ వ్యవహారాలు పక్కన పెట్టి పెళ్లి ఏర్పాట్ల మీదే దృష్టి పెట్టాలి. అమ్మ కోరిక ప్రకారం గ్రాండ్‌గా చేయాల్సి ఉంటుంది.” “అవును. మన పెళ్లి బంధువులే కాదు, ఇంట్లో వాళ్లు అయినా రాకుండానే రిజిస్ట్రారు ఆఫీసులో జరిగిపోయింది. కృష్ణ ప్రసాద్ పెళ్లి అయినా అత్తయ్యకు సంతృప్తి , సంతోషం కలిగేలా వైభవంగా జరగాలి! అందులోనూ ఈ సంబంధం.... అత్తయ్యకు ఇష్టమైనది.... పెళ్లి కూతురు స్వంత మేనకోడులు కదా!” అన్నాను.

విష్ణు నావేపు ఒక క్షణం పరిశీలనగా చూసి “నేను నా పరిస్థితులు, నా ఇష్టం గురించే ఆలోచించాననిపిస్తోంది. పెళ్లి మామూలుగా జరగలేదనే అసంతృప్తి... నీకు... ఉంది కదూ?” అన్నారు.

లేదన్నట్లుగా తల వూపాను. “పెళ్లి అందరి మధ్యా జరగలేదనే అసంతృప్తి రవంతే... ఇష్టమైన వ్యక్తితో జీవితాన్ని పంచుకోగలుగుతున్నానన్న ఆనందమే మరింతో!” సరదాగా అన్నాను.

అవును... పెళ్లి ఏ పద్ధతిలో ఎలా జరిగానా ఒకటే! ఆ తర్వాత జీవితమే ముఖ్యం! విష్ణు పక్కనుంటే చాలు... ఈ జీవితానికి ఇంతకంటే ఇంకేంకావాలి అనిపించేంత హా.....యిగా ఉంటుంది! చందమామను అందరూ ఇష్ట పడతారు... అందులో ఆశ్చర్యం ఏమీ లేదు. కానీ.. ఆ చందమామే సామన్యమైన వ్యక్తి పట్ల ఇష్టం చూపిస్తే... అది నిజంగా అపురూపమైన అదృష్టమే! విష్ణు సహజీవనం లభించటం నాకు అలాంటి అదృష్టంలానే అనిపిస్తుంది!

విష్ణు సుతారంగా నా తలమీద తట్టి “ఏమిటి.. నువ్వు ఆలోచనలో పడ్డావ్...?” అన్నారు. తన ఆర చేతిని నా చెంపకు ఆనించుకొని ఒక విధమైన భావోద్వేగంతో “ఆలోచన కాదు... అనుభూతి... మొగలి పూలగాలి ముత్యాల వాన!” అన్నాను.

నా కళ్లు అరమోడ్పులయ్యాయి.

“ఏమిటీ... మొగలిపూలగాలి... ముత్యాల వానా...?! కొత్తగా ఉందే!” కళ్లెగరేశారు.

“ కోరుకున్న వ్యక్తినే భర్తగా పొందగలిగిన అదృష్టవంతురాలైన అమ్మాయికి అతని సమక్షంలో అనుభవమయ్యే మదుర భావనే మొగలిపూల గాలి ముత్యాల వాన! ఒక పాటలోని నాకిష్టమైన ఈ పదాన్ని పదేపదే కూనిరాగం తీసేదాన్ని! ఇప్పుడు అనుభవంలోకే వచ్చింది!” మురిపెంగా చెప్పాను.

“నీకు...మాటలతో కోటలు కట్టి... నన్నందులో మహరాజుని చేసి కూర్చోపెట్టటం బాగా చేతనవును...” అంటూ యిష్టంగా రెండు చేతులతో నన్ను దగ్గరకు తీసుకున్నారు.


***

ఆ రోజు

విష్ణు మామూలుగా ఆఫీసుకి వెళ్లిపోయారు. కాసేపు పక్కమీద బద్ధకంగా దొర్లాను. క్రిందకు వెళ్లి వంటగదిలో శాంతమ్మకు సహాయం చేద్దామనిపించింది. కానీ నేను వెళ్లే సరికి వంట అయిపోవచ్చింది.

డైనింగ్ హాలు నుంచి వరండాలోకి వెళ్లే ద్వారం పక్కనే ఒక చిన్న షో కేసు ఉంది. అందులో అడుగున్నర ఎత్తు ఉండే గాజుబొమ్మ ఉంటుంది. ఆగ్రా నుంచి అప్పుడెప్పుడో మామయ్యగారు తెచ్చిన ఆ బొమ్మ ఒక్కదాని కోసమే అక్కడ షోకేసు పెట్టించారని నీరజ చెప్పింది. మేలిముసుగు వేసుకున్నట్లుగా ఉండే ఆ అమ్మాయి బొమ్మ చాలా అందంగా ఉంటుంది. దానిమీద దుమ్ము కొంచెం పేరుకుపోయినట్లుగా ఉందని, శుభ్రం చేయమని అత్తయ్య ఎవరికో చెప్పటం ఆ ఉదయమే విన్నాను.

(మిగతా వచ్చేవారం...)





# కలవారి కోడలు

- గోగినేని మణి

9వ వారం

**ఆ పని నేనే చేద్దామనిపించి చిన్న బ్రష్, పాతబట్ట శాంతమ్మ నడిగి తీసుకున్నాను. షోకేసు ముందు చిన్న స్టూలు వేసి ఎక్కాను.**

**వరండాలో ఉండే స్టాండింగ్ ఉయ్యాలలో అత్తయ్య కూర్చుని ఉంటే, కృష్ణ ప్రసాద్ కేన్ కుర్చీలో కాళ్లు బాగా చాపుకుని తలపైకెత్తి చూస్తూ కూర్చుని ఉన్నాడు. ఏదో మాట్లాడుకుంటున్నారు. పక్క గుమ్మం దగ్గరే ఉండటం వలన మాటలు వినిపించాయి.**

**''అలా ఎందుకు చేసినట్లు? అంతా సెటిల్ అయ్యాక కాదనటం ఏమిటీ... మామయ్య ఏమన్నాడు?''**

దేని గురించో తెలియదు.. అత్తయ్య అడుగుతున్నారు.

''దీనికంతటికీ కారణం నువ్వే! పెళ్లి ప్రసక్తి వచ్చిన రోజునే ఒకరి మరణం, ఒకరు మంచం పట్టటం జరిగింది! దీన్ని బట్టే ఎంత నష్టజాతకురాలో తెలుసుకుని పెళ్లికి అభ్యంతరం చెప్పాల్సింది పోయి, తెచ్చి ఇంట్లో పెట్టుకున్నప్పుడు అనుభవించక తప్పుతుందా...?! ఇలాంటి నష్టాలే కాదు.. ఇంకా ఎన్నో అనర్థాలు జరిగాక గానీ నీకు తెలిసి రాదు... మంచికైనా, చెడ్డకైనా కోడలొచ్చిన వేళావిశేషమనేది ఉంటుందని పెద్దలు చెప్పనే చెప్పారు! కోడలు నష్టజాతకురాలైతే కుటుంబం అంతే...''

కృష్ణ ప్రసాద్ మాటలు వింటూంటే... నాకు ఒళ్లంతా జలదరించింది! నన్ను... నన్ను గురించేనా అలా అంటున్నాడు...?! కళ్లు చీకట్లు కమ్మినట్లయింది... చేయి వణికింది. బొమ్మను అక్కడ ఉంచి స్టూలు దిగబోయాను కాబోలు... కాలు మెలికపడి స్టూలు తిరగబడటంతో... నేనూ, చేతిలో బొమ్మా క్రింద పడ్డాం.

భ...ళ్లు...న శబ్దంతో గాజు బొమ్మ ముక్కలైంది! చేతికి ఒక పెంకు గుచ్చుకుని రక్తం కారింది.

ఆ శబ్దానికి పక్కగదిలో నుండి అత్తయ్య, కృష్ణ ప్రసాద్, వంటగదిలో నుండి శాంతమ్మ, కామాక్షి అత్తయ్య వచ్చేశారు.

తలఎత్తి వాళ్ల వేపు చూడలేకపోయాను. ఒక్కసారిగా నా తల టన్ను బరువు పెరిగిపోయినట్లుగా అనిపించింది! ''అయ్యో...'' అంటూ వంటగదిలోకి వెళ్లిన శాంతమ్మ మెత్తటి బట్టతో క్షణంలోనే తిరిగి వచ్చింది.

రక్తం కారుతున్నచోట మణికట్టు దగ్గర చీర చెంగును చుట్టేసుకుని ఎలాగో లేచి నిలబడి పరుగు లాంటి నడకతో గదిలోకి వచ్చి పడ్డాను.

కళ్ల నుండి ఆగకుండా కారిపోతున్న కన్నీళ్లతో దిండు తడిసినట్లయిపోయింది!

మా పెళ్లి ప్రసక్తి వచ్చిన రోజునే శ్రీలక్ష్మి చనిపోవటం.... మామయ్య గారికి అనారోగ్యం కలగటం... నా నష్టజాతక ప్రభావం వల్లనే జరిగాయా....?!

అలా మాట్లాడింది ఎవరో చదువు, సంస్కారం లేనివాళ్లు కాదు! విద్యాధికుడైన కృష్ణప్రసాద్ నోటి వెంట అలాంటి మాటలు రావటం... నమ్మలేకపోతున్నాను... కానీ నిజమేగా!

విష్ణుతో సహజీవనం లభించటం... భగవంతుడు నాకు అనుగ్రహించిన వరమని నేను అనుకుంటాను. అదే ఈ కుటుంబానికి శాపమైందని వీళ్లందరూ అనుకుంటున్నారు కాబోలు!

తోడబుట్టిన వాళ్లు లేకుండా ఒంటరిగా పెరిగిన నేను ఉమ్మడి కుటుంబంలోకి కోడలుగా వెళ్లి వాళ్లందరి ఆదరాభిమానాలతో ఆ లోటును తీర్చుకోవాలని అమాయకంగా ఎ...న్ని కలలు కన్నాను...?!

నా పరుగు ఎండమావుల వెంటేనని ఇప్పటికి అర్థమైంది!

లోలోపలనుండి దుఃఖం ఎగదన్నుకు వచ్చింది!

నా ప్రమేయం లేకుండా, నాకు తెలియకుండా ఏదైనా తప్పు జరిగితే... దానికి నేనేం చేయగలను...? నా బాధ్యత ఏముంటుంది....? నన్ను నేనే ఓదార్చుకునే ప్రయత్నం చేశాను. అయినా నష్ట జాతకం అనేమాట పదేపదే మనసును ముల్లులా గుచ్చుతూనే ఉంది!



తలుపు మీద చిన్నగా శబ్దం చేసి నీరజ లోపలకు వచ్చింది. ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లటానికి రెడీ అవు

తుంటే ఈ విషయం తెలిసి హడావుడిగా వచ్చిందట.

నీరజ ఏదో చెప్పబోతుంటే, నేను తల తిప్పుకుని "ఎవరైనా తమ అభిప్రాయాల్ని , మనసులోని మాటల్నీ చెప్పుకుంటారు. అందులో తప్పేం లేదు! నేను వినాలని, నన్ను బాధపెట్టాలనీ తను అనలేదుగా. అనుకోకుండా నేను వినటం జరిగిందంతే. దానికి బాధపడాల్సిన పనిలేదని నాకూ తెలుసు.... ఫరవాలేదు, సంజాయిషీ అవసరం లేదు!" అన్నాను..

గొంతును మామూలుగా తెచ్చుకోవటానికీ, కన్నీళ్లు జారకుండా నిగ్రహించుకోవటానికీ ప్రయత్నించాను.

పక్కకు చూస్తున్న నా తలను తన వేపుకు తిప్పుకుని, నా చేయి పట్టుకుని "ముందు నేను చెప్పేది కొంచెం వినూ..." అంది.

అసలు విషయం ఏమిటంటే అంటూ జరిగిన సంగతిని వివరించింది.

ముందు ముందు కృష్ణప్రసాద్ కోసం హాస్పిటల్ కట్టటానికని ఒక మంచి ప్లాటును బేరం చేశారు. అడ్వాన్సు ఇచ్చారుగానీ అగ్రిమెంటును రాయించుకోలేదు. మామయ్యగారి అనారోగ్యం గొడవలో పడి ఆ విషయం మీద దృష్టి పెట్టక తాత్సారం చేశారు. దాంతో ఆ స్థలం అమ్ముతానన్న పెద్ద మనిషి ఇప్పుడు అమ్మనంటూ అడ్వాన్సు ఇచ్చేస్తానని మాట మార్చేశాడు. రేటు పెంచుతామన్నా వినటం లేదు. ఈ బేరసారాలన్నీ విష్ణు వాళ్ల మామయ్య కోదండంగారి ద్వారానే జరిగాయి. అందరూ ఇలా అనుకుంటున్నారని ఆయన కృష్ణప్రసాద్‌తో చెప్పిన మాటల్నే అత్తయ్యతో అలా యథాతథంగా చెబుతుంటే నేను వినటం జరిగింది. కృష్ణప్రసాదే అలా మాట్లాడుతున్నాడని నేను పొరబడి ఉంటానని అతను బాధపడుతున్నట్లుగా నీరజ చెప్పింది.

నేను తలతిప్పి అటు చూసేసరికి కృష్ణ ప్రసాద్ గుమ్మం దగ్గర నిలబడి ఉన్నాడు. కాటన్, బ్యాండేజ్ క్లాత్ లాంటి సరంజామా ఉన్న చిన్న బ్యాగ్ కూడా తీసుకువచ్చాడు. కుర్చీని మంచానికి దగ్గరగా లాక్కుని కూర్చుంటూ "ఏదీ... చెయ్యి చూడనివ్వండి..." అన్నాడు.

"గాయం చిన్నదే... రేపటికే మానిపోతుంది. బొమ్మే... చాలా ఖరీదైనది చేజారింది. పొరపాటు జరిగింది..." చింతిస్తున్నట్లుగా అన్నాను.

"చేజారిన వస్తువుల గురించి ఆలోచించాల్సిన పనిలేదు... మళ్లీ కొనుక్కోగలం. మన ప్రయత్నాలు ఫలించటానికీ, ఫలించకపోవటానికీ ఇంకెవరి జాతకమో కారణమని ఆరోపించేంత మూర్ఖుడిని కానని మీరు నమ్మితే చాలు! కాకపోతే... ఎవరో మూర్ఖులన్న మాటలను అక్కడే మర్చిపోకుండా డైరెక్ట్ స్పీచ్‌లో రిపీట్ చెయ్యటంలో మాత్రం నా తప్పు ఉంది. క్షమించేయండి... ఇవే కాళ్లు అనుకోండి..." చనువుగా అంటూ నా చేతుల్ని పట్టుకోబోయి ఆగాడు. "కాళ్లే అందుబాటులో ఉండగా చేతుల్ని కాళ్లనుకోవటం ఎందుకూ...." చిరునవ్వుతో అని రెండు చెతుల్నీ నా కాళ్ల మీద ఉంచాడు.

"ఛ...ఛ.. ఇదేమిటీ..." అంటూ కాళ్లు ముడుచుకున్నాను. అలా చేస్తాడని ఊహించలేదు.

"నా చేతుల్ని... ఛ.. ఛ.. అని తీసిపారెయ్య



కండి... ఇది ఆపరేన్లు చేయటానికీ, రోగులకి సేవ చేయటానికీ ఉపయోగపడే చేతులు మరి!'' నవ్వుతూ సరదాగా అన్నాడు.

అప్రయత్నంగా నా పెదవులపైకి చిరునవ్వు వచ్చింది ''నేనూ.. మూర్ఖురాలిని కాదు. వైద్యు డంటే భగవంతుడి మరో రూపమని అంటారు కదా! నారాయణుడి కరకమలాల్ని ఛ... ఛ అంటానా?!

కృష్ణప్రసాద్ ''అయితే మీ కోపం పోయినట్లేగా వదినా...'' అంటూ చిన్నగా నవ్వాడు. ఆ పిలుపు నాకు తీయగా, సంగీతంలా వినిపించింది!

''కోపం దేనికసలు! గాయమైతేనే డాక్టరుగారు పరామర్శిస్తారని తెలిస్తే... ఈ పని నా అంతట నేనే చేసివుండేదాన్ని!'' చేతి గాయం వైపు చూస్తూ అన్నాను.

నీరజ కాటన్‌తో శుభ్రం చేసిన చోట కృష్ణప్ర సాద్ అయోడిన్ కాబోలు రాసి బ్యాండేజిక్లాత్‌తో కట్టుకడుతూ ''నా మొదటి తప్పును కూడా క్షమించే య్యండి...'' అన్నాడు.

అదేమిటని అడగబోయి ఆగిపోయాను. ఇన్నాళ్లు నన్ను పలుకరించకపోవటమే తన మొదటి తప్పుగా అంటున్నాడని అర్థమైంది!

నవ్వేశాను.

రెస్టు తీసుకోమని చెప్పి ఇద్దరూ వెళ్లిపోయారు.

***

విష్ణుకు నేను కృష్ణ ప్రసాద్ మాటల గురించి చెప్పకుండా బొమ్మ పగిలి చేతికి దెబ్బ తగలడం సంగతే చెప్పాను. కృష్ణప్రసాద్ కట్టు కట్టాడని చెబితే విష్ణు మొహంలో ఆశ్చర్యం, ఆనందం తళుక్కుమ న్నాయి.

నీరజ భోజనానికి రమ్మని పిలిస్తే, మేం వెళ్ళేస రికి అందరూ డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని ఉన్నారు. నేను ఆ ఇంటికి వచ్చాక అలా అందరం భోజనానికి కూర్చోవడం అదే మొదటిసారి. శ్రీలక్ష్మి ఉన్నప్పుడు అందరూ కూర్చుని కబుర్లు చెప్పు కుంటూ భోజనం చేయడం అలవాటని తెలుసు. నేను వచ్చాక ఆ పద్ధతి పోయింది. ఎవరికి వారుగా చేస్తున్నారు.

కృష్ణప్రసాద్, నీరజ, చిన్నత్తయ్య, అందరూ సరదాగా మాట్లాడుతుంటే భోజనాలు కానివ్వటం విష్ణుకే కాదు, నాకూ చాలా ఆశ్చర్యంగా, ఆనం దంగా అనిపించింది. అందరిలా కబుర్లు చెప్పటం, నవ్వటం లేకపోయినా అత్తయ్య మొహంలో కనీ కనిపించనట్లుగా చిరునవ్వు, కాంతీ కనిపించాయి. కృష్ణప్రసాద్ పెళ్ళి అయితే అత్తయ్యలో పూర్తిగా మార్పు వస్తుందేమో! ఇప్పటికే కొంచెం చురుగ్గా అనిపిస్తున్నారు. ఒక మేనకోడలి మరణంతో అత్తయ్య మనసులో ఏర్పడిన వెలితి ఇంకొక మేనకో డలు కోడలుగా రావటంతో తీరుతుందని అనిపిం చింది! ఇంట్లో వాళ్ళంతా మునుపటిలా ఉంటే నాలోని అపరాధ భావం కూడా క్రమేపీ తగ్గుతుం దేమో... మరి!

***

నాన్నగారి దగ్గర్నుండి ఫోను వచ్చింది.

విద్యార్థులకు చదువు చెప్పటమే కాకుండా వాళ్ళని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ప్రణాళికలతో నడపబడుతున్న నాన్నగారూ వాళ్ళ స్కూలును చూసిన ఒక గొప్పాయన ఉత్తరప్రదేశ్‌లోని తన స్వగ్రామంలో కూడా అటువంటి విద్యాలయాన్ని

# గోవును దేవతగా పూజిస్తారెందుకు...

**కె.వీర సత్యనారాయణ,యనమలకుదురు**

*వేదానికి నిర్వచనం ఏమిటి?*

వేదాలు అపౌరుషేయాలు. వేదము అనగా జ్ఞానము, తెలివితేటలు. 'విద్' అనగా తెలుసుకొ నుట అనే పదం నుండి ఉద్భవించిందంటారు. వేదాలు ప్రపంచ మానవ జాతి చరిత్రలో అత్యంత పురాతనమైన సాహిత్యం. మనం ప్రధా నంగా చెప్పుకునే నాలుగు వేదాల (ఋగ్వేదం, యజుర్వేదం,సామవేదం,అథర్వణవేదాలు)లో ఋగ్వేదం అత్యంత ప్రాచీనమైనది. ఇది దాదాపు లోహయుగం నాటి ముందుదని చెప్పుకోవచ్చు. ఇంద్రుడు, అగ్ని వంటివారిని స్తుతిస్తూ ఇందులో మంత్రాలున్నాయి. వ్యవసాయ,వ్యాపారాంశాలు కూడా జోడించారు. యజుర్వేదంలో కర్మసి ద్ధాంతం, గణిత,అంతరిక్ష ,ఆరోగ్యాంశాలున్నాయి. వేదాలు, ఉపనిషత్‌ల సారాంశ మంతా మనకు సంక్షిప్తంగా భగవద్గీతలో ద్యోతకమవుతుంది. హంగా పూజ్యనీయమే!

**పెద రామాంజనేయులు,వుండునూరు (ప.గో.జిల్లా)**

*పూనకాలు ,ఆవహించడం నిజమేనా?*

దేవుడు,దేవతలు ఒంటిమీదకు వస్తారని, పూనకం వస్తుందని, ఆ సమయంలో వారి కోరి కలు తీర్చాలని అంతా చుట్టూ చేరటం మనం కొన్ని చోట్ల చూస్తూనే ఉంటాం. ఇలాంటివి తీరాలు, దేవతా పూజలు జరుగుతున్న సమయం లోనూ కనిపిస్తుంటాయి. మహిళలకే ఎక్కువగా దేవతో, దేవుడో (ఎక్కువగా దేవతలే) పూనకం పూనడం జరుగుతుంది. పూర్వాకాలం (ఇప్పుడు కూడా కొన్ని చోట్ల) మనకు ఇంట్లో ఇష్టమైన వారు మరణించిన తర్వాత కుటుంబ సభ్యులలో ఎవరో ఒకరి ఒంటిమీదకు రావడం, 'ఫలానావారిని ప్రేమగా చూసుకోండి, వారి కోరికలు తీర్చండి' అని చెప్పడం వారికి ఇష్టమైన వంటకాలు తిని తిరిగి పూనకం పోవడం వంటివి జరుగుతుం టాయి. గడచిన దశాబ్దాలలో ఈ ధోరణి చాలా ఎక్కువగా ఉండేది. మానసిక చికిత్సలకు సాను కూలమైన ప్రచారం వచ్చిన తర్వాత ఇటువంటి ధోరణులు తగ్గాయి. ఆర్థికపరమైన వెనకబాటు కు-ఆప్యాయత కరువైన వారికి ఇటువంటి పూన కాలకు సంబంధం కనిపిస్తుంది. విసిరేసినట్టుండే మారుమూల గ్రామాల్లో దేశంలో ఇప్పటికీ ఈ ధోరణి ఉంది. దీనికి ఒక రకమైన హిస్టీరియాగా వైద్యపరిభాషలో వైద్యులు చెపుతుంటారు. దీనికి మానసిక చికిత్స కూడా ఉంది. అజ్ఞానం చేతనో,అ వసరాలు, స్వార్థాల చేతనో ప్రజల్లో ఉన్న నమ్మకా లను దుర్వినియోగం చేయడంవల్ల ఎంతో నష్టం కూడా జరుగుతోంది. మానసికంగా అణచివేతకు గురయ్యేవారు, గుర్తింపు కావాలని తాపత్రయ పడే పూనకాలకు పాల్పడుతుంటారని చెబుతు న్నారు. ఆత్మజ్ఞానంతో, మనో నేత్రం ద్వారా తనను తాను తెలుసుకుని దైవానికి చేరువై ఆధ్యా త్మిక దార్శనికులు కావడానికీ, వీటికి ఎటువంటి సంబంధం లేదు.

## సందేహాలు - సమాధానాలు

**వై.రామం,తణుకు**

*గోవును దేవతగా పూజిస్తారెందుకు?*

వేదకాలం నుండీ గోవును దేవతా స్వరూ పంగా పూజిస్తున్నారు. గోవుతో ఐశ్వర్యం ఉందని నమ్మేవారు. ఆనాటి సమాజంలో ఎన్ని వేల గోవు లుంటే అంత ఐశ్వర్యవంతులు. పైగా గోవు నుండి వచ్చే బహుముఖ ఉత్పత్తులేమిటో మనందరకూ తెలిసిందే కదా! పాలు,నెయ్యి, గోపంచకం,గోపే డ,గోవు చర్మం సహా అన్నీ ఉపయుక్తమైనవే. వ్యవ సాయంలో ఎడ్లు ఉపయోగం. అన్నింటికంటే మించి గో పంచకం. గోవు తోక పట్టుకునే మరణిం చిన తర్వాత ఆత్మ వైతరణీ నదిని దాటి పాపాలు అంటకుండా ఆవలికి చేరుకుంటుంది. అందుకే కర్మకాండ సమయంలో గోదానం మనందరికీ తెలిసిందే కదా! గోమాతను సేవిస్తే లక్ష్మీకటాక్షం. గోవు మల మూత్రాదులలో రోగనిరోధక శక్తి వుంది. గోవు పాలు పలుచగా కొవ్వు తక్కువగా ఉంటాయి. అందువల్ల ఇవి గేదె పాలకంటే శ్రేష్ఠం. ఎటుచూసినా ఆదిమకాలం నుండి మనిషికి చేరు వై,బహుముఖంగా సేవలందించే గోవు నిస్సందే

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

**సందేహాలు-సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500033**

నిర్మించాలని అనుకుంటున్నారట. నాన్నగారిని అక్కడకు వచ్చి కొన్నాళ్ళుండి స్కూలు నిర్మాణం, నిర్వహణా బాధ్యలు తీసుకోమని ఆయన అభ్యర్థిస్తే కాదనలేక పోయానని చెప్పారు. కనీసం రెండేళ్ళయినా అక్కడ ఉండాల్సి వస్తుందనీ, నాన్నమ్మతో కలిసి వెళ్ళే ఏర్పాట్లు మొదలు పెట్టానని చెప్పారు.

వైజాగ్ రావాలనుకుంటే ఇంట్లో ఉండొచ్చనీ, తాళాలు రామబ్రహ్మం అంకుల్ ఇంట్లో ఇచ్చి అప్పుడప్పుడూ శుభ్రం చేయించే ఏర్పాటు చేశాననీ అన్నారు.

విషయం వినగానే చాలా దిగులనిపించింది. నేను ఇక్కడికి వచ్చాక నేనూ ఇంటికి వెళ్ళలేదు. శ్రీనిలయానికి నాన్నగారు వాళ్ళూ రాలేదు. ఇంటికి వెళ్తే... నాన్నగారికి అబద్ధమూ చెప్పలేను. అలాగని నిజాలు చెప్పలేను! అత్తయ్య ఇప్పటి వరకూ నాతో మాట్లాడలేదని తెలిస్తే తన జీవితంలోని సమస్యలే నాకూ ఎదురయ్యాయని అనవసర భయాల్తో బాధపడతారు. నాన్నగారు ఇక్కడికి వచ్చినా అదే సమస్య. అత్తయ్యా వాళ్ళు పలకరిస్తారో లేదో తెలియదు.

''ఇక్కడికు రాకుండానే వెళ్ళిపోతున్నారేం నాన్నా...'' అని అడిగానే గానీ, ''వచ్చి వెళ్ళాల్సిందే'' అని ఖచ్చితంగా చెప్పలేకపోయాను. నా పరిస్థితి ఏమిటో చిత్రంగా ఉందనిపించింది!

అక్కడికి వెళ్ళాక, కొంచెం స్థిమితపడగానే తెలియజేస్తాననీ, అప్పుడు మేమిద్దరం వస్తే కొత్త ప్రదేశాలు చూసినట్లుగానూ ఉంటుందని నాన్నగారు అంటే....అప్పటికి అలాగేనని సమాధానం చెప్పాను.

***

''ఎవరమ్మా నువ్వు....కొత్తగా చేరావా...పని మధ్యలో ఆపేసి పుస్తకాలు తిరగేస్తున్నావేంటీ...?'' పదునుగా వచ్చిన ఆ ప్రశ్నకి ఉలిక్కిపడి పక్కకు చూశాను.

ఎవరో పంచెకట్టు పెద్దమనిషి గుమ్మం దగ్గర నిలబడి ఉన్నారు.

శ్రీలక్ష్మికీ, అత్తయ్యకూ పుస్తకాలు చదివే అలవాటు ఉందని, లైబ్రేరీ రూములోని పుస్తకాల్లో నీక్కావలసినవి ఉన్నాయోమో చూసుకోమని విష్ణు ఆ మధ్య చెప్పిన మాటలు గుర్తుకొచ్చి లైబ్రేరీ రూముకి వచ్చాను. మునుపు అత్తయ్య ఉండే గదికి పక్కనే ఉంది. పనిలో పనిగా పుస్తకాలు క్రింద పెట్టి, నేనూ నేల మీద కూర్చుని పుస్తకాల దుమ్ము దులుపుతూనే నేను చదవాలనుకున్నవి వేరే పెడుతున్నాను. కొన్ని పుస్తకాలను తిరగేస్తూ... లీనమైపోయి నేను ఆయన రాకను గమనించలేదు.

ఎక్కడో చూసినట్లున్నానే అని ఒక క్షణం ఆలోచించగానే గుర్తుకు వచ్చింది. నీరజ చూపించిన శ్రీలక్ష్మి ఆల్బమ్‌లో చూశాను! 'శ్రీలక్ష్మి తండ్రి...విష్ణు మామయ్య కోదండంగారని ఊహించాను. ఆయన నిజంగానే పొరబడ్డారా... కావాలనే అలా అడిగారా...? ఏమో మరి!

ఆయన వేపు చిరునవ్వుతో చూసి ''మీరెవరో నాకు తెలియకపోయినా... మా ఇంటి లోపలకి వచ్చారంటే.... దగ్గిర బంధువులే అయి ఉంటారు... అవునాండీ...?'' అడిగాను.

ఆయన ఆశ్చర్యంగా మొహం పెట్టి, ''మా ఇల్లు అంటున్నావు...అంటే... విష్ణు భార్యవా... పొరబడ్డానమ్మా....'' అంటూ పెద్దగా నవ్వి, అక్కడున్న స్టూలును లాక్కుని కూర్చున్నారు.

''బంధుమిత్రులందర్నీ పిలిచి అందరి మధ్యా పెళ్ళిళ్ళు చేయాలనే నియమం పెద్దలు ఎందుకు పెట్టారో ఇప్పుడు బాగా అర్థం అయింది! అందరి ఆశీర్వచనాలు అందుకోవటానికే కాకుండా, మా అల్లుడు... మా కోడలు అని పరిచయం చేసినట్లుగానూ ఉంటుంది కదా! మీరేమో ఎవరూ అవసరం లేదన్నట్లుగా మీరే పెళ్ళి చేసుకుని చక్కా వచ్చేశారు. ఇంటికి కొత్తగా వచ్చిన నా బోటివాడు ఇంటి కోడల్ని ఎవరో అనుకుని పొరబడడంలో.... తప్పేముందీ... కరెక్టే కదమ్మా..?''

''మీరు చెప్పింది నిజమేననుకోండి. కానీ పెళ్ళికి అందరూ రాలేకపోవచ్చు కూడా కదా! అలా రాలేకపోయిన మీలాంటి బంధువులెవరైనా ఇంటికి వస్తే...కొత్త కోడలు ఎవరో ఏమిటో తెలుసుకోకుండా గుమ్మం దగ్గరే 'ఏదైనా పని కోసం వచ్చారా...ఏం లేదు..' అని తొందరపడి మాట్లాడేస్తే... అది తప్పకుండా తప్పే అవుతుంది... కరెక్టే కదండీ...?'' వినయంగానే అడిగాను.

నా మాటలు చురుక్కుమనిపించాయని ఆయన మొహం చూస్తుంటే తెలిసిపోతోంది. కానీ ఆ సంగతి బయటపడకుండా పెద్దగా నవ్వేశారు. ''నువ్వన్నదీ నిజమేనమ్మా...కానీ...నువ్వు తెలుసుకోవల్సిన విషయం ఒకటుంది. పెద్దింటి వాళ్ళకీ పనులు చేయించుకునే దర్పం, ఠీవి ఉంటాయి! వాళ్ళే స్వయంగా చేసుకునే అలవాటు ఉండదు. అందువల్లనే నేను పొరపడ్డాను. తప్పు పూర్తిగా నాదే కాదు. కరెక్టే కదూ...'' నువ్వు బాగా నొచ్చుకున్నట్లున్నావు. పొరపాటున చెప్పా కదమ్మా...'' ఆయన గొంతులో అనునయం.

నేను చిన్న కుటుంబం నుండి వచ్చిన దానిని కాబట్టి గొప్పింటి వాళ్ళ పద్ధతులు, దర్జా నాకు తెలియవని ఎత్తి చూపటం కాబోలు! కొందరికి వగచినట్లు, వాతపెట్టినట్లు కూడా మాట్లాడగల నైపుణ్యం ఉంటుంది! ఎదుటివాళ్ళు గుర్తించలేదని అనుకుంటారేమో కానీ తెలిసిపోతుంది! ఈ ధోరణి అప్పుడు ఊరు నుంచి వచ్చిన బంధువుల్లోనూ కనిపించింది. ఈయనకీ బంధువులేగా మరి!

నేనూ చిరునవ్వుతో ఆయన దారిలోకే వెళ్ళి సమాధానం చెప్పాను. ''మీరన్నది నిజమే బాబాయ్ గారూ... కానీ.. ఎంత గొప్ప వాళ్ళకైనా పని చేయించుకునే దర్జాతో పాటు అవసరమైనప్పుడు స్వయంగా చేసుకోగలిగే సత్తా కూడా ఉండాలి! అసలు పని చేయటం వచ్చినవాళ్ళకే బాగా పని చేయించుకోగలగటమూ తెలుస్తుంది. నన్ను పని మనిషిగా మీరు పొరబడినందుకు నేను నొచ్చుకున్నాననుకుని మీరు మళ్ళీ పొరబడ్డారు! పని తప్పించుకోవటంలో తప్పు ఉంటుంది. గానీ ఏ పని అయినా చేయడంలో గౌరవం తప్పా అమర్యాద ఉండదనీ నేను అనుకుంటాను...! అందుకే ఎవరైనా నన్ను పనిమనిషిగా పొరబడితే... బాధపడను! పని...చేసే..మనిషికీ విలువుంది! పనీ పాటా లేని మనిషిగానో...పనికి మాలిన మనిషిగానో అనిపించుకుంటేనే నొచ్చుకోవాలి... కరెక్టే కదండీ...?''

ఆయన మొహం నల్లబడింది. కొంచెం విసురుగా ఏదో అనబోయి... తమాయించుకొని పెదవులపైకి చిరునవ్వును రప్పించారు. లౌక్యం తెలిసిన మనిషి! ఏదో మాట్లాడబోతుండగా అక్కడికి కృష్ణప్రసాద్ వచ్చి, ''నువ్వెప్పుడు వచ్చావ్ మామయ్యా...?'' అని పలుకరించాడు.

''ఇదిగో...ఇప్పుడే...పెళ్ళి ఏర్పాట్ల గురించి నీతో మాట్లాడదామని వస్తోంటే విష్ణు భార్యని నేను చూడలేదుగా, పలుకరిస్తున్నాను. మనవాడెందుకు పడిపోయాడో నా కర్థమైందిరా! అమ్మాయికి మాటల చమత్కారం చా...లా..ఉంది! ఒక ప్రశ్నకి రెండు జవాబులు...!'' ఏదో జోక్ చెప్పినట్లుగా నవ్వారు.

కృష్ణప్రసాద్ కనుబొమలెగురవేస్తూ నవ్వు



## కొంచెం సంతోషం!

తమిళంలో చాన్నాళ్ళ తర్వాత పెద్ద హిట్ రావడంతో జెనీలియా కాస్త సంతోషంగానే ఉంది. తెలుగులో ఆమె నటించిన 'రెడీ' తమిళంలో 'ఉత్తమ పుత్తిరన్'గా రీమేక్ అయింది. అక్కడ ధనుష్ హీరో. హీరోయిన్ మాత్రం జెనీలియానే. ఈ మధ్య తెరమీద మరింత అందంగా కనిపిస్తున్న జెనీలియా నటనకు తమిళ తంబిలు మంచి మార్కులే వేస్తున్నారు. ''సినిమా విజయం సాధించినప్పుడు చాలా ఆనందంగా ఉంటుంది. ప్రతి సినిమాకూ సంతకం చేసేటప్పుడు నిర్మాతకు పెద్ద ఎత్తున లాభాలు రావాలనే ఆశిస్తాం. కానీ కొన్ని అసంతృప్తిని మిగిల్చినప్పుడు కాసింత బాధగా ఉంటుంది. అయినా జయాపజయాలను సినిమాను తెరకెక్కించడానికి ముందే నిర్ణయించే వీలుంటే ఫ్లాప్‌లన్నవే ఉండవు కదా'' అని వేదాంత ధోరణిని వినిపించింది జెనీలియా.

మొహంతో "మా వదినా... మజాకానా... జాగ్ర త్తగా మాట్లాడు మరి..." అని ఎందుకోగానీ నిట్టూ ర్చాడు. ''పెళ్ళి... పనుల్లో.... నా ప్రమేయం ఏమీ లేదు! అంతా అమ్మ ఇష్టప్రకారమే జరుగుతోంది.... అదే జరగాలి! అమ్మతో మాట్లాడితే సరిపోతుంది. నాకు పని ఉంది. బయటకు వెళ్తున్నాను...'' అంటూ చకచకా వెళ్ళిపోయాడు.

కోదండంగారు కూడా బరువుగా నిట్టూర్చారు.

''ఇప్పుడు నాకు చాలా సంతృప్తిగా ఉందమ్మా! అందరూ నీ గురించి ఏదో అంటోంటే...నీ తప్పేం ఉందని నేను బాధపడిన మాట నిజం! మా అమ్మాయి చేసిన తొందరపాటు పనికి నిన్ను తప్పు పట్టటం ఏం సబబు...నేను అందరితో అదే అన్నాను కూడా! ఇంట్లో వాళ్ళు కూడా నిన్ను దూరం పెట్టా రని తెలిసి...నేనెంత బాధపడ్డానో నాకే తెలుసు: ఇప్పుడు చూస్తుంటే...ఇంట్లో వాళ్ళు నిన్ను తమలో కలుపుకున్నట్లే ఉంది... అందుకే నాకు సంతోషంగా ఉందంటున్నాను! నువ్వూ నాకు కూతురివేనమ్మా... నన్ను ఆప్యాయంగా బాబాయ్ గారంటూ పిలి చావ్... అదీ సంతోషమే! నువ్వే పెద్దరికంతో ఈ ఇంట్లో పెళ్ళి పనులన్నీ చక్కబెట్టాలమ్మా!'' ఆయన గొంతులోకి దుఃఖపు జీర వచ్చింది.

ఆయన మెల్లగా అడుగులు వేస్తూ వెళ్తుంటే... నేను నిర్ఘాంతపోయి చూస్తూ నిలబడిపోయాను. ఆయన పట్ల సానుభూతితో నా మనసు ఆర్ద్రమైంది! కన్న కూతుర్ని పోగొట్టుకున్న ఆయన వ్యథ నాకు అర్థమైంది. ఆయన కూతురి స్థానంలోకి వచ్చిన నన్ను చూడగానే మాటల్లో కొంచెం వ్యంగ్యం, ఎత్తి పొడుపు, వచ్చి ఉండవచ్చు. అయినా ఆయన బాధ సహజమే, న్యాయమే అనిపించిందా క్షణంలో. నేనే ఆయన పరిస్థితిని అర్థం చేసుకోకుండా కొంచెం అతి శయంగా మాట్లాడానా అని మథనపడ్డాను.

***

విష్ణు ఫోన్ చేసి కాసేపట్లో ఇంటికి వస్తున్నా నని, బయటకు వెళ్ళాలి కాబట్టి రెడీగా ఉండమని చెప్పారు. ఎక్కడకు ఏమిటి చెప్పలేదు. హడావు డిగా చెప్పేసి ఫోను పెట్టేశారు.

వచ్చిన వెంటనే ''బయలుదేరు'' అంటూ తొందరపెట్టారే కానీ ఎక్కడి కంటే చెప్పలేదు. ''తొందరెందుకు... తెలుస్తుందిగా'' అనేశారు.

ఇద్దరం కలిసి బయటకు వెళ్తుంటే...చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా అనిపించింది. మేం సర దాగా బయటకు వెళ్ళిన సందర్భాలు చాలా తక్కువ. అసలే విష్ణుకు తీరిక ఉండడం లేదు. అందుకనే తన పరిస్థితిని అర్థం చేసుకుని ఎక్కడి కైనా వెళ్ళాలనే ప్రోగ్రాములు నేనూ పెట్టలేదు.

కారు స్టేషన్ ముందు ఆగింది. "మీ ఫ్రెండ్స్ ఎవరినైనా రిసీవ్ చేసుకోవాలా... లేక వీడ్కోలు చెప్ప టానికా..?'' నా ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండానే విష్ణు వడివడిగా వెళ్తోంటే నేనూ తనని అనుసరిం చాను.

ఇద్దరం ఫ్లాట్‌ఫారమ్ మీద నిలబడ్డాం. ఏదో ట్రైను అనౌన్స్‌మెంట్ వినిపించింది. విష్ణు ఎవరు వచ్చేది ఏమిటి చెప్పకుండా సస్పెన్సులో పెట్టాలను కుంటున్నారు. తన ఫ్రెండ్స్ ఎవరో నాకు తెలియని వాళ్ళు వస్తుంటే నాకేం థ్రిల్‌గా ఉంటుందీ అని మన సులోనే అనుకున్నాను.

విష్ణు రెండు మూడు సార్లు తన రిస్ట్‌వాచ్‌లో టైము చూసుకుంటుంటే.. ఎవరో బాగా ముఖ్య మైన వాళ్ళే అయివుంటారనిపించింది.

అయిదు నిమిషాల్లోనే ట్రైను వచ్చి ఆగింది.

యధాలాపంగా అటూ ఇటూ చూస్తూ నిలబ డిన నేను సరిగ్గా ఎదురుగా ఉన్న కంపార్ట్‌మెంట్‌లో నుండి దిగుతున్న వాళ్ళని చూసి షాకయిపోయాను!

నాన్నమ్మ, నాన్నగారు!

ఆనందంతో కెవ్వున అరిచినంత పనిచేసి దగ్గ రకు వెళ్ళి వాళ్ళిద్దరినీ చేతులతో చుట్టేశాను.

నాన్నగారు, నాన్నమ్మ ఉత్తరప్రదేశ్‌కి వెళ్తామని చెప్పి వారంరోజులైనా కాలేదు. అప్పుడే బయలు దేరి వెళ్ళిపోతున్నారట. మమ్మల్ని ఇక్కడ కలుసుకో వటం కోసమే ఆ ట్రైనులో వచ్చామని చెప్పారు. ఇంకొక గంటలోనే వాళ్ళు మళ్ళీ ఎక్కాల్సిన రైలు ఉంది. ఇలా బయలుదేరి వస్తున్న విషయం నాన్న గారు విష్ణుకు రెండు రోజుల క్రితమే చెప్పారట. నాకు మళ్ళీ ఫోన్ చేసి చెప్పవద్దని విష్ణు అనటంతో నాన్నగారిక నాకు చేయలేదు.

నిజంగానే నాకు వాళ్ళిద్దర్నీ చూడగానే చాలా థ్రిల్లనిపించింది! కళ్ళమ్మట నీళ్ళు వచ్చేశాయి. అందరం వెయిటింగ్ రూములో కూర్చున్నాం. నేను వాళ్ళిద్దరి మధ్యా కూర్చుని కుశల ప్రశ్నలువేస్తూ హుషారుగా కబుర్లు చెప్పేస్తుంటే విష్ణు చిరునవ్వుతో చూస్తూ కూర్చున్నారు.

ఇక వెళ్ళాలని నిర్ణయించుకున్నాక ఆలస్యమెం దుకని హడావుడిగా ఏర్పాట్లు చేసేసుకున్నామని నాన్నగారు చెప్పారు. మమ్మల్నిద్దర్నీ మార్చి మార్చి చూసి నాన్నగారు ''నాకు చాలా సంతోషంగా ఉందమ్మా!'' అన్నారు. నాక్కావలసిందీ అదే! నాన్న గారు నా గురించి ఏ మాత్రం బాధపడకూడదనే నేనూ నిజాలన్నీ నాన్నగారికి తెలియకుండా ప్రయత్నం చేస్తున్నాను. ఎప్పటికైనా ఈ పరిస్థితి మారుతుందనే నమ్మకం నాకుంది.

నాన్నమ్మ కొంచెంగా నా మీదకు ఒంగి గుసగు సగా అడిగింది. ''మీ అత్తగారు వాళ్ళు నిన్ను బాగానే చూసుకుంటున్నారా...నీతో బాగానే ఉంటారా?''

''బ్రహ్మాండంగా చూసుకుంటున్నారు. నీలా 'ఇది తిను...అది చెయ్యకు' అంటూ సతాయించే వాళ్ళెవరూ లేరిక్కడ. అంతా నా ఇష్టమే తెలుసా!'' సరదాగా వెక్కిరిస్తున్నట్లుగా అన్నాను.

నాన్నమ్మ ఆనందంగా నవ్వేసింది.

నాన్నమ్మ విష్ణును పరికించి చూస్తుంటే ''ఏమిటీ మనవరాలిని వదిలేసి చందమామను అంతలా చూస్తున్నావ్?'' ఆటపట్టిస్తున్నట్లుగా అడి గాను. విష్ణు మొదటిసారి మా ఇంటికి వచ్చినప్పుడు అబ్బాయి చందమామలా ఉన్నాడు'' అని అనడం అప్పుడు గుర్తుకు వచ్చింది.

విడిచి వెళ్ళిన చాలా సేపటి తర్వాత తిరిగి వచ్చిన తల్లి చుట్టూ హుషారుగా చిందులేసే లేగ దూడలా మారిపోయింది నా మనసు!

ఆ క్షణాలలో...హుషారైన బాల్యం నన్నావహిం చినట్లుగా అనుభూతి కలిగింది!

వాళ్ళిద్దర్నీ ట్రైను ఎక్కించాక తిరిగి వస్తున్న ప్పుడు కారులో కూర్చోగానే విష్ణు అరచేతిని ఇష్టంగా పెదవులకానించుకున్నాను. థేంక్స్ చెబుతు న్నట్లుగా.

విష్ణు చిరునవ్వుతో నా తల మీద తట్టారు. అల వాటు ప్రకారం వెల్‌కమ్ అనో, నెవర్‌మైండో అనో విష్ణు చెప్పే పద్ధతి అది!


***

పెళ్ళి పనులు కొంచెం జోరందుకున్నాయి.

అత్తయ్య, చిన్నత్తయ్య, నీరజ, ఇంకెవరో బంధు వులు కలిసి, విడివిడిగానూ షాపింగు చేస్తున్నారు. నగల షాపుకి వెళ్ళేటప్పుడు ఒకటి రెండు సార్లు నీరజ నన్ను ''వస్తావా?'' అనడిగింది.

అది నాకేమీ తెలియని సబ్జెక్టు. ఆపైన ఆసక్తీ లేదు. అందుకే రానని చెప్పేశాను. ఆ తర్వాత తను కూడా మళ్ళీ అడగలేదు.


**(మిగతా వచ్చేవారం...)**



పెళ్ళి దగ్గరకు వస్తోందని ప్రయాణానికి నేను ఒక చిన్న సూట్‌కేసులో నా బట్టల్ని ముందుగానే సర్ది పెట్టేశాను.

రిజిష్ట్రారు ఆఫీసులో మా పెళ్ళి జరిగిన రోజున నాలుగు వేళ్ళ వెడల్పున జరీ అంచుతో అక్కడక్కడా బుటా ఉండే మెరూన్ కలర్ పట్టుచీర కట్టుకున్నాను. పెళ్ళికనీ నాన్నగారు కొన్న చాలా సింపుల్‌గా ఉండే ఎర్రరాళ్ళ నెక్లెసు పెట్టుకున్నాను.

ఆ రోజు ఇంటికి వచ్చాక విష్ణు నాతో ''ఈరోజు నువ్వెంత అందంగా ఉన్నావో తెలుసా! కొంత మంది ఆడవాళ్ళు పెట్టుకున్న నగల్ని చూస్తే ప్రదర్శన కోసమే అనిపిస్తుంది! ఇప్పుడు నిన్ను చూస్తుంటే అలంకరణకీ అవి ఇంత బాగా ఉపయోగపడతాయా అనిపించింది!'' అన్నారు.



**10వ వారం**

ఆ చీరను సూట్‌కేసులో పెడుతూంటే విష్ణు మాటలు గుర్తుకొచ్చాయి.

కొన్ని జ్ఞాపకాలు మనసులో అలా పదిలంగా ఉండిపోయి, అప్పుడప్పుడు అలల్లా ఆనందంలో ముంచెత్తుతాయి! నెమలి పింఛం వటంలోని తీయదనం అదే!

***

ఆరోజు...నేను మెట్లు దిగి క్రిందకు రాబోతుంటే క్రింద హాల్లో మాట్లాడుకుంటున్న వాళ్ళ మాటల్లో నా ప్రసక్తి వినిపించి అప్రయత్నంగా ఆగిపోయాను.

''ఇంటికి పెద్ద కోడలు...పెళ్ళికి రాకుండా ఉండటం ఏం బావుంటుంది? పద్ధతిగా ఉండదు. వదిన అంటోంది సరే, నీ మాట ఏమిటి?'' అవి అత్తయ్య మాటలు.

చిన్నత్తయ్య వెంటనే అందుకున్నారు. ''సరేలే వేరేగా చెప్పేదేముందీ...కంకణాల చెయ్యి ఆడితే కడియాల చెయ్యీ ఆడుతుంది!''

కోదండంగారి గొంతు వినబడింది. ''నేనంటే మొండివాడిని కాబట్టి ఇలా తిరగ గలుగుతున్నాను. కానీ...మీ వదిన ఇన్నాళ్ళయినా ఈ ఇంట్లో అడుగుపెట్టిందీ? అంత పంతం ఉంది! అక్కడ ఆ అమ్మాయిని చూసి...కూతురు గుర్తుకొచ్చి పెళ్లి పందిట్లో ఏం గొడవ చేస్తుందోననే నా భయం తప్ప నాదేం లేదు మీనాక్షీ...''

ఆ చర్చ నేను పెళ్ళికి రావటం గురించేనని నిముషంలోనే అర్థమైపోయింది. వాళ్ళ మధ్యకు వెళ్ళటం ఇష్టం లేక మళ్ళీ వెనుదిరిగాను. నన్ను వాళ్ళు గమనించినట్లున్నారు కాబోలు.

''కాగల కార్యం గంధర్వులే తీర్చారన్నట్లుగా సరిపోయింది...'' చిన్నత్తయ్య మాటలు మళ్ళీ మెల్లగా వినిపించాయి.

పెళ్ళికి నేను రావటం విష్ణు వాళ్ళ అత్తయ్యకు ఇష్టం లేదనే సంగతి ప్రత్యేకంగా నాకు చెప్పక్కర్లేకుండా నేనే వాళ్ళ మాటల్ని విని తెలుసుకోగలిగానని అర్థం అయిఉంటుంది!

మనసు చివుక్కుమంది! కళ్ళు చెమర్చాయి.

ఏదయినా పొరపాటుగానీ, శ్రీలక్ష్మికి అన్యాయం గాని జరిగి ఉంటే అది విష్ణు వలనే గానీ నా వల్ల కాదుగా...?! విష్ణును చూస్తే కలగని బాధ, కోపం... నన్ను చూస్తే ఎందుకు వస్తాయి? విచిత్రంగా ఉంది!

ఒకప్పుడు ''కోడలా?'' అని నన్ను గురించి అడిగిన ప్రశ్నకి అవుననకుండా ''విష్ణుభార్య'' అని సమాధానమిచ్చిన అత్తయ్య ఇప్పుడు తనంతటతానుగా ''పెద్దకోడలు'' అంటూ మాట్లాడడం నాకు ఆశ్చర్యంగా, ఆనందంగా అనిపించింది! నాకు ఎదుయ్యే ప్రతి అవమానకర సంఘటనలోనూ ఆనందించే అంశాన్ని వెతుక్కుంటున్నాను! మంచిదేగా అనుకుంటూ నిట్టూర్చాను!

పెళ్ళికి నేను రావటం లేదని చెప్పేసరికి విష్ణు ''అదేం?'' అంటూ పదే పదే ఆరా తీశారు. నేను ఏదో చెప్పబోతుంటే వినిపించుకోలేదు. ''ఎవరో అన్న మాటల్ని చెప్పాననేగా తమ్ముడు అన్నాడు. దానికి నువ్వింకా బాధ పడుతున్నావా?'' అనడిగారు.

''ఛ...ఛ..అదేంకాదు...'' అంటూ వెంటనే తల అడ్డంగా ఊపాను.

చేతికి దెబ్బ తగిలిన రోజున కృష్ణప్రసాద్ మాటల గురించి నేనైతే విష్ణుకు చెప్పలేదు. బహుశా అత్తయ్య, నీరజ, చిన్నత్తయ్య... ఎవరో ఒకరు చెప్పి ఉండొచ్చు.

''అవి తన ఉద్దేశాలు కావని కృష్ణప్రసాద్ స్పష్టంగా చెప్పినా నేనెందుకు బాధపడతాను? ఒక వేళ కృష్ణప్రసాద్ అభిప్రాయాలే అయితే నేను బాధపడతానేమోననే విషయాన్ని పట్టించుకునేవాడు కాదు. ''వింటే ఏంలే...'' అనుకుని ఊరుకునేవాడు. అలా కాకుండా వెంటనే వచ్చి చిన్నతనం అనుకోకుండా క్షమాపణ అడిగాడు. నేను నొచ్చుకోకూడదనేగా..అంత ప్రాధాన్యం ఇచ్చినందుకు నాకు నిజంగా సంతోషమే కలిగింది!''

''మరి...ఎందుకు రానంటున్నావు? తమ్ముడు గొడవ చేయడూ...?''

''వస్తేనే అక్కడ పందిట్లో గొడవ జరగవచ్చని అంటున్నారు!'' అప్రయత్నంగా అనేశాను. ఇంతెందుకని నేనే కోదండంగారి మాటల గురించి



# కలవారి కోడలు

- గోగినేని మణి

క్లుప్తంగా చెప్పాను.

విష్ణు మౌనంగా ఉండిపోయారు.

''పెళ్ళి అంటే...నలుగురూ కలిసి చేసేది. మన ఇష్టప్రకారమే జరగదు. అందరి అభిప్రాయాల్నీ పట్టించుకోవాలి! పెళ్ళికూతురు వాళ్ళు వచ్చే సమయానికి నేను ఇంట్లో ఉండి ఏర్పాట్లు గురించి చూసుకోవాల్సి ఉందని అనుకుంటే సరిపోతుందిగా... అంత ఆలోచనెందుకూ...?'' అన్నాను.

ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఉండిపోయిన విష్ణు 'నిజమే' అన్నట్టుగా తలూపారు.

***

పెళ్ళి ఏర్పాట్లు భారీగా, ఘనంగా జరిగిపోయాయి.

శ్రీనిలయం అంతా ధగధగలాడిపోయేట్లుగా లైటింగ్ ఏర్పాటు జరిగింది. ఒక పెళ్ళి జరగటానికి ఇ...న్ని రోజులు...ఇం...త మంది శ్రమపడటం, ఇం...త ఖర్చు అవసరమా అనిపించింది. ఒక్కొక్కరి అభిరుచి, ఆసక్తి ఒక్కో రకంగా ఉంటాయి! కొందరికి అవసరం అనిపిస్తే, కొందరికి అనవసరం అనిపిస్తుంది కాబోలు!

ఏమైనా కృష్ణప్రసాద్ పెళ్ళి ఇలాగే జరగాలి! లేకపోతే అత్తయ్య మనసులోని అసంతృప్తి ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది. అత్తయ్య ముఖంలో మునుపటి నిర్లిప్తత, విషాద ఛాయలు తగ్గటాన్ని గమనించాను.

ఇంటికి ఎవరెవరో బంధువులు వస్తున్నారు. నా గదికే ఎక్కువగా పరిమితమైపోవటం ద్వారా కొత్త వాళ్ళ చూపుల్నీ, ఆరాల్నీ కొంత మేర తప్పించుకోగలిగాను. మా పెళ్ళి శ్రీలక్ష్మి మరణానికి కారణమనే నిందాభారం నా మీద లేకపోయి ఉంటే నేనూ ఈ పెళ్ళి హడావుడిలో, సంరంభంలో ఆనందంగా పాలు పంచుకునేదాన్నేమో!

ఎవరో ఇద్దరు ముగ్గురు బంధువులు మాత్రం ఇంట్లో ఉండిపోయారు. మిగతా అందరూ పెళ్ళికొడుకుతో కలిసి నెల్లూరుకు తరలి వెళ్తున్నారు. ఒకటే కోలాహలం.

అలంకరణలతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న శ్రీనిలయం ముందు...బారులు తీరిన కార్లలో అంతా సర్దుకున్నారు.

కార్లన్నీ వరుసగా కదిలి వెళ్తోంటే...బాల్కనిలో నిలబడి చూశాను. ఒం..ట..రి...గా!

***


మరునాడు సాయంకాలం....

ఇంటికి ఒక పక్కగా ప్రహరీ గోడకి ఆనుకుని రంగు రంగుల గులాబీ మొక్కల గుబుర్లు ఉన్నాయి. అక్కడే కూర్చోవటానికి ఒకసిమెంట్ బెంచీ ఉంది. ఇంటిలో ఒక్కదాన్నీ గదిలో ఉండటం కంటే కాసేపు మొక్కల మధ్య కూర్చోవాలనిపించింది.

ఆ రాత్రి ఎనిమిదిగంటలకే కృష్ణప్రసాద్ పెళ్ళి ముహూర్తం. ఇప్పుడక్కడ అందరూ ఎంత సందడిగా, హడావుడిగా ఉండి ఉంటారో ఆలోచిస్తూ కూర్చున్నాను.

కాసేపటికి చల్లగాలి మనసును పెళ్ళి ఆలోచనల నుండి మళ్ళించింది.

ఆ చల్లగాలి ఒంటరిగా ఉన్న నన్ను ఆప్యాయంగా స్పృశిస్తున్నట్లు... విరిసిన గులాబీలన్నీ నా వేపే చూస్తూ





# గొడుగు

నెమలి ఫించం విప్పినట్టే
నా గొడుగు,
ఆకాశానికి విసిరే సవాలు
పుల్లపుల్లకో ధారగా
వర్షం కట్టిన తోరణాలు.
గొడుగు చేతిలో ఉంటే
నడకకో హుందాతనం
భుజం మీద
విష్ణుచక్రం తిరుగుతున్నట్టు.
ఎన్నిసార్లు విప్పుకున్నా
ముడుచుకున్నా అలసటలేదు
అసలా పుల్లల అమరికే
హృదయం తెరుస్తూ మూస్తున్నట్టు
గొడుగుకు
గాలి చేసిన గాయాలు లేకపోలేదు
ఆ మాసికలు
కాలం మిగిల్చిన జ్ఞాపికలు
చిన్నప్పుడు కుంభవర్షంలో
గొడుగు లోకి రమ్మంటే
ఆ యువతి వెనక ముందాడింది
అందుకు నాతోపాటు
గొడుగూ నిట్టూర్చింది

– డా.ఎస్.గోపి
**సెల్ : 93910 28496**

నన్ను మురిపిస్తున్నట్లూ...కదులుతున్న ఆకులు గలగలమని కబుర్లు చెబుతున్నట్లూ...చాలా హాయిగా, సాంత్వనగా ఉంది!

అప్పుడే ముందు వేపు గేటు తలుపు తీసుకుని శంకరం లోపలకు రావటం చూశాను. సాధారణంగా వాళ్ళు అవుట్ హౌవుస్‌కి పక్క నుండే చిన్న గేటునుండి అటు వేపు వీధిలోకి రాకపోకలు చేస్తుంటారు. ఎప్పుడైనా ముందువేపు వీధికి దగ్గరగా ఉండే చోట్లకి వెళ్ళి వస్తున్నప్పుడే ఈ గేటులో నుండి వస్తుంటారు.

తమాషా చేద్దామనిపించి పక్కనే ఉన్న పెద్ద మందార మొక్క వెనుక నిలబడి అక్కడకు శంకరం రాగానే హఠాత్తుగా ''భౌ...వౌ...'' అంటూ ముందుకి వచ్చాను.

శంకరం ''అమ్మో...'' అంటూ అరుస్తూ బాగా భయపడిపోయాడు! ఆ భయం చూస్తుంటే నాకు బాగా నవ్వొచ్చింది.

శంకరం కొంచెంగా వణుకుతున్నట్టుగా బెదురుగా చూస్తూ ''మీరు...మీరు...'' అని ఇక నోరు పెగలనట్లుగా ఆగిపోయాడు. ''ఇంకా భయం తగ్గలేదా? ఎందుకలా చూస్తున్నావ్?'' ఆశ్చర్యంగా అడిగాను.

''మీరు...శ్రీలక్ష్మి అక్క కదూ...అక్కా...నువ్వేనా..?'' బెదురు చూపులతో అడిగాడు.

''ఏమిటి శంకరం శ్రీలక్ష్మి అంటున్నావ్? నేను...సుజన...'' అన్నాను చేయి పట్టుకుని.

రెండు నిమిషాలకి కొంచెం మామూలయ్యాడు గానీ పూర్తిగా బెదురు పోయినట్లు లేదు.

''అయితే మీరు సుజనా అక్కనే?'' నా వేపు పరికించి చూస్తూ.

''ఏమయింది శంకరం...ముందు ఇలా కూర్చో...'' అంటూ నేనే కూర్చొని తననీ నా పక్కనే కూర్చోబెట్టుకున్నాను.

తల మీద చేయి వేసి నిమురుతూ ''ఇప్పుడు చెప్పు...విషయం ఏమిటి?'' అనడిగాను.

తలవొంచుకుని మౌనంగా కూర్చుండిపోయాడు. నేను మళ్ళీ మళ్ళీ అడిగేసరికి నోరు విప్పాడు.

''అక్కయ్యగారూ...మేం మొన్న ఈ ఊళ్ళోనే ఉన్న మా చిన్నతాతయ్య గారింటికి వెళ్ళాం. అపుడా మధ్య వాళ్ళ పెద్దామ్మాయి రాజేశ్వరి చనిపోయింది లెండి. ఇప్పుడా రాజేశ్వరి వీళ్ళ చిన్నకోడలు కమలను ఆవహిస్తుందట!''

''ఆవహించడమేమిటి? వీళ్ళకావిషయం ఎలా తెలిసింది?''

''కమలక్క అప్పుడప్పుడు బిగుసుకుపోయినట్లుగా అయిపోయి... 'నేను రాజేశ్వరిని వచ్చాను' అని చెబుతుంది. అప్పుడు వీళ్ళందరూ రాజేశ్వరితో మాట్లాడినట్లే మాట్లాడతారట! కాసేపటికి రాజేశ్వరి ఆత్మ వదిలివెళ్ళిపోగానే కమలక్క మామూలుగా అయిపోతుందట! అక్కయ్యగారూ మీరెప్పుడైనా అలా ఆత్మలతో మాట్లాడారా?'' అడిగాడు.

''లేదు. ఇప్పుడు నీ ద్వారానే వింటున్నాను. అలా ఆత్మలు మనుష్యుల్ని ఆవహిస్తాయంటే నాకు నమ్మకం కుదరటం లేదు...'' అన్నాను.

''అంటే...ఆత్మలనేవి లేవంటారా?''

''నాకు తెలియని విషయం గురించి నేనేం చెప్పగలను! అవునూ...నువ్వు శ్రీలక్ష్మి అక్క కదూ అని నన్నడిగావేం?''

కొంచెం సిగ్గుగా తలవొంచుకుని మెల్లగా చెప్పాడు. ''వాళ్ళ రాజేశ్వరిలా శ్రీలక్ష్మి అక్క ఆత్మ మీ మీదకు వచ్చిందేమోననుకున్నాను...''

''ఎందుకలా అనుకున్నావ్?'' ఆరా తీశాను.

శంకరం మొహంలోకి వెలుగొచ్చింది. ''అక్క అచ్చం మీలానే ఇప్పుడు మీరు చేసినట్లే చేసి భయపెట్టేది! ఒకసారయితే అక్క గోడ చాటు నుండి వచ్చి అరిచేసరికి నేను భయపడిపోయి నా చేతిలో ఉన్న మూడు కూల్‌డ్రింకు సీసాల్నీ వదిలేశాను! ఇంకేముంది...అన్నీ భళ్ళున పగిలి గోవిందా అయిపోయాయి!'' అంటూ నవ్వాడు.

శ్రీలక్ష్మి ప్రసక్తి వచ్చేసరికి హుషారొచ్చినట్లుంది. మళ్ళీ మొదలుపెట్టాడు. ''మీకు తెలీదు గానీ అక్క ఉన్నప్పుడు ఎంత సందడి చేసేదో! మా ఇంటికి వచ్చినప్పుడు నూతి గట్టు మీద కూర్చుని పిచ్చమ్మని...అదేనండి ముత్యాల్ని...ఇప్పుడు మీరలాగే పిలుస్తున్నారట కదా చెప్పింది. పాట పాడమని అక్కఅడగటం ఆలస్యం...ముత్యాలు మొదలుపెట్టేసేది! 'ఢం..ఢం..డప్పు కొట్టరా...' లాంటి పాటల్ని పాడేటప్పుడు డాన్సు కూడా చేసేసేది! అప్పుడు గానీ డ్రైవరు సాంబడు ఏ పళ్ళెమో పట్టుకుని దరువేసేవాడు. ముత్యాలు ఆటకీ, పాటకి అక్క ఎంత పెద్దగా నవ్వేదంటే 'పడిపోతావమ్మా జాగ్రత్త...' అంటూ మా బామ్మ భలే కంగారు పడిపోయేది లెండి!'' ఒక్కసారిగా శంకరం మొహంలోకి దిగులు వచ్చేసింది. ''అక్క చనిపోయినప్పుడు నేను రెండు రోజులు అన్నం తినలేకపోయాను..'' అన్నాడు.

కళ్ళల్లోకి నీటి తెర కూడా వచ్చేసింది! నేను అనునయిస్తున్నట్లుగా దగ్గరకు తీసుకున్నాను. అంతకన్నా చేయగలిగిందేముంది!

***

ఆ మరునాడు దీపాల వేళకి పెళ్ళికూతురితో పెళ్ళికి వెళ్ళిన వాళ్ళంతా తరలి వచ్చేశారు.

ఆరోజు ఉదయం నుండీ ఇంటిలోపలంతా పూల తోరణాలతో అలంకరించారు. శ్రీనిలయం పూల పరిమళాలతో గుమ్మెత్తిపోయింది.

నేను క్రిందకు దిగకుండా మెట్ల మధ్యలోనే నిలబడిపోయాను.

నీరజా వాళ్ళు ముందుగా లోపలకి వచ్చారు.

నీరజ హారతి పళ్ళెం పట్టుకుంది. వధూవరులిద్దరికీ హారతి ఇచ్చింది. పట్టుబట్టల్లో కృష్ణప్రసాద్, రజిత ఇద్దరూ ముచ్చటగా ఉన్నారు.

పేర్లు చెప్పమంటూ అందరూ ఏమిటో గలగలా మాట్లాడేస్తున్నారు.

''కృష్ణా ముందు నువ్వు చెప్పు...''

''అదేం...అమ్మాయినే చెప్పమనండి...''

''అలా మెల్లగా చెబితే ఎవరికి వినిపిస్తుంది...''

ఎవరెవరో అలా గట్టి మాట్లాడుతుంటే...నాకు అప్రయత్నంగా మేమిద్దరం శ్రీనిలయానికి వచ్చిన రోజు గుర్తుకు వచ్చింది.

ఆరోజు అత్తయ్య నిలబడిన చోటనే నేనిప్పుడు నిలబడ్డాను.

అప్పుడు నీరజ వెనక ఎవరో పక్కింటివాళ్ళు నలుగురైదుగురు ఉన్నారు. అత్తయ్య మొహంలో అప్పుడు ఏదో ఉదాశీనత...నిష్ఠూరం!

ఇప్పుడు అత్తయ్య మొహంలో కొంచెంగా హుషారు, చిరునవ్వు ఉన్నాయి. గుమ్మానికి అటూ

ఇటూ కూడా గుంపుగా చాలా మంది బంధువులు న్నారు!

సరిగ్గా...అప్పుడు అత్తయ్య అన్న విధంగానే నేనూ "పరిహాసాలు చాలు గానీ వాళ్ళను లోపలకి రానివ్వండి..." అని తీక్షణంగా అంటే...ఎలా ఉంటుంది అందరి రియాక్షను..?! నా ఆలోచనకి నవ్వొచ్చింది. వెను వెంటనే నిట్టూర్పూ వచ్చింది!

"ఏంటమ్మాయ్...నువ్వు చెబుతూంటే...మా కెవరికీ వినిపించడం లేదు.." అని ఎవరో అన్న మాటలకి రజిత చాలా స్టైల్‌గా జుట్టును వెనక్కి తోసుకుంటూ, "అయితే మైకు తీసుకురండి...ఇరుగూపొరుగూ వాళ్ళకి కూడా వినబడేటట్లు చెబుతాను.." అంది.

అందరూ పెద్దగా నవ్వారు.

రజిత అందర్నీ తప్పించుకుని మెట్ల మీద నిలబడి ఉన్న నా దగ్గరకు వచ్చి చూపుడు వేలును నా వేపు ఉంచి చనువుగా "సుజన...అవునా..?" అంది.

నేను అవునన్నట్లుగా తలవూపగానే "చూశావా...ఇంతకు మునుపు చూడకపోయినా ఎలా గుర్తుపట్టానో..." అంటూ జుట్టు వెనక్కి తోసుకుని భుజాలెగురేసింది.

అంత చనువుగా పలుకరించినందుకు చాలా ఆనందంగా అనిపించింది. చిరునవ్వుతో చూస్తూ తన చేయి పట్టుకున్నాను.

తన అక్కమరణానికి నేనే కారణమనుకుని అందరిలా దూరంగా, నిష్ఠూరంగా ఉంటుందని అనుకున్నాను. నా అంచనా తప్పింది.

"పెళ్లికి ఎందుకు రాలేదు? ఇక్కడ ఏర్పాట్లు ఎవరో ఒకరు చూడరా..? నువ్వే ఉండాలా? ఇదేం బాగా లేదు.." అంది.

ఊహించని ఆ ఆదరానికి ఒక్క క్షణం నిశ్చేష్టురాలినైపోయి...తన వేపు ఇష్టంగా,చిరునవ్వుతో చూస్తుండిపోయాను. జవాబేం చెప్పాలో తోచలేదు.

రజిత నవ్వులో ఒక విధమైన స్టైలు ఉంది. పెదవుల్ని ఒక వేపుకి సాగదీసినట్లుగా నవ్వుతుంది.

"నువ్వు వచ్చి ఉంటే...వైభవంగా జరిగే పెళ్ళి ఎలా ఉంటుందో నీకు తెలిసేది!" అని విచారిస్తూ మొహం పెట్టి...ప్చ్" అంది.

షాకయ్యాను!

కుటుంబ సభ్యురాలిగా పెళ్ళి వేడుకలో పాలు పంచుకోనందుకు కాదు రజిత విచారం. స్థితిమంతుల పెళ్ళి ఎలా ఉంటుందో తెలుసుకునే అవకాశాన్ని పోగొట్టుకున్నందుకు మాత్రమే! నిట్టూర్చాను. ఏమో...తను యాధాలాపంగానే అలా అందేమో...నేనే ఇంకో విధంగా ఆలోచిస్తున్నానేమో...

***

ఆ మరునాడే ఇంట్లో వ్రతం, ఊళ్ళో వాళ్ళు కూడా చాలా మంది రావటం....హడావుడి జరిగింది. వీలైనంత వరకూ అందరికీ కొంచెం దూరం దూరంగానే ఉంటున్నా, కొందరి గుసగుసలు చెవిన పడ్డాయి.

"పెద్ద కోడల్ని...చూశావుగా...?"

"కోడలని అనకు....మీనాక్షమ్మ వింటే మండిపడిపోతుంది! ఇప్పటి వరకూ అత్తాకోడళ్ళ మధ్య మాటలే లేవట...!"

"అవును మరి..శ్రీలక్ష్మి ఉసురు పోసుకుంది..."

"అడుగు పెట్టిందగ్గర్నుండి...అనర్థాలేనట...అత్తాకోడళ్ళ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందట!" బాగా గొంతు తగ్గించే అలా మాట్లాడుకుంటున్నారు కొందరు. గుసగుసలే అయినా నాకూ వినిపించాయంటే... వాళ్ళ ఉద్దేశం కూడా వినిపించాలనే కాబోలు! కొందరికి అదో ఆనందం..!

పుట్టిందంటే...పురుగులు పట్టిందని చెప్పుకుంటారనే సామెతను వాళ్ళ మాటలు నిజం చేస్తున్నాయి! వీళ్ళందరూ ఏమనుకుంటే ఏమిటి....అత్తయ్య ఆంతర్యం..నాకు జ్వరం వచ్చినప్పుడు స్పష్టంగా తెలిసింది కదా! శ్రీలక్ష్మి మరణానికి కుమిలి పోవటంతో మామూలుగా ఉండలేకపోవటమే తప్ప నా మీద ప్రత్యేకంగా కోపం, నిష్ఠూరం లేనే లేవు! మొదట్లో నన్ను పలుకరించలేదని కొంచెం అభిమాన పడ్డానే గానీ...ఇప్పుడు మాత్రం పలకరింపులు లేకపోయినా అత్తయ్యంటే గౌరవం, ఆత్మీయతా ఉన్నాయి! అత్తయ్య వ్యక్తిత్వానికీ...ప్రేమించే మనసుకూ...నేను అభిమానిని కూడా!

పెళ్ళి సందడి అంతా సద్దు మణిగింది.

బంధువులందరూ వెళ్ళిపోయారు. పదిహేను రోజుల్లోనే రజిత కాపురానికి వచ్చేసింది. నీరజ ఎక్కువగా కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌కి వెళ్ళి వస్తూంటుంది. ఇంట్లో ఎక్కువగా ఉన్నట్లే ఉండదు. రజిత ఇంట్లోనే ఉంటుంది కాబట్టి నాకు కాలక్షేపం బాగా ఉంటుందనుకున్నాను. అందులోనూ వచ్చిన రోజే ఏ అరమరికలూ లేకుండా నన్ను పలకరించింది కూడా కదా!

రజిత వచ్చిన మర్నాడే ఉదయం వేళ కోదండం గారు హడావుడిగా వచ్చారు. అప్పటికి నేనూ, రజితా ఇంకా డైనింగు టేబుల్ దగ్గరే కూర్చుని ఉన్నాం. అత్తయ్య, కృష్ణప్రసాద్ పక్క వరండాలో ఉయ్యాల బల్ల దగ్గిరున్నారు. విష్ణు ఆఫీసుకి వెళ్ళి చాలా సేపయింది.

కోదండంగార్ని మొదటిసారి చూసిన తర్వాత మళ్ళీ రెండు మూడు సార్లు ఇంటికి వచ్చారు గానీ నాతో మాటలేం లేవు. పలకరించినట్లుగా చిరునవ్వుతో చూసి పక్కకు వెళ్లిపోయాను. ఆయనా అంతే.

ఆయన "మీనాక్షీ...మీనాక్షీ.." అని పిలుస్తూ అత్తయ్యా వాళ్ళు కూర్చున్న వేపుకి వెళ్ళారు.

"ఆ గురుస్వామి ప్లాటు మనకే ఇస్తానని చెప్పి నాలుగు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకొమ్మని నాకు ఫోను చేసి చెప్పాడు!" ఆయన గొంతు ఖంగుమంది.

అత్తయ్య, కృష్ణప్రసాద్ ఒక్కసారే "నిజంగా...?" అనటం వినిపించింది.

"అవును...ఆ రోజు రేటు పెంచుతామని అన్నా వినకుండా మొండికేసినవాడు ఇప్పుడు తనంతట తానే రేటు కూడా పెంచకుండా అదే రేటుకి ఇస్తానంటున్నాడు!"

"ఏమయితేనేం మనకి ఒక సమస్య తీరినట్లే! మంచి చోట అలాంటి ప్లాటు దొరుకుతుందా అని ఆందోళన పడ్డాను. కానీ... చేజారిందనుకున్న ఆ ప్లాటు మళ్ళీ మనకే దక్కుతుందన్నమాట!" కృష్ణప్రసాద్ గొంతులో ఆనందం స్పష్టంగా తెలిసిపోతోంది.

"ఆ గురుస్వామి....తిక్కమేళంలా ఉన్నాడే! లేకపోతే ఇన్నిసార్లు మాట మార్చడం ఏమిటి? ఇప్పుడైనా ఇక ఆలస్యం చేయకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవటం మంచిది" చిన్నత్తయ్య మాటలు.

డైనింగ్ హాలుకి, వరండాకీ ఉన్న ద్వారం దగ్గర నిలుచున్న కోదండం గారు కొంచెం పెద్ద గొంతుతోనే అన్నారు. "ఒక్కోసారి మనం ఎంత ప్రయత్నించినా జరగని పని మన టైము బాగున్నప్పుడు ప్రయత్నం చేయకపోయినా జరిగిపోతుంది! నా పెద్ద కూతురిదే కాదు, చిన్న కూతురు జాతకానికీ తిరుగులేదు! మంచికైనా, చెడుకైనా కోడలొచ్చినవేళ అంటారందుకే!"

కృష్ణప్రసాద్ మాటలు విసురుగా వచ్చాయి. "మామయ్యా...ఆ ప్లాటు మనకి దక్కిందని నువ్వు చెప్పిన విషయం బాగుంది. కానీ దానికి అనవసరమైన రంగులు వేయటం మాత్రం బాగా లేదు."

"అదేమిట్రా...ఇందులో నా సొంత పాండిత్యం



## చిలిపి చేష్టలు

"ఎంతైనా చిన్నప్పుడు చేసిన అల్లరి గుర్తుకొస్తే ఉండే మజానే వేరు" అని అంటున్నారు రాధిక. ఎప్పుడూ గంభీరంగా కనిపించే ఆమె అల్లరి చేసిన సందర్భాలున్నాయా? "ఎందుకు లేవు? నాతో పనిచేసిన హీరోలను అడగండి. ముఖ్యంగా చిరంజీవిగారిని అడిగితే చెబుతారు నేనెంత అల్లరిదాన్నో. 'యురేకా కసామిసా...' పాట చిత్రీకరణ సమయంలో మా ఇద్దరికీ ఏదో గొడవ. అంటే మరీ చెప్పుకోదగ్గంత పెద్దది కాదు. అలాగని ఆ రోజుల్లో వదిలేసేంత చిన్నది కాదు. పాట చిత్రీకరణ సమయంలో తనకి ఏదో చిన్న సమస్య వచ్చింది. సాయపడమని అడిగితే 'నాకు సారీ చెప్పండి' అని అడిగా. సారీ చెప్పాకే సాయం చేశాను. ఇప్పటికీ ఆ సంఘటన గుర్తొచ్చినప్పుడల్లా తెగ నవ్వొచ్చేస్తుంది" అని వివరించారు రాధిక.

ఏముందీ! పెద్దలన్న మాటనే కదా నేనూ అన్నాను! అంతెందుకూ మన ఊరి వాళ్ళందరూ నీ పెళ్ళిలో ఏమన్నారు? బావని అవస్థ పెట్టి పెళ్ళికి తీసుకెళ్ళటం ఎందుకూ, ఆయనకేమైనా తెలుస్తుందా అనుకున్నాను. కానీ...ఏదో కొంచెం అవస్థపడి తీసుకెళ్ళినందుకు మంచి ఫలితమేప కనిపించిందిగా! మీ నాన్న మొహంలో మార్పు వచ్చిందని, మొహంలో ఆనందం కనిపించిందని అందరూ అనలేదూ? పిల్ల మెడలో మూడు ముళ్ళుపడి మీ ఇంటి కోడలైన వేళ నుండే మంచి జరగటం మొదలైందనీ, ఇక మీ నాన్న ఆరోగ్యం బాగుపడే సూచనలు కూడా కనిపిస్తున్నాయని అందరూ అనుకుంటుంటే నాకూ విచిత్రంగా అనిపించి నవ్వొచ్చింది! కానీ ఈ రోజు మాత్రం గురుస్వామి మనసు మార్చుకుని మనకే స్థలం ఇస్తానని అనటంతో వాళ్ళ మాటల మీద కొంచెం నమ్మకం వచ్చి ఆనందంగా ఉంది!''

రజిత లేచి కోదండంగారి పక్కకెళ్ళి కృష్ణప్రసాద్‌తో అంది "మంచి కబురు తెచ్చిన సంతోషంలో నాన్న నా గురించి మంచిగా అంటే.... నువ్వు సంతోషించాలి గానీ కష్టంగా మాట్లాడుతున్నావేంటి బావా?''

"ఎందుకో చెప్పమంటావా? మంచికే కాదు, చెడుకి కూడా నిన్ను బాధ్యురాల్ని చేయటం నాకిష్టం లేదు మరి! నిన్ననే నా పర్సు..పదివేలున్నాయందులో...ఎక్కడో పడిపోయింది! నేను కొన్న షేర్లలో రెండు లక్షలు నష్టమూ వచ్చింది! నువ్వు అడుగుపెట్టిన వేళావిశేషం అనటం నాకు బాధగా ఉండదా చెప్పు...?'' కృష్ణప్రసాద్ మాటలలో నవ్వు వినిపించింది.

"నువ్వు కావాలనే అబద్ధాలు చెబుతున్నావ్! ఎవర్ని వెనకేసుకుని ఇలా మాట్లాడుతున్నావో నాకర్థం అయిందిలే..." విసురుగా వచ్చి మళ్ళీ డైనింగ్ టేబుల్ ముందు కూర్చుని తన కాఫీ కప్పు చేతిలోకి తీసుకుంది.

కృష్ణప్రసాద్ అక్కడ నుండి లేచి వచ్చి వెళ్ళిపోబోతూ ఒక క్షణం ఆగి రజిత వేపు చిరునవ్వుతో చూసి "ఎవర్ని రజితా...అబద్ధాలు చెబుతున్నారంటున్నావ్? నన్నా...మీ నాన్ననా..?'' అన్నాడు.

రజిత నల్లబడిన మొహంతో మిర్రి మిర్రి చూసింది. అదేం పట్టించుకోనట్లుగా కృష్ణప్రసాద్ చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

కోదండం గారు వచ్చి నా పక్క కుర్చీ లాక్కుని కూర్చుంటూ గట్టిగా నిట్టూర్చారు. "ఏదైనా ముక్కు సూటిగా మాట్లాడటం నా అలవాటమ్మా. ఏదో మాట్లాడటమే కానీ ఆ మాటలకి ఇంకో రకం అర్థాలు కూడా ఉంటాయేమోనని ఆలోచించకపోవటం...నాది తప్పే. ఒప్పుకుంటాను! జనాలు ఏదో అనుకుంటే అనుకుంటారుగానీ... నేనూ...అలాంటి మాటల్ని నమ్మను... లెక్కచేయను! నువ్వు నాకు పెద్దకూతురులాంటి దానివే...నువ్వేం మనసు కష్టపెట్టుకోకమ్మా! కృష్ణ అనే వరకూ నా మాటల వల్ల నీమీదకు నింద వస్తుందనే ఆలోచనే నాకు లేకపోయింది మరి!''

ఆయన చూపులో, గొంతులో కనిపించిన, వినిపించిన ఆప్యాయతకీ, అభిమానానికీ నేను నిర్విణ్ణురాలినైపోయాను.

ఆయన మాటలు నిజంగా నిజమైతే...ఆ అభిమానానికి శిరసు వంచాల్సిందే!

నటన అయితే...ఆయనలోని మహా నటుడికి జేజేలు పలకాల్సిందే!!

రజిత లేచి నిలబడి తన ఆగ్రహమంతా కుర్చీ మీద చూపిస్తూ గట్టిగా లాగి వెళ్ళిపోయింది. ఆ వెనుకే కోదండంగారు వెళ్ళారు.

లేవలేనట్లుగా రెండు నిముషాలు అలాగే కూర్చుండిపోయాను. ఆ పరిస్థితి చాలా ఇబ్బందిగా, అవమానకరంగా అనిపించింది!

ఆ గురుస్వామి ఎవరో గానీ ఎందుకని కొన్నాళ్ళ క్రితం బేరం కుదుర్చుకున్న స్థలాన్ని అమ్మనని మొండికేశాడో, మళ్ళీ ఇప్పుడు మనసు మార్చుకుని ఎందుకని సరే అన్నాడో తెలియదు గానీ కోదండం గారు మాత్రం నా నష్టజాతకం వల్లే అప్పుడలా, రజిత అదృష్ట జాతకం వల్లే ఇప్పుడిలా జరిగిందన్నట్లుగా తేల్చి చెప్పారు! కాకపోతే...అది తన మాట కాదంటూనే నొక్కి వక్కాణించారు! వగచినట్లూ, వాత పెట్టినట్లూ మాట్లాడటమంటే అదే! ఆయనకి అలవాటైన పద్ధతి!

మరికాసేపు నేనే అనవసరంగా అపార్థం చేసుకుంటున్నానేమో....జరిగినదాన్ని బట్టి ఆయన మామూలుగా మాట్లాడినా నేనే అనవసరమైన ఆలోచనలు చేస్తున్నానా...అనిపించింది. నాది నష్టజాతకమని నిరూపించినందువల్ల ఆయనకేం ప్రయోజనం కలుగుతుంది..? ఏమీ లేదు! అవును...నా ఆలోచనే తప్పయి ఉండొచ్చు!


ఏది ఏమైనా గానీ...మన ప్రమేయం లేకుండా జరిగే మంచి చెడులకు మనల్ని బాధ్యుల్ని చేయటం మాత్రం చాలా పొరపాటు. కోడలొచ్చిన వేళ...అనే మాట ఉండనే కూడదు! పూర్తిగా రద్దయిపోవాలి! కాకతాళీయంగా జరిగే దర్ఘటనలకి కొత్తగా కాపురానికి వచ్చిన అమ్మాయి జాతకమే కారణమనే నిందారోపణలను తట్టుకోవటం కష్టం...! స్వయంగా అనుభవిస్తున్నాను కనుక తెలిసి వచ్చింది కానీ..ఈ రోజుల్లోనూ ఇలా మాట్లాడేవాళ్ళున్నారనే విషయం నాకిప్పటి వరకూ తెలియనే తెలియదు మరి!

ఇలాంటి ఆరోపణకు ఇంట్లో వాళ్ళెవరూ సానుకూలంగా స్పందించకపోవటం...నాకు ఊరట కలిగించే విషయమే!

మన మాట...మనసు...ప్రవర్తన మంచిగా ఉండాలి! దానికే మనం బాధ్యత వహించగలం! మన ప్రమేయం లేకుండా జరిగే విషయాలకు మనల్ని బాధ్యుల్ని చేసి ఎవరో ఏదో మాట్లాడితే... మనం వాళ్ళ ఆరోపణలకి బలం చేకూర్చేలా బాధపడడం అనవసరం! ఇలా నాకు నేనే ధైర్యం చెప్పుకున్నాను.

ఈ మధ్యలో కోదండంగారి రాకపోకలు ఎక్కువయ్యాయి. ఆయన ఒకటి రెండుసార్లు 'శ్రీనిలయం మునుపటిలా మళ్ళీ కళకళలాడుతోంది' అనటం విన్నాను. దానికి రజితే కారణమని ఆయన ఉద్దేశ్యం కాబోలు! రజిత అభిప్రాయం కూడా అదే. తనే అంటూంటుంది. "మా ఇంట్లో వాళ్ళు నేను లేకపోతే ఇల్లు ఇల్లులాగే ఉండదంటూరు...'' అని "మునుపు నేను రాకముందు....ఇక్కడ ఏ సందడీ లేకుండా ఇల్లంతా బావురుమన్నట్లుగా నిశ్శబ్దంగా ఉండేదటగా?'' అని నన్నడిగిందొకసారి. ఇప్పుడు ఇల్లంతా సందడిగా, ఇంట్లో వాళ్ళంతా సరదాగా ఉన్నారు...దానికి తనే కారణమని తనకి తనే సర్టిఫికెట్ ఇచ్చుకోవటమన్నమాట! అలా ఆనందించటం మంచిదే...ఎవరికీ నష్టం లేదు!


(మిగతా వచ్చేవారం)





# కలవారి కోడలు

- గోగినేని మణి



కాకపోతే చిన్నత్తయ్య ఒక సారి రజిత గురించి అన్న మాటలు విన్నప్పుడు తమాషా అనిపించింది. "ఇద్దరూ సొంత అక్కచెల్లెళ్ళయినా ఇద్దరికీ పోలికే లేదు. శ్రీలక్ష్మి పరుగులు పెట్టినా, గలగల మాట్లాడినా, నవ్వినా అదొక తీరుగా...అందంగా ఉండేది! ఈ రజిత సంగతేమిటో అంతా వేరే! నడుస్తుంటే ఏదో విసురు, నిర్లక్ష్యం...మాట్లాడటం దడదడలాడటమే...నవ్వటమంటే అట్టహాసం పట్టపగలే.." చిన్నత్తయ్య అత్తయ్యతో అన్న ఈ మాటలు రజిత గానీ విని ఉంటే...ఇల్లు కాసేపు రణరంగమే అవుతుంది!

రజిత ప్రవర్తన చాలా విచిత్రంగా ఉంటుంది. సరదాగా మాట్లాడుతూనే ఉంటుంది. అంతలో ఏదో ఒక మాటతో కోపం తెచ్చుకుని రెచ్చిపోతుంది!

**11వ వారం**

రజిత, నీరజ నేను సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నప్పుడు నీరజ ఒక మాట అంది "మన ముగ్గురిలోనూ, కామన్‌గా ఒకటుంది. అది నీలో మాత్రం ఇకారమయింది. ఏమిటో చెప్పు..." నవ్వుతూ రజితనడిగింది.

ఒక క్షణం ఆలోచించగానే అర్థమైంది. మా ముగ్గురి పేర్లలోనూ 'జ' అనే అక్షరం ఉంది. అదే రజిత పేరులో 'జి' అయిందని తన ఉద్దేశ్యం అయివుంటుంది. ఆ మాటే నేను అడగబోతుండగా రజిత కోపంతో పెద్దగా అరిచేసింది. "మీ ఇద్దరిలోనూ నవ్యంగా ఉన్నదేమిటి...నాలో వికారంగా ఉన్నదేమిటి..? అసలు నాకూ మీకూ పోలికేమిటి? నేను మీలా పెరిగినదాన్ని కాదు. నన్ను పెంచినవాళ్ళు అరచేతుల్లో పెట్టుకొని అల్లారు ముద్దుగా పెంచారు! మీకు ఒకరికి అమ్మ లేదు..ఒకరికి అయ్యలేడు! నాకు కన్నవాళ్ళు, పెంచిన వాళ్ళు...రెండు పుట్టినిళ్ళ బలగం ఉంది..."

రజిత వాక్ప్రవాహం అలా సాగిపోతుంటే నీరజ బెదిరిపోయింది. కళ్ళనీళ్ళతో.."అయ్యో...రజితా..నేన్నది 'జ' అనే అక్షరం 'జి' అయిందని తమాషాగా చెప్పబోయానంతే.." సర్దిచెబుతున్నా వినిపించుకోలేదు. "నన్ను వెక్కిరించేపాటిదానివి కావు...నీ లిమిట్స్‌లో నువ్వుండు" అని రుసరుసలాడుతూ వెళ్ళిపోయింది.

ఆశ్చర్యం ఏమిటంటే ఆ సాయంకాలమే ఏమీ జరగనట్లుగా నవ్వుతూ పలకరించింది! తన మూడ్ ఎప్పుడెలో ఉంటుందో, ఎలా మారిపోతుందో ఎవరికీ తెలియదు! మొత్తానికి రజిత వచ్చిందగ్గర్నుండి ఇల్లు కళకళలాడటం సంగతేమో గానీ చిన్నపాటి గాలివానలు మాత్రం మామూలయ్యాయి!

***

మా పెళ్ళి సందర్భంగా నాన్నగారు మాకిచ్చిన డబ్బును బ్యాంకులో ఉంచి...మా పరిధిలో తెలిసిన అవసరమైన వాళ్ళకు కొంత మందికి పెళ్ళి ఖర్చులకు సహాయంగా ఇస్తుంటే బావుంటుందని నేను అన్నప్పుడు విష్ణు "చాలా మంచి ఆలోచన" అని మెచ్చుకున్నారు.

ఆ రోజు...విష్ణు "నువ్వు తలపెట్టిన మంచి పనికి ఉడతలా సాయం చేద్దామని ఒక కాండిడేట్‌ని వెతికి పట్టుకున్నాను..." అని చెప్పారు.

విష్ణు కారు డ్రైవరు రమణ చిన్నాన్న ఆ మధ్య యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అతని కూతురు నాగమ్మ రమణా వాళ్ళింట్లోనే ఉంటోంది. ఆ అమ్మాయి పెళ్ళి బాధ్యత రమణా వాళ్ళదే! వాళ్ళ దగ్గర బంధువుల అబ్బాయి కాశీతో పెళ్ళి నిశ్చయం అయింది. ఆ అబ్బాయికి చిన్న ఇల్లు ఉంది. ఏదో చదవటం,రాయడం తెలుసును కానీ చదువు లేదు. ఎక్కడా కూలిపనికి వెళ్ళాల్సిందే. కట్నం డబ్బును రమణ అన్నదమ్ములు ముగ్గురు కలిసి సర్దుబాటు చేయాలి. ఆరు నెలల క్రితమే రమణ పెళ్ళి అయింది. అప్పుడు మొత్తం ఖర్చులన్నీ విష్ణుయే పెట్టారట. అందుకని ఇప్పుడు మళ్ళీ అడగలేక రమణ వేరే చోట అప్పు కోసం చూస్తున్నాడని విష్ణుతో ఇంకో డ్రైవర్ చెప్పాడట.

ఇదీ సంగతి. ఎంత ఇవ్వటం ఏమిటి అనే విషయాలన్నీ పూర్తిగా నన్నే చూసుకోమని విష్ణు చెప్పేశారు. నాకో ఆలోచన వచ్చింది.

రమణా వాళ్ళిల్లు ఆఫీసుకు దగ్గర. రమణ పెద్దవాళ్ళనీ, కాశీతో పాటు అతని తల్లిదండ్రుల్నీ ఒక రోజు ఆఫీసుకు రమ్మని చెప్పి, విష్ణుతో పాటు నేనూ వెళ్ళాను.

వాళ్ళందరూ వెనుక వరండాలో కూర్చున్నారు.

కాశీ తల్లిదండ్రులు చెప్పిందేమిటంటే...పెళ్ళి వాళ్ళింటి దగ్గరే జరగాల్సి ఉంది. ఒక్కడే కొడుకు. కాబట్టి అందర్నీ పిలిచి ఘనంగా చేయకపోతే నలుగురిలో చిన్నతనంగా ఉంటుంది. చుట్టాలూ తప్పు బడతారు. పెళ్ళి ఖర్చులకే అంతా అయిపోతుంది. అందుకే కట్నం కొంచెం ఎక్కువే అడగాల్సి వచ్చిందని చెప్పారు.

నేను వాళ్ళకి కానుకగా లక్షరూపాయలు ఇవ్వాలనుకుంటున్నానని చెప్పాను. నా సలహాని వివరించాను. ముఖ్యమైన బంధువుల్ని పిలిచి వీలైనంత తక్కువ ఖర్చుతో పెళ్ళి జరిపించి మిగతా డబ్బును కాశీ ఏదైనా ఉపాధి ఏర్పరుచుకోవటానికి ఉపయోగిస్తే బావుంటుందేమో ఆలోచించమన్నాను. అతనికి సంపాదన అనేది అవసరం. కొద్ది పెట్టుబడితో ఏదైనా చిన్న షాపులాంటిది పెట్టుకుంటే బావుంటుందని సలహా ఇచ్చాను.

కాశీ తల్లిదండ్రులకి నా ఆలోచన అంత నచ్చినట్లు లేదు. కానీ కాశీ మాత్రం వెంటనే చాలా ఆనందంగా స్పందించాడు.

వాళ్ళకి దగ్గరలో కిరాణా కొట్టు ఏదీ లేదట. వాళ్ళ ఇంటి ముందే ఏర్పాటు చేసుకుంటే బావుంటుందనే

ఆలోచన వచ్చింది కానీ పెట్టుబడికి డబ్బులేక ఊరుకున్నానన్నాడు. తప్పకుండా అలాగే చేస్తానన్నాడు.

అతని తల్లిదండ్రులకీ నేను నచ్చచెప్పే ప్రయత్నం చేశాను. ఇంట్లో జరిగే వేడుక కోసం ఉన్నదానిలోంచి కొంత ఖర్చు చేయటం మంచిది గానీ ఉన్నదంతా లేక అప్పు చేసి ఖర్చులు పెట్టటం వలన ప్రయోజనం ఉండదన్నాను. కాస్త సంపాదనలో పడి బాగా సెటిల్ అయ్యాక అప్పుడు ఏ శుభకార్యమైనా అందర్నీ పిలిచి ఘనంగా చేసుకోవటం బావుంటుంది కదా అని సూచించాను.

అతని తల్లిదండ్రులిద్దరూ కూడా అప్పుడు సంతృప్తిగా తలలూపారు. రమణా వాళ్ళ అన్నదమ్ముల్లో చాలా రిలీఫ్ కనిపించింది. అప్పు చేయాల్సిన అవసరం తప్పింది కదా! నాకూ బాగా సంతృప్తిగా, సంతోషంగా అనిపించింది! మా పెళ్ళి కోసం ఖర్చు చేయాల్సిన అవసరం లేకపోవటంతో నాన్నగారు నాకు కానుకగా ఇచ్చిన ఆ డబ్బులో పది జంటల పెళ్ళి ఖర్చుల్ని నేను భరించగలటం మంచి విషయమేగా!

కాకపోతే ఈ విషయమే ఇంట్లో ఓ పెద్ద రభస జరగటానికి కారణమై కూర్చుంది!

యాధాలాపంగా అడిగినట్లుగానే రజిత నన్నొకసారి నా నగలు చూపించమని అడిగింది. నాకు ఎక్కువగా లేవని నేనేదో చెప్పబోతుండగానే పెద్దగా నవ్వేసింది. "మీ నాన్న...పాపం బడిపంతులని తెలుసుగా, ఆయనేం చేయించలేరని నాకెందుకు తెలియదూ! నేనడిగింది మా అక్క కోసమని అత్త చేయించిన నగలన్నీ నీకే ఇచ్చేసిందట కదా! ఆ నగల గురించి మా వాళ్ళందరూ గొప్పగా చెప్పుకోవటం విన్నాను. అవి చూద్దామని..."

విష్ణు తన ఫైల్సు అవీ పెట్టుకునే బీరువాలో పెట్టినవి ఏం చేశారో నాకు తెలియదు. అన్నీ లాకర్‌లో పెట్టారో...అలా ఉంచేశారో నేను అడగలేదు. ఆ బీరువాని తెరిచే అవసరం నాకు రాదు.

ఆ నగల విషయం నాకేమీ తెలియదనగానే నా వేపు చాలా విచిత్రంగా చూపింది. "చూపించటానికి భయపడుతున్నట్లున్నావే?" అంది పెదవుల్ని సాగదీస్తూ.

"భయం దేనికి?" అర్థం కాలేదు నాకు.

"ఎందుకేమిటి...పెద్దత్త చేయించినవేగా అని నాకేదైనా నచ్చినది ఉంటే తీసుకుంటానని అంటానేమోనని ముందు జాగ్రత్తగా చూపించటానికి భయపడుతున్నావ్! తెలుస్తోందిలే!"


నేను నిర్ఘాంతపోయాను.

ఛ...ఛ... రజిత ఇలా ఎలా ఆలోచించగలిగిందీ అనిపించింది!

"నాకు నిజంగానే ఆ నగల గురించి పెద్ద బావకు తప్ప నాకు తెలియదు. అత్తయ్య చేయించిన నగలే కాదు, నాన్నగారు కొన్న వాటిల్లోనయినా నీకు నచ్చింది ఉంటే ఇవ్వటానికి నేనేం బాధపడను... సంతోషంగానే ఇస్తాను!"

"స..రే...లే..." అంటూ వ్యంగ్యంగా మళ్ళీ నవ్వింది. "లేని వాటిని దానం చేసేస్తామని ఎవరైనా ధారాళంగా చెప్పొచ్చు! అం..త ఖరీదైన నగల గురించి నీకేం తెలియదంటే నేను నమ్మాలన్నమాట! పైగా నగలంటే ఇష్టం లేదని చెప్పి పెట్టుకోకుండా ఎవరికంటా పడకుండా జాగ్రత్త పడుతున్నావ్!"

సమాధానం చెప్పాలని కూడా అనిపించలేదు. నిర్లిప్తంగానే చూసి ఊరుకున్నాను. నా గురించి తన అభిప్రాయం అదే అయితే...కాదంటూ నేను వాదించడమెందుకూ...!





## అమ్మో.. అంత దూరమా!

ఇతరుల అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడంలో ఎప్పుడూ ముందుంటానంటోంది అనుష్క. ప్రతిదీ మనవరకూ వస్తేగానీ తెలుసుకోను అని అనుకోవడం పొరపాటు అని చెప్పుకొచ్చింది. ఇదంతా అనుష్క తిరస్కరించిన బాలీవుడ్ అవకాశం గురించి. తమిళంలో పెద్ద విజయాన్ని మూటగట్టుకున్న 'సింగమ్', తెలుగులో 'యముడు' పేరుతో విడుదలై మంచి వసూళ్ళు తెచ్చుకుంది. ఈ సినిమాను హిందీలో రీమేక్ చేయనున్నారు. ఆ సినిమాలో నటించమని అనుష్కను అడిగితే సారీ చెప్పేసిందట. బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన అసిన్ ఆ తర్వాత అవకాశాల్లేక తిరిగి రావడం, ఆ మధ్య మాంచి హుషారుతో వెళ్ళిన త్రిష కట్టాను రుచి చూసి వచ్చేయడం అనుష్కలో కాసింత భయాన్ని పుట్టించి ఉంటాయని ఫిల్మ్‌నగర్ సమాచారం. అందుకే అమ్మో... అంత దూరమా? వద్దు అని గట్టిగా అనుకుంటోందని టాక్.

***

ఆ నగల గురించి విష్ణు నడిగాను.

విష్ణు కాసేపు ఆలోచనలో పడిపోయి నిశ్శబ్దంగా ఉండిపోయారు. రెండు క్షణాల తర్వాత అసలు విషయం నాకు తెలియటమే మంచిదనుకున్నారేమో చెప్పారు.

ఆ నగలు లాకర్‌లో కూడా లేవట. లాకర్‌లో నుంచి తీసి ఆనగల్ని విష్ణుకు బాగా తెలిసిన శేఠ్ దగ్గర హామీగా ఉంచి కృష్ణప్రసాద్ పెళ్ళి కోసం అప్పుగా తెచ్చారు. ఈ విషయం విష్ణుకు తప్పించి ఇంట్లో వాళ్ళెవరికీ అత్తయ్యకు కూడా తెలియదు.

''పెళ్ళి ఘనంగా చేయాలనే కోరిక ఉన్నా అప్పు చేయటానికి అమ్మ ఇష్టపడకపోవచ్చు. అలాంటి పరిస్థితి వచ్చినందుకు బాధపడుతుంది. అందుకే అమ్మకి చెప్పటం నాకిష్టం లేదు. బిజినెస్ వ్యవహారాల్లో సర్దుబాటు చేసుకోవటానికే పెద్ద మొత్తంలో కావల్సిన అప్పు కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. పెళ్ళి ఖర్చుల కోసమూ ఎక్కడో అప్పు చేసే ఇబ్బంది కంటే ఇలా నగల్ని ఉంచటమే బావుంటుందనుకున్నాను. ఒకటి రెండు సంవత్సరాల్లో పరిస్థితి అంతా చక్కబడుతుందనే నమ్మకం నాకు పూర్తిగా ఉంది! ఇంతలో ఈ అప్పుల గురించి అమ్మకి తెలియజేయటం ఎందుకనిపించింది. ఎవరికీ తెలియకపోవడం నీకిబ్బందిని తెచ్చిపెడుతుందనే ఆలోచనే నాకు రాలేదు!'' అంటూనే విష్ణు నా చేయి పట్టుకొని క్షమాపణ అడుగుతున్నట్లుగా ''అవును సుజీ...నేను తప్పు చేశాను...'' అన్నారు.

''ఫరవాలేదు'' అన్నట్లుగా చూశాను.

ఇం....త పెద్ద ఇల్లూ...నౌకర్లు చాకర్లూ...కార్లూ... ఇంత హంగామా ఉన్న వాళ్ళకి కూడా అప్పు చేయాల్సిన పరిస్థితులా..?!

ఎంత చెట్టుకి అంత గాలి అంటే ఇదేనేమో! ఉన్నవాళ్ళకైనా, లేని వాళ్ళకైనా ఏ వేడుక అయినా వీలైనంత అట్టహాసంగా చేయాలనే అనిపిస్తుందన్నమాట! నాలాంటి ఏ కొద్ది మందికో మాత్రం అనవసరమనిపిస్తుంది! నాకు ఇలా అనిపించటానికి కారణం నాన్నగారి ఆలోచనల ప్రభావం నా మీద ఉండటమే కాబోలు!

విష్ణు చేసింది మంచి పనే! నా ద్వారానూ ఈ విషయం ఎవరికీ తెలియకూడదనుకున్నాను. రజిత ఏమైనా అనుకోనీ....విని ఊరుకోవటమే!

***

నాలుగు రోజుల తర్వాత...

అత్తయ్య గదిలోని బీరువాలో ఉండే శాంతమ్మ గొలుసు కనిపించటం లేదని అనుకోవటం విన్నాను. ఇక్కడకు వచ్చేటప్పుడు తనకి పుట్టింటి వాళ్ళిచ్చిన ఆ గొలుసును తీసుకు వచ్చింది. దాయమని అత్తయ్యకి ఇచ్చింది. ఆ రోజు ఎందుకనో భరిణెలో చూస్తే అత్తయ్యకు కనిపించలేదు., ఎలా పోయి ఉంటుందని అందరూ తర్జన భర్జనలు పడుతున్నారు.

నీరజ డ్రెస్‌లు కొనుక్కోవాలని నన్ను రమ్మంటే సరేనని రెడీ అయ్యాను. కారు లేదు. రజిత తీసుకెళ్ళింది. తను వచ్చాకనే వెళ్దామని ఇద్దరం హాల్లో టివి చూస్తూ కూర్చున్నాం.

రెండు మూడురోజుల క్రితం బీరువాకే తాళాలు వేలాడుతూ ఉంటే తనే అలా మరిచిపోయానేమో అని అత్తయ్య అనుకున్నారట! కానీ ఇప్పుడు ఆలోచిస్తే...ఎవరో ఆ రోజు బీరువా తీశారనిపిస్తోందని అత్తయ్య వచ్చి అక్కడే ఉన్న చిన్నత్తయ్యతో అన్నారు.

ఎవరు తీస్తారు...ఎందుకు తీస్తారు...కొత్తవాళ్ళెవరూ రాలేదు... వచ్చినా గదుల్లోకి వెళ్ళే అవకాశమే లేదుగా అంటూ ఇద్దరూ మళ్ళీ చర్చలో పడ్డారు.

ఇంతలో ఫోన్ మోగడంతో నీరజ తీసి అత్తయ్యకి కార్డ్‌లెస్ అందించింది.

ఎందుకోగానీ ఫోన్‌లో మాట్లాడుతున్న అత్తయ్య మొహం వివర్ణమైంది!

రెండు నిముషాలు విని మెల్లగా ఏదో అడిగారు. ఆ తర్వాత ఏదో చెప్పి ఫోన్ ఆఫ్ చేశారు.

చిన్నత్తయ్య ''ఏమిటక్కయ్యా...ఎవరు చేశారు.... సంగతేమిటీ?'' ఆరా తీశారు.

అత్తయ్య మొహం కోపంతో జేవురించింది. అత్తయ్యలో అంత కోపాన్ని చూడటం అదే మొదటిసారి.

''శాంతమ్మ గొలుసు చమన్‌లాల్ షాపుకి చేరింది. రజిత అది చెడగొట్టి ఇంకేదో కొత్తరకం నెక్లెసు చేయమని పురమాయించిందట. ఆరోజు వాళ్ళబ్బాయి షాపులో ఉన్నాడు. ఇప్పుడు ఈయన చూసి ఈ రకం గొలుసు ఇప్పుడు మళ్ళీ ఫ్యాషనైందని, ఇది అలాగే ఉంచి కొత్త బంగారంతో నెక్లెసు చేయించుకోవచ్చు కదా అని అడగటానికి ఇప్పుడు ఫోను చేశారు. గొలుసుకున్న బిళ్ళ మీద శాంతమ్మా వాళ్ళ అమ్మ పేరు 'మునెమ్మ' అని ఉంటుందిగా, ఆ విషయం అడిగితే ఉందన్నాడు. అది పంపించెయ్యమని, కొత్త బంగారంతోనే రజిత ఆర్డరిచ్చిన నెక్లెసు చేయమని చెప్పాను.''

అత్తయ్య మాటలకు విస్తుపోతూ చూశారు. ''అదేమిటి...నీకు మాట మాత్రం చెప్పకుండా రజిత ఇలా ఎందుకు చేసిందీ...!'' అన్నారు చిన్నత్తయ్య.

అత్తయ్య ఏం మాట్లాడకుండా కూర్చున్నారు. చాలా అసహనంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాసేపటిలోనే షాపు కొంచెం దగ్గరే కాబోలు చమన్‌లాల్ గుమాస్తా వచ్చి గొలుసు ఇచ్చి వెళ్ళిపోయాడు.

కాసేపటికి రజితా వచ్చింది.

అత్తయ్య కొంచెం గట్టిగానే నిలదీశారు. ''శాంతమ్మ గొలుసు ఎలా పోయిందని అందరం తలలు బద్దలు కొట్టుకుంటుంటే...తీసానని చెప్పవేం? ఆ గొలుసు చెడగొట్టటమెందుకని చమన్‌లాల్ ఫోను చేసేవరకు ఈ సంగతి తెలియనే లేదు.''

రజిత మొహం చిట్లించి చూసింది. ''అది శాంతమ్మ గొలుసా? ఆవిడ పెట్టెలోది పోయిందేమో వెతక్కుంటున్నారనుకున్నా. శాంతమ్మది నీ బీరువాలోఉండటమేమిటి? అసలు చమన్‌లాల్ వాళ్ళు నీకెందుకు ఫోను చేశారు...నాకు చేయాలి గానీ?''

''నిన్ను మాత్రమే అడగాలనే సంగతి ఆయనకు తెలిసి ఉండదు! ఇంట్లో పెద్దవాళ్ళున్నప్పుడు వాళ్ళకీ ఒక మాట చెప్పాలంటో మర్యాదే కానీ తప్పు లేదని ఎవరైనా అనుకుంటారు..నీకు మాత్రం తెలియలేదు గానీ!'' అత్తయ్య మాటలు తీక్షణంగానే ఉన్నాయి.

రజిత రోషంగా ఉరుముతున్నట్లుగా చూసింది. ''నాకు తోచినట్లు, నా ఇష్టప్రకారమే ఏదైనా చేస్తాను! ఎవరి సలహాలు నాకవసరం లేదు! మొదటి నుంచీ నా పద్ధతి ఇదే..ఇప్పుడు కొత్తగా నా అలవాటును మార్చుకోను!'' చాలా నిక్కచ్చిగా చెప్పింది.

"ఏదైనా నీ ఇష్టప్రకారమే చేసుకో...నన్నడగాల్సిన పనిలేదు. కానీ బీరువాలో గొలుసు తీసి దాన్ని మార్చులనుకుంటే నాకో మాట చెప్పనవసరం లేదా? చెప్పి ఉంటే అది శాంతమ్మ గొలుసని తెలిసి ఉండేదేగా?"

"ఏ కొత్త ఫ్యాషన్ నగ వచ్చినా వెంటనే కొనుక్కోవటం నా కలవాటు. చినబావనడిగితే ఇప్పుడు కాదనేశాడు. నీ దగ్గరికి వస్తే స్నానం చేస్తున్నావు. డబ్బు కోసం బీరువా తెరిస్తే అది కనిపించింది. పాత గొలుసెందుకని మార్చేయ్యాలనుకున్నాను. ఈ మాత్రం దానికే ఇంత రాద్ధాంతం చేస్తున్నారు? ఎంతైనా ఖర్చు పెట్టకునే హక్కు నీ పెద్దకోడలికే కాదు, నాకూ ఉంది!"

"మధ్యలో ఇంకొకరి ప్రసక్తి నీకెందుకూ?" చాలా నెమ్మదిగా అన్నారు.

"ఈ ఇంట్లో విషయాలు నాకూ అవసరమే! నాకివ్వటానికి చిన బావ దగ్గిర డబ్బు ఉండటం లేదు. పెదబావనే పెత్తనం కాబట్టి ఆవిడ ఎంతైనా ఖర్చు పెట్టుకోవచ్చు కాబోలు! ఆఫ్టరాల్..ఒక డ్రైవరు బంధువులకే లక్ష రూపాయలు దానంగా ఇచ్చేసిందంటే...ఆ లెక్కన సొంతానికి ఇంకెంత ఖర్చు చేస్తోందో ఎవరూ పట్టించుకోరా..? వాళ్ళ నాన్న బడిపంతులు కాకపోయి ఉంటే అదంతా వాళ్ళ నాన్న ఇచ్చిన డబ్బేనని గొప్పలు కూడా చెప్పుకునేదేమో..."

రజిత మాటలకు నేను హతాశురాలినయ్యాను.

మధ్యలో అనవసరంగా నా ప్రసక్తి తీసుకు వచ్చింది. రెండు రోజుల క్రితమే కాశీ వాళ్ళకు చెక్కు ఇచ్చాను. ఏ డ్రైవరో రజితకు చెప్పి ఉండొచ్చు. నేను నీరజతో కానీ రజితతో గానీ ఈ మాట అనలేదు. రహస్యమని కాదు. అలాగని అందరికీ చెప్పాల్సిన అవసరం ఉందనీ నేను అనుకోలేదు. ఇప్పుడు ఈ విషయాన్నే ఆధారం చేసుకొని రజిత అవమానకరంగా ఆరోపణలు చేస్తోంటే...ఏం చేయాలో...ఏం మాట్లాడాలో తోచక విమూఢిరాలిలా చూస్తుండిపోయాను.

అత్తయ్య నన్నీ స్థితి నుండి కాపాడతారని నేనసలు ఊహించలేదు!

"నిజంగానే..నువ్వు నమ్మకపోయినా ఆ డబ్బు సుజనకు వాళ్ళ నాన్నగారు ఇచ్చిందే! విష్ణు ఇవ్వలేదు. నీకు డబ్బు కావల్సి వస్తే నన్నడుగు...కృష్ణనడుగు. అంతేగానీ అనవసరమైన విషయాలు మాట్లాడకు. పెళ్ళికీ మధ్యనే నగలు కొన్నారు గదాని ఇప్పుడనవసరమని కృష్ణ లేదన్నాడేమో..."

అలసిన శరీరానికి చందన పూతలా...అత్తయ్య మాటలు నా మనసుకి సాంత్వననిచ్చాయి! ఆఫీసు నుండి రాగానే ప్రతీరోజూ అరగంట సేపయినా విష్ణు అత్తయ్య దగ్గిర కూర్చుని అన్ని విషయాలూ మాట్లాడతారని తెలుసు. ఈ సంగతీ చెప్పారన్నమాట!

"ఓహో..నీకూ తెలుసన్నమాట! బిజినెస్ చేస్తూ కోట్లు సంపాదిస్తున్న మానాన్నే నాకివ్వలేదు గానీ చిన్న ఉద్యోగం చేసుకొని బ్రతికే ఆయన లక్షల్లో ఇచ్చాడని చెబితే నీలా నమ్మటానికి నేనంత తెలివి తక్కువ దాన్ని కాదు! డబ్బు కోసం దేవిరించాల్సిన పరిస్థితి నాకేం లేదు! ఒక్క ఫోన్ చేస్తే మానాన్నే పంపించగలడు. కాకపోతే మీ పరువు బజార్న పడెయ్యటమెందుకని ఊరుకొన్నాను. పెద్దత్తా...ఇప్పుడే చెబుతున్నాను...ఏం అన్నా నీ పెద్దకోడల్లా నేను పడి ఉంటానని అనుకోకు. నేను తనలా పైసా పైసా లెక్కపెట్టుకునే కుటుంబం నుండి వచ్చిన దాన్ని కాదు..నీకు తెలుసు..మా ఇద్దరికీ చాలా తేడా ఉంది!" గొంతు పెంచి రోషంతో రెచ్చిపోతున్నట్లుగా మాట్లాడింది.

నిర్ఘాంతపోయినట్లుగా రజిత వేపు చూస్తూ నిలబడిన అత్తయ్య చాలా నెమ్మదిగా "అవును..చా..లా...తేడా ఉంది! తెలియజేస్తున్నావ్‌గా, ఇప్పుడే తెలిసింది.." అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

కొంచెం దూరంగా ఉన్న ముత్యాలు ఎందుకోగానీ కిసుక్కున నవ్వింది. అక్కడే ఉందో, లేక అప్పుడే వచ్చిందో నేను గమనించలేదు.

"ఎందుకే నువ్వు నవ్వుతున్నావ్... అసలు ముందు నిన్ను తన్నాలి... ఇల్లంతా ఇష్టం వచ్చినట్టు తిరుగుతూంటావ్!" అంటూ చేయెత్తి ముత్యాలు దగ్గరికి వెళ్ళింది రజిత.

"మద్దెలో నేనేటి చేశానూ..నన్నెందుకు కొట్టాలీ..." అని పరుగులు పెట్టిన ముత్యాలు వెనుకే రజిత వెళ్ళింది.

రెండు నిముషాల్లోనే బుసలు కొడుతున్నట్లుగా ఈజీ ఛైరును చేత్తో పట్టుకుని వచ్చిన రజిత దాన్ని హాలు ద్వారం బయట వేసుకొని కూర్చుని నీరజతో "ఈ పిచ్చిదాని నోటికి హద్దూ పద్దూ లేదు..ఎంత మాటయినా అనేస్తుంది... ఇదెంత....దీని బ్రతుకెంత...నన్ను దొంగ అంటుందా..?! వెళ్ళి పెద్దత్తతో చెప్పు...ఈ ఇంట్లో అది ఉండటానికి వీల్లేదు...దాని పంపించేస్తే గానీ నేను లోపలకి రాను..!" అంది

వెనకే వచ్చిన ముత్యాలు "అయ్యో.. ఇదేటి...నును మిమ్మల్నెందుకంటానూ.... నన్ను కొడతానంటే...నేనేమన్నా బంగారం, ఎండి దొంగతనం చేశానా...ఎందుకొడతరన్నా..అంతేగందా..!" అంది.

నీరజ ఏదో అనబోతుంటే "నువ్వెళ్ళి పెద్దత్తకి చెప్పు.." ఉరిమినట్లే అంది.

మారు మాట్లాడకుండా నీరజ పరుగుపెట్టింది.

అత్తయ్య వెంటనే వచ్చారు. మొహం బాగా నీరసంగా, డస్సిపోయినట్లు ఉంది. కొంచెం చిరాకుగా చూస్తూ "రజితా.. ఏమిటిది...పిచ్చిదాని మాటలకి అర్థం లేకుండా ఈ రాద్ధాంతం ఎందుకూ..?" అన్నారు.

"దానికి పొగరు బాగా పెరిగింది. అది ఇంట్లో ఉండకూడదు!"

"ఏం మాట్లాడకూడదో...ఎలా మాట్లాడాలో దానికి తెలియదు. దానితో నీకు పంతం ఏమిటి?"

"ఏం తెలియదని అనుకోవటం లేదు..అన్నీ తెలుసుకుంటుంది. బయటకు పంపిస్తే దాని పరిస్థితి ఏమిటో తెలుసుకుంటుందప్పుడు!"

"ఎక్కడికెళ్తుంది...దానికి ఎవరూ లేరమ్మా..." హఠాత్తుగా అత్తయ్య కంఠం భారమైంది.

"ఎవరూ లేనివాళ్ళుండటానికి ఇదేం అనాథాశ్రమం కాదు! నన్ను ఎదిరించి మాట్లాడిన పనిమనిషిని పంపించటానికి ఇంత ఆలోచనా? నీ మెత్తదనం చూసే అదలా నెత్తికెక్కుతోంది! నా ఇష్టప్రకారం ఒక పనిమనిషిని కూడా బయటకు పంపించలేకపోతే...కోడలిగా ఈ ఇంట్లో నాకు పరువేం ఉన్నట్లూ...?" నిలదీసింది.

ఇక నిలబడలేనట్లుగా లోపలకి వచ్చి సోఫాలో కూర్చుని నీరజతో "దీనికేమైనా డబ్బులిచ్చి పొమ్మని చెప్పవే..." అని బిక్కు బిక్కుమంటూ చూస్తూ నిలబడిన ముత్యాల్ని చూసి "ఇంకా ఎందుకే అలా నిలబడ్డావ్...వెళ్ళి నీ బట్టలు తీసుకొని పో..." అంటూ కసిరారు.

"నిజంగానే పొమ్మంటున్నారా?" చాలా దీనంగా అడిగింది.

"నిజంగానే చెబుతున్నాను....వెళ్ళు...ఎవరో ఒకరు నీకింత ముద్ద పెట్టకపోరు..." తలతిప్పుకున్నారు.

అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళిన ముత్యాలు రెండు నిముషాల్లోనే చిన్న మూటతో వచ్చింది.

నీరజ డబ్బివ్వబోతే "నాకు డబ్బులెందుకూ..


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040 - 23747777, 9391999999

**FREE online Registration & Free search**



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com



అమీర్‌పేట, కూకట్‌పల్లి, దిల్‌షుఖ్‌నగర్, విజయవాడ, గుంటూరు, తెనాలి, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, ఖమ్మం, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, (చెన్నయ్) టి.నగర్, బెంగుళూర్, సేలం, మధురై, వెల్లూరు, తిరుచి, పాండిచ్చేరి, ఈరోడ్, ఏలూరు
చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

ఎవరో ఒకరు ఇంత ముద్ద పెడతారని పెద్దమ్మగారు సెప్పారు..'' అంటూ తీసుకోలేదు.

అక్కడే ఉన్న అందరి వంకా మార్చి మార్చి చూస్తూ ''పోతన్నానమ్మ..'' జాలిగా అంది.

''పిచ్చిది..ఏడకి పోతదనుకోకుండా పొమ్మంటున్నారు...నేను చచ్చే వరకూ పూచీ మీదని మా అమ్మకు మాటిచ్చి...పెద్దమ్మగారూ ఇప్పుడు పొమ్మంటున్నారా...సరే..పోతాలెండి...'' వెనక్కి వెనక్కి చూసుకుంటూ అడుగులేసింది.

అందరి కళ్ళూ చెమర్చాయి.

అత్తయ్య చెంపల మీదుగా కన్నీళ్ళు ధారలు కట్టే శాయ్!

''పిచ్చిదానివయినా....ఏడిపించటం మాత్రం నీకు బాగా తెలుసు..'' కళ్ళు తుడుచుకుంటూ లేచి వెళ్ళిపోయారు.

''చివరకు ఉరుమురిమి మంగలం మీద పడ్డట్టుగా అయింది....'' మెల్లగా గొణుక్కుంటూ చిన్నత్తయ్య లేచారు.

లోపలకు దర్పంగా వచ్చి కూర్చున్న రజిత ''శాంతమ్మా..కాఫీ...'' అని కేకపెట్టింది.

శాంతమ్మ గొలుసు తీసిందని అత్తయ్య గట్టిగా మాట్లాడినందుకు ఆ కోపం ఇలా ముత్యాలు మీద చూపించింది కాబోలు!

ఎవరో దగ్గిర బంధువు దూరమైపోతున్నట్లుగా అత్తయ్య ముత్యాలు కోసం అంతలా కదిలిపోయి కన్నీళ్ళు పెట్టుకోవటం నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించింది! అత్తయ్య పట్ల గౌరవం మరింత పెరిగింది!

కాఫీ కప్పు తెచ్చిన శాంతమ్మ కళ్ళు ఎర్రబడి ఉన్నాయి.

రజిత కాఫీ తాగుతుంటే, నీరజ, నేను టివికి కళ్ళు అప్పగించి కూర్చున్నాం ఏం చేయాలో తోచనట్లుగా.

పదినిమిషాలు గడిచాయో, లేదో ఇంటి ముందు కారు ఆగిన శబ్దం వినిపించింది.

పెద్ద పెద్ద అడుగులతో లోపలకి వచ్చిన విష్ణు ''అమ్మా...'' అంటూ కేక పెట్టారు.

అప్పుడు..ఆ సమయంలో విష్ణు ఎందుకు వచ్చారో, అంత ఆగ్రహం ఏమిటో అంతుబట్టలేదు.

మళ్ళీ వెంటనే ఇంకో కేక.

హడావుడిగా అత్తయ్య, వెనకే చిన్నత్తయ్య వచ్చారు.

''ఏమిటమ్మా-పిచ్చిదాన్ని పొమ్మన్నావా..? ఎక్కడికి వెళ్తుందనుకున్నావ్.. ఎలా బ్రతుకుతుందనుకున్నావ్..?'' తీవ్రంగా అన్నారు.

రజిత లేచి నిలబడి ''బావా...ఆ పిచ్చిది.... నన్ను..'' అని చెప్పబోతుంటే విష్ణు ''రజితా... నువ్వేం మాట్లాడకు..'' ఉరిమినట్లే అన్నారు.

రజిత కొంచెం బెదిరినట్లుగా మౌనంగా ఉండిపోయింది.

విష్ణు పెదవుల పైకి చిరునవ్వు వచ్చింది.

''మమ్మల్నెవరినైనా బయటకు పొమ్మనే అధికారం నీకుంది గానీ ముత్యాల్ని మాత్రం పొమ్మనటానికి లేదు..తనకా హక్కును నాన్నగారే ఇచ్చారు కదా!'' మళ్ళీ కొంచెం సీరియస్‌గా చూస్తూ ''నేను లాయరు గారిని కలవాలని అటు వేపు వెళ్తున్నాను కాబట్టి సరిపోయింది. మలుపులో చెట్టు క్రింద కూర్చునుంది. లేకపోతే వెతకలేకెంత గొడవయ్యేదో! అయినా ఎవరో ఏదో అంటే...నువ్వు గట్టిగా మాట్లాడలేవా...'' అంటూనే విష్ణు వెంటనే వెళ్ళిపోయారు.

(మిగతా వచ్చేవారం)

# ఆత్మను గుర్తించడం ఎలా?

## సందేహాలు - సమాధానాలు

కె.ప్రసూనాంబ, ఉండీ (ప.గో.జిల్లా)

**ఉపనిషత్తులు గురించి వివరించండి.**

భారతీయ తాత్విక చింతన మూలస్వరూపమే ఉపనిషత్తులు. అరబిందో మాటల్లో చెప్పాలంటే భారతీయ ఆత్మ,భారతీయ మేధోవ్యవస్థ ప్రపంచానికి అందించిన సర్వోత్కృష్టమైన గ్రంథాలివి. హైందవ మత మూల స్వరూపం,మౌలిక బోధలు ఇందులో ఇమిడి ఉంటాయి. కర్మ (కార్యాచరణ), సంసార(పునర్జన్మ),మోక్ష (నిర్వాణం), ఆత్మ బ్రహ్మాన్ వంటివాటిని తెలియజేస్తాయి.. వేదాలలో ఉండే మౌలికమైన 'తనను తాను తెలుసుకునే'ఆత్మ జ్ఞాన మూల సిద్ధాంతం, యోగా, ధ్యానం వంటివాటిని ఇందులో పొందుపరిచారు. మానవజాతి-విశ్వమానవుని శిఖరాయమానమైన ఆలోచనాలోచనల స్వరూపమే ఉపనిషత్తులు. విశ్వమానవుని తర్కం, దార్శనికత,తాత్విక విశ్లేషణ,సత్యాన్వేషణలో మనిషి చేసే మేథో శ్రమ ఉపనిషత్తులలో మనకు గోచరిస్తాయి. ఉపనిషత్ అనగా గురువు చెంత చేరి (ఆనాడు అరణ్యాలలో ఉండే గురుకుల ఆశ్రమాలు) ప్రపంచానికి చెందిన రహస్య జ్ఞానాన్ని తెలుసుకోవడమే. సుమారు 200 కు పైగా ఉపనిషత్ గ్రంథాలున్నాయి. ఐతే వీటిలో 13 గ్రంథాలను అత్యంత మౌలికమైన బోధలుగా గుర్తించారు. వీటిని చాందోగ్యోపనిషత్, కేన, ఐతరేయ,కౌషితకి, కథ, ముండక,తైత్రియక, బృహదారణ్యక,శ్వేతస్వతర,ఈశ,ప్రశ్న,మాండూక్య,మైత్రి ఉపనిషత్తులే ఇవి. వీటిలో అన్నింటికంటే అత్యంత ప్రాచీనమైనది బృహదారణ్యకోపనిషత్.

''అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ''

అనేదే ఉపనిషత్ మూల సారాంశం. దీనిని ధ్యానం ద్వారా, యోగా ద్వారా అంతరాత్మ దర్శనం ద్వారా సాధించాలని ఉపనిషత్తులు చెబుతాయి. ఈ ఉపనిషత్‌లకు ప్రధాన మూలపురుషులు యాజ్ఞవల్క్యుడు, ఉద్దాలక అరుని, శ్వేతకేతు, శాండిల్య, ఐతరేయ,పిప్పలద,సనత్ కుమార అని చెపుతారు. మనువు, బృహస్పతి, అగస్త్య,నారదలను కూడా వేదకాల గురువుల ప్రస్తావన కూడా మనకు కనిపిస్తుంది.

కె.ఆత్మారాం,తాడేపల్లిగూడెం

**ఆత్మను గుర్తించడం ఎలా?**

ఆత్మ లేదా జీవాత్మ జ్ఞాన స్వరూపం. వెలుగు. అగ్ని. ఐహిక శరీరాకృతికి అదే వెలుగు. జ్ఞానము ప్రసాదించేది. సాధారణ భాషలో జన్మ సార్థకతకు ఉద్దేశించిన అత్యున్నత సారాంశము. 'ఆత్మానుబంధం' అనే మాటను మీరు వినే ఉంటారు. మనిషి తనను తాను గుర్తించాలి. ఆత్మతో సంభాషించాలి. ఆత్మానుబంధం పెంచుకోవాలి. అంతర్ముఖులం కావడం ద్వారా తెరలు తెరలుగా పొరలను ఛేదిస్తూ 'నేను' అంటే శరీరం కాదని, ఆత్మ అని తెలుసుకోవాలి. ఆత్మను గుర్తించాలంటే మన మార్గం ఏమిటి ? అని ప్రశ్నించుకోవాలి. విశ్వప్రేమ తత్వాన్ని పెంపొందించుకోవాలి. ఆనందం, విషాదమే సచ్చిదానందం. అదే ఆత్మకు బలం చేకూరుస్తుంది. ఆత్మను గుర్తించ గలిగితే అది మనకు అనేక సలహాలు ఇస్తుంది. అక్కడే జ్ఞానం నిక్షిప్తమై ఉంటుంది. మన పనులు చేసి పెడుతుంది. నమ్మకం, విశ్వాసం,ఆత్మవిశ్వాసం అనేవి మనం వినే ఉంటాం. నమ్మకానికి పునాది ఉండదు. విశ్వాసానికి పునాది ఉంటుంది. ఆత్మవిశ్వాసానికి వజ్ర సంకల్పం, ఖచ్చితత్వం ఉంటుంది. అది ఎప్పుడూ విజయానికి చేరువగా ఉంటుంది. నేను అంటే ఆత్మ అని కనుగొన్నవారి విశ్వాసం వజ్రసమన్వితమైనదవుతుంది. అంతరాత్మను గుర్తించకుండా బతికేస్తే అది బతుకే కాదు. చెట్టుకు, భూమిలోని వేళ్ళకు ఉన్న అనుబంధం వంటిది మనిషికి ఆత్మకు ఉన్న అనుబంధం. వేళ్ళు భూమి లోలోపలకు చొచ్చుకుని పోతాయి. అవి పైకి ఎలా కనిపించవో ఆత్మ కూడా అంతే. వేళ్ళ వల్లే చెట్టు బలంగా ఉంటుంది. లోలోపకు చొచ్చుకువెళ్ళిన వేళ్ళవంటి ఆత్మను గుర్తించాలి. దేహంలో ఆత్మ అద్దెకు ఉంటుంది. అది 99 సంవత్సరాలు లీజు కావచ్చు, 70 సంవత్సరాలు లీజు కావచ్చు. లీజు కాలం పూర్తి కాగానే అది శరీరాన్ని వదిలి పోయి పరమాత్మలోనో, బ్రహ్మాన్ లోనో విలీనమవుతుంది. ఆత్మ వదిలిన శరీరం నిర్జీవమైన అద్దె కొంప. అందులో మరొక ఆత్మ నివసించడానికి పనికిరాదు.

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

సందేహాలు-సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033



# కలవారి కోడలు

- గోగినేని మణి

12వ వారం



**గుమ్మం బయట నిలబడి తల మాత్రం కనిపించేట్లు లోప
లకి చూస్తూ ముసి ముసి నవ్వులు నవ్వుతున్న ముత్యాల్ని
చూడగానే అందరి మొహాలపైనా నవ్వు వచ్చిం
రికి కూడా చాలా రిలీఫ్‌గా అనిపించినట్లయింట!
ముత్యాలు గెంతుకుంటూ బయట నుండే వెనక వైపుకి వెళ్ళిపోయింది. అత్తయ్య వాళ్ళు లోపలకి వెళ్ళిపోయారు.
నిలబడే ఉన్న రజిత ఒక నిమిషం ఆగి విసురుగా బయటకు వెళ్ళే సరికి నేనూ, నీరజా బిత్తరపోయాం.
అన్నమాట నిలబెట్టుకోవటానికి...ఎవరో ఒకరే ఇంట్లో ఉండాలని అందిగా, విష్ణు ముత్యాలును తీసుకు వచ్చారని కోపంతో రజిత వెళ్ళిపోతోందా...?!**

ఇప్పుడేం చేయాలి...ఆపటానికి ఎవరిని పిలవాలి... మేం ఈ కంగారులో ఉండగానే రజిత కారు దగ్గరికి వెళ్ళి... మరిచిపోయింది కాబోలు, హ్యాండ్ బ్యాగ్, చిన్నపాకెట్ తీసుకుని వెనక్కి తిరిగి రావటం చూసి మేమిద్దరం తేలిగ్గా ఊపిరి తీసుకుని చిన్నగా నవ్వుకున్నాం.

తర్వాత నీరజ ముత్యాల గురించి చెప్పింది.

శ్రీనిలయం కట్టేటప్పుడు ముత్యాలు ఇంట్లో పని అస్సలు చేసేది కాదు. రోజంతా ఇల్లు కట్టే పనుల్లోనే, ఇటుకలు, మోయటం, సిమెంటు అందించటం అలా ఏదో ఒక పని చేస్తూండేది. ఇల్లు తనే కట్టేస్తున్నట్లుగా హడావుడి చేస్తూ అందరి కూలీల మీదా అరుస్తూండేదట.

అంతా అయ్యాక "నువ్వు చాలా శ్రమ పడ్డావు...ఏం బహుమతి కావాలి?" అని మామయ్యగారు ముత్యాల్ని సరదాగా అడిగితే, ఇల్లే తనకిచ్చెయ్యమందట! అదేంటని అడిగితే...కోపం వచ్చినప్పుడు పెద్దమ్మగారు పంపిచేస్తానని అంటూంటారు కాబట్టి ఇల్లే తనదయితే ఇక ఆ మాటెప్పుడూ అనలేరు కదాని అలా అడిగానని జవాబు చెప్పిందట!

మామయ్యగారు కూడా నవ్వుతూ "సరే...ఈ ఇల్లు నీదే... నిన్నెవరూ ఇక పొమ్మనర్లే..." అంటూ అందరితో "విన్నారుగా...అందరికీ తెలిసిందిగా..." అని సరదాగా అన్నారట.

ఈ విషయం ఇప్పుడు విష్ణు అత్తయ్యకు గుర్తు చేస్తూ ముత్యాల్ని పొమ్మనే అధికారం ఎవరికీ లేదన్నారన్నమాట!

ముత్యాలు అమాయకురాలే అయినా ఒక్కోసారి చాలా తెలివిగా మాట్లాడుతుందనిపిస్తుంది! ముత్యాలు వాళ్ళమ్మ అత్తయ్య వాళ్ళ దగ్గిర కొన్నాళ్ళు పనిచేసిందట. ఆ తర్వాత ముత్యాలును పెట్టింది. పిచ్చిదని తన ఇంట్లో వాళ్ళెవరూ సరిగా చూడరని ఒకసారి బాధపడుతుంటే అత్తయ్య ముత్యాల గురించి దిగులొద్దని, పని చేసినా, చేయలేకపోయినా జీవితాంతం కని పెట్టి చూసే బాధ్యత తమదేనని వాళ్ళమ్మకు చెప్పారట.

సరైన సమయంలో ఆ మాటను గుర్తు చేసి అత్తయ్యనే కాదు, అందరి చేత కన్నీళ్ళు పెట్టించింది.

విష్ణు ముత్యాలను తిరిగి తీసుకు వచ్చినందుకు రజిత రభస చేయకపోవడం ఆశ్చర్యమే! అసలు రజిత ప్రవర్తన నాకు వింతగా ఉంటుంది! ఒకసారి వరసగా నాలుగు

రోజులు మామూలుగా సరదాగా ఉంటే తర్వాత ఏ గొడవో పెట్టుకుని ఆ రోజంతా రుసరులాడుతున్నట్లు ఉంటుంది! ఒకోసారి ఒక రోజులోనే రెండు మూడు సార్లు ఎవరిమీదనైనా గట్టిగా అరిచేసి వెంటనే మళ్ళీ మామూలుగా మాట్లాడేస్తుంది!

మనసులో ఉన్న అసంతృప్తి ఏదో అప్పుడప్పుడు ఇతరుల మీద అలా చూపిస్తుంటుందేమో! ఆరోజు అవుట్ హౌస్‌లో ఉండే రుక్మిణమ్మగారు ఏదో పూజ చేసుకున్నానని మమ్మల్ని ముగ్గుర్నీ తాంబూలం తీసుకోవటానికి రమ్మనమని పిలిచారు. అక్కడికి రావటానికి రజిత నామోషీగా ఫీలవుతుందేమోనని నేననుకున్నాను. కానీ తనే ముందుగా ''ఏదో పాపం... పిలిచారు మనదేం పోయిందీ... పదండి.. వెళ్ళొద్దాం'' అంది.

నారాయణరావుగారిది డెబ్భై ఏళ్ళ వయసయినా చాలా చురుగ్గా, ఆరోగ్యంగా ఉంటారు. నూతిలోని నీళ్ళు చేదతో తోడి స్నానం చేయటమే కాక మొక్కలకు కూడా అలా తోడి పోస్తుంటారు! ఆయన ఆరోగ్య రహస్యం అదేనేమో!

రుక్మిణమ్మగారు కూడా అంతే... ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూనే ఉంటారు..ఆవిడ మాట్లాడుతూంటే ఎఱ్ఱరాళ్ళ కమ్మలూ, ముక్కు పుడకా భలే మెరుస్తూంటాయి! అన్నిటింకి మించి... ఆవిడను ఆ వయసులో కూడా ఎవరికైనా మళ్ళీ మళ్ళీ చూడాలనిపించటానికి కారణం ఆవిడ వదనంలో కదలాడే మందహాసమే అనుకుంటాను!


ఇద్దరూ కూడా ఆప్యాయంగా, హాస్యంగా మాట్లాడటంలో ఒకరికొకరు తీసిపోరు. సరిజోడి అనిపిస్తారు.

రజిత కూడా నవ్వుతూ సరదాగా మాట్లాడింది. రుక్మిణమ్మగారు బాదం ఆకు విస్తర్లలో చక్కెరపొంగలి, పెరుగు వడలు పెట్టి ఇచ్చారు. చాలా రుచిగా ఉన్నాయి. ఆమాటే రజిత చెప్పి రుక్మిణమ్మగారు మారు వడ్డిస్తానంటే ఎటువంటి భేషజం లేకుండా పెట్టించుకుని ఇష్టంగా తింది.

అలా రజిత అరమరికలు లేకుండా మాట్లాడటం, హాయిగా నవ్వడం... నాకు బావుంది! నా ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కాసేపటిలోనే ఉరుములు!

నూతి చుట్టూ ఉన్న సిమెంటు చప్టా బాగా పాడయిందని, బాగు చేయించే విషయం పెద్దమ్మగారికి గుర్తు చేయమని రుక్మిణమ్మగారిచ్చిన పండు, తాంబూలం తీసుకుని వచ్చేస్తున్నప్పుడు నీరజతో నారాయణరావుగారు అన్నారు.

నీరజ అలాగే అన్నట్టుగా తల ఊపుతూంటే రజిత మొహం చిట్లించి ''రేపో మాపో ఈ అవుట్ హౌవుస్ అదీ పడగొట్టేయ్యాల్సిందే...ఈ నుయ్యి మాత్రం ఇక్కడెందుకుంటుందీ...? ఇంకా రిపేర్లు ఎందుకూ... దండగపని కాక



పోతే! అటువేపు వీధి ఉన్నప్పుడు ఇంత విలువైన స్థలంలో తెలివితక్కువ తనంగా అవుట్‌హౌస్ కట్టారు... ఇంటి అందమే పోయింది. ఏ షాపింగ్ కాంప్లెక్సో కడితే కనీసం లాభంగానైనా ఉండేది!''

రజిత మాటలకు నిర్ఘాంతపోయినట్లుగా నిలబడిపోయిన నారాయణరావుగారు మరుక్షణమే ఏం మాట్లాడకుండా వెనక్కి వెళ్ళిపోయారు.

ఇంట్లోకి రాగానే నీరజ ''ఆయన పెద్దమ్మకి చెప్పమన్న విషయాన్ని చెప్పాలిగానీ నువ్వే సమాధానం ఎందుకు చెప్పటం.. మనకి అనవసరం కదా?'' రజితను అడిగింది.

''అవునూ...అనవసరమే...నీకు...నాక్కాదు! ఈ ఇంటి కోడలిగా.. ఏం మాట్లాడటానికైనా, నిర్ణయాలు తీసుకోవటానికైనా నాకు హక్కుంది!''

నీరజ మొహం చిన్నబోయింది. ''అది కాదు పెద్దమ్మ ఆలోచించి ఏదో చెపితే బావుంటుంది గానీ నువ్వే అలా ఖచ్చితంగా మాట్లాడితే....పెద్దవారు కదా నారాయణరావు గారు బాధపడతారేమోనని అన్నాను...'' సంజాయిషీగా అంది.

''ఎందుకు బాధ? ఏ చుట్టరికం లేనివాళ్ళ కోసం చిన్నదో పెద్దదో.. ఇల్లు కట్టి తెచ్చి పెట్టుకోవటమే అసలు తప్పు! అప్పనంగా ఉంటున్నదే కాకుండా ఇంకా ఇంటికి షోకులు కావాలని అడగటం తప్పని తెలుసుకుని నోరు మూసుకుంటారు... అంతేగా! నాకు...ఇంట్లో వాళ్ళు సలహాలివ్వటమే నచ్చదు! తల దాచుకోవటానికి వచ్చిన వాళ్ళు కూడా... అన్నింటిలోనూ తల దూర్చి సలహాలివ్వటం అస్సలు నచ్చదు!'' కుండబద్దలు కొట్టినట్లుగా మాట్లాడింది.

నీరజ మొహం రోషంతో ఎఱ్ఱబడిపోయింది. కన్నీళ్ళు ఆపుకోవటమే కష్టంగా ఉందని తెలిసిపోతోంది.

''ఇల్లూ వాకిలీ లేక నీడకోసం, తిండికీ కాదు. అండ కోసం మాత్రమే మేం వచ్చాం. అందరం కలిసి ఉందామని పెద్దమ్మ వాళ్ళే ఒప్పించారు. ప్రతి సంవత్సరం ఇంటికి సరిపడా బియ్యం, పప్పులు మా పొలం నుండే వస్తాయి!''

రజిత తల ఒకరకంగా వంచి కనుబొమలెగరేస్తూ ఎగతాళిగా చూసింది. ''అబ్బో...మీ తిండే అందరం తింటున్నామన్నమాట! ఆ తిండిగింజల కోసమే మిమ్మల్ని ఒప్పించి తీసుకు వచ్చారు...అవును మరి... లేకపోతే ఇక్కడెలా జరుగుతుందీ...?! నువ్వు చెబితే మేం నమ్మాలి! ఏంటో...ఈ ఇంట్లో అందరూ గొప్పలు చెప్పుకునేవాళ్ళే..'' విసురుగా రజిత వెళ్ళిపోయింది.

నీరజ కళ్ళ నుండి నీళ్ళు జలజలా రాలాయి.

''నోటికి ఏది వస్తే అది అనేస్తుంటానే కానీ నా మనసులో ఏం ఉండదని రజితే చెబుతూంటుందిగా, ఆ మాటల్ని పట్టించుకుని నువ్వు బాధపడడం అనవసరం నీరజా...'' చేయి పట్టుకుని అనునయంగా అన్నాను.

''ఏం లేకపోవటమేమిటి...నిలువెల్లా అహంకారమే! దూరంగా ఉన్నా ఊరుకోదు...వెంటపడి మరీ గిచ్చుతూంటుంది...'' అంది కళ్ళు తుడుచుకుంటూ...

నీరజది మామూలు వ్యవసాయదారుల

కుటుంబం. నేనూ..అంతే ఒక సాధారణ ఉద్యోగస్థుని కూతుర్ని. రజిత...తను మాత్రం ఒక గొప్ప వ్యాపార వేత్త పెంపుడు కూతురు. మేమిద్దరం మా స్థాయిని బట్టి తన మాటల్ని విని ఊరుకోవాలే తప్ప ఖండించే సాహసం చేయకూడదని రజిత ఉద్దేశ్యం. ఈ విషయాన్ని పరోక్షంగా తన మాటల ద్వారా అప్పుడప్పుడు తెలియజేస్తూనే ఉంటుంది. అందుకేనేమో ఎప్పుడైనా తన మాటల్ని కాదన్నట్లుగా మాట్లాడితే అసహనంతో రెచ్చిపోతూంటుంది!

మళ్ళీ నాలుగురోజుల తర్వాత ఈ సారి దాడి నా మీదే జరిగింది!

***

ఆ మధ్యాహ్నం..భోజనానికి నేనూ, రజితా డైనింగ్ రూమ్‌కి వచ్చేసరికి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని ఎవరో అతను భోజనం చేస్తున్నాడు. పక్కనే నిలబడి శాంతమ్మ వడ్డిస్తోంది. ముందుగా వచ్చిన రజితను చూస్తూనే అతను "అక్కయ్యగారూ...నమస్కారం. చేతులు జోడించడానికి..ఒక చెయ్యి ఖాళీగా లేదండి...పనిలో ఉంది కదా..." అంటూనే నన్నూ చూసి నమస్కారమన్నట్లుగా కొద్దిగా తలవంచి నవ్వుతూ చూశాడు.

"మా అబ్బాయి రంగా..కాలేజీకి సెలవుల్లేవని ఈ మధ్య కాలంలో రాలేదు. ఇంటికి వచ్చి చాలా నాళ్ళయింది. నాలుగు రోజులు సెలవులొచ్చాయని ఇప్పుడొచ్చాడు.." శాంతమ్మ మొహంలో వెలుగు. చాలా నాళ్ళకి కొడుకుని చూసిన ఆనందమన్నమాట!

రజిత మొహం చిట్లించి చూస్తూ "అక్కయ్యగారా...అదేం పిలుపు..? మీ అబ్బాయైతే నువ్వు తినే చోట తినాలి గానీ.. ఇక్కడేమిటి...?" కోపంగా అంది.

రంగా ఒక్క క్షణం తెల్లబోయి అలాగే చూసి వెంటనే సర్దుకుని నవ్వేశాడు. "నిజమే మేడమ్...పెద్దమ్మగారి ఆర్డరు కాదనలేకగానీ... నాకూ ఇక్కడ..అదేమిటో బావుండదండి. క్రింద కూర్చుని తింటేనే అమ్మ చేతి వంట అసలైన రుచి నోటికి అందుతుంది! ఇప్పుడు మీరు పెద్దమ్మగారి ఆర్డరు కాన్సిల్ చేసేశారు కాబట్టి...సమస్యే లేదు..." అంటూ నోటిలో ముద్ద నములుతూనే పళ్ళెం ఎడమ చేతిలో పట్టుకొని వంటగదిలోకి వెళ్ళాడు.

శాంతమ్మ ఎప్పుడూ వంటగదిలో వెనక గుమ్మం తలుపు తీసుకుని అక్కడే కూర్చుని తింటుంది.

కుర్చీని బర్రున లాగి విసురుగా కూర్చుంది.

శాంతమ్మ తలవంచుకుని మా ఇద్దరికీ పళ్ళాలు పెట్టి వడ్డించి వంటగదిలోకి వెళ్ళిపోయింది. మామూలుగా అన్నీ టేబుల్‌పైనే ఉంటాయి కాబట్టి ఎవరికి కావల్సినవి వాళ్ళు వడ్డించుకుంటారు. అందరూ ఒకసారే కూర్చున్నప్పుడు పిలిస్తే వచ్చి ఏవైనా అందించటానికీ, వడ్డించటానికీ శాంతమ్మ గుమ్మం దగ్గిరే ఉంటుంది.

నేనూ నా ప్లేటు తీసుకుని వంటగదిలోకి వెళ్ళి రంగాకి కొంచెం దూరంగా కూర్చుంటూ "తమ్ముడూ...నేనూ ఈ పూట నీతో పాటే తింటాను...ఫరవాలేదుగా!" అన్నాను.



శాంతమ్మ హడావుడి పడ్తూ "అయ్యో.... అదేమిటమ్మా... వద్దు..." అంటూ నా చేతిలోని ప్లేటు అందుకోబోయింది.

రంగా కూడా "వద్దండీ...నాకు అలవాటు గానీ మీరెందుకూ క్రింద కూర్చోవటం...నాకు ఇలా కూర్చుని తినటం సరదా కూడానండీ..." అన్నాడు తడబడిపోతూ.

"నాకూ అలవాటుంది. మా నాన్నమ్మ ఎప్పుడూ పీట వేసుక్కూర్చునే తింటుంది. నాన్నమ్మతో కలిసి తినేటప్పుడు నేనూ, నాన్నగారూ కూడా క్రింద కూర్చునే తింటాం. అలా తినటం నాకూ ఇష్టమే!" అని చూపుడు వేలు చూపిస్తూ "నన్ను మాత్రం 'అక్కయ్య' అనే పిలవాలి!" హెచ్చరించాను.

నా వేపు ఒక క్షణం విభ్రాంతిగా చూసిన రంగా తలవంచుకున్నాడు.

"రంగా...సరదాగా మీ కాలేజీ కబుర్లేమైనా చెప్పు..నువ్వు జోక్స్ బాగా చెబుతూంటావని నీరజ చెప్పింది. మాట్లాడవేంటీ..?" చనువుగా పలుకరించాను. శాంతమ్మ నీరజకి ఏం కావాలో చూసి, కూర గిన్నెలతో మళ్ళీ నా దగ్గరకు వచ్చింది. ఎప్పుడూ క్లుప్తంగా, నిదానంగా మాట్లాడే శాంతమ్మ ఆరోజు హడావుడిగా ఏదో మాట్లాడేస్తోంది. నేనూ వంటగదిలో కూర్చుని తింటున్నందుకు కంగారు పడుతోందేమో!

"మీకు క్యారట్ ఫ్రై ఇష్టంగా, కొంచెం వేయనా.. కొబ్బరి పచ్చడి బాగుందా...వంకాయ కూర అంత బాగా లేదు కదమ్మా... కాయలు ఫ్రెష్‌గా లేవు... అందుకనే అలా ఉన్నట్లుంది.."

ఆవిడ మాటలకు రంగా చిన్నగా నవ్వాడు. "చూశారా అక్కయ్యగారూ.. మా అమ్మక్కూడా ఇంగ్లీషు పదాలు వచ్చేస్తున్నాయి.." అంటూ "మీకో జోక్ చెప్పనా?" అనడిగాడు.

నేను హుషారుగా "చెప్పు...చెప్పు.." అన్నాను.

"మా కాలేజీ క్యాంటీన్‌లో బ్రెడ్,జామ్‌లతో పాటు షాంపూలు, సబ్బులు లాంటివి కూడా అమ్మకానికి ఉంటాయి. మావాడొకడికి బ్రెడ్ తీసుకునేటప్పుడు ప్రతీసారీ 'ఫ్రెషే కదా?' అని అడిగి నిర్ధారించుకోవటం అలవాటు. ఒకసారి వాడు సోప్ తీసుకుంటూ కూడా అలవాటులో పొరపాటుగా 'ఫ్రెషేనా?' అనడిగాడు. ఇంకేముందీ...అందరికీ ఒక గొప్ప ఛాన్సు దొరికింది! వాడు ఎవరినైనా ఏ బుక్కో, ఏ పెన్నో అడిగినా 'ఫ్రెష్ కాదురా..ఫరవాలేదా?' అనటమే! ఆ మాటతో వాడిని ఒక సంవత్సరం పాటు అలా ఏడిపించుకు తిన్నారు!"

పెద్దగా నవ్వాను. "ఈ జోక్ కూడా ఫ్రెష్‌ది కాదు... సంవత్సరం క్రితంది...అవునా?" అంటూ మళ్ళీ నవ్వాను.

శాంతమ్మ మొహంలోకి చిరునవ్వు వచ్చింది.

తరువాత రంగా ఆప్యాయంగా చూస్తూ.."చాలానాళ్ళ తర్వాత అమ్మ చేతి వంట... ఆపైన మీతో కలిసి చేయటం... ఈరోజు భోజనం నిజంగా అమృతమే అనిపించింది అక్కయ్యగారూ!" అన్నాడు.

నాకూ సంతోషంగానే ఉంది.

నేను మెట్లెక్కి వెళ్తోంటే, అత్తయ్య గది ముందు నిలబడిన రజిత గట్టిగా నా మీద కంప్లైంట్ చేస్తోంది. "నాకైతేనే తప్పొప్పులు చెబుతావు గానీ పెద్ద కోడలికి చెప్పవా? వాళ్ళింట్లో నేల మీద కాదు వీధిలో కూర్చుని తిన్నా ఫరవాలేదు... కానీ ఇక్కడ పనివాళ్ళతో వంటగదిలో కూర్చుని తింటే... ఎవరికి పరువు తక్కువ..నీ కోడలనేగా అంటారు... నువ్వెందుకు బుద్ధి చెప్పవ్..?"

వడగళ్ళ వానలా రజిత వాగ్ధాటి సాగిపోతోంది. నాకు వినపడాలనే అంత గట్టిగా మాట్లాడుతోందని తెలుస్తోంది. ఇంకా ఏమేమి అన్నదో...అత్తయ్య ఏం

## మంచి తంబిలు

"దక్షిణాది వారందరూ మంచి వారు" అని కితాబిస్తోంది హన్సిక. ఇంతకీ అంత పెద్ద మాట ఎందుకు అనాల్సి వచ్చిందని అడిగితే "నేను తెలుగు సినిమాలు చేసినంత కాలం నన్ను చిన్నపిల్లగా ముద్దు చేసింది ఆ పరిశ్రమ. కోలీవుడ్‌లో అడుగు పెట్టానో లేదో కొత్తదాన్ని అన్న భావన ఎక్కడా కలగలేదు. తమిళులందరూ నాకు అంతకు ముందే అభిమానులట. ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారు. ఎక్కడికెళ్ళినా నన్ను గుర్తుపట్టి హంగామా చేయడం, కలిసి ఫోటోలు తీసుకోవడం... నాకు తమిళ పరిశ్రమ ఎప్పుడూ కొత్తగా అనిపించలేదు. అంతగా కలిసిపోతారు ఇక్కడివారు" అని ముక్తాయించింది.

సమాధానం చెప్పారో తెలియదు. నేను ఆగకుండా వచ్చేశాను.

తప్పు చేసినట్లుగా నాకేమీ అనిపించలేదు! శాంతమ్మతో ఉన్న దూరపు బంధుత్వాన్ని బట్టి కాకపోయినా, రంగా విద్యకైనా విలువనిచ్చి రజిత మాట్లాడి ఉండాల్సింది. ఆపైన భోజనం చేస్తున్న మనిషిని లేపటం నిజంగా అమానుషమే!

ఎవరి పట్లయినా ఆప్యాయతా, గౌరవం చూపించటానికి ఆర్థిక స్థితి మాత్రమే అర్హత కాకూడదు కదా!

విష్ణుకు ఇలాంటి విషయాలన్నీ నాకై నేను చెప్పను. అత్తయ్య ద్వారానో, ఇంకెవరి ద్వారానో ఇంటి సంగతులు తెలిస్తే తెలుస్తాయి. వీళ్ళిలా అన్నారు. ఇలాంటి వాదన వచ్చింది లాంటి చిరాకు కలిగించే విషయాలు విష్ణుకు చెప్పటం అనవసరమనిపిస్తుంది. ఏదైనా సంతోషం కలిగించే సంగతులైతే తప్ప.

విష్ణు సమక్షంలో నాక్కలిగే ఆనందాన్ని పూర్తిగా అనుభవించాలి... ఇలాంటి విషయాలతో ఆ ఆనందాన్ని కొంతయినా వదులుకోవడం నాకిష్టం ఉండదు.

విష్ణు ఎప్పుడైనా బిజినెస్ వ్యవహారాలు యథాలాపంగా చెప్పబోయినా వద్దంటూ నమస్కారం పెట్టేస్తాను. అర్థం చేసుకుని తగిన సలహాలివ్వగలిగే పరిజ్ఞానం లేనప్పుడు ఇంకెందుకూ అనిపిస్తుంది. ఇద్దరం ఒక్కోసారి బాల్య స్మృతుల్లోకీ, ఇంకోసారి కాలేజీ కబుర్లలోకి వెళ్ళిపోతాం! చదివిన మంచి పుస్తకం, చూసిన సినిమా,స్నేహితులు... దేని గురించైనా మాట్లాడుకోవటం నాకు బాగానే ఉంటుంది. విష్ణుతో గడిపే ప్రతి నిముషం ఆహ్లాదకరమే..అమూల్యమే!

***

నీరజ ఫ్రెండ్సెవరో వస్తే నన్నూ వాళ్ళ దగ్గర కూర్చోబెట్టింది. వాళ్ళు అంతకు ముందు వచ్చినప్పుడు నీరజ పరిచయం చేసింది. వాళ్ళు చదవాలనుకుంటున్న నవల ప్రస్తావన వస్తే, అది నా దగ్గరుందని ఇస్తానని చెప్పి పైకి వచ్చాను.

అత్తయ్య, మామయ్యగారు క్రింద బెడ్‌రూమ్ల్లోకి మారిపోయారు. పై గదుల్లో కృష్ణప్రసాద్, మేము మాత్రమే ఉంటున్నాం. రజిత వాళ్ళ గది తలుపులు కొంచెం తెరిచి ఉన్నాయి. క్రింద హాలులో నీరజ ఫ్రెండ్స్‌తో నేను మాట్లాడుతూండటం రజిత చూసింది కాబట్టి ఆ సమయంలో నేను పైకి రాననుకుని మామూలుగానే స్వరం తగ్గించకుండా మాట్లాడుతోందనుకుంటా. తన మాటలు స్పష్టంగా వినిపించాయి.

"...ఆవిడ్ని అందరూ అంటరాని దానిలా చూస్తున్నారు.. మేనకోడలివి నిన్ను నెత్తిమీద పెట్టుకుని పెత్తనం అప్పగిస్తారని చెప్పావ్... ఇప్పుడేమో అంతా తారుమారుగా ఉంది. ఆవిడగారినే నెత్తిమీద పెట్టుకుంటున్నారు...నష్టజాతకమనే మాటే మీద పడనీయకుండా అందరూ ఒకటై చేతులడ్డం పెట్టేశారు.. నువ్వేం చేయగలిగావ్...పైకి మాట్లాడదన్న పేరే గానీ పెద్దత్త మొన్న ఎవరితోనో ఫోనులో 'మా పెద్ద కోడలు చాలా పద్ధతయినది' అంటూ పొగిడేయటం నేనే విన్నాను. ఈ ఇంట్లో నేను ఉండలేను. వేరే మార్గం చూడు...నామాటకి చిల్లిగవ్వ విలువ కూడా లేదు. ఆఖరికి పనిమనిషి..పిచ్చిదాన్ని కూడా ఇంట్లోంచి పంపించలేకపోయాను..."

"రజితమ్మా... నీకస్సలు ఓపిక లేదు..పనులు నిదానంగానే చక్కబెట్టుకోవాలి. నీకేమీ తెలియదు. బడబడలాడటమే తప్పు. పిడికెడు మెతుకులు పడేస్తే బండెడు చాకిరీ చేసే పిచ్చిదాన్ని బయటకు పంపేస్తే నీకేమొస్తుంది... తెలివి తక్కువ పనులు చేస్తావ్! ఎవర్ని పంపిస్తే ప్రయోజనం కలుగుతుందో వాళ్ళని పంపించాలి గానీ..."

అవి కోదండంగారి మాటలు. మెల్లగానే మాట్లాడుతున్నారు.

నేను చప్పుడు చేయకుండా గదిలోకి వెళ్ళి పుస్తకం తీసుకుని అలాగే మెల్లగా వచ్చేశాను. కోదండంగారు ఎవర్ని బయటకు పంపించాలనుకుంటున్నారు?

ఎవరో బయటకు వెళ్తే ఏం ప్రయోజనం...ఎవరికి కలుగుతుంది...??

నాకేం అర్థం కాలేదు. ఏమిటని ఆలోచించటమూ అనవసరమనిపించింది.

అత్తయ్య...నా గురించి ప్రశంసిస్తూ మాట్లాడారా..?!

ఆ మాటకి...మనసులో ఎన్ని పులకింతలో...! పదే పదే తలుచుకున్నాను.

***

నాన్నగారు ఫోను చేశారు. అక్కడంతా బాగానే ఉందన్నారు. విష్ణు పెద్ద మొత్తంలో లోను కోసం ప్రయత్నిస్తున్న విషయం రామబ్రహ్మం అంకుల్ ద్వారా తెలిసిందట. ఈ సమయంలోనే తాతగారి ద్వారా నాకు సంక్రమించిన ఆస్తిపాస్తుల వ్యవహారమంతా విష్ణుకు అప్పగించాలనుకుంటున్నామన్నారు. విష్ణు లాంటి వ్యక్తి అల్లుడుగా లభించటం తనకి చాలా సంతృప్తిగా, సంతోషంగా ఉందనీ, అందుకే ఆస్తిపాస్తుల బాధ్యత విష్ణుకిచ్చేస్తే, తనకి తేలిగ్గా ఉంటుందనీ చెప్పి నా సలహా కూడా అడిగారు.

విష్ణు సహచర్యం... నాకు నిజంగా అపురూప వరమే!

నాన్నగారితో, "మీ ఇష్టప్రకారమే చేయండి" అన్నాను.

నాన్నగారు తన స్వార్జితంతోనే నన్ను పెంచి, పెళ్ళి చేయాలనుకున్నారు. అలాగే చేశారు. ఆస్తిపాస్తుల ప్రమేయం లేకుండానే నేను విష్ణు జీవితంలోకి అడుగు పెట్టాను. ఈ ఇంటికీ విశ్వనాథంగారి అమ్మాయిగానే వచ్చాను. ఈ విషయం నాకూ సంతృప్తినీ, ఆనందాన్నీ కలిగించింది! ఇప్పుడు...బ్యాంకులో ఉన్న డబ్బు విష్ణు వ్యాపారానికి ఉపయోగపడితే.... అంతకంటే కావల్సిందేముందీ...ఆ తర్వాత నాన్నగారి సలహాతో ఏం చేయటమన్నది ఆలోచించవచ్చనుకున్నాను.

***

ఆ రోజు అత్తయ్య, కృష్ణప్రసాద్ మామయ్యగారిని ప్రతి నెలా జరిగే రెగ్యులర్ చెకప్‌కి హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళారు.

శాంతమ్మ పిండి వడియాలుపెట్టటానికని పెరటి వేపున రెండు నవారు మంచాలు వేసి పైన పలుచని దుప్పట్లు పరిచి రెడీ చేసింది.

పిండి చిక్కబడిపోకముందే పెట్టెయ్యాలని, చిన్నత్తయ్య, నీరజ, శాంతమ్మ పెడుతూంటే నేనూ చిన్న గిన్నె, స్పూను తీసుకున్నాను. ఆ పని నాకూ సరదానే. నాన్నమ్మ పెట్టేటప్పుడు నేనూ చేస్తుండేదాన్ని.

రజిత ఎదురుగా ఒక స్టూలు వేసుకూర్చుని కబుర్లు చెబుతోంది.

షరా మామూలే అన్నట్లుగా తను చిన్నప్పటి నుండీ ఎంత గారాబంగా పెరిగిందో సోదాహరణంగా చెబుతోంది! అలా పదే పదే వివరించకపోతే, మాలాగే తనూ పెరిగిందనే అజ్ఞానంలో మేముండిపోతామేమోనని తన భయం అనుకుంటా! అందుకే సమయం దొరికినప్పుడల్లా యథాశక్తి వర్ణిస్తూ

## తాకనైనా తాకకుండా

రాజమండ్రిలోనే ఉన్నప్పుడు
ప్రతీ రోజు గోదావరి
నను కౌగిలించుకుని ఒళ్ళంతా తడిమి
ముద్దులతో తడి పేసేది
ముప్పది వసంతాల
ఎడబాటు తరువాత
ఎలా ఉన్నావని
నేనివాళ పలకరించగానే,
ఎన్నేళ్ళయినా మారని చిరునామా
మారిన నన్ను చూసి
నువ్వేనా ఇది మూర్తీ అంటూ
అదే చల్లని నవ్వు నవ్వింది
ఎత్తిన తెరచాప పడవ
చూపు సాగేదాక ఆగమని,
విసిరిన బెస్తవాని వల
నిండా పండే దాకా చూడమని,
కదలాడే నడుముకు ఒడ్డాణం
నిలిచేదాకా నిలువమని
పడమటి సూర్యబింబం నుదుట
దిద్దుకునే దాకా కూర్చోమని
అద్దుకున్న నగరపు తళుకులు
మెరిసేదాకా మసలుకోమని
అలా అని, ఇలా అని, చివరకు
రాత్రి తెర నడ్డం పెట్టుకుని
విలాసంగా చేయి ఊపుతూ
వెళ్ళి రమ్మందా దేవకన్య
తాకితే సాగలేనని నన్ను
తాకనైనా తాకకుండా.

**– నారాయణమూర్తి తాతా**

సెల్: 92980 04001



టుంది! పిల్లలు గారాబంగా పెరగటానికి తల్లిదండ్రులు సంపన్నులే కానక్కరలేదనేది తనకు తెలియని విషయం! తండ్రి చనిపోవటం వలన నీరజ ఈ ఇంట్లోకి రాగలిగింది. నేనేమో...విష్ణును మధ్యపెట్టి అదృష్టమనే సుడిగాలికి కొట్టుకొచ్చి ఇక్కడ పడ్డాను! తను మాత్రమే సరియైన అర్హతతో ఈ ఇంటికి కోడలిగా వచ్చిందని రజిత నమ్మిక. చూపుల్లో, మాటల్లో ఈ అభిప్రాయాన్ని చాలా సార్లే వ్యక్త పరిచింది. తన మాటలకి నేను కన్నీళ్ళు కార్చకపోవటమనేది రజితను బాధించే అంశాల్లో అదొకటి!

నాకు రజిత మాటల్లో అహంకారం కంటే అమాయకత్వమే ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే చాలా సార్లు సమాధానం చెప్పటం కూడా అనవసరమనిపించి విని ఊరుకుంటాను!

పరీక్షల సమయంలో అయినా సరే తనను చదువుకోమని ఇంట్లో వాళ్ళు గట్టిగా చెప్పలేకపోయేవాళ్ళట! ఆ మాత్రంగా కష్టపడటం కూడా వాళ్ళకిష్టం ఉండేది కాదట మరి! టీచర్లకి చిన్న చిన్న గోల్డ్‌చైన్సు కానుకలుగా ఇచ్చి మార్కులు మాత్రం బాగానే సంపాదించేదాన్నని నవ్వుతూ చెప్పింది.

గారాబంగా పెరగటం అంటే...ఇదే కాబోలు!

అదీ, ఇదీ అందిస్తూ తిరుగుతున్న ముత్యాలు "బాగుంది... బాగుంది.." అంటూ నవ్వింది. "మీకు నేనే టీచరమ్మనైతే... నాకెన్ని గొలుసులొచ్చుండేయో..." అంటూ నిట్టూర్చింది.

రజితకు కోపం వస్తుందనుకుని నేను ఉలిక్కిపడి తన వేపు చూశాను గానీ అదేం లేదు....మామూలుగానే ఉంది నవ్వుతూ..

ఇంతలో నారాయణరావుగారు, రుక్మిణమ్మగారు, శంకరం అక్కడికి వచ్చారు.

ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నామని చెప్పగానే చిన్నత్తయ్య షాకయినట్లుగా చూసి

"అదేంటండీ...మీరు ఖాళీచేయటమెందుకూ..? అది మీకోసమని కట్టించిందేగా? హఠాత్తుగా ఇలా ఎందుకు చేస్తున్నారూ..?" అనడిగారు.

"బాబుగారి బలవంతం మీద ఇప్పటికే చాలా సంవత్సరాల నుండీ ఉంటున్నాం. నాలుగు వీధులవతల మా బంధువులదే...చిన్న పోర్షన్ ఖాళీగా ఉందని...తోడుగా ఉంటామని...వచ్చెయ్యమని వాళ్ళెప్పటినుండో అడుగుతున్నారు. శంకరానికి కూడా స్కూలు అక్కడికి కొంచెం దగ్గిరా అవుతుంది. ఈ రోజు మంచి రోజని సామన్లు...అవెన్ని ఉన్నాయిలెండి... ఆ నాలుగూ బండికెక్కించేశాను. పెద్దమ్మగారు లేకుండా వెళ్ళటం నాకూ బావుండలేదు...రేపో, ఎల్లుండో వచ్చి కలుస్తానని చెప్పండి..." అని అక్కడున్న అందరికీ వెళ్ళొస్తామని చెప్పారు.

సామాను కూడా పంపించేశామని చెప్పటం వలన ఇక అభ్యంతరం చెప్పేది కూడా లేదని తెలిసి కాబోలు చిన్నత్తయ్య నిర్విణ్ణురాలైనట్లుగా అలా చూస్తుండిపోయారు.

వాళ్ళతో పాటు రెండడుగులు వేసిన శంకరం మళ్ళీ వెనక్కి వచ్చాడు.

నాతో "అక్కయ్యగారూ...మొన్న నేను కంఠస్థం చేస్తున్న శ్లోకానికి అర్థం ఏమిటని అడిగితే నాకూ తెలియదని, తాతగారినడిగి చెబుతానని అన్నా కదండీ... తర్వాత తాతగారు చెప్పారు. ప్రియంగా, హితంగా, సత్యంగా మాట్లాడడం ఓ తపస్సు! ఆ తపస్సే మనిషి ఉన్నతికి కారణమవుతుంది! ఆ శ్లోకం భావం ఇదేనండీ...." అన్నాడు.

నేను ఆశ్చర్యంగా చూశాను.

(మిగతా వచ్చేవారం)

# మానవ ప్రయత్నం చేస్తే దేవుడెందుకు?

## సందేహాలు – సమాధానాలు

**విన్నకోట కోదండ రామయ్య, హైదరాబాద్**

**శివ నామ స్మరణ వల్ల కలిగే పుణ్యం?**

శివనామ స్మరణ సంసార సాగరాన్ని అవలీలగా దాటిస్తుంది. భక్తితో మనఃస్ఫూర్తిగా శివ నామ స్మరణ చేస్తే శివసాన్నిధ్యం లభిస్తుంది. బోళా శంకరుడు నామ స్మరణకే కరుణిస్తాడు. భక్తి ప్రపత్తులతో ఆయన నామస్మరణ చేయడంతో మోక్షం పొందుతారు.

**ఎ.నాగమల్లేశ్వరరావు,హిందూపురం**

**బ్రహ్మను చేరుకోవడం ఎలా?**

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మ మొక్కటే... అని అన్నమాచార్య చెప్పినది అందరినోళ్ళలోనూ ఉం డనే ఉంది. సాధారణంగా మోక్షం గురించి మాట్లాడతాం. కానీ ఈ రెండింటి అర్థం ఒకటే. బ్రహ్మను చేరుకోవడమంటే ఆత్మ పరమాత్మలో విలీనం కావడమే. లేదా బ్రహ్మన్‌లో విలీనం కావడమే. అంటే పునర్జన్మ లేని మోక్షం పొందడమేనన్నమాట. ఆత్మ జ్ఞానంతో తన ధర్మాలను నియమ నిష్టలతో ఆచరించిన వారికే మోక్షం లభిస్తుంది. అంటే వాడుక భాషలో, మాటలకు చేతలకు పొంతన ఉండాలన్నమాట. ఆత్మశుద్ధికి, కార్యాచరణకు పోలిక ఉండాలి. 'నీతులు, ధర్మపన్నాలు ఎదుటివారికి చెప్పేటందుకే' అనే జీవితానికి పరమార్థం లేదని తెలుసుకోవాలి. మోక్షం లేకపోతే పీడబోయే! మళ్ళీ మానవజన్మ ఎత్తుతాం కదా అనుకోవడం వట్టి భ్రమే. 84 లక్షల జీవరాసుల్లో ఏ జీవిగా పుడతారో ఆ బ్రహ్మకే ఎరుక. చేసుకున్నవారికి చేసుకున్నంత మహదేవా! అన్నారుగా. ఈ జన్మ ఫలాన్నిబట్టే మనకు వచ్చే మార్కుల శాతం కూడా ఆధారపడి ఉంటుంది. ఆ శాతాన్ని బట్టే ర్యాంకులు కూడా ఉంటాయని వాడుక భాషలో మనం అర్థం చేసుకోవాలన్నమాట. ఎంత పండితుడైనా ఎన్ని ధర్మసూక్ష్మాలు వల్లించినా, ఎంత భక్తి ప్రదర్శించినా, మోక్ష మార్గాలను బోధించినా, ఎన్ని మహా గ్రంథాలను రాసినా వాటిని ఆకళింపు చేసుకున్నా ఫలితం శూన్యం. ఆకళింపు చేసుకున్న దాన్ని స్వయంగా మనసా వాచా కర్మణా అనుష్ఠించినప్పుడే బ్రహ్మ ప్రాప్తి. అందుకే 'నీవే బ్రహ్మ, బ్రహ్మ నీలోనే ఉన్నాడని తెలుసుకో' అని మహాపురుషులు అనడం కూడా కద్దు. నిరంతరం దైవధ్యానంలో ఉంటే అది మనల్ని పరిశుద్ధుణ్ణి చేస్తుంది.

**జ్యోతి,మాచవరం,విజయవాడ**

**భక్తి అంటే ఏమిటి?**

దీనికి అర్థం తెలుసుకునేందుకు ఉద్గ్రంథాలను తిరగేయనవసరం లేదు. భక్తి అంటే విషయవాంఛల యందు విరాగం. సర్వాంతర్యామి ఈశ్వరునిపై అనురాగం. భగవంతుని సాక్షాత్కారమే జ్ఞానం. పుస్తకాలు బట్టీపడితే సార్థకత లభించదు. ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత. భారతీయ జీవన విధానం మతం మీద ఆధారపడి ఉంది. అందుకే భారతీయ నాగరికత ప్రత్యేకమైంది.

**కె.రామకృష్ణ,మియాపూర్**

**మానవ ప్రయత్నం చేస్తే ఇక దైవ శక్తి ఎందుకు?**

'గాలిలో దీపం పెట్టి దేవుడా నీదే భారం'అంటే వెర్రిబాగులవాడంటారు. దేవుడు వచ్చి మహిమలు చూపించి ఆ దీపాన్ని కాపాడడు. దానికి చిమ్నీ పెట్టాలి. మానవ ప్రయత్నం కూడా చిమ్నీ వంటిదే అని గ్రహించాలి. భూగోళంపై దేవుడు మనకు అన్నీ సమకూర్చాడు. మట్టిముద్దతో మీకు కావల్సిన ఆకారాలు చేసుకోవచ్చు. ఆకారాలను చేసుకోవడమే మానవ ప్రయత్నం. విశ్వాంతరాళంలో ఉన్న అపారమైన శక్తిని ఉపకరణాలుగా అందించింది దైవశక్తి. అన్నీ విస్తట్లో వడ్డించాక ఎలా తినాలో, ఎలా వంటబట్టించుకోవాలో తెలుసుకోవడమే మానవ ప్రయత్నం. ఈ ప్రయత్నంలోనే ఇంటర్నెట్,సెల్‌ఫోన్‌లను కూడా సాధించగలిగాం. మానవ ప్రయత్నానికి పదును పెట్టేందుకు ఆత్మ జ్ఞానాన్ని, గురువునూ, జననీ జనకులనూ కూడా దైవం మనకు అజరామరమైన ఉపకరణాలుగా అందించింది. విశ్వమంతటా-శూన్యంలో దైవశక్తి (ఈశ్) వ్యాపించి ఉందని అందులో జీవి ఒక భాగమేనని గ్రహించాలి. ప్రతిజీవిలో ఆత్మజ్ఞానం నిక్షిప్తమై ఉంటుంది. అందుకే 'నిన్ను నీవు తెలుసుకో' అని చెపుతారు.


మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

**సందేహాలు–సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033**



# కలవారి కోడలు

- గోగినేని మణి



శంకరం చూపులు ఒక సెకను సేపు రజిత మీదకు తిరగటంతో నాకు విషయం ఏమిటో కొంచెం అర్థమైంది. నిజానికి....నేను శంకరాన్ని ఏమడగలేదు. అయినా అలా చెప్పాడంటే...పరోక్షంగా రజితకు ఆ మాటల్ని చెప్పాలనే అయి ఉంటుంది!

వాళ్ళ తాతగారితో రజిత దురుసుగా మాట్లాడిన విధానాన్ని ఇలా ఖండిస్తున్నాడు కాబోలు! 'నేనెప్పుడడిగానూ?' అని తనను ప్రశ్నించకుండా అర్థం చేసుకుంటాననే నమ్మకం నాపై ఉందన్నమాట!

శంకరం చేతులు జోడించి మళ్ళీ వెళ్ళొస్తానని చెబుతుంటే, ఉండమని చెప్పి...మొన్నీ మధ్య విష్ణు నాకు ఇచ్చిన ఖరీదైన పెన్ సెట్ తీసుకువచ్చి ఇచ్చాను. ఆ బాక్సులో మూడు పెన్నులున్నాయి.

ఆ బాక్స్ తీసి చూసి చాలా ఆనందంగా ''థేంక్స్'' చెప్పాడు.

**13వ వారం**

''అక్కయ్యగారూ...ఒకటి మామూలుగా రాసుకోవటానికి, ఒకటి ఎగ్జామ్స్‌కీ...ఇంకొకటి జాగ్రత్తగా దాచి మేం ఏ ఊరు వెళ్ళినా అక్కడి నుండి ఈ పెన్నుతో మీకు ఉత్తరాలు రాస్తాను!'' చిరునవ్వుతో అన్నాడు.

''తప్పకుండా అలాగే చేయాలి!'' నేనూ సంతోషంగా అన్నాను.

శంకరం మాటలు వింటే...ఎవరికైనా ఆప్యాయంగా దగరకు తీసుకోవాలనిపిస్తుంది! అలాంటి ఆకర్షణ ఏదో శంకరంలో ఉంది!

శంకరం వెళ్ళిపోగానే, బొమ్మల్లా నిలబడిపోయి చూస్తున్న అందరిలో చలనం వచ్చింది. పని ముగించటానికి హడావుడి పడ్డారు.

తన మాటలవల్లే నారాయణరావుగారు ఖాళీ చేసి వెళ్ళిపోయారని రజితకీ అర్థమైనట్లుంది.

''ఈ ముసలాయనకి కొంచెం చాదస్తం ఉన్నట్లు ఉంది...'' అంటూ గట్టిగా నిట్టూర్చింది. ''ఎప్పుడో పడగొడతామని చెబితే.... ఈ వేళో, రేపో అన్నట్లుగా కంగారెందుకో..ఖాళీ చేసేశారు! అయినా ఇదీ మంచిదే...మనం చెప్పి ఖాళీ చేయించాల్సిన అవసరం లేకుండా వాళ్ళే వెళ్ళిపోయారు! ఏదయినా సరే, నేను మనసులో దాచుకోను..పైకే చెప్పేస్తాను..నాకు మనసులో ఏం ఉండదు...'' అంది.

''గిన్నెలో లేంది గరిటలోకి ఎలా వస్తుందమ్మా...?'' ముత్యాలు నీరజతో అంది. గిన్నెలో చాలా కొద్దిగా ఉన్న పిండిని శబ్దం చేస్తూ స్పూను లోకి తీయబోతున్నందుకే యాధాలాపంగా అలా అన్నదో.... లేక మనసులో లేనిది మాటల్లోకి మాత్రం ఎలా వస్తుందని పరోక్షంగా రజితను ప్రశ్నించిందో..?!

నేను విచిత్రంగా చూశాను.

రజిత ఏం పట్టించుకోలేదు కాబట్టి గాలి వాన రాలేదు!

***

నారాయణరావు గారు వాళ్ళు వెళ్ళిపోయినందుకు విష్ణు బాధపడ్డారు. నారాయణరావుగారి అబ్బాయికి ఇంకో సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కే ట్రాన్స్‌ఫర్ వస్తుందని అనుకుంటున్నారు. అప్పుడు ఏ ఊరికైతే అక్కడికే వాళ్ళు వెళ్ళిపోయే ఉద్దేశ్యంలో ఉన్నారు. ఈ లోపుగా ఇలా వెళ్ళాల్సి రావటం బాగా లేదని అనుకున్నారు.

ఆ మరునాడే అత్తయ్య నీరజను తోడు తీసుకొని నారాయణరావుగారు మారిన ఇంటికి రెండు బుట్టల నిండా పళ్ళు, వాళ్ళందరికీ కొత్త బట్టలు తీసుకుని వెళ్ళి వచ్చారు.

***

విష్ణు వైజాగ్ వెళ్ళాల్సిన పని ఉందని నన్నూ సరదాగా రమ్మన్నారు.

నాన్నగారూ, నాన్నమ్మా అక్కడ లేరు. పద్మ కూడా లేదు. విజయనగరంలో జాబ్‌లో చేరింది. అందుకనే రానని చెప్పేశాను. విష్ణుకి తీరిక దొరికాక నాన్నగారి దగ్గరకే వెళ్ళాలి. ఆరోజు ఎప్పుడు వస్తుందో..!

నాన్నగారు నన్ను అత్తవారింటి సంగతులు అడిగితే...దాచాల్సిన అవసరం లేకుండా ఆనందంగా చెప్పగలిగే పరిస్థితి ఉండాలి!

''నువ్విక్కడున్నావా...నీ కోసం ఇల్లంతా వెతికాను...'' అంటూ రజిత వచ్చింది.

సాయంకాలం చల్లగాలికి వెనక బాల్కనీలో కుర్చీ వేసుకుని పుస్తకం పట్టుకున్నాను. లోపలికి వెళ్ళి రజిత కూడా ఓ కుర్చీ తెచ్చుకుని కూర్చుంది.

''అబ్బ...ఇప్పుడు చూడు...ఇక్కడ కూర్చుంటే ఎంత బావుందో...! అవుట్ హౌస్‌లో వాళ్ళుంటే చాలా చిరాగ్గా ఉండేది!'' అంది.


నేనింతకుముందే మనుషులు అలికిడి లేక కళా విహీనంగా ఉందని అటు చూస్తూ అనుకున్నాను. ఒకే విషయం ఒక్కొక్కరికి ఒక్కోరకంగా అనిపిస్తుంది!

దృష్టి భేదం అంటే ఇదే కాబోలు!

పుస్తకం పక్కన పెట్టేశాను. రజిత ఏదో చెప్పాలనుకుంటోందని తెలుస్తోంది. ఉపోద్ఘాతం లేకుండా మొదలు పెట్టేసింది. ''శాంతమ్మ కొడుకు రంగా... చదువుతున్నాడంటే...ఏదో అనుకున్నా...మెడిసిన్ అట కదా! ఆస్తిపాస్తులు లేకపోయినా, వంటావిడ కొడుకే అయినా... డాక్టరు కదాని నేనో సంబంధం చూశాను. మా పిన్ని అంటే... దూరపు బంధుత్వమే లే...ఒకప్పుడు బాగా ఉన్నవాళ్ళే...ఈ మధ్య వ్యాపారంలో కొంచెం దెబ్బతిన్నారు...అందుకే వాళ్ళమ్మాయిని ఇవ్వటానికి ఒప్పుకున్నారు...అదేలే నేనే నచ్చ చెప్పి ఒప్పించాను. వంట మనిషి కొడుకంటే...వాళ్ళకి కొంచెం నామర్దాగా ఉంటుందిగా, నేను చెప్పేసరికి సరే అన్నారు...''

''శాంతమ్మకి చెప్పావా?''

''చెప్పాను. అసలు తన కొడుకుని చదివిస్తున్నది



మనమేగా...లేకపోతే ఎక్కడ ఉండేవాడో...సంబంధం చెప్పగానే ఎగిరి గంతేసి ఒప్పుకోవాల్సింది పోయి... పెద్దవాళ్ళతో మనకెందుకమ్మా, వాడికి నచ్చిన అమ్మాయిని చేసుకుంటాడని చెబుతోంది...''

''మంచి మాటేగా..!''

ఏం మంచి గడ మంచి! నచ్చిన అమ్మాయంటే ప్రేమించి చేసుకోవటమేగా...! తాడూ బొంగరం లేని వాళ్ళెవరినో చేసుకొని తీసుకువస్తే...శాంతమ్మకి అప్పుడు తెలిసి వస్తుంది! ఈ రోజుల్లో చాలా మంది పిల్లలకు నాలుగు అక్షరం ముక్కలు చెప్పించేసి...ప్రేమించి పెళ్ళి చేసుకోండని వదిలేస్తున్నారు! ఇంకా కొందరైతే....పెళ్ళి ఖర్చులు కూడా దండుగని సంతకాల పెళ్ళి చేసి చేతులు దులిపేసుకుంటున్నారు! మాట వరసకి చెబుతున్నా...నిన్ననుకునేవ్...''

''అనుకోను...ఇష్టపడి చేసుకోవటమే ముఖ్యం గానీ పెళ్ళి ఏరకంగా జరిగినా ఒకటేనని మేం నిర్ణయించుకొన్నాం. పెద్దవాళ్ళ ప్రమేయం లేదు!''

''అంటే...బావకి ఇష్టం లేకపోయినా ఒప్పించి మా పెళ్ళి చేసేరనేగా అంటున్నావ్?'' కొంచెం రుసరుసలాడింది.

''అలా నేనెందుకంటానూ...! కృష్ణప్రసాద్‌కి ఇష్టం లేదన్న సంగతి ఇప్పుడు నువ్వు చెబితేనే వింటున్నాను...నాకు తెలియనే తెలియదు!''

''పెద్దవాళ్ళ మాట విన్నాడు కాబట్టే...పెళ్ళి అంగరంగ వైభవంగా జరిగింది! ఇం...త బంగారంతో వచ్చాను! ఏ డాక్టరునో చేసుకుంటే ఏముందీ..మెడలో ఓ స్టెతస్కోప్‌తో దిగిపోయేది!'' అంది పెదవి విరుస్తూ.

స్టెతస్కోపు...అని ఎంత తేలిగ్గా అనేసింది! అది చేతిలోకి రావాలంటే...తెలివితేటలు, కృషి, పట్టుదల ఎంత ఉండాలి! పెద్దవాళ్ళు కొనిపెట్టిన బంగారానికే గానీ...డాక్టరు పట్టాకేం విలువే లేదన్నమాట....తన దృష్టిలో!

''అది సరే గానీ...నేను చెప్పిన సంబంధం గురించి శాంతమ్మతో నువు మాట్లాడు..'' అంది.

''నేను...ఎందుకూ...మాట్లాడటం...?'' ఆశ్చర్యంగా అడిగాను.

''నేనేదైనా సూటిగా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడేస్తాను. కొందరికది నచ్చదుగా...నువ్వయితే సుతిమెత్తగా మాట్లాడగలవు. ఈ సంబంధం వదులుకుంటే మళ్ళీ ఇలాంటిది దొరకదని శాంతమ్మకు నచ్చచెప్పు. పెళ్ళి ఖర్చులే కాదు, ఆ తర్వాత కూడా రంగా సంగతులన్నీ వాళ్ళే చూసుకుంటారు. శాంతమ్మకి ఏ బాధ్యతా ఉండదు. హాయిగా ఏ ఓల్డేజ్ హోమ్‌లోనో ఉండిపోవచ్చు...''

నేను అదిరిపడి ''ఓల్డేజ్ హోమ్‌లో ఎందుకుంటుందీ... కొడుకు దగ్గిర ఉండకుండా?'' అడిగాను.

''ఈ రోజుల్లో పెద్దవాళ్ళు పిల్లల దగ్గిర ఉంటున్నారా..? అలాంటి హోమ్‌లో ఉండటమే పెద్దలకీ, పిల్లలకీ సుఖంగా ఉంటోంది! మొన్నామధ్య శాంతమ్మ అంది...ఉద్యోగం వచ్చాకయినా కొడుకు దగ్గిర ఉండదట...తనకి కాలూ చెయ్యి ఆడినంత కాలం ఇలా పనిచేస్తూ పెద్దత్త దగ్గిరే ఉంటానంటోంది!''

''అత్తయ్యంటే శాంతమ్మకు అంత అభిమానం! కృతజ్ఞత చూపించటమనేది కూడా మంచి మనసున్న వాళ్ళకే సాధ్యపడుతుంది!''

''పనివాళ్ళతో మనకి అభిమానాలేమిటి...? ఇలాంటి మాటలంటే నాకు గొప్ప చిరాకు! మనం డబ్బు పడేస్తాం...వాళ్ళు పనిచేస్తారు...అంతవరకే! మా ఇంట్లోనూ పదిమంది పనివాళ్ళున్నారు. వాళ్ళని చూస్తుంటాగా...ఎంత బాగా చూసినా సరే ఎవరైనా పదిరూపాయలెక్కువ ఇస్తామంటే మనల్ని వదిలేస్తారు...అలా ఉంటాయి అభిమానాలు...నాకు తెలియదా..!''

''అందరూ ఒకలా ఉండరు. రాముడి లాంటి రాజు ఉన్నప్పుడే హనుమంతుడిలాంటి బంటూ ఉంటాడని సామెత...''

''నేనొకటి చెబుతూంటే, నువ్వింకేదో అంటావు! పిల్లాడి తల్లి వంటమనిషని ఎవరికీ తెలియదు. ఏ ఓల్డేజ్ హోమ్‌లోనో ఉంటుందిలే అన్నాకనే మా పిన్నీ వాళ్ళూ ఈ పెళ్ళికి ఒప్పుకున్నారు. ఆవిడ ఇక్కడే వంటచేసుకుంటానంటే వాళ్ళకి నామోషీగా ఉండదా? తెలివితక్కువగా ఈ సంబంధం పోగొట్టుకోవద్దని శాంతమ్మకు నచ్చచెప్పు...''

''చెప్పను. శాంతమ్మకు ఆత్మాభిమానం ఎక్కువే ఇలాంటి సంబంధానికి ఒప్పుకోదు. తల్లి గురించి తెలియకూడదనే షరతు ఉంటే...ఎంత గొప్ప సంబంధమైనా సరే రంగాయే కాదు, ఏ కొడుకూ అంగీకరించడు! ఒకవేళ ఎవరైనా అంగీకరిస్తే...అలాంటి వాడిని 'ఛీ' కొట్టాల్సిందే!''

నా మాటలు రజితకు ఎంత కోపాన్ని తెప్పించాయో ఎర్రబడిన తన మొహాన్ని చూస్తుంటే తెలుస్తోంది! ఎందుకో గానీ ఆవేశాన్ని వెళ్ళగక్కకుండా కొంచెం తమాయించుకోవటానికి ప్రయత్నిస్తున్నట్లుగా కనిపించింది.

ఇంతలో చిన్నత్తయ్య మాటలు వినిపించి ఇద్దరం వెనక్కి తిరిగి చూశాం.

''లాయరు రామబ్రహ్మంగారు, భవానీ గారు వచ్చారు. మీ అమ్మగారి నగలట...మీ నాన్నగారు వాళ్ళతో పంపించారు..''

ముందు చెప్పకుండా...ఇంత హఠాత్తుగా ఎందుకు పంపించినట్లు...?! ఆశ్చర్యంగా ఉంది. లేచి నిలబడ్డాను.

రజిత వ్యంగ్యంగా నవ్వింది. ''మీ అమ్మగారికి... బడిపంతులు భార్యగారికి ఎన్ని నగలున్నాయని ప్రత్యేకంగా పంపించారో..! ఆ వజ్రవైఢూర్యాల నగల్ని...పద...చూద్దాం...'' అంది.

మాటల్లోకి వెళ్ళగ్రక్కకుండా అప్పటి వరకూ బిగపట్టి ఆపుకున్న కోపాన్ని నన్ను ఎగతాళి చేయటానికి ఇలా ఉపయోగించుకుంది.

నేనేం మాట్లాడలేదు గానీ చిన్నత్తయ్య మాత్రం నిరసనగా చూస్తూ, ''అవును...నువ్వు చూడాల్సిందే...రా...'' అన్నారు.

హాలు పక్కనుండే ఆఫీసు రూములో అంకుల్ వాళ్ళు, అత్తయ్య కూర్చుని ఉన్నారు.

భవాని ఆంటీ చిరునవ్వుతో లేచి వచ్చి నన్ను ఆప్యాయంగా పట్టుకుని తన పక్కనే కూర్చోబెట్టుకుంటూ ''మీ కోడలు సంగీతం క్లాసులో నా శిష్యురాలు.. ఇంగ్లీషు క్లాసులో నాకు గురువుగారు..'' అన్నారు.

అత్తయ్య చిరునవ్వుతో చూశారు.

ఆంటీ నాకు మెల్లగా వివరం చెప్పారు.

విష్ణు వైజాగ్ వస్తున్నారని తెలిసి నాన్నగారూ వచ్చారు. తాతగారి ద్వారా వచ్చిన ఆస్తిపాస్తుల వివరాలు చెప్పి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ అప్పగించారు.

అంకుల్, ఆంటీ వాళ్ళ ఫ్రెండ్ సిఐగారు ఈ ఊరికే పెళ్ళికి బంధువులింటికి వస్తున్నారట. సిఐగారు కూడా ఉండటంతో సెక్యూరిటీ ఉంటుందని నాన్నగారు లాకర్‌లోని నగల్ని కూడా వాళ్ళతో పంపించారట.

ఒక సూట్‌కేస్ తెరిచి అంకుల్ తన షర్టు జేబులో ఉన్న కాగితం తీసి లిస్టు చదువుతూంటే ఆంటీ అన్నీ తీసి చూపించారు. మొదటిసారిగా నేనూ అప్పుడే చూశాను.

వడ్డాణం, వంకీలు, రకరకాల హారాలు, నెక్లెసులు, గాజులు ఏమిటేమిటో ఉన్నాయి. తనను ఎగ

## నిర్మాతలకు ప్రియమణి బంపర్ ఆఫర్...



గత కొన్ని సంవత్సరాలుగా తన కెరీర్‌లో ఫ్లాప్‌లు తప్ప హిట్లు లేని ప్రియమణి తన నిర్మాతలకు ఇటీవల పండుగ సందర్భంగా బంపర్ ఆఫర్ ప్రకటించింది. డ్రస్‌ల విషయంలో ప్రియమణికి పాపం ఎప్పుడూ పెద్దగా పట్టింపులు లేవు. ఎంత చిన్న డ్రస్‌లు అయినా సరిపెట్టేసుకుంటుంది. రెమ్యునరేషన్ విషయానికి వస్తే, చింత చచ్చినా పులుపు చావలేదు అన్న చందంగా ఒక్క పైసా కూడా తగ్గను కాక తగ్గను అంటోంది. మరి నిర్మాతలకు ఆమె ఇచ్చిన బంపర్ ఆఫర్ ఏమిటా?అని ఆశ్చర్యపోతున్నారా?

ప్రియమణి ఏ సినిమా చేసినా నిర్మాతలు ముందుగా ఆమె తల్లి విషయంలో జాగ్రత్త పడాల్సి వచ్చేది. ఆమె రెమ్యునరేషన్ వగైరాలన్నీ ప్రియమణి తల్లే చూసుకుంటుందట! ప్రియమణిని భరించడం కన్నా ఆమె తల్లిని భరించడం కష్టం అని వెనక్కి తగ్గిన నిర్మాతలూ ఉన్నారు. అలాంటి వారికి ఇది నిజంగా శుభవార్తే! ప్రియమణి ఇక నుంచి తనతో పాటు తన తల్లిని షూటింగ్‌లకు తీసుకురానని నిర్మాతలకు చెబుతోంది. తన విషయంలో తల్లి జోక్యం ఉండదని కూడా అంటోంది. ఇది నిజంగా నిర్మాతలకు తీపి కబురే...అంటున్నారు పలువురు.

తాళిగా అన్న మాట నిజంగానే నిజమైనట్లుగా...ధగధగలాడుతున్న వజ్రాల నగల్ని చూసేసరికి రజిత మతిపోయినట్లుగానే ఉంది! కళ్ళింత చేసుకొని విభ్రాంతిగా చూసింది.

లిస్టు అంతా చదివాక అందినట్లుగా నాతో సంతకం చేయించుకున్నారు.

ఆ నగల్ని చూస్తుంటే అప్రయత్నంగా నా కళ్ళు చెమ్మగిల్లాయి. మనసు ఆర్ద్రంగా 'అమ్మా..' అని పలవరించింది!

నగలపైన అయినా, వేరేవాటి పైనా అయినా, ఇష్టం ఉండొచ్చుగానీ వ్యామోహంగా మారకూడదు! నగలే అమ్మ జీవితంలో లేనిపోని సమస్యల్ని సృష్టించాయి. మనసు మార్చుకున్న సమయంలో కన్న తండ్రి అహంకారానికి అమ్మ జీవితం బలి అయిపోయింది!

భారమైన నిట్టూర్పు వచ్చింది.

విష్ణుకి ఇవ్వటం కంటే అత్తయ్యకు తెలియజేసి అందివ్వటమే పద్ధతని నాన్నగారు అనటంతో ఇలా వచ్చామని ఆంటీ అన్నారు.

కాఫీ, ఫలహారాలయ్యాక వెళ్ళేటప్పుడు కారు ఎక్కుతూ భవానీ ఆంటీ నాతో "ఎందుకోగానీ కొందర్ని చూడగానే గౌరవభావం కలుగుతుంది! మీ అత్తగార్ని చూస్తే నాకు సరిగ్గా అలాగే అనిపించింది! అంతా సంస్కారవంతులుగా, మంచివాళ్ళుగా అనిపించారు. నువ్వు అదృష్టవంతురాలివి!" అనటంతో నాకూ ఆనందంగా అనిపించింది.

***

షాక్ తగిలినట్లుగా మాటా పలుకూ లేకుండా బిగిసుకు పోయినట్లుగా ఉన్న రజిత వాళ్ళు వెళ్ళగానే అత్తయ్య మీద విరుచుకు పడింది.

"ఈ ఇంట్లో వాళ్ళకి అన్నీ తెలుసు..పైకి ఏమీ తెలియనట్లుగా నాటకాలాడుతున్నారన్నమాట! ఇప్పటికి అసలు సంగతి బయటపడింది! బావ ప్రేమించడం....అన్నీ అబద్ధాలే! డబ్బు కోసం ఈ సంబంధం కుదుర్చుకున్నారని తెలిసే అక్క తన ప్రాణం తీసుకుంది...ఆ ఉసురు ఊరికేపోదు.."

"రజితా..ఏం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తోందా..?" అత్తయ్య స్వరం గర్జించినట్లే ఉంది.

"బాగానే తెలుస్తోంది! ఏమీ లేకపోయినా గానీ... సుజన మీద అందరూ ఈగ అయినా వాలనివ్వరేంటీ అనుకున్నాను! ఇప్పుడు తెలిసింది! అందుకే...మా అక్క చావుకి కారణం అని తెలిసినా ఆవిడకే ఖరీదైన నగలన్నీ ఇచ్చి....సొంత మేనకోడలికి మాత్రం మొక్కుబడిగా పనికిరానివి పడేశావ్...."

"రజితా...కొంచెం నోరు సంబాళించుకో... నీకు తెలియని విషయాల గురించి మాట్లాడకు.."

"ఇన్నాళ్ళు తెలియకుండానే దాచిపెట్టారు. తెలిసాక...నాకింత అన్యాయం జరిగినా నేను మాట్లాడకుండా ఉండాలా..?"

"నీకు...నీకేం అన్యాయం జరిగింది..?" అత్తయ్య ఆశ్చర్యంగా అడిగారు.

"నాకు మాయ మాటలు చెప్పి ఒప్పించి పెళ్ళి చేసి ఇక్కడ పడేశారు..చూస్తే ఇక్కడేం లేదు..."

"నిన్ను ఒప్పించారా...? చిన్న పిల్లవి..నీకీ సంగతులన్నీ తెలియటం ఎందుకని అని ఊరుకుంటే నీ ధోరణి మరీ మితిమీరిపోతోంది! మీ నాన్న... పరంధామయ్య నా చేతులు పట్టుకుని... 'వ్యాపారంలో బాగా దెబ్బతిని ఉన్నాను.. పిల్లాడికి ఇవ్వటానికే ఏమీ లేదు...' అని ప్రాధేయపడితే నేనే పెళ్ళి ఖర్చులు...నగలు...అన్నీ భరించి మేనకోడలివని చేసుకుంటే... నీకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్నావ్...!"

రజితకు కాసేపటిలోనే ఇంకొక షాక్ తగిలినట్లు అయింది!

ఈ సంగతులన్నీ నా ముందే అత్తయ్య ప్రస్తావించటంతో రజితకు మరీ అవమానంగా ఉండి ఉంటుంది. అందుకే అగ్గి మీద గుగ్గిలంలా భగ్గుమన్నట్లుగా చూస్తూ "నాన్నను రానీయి... ఇదేమిటో తేల్చుకుంటాను...అందరివీ నాటకాలే.." అంటూ విసురుగా వెళ్ళిపోయింది.

ఆ రాత్రి విష్ణు బాగా పొద్దుపోయాక వచ్చారు.

తాతగారి ఆస్తిపాస్తుల వ్యవహారమంతా విష్ణుకీ చాలా విడ్డూరంగా ఉంది.

తనకీ విషయాలన్నీ ముందుగా చెప్పకపోవటంలో ఏదైనా కారణం ఉందా అనడిగారు. తాతగారితో నాన్నగారికి వచ్చిన భేదాభిప్రాయాలు, అమ్మ మరణం...క్లుప్తంగా చెప్పి, తన సంపాదనతోనే నన్ను పెంచి పెద్ద జేయాలనే నాన్నగారి అభిప్రాయం... తాతగారి ఆస్తిపాస్తులనే అర్హత లేకుండానే అత్తవారింట్లో అందరి ఆదరాభిమానాలను పొందాలనే నా కోరిక గురించీ చెప్పాను.

"ఇక వేరే చోట లోను కోసం ప్రయత్నించాల్సిన పని లేదుగా" అనగానే విష్ణు తల అడ్డంగా ఊపారు.." మీ నాన్నగారే ఆ డబ్బును ఉపయోగించుకోవాలనుకోలేదు. అప్పుగానైనా సరే... నాకూ ఇష్టం లేదు. వేరే విధంగా నా ప్రయత్నం నాకు ఉంది..." అన్నారు. నేనేదో చెప్పబోతుంటే ఆ టాపిక్ వద్దన్నట్లుగా చేయి చూపించేసరికి...నేనూ మాట్లాడలేదు. నిట్టూర్చి ఊరుకొన్నాను.

నన్ను ఒక క్షణం తదేకంగా పరికించినట్లుగా చూసి "నువ్వు అందమైన, వ్యక్తిత్వం కల అమ్మాయివనే అనుకున్నాను...ఒక అద్భుతంలా కనిపిస్తున్నావు..." అన్నారు.

చిరునవ్వుతో "చిన్న సవరణ...నేను ఒక అద్భుతమైన వ్యక్తి కూతుర్ని మాత్రమే...!" అన్నాను.

నిజం అన్నట్లుగా తల ఊపి, "మామగారి ద్వారా సంక్రమించిన అంత ఆస్తీ ఉండీ, మీ నాన్నగారు అలా సాధారణ జీవితాన్ని గడపటం...నిజంగా గొప్ప సంగతే...!" అన్నారు.

నాన్నగారి వ్యక్తిత్వం ప్రభావం నా మీదా ఉంది. పుస్తక పఠనం, నిరాడంబరత, సేవాభిలాష... ఇవి నాన్నగారి దగ్గర్నుండీ కొంచెంగా నాకూ అలవడినాయనుకుంటాను.

ప్రస్తుతానికి అన్నీ లాకర్‌లో ఉంచి, ఏం చేయాలనేది నాన్నగారితోనూ చర్చించి ఒక నిర్ణయానికి రావచ్చని ఇద్దరం అనుకున్నాం.

మేం ఆలోచించవలసిన అవసరం లేకుండా... పయనించవలసిన మార్గం ముందే నిర్దేశించబడి ఉందనే సంగతి కొన్నాళ్ళకే తెలిసింది!

***

ఆ మరునాడే కోదండం గారు వచ్చారు.

అందరూ కూర్చున్నప్పుడు రజితను కొంచెం గట్టిగానే దండించారు. రజితను పెంచుతున్న పరంధామయ్యగారికి ఆ తర్వాత కొడుకు పుట్టాడు. అందుకని వ్యాపారంలో దెబ్బతిన్నామనే సాకుతో రజితకు ఆస్తిలో చిల్లిగవ్వ ఇవ్వకపోయినా కోదండంగారు కించిత్తు కూడా బాధపడలేదట. కానీ ఇప్పుడు... పిల్లను గారాబంగా పెంచారే గానీ కొంచెమైనా క్రమశిక్షణ అలవర్చకుండా, పెద్దలతో ఎలా మాట్లాడాలనే మాట తీరును, వినయాన్ని నేర్పించనందుకు చాలా బాధగా ఉందన్నారు... ఇప్పుడైనా గట్టిగా మందలిస్తూ రజితను దారిలో పెట్టాల్సిన బాధ్యత అత్తయ్యదేనంటూ, నన్ను చూసైనా ప్రవర్తన సరిదిద్దుకోమని రజితకు సలహా ఇచ్చారు.

ఆశ్చర్యంగా రజిత కోపం తెచ్చుకోకుండా, ప్రశంసావాక్యాల్ని వింటున్నట్లుగా ముసి ముసిగా నవ్వుకుంటూ, ఎటో చూస్తూ కూర్చుంది.

కోదండంగారు రజితను నిజంగానే కోప్పడుతున్నారో... లౌక్యాన్ని చూపిస్తున్నారో అర్థం కాలేదు. చివరగా ఆయన "మేనకోడలివి... నీకు అన్యాయం జరిగితే మీ అత్తయ్య ఊరుకుంటుందా? అన్నీ మీ అత్తగారికే వదిలేసి నువ్వు నిశ్చింతంగా ఉండు. అనవసర విషయాలు నీకెందుకూ?" అని రజితకు చెప్పారు.

అత్తయ్య ఏం మాట్లాడకుండా నిశ్చలంగా

## ధర్మ ప్రభువులు



లక్షా డెబ్బై ఆరు వేల రూకల
2 జి కుంభకోణం
డెబ్బయి ఐదులక్షల కోట్ల రూపాయల
స్విస్ బ్యాంక్ భారతీయుల ధనం
మన నాయకుల హృదయమెంత
నిర్మలమో?
కష్టోష్ణ రుధిర ధారలు గ్రోలి
లిప్‌స్టిక్ పూసుకొని
ఒయ్యారాలు ఒలక బోస్తున్న
నాయక 'రాజాల' వైనం
ధర్మంగా (అ) ధర్మాన్ని
నిర్వర్తిస్తున్న మహానుభావుల
నిర్వాకం, నిలువెత్తు దేశ
భక్తికి నిదర్శనం, దర్పణం
రాజ్యం వీ (చో)ర భోజ్యం
తలపిస్తున్న మహా 'ఘనులు'
జయ జయహో మన భారతం
అని మన జనం
లూటో లూటో అని మన
(అ)ధర్మ ప్రభువులు

–డా. చిట్యాల రవీందర్
సెల్: 09166017992

ఉన్నారు. చిన్నత్తయ్య మాత్రం మెల్లగా "ఇప్పుడు అన్యాయం ఏం జరిగిందీ...పండు పాలల్లో పడ్డట్టుగా ఉంది గానీ.." గొణుక్కున్నారు.

ముందు రోజు రజితా అన్యాయం జరిగిందన్నట్లుగా మాట్లాడింది. ఇప్పుడు కోదండంగారి అభిప్రాయం అలాగే ఉంది. అన్యాయమేమిటో మరి!

ఈ విషయం కూడా తర్వాతనే నాకు అర్థమైంది!

***

ప్రోగ్రాం ప్రకారం విష్ణు సింగపూర్ వెళ్ళారు. అక్కడ నుండి అవసరమైతే చికాగో కూడా వెళ్ళాల్సి ఉంటుంది...ఎన్ని రోజులుండాల్సి వస్తుందనేది తెలియదు.

విష్ణు వెళ్ళిన మర్నాడే కృష్ణప్రసాద్, కోదండంగారు బెంగుళూరు వెళ్ళారు. కోదండంగారికి తెలిసిన వాళ్ళెవరో అక్కడ హాస్పిటల్ బ్రహ్మాండంగా కట్టారట. కోదండంగారు పని మీద వెళ్తూ కృష్ణప్రసాద్ ఆ హాస్పిటల్ చూడడం ప్రయోజనకరంగా ఉంటుందని అతన్నీ ప్రయాణానికి ఒప్పించారు.

శంకరం వచ్చాడు. వాళ్ళ స్కూలు యానివర్శిటీ ఫంక్షన్ ప్రోగ్రామ్స్‌లో తను స్వామి వివేకానంద ఏకపాత్రాభినయం చేస్తున్నానని మమ్మల్ని రమ్మని పిలిచాడు. నీరజ ఎగ్జామ్స్ ఏవో ఉన్నాయంది. రజిత తనకీ ఏదో పని ఉందని చెప్పింది. శంకరం వెనక నిలబడి 'బాబోయ్ బోర్' అన్నట్లుగా యాక్షన్ చేసింది.

ఈ మధ్య రజిత ప్రవర్తనలో మాట తీరులో చాలా తేడా కనిపిస్తోంది. అందర్నీ చిన్న చూపుతో విమర్శించటం, చిన్న విషయాలకే కోపం తెచ్చుకోవటం...అవేమీ లేవు. ఎందువలన వచ్చినా గానీ ఆ మార్పు అందరికీ ఆనందంగానే ఉంది!

నేను తప్పకుండా వస్తానని చెప్పాను. నా దగ్గరున్న వివేకానంద ఉపన్యాసాలూ, జీవిత చరిత్ర పుస్తకాలు శంకరం ఒకసారి చూశాడు. వివేకానందుని పట్ల నాకున్న ఆరాధన తెలిసే పిలిచాడని అనుకున్నాను.

ప్రోగ్రామ్ బాగా జరిగింది. వివేకానందలా శంకరం వేషధారణ, ఉపన్యాసమిచ్చిన విధానం అన్నీ చాలా బాగున్నాయి. ఇంటికి వచ్చేసరికి రాత్రి పదిగంటలవుతోంది. కారు దిగి డ్రైవరును వెళ్ళిపొమ్మని చెప్పాను.

హాలులోకి అడుగు పెట్టబోతూ "ఆగు... ఆగక్కడ..." ఆ గర్జన విని ఉలిక్కిపడ్డాను.

ఎవరలా అరిచింది...ఆలోచిస్తూ...అటూ ఇటూ చూస్తూనే రెండడుగులు వేసేసరికి మళ్ళీ అలాగే "ఆగు..." అనే అరుపు లాంటి కేకకి కొయ్యబారినట్లుగా నిలబడిపోయాను. చేతిలో నుండి జారి పడిన పర్సును తీసుకున్నాను. ఇంట్లో ఏదో అసహజ వాతావరణం....అర్థం కాలేదు!

హాలులో చివరగా అటు వేపుకి ముఖం పెట్టి ఎవరో కూర్చుని ఉన్నారు. మెడ వరకు జుట్టు.... కాషాయరంగు పంచె మాత్రమే కట్టుకున్నారు. ఎవరో ఇద్దరు ఇరుపక్కలా ఉండి నెమలి ఈకల విసనకర్రతో మెల్లగా విసురుతున్నారు. అత్తయ్య, చిన్నత్తయ్య అక్కడే నిలబడి ఉన్నారు. రజిత, నీరజ బిక్క మొహాలతో కూర్చుని ఉన్నారు.

ఇంతలో మళ్ళీ ఖంగుమంటూ అదే స్వరం!

(మిగతా వచ్చేవారం)

# దేవుడంటే భయం ఉండాలా?

## సందేహాలు సమాధానాలు

**ఎర్రాప్రగడ విజయరావు, తణుకు**

***జ్ఞానయోగం గురించి తెలియజేయండి?***

మానవజన్మ పొందినవారంతా జ్ఞానయోగం, కర్మయోగం ఈ రెండింటిలో ఏదో ఒకటి అనుష్ఠించాలి. కర్మయోగం అనుష్టించకపోతే జీవయాత్ర సాగదు. అది అనివార్యం. నేటి కాలానుగుణంగా చెప్పుకుంటే సకల సిద్ధులు పొందడం కంటే జ్ఞానార్జనం గొప్పది. అందువల్ల మానవుడు తప్పక జ్ఞానార్జనం చేయాలి. దానివల్ల ఏ కొరత లేని సౌఖ్యాలు పొందుతాడు. కానీ జ్ఞానయోగం అంటే ఆంగ్లంలో ట్రూ నాలెడ్జ్ అంటారు. హైందవ మత సిద్ధాంతం ప్రకారం జ్ఞానయోగమంటే సత్యాన్వేషణ అని సూక్ష్మంగా అర్థం చేసుకోవచ్చును. దీనిని అద్వైత , వేదాంత (వేద విజ్ఞానం) అంటారు. వశిష్ఠుడు, ఆది శంకరాచార్యుడు, రమణ మహర్షి, నిసర్గదత్త మహరాజ్‌లు జ్ఞానయోగానికి గురువులుగా చెప్పబడ్డారు. జ్ఞానయోగం 'మనం ఎవరు? మనం ఎక్కడ నుండి వచ్చాం? మన మార్గం ఏమిటి? అనే యదార్థాలను తెలుసుకోవడం కోసమే. యోగులు జ్ఞానయోగంతో పాటు భక్తి యోగం, కర్మ యోగం, అష్టాంగయోగం, తంత్రయోగం వంటి వాటిని కూడా జోడిస్తారు. గాలివాటు ఆలోచనలపైన,లేదా పిడివాదాలపైన జ్ఞానయోగం ఎప్పటికీ ఆధారపడి ఉండదు. సత్యం ఎప్పటికీ చెక్కుచెదరదు. అందులో మార్పు ఉండదు. స్థిరత్వం అనే పునాదులపైనే సత్యం-యదార్థం ఆధారపడి ఉంటుంది. అది పరిస్థితులనుబట్టి మారదు. అంటే సత్యానికి శాశ్వత తత్వం ఉంటుంది. ఆ సత్యాన్ని తెలుసుకునే యోగమే జ్ఞానయోగం.

**గుదే సందీప్, విజయవాడ**

***దేవుడంటే భయం ఉండాలా ? భక్తి ఉండాలా?***

ఇలాంటి సందేహాలు యుక్తవయసులో ఉన్నవారికే వస్తాయి. ఐతే దేవుడంటే భయం ధర్మానుష్ఠానం చేయని వారికి, అవినీతిపరులకు ఉంటుంది. అంతరాత్మ హెచ్చరిస్తున్నప్పటికీ ధర్మం తప్పి సమాజ విహితంగా అన్యాయాలకు పాల్పడే వారికి దేవుడంటే భయం ఉంటుంది. అటువంటివారు పాపపరిహారంగా దైవానికి ఒక వాటా కానుకల రూపంలో చెల్లిస్తూ ఉంటారు. ఇది పాప పరిహారం ఎప్పటికీ కాబోదు. తెలిసిచేసిన తప్పు ఎప్పటికీ వెంటాడుతుంది. అందుకు ఎవరైనా దేవుని న్యాయస్థానంలో శిక్ష అనుభవించకతప్పదు. అంతరాత్మనెరిగిన దైవభక్తి మనిషిని సంపూర్ణ శక్తిమంతునిగా రూపుదిద్దుతుంది. అది వారికో తేజస్సును, వాక్శుద్ధిని సంప్రాప్తింపజేస్తుంది. దైవశక్తి మనల్ని సమాజంలో ఉన్నతులుగా, సేవాతత్పరులుగా తీర్చిదిద్దుతుంది.

**దేవకి, పార్వతీపురం**

***నమ్మకం - విశ్వాసం ఈ రెండింటికీ ఉన్న తేడా ఏమిటి?***

నమ్మకం ఒకరు కలిగించేది. అవసరార్థం దీనిని సృష్టించ వచ్చు. సృష్టించబడవచ్చు. ఇది ఎప్పుడు పడితే అప్పుడే ఎక్కడపడితే అక్కడ దొరుకుతుంది. నమ్మకం ఉన్న చోట మోసం ఉందంటే దానిని తోసిపుచ్చలేం. నేటి వ్యాపార ప్రపంచంలో ఉన్నది ఇది మాత్రమే. విశ్వాసం ఆత్మకు, మనస్సుకు సంబంధించినది. విశ్వాసం దానంతట అదే మనిషిలో ఉండేది. దానంతట అదే ఏర్పడేది. దీనికి శాశ్వత తత్వం ఉంది. ఇది సరిగ్గా చెప్పాలంటే నరనరాన జీర్ణించుకుని ఉంటుంది. మన అవసరాలకోసం ఒక్కోసారి ఆత్మవంచన చేసుకుని కొన్నింటిని నమ్ముతాం. విశ్వాసం ఆ జోలికి రాదు. భగవంతునిపై ఉండేది విశ్వాసం. దీనిని ఒకరు కలిగించేదికాదు. మనిషి తనంతట తానుగా ఎప్పటికైనా దేవుని చెంతకు వస్తాడు. దైవం ఎప్పుడూ తనవద్దకు రమ్మని జీవిని ఆహ్వానించదు. విశ్వాసం ఉంటే అది మనిషిని తన లోలోతుల్లోకి వెళ్ళి పరిశీలించగలుగుతుంది.

**అడవికొలను మాణిక్యాంబ, జమిస్థాన్‌పూర్**

***భగవద్గీతను చదవాలా? వినాలా?***

భగవద్గీత పారాయణం పూర్వకాలంలో ఎక్కువగా ఉండేది. ఆనాడు పామరజనం ఎక్కువగా ఉండేవారు. వారికి హరికథల రూపంలో, ప్రవచనాల రూపంలో మహర్షులు తెలియజేసేవారు. ఈ నాడు అక్షరజ్ఞానం పెరిగింది. అందువల్ల భగవద్గీతపై పరిశోధనలు కూడా చేస్తున్నారు. 'గీత' అంటే భారతీయ తాత్విక చింతనామృతాన్ని, త్యాగనిరతి,ఓర్పు వంటి వాటిని బోధించేది. ఉపనిషత్తుల సమస్త సారాంశం భగవద్గీతలో ఇమిడి ఉంది. గీతను వినడం మధ్యమం. భగవద్గీతను చదవాలి. అనుష్ఠించాలి. గీతామృత పారాయణమంటే గంగానదీ స్నానం కంటే, గాయత్రీ మంత్ర జపం కంటే ఉత్కృష్టమైనది. గీతామహత్యాన్ని ఈశ్వరుడు పార్వతికి, శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవికి తెలియజెప్పారు.

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

**సందేహాలు-సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500033**



# కలవారి కోడలు


- గోగినేని మణి

14వ వారం

"నాకు శాంతి లేదు...అశాంతిగా, ఆవేదనగా శ్రీనిలయం చుట్టూనే పరిభ్రమిస్తున్నాను! అత్తమ్మా... నేనే ఈ ఇంటి పెద్ద కోడలినని శపథం చేశావ్.. మర్చిపోయావా..? నేను శ్రీలక్ష్మిని...నా మరణానికి ... మనిషి మహారాణిలా శ్రీనిలయంలో తిరుగుతోంటే...నాకెః లభిస్తుంది..? పోవాలి...తక్షణమే వెళ్ళిపోవాలి... అప్పుడే నాకు శాంతి లభిస్తుంది! తెలిసి చేసినా, తెలియక చేసినా పాపం పాపమే... అనుభవించాల్సిందే... ఇప్పటికే అనర్థాలు జరిగాయి... ఆరోగ్యం.. ఆనందం...ఐశ్వర్యం..అన్నీ తరిగిపోతున్నా తెలుసుకోవటం లేదు! నాకు శాంతి లభించకపోతే.. ఇంకా... ఇంకా అనర్థాలు జరుగుతాయి... తక్షణం... తక్షణమే పంపించు..."

అందరూ చలనం లేని బొమ్మల్లా నిలబడి ఉన్నారు.

అతనెవరో స్వామీజీ కాబోలు...ఆ మాటలు ఆపాక లేచి నిలబడి ఇటు వేపుకి తిరిగారు. కళ్ళు ఎర్రగా నిప్పుల్లా ఉన్నాయి. ఒక క్షణం ఒళ్ళు జలదరించింది.



కళ్ళు మూసుకుని ఒక నిమిషం ఏదో ధ్యానం చేస్తున్నట్లుగా నిలబడి అతను కళ్ళు తెరిచి ఎవరి వేపూ చూడకుండా ధ్యానముద్రలో ఉన్నట్లుగానే వెళ్ళిపోతోంటే ఆ ఇద్దరు శిష్యులూ వెంబడించారు.

ఇదంతా ఏమిటో నాకు అంతుబట్టలేదు.

షాక్‌తో బిగుసుకుపోయినట్లుగా నిలబడిపోయిన నా దగ్గరకు వచ్చి మెల్లని స్వరంతో సంగతేమిటో క్లుప్తంగా వివరించింది నీరజ.

"ఇప్పుడు వచ్చింది జోగేంద్ర స్వామీజీల పెదనాన్న గురువుగారు. ఆయనెక్కడో హిమాలయాల చుట్టుపక్కల, ఇంకా ఏవే ఊళ్ళల్లోనో సంచరిస్తూ ఉంటారు. ఆయనకు దేశమంతా శిష్యులున్నారు. ఏ శిష్యుడికైనా కష్టం వస్తే ఆయన దృష్టికి తెలిసిపోతుంది. కర్మానుసారం అనుభవించక తప్పని పరిస్థితి అయితే, ఆయన మౌనంగా ఉండిపోతారు! నివారించగలమని తెలిసినప్పుడు పిలిచినట్లే వచ్చి...ఆ సమస్యల్ని అధిగమించటానికి తగిన సలహాలిచ్చి అంతర్థానమైనట్లుగా వెళ్ళిపోతారు! చెన్నూరు దగ్గర్లో స్వామీజీకి ఆశ్రమం కూడా ఉంది. అప్పుడప్పుడూ వచ్చి అక్కడ కొద్దిరోజులు ఉంటూంటారు. ఆయనకీ మధ్య...శ్రీనిలయం చుట్టూ అశాంతితో తిరుగుతున్న శ్రీలక్ష్మి ఆత్మ కనిపించిందట! ఏదో చెప్పాలని తపిస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడకు వచ్చారట. ఏదో పూజ చేశారు. ఈ మధ్యలో జరిగిన చాలా విషయాల్ని కంటితో చూసినట్లుగా చెప్పారు.... నువ్వు వచ్చే ముందు శ్రీలక్ష్మి ఆత్మను తనపైకి ఆవాహన చేసుకుంటానని ధ్యానంలో కూర్చున్నారు..."

నీరజ కళ్ళ నుండి కన్నీళ్ళు ధారాపాతంగా కారిపోతున్నాయి.

దిమ్మెరపోయినట్లుగా నిలబడిపోయిన నాలోకి కొంచెం చలనం వచ్చింది. నీరజ మాటలు.. మొద్దు బారిపోయినట్లుగా అయిపోయిన మనసులోకి మెల్లగా ప్రవేశించాయి. పరిస్థితి ఏమిటో అర్థం అయింది. ఒక క్షణం అందరి వేపూ చూశాను...అందరి వదనాల్లోనూ.. ఏమౌతుందోననే భయం స్పష్టంగా కనిపించింది.

సోఫాలో కూర్చున్న రజిత ఒక కాలుపైన పెట్టుకొని తల ఆనించి...వెక్కుతూ మధ్య మధ్యలో నావేపు అదోరకంగా చూస్తోంది!

ఆత్మలనేవి నిజంగా ఉన్నాయా...ఇదంతా నిజమేనా..? మనసులోకి వచ్చిన ఈ ప్రశ్నల్ని నెట్టేసాను. అందరిలోనూ కనిపిస్తోన్న భయాందోళనలు..వెంటనే ఒక నిర్ణయానికి వచ్చేట్లుగా చేశాయి. తక్షణమే బయటకు పంపించమనే మాట కొరడా దెబ్బలా తగులుతూంటే అవమానంతో మనసు భ...గ్గు...మంది!

పైకి మా గదికి వెళ్ళి నాలుగు నిమిషాల్లోనే నాలుగు జతలు పెట్టుకుని చిన్న సూట్‌కేసుతో తిరిగి హాల్లోకి వచ్చాను. ప్రస్తుతానికి వైజాగ్ వెళ్ళిపోయి...విష్ణు వచ్చాక తర్వాతి సంగతి ఆలోచించవచ్చనుకున్నాను.

నేను బయటకు అడుగులు వేయగానే ముత్యాలు, నీరజ అదేమిటంటూ పరుగున వచ్చారు. నా నిర్ణయం చెప్పాను.. నీరజ ఏదో అనబోతుంటే "ఏం మాట్లాడొద్దు"ని గట్టిగానే అన్నాను. అంతలోనే ఇంకొక ఆలోచన వచ్చింది. అంత రాత్రివేళ... ట్రైనేదయినా ఉందో లేదో తెలియకుండా స్టేషనుకి వెళ్ళి కూర్చోవటమెందుకని ఆరాత్రికి...వెనక్కి ఇంట్లోకి మళ్ళీ అడుగుపెట్టకుండా అవుట్ హౌస్‌లో

ఉండి.. ఉదయమే వెళ్ళొచ్చని అనుకున్నాను.

నా చేతిలోని సూట్‌కేసు తీసుకుని ముత్యాలు నాతోపాటు వెనక్కి అవుట్‌హౌస్ వేపు వచ్చింది. ఆ రాత్రికి అక్కడే పడుకుంటానని తెలిసి తలుపు తీసి మూలనున్న చీపురుతో గది శుభ్రం చేస్తూ "చిన్నమ్మ...ఆత్మ..అలా సెబుతుందా...ఇద్దూరం కాకపోతే.." ఏదో గొణుక్కుంటోంది.

వరండాలో గోడకి చేరబడి కూర్చున్నాను.

మనసింకా పూర్తిగా విభ్రాంతి నుండి తేరుకోనేలేదు... ఇదేమిటి ఇలా జరిగింది... ఇదంతా నిజమేనా, భ్రమ కాదు కదా...అనే ఆలోచనల్లో ఉండగానే అప్పుడు...సరిగ్గా అప్పుడు... ఒక అద్భుతం జరిగింది! నాలోకి ఓ దివ్యశక్తి ప్రవేశించినట్లుగా, నిజంగా అది అ..ద్భు...తమే! అనుకోని విచిత్రమే!

***

తెరిచి ఉంచిన కిటికీ నుండి బొమ్మకు వచ్చిన బాలభానుని కిరణాల గోరు వెచ్చని స్పర్శకి మెలకువ వచ్చింది.ఆలోచనలో అర్ధరాత్రి వరకూ మెలకువగా ఉండటం వలనేమో తొందరగా లేవలేకపోయాను.

బద్ధకంగా కళ్ళు విప్పాను. రాత్రి నా మనసును కలవర పరిచిన అలజడి అలలు మటుమాయమై మనసు చాలా ప్రశాంతంగా ఉంది! ఏ నిమిషానికి ఏం జరుగుతుందో తెలియదు కదా అని మళ్ళీ





అనుకున్నాను. ఈ ఇంటికి వచ్చిన కొత్తలో...ఈ అవుట్ హౌస్ కుటీరంలా ఎంత బావుందో అనుకున్నాను. ఇక్కడే నేను ఓ రాత్రి తలదాచుకోవల్సి వస్తుందని అప్పుడు ఊహించలేదు మరి! ఎవరైనా...విధి కవ్వించే సంఘటనలకు తలవంచాల్సిందే! ఇలాంటి ఆటుపోట్లు కూడా దృఢచిత్తం అవడటానికి పనికివస్తాయి కాబోలు!

ముత్యాల్ని లేపితే...కళ్ళు నులుముకుంటూ లేచి కూర్చుని, "ఇప్పుడేటి సెయ్యాల...?" అంది.

"ఇంట్లోకి వెళ్దాం పద..." అనగానే కళ్ళు పెద్దవి చేసి చూసి నిజ్జంగానేనా..?" అంది.

అవుననగానే నవ్వు మొహంతో "పదండయితే..." అంది. "ఆ సామి ఏదో సెబితే....మీరెందుకు వినాల. చిన్నమ్మ చల్లని తల్లి... మిమ్మల్ని పంపించీమని సెబుతుందా? నమ్మకండని నేను రాతిరే సెప్పానా..?" హుషారుగా సూట్‌కేసు పట్టుకుంది.

నిజమే...గది ఊడుస్తున్నంత సేపు రాత్రి ముత్యాలు ఇలా గొణుగుతూనే ఉంది! ఈ మాత్రం తార్కింగా ఇంట్లో వాళ్ళెవరూ స్పందించలేక పోయారు! ముత్యాలుకైతే... ఆస్తులు.. బంధాలు.. ఏమీ లేవు కాబట్టి... అనర్థాలు జరుగుతాయనే భయం కూడా ఉండకపోవటం సహజమని అంటారేమో...!

"మీరు దరజాగా ముందేపు నుండే రండి... నేనిటు వస్తా..." అంటూ వంటగది వేపు వెళ్ళింది.

నేను లోపలకు వస్తోంటే "అమ్మాయ్‌గారొచ్చేశా.. రూ..." అని ముత్యాలు పెద్దగా కేక పెట్టింది.

రజిత పరుగులాంటి నడకతో క్రిందకు దిగివచ్చి.. .ఒక క్షణం నా వేపు విభ్రాంతిగా చూసింది. నేను తిరిగి వస్తానని ఊహించలేదనుకుంటా... కోదండం గారు ఊరు నుండి రాత్రి ఏ వేళప్పుడు వచ్చారో గానీ... ఆయన కూడా లోపలి నుండి వచ్చారు.

"ఏంటి...రాత్రి అంత ఆవేశంగా వెళ్ళి తెల్లా..రే సరికల్లా తిరిగొచ్చేశావ్...! నేను అనుకుంటూనే ఉన్నాను... తిరిగొస్తావని! అత్తా వాళ్ళే ఏదో జరిగి పోయినట్లు... నువ్వు నిజంగానే వెళ్ళిపోయావనుకుని ఒకటే బాధ పడిపోయారు! అవున్లే... నీకు మాత్రం ఇలాంటి ఇంటిని వదిలి వెళ్ళాలంటే... కష్టంగానే ఉంటుంది...!" నా వేపు...ఇంటి వేపు చూపులు తిప్పి వ్యంగ్యంగా అంది రజిత.

"రజితా...నువ్వు...మాట్లాడకు. రాత్రి జరిగింది పొరపాటే!" అప్పుడే వచ్చి నిలబడిన అత్తయ్య అన్నారు.

రజిత తీవ్రంగా "పెద్దత్తా..ఏంటి నీ ఉద్దేశ్యం..? ఎవరెలా పోయినా...ఏం జరిగినా ఫర్వాలేదనా..? స్వామీజీ చెప్పింది విని కూడా ఇలా అంటున్నావేం?" అడిగింది.

అత్తయ్య స్థిరంగా, నిదానంగా "ఏదో జరుగుతుందని అంటే.. బయటవాళ్ళనైతే పంపిస్తాం గానీ ఇంట్లో వాళ్ళం.. ఎక్కడికి వెళ్తాం..? అది పరిష్కారం కాదు!" అన్నారు.

అత్తయ్య వేపు సంభ్రమంగా చూశాను.

రజిత కోదండంగారి వేపు చూస్తూ చాలా విసురుగా అంది "ఏం అరిష్టం జరిగినా ఫర్వాలేదట! పెద్దత్తకిపుడు సుజన నెత్తిమీద దేవతయిపోయింది!

"రజితా...ఎందుకలా తొందరపడతావ్..? పెద్దవాళ్ళ విషయాల్లో కల్పించుకోవద్దమ్మా" కోదండంగారు మెత్తగా మందలించారు.

నేను ఎవర్నీ పట్టించుకోకుండా దూరంగా నిలబడి ఆశ్చర్యంగా చూస్తున్న శాంతమ్మతో "నాకు బాగా ఆకలిగా ఉంది... నేను స్నానం చేసి వచ్చేలోగా..కొంచెం తొందరగా టిఫిన్ రెడీ చేసి పెడతావా?" అన్నాను.

శాంతమ్మ ఆనందంగా తల ఊపి వెళ్ళిపోయింది.

నేనూ గదిలోకి వచ్చేశాను. సూట్‌కేసును నెత్తిమీద పెట్టుకొని ముత్యాలు నా వెనకాలే గెంతుకుంటూ వచ్చింది.

స్నానం చేస్తుంటే చాలా హాయిగా అనిపించింది!

ఆ సమయంలో ఒకసారి నా చిన్నప్పుడు నాన్నమ్మ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి.

రోడ్డు మీద జాతకాలు చెబుతానంటూ కేకలు పెడుతూ వెళ్తున్న కోయదొర లాంటి మనిషిని చూసి పక్కింటావిడ పిలుద్దామని అంటే నాన్నమ్మ వద్దంది. పిలుద్దామని నేనూ సరదా పడ్డాను. అప్పుడు నాన్నమ్మ నచ్చచెప్పింది.

"కొందరు మన విషయాలు ఎలాగో తెలుసు కొని... అవన్నీ తామే చెప్పగలుగుతున్నట్లుగా మనకి చెబుతారు. అన్నీ జరిగినవి...ఏం తేడా లేకుండా ఎంత బాగా చెప్పగలిగాడో అని మనకు అతని మీద గురి కుదురుతుంది. తర్వాత ఏవో నాలుగు మంచి మాటలు చెప్పి...ఇక మనకు సంక్రమించాల్సిన సిరిసంపదలకు ఏదో శక్తి అడ్డం వస్తోందనో, ఇంకేదో అనో చెప్పి నివారణకు పూజలంటాడు! మన నమ్మకాన్ని డబ్బు చేసుకుంటాడు! మనం చేయక పోతే..ఆ తర్వాత కాకతాళీయంగా ఏం జరిగినా...'ఆ కోయదొర చెప్పనే చెప్పాడు.. మనమే వినలేదు..' అని లేనిపోని భయాలతో సతమతమవుతాం! అందుకని కొందరేమో ఎందుకొచ్చిందనుకుంటూ అతనుచెప్పిన పూజలకి, అతనికివ్వాల్సిన దక్షిణలకీ వెరవకుండా సిద్ధపడిపోతారు. మనసులో గట్టి నమ్మకం లేకపోయినా సరే! ముందే మనం వాళ్ళని పిలవకుండా ఉంటే ఏ బెడదా ఉండదు!"

నాన్నమ్మ మాటల్లో ఎంత నిజం ఉందీ...! సరదాకని పిలిచి సంకటం తెచ్చుకున్నట్లవుతుంది!

రాత్రి అందరి మొహాల్లోనూ భయాన్ని చూసే... తర్వాత ఏం జరిగినా స్వామీజీ మాటల వినకపో యామే అనే ఆందోళనకు... నేను కారణం అవటం ఇష్టం లేకనే బయటకు వచ్చేశాను. ఆవేశంగా వెళ్ళి పోయి.... శ్రీనిలయాన్ని వదులకోలేక ఆలోచిం చుకుని మళ్ళీ వచ్చేశానని రజిత ఆరోపిస్తోంది! నవ్వొచ్చింది..!

దైవ ఘటనలా శ్రీలక్ష్మి నన్ను ఒక అవమానకర పరిస్థితి నుండి తప్పించింది కాబట్టి బ్రతికి పోయాను!

నేను డైనింగ్ హాలు దగ్గరకు రాగానే శాంతమ్మ క్షణం కూడా ఆలస్యం చేయకుండా వేడి పూరీలు, కూర తీసుకొచ్చి పెట్టింది. అక్కడే అంతా ఉన్నారు. కోదండంగారు ఏదో చెబుతున్నారు.

"నాకు ఒళ్ళంతా వేడిగా ఉంటే...జ్వరం వచ్చింద నిపించి... అక్కడ ఇబ్బంది పడటమెందుకని...ఒక్కణ్ణే వచ్చేశాను. మనసులో ఏదో కలవరంగా ఉంటే...ఏదో అనుకున్నాను. ఇప్పుడు తెలుస్తోంది....ఇక్కడ జరుగుతున్న గొడవలే నాకలా అనిపించిందేమోనని! స్వామీజీ మాటల్ని బావ శిరోధార్యంగా భావిస్తాడు

## మేం ముగ్గురం ఒకటే

"నేను సినిమాలకు దూరంగా ఉండలేను" అని అంటోంది సదా. మరి ఈ మధ్య చేతిలో సినిమాలు లేవు కదా. ఏం చేసేవారు అని అడిగితే "మా ఇంట్లో రెండు కుక్కలున్నాయి. వాటితో ఎక్కువగా ఆడుకుంటాను. వాటి పరిరక్షణ మొత్తం నాదే. నేను ఇంట్లో లేకపోతే అవి బాగా బెంగపెట్టుకుంటాయి. కుక్కలే కాదు.. పెంపుడు జంతువు దేన్ని చూసినా నాకు చాలా ఇష్టం. ఈ విషయంలో త్రిష, మాధవన్, నేనూ ఒకటే" అని వివరించింది. అన్నట్టు ఈ సుందరి తాజాగా శివాజీతో ఓ తెలుగు సినిమా, మరో హీరోతో ఓ తమిళ సినిమాకు సంతకం చేసింది.

కానీ... నాకు మాత్రం మొదటి నుండీ నమ్మకం లేదు. కానీ...''

కోదండం గారు మాట్లాడుతుంటే మధ్యలో నేను కల్పించుకున్నాను. ఏకదీక్షగా టిఫిన్ తింటున్న దాన్ని తల ఎత్తి ఆయన వేపు చూస్తు "బాబాయ్ గారూ...మీరు రాత్రి ఉండి ఉంటే నాకు చాలా ధైర్యంగా ఉండేది. స్వామీజీ మాటల్ని నమ్మనవసరం లేదని...ఒక్కళ్ళు కూడా అనలేదు...'' ఫిర్యాదు చేస్తున్నట్లుగా అన్నాను.

ఆయనకేం సమాధానం చెప్పాలో వెంటనే తోచినట్లు లేదు. ఒక నిమిషం నన్నే పరిశీలనగా చూశారు. తర్వాత గట్టిగా నిట్టూర్చారు. "బావతో నేను చాలా సార్లు ఈ స్వామీజీలు...ఈ చాదస్తం ఏమిటని వాదించాను. జరిగిన విషయాలన్నీ తు.చ. తప్పకుండా చెప్పగలిగే మహానుభావుడికి జరగబోయే విషయాలూ తెలుస్తాయి...నా సమస్యల్ని తెలుసుకుని ప్రత్యక్షమైనట్లుగా వచ్చి తన సలహాలతో స్వామీజీ ఒడ్డున పడేశారంటూ బావ చాలా సార్లు గొప్పగా చెప్పాడు గానీ నాకే నమ్మకం కుదిరింది కాదు...'' అని అత్తయ్య వేపు తిరిగారు. "నిన్న జరిగిన విషయం మాత్రం చాలా విడ్డూరంగా ఉంది మీనాక్షీ...ఇన్నాళ్ళూ నేనే ఆయన విషయంలో తప్పు అభిప్రాయంతో ఉన్నానేమోననిపిస్తోంది. ఎక్కడో ఉన్న స్వామీజీకి శ్రీనిలయం చుట్టూ కారుమేఘంలా కమ్ముకుంటున్న విపత్తు కనిపించటమేమిటీ.. ఇక్కడే తిరుగాడుతున్న నా చిట్టితల్లి శ్రీలక్ష్మి ఆత్మ అశాంతితో అలమటిస్తున్న విషయం తెలియటమేమిటీ... చాలా విచిత్రంగా ఉంది! డబ్బు కోసం ఏదో మాయ మాటలు చెబుతారనటానికీ లేదు...ఆయనెప్పుడూ కానుకగా కూడా పైసా తీసుకోలేదు! ఈ మధ్య కాలంలో ఇక్కడ జరిగిన సంగతులన్నీ కూడా కంటితో చూసినట్లు చెప్పారని రజిత అంటోంది. ఏమిటో... నాకు చాలా ఆందోళనగా ఉంది... నిజంగానే ఉపద్రవం ఏదైనా ముంచుకు వస్తుందా అని...!"

"స్వామీజీ ఇట్టే వచ్చి అట్టే వెళ్ళిపోయారు! మధ్యలో మనల్ని నట్టేట్లో ముంచినట్లుగా భయపెట్టి వెళ్ళిపోయారే గానీ...ఆత్మశాంతికి పూజలు గట్రా ఏవో ఉంటాయిగా, అవైనా చెప్పలేదు!'' చిన్నత్తయ్య నిట్టూరుస్తూ అన్నారు. మనసులో కొంచెం భయంగానే ఉంది కాబోలు...మాటల్లో వెల్లడైంది.

"చెప్పిన విషయాన్ని వదిలేసి ఇంకా ఏదో చెప్పలేదంటారేం?'' రజిత చిరాకు పడింది.

"ఊహూ... అలాక్కాదు... కష్టమో, నష్టమో... కుటుంబం ఎదుర్కోవలసిందే!'' అత్తయ్య ఎవరివేపూ చూడకుండా చాలా నిదానంగా, నెమ్మదిగా అన్నారు.

అత్తయ్య వేపు నేను చాలా ఇష్టంగా, గౌరవంగా చూశాను.

"చూశావా నాన్నా...నే చెప్పలేదూ...ఇప్పుడు పెద్దత్తకి కుటుంబం ఏమైనా ఫర్వాలేదు. సుజనయే ముఖ్యం! స్వామీజీ మాటలు విన్నాక కూడా...''

రజిత మాట్లాడుతోంటే కోదండంగారు "ఎందుకలా తొందరపడతావు? పెద్దవాళ్ళ మాటల్లో నువ్వెందుకు తలదూర్చటం..?'' అంటూ కసురుకున్నారు. అత్తయ్యతో "మీనాక్షీ...పెద్దదానివి కుటుంబం మంచి చెడ్డల గురించి ఆలోచించాల్సిన బాధ్యత నీదే! నాకూ స్వామీజీ మాటల గురించి...నిజం చెప్పాలంటే ఆందోళనగానే ఉంది! భూత భవిష్యత్ వర్తమానాల్ని చెప్పగలిగిన వ్యక్తి నిజంగా తపస్సంపన్నుడే అయి ఉంటాడు!'' అన్నారు.

"నిజమే బాబాయ్ గారూ... ఆయన సంపన్నుడే.. కానీ తపస్సు విషయంలో మాత్రం కాదు! ఆయన మాటల గురించి ఆందోళన పడాల్సిన పనేం లేదు...మీరు నిశ్చింతగా ఉండండి... స్వామీజీ మాటల్లో నిజం అవగింజంతయినా లేదు!''

చిరునవ్వుతో నేను చెప్పిన మాటలకి ఆయన మనసులో భగ్గుమన్నట్లుగా ఉందనే సంగతి ఆయన

# సందేహాలు సమాధానాలు

## మైల అంటని వస్తువులేవి?

**– మహాలక్ష్మి, మంగళగిరి**

పసుపూ, కుంకుమ, పళ్ళూ, పూలూ, తులసి, గంధం, చెక్క, నెయ్యి, కూరగాయలు, పాలు, పెరుగు, తేనే, తమలపాకులు, వక్కలు వంటివాటికి మైలు లేదు.

## ఉత్తముడంటే ఎవరు?

**– అబ్బాబత్తుల నాగమల్లేశ్వరరావు, మచిలీపట్నం**

పురుషుండు రెండు దెఱగుల
ధర నుత్తముడనగ బరగు దానెయ్యడలన్
బరు సములు, పలుక కునికిన్
దురితంబులు వౌరయు పనుల దొరగుట వలనన్

ఇతరులను నొప్పించే మాటలాడని వారిని, పాపపు పనులు చేయని వాణ్ణి ఉత్తముడంటారు. ఇటువంటి వారు అరుదుగా ఉంటారు. సజ్జనుడనేవాడు ఎప్పుడూ పొగడ్తలకు పొంగిపోడు, తన తప్పులు గ్రహించుకుంటాడు. ఇతరులకు మేలు చేస్తాడు. అందువల్ల సజ్జన సాంగత్యం చేయాలని హైందవ మతం చెబుతుంది. ఇది ఐశ్వర్యాన్ని, కీర్తిని, సంతోషాన్ని కలిగిస్తుంది. అన్ని దోషాలను పోగొట్టి జ్ఞానం వృద్ధి చేస్తుంది.

## తప్పులు చేయని దెవరు?

**– భాస్కర్,భవానీపురం**

ఆత్మ అధీనంలో ఉన్న మనిషి తప్పులు చేయడు. అక్కడ అంతరాత్మ తప్పులు చేయకుండా రక్షిస్తుంది. ఆత్మసాక్షిగా జీవించే వారికి అపజయాలుండవని జ్ఞానులు చెపుతారు. తమ తప్పులు తామే సరిదిద్దుకోగలుగుతారు. ఏ పని చేసినా ఆత్మసాక్షిగా చేస్తారు. ఆత్మ అధీనంలో మనిషి ఉండాలంటే అహంకారాన్ని వదులు కోవాలి. భయాన్ని అజ్ఞానాన్ని వదులు కోవాలి.అహంకారం ఉంటే అది శరీరానికి తప్పుడు సంకేతాలు ఇస్తుందని, ఈ సంకేతాలు భయాన్ని కలిగిస్తాయంటారు. అహంకారం ఇతరుల పట్ల జాలి, క్షమ,దయ చూపలేదు. అహంకారం తన తప్పుల్ని ఒప్పులుగా భావిస్తుంది. కానీ మనిషి చేసే ప్రతి చిన్న తప్పునూ దేవుడు గమనిస్తూ ఉంటాడు.

## తల్లి పూజ ఉందా?

**– ప్రభావతి, వినుకొండ**

ఆది గురువు తల్లి. ఈ రోజుల్లో మాతృమూర్తిని, జనకుణ్ణి గౌరవించకుండా వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు. ఇలాంటి రోజుల్లో తల్లిపూజ గురించి ప్రశ్నించడం గొప్పతనమే. తల్లి తండ్రులను, గురువులను పూజించే క్రతువు మనదేశంలో పూర్వాకాలం నుండీ ఉంది. నాగరిక సమాజంలో అది మరుగున పడింది. వారిని గౌరవించడం, వారి ఆలనా పాలనా చూసి వారిని పున్నామన రకం నుండి తప్పించడం బిడ్డల ధర్మం. సజీవులుగా ఉండగానే తల్లితండ్రులపట్ల బాధ్యతగా ప్రవర్తించడం, వారికి క్లేశాలు లేకుండా చూడడమే బిడ్డలకు సార్థకత. పరాయి సంస్కృతి పట్టిపీడిస్తున్న ఇటీవలికాలంలో తల్లిపూజలు కొందరు గురువులు చేయిస్తున్నారు. ఇది వారిపట్ల కన్నబిడ్డలకు బాధ్యతలను పెంపొందించడం కోసమే. పశుపక్ష్యాదుల్లా పుట్టగానే, కాళ్ళూ చేతులూ రాగానే బిడ్డల్ని తల్లితండ్రులు బైటకు తరిమెయ్యరు కదా? వారు జీవితకాలమూ సంపాదించిన ధనాన్ని, ఆస్తినీ అప్పగించి బిడ్డల్ని గృహస్థులను చేసి సామాజిక ధర్మాలను నేర్పిస్తారు. ప్రేమతో పెంచి పెద్ద చేస్తారు. వారి రుణం తీర్చుకోవడం ఎలా సాధ్యమంటే వృద్ధాప్యంలో వారిని కన్నబిడ్డల్లా సాకడమే. మలమూత్రాలు కడిగి పెంచి, విజ్ఞానం నేర్పించినందుకు వారి రుణం అలాగే తీర్చుకోవాలి.

మీ సందేహాలకు సమాధానాలు ఆశిస్తే మీరడగదల్చుకున్న ప్రశ్నలను కార్డుపై రాసి కింది చిరునామాకు పంపండి

**సందేహాలు-సమాధానాలు, నవ్యవీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం. 76, అశ్వనీ లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033**

మొహం చెప్పకనే చెప్పేస్తోంది! నిగ్రహించుకోవటానికి ప్రయత్నం చేశారు.

"నువ్వూ మా రజితలా చిన్న పిల్లవే..! పిల్లకాకికేం తెలుస్తుంది ఉండేలు దెబ్బ..అన్నారు" చాలా నిదానంగా అన్నారాయన. 'నువ్వూ రజిత లాంటిదానివే' అని చెప్పటంలో ఉద్దేశ్యం....నన్నూ పెద్దవాళ్ళ మాటల్లో కల్పించుకోవద్దని హెచ్చరించటమే అయి ఉంటుంది.

కొన్నాళ్ళుగా రజిత మాట, ప్రవర్తనలో మార్పు వచ్చిందని అనుకున్నాను. కానీ...అది నిజం కాదనీ తెచ్చిపెట్టుకున్న అలంకారమేనని తెలిసిపోయింది.

పెద్ద గొంతుతో విరుచుకు పడింది. "స్వామీజీ చెప్పింది నీ గురించి కాబట్టి నువ్వు నిజం కాదనే అంటావు గానీ ఎందుకు ఒప్పుకుంటావ్..ఎవరెలా పోతే నీకేం...? అసలు ఎవరో చెప్పటం ఎందుకూ.. మా అక్క చావుకి కారణం నువ్వు కాదూ..."

రజిత మాటలకు నేనూ తీవ్ర స్వరంతోనే అభ్యంతరం చెప్పాను. "రజితా...ఆ మాట ఇంకెప్పుడూ అనకు! శ్రీలక్ష్మి ఆత్మ ఇక్కడ తిరుగుతున్న మాట నిజమే గానీ స్వామీజీ ద్వారా చెప్పిన మాటలు మాత్రం పూర్తిగా అసత్యాలే!"

"ఈ విషయం నీకెలా తెలుసూ? కలగన్నావా?" వ్యంగ్యంగా అంది.

"కలగనలేదు...రాత్రి శ్రీలక్ష్మి ఆత్మ నాకు కనిపించి చెప్పింది." అన్నాను.

రజిత తల పైకెత్తి పెద్దగా నవ్వింది.

"ఏమిటీ...మా అక్క....నీకు కనిపించి చెప్పిందా....? ఈ ఇంట్లో తన కోసం ప్రాణం పెట్టే వాళ్ళు ఇంతమంది ఉంటే... వాళ్ళెవ్వరికీ కాకుండా...నీకు...నీకు కనిపించిందా.? మేం నీకు అంత పిచ్చివాళ్ళలా కనిపిస్తున్నామా...?"

"అవును నాకే కనపించింది! కారణం కూడా చెప్పింది. తన మరణానికి నేనే కారణమనే నిందతో నాకు అవమానం జరిగింది కాబట్టి నా ద్వారానే అసలు నిజం తెలియాలని అనుకుందట! ఆ పైనా నా జన్మ నక్షత్రాన్ని బట్టి తన ఆత్మ నాకు మాత్రమే కనిపించే అవకాశం ఉందనే చెప్పింది మరి!"

"నష్టజాతకం అనే మాటని చెరిపేసుకోవటానికి ఇదో ఎత్తు వేస్తున్నావా? బావుంది...చాలా బావుంది! నీ జన్మనక్షత్రం గొప్పదని..మా అక్క...నీకు చెప్పిందా? ఇంతకన్నా జోక్ ఉంటుందా?"

"గొప్ప నక్షత్రమని నేను అనలేదు....ఆత్మ కనుపించే అవకాశం ఉందని చెప్పిందన్నాను!"

"ఏదయితేనేం...అర్థం ఒకటేగా.." అని రజిత అంటూండగానే కొంచెం అటు పక్కగా కూర్చున్న నీరజ లేచి నా పక్కన కూర్చుని మెల్లగా "వదినా...నిజమేనా? శ్రీలక్ష్మి ఆత్మ కనుపించిందా?" అనడిగింది.

"ఏమిటి నీరజా నువ్వూనూ..ఆత్మలూ,,గీత్మలూ ఏం లేవు...అంతా బూటకమే! తనేదో కట్టు కథ చెబుతుంటే నిజమని నమ్ముతున్నావా?" రజిత నీరజని వెక్కిరింపుగా అడిగింది.

"అదేమిటి రజితా...ఆత్మంటే నీకు నమ్మకం లేదా? నిజమా? మరి...రాత్రి స్వామీజీ మాటలకు భయపడి కన్నీళ్ళు కూడా పెట్టుకున్నావ్‌గా?" ఆశ్చర్యాన్ని చూపించాను.

రజిత ఉరుముతున్నట్లుగా చూసింది. "ఆత్మల గురించి నాకేం తెలియదు. మా అక్కకి ఈ ఇంట్లో అన్యాయం జరిగిన మాట నిజమేగా...అందుకు నాకు దుఃఖం కలిగింది. గొప్పవాళ్ళ మాటలకు విలువ ఉంటుంది! నీలాంటి వాళ్ళకు కూడా ఏదో గాలి వాటంగా చెబితే నిజమేనని ఎవరు నమ్ముతారు? అసలు ఆయనెక్కడ...నువ్వెక్కడ..?" ఈసడింపుగా అంది.

"నేనే ఈ ఇంట్లో మనిషిని కాబట్టి నిజమే చెబుతానని నమ్మొచ్చు. ఆ స్వామీజీ ఎవరో ఎక్కడివాడో...ఏం తెలియదు..ఏదో ఉద్దేశ్యంతో ఏదో చెప్పే స్వామీజీలు ఉండొచ్చు! అసలు ఎక్కడో ఏ పని చేసుకునే మనిషో అయినా వేషం భాష మార్చుకుని స్వామీజీగా అవతారమెత్తినా మనం కనుక్కోలేం కూడా!" అని నీరజతో "శ్రీలక్ష్మి చనిపోయే ముందు రోజున నీతో ఒక పందెం కాసింది...గుర్తుందా?" అన్నాను.

నీరజ ఆలోచిస్తున్నట్లుగా మొహం పెట్టింది.

కోదండంగారు విసురుగా లేచి నిలబడి "మీనాక్షీ... నీ పెద్ద కోడలు కలగందో, కథ చెబుతోందో నాకేం అర్థం కావటం లేదు! స్వామీజీ గురించి నాకు తెలిసింది తక్కువే..నీకే తెలుసు! ఆయన మాటల గురించి శ్రద్ధ పెట్టి ఆలోచించాల్సింది నువ్వే! భగవంతుడే కాపాడాలి..." అంటూ రెండు చేతులెత్తి పైకి చూస్తూ దండం పెట్టారు.

"మన ఊరి ఆచారిగారి మందు పడితేనే గానీ నాకీ ఉష్ణం తగ్గదు...నే వెళ్తున్నాను..." అంటూ చకచకా వెళ్ళిపోయారు.

రజితా వెనకే వెళ్ళింది.

నీరజ నా వేపు చూస్తూ "నాకేం గుర్తు రావటం లేదే?" అంది.

"మరునాడు సూర్యోదయం ఉండదని, ప్రపంచం అంతా నిశ్శబ్దంమైపోతుందనీ...ఏ అలికిడీ, ఆఖరకు పక్షి కూత శబ్దమైనా వినబడక నిశ్శబ్దమైపోతుందనీ శ్రీలక్ష్మి అంటే...'రేపే కలియుగాంతం వస్తుందంటావా?' అని నువ్వు నవ్వావట కదా? అపుడు శ్రీలక్ష్మి అవున్నిజం అని పందెం కడితే కాదని నువ్వు పందెం అన్నావు. తను ఓడిపోతే తన ముత్యాల హారం నీకిస్తానని అందట కదా?"

నీరజ ఉద్వేగంతో చిన్నగా కేక పెట్టేసింది. "అవును వదినా... ఆరోజు ఇద్దరం అలా అనుకున్నాం! ఈ మాట నేనెవరితోనూ అనలేదు... నీకెలా తెలిసిందీ...?"

"చెప్పానుగా.. శ్రీలక్ష్మి ఆత్మ చెప్పింది..." అంటూ చిరునవ్వు నవ్వాను. "తను చనిపోతుంది కాబట్టి... మర్నాటికి తనకి ప్రపం చం అంతా చీకటే కదా అనే ఉద్దేశ్యంతో శ్రీలక్ష్మి అలా అందట? పందెమంటే ఎవరో ఒకరే గెలిచే అవకాశం ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం మీరిద్దరూ గెలిచినట్లే అయిందట! తను చనిపోయింది కాబట్టి ప్రపంచం చీకటీ అవటమూ, నీకు యథాప్రకారమే ఉంది కాబట్టి నువ్వు గెలిచినట్లే అయిందని చెప్పి తన ముత్యాల హారాన్ని నిన్ను తీసుకోమంది."

"నిజమా...?! ఆశ్చర్యంగా ఉంది...!!" నీరజ చెంపల మీదుగా కన్నీళ్ళు కారిపోయాయి....

"నిజమే. ఆ ముత్యాల హారం ఉన్న చిన్న ముఖమల్ పర్సుని పేము బుట్టలో పెట్టిందట. దానిని బెడ్ పక్క నుండి తీసి బుక్ షెల్ఫ్‌లో పెట్టేసినందువల్ల మీరెవరూ దానిని చూసుకోలేదని.. ఇప్పుడు నాతో చెప్పింది."

చూసి రావటానికి కాబోలు నీరజ చటుక్కున లేచి నిలబడింది.

అందరూ నిర్విణ్ణులై కళ్ళింత చేసుకుని నా వేపే చూస్తున్నారు! మరి నేను చెబుతున్నది సామాన్యమైన సంగతులు కావుగా... ఇంతవరకెప్పుడూ అనుభవంలోకి రాని అద్భుతమే!

శాంతమ్మ గది గుమ్మం దగ్గిర నేలకి అతుక్కుపోయినట్లుగా నిలబడి ఆశ్చర్యంగా చూస్తోంది. అత్తయ్య, చిన్నత్తయ్యల పరిస్థితీ అలాగే ఉంది. రెప్పవేయటం కూడా మర్చిపోయినంత విభ్రాంతిలో ఉన్నారు.

నీరజ క్షణం కూడా ఆలస్యం చేయకుండా రివ్వున దూసుకుపోతుంటే...ఆపి "ఆ పేము బుట్టలోనే ఒక క్యాసెట్ కూడాపెట్టిందట. తను లేకపోయినా తన పాటల్ని వింటూండాలని అత్తయ్య కోసం కృష్ణ భజన...మామయ్యగారి కోసం శివస్తోత్రం పాడి...రికార్డు చేసిందట!" అని చెప్పాను.


అత్తయ్య కళ్ళల్లో ఆశ్చర్యం ఇంకా రెట్టింపయింది! నమ్మాలో...కూడదో...తెలియని విచిత్రమైన సందిగ్ధావస్థలో ఉన్నారు!

ఆ పరిస్థితి నాకూ కొంచెం ఇబ్బందిగానే ఉంది.

క్రింద కూర్చున్న ముత్యాలు "అమ్మాయ్ గారూ... రాత్రి చిన్నమ్మ వచ్చి మీతో కబుర్లు సెప్పారా... నేనప్పుడు అక్కడే ఉన్నాను గందా... లేపితే రెండు మాటలు అడిగేదాన్ని కాదా..." అంది.

అంతలోనే నీరజ పరుగున వచ్చింది.

(మిగతా వచ్చేవారం)





# కలవారి కోడలు

- గోగినేని మణి

ముఖమల్ పర్సులోని హారాన్ని తీసి చూస్తూ దాన్ని ఇష్టంగా గుండెలకు హత్తుకుంది.

చిన్నత్తయ్య లేచి వచ్చి "ఏమిటమ్మా... సుజనా... ఇదంతా నిజమా..?! శ్రీలక్ష్మి ఆత్మ నీకు కనుపించి ఈ విషయం చెప్పిందా..? స్వామీజీ చెప్పినవన్నీ ఒట్టి మాటలేనా...?" అనడిగారు.

మౌనంగా ఉండిపోయాను.

నీరజ క్యాసెట్‌ని అటూ ఇటూ తిప్పి చూస్తూ "శ్రీలక్ష్మికి అప్పుడెప్పుడో పెదనాన్న తీసుకొచ్చిన టేప్ రికార్డర్ ఉందిగా..." అని మళ్ళీ పరిగెత్తింది.

అందరిలోనూ ఒకటే ఉత్కంఠ!

చివరికెలాగో ఆ క్యాసెట్ పెట్టి నీరజ ఆన్ చేసింది.

శ్రీలక్ష్మి కంఠస్వరంతో "శ్యామ సుందరా.. మదనమోహనా..." కృష్ణ గీతం మొదలవగానే ఒక్కసారిగా అందరిలోనూ ఒక త్రుళ్ళింత.. జలదరింపు కలిగాయ్!

శ్రీలక్ష్మి కంఠస్వరం 'తేనె సోన' అనే మాటకి సరితూగేట్టుగా ఉంది!

వెంటనే శివస్తోత్రం మొదలైంది.

అత్తయ్య, చిన్నత్తయ్యల కళ్ళ నిండా నీళ్ళు! ఏదో పారవశ్యం తెరలా చుట్టేయగా నా కళ్ళల్లోకీ నీటి తెర వచ్చింది.

ఇప్పటి వరకూ అందరి మనస్సులోనూ దోబూచులాడుతున్న నమ్మకం, అపనమ్మకాలకి పూర్తిగా తెరపడి నమ్మకం స్థిరపడినట్లుగా స్పష్టంగా తెలుస్తోంది

క్యాసెట్ ఆగిపోయింది.

**15వ వారం**

అత్తయ్య లేచి నా దగ్గరకు వచ్చి నిలబడేసరికి నేనూ ఆశ్చర్యంతో చూస్తూ లేచి నిలబడ్డాను. నా చేయి పట్టుకుని "సుజనా... శ్రీలక్ష్మీ నీకు కనుపించటం... మాట్లడటం... వింతగా ఉంది! మళ్ళీ ఇన్నాళ్ళకి శ్రీలు పాట విన్నాను. ఈ ఆనందం నీ వల్లనే..." అన్నారు.

అత్తయ్య మాటల్లో ఏదో ఉద్వేగం. చిరు కంపనా తెలుస్తున్నాయి!

అత్తయ్య మొదటిసారిగా...అంత ఆప్యాయంగా పలుకరించటం...నా సంబరం అంతా ఇంతా కాదు..మనసు బొంగరమైపోయి ఆనంద నాట్యం చేసేసింది!

"శ్రీలు...నా శ్రీలు...ఎక్కడా పాడుతుందీ..?"

మెల్లగా, బలహీనంగా వినిపించిన ఆ మాటలకు అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడి తలలు తిప్పి చూశారు.

నిజంగా అద్భుతమే!

మామయ్యగారు గోడపట్టుకుని మెల్లగా అడుగులు వేస్తున్నారు!

"పెదనాన్నా..." అంటూ నీరజా, అత్తయ్యా, నాలుగడుగుల్లో వెళ్ళి ఇద్దరూ పట్టుకున్నారు.

ఇన్నాళ్ళూ మామయ్యగారిలో చూపు తప్ప మాట లేదు! ఆ చూపులో కూడా ఎదుటి వాళ్ళ మాటలు అర్థమైనట్లుగా ఏ భావం ఉండేది కాదు! ఎవరైనా ఇద్దరు పట్టుకుని నిలబెడితే తప్ప సొంతంగా లేవలేరు.

ఇప్పుడు ఇన్నాళ్ళకి లేచి నిలబడి అడుగులు వేయటం... మాట్లాడటం జరిగింది! శ్రీలక్ష్మి మరణంతో షాకికి గురై నిద్రావస్థలోకి వెళ్ళిపోయిన ఆయన మనసుకి ఈ రోజు శ్రీలక్ష్మి పాటతో మెలకువ వచ్చిందా..?!

నీరజ ఫోను చేయటంతో కాసేపటిలోనే హాస్పిటల్ నుండి ఇద్దరు డాక్టర్లు వచ్చారు. మామయ్యగారు ఎప్పటికి యధాస్థితికి వస్తారో... లేదో ఏమీ చెప్పలేమన్న డాక్టర్లు.... ఇప్పుడు తొందరలోనే ఆరోగ్యం కుదుటపడే సూచనలున్నాయని చెప్పారట! కాకపోతే వెంటనే మునుపటి విషయాలన్నీ గుర్తు చేయవద్దని... మెల్ల మెల్లగానే తెలియజేయాలని సూచించి మందులేవో మార్చి రాశారు.

ఆ రోజంతా ఇంట్లో హడావుడే! పండుగ వాతావరణమే!

శాంతమ్మ నా చేయి పట్టుకొని "రాత్రంతా ఇలా జరిగిందేమిటని ఏడుస్తూనే ఉన్నాను. తెల్లారేసరికి ఇంత ఆనందం! చిన్నమ్మ... అవునమ్మా చిన్నమ్మే తిరిగి వచ్చేసినంత సంబరంగా ఉంది...మిమ్మల్ని చూస్తూంటే..." అంది. "మీదీ చిన్నమ్మలా మంచి మనసు కాబట్టే మీకు కనపడ్డారు..." కళ్ళు తుడుచుకుంది.


"శాంతమ్మా శ్రీలక్ష్మి నీకో విషయం చెప్పమంది. రంగా ఎవరో కన్నడ అమ్మాయిని ఇష్టపడుతున్నానని చెప్పాడటగా! పెళ్ళికి ఏం అభ్యంతరం చెప్పకుండా అంగీకరించమని తన సలహాగా నీకు చెప్పమంది..." అన్నాను.

శాంతమ్మ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. "ఏమిటమ్మా నిజమా..?"

"నిజమే" అన్నాను.

శాంతమ్మ కళ్ళల్లో మళ్ళీ నీళ్ళు!

"ఆరోజు... నేనేదో పరధ్యానంగా ఉన్నానని చిన్నమ్మ కారణం అడిగితే రంగా చెప్పిన మాట చెప్పాను. వాడికీ...ఆ పెళ్ళి నాకిష్టం లేదని చెప్పలేదు గానీ....'మన భాష తెలీని అమ్మాయి కోడలైతే, మాటామంతీ ఉండదుగా' అన్నానంతే. ఇదే చిన్నమ్మ గారికే అప్పుడు చెప్పాను.



అది గుర్తుపెట్టుకుని నాతో చెప్పమని... ఆ తల్లి చెప్పిందా...?!"

నేనేం మాట్లాడకుండా నిశ్శబ్దంగా ఉండిపోయాను.

శాంతమ్మ పెదవుల మీదకు చిరునవ్వు వచ్చింది. "మొన్న రంగా వచ్చినప్పుడు చెప్పాడు. 'కోడలితో మాటలుండవని' సంశయం అక్కర్లేదమ్మా. తెలుగు బాగా నేర్చుకుని, తెలుగులో నీకు ఉత్తరం

రాయగలిగిన తర్వాతే మా పెళ్ళి జరుగుతుందని ఆ అమ్మాయి అందని చెప్పాడు."

"నీ పట్ల అంత గౌరవం చూపించే మంచి అమ్మాయి కోడలుగా వస్తే...ఏ సమస్యలూ ఉండవు. రంగా జీవితం సుఖంగా గడిచిపోతుంది!" అన్నాను.

అప్పుడు రజిత చెప్పిన సంబంధం గుర్తుకొచ్చి మనసులోనే నవ్వుకున్నాను.

"అవునమ్మా...నాకు మాత్రం అంతకు మించి ఏం కావాలీ?" అంది.

అప్పుడే అటుగా వచ్చిన ముత్యాలు "చిన్నమ్మ మళ్ళీ కనిపిస్తే....నాకు సెప్పాల్సిందే.." అంది.

"సరేగానీ....రెండు మాటలు అడగాలన్నావ్... ఏం అడగాలేమిటి?" అన్నాను.

"మీరే సెప్పండమ్మా చిన్నమ్మ కోసం పాణాలు పెట్టేవోళ్ళింతమంది ఉండగా...ఎవరూ లేనట్టు...అలా సెయ్యచ్చా..? కష్టాలు మణుసులకే గందా వస్తాయి... కడుపులో పెట్టుకుని కాపాడుకునే పెద్దమ్మగోరికి సెప్పు కోవాలగానీ పాణాలు తీసుకోవచ్చా... అందరూ ఎంత బెంగెట్టేసుకుంటారని ఆలోచన సెయ్యొద్దా..? ఇదే...ఈ మాటే గట్టిగా అడేగేయాల!" చేతులూపుతూ ముత్యాలు అన్న మాటలకి నేను విస్తుపోయాను!


పిచ్చమ్మ అంటారు గానీ ఎంత తెలివిగా మాట్లా డుతుందో ఒక్కోసారి!

నిజమే...ఆత్మహత్యలు చేసుకునేవాళ్ళు తమ బాధల గురించే కాకుండా...తమ మరణం కన్నవాళ్ళ కీ..అయినవాళ్ళకీ ఎంతటి తీరని దుఃఖాన్ని కలిగిస్తుందో... ఆలోచించగలిగితే, అలాంటి సాహసాన్ని చేయలేరు!

ఎలాంటి సమస్యలతోనైనా పోరాడా ల్సిందే తప్ప జీవితాన్నుండి పారిపోకూ డదు! జీవితాన్నే తృణ ప్రా యంగా వదిలేయగలి గినప్పుడు సమస్యలెందుకు భారమవుతాయి? ఇలా ఎందుకు ఆలోచించరు...? ఆలోచించనివ్వని ఆవేశమే ఆత్మ హత్యలకు కారణమౌతుందేమో! ఎలాంటి కష్టమైనా ప్రాణం కంటె ఎక్కువ కాదనే దృఢమైన అభిప్రా యాన్ని పిల్లలకు తల్లిదండ్రులే కలిగించాలి!

"స్వామీజీ చెప్పినప్పుడు 'ఆత్మలేమిటి..అలా చెప్ప టమేమిటి ఒట్టిదే...' అనిపించిందమ్మా, కానీ ఇప్పుడు మీరూ చిన్నమ్మ ఆత్మతో మాట్లాడానన్నారు కాబట్టి ఆత్మలనేవి నిజమేనని తెలిసింది!" అంది శాంతమ్మ.

ఒకరి మీద మనకున్న ఇష్టం, నమ్మకాన్ని బట్టి అభి





## పవర్ యోగా!

నడుమొంపుల వయ్యారాన్ని మరింత నాజూగ్గా ఉంచుకోవడం ఎలాగో శ్రియ చక్కగా వివరిస్తుంది. ఈ ఢిల్లీ డాల్ సన్నగోలుగా ఉండటానికి కారణమేంటని ప్రశ్నిస్తే ''పవర్‌యోగా'' అని సెలవిచ్చింది. ''ఇది మామూలు యోగాకన్నా శక్తిమంతమైనది. రెగ్యులర్‌గా చేసే అన్ని రకాల వ్యాయామాలు చేస్తూనే ఈ యోగాను చేయడం మంచిది. అలాగే సల్సా నృత్యం వల్ల కూడా చాలా ఉపయోగం ఉంటుంది. ఇతరత్రా ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా తిండి విషయంలో కట్టుబాట్లు మాత్రం తప్పనిసరి''అని సెలవిచ్చిందీ చిన్నది.

ప్రాయాలు మారిపోతాయి కాబోలు!

ముత్యాలు కూడా అంతే...రాత్రి స్వామీజీ మాటలు నిజం కాదని నాతోనే అంది. నేనీపూట చెబుతోంటే నిజమేనని నమ్మింది!

శ్రీలక్ష్మి ఆత్మ కనిపించటమనేది ఇంట్లో ఓ సంచలన వార్త అయింది!

ఆ సంచలానికి నేను కేంద్రబిందువయ్యాను!

***

నేను చేద్దామని అనుకుంటూండగా...సరిగ్గా అప్పుడే విష్ణు దగ్గర్నుండి ఫోను వచ్చింది.

నేను 'హలో' అనటం కూడా కేరింతలా కేక పెట్టినట్లుగా చేశానేమో, విష్ణు చాలా ఆశ్చర్యంగా ''ఏమిటంత హుషారుగా ఉన్నావ్... మొగలిపూల గాలి...అదేదో వానా...?''అనడిగారు.

నేను ''ముత్యాల వాన...'' అని అందించి ''అవును... చాలా హుషారుగా ఉన్నాను!'' అన్నాను.

''ఇదేం బాగా లేదు. అదేదో గాలీ, ముత్యాల వాన...నా సమక్షంలోనే అని చెప్పావ్...ఇప్పుడు నేను లేనప్పుడు అంటున్నావ్...నాకేం నచ్చలేదు!'' విష్ణు కంఠస్వరంలో తెచ్చిపెట్టుకున్న నిష్ఠూరం.

''అదేదో గాలి...కాదు...ఇప్పుడు అన్నారుగా 'మొగలిపూల గాలి' అని! 'మొగలిపూల గాలి ముత్యాల వాన'...ఈ చిన్నమాట పూర్తిగా అనటానికే అంత ఇబ్బందేమిటి..?'' అంటూ సరదాగా కోప్పడి ''మీ సమక్షంలోనే కాదు...మీ స్వరం విన్నా కూడా మనసులో మొ..ము... మొదలవుతుందని ఇప్పుడే గదా నాకూ తెలిసింది!'' అన్నాను.

మొ...ము...అంటే...షార్ట్ చేసి చెప్పానని అర్థమైంది కాబోలు విష్ణు పెద్దగా నవ్వారు.

''నువ్వు...ఎట్లైనా సమర్థించుకుంటావు... నీతో మాట్లాడటం కష్టం సుమా...!'' అన్నారు.

''నాకు మాత్రం ఇష్టం సుమా...'' అన్నాను.

ఇద్దరం నవ్వుకున్నాం.

''ఎవరిదో కాల్ వస్తోంది...తర్వాత చేస్తా'' అంటూ ఆపేశారు.

మళ్ళీ అరగంట తర్వాత చేశారు.

అత్తయ్య అన్నీ వివరంగా చెప్పారు కాబోలు... ''ఏమిటి సుజీ... చాలా వింతగా ఉంది!'' అన్నారు.

ఏం సమాధానం చెప్పాలో తోచక ఒక క్షణం మౌనంగా ఉండిపోయాను.

''శ్రీలక్ష్మి ఆత్మ ఏమిటి..నీకు కనుపించి మాట్లాడటమేమిటి..?! నమ్మలేకపోతున్నాను!''

''జోగేంద్ర స్వామికి కనిపించిందంటే నమ్ముతారుగా..?''

''లేదు...ఆ స్వామీజీ మీద నాకేం నమ్మకం లేదు. నాన్నగారికి ఆయన మాటంటే గురి! ఎంతో దూరాన ఉన్నా, ఇంట్లో జరిగిన విషయాలు చాలా కరెక్టుగా చెప్పగలుగుతారని నాన్నగారు అనుకునే వారు...''

''ఇప్పుడు నేను కూడా ఎవరికీ తెలియని విషయాలను శ్రీలక్ష్మి ఆత్మ ద్వారా తెలుసుకుని చెప్పగలిగినందుకే ఇంట్లో వాళ్ళంతా నమ్మగలిగారు! మీకెందుకంత ఆశ్చర్యం?''

''ఏంటి సుజీ...నా దగ్గిర కూడా...నిజం చెప్పవా?''

''ఏం...మీరు కూడా...అందరూ నమ్మిన నా మాటల్ని నిజమని నమ్మలేరా? నేను నిజాలే చెబుతానని నమ్మకం లేదా...?''

విష్ణు గట్టిగా నిట్టూర్చడం వినిపించింది.

''సరే...తర్వాత మాట్లాడుకుందాం గానీ... నాన్నగారి ఆరోగ్యంలో మార్పు రావటం... చాలా...చాలా ఆనందంగా ఉంది!'' అంటూ ఆ తర్వాత చాలా హుషారుగా మాట్లాడారు.

నన్ను విడిచి ఉండటం ఎంత కష్టంగా ఉందో చెబుతూ ఇంకెపుడూ అన్ని రోజుల ప్రయాణాన్ని పెట్టుకోననీ, ఒకవేళ తప్పనిసరి అయితే నేనూ వెంట రావాల్సిందేనని అన్నారు.

దూరంగా ఉన్నప్పుడు...ఒకరి పట్ల ఒకరికి ఉండే ఇష్టం ఇలా మాటల్లోకి ఉరికి ఉరికి వస్తుంది కాబోలు!

ఎంతో దూరాన ఉన్నా...ఇలా హాయిగా మాట్లాడుకోగలుగుతున్నామంటే... ఫోను కనిపెట్టిన మహానుభావుడికి కృతజ్ఞతలు చెప్పుకోవాలనిపించింది! ఆ మాటే విష్ణుతో అన్నాను.

''ఎప్పుడో కనిపెట్టిన మహానుభావుడి సంగతి వదిలేయ్...ఇప్పుడు ఇం...త బిల్లు కడుతున్న వాడికి 'థేంక్స్' చెప్పు...నీ పద్ధతిలో.... సరిపోతుంది...'' అంటూ పెద్దగా నవ్వారు.

విష్ణు పెద్దగా నవ్వుతున్నప్పుడు చూడటం ఎంత ఇష్టంగా ఉంటుందో, ఆ నవ్వును వినటమూ అంతే ఇష్టంగా అనిపించింది!

***

కృష్ణప్రసాద్ ఊరు నుండి వచ్చాడు. ఇంట్లో జరిగిన సంగతులు తెలిసే ఉంటాయి. కానీ నన్నేమీ అడగలేదు. మరునాడు నీరజ వచ్చి ''చిన్నన్నయ్య నీతో మాట్లాడాలట'' అని చెప్పి తను ఇనిస్టిట్యూట్‌కి వెళ్ళిపోయింది.

సోఫాలో కూర్చుని ''మీకు శ్రీలక్ష్మి ఆత్మ కనుపించిందని ఇంట్లో అంతా అంటున్నారు... వదినా నిజమేనా?'' సంశయిస్తున్నట్లుగా అడిగాడు.

''నిజమే'' పొడిగా జవాబు చెప్పాను.

''మా ఫ్రెండ్...డాక్టరే...ఆత్మల సబ్జెక్ట్...వాడికి చాలా ఇంటరెస్ట్. చాలా బుక్స్ చదివాడు. వాడు... మిమ్మల్ని కలిసి...కొన్ని విషయాలు తెలుసుకోవాలనుకుంటున్నాడు. ఎప్పుడు రమ్మని చెప్పను?'' అడిగాడు.

నేను తత్తర పడ్డాను...''ఇది కేవలం మన కుటుంబ వ్యవహారం. నలుగురికీ తెలియటం నాకు ఇష్టం లేదు....ఏదో అతను పొరపాటుగా విన్నాడని... లేక మీరే చెబితే....అది నిజం కాదని... చెప్పేయండి...అనవసరమైన ప్రచారం... ఎందుకూ?''

రజిత గుమ్మం దగ్గిరే వెనకే నిలబడి ఉంది కాబోలు... అప్పుడు ముందుకు వచ్చింది. 'పట్టుబడ్డావులే...' అన్న భావంతో పెదవుల పైకి చిరునవ్వు వచ్చింది!

రజిత వచ్చి కృష్ణప్రసాద్ పక్కనే కూర్చుని ''ఎందుకు సుజనక్కా...అలా భయపడుతున్నావ్? మాలాంటి వాళ్ళందరికీ... ఏదో చెప్పేసినట్లుగా కాకుండా, డాక్టర్లయితే ఖచ్చితంగా నిజాలే చెప్పాలనా..?'' అంది.

పెదవులపై అదే చిరునవ్వు...వ్యంగ్యంగా.

''డాక్టర్లయితే మాత్రం చెప్పటానికి భయమెందుకూ నాకు తెలిసిన విషయాలు చెప్పటానికి...'' చిరునవ్వుతో రజిత వేపు చూసి తర్వాత కృష్ణప్రసాద్‌తో అన్నాను. ''మీ ఫ్రెండ్ వచ్చి నాకు శ్రీలక్ష్మి ఆత్మ ఎలా కనుపించిందో... ఎలా మాట్లాడిందో వగైరా ప్రశ్నలు వేస్తాడు.... నేను చెబుతాను. ఇవన్నీ అతని ద్వారా ఎవరో నలుగురికీ, వాళ్ళ ద్వారా ఇంకెందరికో తెలియడానికి ఎంతో సేపు పట్టదు. శ్రీలక్ష్మి ఆత్మ ద్వారా నేను జరిగినవన్నీ చెబుతున్నానని తెలిస్తే... ఇంకేముందీ...

జనం వాళ్ళ సమస్యలు, జాతకాలు తెలుసుకోవటానికి మన ఇంటి ముందు క్యూ కడతారు. ఎంతో కొంత సంపాదించాలనుకునే వాళ్ళకైతే బాగానే ఉంటుంది గానీ మనకి మాత్రం తలనొప్పి వ్యవహారంలా తయారవుతుంది! అందుకే ఇంటి సంగతులు బయట వాళ్ళకి ఒక్కరికైనా సరే చెప్పటం నాకిష్టం లేదు!''

ఏదో ఆలోచిస్తున్నట్లుగా తల పంకించిన కృష్ణప్రసాద్ రెండు నిముషాలు మౌనంగా ఉండిపోయాడు.

''శ్రీలక్ష్మి ఆత్మ కనుపించటం...ఏవో చెప్పటం... చాలా విచిత్రంగా ఉంది...'' అన్నాడు.

''జోగేంద్రస్వామి ద్వారా ఇలాంటి విచిత్రాలు... మీకు అలవాటేగా...కొత్త కాదుగా..?'' అన్నాను.

''ఆ స్వామీజీ ఏదో జరిగినవన్నీ ఖచ్చితంగా చెబుతారనీ, జరగబోయేవాటికి మంచి సలహాలు ఇస్తారనీ...నాన్నగారు అనుకోవటమే... నాకేం నమ్మకం లేదు!'' కృష్ణప్రసాద్ కూడా సరిగ్గా విష్ణులాగే అన్నాడు.

ఏదో దూకుడుగా అనబోయిన రజిత ఎందుకనో నిగ్రహించుకుని ఊరుకుంది.

కృష్ణప్రసాద్ లేచాడు. రజిత కూడా వెనకే వెళ్తూ ఒక నిమిషం ఆగి ''నిజాల్ని...ఎవరైనా ఎన్నాళ్ళు దాయగలరులే...నిదానంగా తెలుస్తాయి...!'' అంది నా వేపు అదో రకంగా చూస్తూ.

''అవును...నిదానంగా అ...న్నీ తెలుస్తాయి...'' నేనూ తనలాగే మెల్లగా అన్నాను.

రజిత పాపం...ఏమిటో నా రహస్యాన్ని కనిపెట్టేశానని అనుకుంటోంది! ఇంకా నేను చెప్పాల్సింది చా..లా...ఉందని తెలిస్తే... ఏమౌతుందో...?!

***

సెల్ మోగుతుంటే చూశాను. అది రజితది. సోఫాలో మర్చిపోయినట్లుంది.

ఇందాకనే రజిత కృష్ణప్రసాద్‌తో తనూ వస్తానని, తనని ఎక్కడో డ్రాప్ చేయమని అడగటం విన్నాను. రజిత ఇంట్లో ఉండదని తెలుసు కనుక సెల్ వెంటనే పట్టుకెళ్ళి ఇవ్వాల్సిన పని లేదని ఊరుకున్నాను. కానీ వెంట వెంటనే మళ్ళీ మోగుతోంటే, తను బయటకెళ్ళిందని, ఇంట్లో సెల్ మరిచిపోయిందనే సంగతి చెబుదామని ఆన్ చేశాను.

''రజితమ్మా....నేను గురుస్వామిని... నాన్నగారు ఎంతకీ ఫోన్‌లో దొరకటం లేదని మీకు చేస్తోంటే... మీరూ తీయటం లేదేంటమ్మా.. నాన్నగారికి చెప్పండి...నాకు డబ్బు చాలా అవసరం. నేను రిస్క్ తీసుకుని సాయం చేస్తే... ఇప్పుడేమో బేరాలాడుతూ అదిగో ఇదిగో అంటున్నారు. ఎలాగైనా సరే వారం రోజుల్లో నాకు సర్దుబాటు చెయ్యాలని చెప్పండి.... లేకపోతే... మర్యాద దక్కదు...''

రజిత ఇంట్లో లేదనే సంగతి చెప్పే అవకాశమివ్వకుండా అతనెవరో గానీ ఒకటే దడదడలాడించేశాడు.

గురుస్వామి...ఆ పేరు ఎక్కడో విన్నట్లుందే... రెండు నిముషాలు ఆలోచించేసరికి గుర్తుకొచ్చింది.

ఆ సెల్ తీసుకుని...కాల్ వచ్చిన నెంబరుకు చేసి చాలా మెల్లగా ''రిజిస్ట్రేషన్ రోజే అంతా సెటిలయితే...మీకింకా ఇవ్వాలంటారేం?'' అనడిగాను.

''మామూలుగా అయితే అందిందమ్మా... కానీ... మాటపడాల్సి వస్తుందేమోనన్న భయం లేకుండా ఉపకారం చేసినందుకు నాకు ఇస్తానన్న మొత్తం....దాని గురించమ్మా నేను చెబుతున్నది...''

''సరే...చెబుతాను...'' పొడిగా సమాధానం చెప్పి ఆపేశాను. తర్వాత ఆ నెంబర్లను డిలీట్ చేసేశాను. అతనితో రజిత ఎక్కువ సార్లు మాట్లాడలేదేమో... అందుకనే నా గొంతు గుర్తుపట్టలేకపోయి ఉండొచ్చు.

అతని మాటలు వినగానే నాక్కలిగిన అనుమానానికి... మళ్ళీ నేను చేసినపుడు ఆధారం దొరికింది! అయిదు నిమిషాలు అలాగే విభ్రాంతితో ఆలోచిస్తూ ఉండిపోయాను. తర్వాత ముత్యాలును పిలిచి, సెల్ ఇచ్చి రజిత రాగానే ఇమ్మని చెప్పాను.

***

అత్తయ్య నాతో చనువుగా మాట్లాడటం... ఇంట్లో వచ్చిన ఆనందకరమైన మార్పు!

అత్తయ్య...శాంతమ్మకి వంట గురించి ఏం చేయాలో చెప్పేటప్పుడు నేను గానీ ఉంటే...నా ఇష్టాలేమిటో అడుగుతున్నారు. ఇంటి ముందు, వెనుక ఎండిపోయిన మొక్కల్ని తీయించేటప్పుడు, అక్కడ ఏ మొక్కలు తెప్పించి నాటించాలో నన్ను సలహా అడిగారు! ఇలా ఇంటికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ అత్తయ్య నన్ను సంప్రదిస్తున్నందుకు కాదు... అలా అభిమానం చూపిస్తున్నందుకు మాత్రం నాకు చాలా సంబరంగా ఉంది!

ఇదంతా...నా వెనుక ఉన్న ఆస్తిపాస్తుల్ని చూసి అత్తయ్యకు కొత్తగా కలిగిన అభిమానమని రజితలాంటి వాళ్ళు అనుకుంటే అనుకోవచ్చు గానీ...నిజం నాకు తెలుసు. అత్తయ్య తన అంతరంగమేమిటో ఈ విషయాలన్నీ తెలియక ముందే నేను జ్వరంతో మంచం మీద ఉన్నప్పుడు స్పష్టం చేశారు! నేను విశ్వనాథంగారి అమ్మాయి సుజనగానే అందరి అభిమానాన్ని పొందగలిగాను! ఈ సంతృప్తీ, ఆనందం చాలు!

ఆ రోజు ఈ ఇంటిని భగవంతుడే కాపాడాలంటూ దండం పెట్టి విసురుగా వెళ్ళిపోయిన కోదండంగారు ఇప్పట్లో రారేమోనని అనుకున్నాను. నా అంచనా తప్పయింది. తోటలో కాసినవని నాలుగు బుట్టల నిండా పళ్ళు, కూరగాయలు తీసుకొని వచ్చారు.

''ఏంటి మామయ్యా...ఈ మధ్య ఇన్‌స్పెక్షన్స్ కొంచెం ఎక్కువయ్యాయి...'' చిరునవ్వుతో కృష్ణప్రసాద్ అన్నాడు.

''ఇన్‌స్పెక్షన్ ఏంటిరా..?'' కొంచెం ఆశ్చర్యంగా అడిగారాయన.

''అదే మామయ్యా...ఇక్కడ మీ అమ్మాయికి సౌకర్యంగా ఉంటోందో లేదా అని తనిఖీ..''

''భలేవాడివిరా...'' అంటూ బోళాగా నవ్వేశారు. ''రాకపోతేనేమో...పిల్లనిచ్చినవాడు చూసి పలుకరించి పోదామనైనా రావటం లేదంటారు. వస్తేనేమో...ఇలా! ఏమైనా అంటార్రా... పిల్లనిచ్చినవాడు ఈగ.... పుచ్చుకున్నవాడు పులి అన్నారందుకే! అయినా నేను వియ్యంకుడిగాకాదు, చెల్లెలింటికి వస్తున్నాను!''


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్: 040 - 23747777, 9399999999

FREE online Registration &
Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com



అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, విజయవాడ, గుంటూరు, తెనాలి, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, ఖమ్మం, ఒంగోలు

నెల్లూరు, తిరుపతి, కర్నూలు, (చెన్నయ్) టి.నగర్, బెంగుళూర్, సేలం, హుబ్లీ, వెల్లూరు, తిరుచి, పాండిచ్చేరి, ఈరోడ్, ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, బయానగర్, కోయంబత్తూరు.


''మేనమామవి కదా... పరిహాసం చేస్తున్నాడు...'' చిన్నత్తయ్య నవ్వుతూ అని శాంతమ్మని పిలిచి బుట్టల్లోని పళ్ళు, కూరగాయలు సర్దమని పురమాయించారు.

''ఇక్కడ లేనట్లుగా ఇలా పళ్ళు కూరగాయలు తేవటం కాకుండా, ఖర్చుపెట్టుకోమని కూతురికి అయిదో, పదో ఇవ్వొచ్చుగా...?'' అంది రజిత.

''రూపాయలా...మామయ్య వల్ల కాదు...ఆ నాన్న పరంధామయ్య అయితే ఇవ్వగలరేమో!'' కృష్ణప్రసాద్ పరిహాసం చేశాడు.

''చూడు నాన్నా... బావ ఎలా ఎగతాళి చేస్తున్నాడో...! రూపాయలట! నేనెప్పుడు లక్షల్లోనే ఖర్చు పెట్టాను...'' మూతి ముడుస్తూ అంది.

కృష్ణప్రసాద్ నిట్టూర్చాడు. ''అందుకే ఆ పరంధామయ్యగారి పని గోవిందా అయింది! ఇక్కడ మాత్రం అలా చేయకు తల్లీ...'' నవ్వుతూ అని తనకి టైమయిందంటూ అత్తయ్యకీ, కోదండంగారికీ చెప్పి వెళ్ళిపోయాడు.

''నువ్వు చంద్రప్రసాద్, మీనాక్షిదేవి గార్ల కోడలివి! అలా పేదగా మాట్లాడటం బావుండదు! ఇంకెప్పుడూ అలా మాట్లాడకు...'' రజితను కోదండంగారు సరదాగా మందలించారు.

''అయ్యో నీకేం తెలీటం లేదు నాన్నా.... నిజంగానే ఈ ఇంట్లో నేనే పేదదాన్ని...ఎవరికీ అక్కర్లేనిదాన్ని కూడా! చివరకు చూడు...శ్రీలక్ష్మి అక్క ఆత్మ కూడా నాకు కాకుండా సుజనక్కకే కనుపించింది!'' సరదాగా

అన్నట్లుగానే ఫిర్యాదు చేసింది.

ఆయన గట్టిగా నిట్టూర్చారు. "మీ అత్తయ్య చాలా అమాయకురాలమ్మా! ఎవరైనా ఇట్టే బుట్టలో పెట్టేయొచ్చు! లేకపోతే ఏమిటి... ప్రాణం పెట్టే అత్తకీ, కన్న తండ్రికీ, తోడబుట్టిన చెల్లెలికి కాకుండా ఇంకెవరికో కనుపించి శ్రీలక్ష్మి ఆత్మ మాట్లాడిందంటే నమ్మేస్తోంది! ఎక్కడో ఏదో రెండు విషయాలు తెలుసుకుని రుజువులుగా చూపిస్తే సరిపోతుందా..?" నావేపు ఓరగా ఓ చూపు విసిరి అన్నారు.

రజిత కూడా ఏదో పరిశోధిస్తున్నట్లుగా నన్ను పట్టి పట్టి చూస్తోంది.

"ఆ స్వామీజీ అనవసరంగా అందర్నీ భయపెట్టేశాడు. ఏమీ లేదని తేలిందిగా! ఎవరికి కనుపించి చెబితే మాత్రం ఏంలే..అన్నింటి కంటే మంచి విషయం ఆయన ఆరోగ్యంలో మార్పు రావటమే!"

అత్తయ్య ఆనందంగా అన్న ఆ మాటలు కోదండంగారికీ, రజితకూ ఏ మాత్రం రుచించలేదని తెలుస్తోంది.

కోదండంగారు నా వేపు అదో రకంగా చూశారు. మునుపు ఆయన చూపుల నుంచి నా పట్ల అభిమానం ధారలుగా ప్రవహించేది! ఇప్పుడు బంద్ అయింది. ఏ రకంగా నైనా నన్ను గిచ్చాలనే కాంక్ష స్పష్టంగా కనిపిస్తోంది.

చీపురు ముల్లులా ఆయన చూపులు గుచ్చుకుంటున్నట్లుగా అసౌకర్యంగా, చిరాగ్గా ఉండేసరికి లేచి వెళ్ళిపోదామని అనుకుంటూండగా ఆయన ఓ మాట అడిగారు.

"ఏమమ్మా....సుజనమ్మా...మా అమ్మాయి మళ్ళీ కనిపించలేదా?"

పట్టుబట్టినట్లుగా సంభాషణను ఆయనే ఆ విషయం దగ్గరకు తీసుకువస్తే...నేను కాదనడం ఎందుకూ...ఆయన ముచ్చట తీర్చాల్సిందే!

"మీకు తెలిసినట్లే అడిగారు...రాత్రే మళ్ళీ కనుపించింది బాబాయ్‌గారూ..." అన్నాను.

అత్తయ్య, చిన్నత్తయ్య ఒక్కసారిగా ఉలిక్కిపడి "నిజమా..?!" అన్నారు.

"సుజనక్కా....నాకు తెలియక అడుగుతున్నానూ.... మా అక్క ఎలా కనుపిస్తోందీ? మామూలుగా బట్టలవీ కట్టుకుని మనలాగే ఉందా...?" నవ్వును నొక్కి పెడుతున్నట్లుగా పెదవుల్ని బిగపట్టి ఓరగా చూసింది.

ఎందుకోగానీ అప్పుడప్పుడూ సుజనక్కా అంటూ ఉంటుంది!

సినిమాల్లో చూడటం లేదా రజితా...అచ్చం అలాగే తెల్లని బట్టల్లో..గాలిలో తేలుతున్నట్లుగా అస్పష్టంగా... మాట మాత్రం చాలా స్పష్టంగా వినిపిస్తుంది!"




కోదండంగారు చురుగ్గా చూశారు. "నీకేదో కావాలి...అది మనసులో పెట్టుకుని ఇలా కట్టు కథలు చెప్పే బదులు...స్పష్టంగా నీ ఉద్దేశ్యం చెప్పేయవచ్చుగా..." మాటల్లో కరుకుదనం.

నేనూ ఆయన వేపు నిశితంగా చూస్తూ "అదేమిటో బాబాయ్‌గారూ..శ్రీలక్ష్మికి ముందే తెలిసినట్లుగా మీరు కట్టు కథలంటారని చెప్పింది. అందుకే... మీకు రుజువుగా మీకు మాత్రమే తెలిసిన విషయం తనకీ తెలుసునని... మీతో చెప్పమంది. జులపాల జగ్గడు, మరిడమ్మ బావి దగ్గర జరిగిన సంగతి..." అంటూ నేను చెప్ప బోతుండగానే కోదండంగారు ఆగ్రహావేశాలతో అడ్డు వచ్చారు.

"ఏమిటీ నీ ఉద్దేశ్యం..ఏదో రెండు మాటలు పట్టుకుని నన్ను బెదిరించాలనుకుంటున్నావా? అర్థం పర్థం లేకుండా ఏం మాట్లాడుతున్నావ్?"

చూపులతోనే నన్ను చీల్చి చెండాడుతున్నట్లుగా చూశారు.

"ఏమిటి నాన్నా...మరిడమ్మ బావి అంటోందేమిటీ?" రజిత ఆరా తీసింది.

అందరూ నా వేపు చూశారు.

"ఏమిటి బాబాయ్‌గారూ...మీకూ తెలియదా? ఈ మాటే చెప్పమంటే...మీకు తెలుసనుకొని నేను వివరం అడగలేదు. ఈ సారి కనిపిస్తే అడుగుతాలెండి..." అన్నాను.

చిన్నత్తయ్య ఏదో జ్ఞాపకం తెచ్చుకొంటున్నట్లుగా "అవునూ..మరిడమ్మ బావి అంటే... మన ఊరు చెన్నూరులో ఉందిగా..." అన్నారు.

"దాని సంగతేమిటత్తయ్యా?" అడిగాను.

"మునసబుగారు వాళ్ళ పొలాల దగ్గర నుయ్యి తవ్వించారు. గూడెంలోని జనమంతా ఆ బావి నీళ్ళే వాడుకునే వాళ్ళు. కొండయ్య అని ఉన్నాడ్లే..అతని భార్య గొడవపడి ఆ బావిలో పడి ప్రాణాలు తీసుకుంది. తర్వాత ఇంకెవరో కూడా ఇద్దరు చనిపోయేసరికి...మరిడమ్మ ప్రేతమై తిరుగుతూ బలి తీసుకుంటోందని ప్రచారం జరిగి అటువేపు ఎవరూ వెళ్ళకుండా ఆ బావిని పాడు పెట్టేశారు. కొండయ్య భార్య పేరుతో దానికి మరిడమ్మ బావి అని పేరు వచ్చింది. అక్కడికి కొంచెం దూరంలోనే జోగేంద్ర స్వామికి ఆశ్రమం కట్టారుగా. ఆయన వచ్చినప్పుడు...ఆ నాలుగైదు రోజులే అటువేపు జనం తిరుగుతుంటారు..." చిన్నత్తయ్య చెప్పుకొచ్చారు.

"మరిడమ్మ బావి దగ్గర జరిగిన సంగతేమిటో..." అత్తయ్య ఆలోచిస్తున్నట్లుగా పైకే అనుకున్నారు.

"ఆ అమ్మాయి...ఏదో అంటే... నిజమనుకుంటున్నావా?" కోదండంగారు కోపంతో ఊగిపోయారు.

"నీకూ తెలియని సంగతి అయితే...కోపం ఎందుకూ?" అత్తయ్య ఆశ్చర్యంగా అన్నారు.

ఇక అక్కడ ఉండడం ఎందుకని వచ్చేస్తుంటే... సూదుల్లాంటి కోదండం గారి మాటలు వెనకే వచ్చి తాకాయి.

"చూస్తుండు మీనాక్షీ...కొంచెం కొన దొరగ్గానే మొత్తం బయటకు లాగి అసలు కథేమిటో తెలుసుకుని ఆట కట్టిస్తాను...!" కోదండంగారు శపథం చేశారు.

"సరేలే...కత్తిని తీసి కంపలో పడేసి, ఏకును తీసి పొడుచుకుంటానన్నడట...! అలా ఉన్నాయి నీ మాటలు...స్వామీజీ ఎందుకలా చెప్పారో కనిపెట్టకుండా, ఇంకెవరి ఆటో కట్టిస్తాననంటున్నావు.." చిన్నత్తయ్య గొణిగినట్లు అన్న మాటలు వినిపించాయి.

కోదండంగారి మాటల్ని తేలిగ్గానే తీసి పారేశాను. ఆయన్ని ఆడించే పాచిక నా చేతిలో ఉంటే... ఆయన చేసేదేముంది... మనసులో నవ్వుకున్నాను!

మరునాడే విష్ణు వచ్చారు. ముందుగా చెప్పలేదు. ముఖ్యమైన ప్రాజెక్టు అనుకున్నట్లుగా ఫైనలైజ్ అవుతున్న స్థితిలో తప్పనిసరిగా అక్కడ ఉండాల్సినా...మామయ్యగారి ఆరోగ్యంలో మార్పు వచ్చిందనే మాట విన్నాక... వెంటనే చూడాలనిపించి వచ్చేసారని అన్నారు.

మామయ్యగారి దగ్గర కూర్చున్న అరగంట సమయంలో మామయ్యగారు ఏం మాట్లాడలేదు గానీ విష్ణుని చూసి పలకరిస్తున్నట్లుగా పెదవుల మీదకు చిరునవ్వు వచ్చింది. నా వేపు ఒక నిముషం తదేకంగా చూశారు. మెల్లగా ఏదో మాట్లాడబోయారు గానీ స్పష్టంగా మాట రాలేదు. ఎక్కువగా పలుకరించవద్దన్న డాక్టర్ల సలహా వల్ల మౌనంగా ఉండిపోయాం.

ఆ తర్వాత గదికి వచ్చాక...

"నాకు బాగా ఇష్టమైన మీరిద్దరూ అమ్మ, నువ్వు ఇన్నాళ్ళకు ఒక చోట కూర్చోవటం... మాట్లాడుకోవటం...నిజంగా నాకు కన్నుల పండుగలా ఉంది..." విష్ణు అన్నారు.

"నాకూ అంతే...ఇన్నాళ్ళకు మనసు నిండిన అనుభూతి!" ఆనందంగా అన్నాను.

"ఇప్పుడు చెప్పు...అసలు జరిగిందేమిటి..?"

"అసలేమిటి...కొసరేమిటి...రెండు కథలేం లేవు. ఒకటే, మీరు విన్నదే!"

"అమ్మా వాళ్ళంతా నమ్మారని...నాకూ అదే చెబుతున్నావా? చెప్పు సుజీ..."

"సచ్ ఫై...జీ... శ్రీలక్ష్మి చెప్పిందే నేను చెబుతున్నా. అంతా శ్రీలక్ష్మి ఆదేశమే..నా సొంత పెత్తనం రవంతే!"

"సరే...నీకిష్టమైనప్పుడే చెబుదువుగాని..." అంటూ నిట్టూర్చారు. "నేను మళ్ళా రెండు రోజుల్లోనే వెళ్ళాలి. అంతా అనుకున్నట్లుగా జరుగుతోంది. తొందరలోనే ఒక గాడిలో పడుతుంది కాబట్టి కొంచెం రిలాక్స్‌డ్‌గా ఉండొచ్చు..."

"అప్పటికి నేను చాలా బిజీ అవుతాను!"

"నువ్వా..? అదేంటి..?"

"అవును...నేనే! ఒక పెద్ద ప్రాజెక్టు ఆలోచనలో ఉంది. దాని కోసం ఒకరు మొదటి బోణీగా పదెకరాల మాగాణిని విరాళంగా ఇచ్చారు. అమ్మ బంగారాన్నీ, ఆస్తినీ కూడా దీని కోసమే వినియోగించాలని... అనుకుంటున్నాను.. మీతో, నాన్నగారితో చర్చించాకే అనుకోండి..."

"ఎవరు...ఎవరు నీకు అంత భూమిని విరాళంగా ఇచ్చారు? నిజమేనా?"

"నిజమే...పేరు ఇప్పుడే చెప్పలేను ఎందుకంటే కేవలం వాగ్దానమే ఇచ్చారు. పక్కాగా రాసి ఇచ్చాక వివరాలు చెబుతాను."

(ఇంకా ఉంది)



# కలవారి కోడలు

- గోగినేని మణి

16వ వారం

''ఏమిటో...ఎందుకిలా చేస్తున్నావో నాకేం అర్థం కావటం లేదు!''

''చెప్పానుగా...డెరెక్షన్ అంతా శ్రీలక్ష్మిది... యాక్షన్ మాత్రమే నాదని!''

''అబ్బా...మళ్ళీ అదే పాటా....?!'' తల పట్టుకున్నారు.

నాకు నవ్వొచ్చింది.

''అది మహారాణీ కిరీటం కాదు... ముళ్ళ కిరీటం...అని అప్పుడెప్పుడో ఒకసారి మీరు ఎవరితో అన్నారో గుర్తు తెచ్చుకోండి...''

ఉలిక్కిపడిన విష్ణు నా వేపు ఆశ్చర్యం చూసి...నా రెండు భుజాలు పట్టుకుని ఊపేస్తూ..

''నేను అప్పుడెప్పుడో శ్రీలక్ష్మితో అన్నాను. నీకు ...నీకెవరు చెప్పారు?'' అడిగారు.

''శ్రీలక్ష్మి నాతో చెప్పిందని ఇప్పుడైనా నమ్ముతారా?''

''నమ్ముతాను...అసలు సంగతేమిటో నువ్వు చెప్పడం లేదని!'' నిట్టూరుస్తూ అన్నారు.

''అసలు సంగతేం లేదని నేనంటుంటే మీరు ఉందంటున్నారు! అదేమిటో కనుక్కుని నా ఆట కట్టిస్తానని మీ మామయ్య అప్పుడే ఛాలెంజ్ చేశారు... మీరూ ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టండి... ఏం తెలుసు కోగలుగుతారో చూదాం మరి!''

ఏదో పట్టుకుందామన్నట్లుగా విష్ణు నావేపు ఆరాగా చూస్తుంటే...నేను చిరునవ్వు దాచుకుంటూ చూపులు మరో వేపుకు తిప్పుకున్నాను.

***

''వదినా...విష్ణు అన్నయ్య శ్రీలక్ష్మి ఎప్పుడైనా మాటల మధ్య మహారాణి కిరీటం...అంటూ ఏమైనా నీకు చెప్పిందా అనడిగారు... ఎందుకలా అడిగాడం టావ్?'' నీరజ నన్ను అడిగింది.

అయితే విష్ణు నిజంగానే పరిశోధన మొదలు పెట్టారు కాబోలు! మనసులోనే నవ్వుకున్నాను.

మొన్న మొన్నటి వరకూ అత్తయ్య నన్ను పలుకరించనే లేదు. చిన్నత్తయ్య ఎప్పుడైనా అవసరానికి పలుకరించటం తప్ప నాతో కూర్చుని కబుర్లు చెప్పటం ఉండదు. నీరజే నాతో కబుర్లు చెబుతూం టుంది అందుకే.. శ్రీలక్ష్మి విష్ణు అన్న మాటల్ని నీరజతో చెప్పి ఉంటే..మాటల మధ్య నీరజ నాతో అందేమోనని విష్ణు ఆరా తీశారన్నమాట!

మీరంత తేలిగ్గా తెలుసుకోలేరులే..విష్ణు నుద్దేశించి మనసులోనే అనుకున్నాను.

''ఏం చెప్పావు?'' అని నీరజను అడిగాను సమాధానం నాకు తెలిసిందే అయినా.

''శ్రీలక్ష్మి అలా చెప్పినట్లు నాకేం గుర్తు లేదని చెప్పాను. ఇంతకీ..'' నీరజ మాటలకు మధ్యలో అడ్డం వచ్చి ''ఏదో గుర్తుకొచ్చి అడిగి వుంటారేమో.. నాకూ తెలియదు..'' అనేశాను.

***


ఎవరూ లేని ఒక పెద్దావిడను మనింట్లో ఉండడటానికి తీసుకురావచ్చునా అని అత్తయ్యను అనుమతి అడిగాను... ఏదయినా అత్తయ్యకు ముందుగా చెప్పాలి కదాని.

''బంధువులా...?'' అనడిగారు.

కాదని అన్నాను గానీ అంతకు మించి ఏం చెప్పాలో తెలియక అప్పటికి మౌనంగానే ఉండిపోయాను. అత్తయ్య కూడా ఇంకేం అడగకుండా ''దాని దేముంది...మనతోనే ఉండొచ్చు...ఎవరూ లేరని అంటున్నావుగా...'' అన్నారు.

అక్కడే ఉన్న రజిత మాత్రం నా వేపు గుర్రుగా చూసింది. రోజు రోజుకి నీ పెత్తనం చాలా ఎక్కువై పోతోందే అని ఆచూపుకి అర్థం అయి వుంటుందని నాకనిపించింది!

నేనిక ఆలశ్యం చేయకుండా డ్రైవరుకు అడ్రస్ ఇచ్చి తీసుకు రమ్మని చెప్పి పంపించాను. అరుంధతమ్మగారు వచ్చాకనే విష్ణుకు చెప్పవచ్చునుకున్నాను. కానీ జరిగింది ఇంకొకటి! ఆవిడను ఎవరో తీసుకు వెళ్ళారని డ్రైవరు తిరిగి వచ్చి చెప్పేసరికి హతాశురాలినయ్యాను!



ఎవరు...ఎక్కడికి తీసుకెళ్ళారనే ప్రశ్నలకు డ్రైవరు సమాధానం చెప్పలేకపోయాడు. ఆవిడ ఆచూకీ ఎవరూ చెప్పలేదట. ఊళ్ళో ఎక్కడైనా ఉండొచ్చని ఊళ్ళో వాళ్ళు అంటే ఊరంతా తిరిగి చూశాడట. గుడి దగ్గర ఆడుకుంటున్న పిల్లల్లో ఒకడు ప్రసాదయ్యగారు కారులో ఎక్కించుకుని తీసుకెళ్ళారని మాత్రం చెప్పాడట.

కొంచెం ఆలశ్యం జరిగింది..ఇదేమిటిలా జరిగిందనుకుంటూ మధనపడ్డాను.

ఆ సాయంకాలం విష్ణు అలా ఉన్నావేం అనడిగితే "ఒక్కోసారి వెంటనే చేయాల్సిన పనులకు కాలయాపన చేస్తే సరిదిద్దుకోలేని పొరపాట్లు జరిగిపోతాయని తెలిసి వచ్చి... దిగులుగా ఉంది" అన్నాను. వెంటనే "మీ పరిశోధన ఎంత వరకూ వచ్చింది...?" అడిగాను.

"నీ అంత కాకపోయినా, నీ తెలివితేటల్లో సగమైనా నాకున్నాయని నిరూపించుకోవటానికి ఏదో...నా తంటాలేవో పడుతున్నాను.." అన్నారు నవ్వుతూ.

సరే..ప్రొసీడవ్వండి...నాకేం అభ్యంతరం లేదు.. బెస్టాఫ్ లక్ చెబుతున్నాను..." అంటూ నేనూ నవ్వాను.

"సుజీ...ఎల్లుండికి నేను ఫ్లైట్ టికెట్ కన్‌ఫరమ్ అయింది. ఈ రోజు మా బంధువులొకరిని హాస్పిటల్‌లో చేర్పించాను.... చెప్పటం మరిచిపోయాను. రేపే డిస్చార్జ్ చేస్తే సరేసరి...లేకపోతే నువ్వు కొంచెం కనిపెట్టి చూడాలి. ఏ విషయమూ డాక్టరు రేపు చెబుతామని అన్నారు..." ఆవులిస్తూ అన్నారు.

"నేను "అలాగే..." అన్నాను.

***

సాయంకాలం విష్ణు ఫోను చేశారు. "సుజీ... నిన్న చెప్పానుగా హాస్పిటల్‌లో ఒకరిని చేర్పించానని. ఈరోజు ఇంటికి తీసుకెళ్ళొచ్చని చెప్పారు. నేను కాసేపటిలో తీసుకువస్తున్నాను. ఎవరో ఒకరు కొంచెం కనిపెట్టి చూస్తుండాలి కాబట్టి ప్రస్తుతానికి శాంతమ్మ గదిలో బెడ్ వేయించు. ఆమెకి అమ్మ వయసే ఉంటుంది. నువ్వూ, నీరజా వెళ్ళి ఆమెకి కావలసిన వస్తువులు, చీరెలూ అవీ కొని తేవాల్సి ఉంటుంది. అమ్మకి చెప్పు..." అంటూ ఫోన్ పెట్టేశారు.

అత్తయ్యకు చెప్పగానే "ఎవరై ఉంటారూ..." అని ఆలోచించి "ఇప్పుడు వెంటనే కొని తేవాల్సిన పని లేదులే...అవసరాన్ని బట్టి తేవొచ్చు. ప్రస్తుతానికి నావి కొత్తవి కొన్ని ఉన్నాయి.." అన్నారు.

అక్కడే ఉన్న రజిత చిటపటలాడింది. "నిన్న నువ్వు ఎవరినో తీసుకు వస్తానని అన్నావు. ఈ వేళ పెదబావ ఎవరినో తీసుకువస్తున్నానని అంటున్నాడు. చివరకు ఈ ఇల్లు అనాథాశ్రమంలా తయారవుతుందేమో!"

నేనేం మాట్లాడలేదు.

"ఎవరో ముఖ్యమైన వాళ్ళే అయి ఉంటారు. లేకపోతే విష్ణు ఇంటికి ఎందుకు తీసుకువస్తానని అంటాడు! ఇంత మాత్రానికే మనకొచ్చే ఇబ్బంది ఏం ఉంటుంది?" అత్తయ్య అన్నారు.

ఏం అనలేనట్లుగా రజిత నా వేపు కొరకొర చూసింది.

రెండు రోజుల క్రితం అత్తయ్య నాతో మాటల మధ్య "నీ ద్వారా శ్రీలక్ష్మి కబుర్లు వింటూంటే మళ్ళీ శ్రీలక్ష్మి ఈ ఇంటిలో తిరుగుతున్నట్లుగా సంతృప్తిగా ఉంది! శ్రీలక్ష్మిలా నువ్వూ నన్ను 'అత్తమ్మా' అనే పిలవాలి!" అన్నారు.

ఆనందంతో నా కళ్ళు తడి అయ్యాయి.

ముత్యాలు, శాంతమ్మ లాంటి వాళ్ళు శ్రీలక్ష్మిని పిలిచినట్లే నన్నూ 'చిన్నమ్మా' అనటం... ఇవన్నీ రజిత మనసును రగిలించే విషయాలే! ఎప్పుడు అవకాశం దొరుకుతుంది... ఎలా దాడి చేయాలి..అన్నట్లుగా కనుపిస్తోంది తనను చూస్తుంటే! ఆ విషయం నాలుగు రోజుల్లోనే నిరూపణ అయింది కూడా!

మేడమీది గదిలో నుండి ఒక సింగిల్ కాట్‌ను క్రిందకు తెప్పించి వంటగదిలో అటు పక్క నుండే శాంతమ్మ గదిలో అత్తయ్య వేయించారు.

నా మనసులో ఒక అనుమానం వచ్చింది. వెంటనే విష్ణుకు ఫోన్ చేసి "అవునూ...మీరు తీసుకు వస్తున్న ఆమె పేరు అరుంధతమ్మ కాదు గదా?" అనడిగాను.


"కాదు గదా ఏమిటి...పేరు అదే...ఇంతకీ నీకెలా తెలుసూ?" ఆశ్చర్యంగా అడిగారు.

నేను చాలా ఉద్వేగంతో "అయితే ఆమెను చెన్నూరు నుండి తీసుకు వచ్చింది మీరేనా?" అనడిగాను.

"అవును..." అనగానే చాలా రిలీఫ్‌గా అనిపించింది. ప్రసాదయ్య అంటే....విష్ణుప్రసాద్ అన్నమాట!

"నేను అరుంధతమ్మగారిని తీసుకురమ్మనీ డ్రైవరును చెన్నూరు పంపించాను. వాడేమో ఎవరో ప్రసాదయ్యగారు తీసుకెళ్ళారంట...అని కబురు తీసుకు వచ్చారు. ప్రసాదయ్య అంటే ఎవరో పెద్దాయన అనుకున్నాను. మీరే అయివుండొచ్చనే ఆలోచన రాలేదు..." పెద్దగా నవ్వాను. "మీరు మొన్న ఎవర్నో హాస్పిటల్‌లో చేర్పించానంటే ఎవరో అనుకున్నాను. ఆరోజే తెలిసి ఉంటే నేనీ రెండు రోజులూ ఇంత బాధపడేదాన్ని కాదుగా!"

"మేం చిన్నప్పుడు..అరుంధతి అత్తయ్య వాళ్ళింటి దగ్గర ఆడుకునేవాళ్ళం. నేను అటు వేపు





## మూడు పాత్రల్లో..

'రోబో' తర్వాత రజనీకాంత్ చేస్తున్న చిత్రం రాణా. ఈసినిమాలో ఈయన త్రిపాత్రాభినయం చేయనున్నారట. అప్పుడెప్పుడో తమిళంలో 'మూన్రు ముగమ్' సినిమాలో త్రిపాత్రాభినయం చేశారు. తర్వాత ఇన్నాళ్ళకు మళ్ళీ మురిపించనున్నారు. రవికుమార్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో నాయికగా ముందు త్రిషను అనుకున్నారు. కానీ ఆ ఛాన్స్‌ను దీపికా పడుకునే కొట్టేసింది. మరో నాయికగా అనుష్క పేరు వినిపిస్తోంది. అదే నిజమైతే సౌత్ ఇండియన్ సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో జోడీ కట్టే అవకాశం అనుష్కను వరించినట్టే.

పనిమీద వెళ్ళి చెన్నూరు మీదుగా వచ్చాను. మామయ్య వాళ్ళింట్లో కూర్చుని తిరిగి వస్తుంటే గుడి దగ్గర అత్తయ్య కనిపించింది. చాలా దయనీయమైన స్థితిలో ఉంది....అందుకే తీసుకు వచ్చేశాను. అత్తయ్య ఆరోగ్యం క్రమేపీ మెరుగుపడాల్సిందే తప్ప వెంటనే చేసేదేం లేదని మందులు రాసిచ్చి ఇంటికి తీసుకువెళ్ళొచ్చు అని డాక్టరు అనటంతో ఇంటికి తీసుకు వస్తున్నాను.''

''ఇంతకీ అత్తయ్యనెందుకు ఇంటికి తీసుకురావాలని అనుకున్నావ్...అసలు నీకెలా తెలుసు?'' మళ్ళీ వెంటనే అడిగారు.

''శ్రీలక్ష్మి చెప్పింది మనింటికి తీసుకురమ్మని. లేకపోతే ఆవిడ నాకెలా తెలుసు...నేనెప్పుడూ చూళ్ళేదు కూడా!''

నా మాటలకు విష్ణు ''అబ్బా...మళ్ళీ అదేపాటా...'' అన్నారు. తలకూడా పట్టుకున్నారేమో అని ఊహించి నవ్వుకున్నాను.

కారులో నుండే మాట్లాడుతున్నారు కదా, రెండు నిమిషాల్లోనే ఇంటికి వచ్చేశారు. అత్తయ్య, చిన్నత్తయ్య రెండు నిముషాలు పరీక్షగా చూసి ఇద్దరూ ఒక్కసారే ''అరుంధతమ్మ కదూ?'' అన్నారు.

ఇద్దరూ చెరో పక్కన కూర్చుని కుశల ప్రశ్నలు వేశారు. ''మీ అబ్బాయి ఇప్పుడేం చేస్తున్నాడు?'' అని అత్తయ్య అడగ్గానే....అప్పటి వరకూ పరధ్యానంగా కూర్చున్న ఆమె ముఖంలోకి వెలుగొచ్చింది. ''వాడికెన్ని పనులో...ఒకటా రెండా... ఇప్పటికింకా ఇంటికి రాలేదు చూడండి. పొలం పనులే కాదు, మా అబ్బాయి నాటకాలేస్తాడు... పాటలు పాడతాడు... బొమ్మలేస్తాడు... ఈవేళ వాడికిష్టమని ఉలవచారు చేశాను....''

ఆ మాటల ధోరణికీ ఆమెకి మతిస్థిమితం లేదనే విషయం అందరికీ తెలిసింది.

ఆమెకి రెగ్యులర్‌గా ఏ మందులు వాడాలో, ఏ జాగ్రత్తలు తీసుకోవాలో విష్ణు నాకూ, శాంతమ్మకీ వివరంగా చెప్పారు.

ఆ తరువాత... విష్ణు శ్రీలక్ష్మి గురించి ఏవైనా తెలుసుకోవటానికి వెళ్ళారా అని నాకు అనుమానం వచ్చింది.

''చెన్నూరు వెళ్ళారు..ఇన్వెస్టిగేషన్ ఎంత వరకూ వచ్చింది?'' సరదాగా అడిగాను.

విష్ణు భుజాలెగురవేస్తూ ''కొంత తెలుసుకున్నాను. కొన్నాళ్ళలో అంతా తెలుసుకుంటాను. లేకపోతే...''

''లేకపోతే... ఏం చేస్తారు..?'' ఆసక్తిగా అడిగాను.

''నీ చేతే చెప్పిస్తాను..'' అంటూ నవ్వేశారు.

నేను విష్ణు రెండు చేతులూ పట్టుకుని అభినందనగా చూస్తూ ''మీరు...రియల్లీ గ్రేట్! మీరేదో కొంత కనిపెట్టానని అన్నందుకు కాదు... ఎవరూ లేని అరుంధతమ్మ గారి పట్ల ఆదరణ చూపినందుకు...'' అన్నాను.

అరుంధతమ్మ గారు ఇంటికి చేరుకోవటంతో ...పొరపాటు చేశాననే అవేదన తొలగిపోయి మనసు తేలికైంది!

***

విష్ణు వెళ్ళిన రెండురోజులకే ఇంట్లో ఇంకొక ప్రహసనానికి తెరలేచింది!

ముత్యాలు రాత్రిపూట..గేటుకి కొంచెం దూరంలో ప్రహరీగోడకి ఆనుకుని ఉన్న పెద్ద మొక్క చుట్టూ ఉన్న సిమెంట్ చప్టా మీద పడుకుంటుంది. వర్షం వస్తే తప్ప ఎంత చలిలో అయినా తన పక్క అక్కడే. రాత్రి పడుకున్న అయిదు నిమిషాలకే ఇంటి ముందు వేపు పైన బాల్కనీలో శ్రీలక్ష్మి ఆత్మ ఎగురుతూ కనుపించిందని ముత్యాలు అందరికీ చెబుతోంది. నేను వెళ్ళి కూర్చోగానే మళ్ళీ వర్ణించింది. నేను ఫక్కున నవ్వి ''రాత్రి నేనే అక్కడ చల్లగాలికి నిలబడ్డా. చీర కొంగు ఎగిరితే నువ్వలా భ్రమ పడ్డావు...'' అన్నాను.

''ఎందుకలా అబద్ధం చెబుతున్నావు? అలవాటైపోయింది కాబోలు...'' వ్యంగ్యంగా అంది రజిత.

''అబద్ధం అని ఎందుకనుకుంటున్నావ్? అయితే అక్కడ నువ్వు నిలబడ్డావా?'' అడిగాను.

''పిచ్చమ్మ పడుకోవటానికి వెళ్ళాక నేను ఏదైనా బుక్ తీసుకుందామని నీ గది తలుపు తట్టాను. నువ్వు తీయలేదు. నిద్రపోయావని ఊరుకున్నాను. అది సరే.... నీకో ఇంకో షాకింగ్ న్యూస్ చెప్పనా? మా అక్క రాత్రి నాకూ కనుపించింది! నువ్వు ఏదో ఊహించి చెప్పినా గానీ కరెక్టు గానే చెప్పావు సుజనా! అచ్చం నువ్వు చెప్పినట్లే తెల్లగా....గాలిలో తేలుతూ వచ్చింది. మాట స్పష్టంగా వినిపించింది! ''నన్ను నెట్టి ఇంట్లోకి చేరిన వాళ్ళకి నేనెందుకు కనిపిస్తానూ...తను చెబుతున్నవన్నీ అబద్ధాలేనని చెప్పటానికి వచ్చానని'' నాతో అంది. ఇప్పుడేమంటావ్ అన్నట్లుగా కనుబొమలెగరేసింది.

ఇంతలో కోదండంగారూ రంగ ప్రవేశం చేశారు. ఊరు నుంచి ఉదయమే వచ్చారు కాబోలు. లోపలి నుండి వచ్చిన ఆయన సోఫాలో కూర్చుంటూ నావేపు ఓరగా చూశారు. ''అమ్మాయి...నువ్వు ఏదో కట్టు కథలు చెప్పి ఇంట్లో వాళ్ళందర్నీ నమ్మించావు గానీ...ఈ సారి శ్రీలక్ష్మిని నేనడిగిన మాట అడిగి తెలుసుకుని జవాబు చెబితే..అప్పుడు శ్రీలక్ష్మి ఆత్మ నీకు కనుపిస్తోందని నేనూ నమ్ముతాను! శ్రీలక్ష్మి ఆఖరు సారి మా ఇంటికి వచ్చినప్పుడు ఇనప్పెట్టి తీసి మళ్ళీ వేసాక తాళం చెవులు ఎక్కడ పెట్టిందో, మేమెంత వెతికినా ఇప్పటి వరకూ కనుపించలేదు. తెలిసినవేవో చెప్పటం కాదు... ఇది కనుక్కుని చెప్పమ్మా..నువ్వే ఆప్తురాలివైనట్లు... మళ్ళీ మళ్ళీ కనిపించిందని చెబుతున్నావ్‌గా..!''

అత్తయ్య, చిన్నత్తయ్య, నీరజ...అందరూ అయోమయంగా తెల్లమొహాలేసి చూస్తున్నారు.

రజిత, కోదండంగారి చూపుల్లో....నిన్నెలా పట్టుకున్నామో చూశావా అన్న విజయగర్వం! పెదవులపై వ్యంగ్యంగా చిరునవ్వులు!

నేను రెండు నిముషాలు మౌనంగా ఉండిపోయాను.

అప్పుడు స్వామీజీ రావటం...ఇప్పుడు ఈ రకమైన దాడి....విష్ణు, కృష్ణప్రసాద్ ఇంట్లో లేని ముహూర్తాన్ని ఎంచుకుంటారు కాబోలు! ఒక రకంగా నాకూ ఇది మంచిదే...!

''మీ మాటలు వినిపించి... పిలిచినట్లే... సమాధానం చెప్పటానికే కాబోలు....శ్రీలక్ష్మి ఆ మూల కనుపిస్తోంది...'' అంటూ నా కుడిచేయిని చాపి అటు వేపుకి చూపుడు వేలును చూపించాను? ఇటే వస్తోంది..!''

అందరూ అదిరిపడ్డారు! భయభ్రాంతులై ఒక్కసారిగా అరిచినట్టుగా అన్నారు ''ఎక్కడా...?!''

కళ్ళు విప్పార్చి చూస్తూ నా పక్కకకు వచ్చిన నీరజతో తలుపులు వేయమని చెప్పాను.

''శ్రీలక్ష్మి...ఆత్మ...అక్కడ నుండి కదిలి...నా దగ్గరకు వచ్చి....ఇదిగో ఇక్కడే నిలబడింది. మీకూ కనుపిస్తోందా..?'' మెల్లగా అడిగాను.

''ఎక్కడ...మాకేం కనుపించటం లేదే...!'' అంది నీరజ.

''లేదా..?! అందుకే మీ ఎవరికీ కనుపించే అవకాశం లేదని చెప్పింది...'' నిట్టూర్చాను. నా కంఠస్వరం గంభీరంగా మారిపోయింది.

''రజితా...మీ అక్క ఏం చెబుతోందో విను... అభిమానించే ఆత్మీయులు కావాలి గానీ.. ఇంద్రభవనం లాంటి ఇల్లు ముఖ్యం కాదు...'' అని మన ఊళ్ళో నీకో సారి చెప్పాను గుర్తుందా? ఇప్పుడూ అదే చెబుతున్నాను. ఆలోచించు... నీకే అర్థమౌతుంది! రజితా... ఇవి నా మాటలు కాదు... మీ అక్క చెబుతున్నవి యథాతథంగా నీకు చెప్పాను...''

రజిత మొహం నిండా చిరుచెమటలు... నిలువెల్లా కంపించిపోతున్నట్టుగా ఉంది!

ఒక్కఉదుటున కోదండంగారి పక్కన చేరి ఆయన చేయి పట్టుకుని ''నాన్నా..నా..కు..భయంగా ఉంది! నిజంగా అక్క...చెబుతోందా...అక్క నాతో అన్న మాటలు...నేనెవరికీ చెప్పలేదు. సుజనకి... ఎలా...తె... లుసూ...'' భయంతో బిగుసుకు పోయి, మాట తడబడిపోతోంది.

కోదండం గారిలో కొంచెంగా బెదురు కనిపించింది గానీ... నా వేపు నిశ్చలంగా చూస్తూ ''ఏమిటమ్మా...ఇదంతా...దేనికోసం నీ నాటకం?'' కరుకుగా అన్నారు.

''బాబాయ్ గారూ...నాదేం లేదు.....అంతా శ్రీలక్ష్మిదే...తను చెప్పమన్నదే చెబుతున్నాను... మీరు రుజువుగా అడిగిన...తాళాల సంగతి చెబుతానంటోంది.. ముందుగా మిమ్మల్ని రెండు తెల్ల కాగితాల మీద సంతకం చేసి ఇమ్మంటోంది...''

నా మాటలు పూర్తవకముందే ఆయన కస్సుమంటూ లేచారు. ''ఏం అనుకుంటున్నావు నువ్వు...నేను...అంత తెలివి తక్కువవాడిలా కనుపిస్తున్నానా...? తెల్ల కాగితాల మీద సంతకం చేసేంత పిచ్చాడినా..? అయినా తాళాలకీ, దీనికీ ఏమిటి సంబంధం..?'' కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రబడ్డాయి. చీల్చి చెండాడేంత ఆగ్రహంతో చూశారు..

నేనేం భయపడలేదు. చెక్కు చెదరనట్లుగా అలాగే చూస్తూ నిలబడ్డాను. శ్రీలక్ష్మి చెప్పమన్నదే చెబుతున్నాను గానీ నా సొంతం ఏమీ లేదు మరి!

''బాబాయ్ గారూ... శ్రీలక్ష్మి చెప్పమన్నదే నేను చెబుతున్నాను...'' అని నీరజతో కాగితాలు, పెన్ను తీసుకు రమ్మని చెప్పాను.

''నాన్నా...అక్క చెప్పటం...నిజమే అనిపిస్తోంది. సుజన చెప్పినట్లు చేసెయ్యి..నాకు భయంగా ఉంది...'' రజిత బెదురు చూపులతో కోదండంగారితో అంది.

ఆయన కర్కశంగా చూస్తూ గర్జించినట్లే అన్నారు. "నేనేం మీ అందరిలా తెలివి తక్కువ వాడిని కాదు! ఢక్కామొక్కీలు తిన్నవాడిని! నా చేత సంతకం చేయించటం ఎవరి వల్లా కాదు!"

ఆయన వేపు సూటిగా చూశాను. "నాన్నా... నువ్వు సామాన్యుడివి కాదు..నాకు తెలుసు.. నా పేర నున్న పొలం ఎలా వచ్చిందో కూడా తెలుసు. అది ఒక ధర్మ కార్యానికి మాత్రమే ఉపయోగపడాలి! అందుకే ఆ పొలం మీద హక్కులు అత్తయ్యకు చెందేట్లుగా..నువ్వు సంతకం చేయాలి! అప్పుడే నా ఆత్మ శాంతించి... శ్రీనిలయాన్ని వదిలి వెళ్ళిపోతుంది! నా అశాంతికి నువ్వే కారణం..." అని చెప్పి ఒక నిముషం ఆగి "బాబాయ్ గారూ శ్రీలక్ష్మి మాటల్ని నేను అలాగే చెప్పాను. మీకెవ్వరికీ వినిపించక పోవటం వలన బాధ్యత నా మీద పడింది..." మెల్లగా అన్నాను.

నీరజ తెచ్చి ఇచ్చిన కాగితాల్ని, పెన్నునూ తీసుకుని కోదండంగారి పక్కన నిలబడి "రజితా నువ్వటు వెళ్ళు..సంతకం చేయించటానికి మీ అక్క రెండు మాటలు చెబుతుందట!" అన్నాను.

రజిత నా వేపు భయం భయంగా చూస్తూనే... గెంతినట్లుగా వెళ్ళి నీరజ చేతిని గట్టిగా పట్టుకుంది. మొత్తానికి బాగా బెదిరిపోయింది!

చిన్నత్తయ్య వాళ్ళయితే ఏమీ అర్థం కానట్లుగా అయోమయంగా చూస్తున్నారు.

నేను మెల్లగా కోదండంగారికే వినిపించేట్లుగా నాలుగు మాటలు చెప్పాను.

ఆయన మొహం నల్లబడింది. రెప్ప వేయకుండా నా వేపు ఒక నిముషం తదేకంగా చూశారు. ఏదో చెప్పాలన్నట్లుగా నోరు తెరిచారు గానీ...ఏదో అడ్డు పడ్డట్టుగా మాట పెగల్లేదు!

షాక్‌లో ఉన్న మనిషిలాగే రెండు కాగితాల మీద సంతకం చేసేశారు. అవి అత్తయ్య చేతికి ఇచ్చేసి రెండు క్షణాలు నిలబడిపోయాను.

"నీరజా...ఆ ఇనప్పెట్టె తాళాలు మర్చిపోయి శ్రీలక్ష్మి తన హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకుని ఇక్కడకు తెచ్చేసింది. వాటిని వెంటనే చూడకపోవటం వలన అప్పుడా విషయం చెప్పలేదట. ఆ తాళాల్ని తన టేబుల్ సొరుగులో పేపరు క్రిందగా పెట్టానని చెబుతోంది. వెళ్ళి తీసుకువచ్చి బాబాయ్ గారికి ఇయ్యి..." అని చెప్పాను.

అందరి మొహాల్లోనూ ఏదో భయమూ... ఉత్కంఠ!

నీరజ పరుగులాంటి నడకతో వచ్చి తాళాల్ని చూపించింది. కోదండంగారి పక్కన పెట్టింది. కల, నిజమా...అన్న భ్రాంతిలో నుంచి ఇంకా ఎవరూ తేరుకోలేదు... అలా బొమ్మల్లా నిలబడి పోయి ఉన్నారు.

కోదండంగారు నిద్రలో ఉన్న మనిషిలా లేచి నిలబడి మెల్లగా తలుపు తీసుకుని బయటకు అడుగులు వేశారు.

అందరిలో ఒక్కసారిగా చలనం వచ్చింది.

రజిత నా వేపు ఇంకా బెదురుగా చూస్తుంటే... నాకు పాపం అనిపించింది.

"శ్రీలక్ష్మి ఇక ఎప్పటికీ కనిపించనని చెప్పింది. శాంతిగా వెళ్ళిపోతున్నానని అంది.." చిరు నవ్వుతో అన్నాను.

రజిత అక్కడి నుండి రివ్వున వెళ్ళిపోయింది.

అత్తయ్య, చిన్నత్తయ్య, నీరజ నా చుట్టూ చేరారు.

"ఆ స్వామీజీ మాయమాటలు చెప్పి అందర్నీ ఎంత నమ్మించి భయపెట్టేశాడో...! శ్రీలక్ష్మి ఆత్మ సుజనకు కనపించి చెప్ప బట్టి అసలు విషయాలు తెలిశాయి..." చిన్నత్తయ్య నిట్టూర్చారు. "ఉట్టి కుండను ఉట్టి మీద పెట్టి.. నేతి కుండను నేల మీద పెట్టినట్లుగా అయింది!" అన్నారు.

అందరి మొహాలు ఇప్పుడు తేట బడ్డాయి.

"నిజంగా...అద్భుతంలాగే ఉంది! మామయ్య మాట్లాడకుండా సంతకాలు చేసేశాడు... ఏం చెప్పావు వదినా..?" నీరజ అడిగింది.

సమాధానం చెప్పలేదు... చిరు నవ్వుతో చూశాను.

అత్తయ్యకూడా "అవును సుజనా.... అన్నయ్యకు... నువ్వు ఏం చెప్పావ్?" అనడిగారు.

ఏం చెప్పానో చెప్పడానికి మనస్కరించలేదు. "నిదానంగా అన్నీ తెలుస్తాయి..." చాల మెల్లగా గొణిగినట్లు అన్నాను.

"అవునూ..అన్నయ్య బయటకు వెళ్ళారు.. ఏం చేస్తున్నట్లు.." చిన్నత్తయ్య అనగానే నీరజ బయటకు వెళ్ళి చూసింది.

ఆయన వచ్చేటప్పుడు చెన్నూరు నుండి బస్‌లోనే వస్తారు గానీ వెళ్ళేటప్పుడు కారులోనే వెళ్తారు. ఆ సమయంలో డ్రైవర్లు ఎవరూ లేరు. ఊళ్ళో ఏదైనా పని చూసుకోవటానికి వెళ్ళారా... లేక బస్సులో ఊరికి వెళ్ళిపోదామని బయలుదేరారా... అర్థం కాలేదు. కాసేపుండి చెన్నూరుకు ఫోను చేస్తే తెలుస్తుందని ఊరుకున్నారు.

మధ్యాహ్నానికే ఒక నర్సింగ్ హోమ్ నుండి ఫోను వచ్చింది. పరధ్యాన్నంగా రోడ్డు మీద నడుస్తున్న కోదండంగారికి యాక్సిడెంట్ అయింది. కారు గుద్దేసింది. ఎవరో హాస్పిటల్‌లో చేర్పించారు. ఎవరో తెలిసినవాళ్ళు చూసి గుర్తుపట్టి వివరం చెప్పటంతో ఇంటికి ఫోను చేశారు.

ఒక కాలికి, చెయ్యికి దెబ్బలు బాగా తగిలాయి. ఒక వారం రోజులు హాస్పిటల్‌లో ఉండాల్సి వస్తుందన్నారు. అందరం వెళ్ళి చూసి వచ్చినా ఎవర్నీ చూడడానికి ఇష్టం లేనట్లుగా అటు పక్కకి తిరిగి పడుకున్నారు. అత్తయ్య వాళ్ళు మాత్రమే వెళ్ళినప్పుడు మాట్లాడారో, లేదో తెలియదు. చెన్నూరు నుండి వచ్చిన విష్ణు వాళ్ళత్తయ్య, రజిత చెల్లెలు వినుత ఇద్దరూ హాస్పిటల్‌లోనే ఉన్నారు.

కృష్ణప్రసాద్ జరిగిన విషయాల గురించి... నమ్మాడో లేదో తెలియదు గానీ నన్ను మాత్రం ఏమీ అడగలేదు.

ముత్యాలు పడుకోవటానికి వెళ్ళినప్పుడు తమాషాకి భయపెడదామనిపించి....బాల్కనీలో చీకటిలో నిలబడి... తన తెల్ల చున్నీ పట్టుకుని ఎగరేశానని రజిత చెప్పింది. తననుకున్నట్లే మర్నాడు ముత్యాలు అందరికీ శ్రీలక్ష్మి ఆత్మ తనకు కనుపించిందని చెబుతూంటే....అసలు విషయం ఏదో ఉందని, అది నాతో చెప్పించాలని రజిత శ్రీలక్ష్మి ఆత్మ తనకూ కనుపించిందని చెప్పిందట.

"ఆత్మలు మనుష్యులకి కనుపిస్తాయంటే... నా కస్సలు నమ్మకం లేదు...కానీ...అక్క నీకు కనుపించి నేనన్న మాటలు, తాళాలు ఎక్కడున్నాయో చెప్పాక...అప్పుడు కొందరికి ఆత్మలు కనుపిస్తాయనే నిజం తెలిసి వచ్చి నమ్మకం కలిగింది! అమ్మో...అప్పుడు ఎంత భయమేసిందో...! ఇప్పటికీ ఇంట్లో తిరుగుతున్నప్పుడు... రాత్రి పూట ఏదో భయం భయంగానే ఉంటోంది!" అంది రజిత.

రజిత బాగా భయపడిన సంగతి తెలుస్తూనే ఉంది! జబ్బు పడి లేచిన మనిషిలా నీరసంగానూ కనుపిస్తోంది. చూపుల్లో కూడా ఏదో బెరుకు...!

"మా నాన్న నీ మాటలు నమ్మి అంత సులభంగా కాగితాల మీద సంతకాలు చేస్తాడని అనుకోలేదు! ఇంతకీ నువ్వేం చెప్పి ఒప్పించావ్?" అనడిగింది.

"నేను చెప్పటం ఏమీ లేదు. తన తండ్రితో శ్రీలక్ష్మి ఏం చెప్పాలనుకున్నదో...అదే చెప్పటం జరిగింది. నాకసలు గుర్తు కూడా లేదు!" అన్నాను.

"శ్రీలక్ష్మి ఇక ఎవరికి కనుపించనని చెప్పిందిగా పై లోకాలకు వెళ్ళిపోయుంటుంది! ఇక మనం కూడా ఆత్మ ప్రసక్తి వదిలిపెట్టేసి జరిగిందంతామరిచిపోవటమే మంచిది!" అత్తయ్య వాళ్ళందరూ కూడా వినేట్లుగా రజితతో అన్నాను.

***

కాశీ వచ్చి ఒకసారి వాళ్ళింటికి రమ్మని పిలిచాడు.నీరజను తీసుకుని వెళ్ళాను. ఇంటికి పక్కనే... కిరాణా షాపు పెట్టాడు. కిళ్ళీ కొట్టులా చెక్కలతో కొంచెం పెద్దదిగా, ఎత్తు లేకుండా చేయించాడు. బియ్యం, పప్పులు లాంటి సరుకులతో పాటు అరటి గెలలు, కొబ్బరి ఉండలు లాంటి తినుబండారాల సీసాలూ ఒక పక్కగా పెట్టాడు.

వాళ్ళది తాటాకుల ఇల్లే. ఇంటి ముందున్న వసారాలో కూరగాయల్ని అమ్మకానికి పెట్టారు. కాశీకి వాళ్ళ నాన్నకి యాక్సిడెంట్‌లో కాలుకి దెబ్బ తగిలింది కాబట్టి


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
ఫోన్: 040-23747777 , 9391999999



FREE online Registration &
Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

పనులకి వెళ్ళలేదు. కిరాణా కొట్టులో కూర్చుంటున్నాడట. కాశీ భార్య, అతని తల్లీ ఇద్దరూ ఇంట్లో పనులు చూసుకుంటూ కూరగాయల అమ్మకమూ చేస్తున్నారు. కాశీ మార్కెట్‌కి వెళ్ళి సరుకులు తేవటం లాంటి పనులన్నీ చక్కబెడుతున్నాడు.

కాశీ చాలా హుషారుగా దీనికెంత ఖర్చుపెట్టాడో చెప్పాడు. అమ్మకాలవీ బాగున్నాయన్నాడు. ముందు ముందు ఇంకా పెద్దది చేయాలనుకుంటే బ్యాంకులోను తీసుకోవటమూ బాగుంటుందని సూచించాను.

కొందరిలో ఉత్సాహం ఉరకలు వేస్తుంటుంది. ఏదో చేయాలనే తపనా ఉంటుంది! కొంచెం చేయూతనిస్తే చాలు, చకచకా మెట్లెక్కి పైకి వెళ్ళిపోతారు! కాశీ అలాంటి వాడే అనిపించింది!

కాశీ ఇంట్లో వాళ్ళంతా కూడా ఎంతో ఆప్యాయంగా మర్యాదలు చేశారు. నాకు చాలా సంతృప్తిగా, సంతోషంగా అనిపించింది!

***

విష్ణు వచ్చారు.

విశేషాలన్నీ అత్తయ్య ద్వారా విన్నారనుకుంటాను.

''ఏమిటిది సుజీ...శ్రీలక్ష్మి ఆత్మ ఏదో నీకు చెప్పటం.. మామయ్యతో సంతకాలు చేయించటం..నాకేం అర్థం కావటం లేదు! పైగా ఇక శ్రీలక్ష్మి ఆత్మ కనుపించదని కూడా అన్నావట...?'' అడిగారు.

''అవును...నాతోనే ఎన్నాళ్ళుంటుంది... అందుకే పని పూర్తి చేసుకుని ప్రశాంతంగా వెళ్ళిపోయింది! నేను ఒక పె...ద్ద ప్రాజెక్టు తలపెట్టానని చెప్పాగా...ఆ వివరాలు చెప్పనా?'' హుషారుగా అడిగాను.

''నేనడిగింది చెప్పకుండా ఇంకేదో చెబుతానంటావేం?'' కొంచెం అలిగినట్టుగా చిరాగ్గా అన్నారు.

''మొదట విరాళం ఇచ్చింది ఎవరో అడిగారు కదూ.. శ్రీలక్ష్మి...!'' అన్నాను.

విష్ణు ఉలిక్కిపడి ''వ్వాట్...చనిపోయిన శ్రీలక్ష్మి... అదేలా..?'' అడిగారు.

''మీ ఇన్వెస్టిగేషన్‌లో ఏం తెలుసుకున్నారో ముందు చెప్పండి...''

''ఆరోజు చెన్నూరు మామయ్య వాళ్ళింటికి వెళ్ళినప్పుడు...శ్రీలక్ష్మి అక్కడకు వచ్చినప్పుడు సుందరి ఇంటికి...సుందరి అంటే శ్రీలక్ష్మి ఫ్రెండ్‌లే.... ఎక్కువగా వెళ్తూంటుందని వినీత చెప్పింది. సుందరి అత్తగారింటికి వెళ్ళిపోయిందిగా, లేదు...వాళ్ళమ్మ వాళ్ళు ఏదో చెప్పారు. కొంత మాత్రమే తెలిసింది. అసలు సంగతి కనిపెట్టలేకపోయానని ఒప్పుకుంటున్నా గానీ...నువ్వే కరుణించకూడదూ..?''

విష్ణు అడిగిన తీరుకు నవ్వొచ్చింది.

నేను జాగ్రత్తగా దాచిపెట్టిన పెద్ద కవరును తీసుకువచ్చి విష్ణు చేతిలో పెట్టాను.

ఆ కవరును చూస్తూనే అదిరిపడి ''ఇది శ్రీలక్ష్మి రైటింగ్ నాకు...రామబ్రహ్మంగారి అడ్రసుకు రాసిన ఉత్తరమా..? నీ చేతికి ఎలా వచ్చింది...?'' అడిగారు.

''అవన్నీ తర్వాత చెబుతాను...ముందు ఉత్తరం చదివితే చాలా విషయాలు తెలుస్తాయి'' అన్నాను.

విష్ణు చాలా ఆతృతగా కవరులో నుండి కాగితాల్ని తీశారు.

బెడ్ మీద వెనక్కి ఆనుకుని కూర్చుని విష్ణు చదువుతూంటే...పక్కన కూర్చుని నేనూ మళ్ళీ చదివాను.


బావా....

నీకు ఉత్తరం రాయాలని కూర్చుంటే..ఎక్కడి నుండి మొదలు పెట్టాలీ అనే సమస్య ఒక వేపూ., తొందరగా రాయాలంటే హడావుడి మరొక వేపూ నన్ను తికమక పెట్టేస్తున్నాయి. అవును మరి...నాకు సమయం చాలా తక్కువగా ఉంది!

నా మనసులోని అలజడినీ, ఆందోళననీ వెనక్కి నెట్టి స్తిమితంగా రాయటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎవరికీ చెప్పని, చెప్పుకోలేని నా ఆలోచనల్ని....జరిగిన విషయాల్ని ఇప్పుడు నీకయినా చెప్పకపోతే, ఇక ఎప్పటికీ ఎవరికీ తెలిసే అవకాశం ఉండదు....అందుకే బావా ఇప్పుడు నా మనసు విప్పి నీ ముందు ఉంచుతున్నాను!

కన్న తల్లిదండ్రుల్ని కూడా తలుచుకోలేనంత గారాబంగా అత్తమ్మ, మామయ్యలు నన్ను పెంచారని నీకూ తెలిసిన విషయమే...'మా ఇంటి మహాలక్ష్మివి...అదృష్ట లక్ష్మివి' అని ముద్దు చేస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉండేది. మామయ్య ఏ పని మీద బయటకు వెళ్తున్నా... శకునంగా నేను ఎదురురావల్సిందేననటం...నాకు చాలా గొప్పగా ఉండేది! నేను ఎదురు వెళ్ళినందువల్ల మామయ్యకు వ్యాపారంలో కలిసి రావటమేమిటి....అందులో నేను చేసిన ఘనకార్యం ఏముందీ...అనే ఆలోచన ఆ వయసులో రాకపోవటం సహజమే అనుకుంటాను.

ఈ సందర్భంలో నువ్వొకసారి నాతో అన్న మాట నీకు గుర్తుందా బావా..? 'అదృష్ట లక్ష్మి అనే బిరుదు అదేదో మహారాణి కిరీటం లాంటిదని మురిసిపోతున్నావు గానీ నిజానికది ముళ్ళ కిరీటమే' అన్నావు. చిన్నతనం కొద్దీ అప్పుడు...అత్తమ్మ, మామయ్యలు గారాబం చేస్తున్నారని నా మీద అసూయతో అలా మాట్లాడుతున్నావని నీతో పోట్లాటపెట్టుకున్నాను కూడా! అప్పుడు నువ్వు నాకొక విషయం చెప్పావు. నీ ఫ్రెండ్ ఒకతనకి ముగ్గురు అక్కలున్నారనీ, అంత మంది ఆడపిల్లలు పుట్టినందుకు ఎప్పుడు బాధపడేవాళ్ళ నాన్న ఒకసారి ఏదో పని మీద ఎక్కడికో వెళ్ళొచ్చి...'దీని మొహం చూసి వెళ్ళినందువల్లే అవుతుందనుకున్న పని కూడా కాలేదని కూతురు మీద చిరాకు పడేసరికి... పాపం ఆ అమ్మాయి బాధతో, అవమానంతో చెయ్యి కోసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని నువ్వు చెప్పావ్. అప్పుడు నువ్వెందుకు చెప్పావో నాకు సరిగ్గా అర్థం కాలేదు. పైగా తన శకునం మంచిది కాదని తెలిసీ ఆ అమ్మాయి...వాళ్ళ నాన్న పని మీద వెళ్తున్నప్పుడు ఎందుకు ఎదురు పడిందీ... అని అమాయకంగా అనుకున్నాను!




నీ మాటలకి అర్థం... ఇప్పుడు కొన్నాళ్ళుగా నాకు బాగా తెలుస్తోంది.

ఈ మధ్యలో మామయ్యకు బిజినెస్‌లో పార్టనర్స్‌తో చిక్కులు ఎక్కువయ్యాయనీ, వరసగా అన్నీ ఎదురు దెబ్బలేనని అత్తమ్మ అనుకోవటం విన్నాను. మామయ్య ఆరోగ్యం పాడవటానికి బిజినెస్‌లోని చిక్కులే కారణమని అనిపించింది. 'అన్ని విషయాలూ తనే చూసుకుంటానని విష్ణు అంటున్నాడుగా, అంతా వాడికి అప్పజెప్పి నిశ్చింతగా ఉండండి...అనవసరమైన ఆలోచనలతో ఆరోగ్యం పాడుచేసుకోకండి...' అంటూ అత్తమ్మ మామయ్యని మందలించటమూ విన్నాను.

ఇప్పుడు కూడా మామయ్య పని మీద వెళ్తున్నప్పుడు నేను ఎదురు వెళ్తూనే ఉన్నాను... అయినా ఎందుకు కలిసి రావటం లేదు? పరిస్థితులు ఎందుకు ప్రతికూలంగా మారాయి..? పనులు కలిసిరావటానికీ, కాకపోవటానికీ ఎదురు వెళ్ళే వాళ్ళ బాధ్యత, శకునాల ప్రభావం ఏమీ ఉండదని తెలుస్తున్నా...నా మనసులో ఏదో సంకోచం...

అత్తమ్మ..మామయ్య మనసులో ఏం అనుకుంటారు..? నా జాతకానికి దుర్దశ ప్రారంభమైందని అనుకుంటారా..?

నేను ఎదురు రావటంవలనే పనులన్నీ నిర్విఘ్నంగా జరుగుతున్నాయని, పట్టిందల్లా బంగారం అవుతోందని నన్ను ముద్దు చేసినపుడు ఎంత ఆనందంగా ఉండేదో.... ఇప్పుడు నా శకునం వల్లనో....నా జాతకం మారటం వలనే కలసిరావటం లేదేమోనని అనుమానంతో మనసుకి అంత కష్టంగా ఉంటోంది! మామయ్య మాట కాదనలేక ఎదురు వెళ్తున్నా...మనసులో ముడుచుకుపోతున్నాను...పెదవులపైకి చిరునవ్వు మునుపటిలా సహజంగా రావటం లేదు!

ఆ మర్నాడు ముఖ్యమైన పని మీద ఎక్కడికో వెళ్ళాలని మామయ్య అత్తమ్మతో చెప్పటం విన్నాను. నేను ఎదురువెళ్ళకుండా ఉంటే కలిసివస్తుందేమోననే ఆలోచన వచ్చింది. అలవాటు ప్రకారం మామయ్య పిలుస్తారు...అందుకే నేను ఇంట్లో ఉండకూడదనుకొని అమ్మ ఫోను చేసి రమ్మందని అత్తమ్మకి చెప్పి చెన్నూరుకు బయలుదేరాను.

ఆరోజు సాయంకాలం...అమ్మా వాళ్ళంతా ఏదో ఫంక్షనుందని ఎవరో బంధువులింటికి వెళ్ళారు..నేను రానని చెప్పి ఇంట్లోనే ఉండిపోయాను. పెరట్లో....గడ్డివాముకి ఏటవాలుగా జేరవేసి ఉన్న నిచ్చెన మెట్లు అయిదారు ఎక్కి వెనక్కి ఆనుకుని...నారింజరంగులోకి మారిన ఆకాశాన్ని చూస్తూ ఆలోచనల్లోకి జారిపోయాను.

మామయ్య వెళ్ళినపని ఏమై ఉంటుంది...? వ్యాపారంలో మామయ్యకు మునుపటిలా దశ తిరగాలి..భగవంతుడా...మామయ్య ఆరోగ్యం బాగుపడాలి..

నిచ్చెన గాలిల్లోకి నిటారుగా లేచేసరికి ఉలిక్కిపడ్డాను...! ఒక క్షణం ఒళ్ళు జలదరించింది. నిచ్చెన పట్టుకునే మెల్లగా వెనుతిరిగాను.

ఎవరో అపరిచిత వ్యక్తి రెండు చేతులతో నిచ్చెన పట్టుకున్నాడు!

బాగా తెలిసిన వాడిలా చిరునవ్వుతో చూస్తుంటే... నాకు అయోమయంగా అనిపించింది.

ఒక క్షణం విస్మయంగా అతనినే చూస్తూ ఉండిపోయాను.

నిచ్చెన అతనలా పట్టుకుని ఉండగానే మెల్లగా దిగి...బట్టలకంటిన గడ్డిపరకల్ని దులుపుకున్నాను. నిచ్చెనని గడ్డిమేటకి ఆనించేసి...దాని మీద ఒక చేయి వేసి జారగిలబడి....అతను నావేపు అలాగే నవ్వు మొహంతో చూస్తున్నాడు.

(ఇంకా ఉంది)



# కలవారి కోడలు

- గోగినేని మణి

17వ వారం

ఇంటి ముందు వేపు పాలేరు వీరన్న నవారు మంచాల్ని బయటవేసి నవారు బిగిస్తున్నాడు. పెరటి వేపు గుమ్మం తలుపు లోపలకి గడియవేసి ఉంది. అంటే వెనక వీధి నుండీ రావటానికి లేదు. ఎలా వచ్చాడు...?! అర్థం కాలేదు.

బిత్తరపోయి చూస్తూ ఎలాగో మెల్లగా గొంతు పెగల్చుకుని ''ఎ...ఎవరు నువ్వు ఎ...ఎలా వచ్చావ్? ఇంట్లో ఎవరూ లేరు....'' అన్నాను.

''ఎలా వచ్చానంటే...సింపుల్‌గా అలా గోడ దూకేసి వచ్చాను! ఎవర్నని అంటే గోడ దూకి వచ్చే వాళ్ళని 'దొంగ' అనే కదా అంటారూ...! ఇంట్లో ఎవరూ లేరని నాకు తెలుసు. మీ నాన్న రచ్చబండ దగ్గిరా...అమ్మా, చెల్లీ పేరంటానికి...''

నేను చురుగ్గా చూసి ''ఇంతకీ ఎవరు...ఏం కావాలీ?'' అడిగాను.

ఎవరూ లేరని తెలిసే వచ్చానంటున్నాడు... ఏ బాపతు మనిషై ఉంటాడు..? ఈ ఊళ్ళో ఇలా ఇంట్లోకి వచ్చి అల్లరి చేసే ధైర్యం ఎవరికీ ఉండదు.

''దొంగనే'' 'ఏం కావాలీ' అని అడిగేంత మంచి అమ్మాయివన్నమాట! అడిగినవన్నీ లిస్టు ప్రకారం మూట కట్టి ఇచ్చేస్తావా?'' ఫక్కున నవ్వాడు.

''ఇంటి వరకూ కూడా తెచ్చి ఇస్తాను....'' అనాలనిపించింది. కోపాన్ని తమాయించుకుని చిరాగ్గా చూశాను.

ఒక నిముషం తరువాత ''ప్చ్....'' అంటూ నిట్టూర్చాడు. ''గుర్తు పడతావేమోనని ఆశపడ్డాను. సరే, ఒక చిన్న క్లూ ఇస్తాను. చిన్నప్పటి శ్రీరామచంద్రుడిని!'' అన్నాడు.

నేను ఆశ్చర్యంగా చూస్తూ ''చిన్నప్పటి... అంటే...అది మీ ఇంటి పేరా..?'' అనడిగాను.

మళ్ళీ పెద్దగా నవ్వాడు. ''సరే....ఈ రూటు వర్కవుట్ కాలేదు గానీ..చిన్నప్పుడు నీకిష్టమైన వెన్న ఉండలు చేసే అత్తయ్య గుర్తుందా..?'' అనడిగాడు.

అప్పుడు గుర్తుకు వచ్చింది! సత్యం మామయ్య, అరుంధతి అత్తయ్యా వాళ్ళ అబ్బాయి... రాజు.. సమీర్ రాజు... ఇతనా..?!'' సంభ్రమంగా చూశాను.

''నువ్వు..రాజు...అవునా?'' మొహమాటంగా మెల్లగా అన్నాను.

''జన్మ తరించింది...! వెన్న ఉండలు పుణ్యమా అని గుర్తు పట్టావ్...!'' అతని మొహంలోకి వెలుగొచ్చింది.

చిన్నప్పుడు చెన్నూరు వెళ్ళినప్పుడు మనమందరం వాళ్ళింటికి వెళ్తూండే వాళ్ళం. వాళ్ళింటి ముందు చాలా మంది పిల్లలు పోగయ్యే వాళ్ళు. అందరంఏవో ఆటలు ఆడేవాళ్ళం... గుర్తుంది కదూ?

నేను అత్తయ్య పక్కన కూర్చుంటానంటే ఒప్పుకునేది కాదు. ఒడిలోనే కూర్చోబెట్టుకునేది. ఒకసారి తను పెట్టిన వెన్న ఉండలు తిని బాగున్నాయని మళ్ళీ అడిగానని...ఇంక ఎప్పుడు నేను ఊరికి వచ్చినా అవి తప్పకుండా చేసిపెట్టేది! నోట్లో వేసుకుంటే కరిగిపోయేట్లుగా అత్తయ్య చేసే ఆ వెన్న ఉండల రుచి నాకు బాగానే గుర్తుంది!

''కాసేపటిలో నాన్న వచ్చేస్తారు...'' అని చెబుతోంటే రాజు మధ్యలోనే ''లేరని తెలిసేగా వచ్చాను. మళ్ళీ ఇంటికి వచ్చేసరికి నే వెళ్ళిపోతాలే...'' అన్నాడు.

''ఎందుకలా..?'' ఆశ్చర్యంగా అడిగాను.

''ఆ గత చరిత్ర...ఆ యుద్ధాలూ... కారణాలూ... అవన్నీ మనకనవసరం. నన్నిక్కడ చూస్తే మీ నాన్నకి బిపి పెరిగిపోతుందనేది మాత్రం నిజం! మా అమ్మ నిన్నొకసారి చూడాలని ఉందంటే రమ్మని చెబుదామని వచ్చాను. మామయ్య పర్మిషన్ మాత్రం నీకు దొరకదు. మా ఇల్లు నీ ఫ్రెండ్ సుందరీ వాళ్ళ పక్కనేగా...వాళ్ళకీ మాకూ పెరటి గోడకి గుమ్మం ఉంది కాబట్టి నువ్వలా రావచ్చు. ఎవరైనా చూసి ఈ న్యూస్ మీ నాన్నకి చేరవేసే అవకాశం ఉండదు...'' అన్నాడు.

రాజు వాళ్ళింటికి వెళ్తానంటే నాన్న ఎందుకు అంగీకరించడు..? రాజు వాళ్ళు ఎప్పుడో వాళ్ళ మామయ్య ఊరికి వెళ్ళిపోయారు. ఈ మధ్య తిరిగి వచ్చారు కాబోలు. ఇంతలో ఏం గొడవలొచ్చాయో..?

''అమ్మ కోసం...రేపు మధ్యాహ్నం వస్తావా...?'' మళ్ళీ అడిగేసరికి అప్రయత్నంగా సరేనని తల వూపాను.

''అయితే...నేను వెళ్తొస్తా...'' అని గడ్డిమేటుకి అటు పక్క పెట్టాడు కాబోలు పొడుగాటి కర్ర తీసుకొని రివ్వున గోడ దూకేశాడు!

నిజంగానే...గోడ దూకే వచ్చాడన్నమాట! హైజంప్‌లో బాగా ప్రాక్టీసు ఉంది కాబోలు!

ఆశ్చర్యపోతూ నేనలా నిలబడి ఉండగానే మళ్ళీ అలాగే గోడ దూకి వచ్చాడు.

నాకు అర్థం కాక ఎందుకు...ఏమిటి అని అడగబోతుండగా...''వచ్చేటప్పుడు గోడదూకి వచ్చినా గానీ, వెళ్ళేటప్పుడు పెరటి గుమ్మం గెడ తీసుకొని వెళ్ళిపోవచ్చుగా అని ఆలోచన వచ్చి... మళ్ళీ వచ్చాను...'' అంటూ అటు వెళ్ళి గుమ్మం గెడ తీసి వెళ్ళబోతూ ఒక క్షణం ఆగి వెనక్కి చూసి తమాషాగా నవ్వాడు!

చిత్రమైన మనిషిలా ఉన్నాడే...! నవ్వుకున్నాను.

గోడ దూకటం...విచిత్ర విన్యాసంలా అనిపించింది!

ఆ రాత్రి యథాలాపంగా అడిగినట్లుగానే అమ్మను వాళ్ళ సంగతులు అడిగాను. ''అంతా పోగొట్టుకుని ఊరు వదిలి వెళ్ళిన ఇన్ని సంవత్సరాలకు మళ్ళీ వచ్చారు. రాజు...బాగానే చదివాడట. గానీ... ఉద్యోగం చేయనని, వ్యవసాయమే చేస్తానన్నాడట. కౌలుకి చేస్తున్నాడని అన్నారు. ఒకప్పుడు అంత బాగా బ్రతికిన వాళ్ళకి...ఇలాంటి పరిస్థితి వచ్చింది. అరుంధతిని పలుకరించి వద్దామంటే... నాన్న వీల్లేదన్నారు. తెలుసుగా, వద్దన్న పని చేస్తే ఎంత కోపం వస్తుందో...అందుకే నేనూ వెళ్ళలేదు..'' అని చెప్పింది. వివరంగా చెప్పలేదు. అక్కడితో సంభాషణ ఆపేసింది.



నాన్నకి అంత ఇష్టం లేనప్పుడు తెలియకుండా నేను మాత్రం వెళ్ళటం ఎందుకులే అనుకున్నాను. మర్నాడు సుందరీ వాళ్ళింటికి వెళ్ళినప్పుడు సుందరిని మా రెండు కుటుంబాల మధ్య గొడవలేం వచ్చాయని అడిగాను. "నాకేం తెలుసూ..." అంటూ మాట దాటవేయబోయింది గానీ తన మొహం చూస్తుంటే తెలుసనే అనిపించింది. చెప్పటానికి సంకోచిస్తోందనిపించి నేను రెండు మూడు సార్లు అడిగాక అప్పుడు చెప్పింది.

"పెద్దవాళ్ళు చెప్పుకునే మాటల్ని బట్టి నాకు తెలిసిన సంగతుల్ని చెబుతున్నా. మీ నాన్న, రాజు వాళ్ళ నాన్న సత్యంగారు, భద్రయ్యగారు కలిసి పండ్ల వ్యాపారం...అంటే ఎగుమతి చేయటం మొదలు పెట్టారట. ఇంకా ఏవో కూడా ఉన్నాయట. ఒక సంవత్సరం తర్వాత మీ నాన్న తన వాటా లాభంతో సహా తీసేసుకుని వ్యాపారం నుండి తప్పుకున్నారు. ఆ తరువాత భద్రయ్య సరిగా లెక్కలు చెప్పకుండా చేసిన మోసంతో సత్యం మామయ్యకి బాగా అప్పులు పెరిగిపోయాయి. ఆస్తి అంతా అప్పుల వాళ్ళకే సరిపోయేట్లుందని అరుంధతి అత్తయ్యకు పుట్టింటి వాళ్ళిచ్చిన డబ్బుతో కొన్న పదిహేను ఎకరాల పొలమైనా మిగల్చాలని...ఆ పొలాన్ని మీ నాన్న పేర సత్యం మామయ్య రాసేశారట. మిగతా ఆస్తులన్నీ అమ్మి అప్పుల వాళ్ళకి తలా కొంతగా తీర్చేశాక, కొన్నాళ్ళ తర్వాత....మీ నాన్న పొలం సత్యం మామయ్యకి స్వాధీన పరచటానికి ఇష్టపడకుండా, నాకు రావల్సిన బాకీ కోసమే ఆ పొలం నాకు రాసిచ్చారంటూ ఎదురు తిరిగారట! అరుంధతి అత్తయ్య అన్నయ్యలు వచ్చి ఊళ్ళో నలుగురి ముందూ మీ నాన్నని తిట్టి...'నీలాంటి వాడిని రామయ్య అని పిలవటం కూడా పాపమే' అని శాపనార్థాలు పెట్టి వెళ్ళిపోయారు. ఇక ఈ ఊళ్ళో ఉండలేక వాళ్ళందరూ రాజు వాళ్ళ మామయ్య ఊరుకే వెళ్ళిపోదామని బయలుదేరారు. ఊరిపొలిమేరలు దాటుతూండగానే సత్యం మామయ్య హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయారు.

ఇప్పుడు...ఇన్నేళ్ళ తరువాత అగ్రికల్చరల్ ఎమ్.ఎస్సీ చదివినా, ఈ ఊరు మీద మమకారంతో ఇక్కడే వ్యవసాయం చేస్తానని రాజు అత్తయ్యను తీసుకుని వచ్చేశాడు. గొడవలకు కారణం ఇదేనని నేను విన్న కబుర్ల బట్టి అనుకుంటున్నాను..."

కాసేపటి తర్వాత సుందరి నవ్వుతూ ఇంకో సంగతి చెప్పింది. "మీ నాన్న, సత్యం మామయ్య అప్పట్లో బాగా స్నేహంగా ఉండేవాళ్ళుగా. సత్యం మామయ్య వాళ్ళ నాన్న పేరును సోమరాజుగా కొడుక్కి నామకరణం చేస్తుంటే...మీ నాన్న అభ్యంతరం చెప్పారట. 'నాకు కూతురు పుడితే వీడే నా అల్లుడవుతాడు. ఈ పాతకాలపు పేరు పనికిరాదంటూ సమీర్ రాజు అని మార్చి పెట్టించారట. నువ్వు పుట్టక ముందు ఒకరికి, పుట్టాక ఇంకొకరికి వాగ్దానం అయిపోయావని ఎవరో సరదాగా చెప్పుకుంటుంటే విన్నాను..." అంది సుందరి.

సుందరి మాటలు విన్నాక అరుంధతి అత్తయ్య వాళ్ళింటికి వెళ్ళి రావాలనే అనిపించింది. "మీ నాన్నకి తెలిస్తే గొడవవుతుంది.... వద్దు" అంది.

"ఎప్పుడో జరిగిన గొడవకి ఇప్పుడు... రాజు, అత్తయ్యలపై నాన్నకెందుకింకా కోపం?" నాకు సందేహం వచ్చింది.

"ఎందుకంటే...రాజు వచ్చే వరకూ మీ నాన్నే ఊరికి పెద్ద. తన మాటకి తిరుగులేదు. ఇప్పుడందరూ రాజు వెంట పడుతున్నారు. రాజు నిజంగా ఊరికి నాయకుడైపోయాడనుకో! కొంత మంది పెద్దల్ని, కొందరు కుర్రాళ్ళనీ కలిపి ఒక సంఘంగా ఏర్పాటు చేశాడు. పొలం గట్ల దగ్గర వచ్చే తగాదాల దగ్గర్నుండి ఏ రకమైన సమస్యలు వచ్చినా కొట్లాటలకు దిగకుండా, కోర్టులకెక్కకుండా సంఘం ద్వారానే పరిష్కరించుకోవాలనే నియమానికి ఊరి వాళ్ళందర్నీ ఒప్పించాడు! చిన్న రైతులు పొదుపు చేసుకోవటానికి, రుణాలు తీసుకోవటానికి సహకార బ్యాంకు, లైబ్రరీ కూడా ఏర్పాటయ్యాయి. రాజు వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే కుర్రాళ్ళల్లో ఎంత ఉత్సాహం వచ్చిందనుకున్నావ్...! రచ్చబండ దగ్గిర నాటకాలు...పాటలు...ఎన్ని ప్రొగ్రాములో! అన్నింటికీ రాజే నాయకుడు. సొంతంగా రాజే అన్నీ రాస్తాడు తెలుసా..?"

సుందరి ఉత్సాహంగా చెప్పుకుపోతుంటే... ఆశ్చర్యంగా విన్నాను.

సుందరి వాళ్ళింటి పక్క ప్రహరీ గోడకున్న గుమ్మం నుండి రాజు వాళ్ళింటికి వెళ్ళేసరికి వెనుక వరండాలో పడుకుని ఉన్న అరుంధతి అత్తయ్య లేచి ఎదురు వచ్చింది. ఆప్యాయంగా నా చెంపలు నిమురుతూ, "చూడడానికి రెండు కళ్ళూ చాలవన్నట్లుగా చిన్నప్పుడు ఎలా ఉండేదానివో ఇప్పుడూ అలాగే ఉన్నావ్...!" అంది. అప్పుడే లోపలి నుంచి వచ్చిన రాజు "అయితే నా కళ్ళు కూడా అరువు తీసుకుని చూడమ్మా..." అన్నాడు చిరునవ్వుతో.

"అయినా కూడా సరిపోవురా..." అత్తయ్య అనేసరికి అందరం సరదాగా నవ్వుకున్నాం.

అత్తయ్య, రాజు చిన్నప్పటి సంగతులు ఏవేవో గుర్తు చేస్తూ మాట్లాడుతోంటే నేను విస్మయంగా వింటూ ఉండిపోయాను. నాకు ఆ సంగతులేవీ గుర్తు లేవు. అత్తయ్య తన ఒడిలో కూర్చోబెట్టుకుని ఏవో తినిపించటం...

ఇంటి ముందు పిల్లలతో ఆడుకోవటం...ఇవే లీలగా గుర్తున్నాయి.

అత్తయ్య ఏదో తెస్తానంటూ లోపలకు వెళ్ళింది.


నేను మెల్లగా నసుగుతున్నట్లుగా రాజుతో "మా నాన్న చేసిన అన్యాయం వల్లనే సొంత భూమి అంటూ లేక ఇలా కౌలుకు చేయాల్సిన పరిస్థితి వచ్చినందుకు...నాన్న మీద కోపంగా ఉంది కదూ?" అన్నాను.

లేదన్నట్లుగా తల అడ్డంగా ఊపాడు. "అప్పుల వాళ్ళ దగ్గర్నుండి కొంతయినా దక్కించుకుందామని మా నాన్న తెలివితేటలు చూపించాడు. అంతకన్నా తెలివిగా మీ నాన్న ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్నాడు. సరిపోయిందిగా...! దీనికి కోపతాపాలు ఎందుకూ..? అమ్మ కూడా మునుపటిలా రెండు కుటుంబాల మధ్య స్నేహమూ, రాకపోకలూ ఉంటేనే బావుంటుందని అనుకుంటోంది!"

"నువ్విలా ఎవరి పొలాలనో కౌలుకి చేయటం...నాకు బాధగా ఉంది!" అన్నాను.

రాజు చిన్నగా నవ్వాడు. కొంచెంగా నా దగ్గరికి ఒంగి "నీకో విషయం చెప్పనా... మాకు హైద్రాబాద్‌లో ఉన్న రెండు ఇళ్ళ మీద వచ్చే అద్దెలతో దర్జాగా జరిగిపోతుంది! కాకపోతే సొంత ఊరు మీద మమకారంతో వచ్చానిక్కడకు..అంతే....!" అన్నాడు.

హైద్రాబాద్‌లో రెండు ఇళ్ళు అంటే... ఫరవాలేదు బాగానే



ఉంది అనుకుంటూ "నిజమా..?" అన్నాను. "నాలుగేళ్ళ క్రితం ద్రాక్ష తోటల మీద వచ్చిన ఆదాయంతో కొన్నాను.." అనేసరికి నాకింకా ఆశ్చర్యం కలిగింది.

"ద్రాక్ష తోటలు ఉన్నాయా..?" కళ్ళు పెద్దవి చేసి చూస్తూ అన్నాను.

చదువుకుంటూనే ఏం వ్యాపారాలు చేసి ఎలా సంపాదించాడు..? వాళ్ళ మామయ్యల తోడ్పాటు అయి ఉంటుందనిపించింది.

"ఉన్నాయి. కడపలో ఉన్న సినిమా హాలు మీద వచ్చే ఆదాయాన్ని సెపరేట్‌గా ఉంచి దాంతో కొన్నాను!" కూల్‌గా చెప్పాడు.

నా ఆశ్చర్యం రెట్టింపయింది! "సినిమా హాలు కూడా ఉందా...?! మరిదేమిటి... ఇన్ని ఆస్తులు పెట్టుకుని...ఇలా..."

రాజు నిట్టూర్చాడు. "చెప్పానుగా...సొంత ఊరు మీదుండే మమకారం అలాంటిది! చూస్తూండు... సంవత్సరం తిరిగే సరికలా ఈ ఊళ్ళో ఉన్న భూముల్లో సగం నేనే కొనేస్తాను!" ధీమాగా అన్నాడు.

ఈ విషయాలేవీ రాజు ఊళ్ళో ఎవరికీ చెప్పలేదనుకుంటా. అందుకే సుందరికి తెలిసి ఉండదు. ఇంతలో అత్తయ్య...అప్పుడే నెయ్యితో కలిపి చేసింది కాబోలు.... సున్నుండల్ని, ఒక ప్లేటులో రెండు దోర జామకాయల్ని, చాకునీ తెచ్చి అక్కడ పెట్టింది.

ఒక సున్నుండని తీసుకుని తింటూ "నీకు నిరాడంబరంగా ఉండటం ఇష్టమైతే అవ్వొచ్చు గానీ... ఇల్లు కొంచెం బాగు చేయించటం, అత్తయ్యకు బంగారం కొనటం.. ముఖ్యమేగా... ఇన్ని ఆస్తులుండి కూడా...." రాజుతో నేను అంటోంటే... అత్తయ్య 'ఆస్తులేమిటమ్మా?' అనడిగింది.


లిస్టు చెప్పాను...ఇళ్ళు, ద్రాక్షతోటలూ, సినిమా హాలూ అంటూ.

"అలా చెప్పావా.?" అంది అత్తయ్య రాజు వేపు చూస్తూ.

రాజు ఫక్కున నవ్వేశాడు. "అవన్నీ ఎక్కడో అక్కడ ఉన్న మాట నిజమేగా...కాకపోతే నావి కావటానికి కొంచెం టైము పడుతుంది! నాకేం తొందరలేదు. అవన్నీ ఉన్నా కూడా...నేనిలాగే కష్టపడుతూ ఉంటాను. అసలు ఈ ప్రపంచంలో ఉన్నవన్నీ నావే అనుకుంటాను! ప్రత్యేకంగా నాకే కావాలి అన్న తపన దేనిమీదా లేదు! ఉంటే మాత్రం..ఎంతైనా కష్టపడి సాధిస్తాను! ఈ ఊళ్ళో ఉన్న పొలాలన్నీ నావే...నేనే అందరికీ కౌలుకిచ్చానని అనుకుంటూ ఉంటాను.." అంటూ మళ్ళీ నవ్వాడు.

నాకూ నవ్వొచ్చింది.

అత్తయ్య చిరునవ్వుతో "ఏమీ లేదనే దిగులు వీడికుండదు. నవ్వుతూ బ్రతికేస్తాడు! చదువుంది... కష్టపడగలిగే వయసుంది..అందుకే నేనూ ధైర్యంగా ఉండగలుగుతున్నాను!" అంది.



అత్తయ్య మళ్ళీ మా చిన్నప్పటి రోజుల్లోకి వెళ్ళిపోయింది. అప్పట్లో అందరూ ఎంత సఖ్యంగా, ఆనందంగా ఉండేవాళ్ళమో అంటూ ఏదో చెబుతోంది.

అత్తయ్య తెచ్చిన చాకుతో జామకాయ కోయబోయాను.

ఓణీ చెంగును గట్టిగా చుట్టి "అబ్బా..." అన్నాను.

"తెగిందా..?" ఇద్దరూ ఒక్కసారే ఆదుర్దాగా అన్నారు.

"బాగా తెగిందా...అంత బాధగా మొహం పెట్టావ్?" రాజు ఆరా దీశాడు. "రాయటానికి మందు... ఏదైనా ఉందా?" అత్తయ్య రాజుని అడిగింది.

చెంగును అరచేయి అంతటికి కూడా బాగా చుట్టేస్తూ "నాకు చిన్నగాయమైనా సరే....రక్తం ఆగదు... సిజోనియా...అని ఏదో పేరు చెప్పారు.... ఈ జబ్బు లక్షమందిలో ఒక్కరికే వచ్చే అవకాశం ఉందట...రోజూ టాబ్లెట్ వేసుకోవాలి... రెండు రోజులుగా వేసుకోలేదు.. అందుకే కంగారుగా ఉంది...." బొంగురు గొంతుతో చెప్పాను.

"అంత ప్రమాదకరమా..?" అత్తయ్య గాబరాగా అంటే "ఆ జబ్బు పేరు...ఎప్పుడూ వినలేదే?" అని రాజు అన్నాడు.

"లక్షమందిలో ఒకరికి వచ్చే రోగం పేరు అందరికీ తెలుస్తుందా..? ఆ మధ్య లంగ్ ఇన్‌ఫెక్షన్ వచ్చినప్పుడు చేసిన టెస్టుల్లో ఇది బయటపడింది. ఎన్నాళ్ళు బ్రతుకుతారో కూడా చెప్పటం కష్టమే అన్నారు...." తల వంచుకుని మెల్లగా అన్నాను.

నేను తల ఎత్తి చూసేసరికి ఇద్దరి కన్నులోనూ నీటి పొర...!

నేను విస్మయంగా చూస్తూంటే.. రాజు నా రెండు భుజాలూ పట్టుకుని గట్టిగా ఊపేస్తూ "ఎందుకు ఇలాంటి అబద్ధాలు చెబుతున్నావ్..?" అన్నాడు.

"ఇంత చిన్నపిల్లవు నీకే జబ్బులేమిటమ్మా...?" అత్తయ్య కళ్ళల్లో చేరిన నీరు చెంపల మీదుగా జారింది.

రాజు వేపు చూస్తూ "అబద్ధం ఏముందీ... మరణం మనల్ని వెన్నంటే ఉంటుందనీ, ఎప్పుడు కబళిస్తుందో తెలియదనే మాట నిజమేగా...! నీకైనా అంతేగా...అదే అన్నాను. ఇప్పుడో, ఎప్పుడో...ఎన్నేళ్ళ తర్వాతనో...! ఏదో నోటికి వచ్చిన పేరు చెప్పాను గానీ...అలాంటి జబ్బేమీ లేదు...అసలు నా వేలు కొంచెం కూడా తెగలేదు..." అని చేతికి చుట్టిన చెంగు విప్పేసాను. "లేకపోతే అల్లరి చేయటానికీ, ఆట పట్టించడానికీ నీకే కాపీరైటు ఉందనుకున్నావా... భలే నమ్మేశావు గదూ?" అంటూ పెద్దగా నవ్వాను.

"నేను నమ్మలేదు..." నిట్టూర్చాడు.

"అబద్ధాలు చెప్పకు...నీ కళ్ళల్లో నీళ్ళు చూడలేదనుకున్నావా?" మళ్ళీ నవ్వాను.

"పరిహాసానికైనా సరే...తట్టుకోలేక...." తల అటు పక్కకి తిప్పుకున్నాడు.

అత్తయ్య నా చేతులు పట్టుకొని "తప్పమ్మా... సరదాకైనా అలాంటి మాటలనకూడదు. పెద్ద వాళ్ళం విని తట్టుకోలేం!" అంది.

నేను నవ్వినా గానీ వాళ్ళిద్దరూ సీరియస్‌గానే ఉన్నారు.

నేను తమాషాగా అన్న మాటలకే వాళ్ళిద్దరూ అంతలా కదిలిపోవటం నన్ను విస్మయ పరిచింది.

వాళ్ళిద్దరూ ఇంకా ఆ మూడ్‌లోనే ఉండేసరికి మాట మారుస్తూ "అయితే రాజూ...నీకేదైనా కావాలని అనుకుంటే తప్పకుండా సాధిస్తావన్నమాట! నీ మీద నీకు అంత నమ్మకమా...?" అడిగాను.

"అవును...'కృషితో నాస్తి దుర్భిక్షమ్' అని చెప్పిన పెద్దల్ని నమ్ముతాను!" చిరునవ్వుతో అన్నాడు.

అత్తయ్యకు వెళ్ళొస్తానని చెప్పి గుమ్మం దగ్గరకు వచ్చాక... అప్పుడు గుర్తుకు వచ్చి....నా వెనకే వస్తున్న రాజును "నిన్న ...చిన్నప్పటి శ్రీరామ చంద్రుడిని...అని ఏదో చెప్పావ్... ఏమిటి?" అనడిగాను.

రాజుపెదవుల పైకి చిరునవ్వు వచ్చింది. "అది... అది..." అని నసుగుతుంటే "అదొక గతకాలపు కథ... మనకనవసరం... మర్చిపోవటం మంచిది...అని మాత్రం చెప్పకు.." అన్నాను నిన్నటి రాజు మాటల్ని గుర్తు తెచ్చుకుని అనుకరిస్తూ.

"ఉహూ...అలా చెప్పను.. ఎందుకంటే... నిజంగా అది...నేను మనసులో మళ్ళీ మళ్ళీ స్మరించుకునేంత కమనీయమైన కథ కాబట్టి!"

"నిజంగానా...అయితే చెప్పు..." అన్నాను.

"ఇప్పుడు కాదు...నువ్వు మళ్ళీ వచ్చినప్పుడు..." అన్నాడు.

"నేను...మళ్ళీనా...?!" అప్రయత్నంగా అన్నాను.

చాలా సంవత్సరాలైందని...నాన్నకి ఇష్టం లేదని తెలిసినా...ఇప్పుడు వచ్చాను గానీ మళ్ళీ ఎలా రాగలను..అనుకున్నాను.

నా సంశయం గమనించి కాబోలు...రాజు అన్నాడు. "సరే...నీ ఇష్టం...ఆ కథ వినాలని ఉంటేనే రా!" ఒక నిముషం ఆగి నేను బయటకు అడుగు వేస్తోంటే..."నిజంగానే అది ఒక కమనీయ కథ!" అంటూ నవ్వాడు.

తమాషా చేస్తున్నాడనుకుంటూ నేను నవ్వుకొని వచ్చేశాను.

ఆ తర్వాత అమ్మకి మాటల మధ్య అడిగాను. "ఊళ్ళో వాళ్ళు అనుకునే మాటలు నిజమేనా? నాన్న సత్యం మామయ్య రాసిన భూమిని తిరిగి ఇవ్వలేదటగా...?"

"ఏదో అప్పుడు అలా జరిగి పోయింది. అరుంధతి అన్నయ్యలు కూడా తక్కువ వాళ్ళు కాదు. చాలా గొడవ చేసారు. ఎన్ని శాపనార్థాలు పెట్టారో..! ఊళ్ళో వాళ్ళు కూడా వాళ్ళ పక్షమే అన్నట్లుగా అప్పటి నుండేగా రామయ్య అన్న మాట లేకుండా పిలుస్తున్నారు...!" అంటూ నిట్టూర్చింది.

రాజు వాళ్ళకి నాన్న వలన అన్యాయం జరిగిందన్నది నిజమేనని అమ్మ కూడా అంగీకరించినట్లుగా మాట్లాడడంతో...నాకు రాజు పట్ల సానుభూతి పెరిగిపోయింది. అందుకనే... రాజు చెబుతానన్న శ్రీరామచంద్రుడి కథేమిటో తెలుసుకోవాలన్న ఉత్సుకతో... చెప్పలేను గానీ మొత్తానికి అత్తయ్య వాళ్ళింటికి మళ్ళీ వెళ్ళకుండా ఉండలేకపోయాను.

నేను వెళ్ళినప్పుడు అత్తయ్య గదిలో నిద్రపోతోంది. రాజు మొహంలో ఆనందం కొట్టొచ్చినట్లుగా కనిపించింది!

రాజు గదిలో కాగితాల కట్టల్ని...పుస్తకాల దొంతరల్ని పరిశీలనగా చూస్తూ టేబుల్ ముందున్న కుర్చీలో కూర్చున్నాను. "ఇప్పుడు చెప్పు....శ్రీరామచంద్రుడి కథేమిటో..." అన్నాను.

"నిజంగా రామకథ చాలా గొప్పది...నిన్ను మళ్ళీ రప్పించింది!" సంతోషంగా అన్నాడు. ఒక నిముషం కళ్ళు మూసుకొని తెరిచాడు. మనసు తెరపై ఏ అపురూప దృశ్యం కదలాడిందో గానీ రాజు మొహం తళతళలాడింది!

అప్పుడు రాజు చెప్పిన కథేమిటో తెలుసా బావా...?

చెన్నూరులో.. మన చిన్నప్పుడు శ్రీరామనవమి రోజుల్లో రామాలయం ముందు కోటయ్య మాష్టారు

మనందరితో వేయించిన చిన్న నాటకం సంగతి! సీతా కళ్యాణం అట! నాకైతే ఏమీ గుర్తు లేదు.

నేను సీత...నువ్వు రాముడు...రాజు రావణాసురుడు. ముఖ్యమైన పాత్రలు ఇవి. అరుంధతి అత్తయ్య తన పట్టుచీరెను సగానికి కత్తిరించి.. నాకు చీరగా కట్టి.. సీతగా అలంకరించి... తనే నన్ను ఎత్తుకుని వచ్చి బెంచీలతో తయారు చేసిన స్టేజి మీద నిలబెట్టిందట. రాముడి వేషంలో నువ్వొక చివర ఉంటే...రాజు రావణాసురుడిలా స్టేజి మధ్యకు వచ్చాడు. పూలదండ పట్టుకొని నిలబడ్డ నా ఎదురుగా ఉన్న మాష్టారు తయారు చేసిన ధనుస్సును విరవలేనట్లుగా రాజు నటిస్తే... తరువాత నువ్వు వచ్చి విరవాలి. కానీ రాజు ధనస్సును విరిచేశాడట! నేనేమో తెలియక రాజు మెడలో దండ వేసేస్తే...మాష్టారు వచ్చి ఇదేంటని గోలపెట్టి దండ తీసేయమంటే...రాజు తీయనంటూ మొండికేశాడట! "నేను విరవలేకపోతేనేగా, విష్ణు విరిచెయ్యాలి. నేను విరిచాను కాబట్టి నాకే దండ వేయాలి...నేనే శ్రీరామచంద్రుడిని... విష్ణు...కాదు.." అని గొడవ చేస్తుంటే మాష్టారు తలపట్టుకున్నారట! చిన్నపిల్లలంతా చప్పట్లు...చూడటానికి వచ్చి కూర్చున్న పెద్దలంతా నవ్వులు.!

నేను కూడా మాష్టారితో "రాజు దండ కావాలంటున్నాడుగా, ఇచ్చేయ్యండి మాష్టారూ.." అని ముద్దు మాటలతో చెప్పేసరికి ఏం చేయాలో తోచక ఇక అక్కడితో ముగించేశారట! రాజు "నేనే శ్రీరామచంద్రుడిని..." అంటూ గెంతులు వేశాడట!

నేను తన మెడలో దండ వేసిన దృశ్యం ఎప్పటికీ చెరగని విధంగా తన మనసులో ముద్రించుకుపోయిందనీ...ఆ సంఘటన స్మరించుకోవటం అప్పటి నుండీ తనకిష్టమైన వ్యాపకంగా మారిందని రాజు చెబుతోంటే... కొంచెం ఇబ్బందిగా అనిపించింది.

అంతలోనే రాజు డ్రాయరు సొరుగు లాగి కొన్ని కాగితాల్ని నా చేతికి ఇచ్చి, "నాకు కొంచెం కొంచెంగా బొమ్మలు వేయటం వచ్చిందగ్గర్నుండీ.. నా చిన్నారి నేస్తం ఇప్పుడెలా ఉండి ఉంటుందో...ఎంత పొడుగై ఉంటుందో...అని ఊహిస్తూ అప్పుడప్పుడు వేసినవి..." అన్నాడు.

నా పోలికలు లేకపోయినా గానీ వయసు తారతమ్యాన్ని చూపిస్తూ రకరకాల భంగిమల్లో ఉన్న ఆ రేఖా చిత్రాల్ని చూస్తూ నిర్విణ్ణురాలినైపోయాను.

కొన్ని బొమ్మల క్రిందో, వెనుకో చిన్న చిన్న కవితలు రాసి ఉన్నాయి.

ఒకదాని క్రింద రాసి ఉన్న చిన్న కవిత మాత్రం నాకు బాగా గుర్తుండిపోయింది.

నాలోని అణువణువూ ఓ వేణువుగా మారగా
నిరంతరం నీ నామ గానమే చేయనా..
కనురెప్పల కుంచెలతో కంటి పాప తెరపై
నీ రూపమే గీయనా...
ప్రేమ నిండిన నా మనసే కోహినూర్
కానుకగా నీకే ఈయనా...

"ఇది రెండు రోజుల క్రితం వేసినది" అంటూ ఓ కాగితం ఇచ్చాడు.

గడ్డిమేటకు ఏటవాలుగా ఆనించి ఉన్న నిచ్చెనపై పడుకుని ఆకాశం వేపు చూస్తూ గడ్డిపరకను కొరుకుతున్నట్లుగా ఉన్న ఆ బొమ్మలో నా పోలికలు బాగానే వచ్చాయి. ముగ్ధురాలినైపోయాను. రాజు మురళీ కూడా బాగా వాయిస్తాడని సుందరి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.

ప్రశంసగా చూస్తూ "అమ్మో..నీకు ఇన్ని కళల్లో ప్రవేశం ఉందా..? కవిత్వం, చిత్రలేఖనం, సంగీతం.!" అన్నాను.

రాజు నిట్టూర్చాడు. "అన్నింటిలోనూ చేయి పెట్టానే గానీ... దేనిలోనూ చేయి తిరగలేదు. ప్రవేశమే గానీ నిజం చెప్పాలంటే ప్రావీణ్యం లేదు! నేను రాసేవన్నీ అల్లిబిల్లి పదాలే...గొప్ప కవిత్వం ఉండదు. ఈ గీతలయినా చూడు.. నీ అందంలోని నూరోవంతునయినా పట్టుకోలేక పోయాయి! ఎప్పటికైనా నీ రూపానికి పూర్తి న్యాయం జరిగేలా బొమ్మ గీయగలిగితే... అప్పుడు నేనూ ఓ ఆర్టిస్టునేనని సంతోషించొచ్చు!"

రాజు ఓ అద్భుతంలా అనిపించాడు! వ్యవసాయం చేసుకుంటూ..ఊళ్ళోవాళ్ళకి సలహాలూ, సూచనలే కాకుండా అవసరమైన వాళ్ళకి సాయం కూడా చేస్తూ... ఆపైన బొమ్మలు వేయటం...రాయటం.. ఇన్ని చేయగలుగుతున్నాడా..?!

ఉరకలు వేసే ఉత్సాహం ఉంటే...ఎన్నైనా చేయగలుగుతారేమో!

అత్తయ్య లేచింది కాబోలు...నన్ను చూసి ప్లేటు నిండా వెన్న ఉండలు పెట్టుకుని వచ్చింది.

"నువ్వసలే నీరసంగా కనిపిస్తున్నావు... ఇలాంటి పనులు కూడా ఎందుకత్తయ్యా...?" మొహమాటంగా అన్నాను.

"ఇదేమంత పెద్దపని కాదమ్మా...ఇన్నేళ్ళ తర్వాత కనిపించావు...వీటిని బట్టీ తనని గుర్తుపట్టావని రాజు అన్నాడు..." చిరునవ్వుతో అంది. "ఇష్టమైన వాళ్ళ కోసం కష్టమైనా సరే చేయగలగటమే ఇష్టంగా ఉంటుంది అవునా..?"

నేను ప్లేటును రాజుకి అందివ్వబోతే "నువ్వు ఇష్టంగా తినటం..చూడటమే నా కిష్టం..." అంటూ నవ్వేశాడు.

ఎవరో రాజు కోసం వస్తే...వాళ్ళ పొలం దగ్గరకు వెళ్ళాలని రాజు అత్తయ్యకు, నాకు చెప్పి వాళ్ళతో వెళ్ళిపోయాడు.

అత్తయ్య నా దగ్గిర కూర్చొని...మనింట్లో అందరి గురించీ పేరు పేరునా అడిగింది. నా చేయి పట్టుకుని ఆప్యాయంగా చూస్తూ, "నువ్వు వాళ్ళింటి కోడలివి అవుతున్నావు. చాలా అదృష్టవంతురాలివి. కోటీశ్వరులని అనటం లేదు. వాళ్ళందరూ మంచి మనుషులు. నిన్నెంతో అపురూపంగా చూసుకుంటారని విన్నాను..." అంది.

ఇతరులలోని మంచిని గుర్తించటానికి కూడా మంచి మనసు ఉండాలి! అత్తయ్యది నిర్మలమైన మంచి మనసు అనుకున్నాను. కాసేపు కూర్చుని ఇంటికి వచ్చేశాను.

మర్నాడే అత్తమ్మ ఫోను చేసి నన్ను రమ్మని చెప్పి కారు పంపిస్తున్నాను అంది.

కారులో అమ్మ కూరగాయలూ... అవీ..సర్దిస్తోంది.

ఇంటి వెనుక వేపు నుంచి ఎవరో ఫ్లూటు వాయిస్తున్నట్లుగా అనిపిస్తే..ఒక క్షణం దీక్షగా విన్నాను. నాకు ఏదో ఆలోచన వచ్చి పెరటి గుమ్మం తలుపు తీసుకొని బయటకు వచ్చాను. సన్నటి దారి దాటితే రాయుడుగారి తోట ఉంటుందిగా, అటు నాలుగడుగులు వేసి చెట్టు క్రింది నిలబడి అటూ ఇటూ చూస్తుంటే దబ్బుమన్న శబ్దానికి ఉలిక్కిపడ్డాను.

చెట్టు మీద నుండి రాజు దూకాడు. చేతిలో పిల్లన గ్రోవి ఉంది.

నా ఆలోచన కరెక్టే అయింది!

రాజు వేపు చిరుకోపంతో చూస్తూ "అంత దూకుడు పనికిరాదు!" అన్నాను.

"ఈ వయసులో నిదానమూ కుదరదులే..." అంటూ నవ్వాడు.

"ఏమిటీ..చెట్టెక్కి రాగాలాపన మొదలుపెట్టావ్..?

## నవ్వుతూ పలకరిస్తారు



ఇటీవల 'వాంటెడ్'లో సోలో నాయికగా మెప్పించిన నటి దీక్షాసేథ్. ఆమెను కదిలిస్తే "నేను ఎన్నో ప్రాంతాలకు వెళ్ళాను. ఎన్నో చోట్ల నివశించాను. కానీ నాకు హైదరాబాద్ ప్రత్యేకంగా అనిపిస్తోంది. రోడ్డు మీద వెళ్తుంటే గుర్తుపట్టిన వారు నవ్వుతూ పలకరిస్తున్నారు. మనమీద అభిమానంతో ప్రవర్తిస్తున్నారు. నేనున్న అపార్ట్‌మెంట్‌లో మిగిలిన వారు వాళ్ళింట్లో చేసుకున్న వంటకాలను రుచి చూపిస్తున్నారు. ఇవన్నీ ఢిల్లీ లాంటి చోట్ల కలగా ఉంటాయి. అక్కడ పాశ్చాత్య ప్రభావం ఎక్కువ. ఎవరి పని వారికి సరిపోతుంది. పక్కనవాళ్ళను పలకరించే తీరిక కూడా ఉండదు" అని చెప్పింది చిన్నది.

ఊళ్ళోని అమ్మాయిలందరూ గోపికల్లా వచ్చేస్తారనుకున్నావా..?" వేళాకోళంగా అన్నాను.

"అందరూ ఎందుకులే...నువ్వొచ్చావుగా, చాలు!" అల్లరిగా నవ్వాడు.

కొంచెం బిడియంగా అనిపించింది.... గోపికల ప్రస్తావన చేయకుండా ఉండాల్సిందని అనుకున్నాను.

"అవునూ...నువ్వేమిటి...ఇక్కడ ఉన్నావ్?" మాట మారుస్తూ అడిగాను.

"ఇప్పుడు...ఈ తోటకి...నేనే...సొంత...." అంటూ ఒక క్షణం ఆగి "కౌలుదారిడినన్నమాట!" అంటూ నవ్వాడు. "మొన్నా మధ్య రాయుడు గారు నన్ను ఈ తోటని తీసుకోమంటే...చేయటం కష్టమౌతుందని వద్దన్నాను. ఇప్పుడు మనసు మార్చుకుని తీసుకుంటానని నిన్న సాయంకాలమే చెప్పాను..."

"ఎందుకలా హఠాత్తుగా మనసు మార్చుకున్నావ్?"

"నువ్వే...చెప్పావుగా...."

"నేనా...?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును...అమ్మ నలుగురిలో మునుపటిలా హుందాగా ఉండాలి..బంగారం కొనాలి...ఇల్లు బాగుచేయించాలి...ఇవి నా ప్రథమ కర్తవ్యాలని తమరే గుర్తు చేశారు..." అంటూ నవ్వాడు.

"అందుకే ఇంకొంచెం కష్టపడదామని నిర్ణయించుకొన్నాను... ఆపైన ఇంకొక కారణమూ ఉందిలే." అన్నాడు.

"ఏమిటో అది...?"

"అది...ఇప్పుడు కాదు...మళ్ళీ కలిసినప్పుడు చెబుతాలే..."

"బావుంది...ఏదీ వెంటనే చెప్పవా? వాయిదా లెయ్యటం అలవాటనుకుంటాను. ప్రేమించిన అమ్మాయితోనైనా పెళ్ళికి వెంటనే ఒప్పుకుంటావా...లేక వచ్చే జన్మలో అంటూ వాయిదా వస్తావా...?" సరదాగా అన్నాను.

"అలా శపించకు తల్లీ! మరోసారి కలుసుకోవాలనే కోరికను తెలియజేయటానికే అలా అన్నాను! ఇంకొక కారణం ఏమిటంటే...ఈ తోట మీ ఇంటి వెనకేగా..ఎప్పుడైనా నిన్ను పిలవాలనుకుంటే, ఇదిగో ఇలా వీలవుతుంది కదాని..!" మురళిని నా కళ్ళ ముందు తిప్పాడు...

*(ఇంకా ఉంది)*



# కలవారి కోడలు

- గోగినేని మణి

**18వ వారం**

"ఇక ఇప్పుడైనా ప్రేమా, పెళ్ళి కూడా ఈ జన్మలోనే అని అనుగ్రహించు..!"

"అనుగ్రహించేడానికి నేనేమైనా దేవతనా...?" నవ్వాను.

"నాకు మాత్రం అలాగే కనుపిస్తావు! మంచి మనసున్న కొందరికి వాక్శుద్ధి అని ఉంటుం[illegible] అన్నది జరుగుతుంది! అందుకని...నువ్వు ఎప్పుడూ మంచి జరగటం గురించే మాట్లాడు తె[illegible] సిందా?" అన్నాడు.

"సరేలే...తెలిసింది..అవతల అమ్మ నాకోసం చూస్తూ ఉంటుంది..." అంటూ పరిగెత్తుకు వచ్చేశాను.

కారులో కూర్చున్న నేను ఊరుకు దూరంగా ముందుకు వెళ్తోంటే...నా మనసు మాత్రం వెనక్కి పరుగులు తీస్తోంది. ఆ మురళీగానం గాలి అలలపై తేలుతూ వచ్చి...మనసును తాకుతూ పులకింతల్ని రేపుతున్నట్లుగా తీయని అనుభూతి!

ఇంటికి వచ్చాక కూడా....ఒంటరిగా ఉన్నా, నలుగురితో మాట్లాడుతున్నా....అదేమిటో ఎప్పుడూ మనసులో రాజు ఆలోచనల ముట్టడే...! రాజు రూపం కళ్ళ ముందు నుండి కదలనంటూ మొండికేస్తోంది!

ఇది తప్పు...కూడదు...నేను విష్ణు బావకు కాబోయే భార్యని...ఇలా నన్ను నేనే మందలించుకునే దాన్ని! కానీ ఏం లాభం లేకపోయేది! మనసుకు గట్టిగా గడియ వేసేయ్యాలని ప్రయత్నించే కొద్దీ...తలుపుల్ని బద్దలు కొట్టే ఝుంఝూ మారుతంలా రాజు తలపులు జొరబడి పోతుంటే...ఏమీ చేయలేని నిస్సహాయురాలినైపోయాను.

మునుపు చెన్నూరు వెళ్ళాలంటే...బద్ధకించే దాన్ని. ఇప్పుడు ఏ చిన్న కారణం కనుపించినా వెళ్ళి రావాలని మనసు ఉవ్విళ్ళూరుతోంది...! దాంతో రాకపోకలు పెరిగాయి.

వినుత హాస్టల్ నుండి వచ్చి ఇంట్లో ఉన్నప్పుడైనా నాతో సుందరీ వాళ్ళింటికి రావడానికి ఇష్టపడేది కాదు. సుందరి కొడుక్కి అయిదో నెల వచ్చినా, వాళ్ళాయనకు ఉద్యోగం వచ్చే వరకూ ఇక్కడే ఉండమన్నారట ఆమె అత్తగారు వాళ్ళు. వినుత 'మీరిద్దరూ చంటి పిల్లవాడి ముచ్చట్లలో మునిగిపోతారు. నాకు బోర్.' అంటూ నాతో ఎప్పుడూ రాకపోవటంతో నా పని సులువైంది! నేను రాగానే సుందరి వాళ్ళింటికి వెళ్ళడానికి తొందరపడుతున్నానని అమ్మ ఒకసారి నవ్వుతూ 'చంటి పిల్లలంటే ఇంత ముచ్చటపడుతున్నావు...ముహూర్తాలు పెట్టించెయ్యమని మీ అత్తమ్మకు చెప్పమంటావా?' అంది నవ్వేసి ఊరుకున్నాను. రాజు వాళ్ళింటికి వెళ్తున్నాననే విషయం సుందరికి తప్ప ఇంకెవరికీ తెలిసే అవకాశం లేకపోయింది.

అమ్మ ఫోనులో మాట్లాడినప్పుడు ఊళ్ళో ఎవరో దూరపు బంధువుల పెళ్ళి గురించి చెప్పింది. ఆ పెళ్ళికి నేనూ వెళ్ళొస్తానని అత్తమ్మని అడిగితే "ఊళ్ళోనే కాబట్టి మీ అమ్మా వాళ్ళు వెళ్తారు. నువ్వు వెళ్ళాల్సిన అవసరం లేదులే..." అంది. "రజిత వాళ్ళ అమ్మకి బంధువులట. వాళ్ళు వస్తున్నారు. రజితను చూసి చాలా రోజులైందిగా..అందుకే వెళ్దామని ఉంది" అనేసరికి అత్తమ్మ వెళ్ళిరమ్మంది.

నేను పెళ్ళికి రెండు రోజుల ముందుగానే బయలుదేరి వెళ్ళిపోయాను.

ఆరోజు ఊళ్ళో యువజన సంఘం కుర్రాళ్ళు రచ్చబండ దగ్గిర నాటిక వేస్తున్నారని వెళ్దామని అంటే సుందరితో నేనూ వెళ్ళాను.

నాటక ప్రదర్శన అంటే పెద్ద హడావుడేం లేదు. చెట్టు కొమ్మలకే నాలుగు బల్బులు వేళ్ళాడదీశారు. చెట్టూ చుట్టూ ఉన్న బండే స్టేజీ. మేకప్పు గొడవ లేకుండా, పాత్రల వయసు తెలయజేయటానికి చిన్న చిన్న మార్పులు... పంచె కట్టుకుని, కండువా వేసుకోవడం లాంటి వేషధారణ మాత్రం చేశారు.

ఆనాటికను రాజే రాశాడట. అందరూ సమష్టిగా కృషి చేసి తమ ఊరుని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలనే సందేశం ఉంది! చెప్పదలుచుకున్న విషయాన్ని హాస్యభరితంగా చెప్పటంతో ప్రతీ డైలాగుకీ నవ్వులూ, చప్పట్లే! పనులు చేసుకునే వాళ్ళు, రైతులు చాలా మందే వచ్చారు. ఆడవాళ్ళల్లో పెద్దవాళ్ళు చాలా కొద్ది మందే ఉన్నారు. ముందు అయిదారు కుర్చీలు వేసి ఉన్నాయి. నాటిక మధ్యలో అటు వేపు వెళ్తున్న మా నాన్నని ఎవరో రమ్మని పిలిచి తీసుకు వచ్చి కుర్చీలో కూర్చోబెట్టారు. మేం కూర్చున్న చోట కొంచెం చీకటిగా ఉంది కాబట్టి నాన్నకి కనుపించే ప్రమాదం లేదని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను

నాటిక ఆఖరులో ఒక కవిత ఉంది. రాజు నాన్న వేపే సూటిగా చూస్తు చెబుతున్నట్లుగా నాకు అనిపించింది! ఇంటికి వచ్చాక కూడా ఆ పదాల్ని మళ్ళీ మళ్ళీ స్మరించుకున్నందు వల నేమో అంతా కాకపోయినా చాలా వరకు గుర్తుంది.

వంచన అనే ముళ్ళ కంచెను తెగ త్రెంచు...
మంచితనపు మల్లె తీగను మనసారా పెంచు...
స్వార్థ శక్తులపై సమరాన్ని సాగించు...
సమ సమాజ స్థాపనకై నడుం బిగించు.
పదుగురి ప్రయోజనం కోసం నీ సాయం అందించు....
పల్లె తల్లి రుణం తీర్చగ స్వేదం చిందించు.
అవినీతి అరాచకాల్ని ఎదిరించు....
విజయాలెన్ని సాధించినా వినయంగా తల వొంచు..

అందరూ ఆగకుండా రెండు నిముషాల సేపు చప్పట్లు కొడుతూనే ఉన్నారు!

రాజు క్రిందికి దిగి వచ్చి "మామయ్య....మా నాటకం ఎలా ఉంది?" అనడగటం వెనకే ఉన్న మాకు బాగానే వినిపించింది.

"ఇలాంటి చించు కవిత్వాలు మానేసి... సొంతానికి సెంటు భూమైనా సంపాదించుకునే మార్గం ఆలోచించు! లేకపోతే ఎవరి పొలాల్లోనో ఇలాగే ఊడిగం చేసుకుంటూ ఉంటావు!" కర్ర విరిచి చేతిలో పెట్టినట్లుగా నాన్న చెప్పాడు.

నాన్న వెళ్ళిపోవటానికి అటు తిరగ్గానే రాజు "దండం మామయ్య..." అని పిలిచి "చూశావా మామయ్యా, నీ పేరులోని ఒక అక్షరం తీసేస్తే, నిన్ను పిలవటంతో పాటు దండం పెట్టే పని కూడా అయిపోతుంది.." అంటూ నవ్వాడు. "నీ సలహా చాలా బాగుంది మామయ్యా! నేను కొనాలంటే అమ్మే వాళ్ళు ఉండాలిగా. ముందు నీ దగ్గర్నుండే మొదలు పెడితే...ఒక్క ఆర్నెల్లు గడువు చాలు. నువ్వు ఒక్కొక్క ఎకరం అమ్ముతూ ఉండు. నేను కొంటూ ఉంటాను... సరేనా?"

రాజు మాటలకు ఉరుముతున్నట్టుగా చూసిన నాన్న ఎందుకనో ఏం మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

"వీళ్ళిద్దరూ ఎక్కడ కలిసినా ఇదే తంతు అట! మీ నాన్నని కవ్వించడం...రాజుకి అదో సరదా కాబోలు!" అంటూ సుందరి నవ్వింది.

నాన్నకి రాజు అంటే అంత కోపం ఎందుకో... అనుకున్నాను.

నాకు అంత ప్రేమ ఎందుకని అడిగితే నేను మాత్రం ఏం చెప్పగలను...!

నాన్న వలన రాజు కుటుంబానికి అన్యాయం జరిగిందనే సానుభూతా..?

చిన్నప్పటి చెలిమికి రాజు ఇచ్చిన విలువకు నాలో కలిగిన స్పందనా..?

రాజు అందమా...నాయకత్వం లక్షణాలా... హాస్య చతురతా...కళల్లో ఉన్న ప్రావీణ్యమా..?

ఏది...ఏది...నాలో రాజు పట్ల ఏర్పడిన ప్రేమకి పునాది అయిందో...నాకే స్పష్టంగా తెలియదు!

ఏమైనా గానీ నా మనసులోని సంఘర్షణకి ముగింపు పలకాలి! రాజుతో మాట్లాడి ఒక నిర్ణయానికి రావాలి! గట్టిగా అనుకున్నాను.

ఆ రోజు నే వెళ్ళేసరికి అరుంధతి అత్తయ్య ఇంట్లో లేదు. సాధారణంగా ఎక్కడికీ వెళ్ళదు. ఆరోజెవరో వాళ్ళ మనవడి నామకరణానికి రావాల్సిందేనని బలవంత పెట్టి అత్తయ్యను వాళ్ళింటికి తీసుకెళ్ళారట. సత్యం మామయ్య వాళ్ళకి చేసిన సహాయం వల్లనే అప్పట్లో రెండెకరాల భూమి కొనుక్కోగలిగారట. ఇప్పుడు పదెకరాలు సంపాదించుకున్నారు. వాళ్ళ మనవడికి సత్యం మామయ్య పేరే పెట్టుకుంటున్నారట. అదొక విశేషం.

రాజు ఈ మాట చెప్పగానే నాకొక ఆలోచన వచ్చింది.

నాన్న నా పేర పదిహేనెకరాల పొలం రాసేడని నాకు తెలుసు. సత్యం మామయ్య దగ్గర్నుండి అన్యాయంగా సంపాదించినదేగా! నేను మేజర్ని కాబట్టి అత్తమ్మ సాయం, సలహా తీసుకొని ఆ పొలాన్ని రాజు పేర రాయించేస్తే... కొంతైనా న్యాయం చేసినట్లు అవుతుంది కదా!

నా మాటలు వినగానే రాజు మొహం కందగడ్డలా మారిపోయింది! "ఛ...ఛ..ఏం మాట్లాడుతున్నావ్! మీ నాన్న దారిలోనే నన్నూ నడవమంటావా..? స్వశక్తి మీద నమ్మకం ఉన్న వాళ్ళెవరూ అడ్డదారుల్నీ, ఇతరుల ద్వారా ఆస్తి సంపాదించే మార్గాల్ని అస్సలు ఇష్టపడరు...!" తీవ్రంగా అన్నాడు.

"అయితే ఇంకొక మార్గం చెప్పనా..?"

"నువ్వేమీ చెప్పొద్దు..." ఆవేశంగా అన్నాడు. క్షణంలో తమాయించుకుని స్వరాన్ని మృదువుగా మార్చుకుని "నువ్వు-మా ఇంటికి రావటం... మానెయ్యి..." అన్నాడు.

నిర్ఘాంతపోతూ "అదేం..?" అడిగాను.


"ఎందుకంటే..." ఏం చెప్పాలో తోచనట్టుగా ఒక క్షణం అటూ ఇటూ చూశాడు.

"నువ్వు ఈ ఊరు వచ్చినప్పుడల్లా...మా ఇంటికి ఎపుడు వస్తావో అని ఎదురు చూస్తూ ఇంట్లోనే ఎక్కువగా ఉండిపోవటంతో...నా పనులన్నీ ఆగిపోతున్నాయి...." చిరునవ్వుతో అన్నాడు.

రాజు తనంతట తానుగా అడుగు ముందుకు వేయలేడని అర్థమౌతోంది. నా మనసులోని మాట చెప్పటానికి అదే తగిన సమయమనిపించింది.

"నా కోసం ఎదురు చూసే పని లేకుండా, నేనే మీ ఇంటికొచ్చి ఉండిపోయే మార్గం గురించి ఆలోచించకూడదూ...?" అల్లరిగా నవ్వుతూ చూశాను.

నా వేపు విభ్రాంతిగా చూసిన రాజుకు నేనేమంటున్నానో బాగానే అర్థమైందనుకుంటాను. అటు





## డిజైనింగ్ ఆసక్తి!

'రణం'తో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఉత్తరాది భామ కామ్న జత్మలాని. ఇటీవల నరేష్ సరసన 'కత్తి కాంతారావు'లోనూ నటించింది. అడపా దడపా ఇతర దక్షిణాది భాషల్లోనూ కనిపించిన ఈ భామకు డిజైనింగ్ అంటే అమితాసక్తి. "డ్రెస్ డిజైనింగ్, జ్యువెలరీ డిజైనింగ్... నాకు చాలా ఇష్టం. నాకోసం తీసుకొచ్చిన కాస్ట్యూమ్స్‌లో కూడా వెంటనే డిజైనింగ్‌ను గమనిస్తుంటాను. ఖాళీ సమయాల్లో నెట్ ముందు కూర్చుని తాజా డిజైనింగ్‌లను డౌన్‌లోడ్ చేస్తుంటాను. వాటిలో నాకు సరిపోయే కాస్ట్యూమ్స్, జ్యువెలరీ ఉన్నట్టనిపిస్తే వెంటనే వాటి ఫోటోలను దాచి ఉంచుతాను. తదుపరి సినిమా షూటింగ్ సమయంలో దర్శకుడికి చూపిస్తాను. నచ్చితే ప్రొసీడ్ అవుతుంటాం" అని వివరించింది అమ్మణి.

వేపుకు చూస్తూ "తమాషాలు వద్దు...." అన్నాడు. మన రెండు కుంటుంబాల మధ్యా సత్సంబంధాలు ఉండి ఉంటే మన స్నేహం ఫరావాలేదు. కానీ...మీ ఇంట్లో తెలియకుండా వచ్చి వెళ్ళటం...ఎవరైనా అపార్థం చేసుకునే అవకాశం ఇచ్చినట్లవుతుంది..." రాజు కంఠం భారమైంది.

"ఇప్పుడు...ఇప్పుడు చెబుతున్నావా ఈ మాట... నీతో ఇంత దూరం వచ్చా..." నా గొంతు రుద్ధమైంది...ఇప్పుడు తప్పుకుంటావా..?!"

"నేను...నిజమే... తప్పు చేశాననిపిస్తోంది..." రాజు కొంచెంగా తల వంచుకున్నాడు. "నువ్వూ....ఆ చిన్నప్పటి రోజులూ, మరుగు పడిపోకూడదని...మనసులో రోజూ తలుచుకుంటూ మెరుగు పెట్టుకుంటున్నందు వలనేమో... చాలా నాళ్ళకు నిన్ను చూడగానే... ఒక్కసారిగా వెల్లువై పొంగిన స్నేహాభిమానాలతో చనువుగా ప్రవర్తించాను... తెలిశాక అయినా పొరపాటు సరిదిద్దుకోవాలి కదా..! నువ్వు పుట్టినప్పుడే విష్ణుతో నిశ్చితార్థం జరిగిపోయినట్లేనని విన్నాను!"

"నేను పుట్టకమునుపే మా నాన్న సత్యం మామయ్యకి మాట ఇచ్చాడని....నేనూ విన్నాను..." నవ్వుతూ అన్నట్లుగా అనబోయాను. కానీ నవ్వు రాలేదు. సీరియస్‌గా చూస్తూ చెప్పాను "పుట్టక ముందో... పుట్టాకనో... పెద్దవాళ్ళ మాట ఇచ్చిపుచ్చుకోవటాలూ, ప్రమాణాలు చేసుకోవటాలూ... వీటికి విలువేం ఉండదు! కలిసి జీవించాల్సిన పిల్లల ఇష్టాయిష్టాలే ముఖ్యం..అవునా?"

"నిజమే..కానీ పెద్దలు అన్ని రకాలుగా ఆలోచించి తీసుకున్న నిర్ణయాలను గౌరవించటం పిల్లలకూ మంచిదే కదూ...! విష్ణు చాలా పై అంతస్థులో ఉన్నాడు...!"

"నేను అంతస్థులు కోరుకోవటం లేదు! ఇప్పటి వరకూ.. నీలాగే నేను కూడా ఇది నాకు ప్రత్యేకంగా కావాలని దేనినీ కోరుకోలేదు. ఇప్పుడు మాత్రం... జీవితాంతం నీ సహచర్యం కావాలని గాఢంగా కోరుకుంటున్నాను...కాదు తపిస్తున్నాను...!" నా గొంతు వణికింది. మనసులోని భావోద్రేకాన్ని తమాయించుకుని మళ్ళీ మెల్లగా చెప్పాను. "ఇప్పటి వరకూ మా మామయ్య నా మాట ఏదీ కాదనలేదు. అత్తమ్మ కూడా అంతే. నన్ను కూతురిలా పెంచింది కాబట్టి... అలాగే నాకు నచ్చిన వ్యక్తితో పెళ్ళి చేసి పంపించమని అడిగితే... కాదనదు... తప్పకుండా ఒప్పుకుంటుంది! నాకా నమ్మకం ఉంది! ఇక నీ సంగతేమిటో చెప్పు. ఎలాంటి సమస్యలు... ఒడిదుడుకులనైనా తట్టుకుని నిలబడగలననే ధైర్యం...నేనే కావాలన్న తపన, ప్రేమా ఉంటే... ఆ మాట చెప్పు...! కాదంటే...నీ మాటను మన్నించి...నేనెప్పుడూ ఇక నీకు కనుపించను...! నీ నిర్ణయమేమిటో నాకు ఇప్పుడే...చెప్పాలి!" స్థిరంగా అన్నాను.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా, భారంగా గడిచాయి.

"స్నేహితుడిగా నాకు నీ భవిష్యత్తే ముఖ్యం..." అని చెప్పబోయాడు. నేను మధ్యలోనే కొంచెం గట్టిగానే అడిగాను. "నా భవిష్యత్తుకేం ఫర్వాలేదు...బ్రహ్మాండంగా ఉంటుంది. నీ మీద నాకా నమ్మకం ఉంది! ఒకటి చెప్పు...నీకు మానసికంగా ఇంత దగ్గరై ....నిన్ను మనసులో నిలుపుకుని...విష్ణు బావను పెళ్ళి చేసుకోవటం అంటే...అది బావకు ద్రోహం చేయటమేగా? బావకెందుకు అలాంటి శిక్ష..?"

రాజు సమాధానం చెప్పలేని వాడిలా నిస్సహాయంగా చూశాడు. ఆలోచలనుండి తేరుకున్నట్లుగా నేను కూర్చున్న కుర్చీ దగ్గరకు వచ్చేసరికి లేచి నిలబడ్డాను. టేబుల్ సొరుగు తీసి..వెతికి ఒక డ్రాయింగ్ షీట్‌ను తీసి, పెన్నుతో గీసి నా చేతిలో పెట్టాడు.

అంతకు మునుపు నాకు చూపించిన బొమ్మల్లోనిదే...లంగా ఓణీ వేసుకుని మోకాలిపై తల ఆనించి ఓరగా చూస్తున్న భంగిమలో ఉన్న అమ్మాయి బొమ్మ. క్రింద ఉన్న కవితలో ఒక లైను క్రింద గీత గీశాడు.

ప్రేమ నిండిన నా మనసే కోహినూర్
కానుకగా నీకే ఈయనా....
మనసులో ఆనందం ఉవ్వెత్తున ఎగసి పడింది.

ఆ కాగితం మీద ఖాళీ చోటుని చూపించి రాజుని "నేనూ...ఒక వాక్యం రాయనా...?" అడిగాను. "నిరభ్యంతరంగా..." అంటూ పెన్ను నా చేతికి ఇచ్చాడు.

నేను నేనుగా ఉండలేను...
మధువుగా మారి నీ మది కలశంలో
నిండిపోనా....అలా ఉండిపోనా...

ఆ కాగితాన్ని రాజు చేతికి ఇచ్చాను.

ఆశ్చర్యానందాలు ముప్పిరిగొన్నట్లుగా చూసి... భావోద్వేగంతో దగ్గరకు తీసుకుని నా నుదుటిమీద ప్రేమగా చుంబించాడు.

అన్ని రోజులుగా నా లోని సంఘర్షణ అంతా ఆ క్షణం సమసిపోయి...స్థిరనిశ్చయానికి వచ్చినట్లుగా మనసు ప్రశాంతంగా మారిపోయింది.

రాజును ఒప్పించినందుకు...ఏదో గెలుపు సాధించినట్లుగా ఆనందోత్సాహం!

పెద్దవాళ్ళ నిర్ణయం పట్ల ఎటువంటి అభ్యంతరం లేకుండా నిశ్చలంగా ఉన్న నా మనసులోకి అడుగు పెట్టి... తన ప్రేమతో అలజడి సృష్టించి...నడి సంద్రంలో వదిలేసినట్లుగా తప్పుకుంటానంటే...నేనెలా ఒప్పుకుంటానూ...?

"విష్ణు బావ మనసు నొచ్చుకోకుండా...ఈ విషయం చెప్పాలి! బావంటే నాకు చాలా అభిమానం, గౌరవం! బావ మనసుకు కష్టం కలిగిస్తున్నానేమోననే... దిగులుగా ఉంది!" అన్నాను.

రాజు చిరునవ్వుతో చూస్తూ "నీకలాంటి దిగులేం అవసరం లేదు. నీ నిర్ణయానికి విష్ణు ఏ మాత్రం బాధ పడడు...నాకు తెలుసు!" ఖచ్చితమన్నట్లుగా అన్నాడు.

"నీకెలా తెలుసు...ఎందుకలా అనుకుంటున్నావు...?" ఆశ్చర్యంగా అడిగాను.

"నీలాగే విష్ణు కూడా పెద్దవాళ్ళ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడని నా అభిప్రాయం. నీ పట్ల ప్రేమ ఉండి ఉంటే... మాటల లోనో.... చూపుల లోనో ఎప్పుడో అప్పుడు వెల్లడయ్యేది. నీకు తెలిసేది! మీ ఇద్దరి మధ్యా ప్రత్యేకంగా ప్రేమ లేనందువల్లే....నువ్వు నా చనువునీ, స్నేహాన్నీ, ప్రేమనీ అంగీకరించి...స్పందించావు! లేకపోతే...నాకు దగ్గరయ్యే దానివి కావు! అవునా..?"

నేను ఆశ్చర్యంగా చూస్తుంటే...."కావాలంటే చూడు...నువ్వు మన విషయం చెప్పగానే విష్ణు చాలా తేలిగ్గా "నాకేం అభ్యంతరం లేదు...నీ ఇష్టప్రకారమే జరుగుతుంది అనేస్తాడు..." అంటూనే కుడిచేయి చూపుడు వేలును...ఏదో రాస్తున్నట్లుగా కదిలించాడు.

నేను నవ్వుతూ "బావ...ఈ అలవాటు... నీకెలా తెలుసూ...?" అడిగాను.

"ఆ మధ్య ఒకసారి నిన్ను తీసుకునే కాబోలు విష్ణు ఇక్కడకు వచ్చినప్పుడు...మీ ఇంటి ముందు ఆగి ఉన్న కారుకు జారగిలబడి మీ నాన్న మాటలు వింటూన్నప్పుడు...ఈ అలవాటును గమనించాను. దగ్గరకొచ్చి గుర్తుపడతాడేమో విష్ణును పలకరిద్దామనుకున్నాను గానీ..మీ నాన్న ఉన్నప్పుడు ఎందుకులే అనుకుని దూరం నుండి అటే వెళ్ళిపోయాను.." అన్నాడు.

బావా నీకు గుర్తుందిగా....చెన్నారు నుండి తిరిగి వస్తున్నప్పుడు నేను దారిలో నీకు చూచాయగా రాజు పేరు చెప్పకుండా...ఈ విషయం చెప్పినప్పుడు.... నువ్వు సరిగ్గా రాజు అభినయం చేసి చెప్పినట్లే...నీ అలవాటు ప్రకారం వేలును గాలిలో కదుపుతూ చెప్పేసరికి...రాజు మాటలు గుర్తుకు వచ్చి పెద్దగా నవ్వాను.

నువ్వు కారణం అడిగితే "ఏదో గుర్తుకొచ్చి.... ఏం లేదు...తరువాత చెబుతాలే..." అనేశాను కదూ! ఎప్పుడో రాజు విషయం అంతా చెప్పాక రాజు మాటల గురించీ చెప్పొచ్చులే అనుకున్నాను.

ఇంతలో అరుంధతి అత్తయ్య వచ్చింది. మాటల మధ్యలో ఎవరి గురించో చెబుతూ "పాపం... సీతమ్మ

దిక్కులేనిదైపోయింది. కొడుకేమో దేశాలుపట్టి పోయాడా....కనిపెట్టి చూసేవాళ్ళెవరున్నారూ!దయ తలచి ఎవరైనా ఇంత ముద్ద పెడితే..తిని పడుంటోంది. నీతో ఓ మాట చెప్పి...మనతోనే ఉంటుందని, ఇంటికి తీసుకువద్దామనుకుంటున్నాను..'' అంది.

''నేనేదైనా చేయాలనుకుంటే...నీ అనుమతి అడగాలి గానీ, నువ్వు నాకు చెప్పేదేమిటమ్మా! ఒకరు కాకపోతే నలుగురైనా మనకి ఇబ్బందేం ఉంటుందీ...ఇద్దరికి వండుకునేది నలుగురికని వండుకుంటాం...అంతేగా!'' అన్నాడు.

ఏదో పని చేసుకోవటానికి అత్తయ్య లోపలకి వెళ్ళాక, రాజు నిట్టూరుస్తూ ''ఎందుకోగానీ ఒక పీడకల లాంటి భయం నన్ను వెన్నాడుతూంటుంది. నాకేమైనా అయితే అమ్మ ఏమైపోతుందీ అని! పిల్లలు లేని వాళ్ళు...పిల్లలు వదిలేసిన వాళ్ళు...వృద్ధులు ఒంటరిగా బాధపడుతుంటే...చాలా దిగులుగా అనిపిస్తుంది. అలాంటి వాళ్ళ కోసం ఒక ఆశ్రమం కట్టించగలగాలనేది నా కోరిక! నెరవేరుతుందో...లేదో...ప్చ్...'' అన్నాడు.

రాజు మాటలు విన్నాక నాకొక ఆలోచన వచ్చింది.

నాన్న అన్యాయంగా లాక్కున్న రాజు వాళ్ళ పొలం నా పేరనే ఉంది కాబట్టి...రాజు కూడా తనకి అక్కర్లేదన్న ఆ పొలాన్ని...రాజు కోరిక తీర్చడానికి మొదటి విరాళంగా ఇచ్చేస్తే... అవును..చాలా బావుంటుంది! అదే రాజుతో చెప్పాను.

''నువ్వనుకున్నంత తేలిగ్గా పూర్తయ్యే వ్యవహారం కాదులే...నీకు తెలియదు...'' అంటూ రాజు నవ్వాడు.

''నేను గట్టిగా అనుకున్న దానిని తేలిగ్గా వదిలిపెట్టనని నీకు తెలియదులే..'' ఛాలెంజింగ్‌గా అన్నాను. ''చూస్తూ ఉండు... ఎలా సాధిస్తానో..! నాకు అండగా అత్తమ్మ, మామయ్య రెండు మేరు పర్వతాలున్నాయి...!'' తెలుసా అన్నట్లుగా కళ్ళెగరేసాను.

రాజు అలాగే నవ్వుతున్నట్లుగా చూస్తుంటే సీరియస్‌గా చెప్పాను. ''నిజం రాజు...నేను తమాషాగా అనటం లేదు. ఈ క్షణంలోనే నిర్ణయించుకున్నాను. నీ కోరిక తప్పకుండా తీరుతుంది! ఆ బాధ్యత నాది! నా పేరనున్న ఆస్తి... ఇదే సరిపోదని నాకూ తెలుసు...పెద్ద వాళ్ళ సలహాలు, సహాయం తీసుకొని మనిద్దరం ఎంతైనా కష్టపడదాం! అత్తమ్మ మనకి అండగా ఉంటుంది!''

ఒక క్షణం ఆగి రాజు నవ్వును లెక్క చేయకుండా మళ్ళీ అన్నాను. ''వృద్ధుల ఆశ్రమానికీ నేనప్పుడే ఒక పేరు కూడా ఆలోచించాను. మనిషికి ప్రాణాధారం గాలి కాబట్టి నీ పేరూ కలిసి వచ్చేట్లుగా 'సమీరం' అని పెడదాం! లేకపోతే...సేదతీర్చి హాయినిచ్చే అర్థం వచ్చేట్లుగా 'మలయ సమీరం' అని పేరు పెడితే ఇంకా బావుంటుందేమో కదూ? అవునూ... వృద్ధాశ్రమానికి పక్కనే ఒక హాస్పిటల్ కూడా ఉంటే ఉపయోగకరంగా ఉంటుందిగా..?''

''నిజం అవనీ...కాకపోనీ...అయినా సరే...నీ మాటలు వింటోంటే...నిజంగా అమృతం తాగుతున్నట్లుగా ఉంది లక్ష్మీ....!'' రాజు హాయిగా నవ్వాడు.

నాకూ ఆనందంగా అనిపించింది.

నేను ఇంటికి వచ్చేసరికి..రజిత, పరంధామయ్యగారూ వాళ్ళూ వచ్చి ఉన్నారు.

కాసేపటికే రజిత ''నాకప్పుడే బోర్ కొట్టేస్తోంది. సిటీలో ఇంద్రభవనం లాంటి ఇంట్లో ఉంటున్న దానివి...ఈ ఊళ్ళో...ఈ ఇంట్లో ఎలా ఉండగలుగుతున్నావే బాబూ...'' అంది.

''ఇంద్రభవనం లాంటి ఇల్లు కాదు... అభిమానించే ఆత్మీయులుండాలి...అది ముఖ్యం! మన ఊరికేం పచ్చని తోటలతో, పొలాలతో ఎంత అందంగా ఉంటుందీ...!''

''అన్నీ నీకు ముందుగానే అమిరి ఉన్నాయి కాబట్టి ఇలాంటి కబుర్లు ఎన్నైనా చెబుతావులే...'' అంది.

రజితకేం తెలుసు..సిటీని కాదని ఈ ఊరికి... ఇంద్రభవనం లాంటి శ్రీనిలయాన్ని కాదని అరుంధతి అత్తయ్య వాళ్ళ మండువాలోగిలికి... వస్తున్నానని! మనసులోనే నవ్వుకున్నాను.

పెళ్ళి అయ్యాక రజితా వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆ మర్నాడు...అమ్మ ఎవరో బంధువుల ఇంటికి...వాళ్ళమ్మాయి నన్ను తీసుకురమ్మని అడుగుతోందని చెప్పి వెంటబెట్టుకు వెళ్ళింది. హైద్రాబాద్ నుండే అమ్మగారింటికి వచ్చిన ఆ అమ్మాయి కబుర్లతో నన్ను కదలనీయలేదు. ఇంట్లో పనుందని అమ్మ కాసేపటికే వెళ్ళిపోయింది. ముందు రోజు పెళ్ళితో... రజితా వాళ్ళు అందరూ ఉండడంతో నాకు నిద్ర సరిపోక అప్పుడు నిద్రొస్తున్నట్లుగా ఉండడంతో అమ్మ వెళ్ళిన నాలుగు నిముషాలకే నేనూ వెళ్ళొస్తానని వాళ్ళకి చెప్పి వచ్చేశాను.

అమ్మ లోపలేదో పనిలో ఉంటే....నేను వెనక వరండాలో ఉన్న మంచం మీద


## FORM IV
(Rule 8)

UNDER PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867
STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS
ABOUT WEEKLY - NAVYA

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad |
| 2. Periodicity of its Publication | : | WEEKLY |
| 3. Printer's name | : | VEMURI RADHA KRISHNA |
| 1(a) Whether a citizen of India | : | YES |
| (b) If a foreigner, the country of origin] | : | - |
| Address | : | Plot No.204, Road No. 76, III Phase, Jubilee Hills, Hyderabad - 500033 Andhra Pradesh |
| 4. Publisher's Name | : | VEMURI RADHA KRISHNA |
| 1(a) Whether a citizen of India | : | YES |
| (b) If a foreigner, the country of origin] | : | - |
| Address | : | Plot No. 204, Road No. 76, III Phase, Jubilee Hills, Hyderabad - 500033 Andhra Pradesh |
| 5. Editor's Name | : | A.N. JAGANNADHA SARMA |
| Nationality | : | INDIAN |
| 1(a) Whether a citizen of India | : | YES |
| (b) If a foreigner, the country of origin] | : | - |
| Address | : | Plot No.183, Flat No.502, Kakatiya Residency, Moti Nagar, Hyderabad - 500018 |
| 6. Name and addresses of individuals Who own the newspaper and partners Shareholders holding more than one percent of the total capital | : | (a) Aamoda Publication Pvt.Ltd Plot No.76, Road No.70, Ashwini Enclave, Huda Heights, Jubilee Hills, Hyderabad - 500033 |
| | | (b) V.Radha Krishna Plot No. 204. Road No.76 III Phase, Jubilee Hills Hyderabad - 500033 |
| | | (c) K.Kanaka Durga Plot No. 204. Road No.76 III Phase, Jubilee Hills Hyderabad - 500033 |
| | | (d) M. Prabhakara Rao Flat No. 103, Ruby Apartments, Lumbini Rock Dale, Somajiguda, Hyderabad - 500082. |
| | | (e) D. Jai Ramesh Plot No. 173, Road No. 13, Jubilee Hills, Hyderabad - 500033. |

I, VEMURI RADHAKRISHNA, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/
VEMURI RADHAKRISHNA
Publisher

Date: 28.02.2011

పడుకుని ముసుగు పెట్టేశాను. నా కింకా నిద్ర పట్టలేదు. నాన్న వచ్చినట్లున్నాడు...నేనెక్కడ అని అమ్మని గట్టిగా అరుస్తున్నట్లుగా అడిగాడు. నేను వచ్చినట్లుగా తెలియని అమ్మ నేనింకా రాలేదని చెప్పింది.

ఇక్కడికి వచ్చినప్పుడు నేనెక్కడికి వెళ్తున్నదీ ఏమీ తెలుసుకోనక్కర్లేదా? అని నాన్న గట్టిగా అరుస్తుంటే... సుందరి ఇంటికి తప్ప ఇంకెక్కడికీ వెళ్ళదని అమ్మ చెప్పింది.

"అదే నీ తెలివి తక్కువతనం..." అంటూ పెద్దగా కసిరాడు. ఇంతకీ విషయం ఏమిటంటే... నీతో నా పెళ్ళి నిశ్చయమైనట్లేనని నాన్న ఎవరికో చెబితే, వాళ్ళు 'అమ్మాయి ఇష్టం ఏమిటో కనుక్కున్నారా' అని ఓ మాట అన్నారట. దాంతో నాన్నకి అనుమానం కలిగి ఆరా తీసేసరికి రాజు ఇంటికి నా రాకపోకల సంగతి తెలిసింది. ఈ విషయం నాన్న అమ్మకి చెబితే అమ్మ అమాయకంగా "అయితే మనమ్మాయి ఇష్టం ఏమిటో కనుక్కోనా?" అని అడిగేసరికి నాన్న కోపంతో చిందులు తొక్కాడు. "విష్ణు కంటే పై అంతస్థు వాడయితే ఆలోచిస్తాను గానీ రాజు లాంటి బికారికి అమ్మాయినిస్తానా...?" అంటూ అప్పటి వరకూ అమ్మకూ తెలియని భయంకరమైన నిజాలను వెళ్ళగక్కేసాడు!

కొండచరియ విరిగి పడి...బండరాళ్ళు దడదడా మీద వచ్చి పడుతున్నట్లుగా...ఆ కఠోర సత్యాలకి నేను నిశ్చేష్టురాలినై బిగుసుకు పోయాను!

ఇంత దారుణమా....నాన్న ఎలా చేయగలిగాడు...?!

బావా.... భూత భవిష్యత్ వర్తమానాలు తెలుసుకోగల మహిమాన్వితుడైన స్వామీజీగా మామయ్య గౌరవాభిమానాలు అందుకున్న వ్యక్తి ఎవరో తెలుసా? ఆ జోగేంద్రస్వామి పూర్వాశ్రమంలో మా అమ్మమ్మ గారి ఊరులో ఒక రైతు దగ్గిర పనిచేసిన పాలేరు! అసలు పేరు జులపాల జగ్గడు! నిజం!

ఏదో దొంగతనం చేసి ఊరి జనంతో తన్నులు తిని పారిపోయాడట. ఆ తర్వాతెప్పుడో నాన్నకి రామేశ్వరంలో సాధువుల గుంపు మధ్య కనిపించాడట గానీ నాన్న గుర్తుపట్టలేదు. వేషం, భాష పూర్తిగా మారిపోయాయి. అతనే తనెవరో చెప్పినా నాన్నకి నమ్మటం కష్టం అయింది. దాంతో నాన్నకి ఒక లాభసాటి వ్యాపార ఆలోచన కలిగింది. దాని ఫలితంగానే ఆ జగ్గడు నాన్న సహకారంతో జోగేంద్ర స్వామీజీ అవతారం ఎత్తాడు! ఊరి వాళ్ళందరి విషయాలూ నాన్నే అతనికి చేరవేస్తుంటాడు. కాబట్టి భూత భవిష్యత్ వర్తమానాలు చెప్పగల స్వామీజీగా పేరు అయాచితంగా వచ్చేసింది! నాన్న తెర వెనుక ఉండి తనకేమీ నమ్మకం లేదన్నట్లుగా మాట్లాడుతూనే బాగా ప్రాచుర్యం కలిగించాడు. ఇంకేముంది....జనం పోటీలు పడి ఊరవతల ఆశ్రమం కట్టించారు. సంవత్సరం పొడుగునా స్వామీజీ అవతారంలో ఉండలేక కర్ణాటకలో ఏర్పాటు చేసుకున్న ఇంటిలో ఉంటూ అప్పుడప్పుడూ ఇక్కడి వచ్చి వెళ్తూంటాడన్నమాట!

హరిద్వారంలోనో మరెక్కడో దేవాలయాలో, ఆశ్రమాలో కడుతున్నామంటూ విరాళాలు బాగానే తీసుకొనేవాడు. అందులో అధిక భాగం వాటా నాన్నకే! ఊరి జనం ద్వారా స్వామీజీ మహిమలు మామయ్య తెలుసుకునే ఏర్పాటు చేసి...తన ప్రమేయం ఏమీ లేదన్నట్లుగా జాగ్రత్తపడ్డాడు. నాన్న చెప్పిన సమయంలో వచ్చి....మామయ్య సమస్యలు తెలుసుకొని వచ్చినట్లుగా నమ్మించి... నాన్న ద్వారా తెలుసుకున్న విషయాలను చెప్పి.....తోచిన సలహాలివ్వటం...ఇదీ ఆయన చేసే పని! తన సలహాల వల్ల లాభం చేకూరితే...తన మహిమే! లేకపోతే కర్మఫలం అనుభవించక తప్పదనటం... ఇదీ పద్ధతి! మామయ్య తన వ్యాపార విషయాలన్నీ నాన్నతో సంప్రదించే అలవాటు ఉండటం వలన వాళ్ళకి బాగా కలిసి వచ్చే అంశం అయింది!


ఇదంతా అమ్మ నాన్నల సంభాషణ ద్వారా తెలుసుకున్నదే! ఇంకో విషయం కూడా చెబుతాను. నువ్వు తనకి కాబోయే అల్లుడివనే స్వార్థంతో నాన్న ఏం చేశాడో తెలుసా బావా...? నీ జాతకాన్ని బట్టి నీ పేరు మీద ఉంటే కుటుంబానికి శుభమనీ, ఆస్తులు విస్తరిల్లుతాయనీ స్వామీజీ ద్వారా నాన్న మామయ్యకి చెప్పించి శ్రీనిలయమే కాకుండా ఇంకా కొన్ని విలువైన స్థలాల్ని నీ పేర పెట్టించాడట!

తను చేసింది చాలా గొప్ప పని అన్నట్లుగా నాన్న అమ్మతో "మనమ్మాయి భవిష్యత్తు కోసం నేను ఎప్పటి నుండో ఇటుకా ఇటుకా పేరుస్తున్నట్లుగా ఇంత చేసుకు వస్తుంటే... ఇప్పుడు నువ్వేమో ఎవరో అనామకుడికి కట్టబెడదామంటున్నావా?" అంటున్నాడు.

"అమ్మాయి ఇష్టం కనుక్కోనా అన్నానంతే గానీ రాజు కిచ్చి చేద్దామని నేనేం అనలేదుగా. అయినా ఇప్పుడు రాజుని... అనామకుడనుకోవటానికి లేదు. ఎంత మంచి పేరు సంపాదించుకున్నాడో...! ఊరి వాళ్ళందర్నీ ఒక్క తాటిపైకి తెచ్చాడనీ...ఊరు కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నాడనీ అందరూ ఒకటే మెచ్చుకుంటున్నారు..." అంది అమ్మ.

"మెచ్చుకోళ్ళ వల్ల ఒళ్ళోకి ఒరిగిపడే లాభమేమీ ఉండదు గానీ..." అని నాన్న ఏదో అంటూండగానే ఎవరో పిలవటం వినిపించి... ఏవో కాగితాల కోసం ఇంటికి వచ్చినట్లున్నాడు. అమ్మని అవి తెచ్చి ఇమ్మని అడగటం...అవి తీసుకుని వెళ్ళిపోవటం జరిగిందని నాకు తెలిసింది. ఇక అలా పడుకుని ఉండలేక అప్పుడే ఇంటికి వచ్చినట్లుగా పని చూసుకుంటున్న అమ్మ దగ్గరకు వెళ్ళాను.

అమ్మ నావేపు పట్టి పట్టి చూస్తున్నట్లుగా ఉండిపోయింది. ఏదో చెప్పాలని అనుకుంటున్నట్లూ...మళ్ళీ చెప్పలేనట్లుగా నిట్టూరుస్తూ అలా అవస్థ పడింది!



నాకు తెలియనట్లుగా ఊరుకోవటమే అప్పటికి మంచిదని నేనూ అనుకున్నాను. ఏదైనా ముందు అత్తమ్మతో చెప్పాలి!

స్వామీజీ మీదున్న నమ్మకంతో, కుటుంబానికి కలిసి వస్తుందని అనుకున్నప్పుడు ఎవరిపేర ఉంటేనేం అనుకుని మామయ్య, శ్రీనిలయాన్ని, ఇంకేవో కొన్ని ఆస్తుల్ని నీ పేర పెట్టి ఉంటాడు. దాని వెనుక నాన్న దురాలోచన, దూరాలోచన ఉన్నాయని ఊహించగలరా అసలు..?!

కొన్ని విషయాలు ఎలాగో తెలుసుకుని చెప్పి... మహిమగా నమ్మించి...ఎంతటి వాళ్ళనైనా వంచించటం ఇంత సులవా..?!

ఎంత చదువుకున్న వాళ్ళయినా, అనుభవజ్ఞులైనా సరే... కొందరు కొన్ని నమ్మకాల వల్ల...కొందరికి ఇలా దాసులై పోతారు కాబోలు! మనసులో మాటి మాటికీ ఇలా ఆశ్చర్యపోతూనే ఉన్నాను!

ఆ మరునాడే నేను హైద్రాబాద్ వచ్చేశాను. అత్తమ్మకి ఆరోగ్యం బాగాలేదు. నీరసంగా కనిపిస్తోంది. ఏవో మందులు వాడుతున్నానంది. ఆ సమయంలో ఈ విషయాలన్నీ అత్తమ్మకు చెప్పటం మంచిది కాదనిపించింది.

ఇలాంటి నిజాల్ని అత్తమ్మ జీర్ణించుకోగలదా..?! నాన్న మొహం చూడటానికి ఇష్టపడుతుందా? నిదానంగా సమయం, సందర్భం చూసి చెబుదామనుకున్నాను.

రాజు విషయం కూడా అంతే... చెబుదామనుకోవటం...అత్తమ్మ ఎలా రియాక్టవుతుందో అనే సందిగ్ధంలో అప్పటికి వెనకడుగేయటం...అలా ఆలశ్యం చేశాను.

ఇంతలో అత్తమ్మ, మామయ్య ఏదో మూలికా వైద్యం కోసం కేరళ ప్రయాణం పెట్టుకున్నారు. ఆరోజు నాన్న కూడా ఊరు నుంచి వచ్చాడు. అత్తమ్మ నాకు జాగ్రత్తలు చెబుతూ తాళాలు నా చేతికిచ్చి అటు వెళ్ళగానే నాన్న ఆ తాళాల వేపు చూస్తూ "ఎవరికో గాని ఇలాంటి మహారాణీ యోగం దొరకదు. కాలదన్నుకోకు..." అన్నాడు నన్ను హెచ్చరిస్తున్నట్లుగా.

నాకు అర్థమైంది. నాన్నతో ఎందుకులే అని నేను మౌనంగా ఉంటే సరిపోయేదేమో! అలా కాకుండా కవ్వించినట్లుగా అదే నా ఖచ్చిత నిర్ణయమన్నట్లుగా "ఇష్టమైన వ్యక్తితో జీవితాన్ని పంచుకోవటమే నాకు మహారాణీ యోగం..." అని సమాధానం చెప్పాను. అప్పుడే నాన్న "నీకెలా బుద్ధి చెబుతానో చూస్తావుగా..." అని మనసులో శపథం చేసుకున్నాడేమో...!

అత్తమ్మా వాళ్ళు వచ్చే ముందురోజు సుందరి దగ్గర్నుండి ఫోను వచ్చింది. తను చెప్పిన వార్త వింటూనే కుప్పకూలిపోయాను. పక్క ఊరిలో..రాజు అక్కడికి ఎందుకెళ్ళాడో తెలియదు...యాక్సిడెంట్ అయిందని ఎవరో చూసిన వాళ్ళు ట్రాక్టర్లో తీసుకొచ్చారు. రాజు మరణానికి ఊరు ఊరంతా ఒక్కటిగా రోదిస్తున్నారని సుందరి చెప్పింది.

పెళ్ళిని వచ్చే జన్మకు వాయిదా వేస్తావా? అని నేను సరదాగా అన్న మాటల్ని రాజు నిజంగానే నిజం చేసి వెళ్ళిపోయాడా...?! ఆ నమ్మలేని నిజాన్ని తట్టుకోలేకపోయాను. గదిలో ఒంటరిగా రోదిస్తూ ఉండిపోయాను.

అత్తమ్మా వాళ్ళు వచ్చేశారు.

*(ఇంకా ఉంది)*



# కలవారి కోడలు

- గోగినేని మణి

నన్ను చూసి దిగులు పెట్టుకున్నావా...ఇలా అయిపోయావేంటి అంటూ అత్తమ్మ డాక్టర్ని పిలిపించి హడావుడి చేసింది. మామూలు నీరసమే తప్ప ఇంకేం లేదని డాక్టర్లు చెప్పే వరకూ స్థిమితపడలేదు. ఇంకెప్పుడూ నన్ను ఇంట్లో ఒదిలి వెళ్లననీ, వెళ్ళాల్సి వస్తే నన్నూ వెంటబెట్టుకుని వెళ్తానంటూ అత్తమ్మ చెబుతోంటే...నేను నిశ్శబ్దంగా లోలోన కుమిలి పోయాను.

తర్వాత సుందరి తమ్ముడు హరి ఫోను చేసి ఇంకో భయంకరమైన నిజం చెప్పాడు.

రాజుది యాక్సిడెంట్ మరణం కాదు..

చం...ప...బ...డ్డా...డు...!!


రాజుని కిరాతకంగా హత్య చేయించిందెవరో కాదు బావా..మా నాన్నే!

**19వ వారం**

ఆరోజు ఊళ్ళో అందరూ నూకాలమ్మ జాతరలో హడావుడిగా ఉన్నారు. గుంపులో ఉన్న రాజుకు ఎవరో వచ్చి ఏదో చెప్పటం...రాజు హడావుడిగా ఎక్కడికో వెళ్ళడం హరి చూశాడుగానీ అప్పుడు దాని గురించి ఆలోచించలేదు. హరికి వాళ్ళమ్మ మామిడాకులు తెమ్మన్న విషయం గుర్తొచ్చి మునసబు గారి తోటకు వెళ్ళాడట. అక్కడ చెట్టెక్కి కూర్చున్న హరి... దూరంగా మరిడమ్మ బావి దగ్గర కనుపించిన దృశ్యాన్ని చూస్తూనే భయంతో బిగుసుకుపోయాడు. ఎవరో పొరుగూరు మనుష్యులు ఆరేడుగురు మూకుమ్మడిగా కర్రలతో దాడిచేసి...ప్రాణాలు తీసి...రాజు నిర్జీవ శరీరాన్ని జీపులో వేసి తీసుకెళ్ళిపోయారట! వణికిపోతూ చెట్టుమీదే చాలా సేపు ఉండిపోయిన హరి ఇంటికెలాగో వచ్చాడు గానీ ఎవరికీ ఆ విషయం చెప్పలేదు.

రాజు యాక్సిడెంట్‌లో మరణించాడని ఊరందరూ రోదిస్తున్న సమయంలోనే నాన్న దగ్గిర నిలబడి రాజును చంపిన వాళ్ళు నాన్నతో మంతనాలు ఆడటం హరి గమనించాడు. వాళ్ళని గుర్తు పట్టాడు . కానీ భయంతో నోరు పెగలక ఎవరికీ...ఆఖరుకు ఇంట్లో వాళ్ళకి కూడా చెప్పలేకపోయాననీ నాతో బెక్కుతూ చెప్పాడు. నాన్న ఎందుకంత దారుణానికి ఒడిగట్టాడో నాకర్థమైంది! రాజు బ్రతికి ఉంటే నేనెప్పటికీ మరొకరితో పెళ్ళికి అంగీకరించననే ఉద్దేశ్యంతోనే అలా చేశాడు.

అత్తమ్మకీ విషయం ఎలా చెప్పాలీ అని నేను సతమతమవుతూండగానే నీ దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. నువ్వు 'సుజన' అనే అమ్మాయిని ఇష్టపడుతున్నాననీ, పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాననీ రాశావు. షాక్ తగిలినట్లుగా అత్తమ్మ తల్లక్రిందులైపోయింది! ఆ సమయంలో రాజు సంగతి, నాన్న విషయాలూ చెప్పలేని అశక్తతతో అత్తమ్మ ఒడిలో తలపెట్టుకుని మనసారా ఏడ్చేశాను. అత్తమ్మ నా దుఃఖాన్ని మరొక విధంగా అర్థం చేసుకుంది. నువ్వు తమాషాగా రాసి ఉంటావని, నన్ను తప్ప వేరొకర్ని కోడలిగా అంగీకరించనని నన్ను ఊరడిస్తుంటే...నా దుఃఖం ఇంకా ఎక్కువైపోయింది.



గదిలోకి వచ్చి....ఒంటరిగా కూర్చుంటే... అద్దంలో ప్రతిబింబం కనుపించగానే రాజు మాటలు గుర్తుకొచ్చాయి.

"అన్నం తినగానే ఆకలీ...నీళ్ళు తాగగానే దాహం తీరతాయి గానీ నా కనుల ఆకలిదప్పులు మాత్రం నిను చూడగానే తీరకుండా ఇంకా ఇంకా పెరుగుతూండటానికి కారణమేమిటబ్బా...." అంటూ నవ్వాడొకసారి.

మామయ్య నాకెప్పుడో తెచ్చిచ్చిన రేడియో కమ్ టేప్‌రికార్డర్‌ని నేనెప్పుడూ ఇంట్లోకూడా నా వెంట తిప్పుకుంటానని ఒకసారి రాజుతో అంటే... ఇక ముందు అదేం కుదరదన్నాడు. అదేమని అడిగితే ఎప్పుడూ నా వెంట తనే ఉండి పాటలు పాడి వినిపిస్తూంటాననే ఉద్దేశ్యంతో "సమీర్‌రాజు అనే రేడియో స్టేషన్ సదా శ్రీమతి శ్రీలక్ష్మి కోరిన పాటల్నీ వినిపిస్తుంది మరి...." సరదాగా అన్నాడు.

"సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం... దేనిలో నువ్వెక్కువ పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నావ్?" అని నేనడిగినప్పుడు "శ్రీలక్ష్మిని ఆరాధించే గొప్ప ప్రేమికుడుగా... ప్రేమ శాస్త్రంలో రీసెర్చి చేసి పేరు తెచ్చుకోవాలనుకుంటున్నాను..." సీరియస్‌గా చెప్పి నన్ను నవ్వించాడు.

ఇలా అనుక్షణం రాజు జ్ఞాపకాలు వెల్లువెత్తుతూంటే... నేను నిలకడగా ఎలా నిలబడగలను బావా...?!

ఊహూ...నా వల్ల కాదు...నిజం! రాజు మరణానికి నేను, నా ప్రేమే కారణమని అపరాధ భారాన్ని మోస్తు ఎలా బ్రతకగలను..? అసలు బ్రతికే హక్కునే పోగొట్టుకున్నాననిపించింది! కారణం... నాన్నే! ముమ్మాటికీ నాన్న మాత్రమే కారణం! మనం ఈ భూమ్మీదకు రావటంలో మన ప్రమేయం ఉండదు. నిష్క్రమించటంలోనూ ఉండకూడదు! ఆత్మహత్య పాపమనే పెద్దల మాటను విశ్వసించే నేను...ఇలాంటి నిర్ణయం నాన్న చేసిన దారుణం వలనే తీసుకోవల్సి వచ్చింది! రాజు యాక్సిడెంటులో చనిపోయినా, సహజ మరణమైనా అయివుంటే...ఆ దుఃఖాన్ని తట్టుకొని రాజు కోరిక తీర్చటం కోసం... 'మలయసమీరం' నిర్మాణానికి నా జీవితాన్ని వెచ్చించేదాన్నేమో! ఉద్యోగం, వ్యాపారం ఏదీ వద్దనుకొని సొంత ఊరి మీద మమకారంతో వచ్చి....నలుగురి కోసం ఏదో చేయాలని... ఊరును ఆదర్శ గ్రామంగా అభివృద్ధి పరచాలనీ కలలు కని... తపించిన రాజును బలి తీసుకొని... నేను నిశ్చింతగా ఎలా...ఎలా జీవించగలను బావా...?!



రాజు యాక్సిడెంట్‌లో చనిపోయాడని ఊరి వాళ్ళందర్నీ నాన్న నమ్మించగలిగి ఉండొచ్చు. చట్టం నుండి శిక్ష పడకుండా మాయోపాయంతో తప్పించుకుని ఉండొచ్చు! భగవంతుడు నాన్నకి ఏ విధంగా ఏ శిక్ష విధిస్తాడో తెలియదు గానీ....నేను మాత్రం నాన్నకి శిక్ష పడాలనే ఈ నిర్ణయం తీసుకున్నాను. అవును బావా...! ఏ కన్న కూతుర్ని మహారాణీగా నిలబెట్టాలని ఆస్తుల్ని కూడబెట్టటానికి వంచనకు పాల్పడ్డాడో... ఆ కూతురు.. ఆస్తులూ నాన్నకి దక్కకూడదు. కన్న కూతుర్ని పోగొట్టుకున్న క్షోభ...నాన్నా అనుభవించాలి! ఇది నా మాటగా నాన్నకి చెప్పు బావా!

ఈ విషయంగా అమ్మ, అత్తమ్మా, మామయ్య, అందరికీ వేదన కలిగిస్తున్నందుకు... నిస్సహాయంగా రోదిస్తూ మన్నించమని వేడుకుంటున్నాను.

ఎవరిని చూసినా...మాట్లాడుతున్నా ఆఖరికి ఇంట్లోని ఏ వస్తువును చూసినా కూడా రేపటి నుండి నాకేం సంబంధం ఉండదనే భావనతో మనసు బరువెక్కుతోంది!

ఇన్నేళ్ళుగా ఆటపాటలతో గడిపిన ఈ ఇంటిని...ఈ అందరితో కలిసి ఎన్నెన్నో ఆనందాల్ని పంచుకున్న జీవితాన్ని వదిలి సెలవు తీసుకోవాలంటే చాలా ది..గు..లు..గా ఉంది బావా! అయినా తప్పదు!

సాయంకాలం నీరజతో కాసేపు బయట కూర్చున్నప్పుడు ఈ మాటే అన్నాను. "రేపు సూర్యోదయం ఉండదు. ప్రపంచం అంతా చీకటై పోతుంది! ఏ అలికిడీ ఉండదు...ఆఖరుకు పక్షి కూతయినా వినబడని నిశ్శబ్దం ఆవరించుకుంటుంది చూడు...!" అని.

"రేపే యుగాంతం వస్తుందని జోస్యం చెబుతున్నావా?" అంటూ నీరజ నవ్వితే "అవును" అంటూ నేను పందెం కట్టి...ఓడిపోతే నా ముత్యాలహారం ఇస్తానని అన్నాను. "ఎప్పుడు వస్తుందో తెలియదు గానీ రేపు మాత్రం ఖచ్చితంగా రాదని పందెం..." అంది. తమాషాకని నీరజ అనుకుంది. కానీ నా విషయంలో నిజమేగా...నా ప్రపంచం ఏ శబ్దమూ వినిపించని చీకటిగా! నీరజ కూడా పందెంలో గెలిచినట్లే! మరి తనకి అంతా యధావిధిగానే ఉంటుంది కదా! ఏ పందెంలోనైనా ఎవరో ఒకరే గెలుస్తారు...కానీ ఇక్కడ మాత్రం ఇద్దరం గెలిచినట్లే!

నీరజకివ్వాలనుకున్న ముత్యాల హారాన్ని ముఖమల్ పర్సులో పెట్టి...నా బుక్ షెల్ఫ్‌లో ఉన్న పేము బుట్టలో పెట్టాను.

నా ప్రయాణానికి ఏర్పాట్లు హడావుడిగా మొదలుపెట్టాను.

నేను లేకపోయినా...అత్తమ్మ, మామయ్యలు నేను పాడే కృష్ణ భజన, శివస్తోత్రం వింటూండాలని రికార్డు చేసి ఆ క్యాసెట్‌నూ ఆ పేము బుట్టలోనే పెట్టాను.

ఈ జీవితం...అపురూప వరం...అని నేను అనుభూతి చెందేలా నన్ను పెంచిన అత్తమ్మా, మామయ్యలకు ఇంతకు మించి నేనేం ఇవ్వగలను..!

బావా...చిన్నప్పటి నుండీ కూడా నువ్వంటే...నాకు ప్రత్యేకమైన ఇష్టం, గౌరవం ఉన్నాయి! నేను రాజుకు ఎలా దగ్గరయ్యానో...ఎందుకు మీ అందరి నుండీ దూరమైపోతున్నానో...నా మనసు విప్పి నీకు చెప్పాలనే వివరంగా ఇంత పెద్ద ఉత్తరం రాస్తున్నాను. అత్తమ్మ, మామయ్యలను ఓదార్చి ధైర్యం చెప్పే బాధ్యత నీదే బావా!

అంతే కాదు...ఇంకొక బాధ్యత కూడా నీకు అప్పగిస్తున్నాను.

నీ మనసులో చోటు సంపాదించుకున్న సుజన అదృష్టవంతురాలు. నేను చూడకపోయినా నువ్వు ఇష్టపడ్డ అమ్మాయి ఎలా ఉంటుందో ఊహించగలను! రాజు కోరిక 'మలయసమీరం' నిర్మాణాన్ని మీరిద్దరే చేపట్టాలి! మొదటి విరాళంగా నా పేరనున్న భూమిలో పది ఎకరాల్ని వినియోగించండి. ఆపైన అత్తమ్మ సలహా సహాయంతో ఎలా పూర్తి చేస్తారో...ఆ బరువు బాధ్యతలు మీవే!

నా పేరనున్న మిగతా భూమితో...మన ఇంట్లో పని చేస్తున్న వాళ్ళందరికీ సరిసమానంగా కానుక ఇవ్వాలి!

ఈ పనుల కోసం అవసరమౌతాయేమోననే ఉద్దేశ్యంతో నేను రెండు తెల్ల కాగితాలపై సంతకాలు చేసి బీరువాలో పెట్టాను. అవసరమైన దాని కోసం ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా నాన్న కూడా సంతకాలు చేయాల్సిందేనని నేను చెప్పిన చివర మాటగా చెప్పు బావా!

కన్న కొడుకును పోగొట్టుకున్న అరుంధతి అత్తయ్య దుఃఖాన్ని ఎవరూ తీర్చలేరు. అయినా నలుగురిలో ఉంటే.. కొంతలో కొంతయినా సాంత్వనగా ఉంటుంది.... మన ఇంటికి తీసుకువచ్చి మీరే జాగ్రత్తగా చూసుకోవాలని కోరుతున్నాను. నా నోట మరణమనే మాట వచ్చినందుకే చలించిపోయి కన్నీళ్ళు పెట్టుకున్న అత్తయ్య...ఇప్పుడు రాజు లేని లోటును ఎలా తట్టుకుంటుంది...?! ఊహించటానికే నాకు భయంగా ఉంది! బహుశా పిచ్చిదైపోతుందేమో...?!

ఆ రోజు నేను పరిహాసంగా అన్నమాటలు ఇలా నిజంగా నిజమవుతాయని అనుకోలేదు!

రాజు సహచర్యంలో స్వరాల సెలయేరులా సాగిపోతుందనుకున్న జీవితం ఇలా అర్ధాంతరంగా ఆగిపోతోంది!

ఈ ఇంట్లో....ఎవరూ నన్ను మర్చిపోరు...నాకు తెలుసు...అందరి మనస్సుల్లోనూ ఉంటాను!

కామాక్షి అత్తయ్య ఉదయం పూజ చేసుకునే సమయంలో...నేనూ రెండు నిముషాలు కళ్ళు మూసుకొని ధ్యానం చూస్తూ నిలబడటం అలవాటు కదా....అత్తయ్య ఆ సమయంలో ప్రతిరోజూ నన్ను గుర్తు చేసుకుంటుంది!

భోజనాల సమయంలో....తనతో సమానంగా అల్లరీ, హడావుడీ చేసే నన్ను కృష్ణ బావ నిశ్శబ్దంగా మనసులో తలుచుకోకుండా ఎలా ఉండగలడు..!

సాయంకాలం పూట ఆరుబయట కూర్చునే నీరజకు...తరలిపోతున్న మబ్బుల్లో నేను తప్పకుండా కనుపిస్తాను..చెట్ల ఆకుల గలగలల్లో నా నవ్వులూ వినిపిస్తాయి!

మన భాష కాదనే సంశయంతో రంగా ఇష్టపడిన కన్నడ అమ్మాయితో పెళ్ళికి అభ్యంతరం చెప్పకుండా ఆనందంగా అంగీకరించమని నా సలహాగా శాంతమ్మకు చెప్పు బావా! ఇష్టపడి పెళ్ళి చేసుకున్న వాళ్ళ ఆనందానికి...భాష, కులం, మతం...ఏవీ ఆటంకాలు



# పార్టీలంటే ప్రాణం...

ఇదో కొత్త డైలాగు. హీరోయిన్లు పార్టీలకు వెళ్ళడం, అక్కడ తోటి హీరోలతో ఎంజాయ్ చేయడం సినిమా రంగంలో మామూలే! ముఖ్యంగా బాలీవుడ్‌లో ఈ సంప్రదాయం ఎక్కువ! సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేని వారు పార్టీలకు వెళ్ళి అక్కడ హీరోలను మెప్పించి అవకాశాలు దక్కించుకుంటారన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే! ఇప్పుడు ఇదంతా ఎందుకంటే....

ఇటీవల జెనీలియా సినిమాల్లో కన్నా పార్టీల్లోనే ఎక్కువగా దర్శనమిస్తోందట! ఎందుకంటే...'తనకి పార్టీలంటే ప్రాణమని, ఎప్పుడూ షూటింగ్‌లతో బిజీగా ఉండే మనస్సు, శరీరం పార్టీలో సేద తీరుతుందని, అందుకే వీలు దొరికినప్పుడల్లా పార్టీలకు వెడతాను' అని అంటోంది. జెనీలియాకు అవకాశం ఇవ్వడానికి ఏ హీరో సాహసించకపోవడంతో పార్టీలను వేదికగా చేసుకుందని కొందరి వాదన! ఏదో ఒక పనితో బిజీగా ఉంది కదా! ఇక రచ్చ ఎందుకు? అని ఆమె సన్నిహితులు విసుక్కుంటున్నారు.

కాలేవు! నిజమేగా బావా..?

ముత్యాలుకు...మామయ్య శ్రీనిలయాన్నే ఇచ్చేసానని చెప్పారు! ఇప్పుడు నేను కూడా 'మలయసమీరం' తనదే అనుకుని కష్టపడి పని చేయమని అడుగుతున్నాను!

అమ్మ...అమాయకురాలు. నాన్న చెప్పింది చేయటమే తప్ప ఏమీ తెలియదు. అవసరమైనప్పుడు అమ్మకి నువ్వే అండగా నిలబడాలి మరి!

బావా అందరి దగ్గరా సెలవు తీసుకుంటుంటే...కన్నీళ్ళు ఆగటం లేదు. ధారలు కట్టేస్తున్నాయ్! మరణమనేది మనకు తెలియకుండానే జరిగిపోవటం వేరు. అలా కాకుండా మనంతట మనమే బంధాల్ని తెంచుకుంటూ...ఆత్మీయుల దగ్గర్నుండి వీ..డ్కో...లు తీసుకోవటం...చాలా కష్టంగా ఉంది బావా! అయినా తప్పదు! ఇలా ఇష్టం లేని ప్రయాణానికి తప్పనిసరిగా నన్నిలా సన్నద్ధురాలిని చేసింది....నాన్న!

తన కూతురిని పై అంతస్థులో కూర్చోబెట్టి...మహారాణిగా చూడాలనే తాపత్రయంతో నాన్న ఇన్ని కుయుక్తులకు పాల్పడ్డాడు! చివరికి హత్య చేయించటానికీ వెనుకాడలేదు! ఇప్పుడు నాన్న తన జీవితాన్ని సంతోషంగా గడప గలుగుతాడా..? అడుగు బావా! కష్టపడి సంపాదించటానికి తన శక్తి సామర్థ్యాలని ఉపయోగిస్తే ఎంత బావుండేది! నాన్నని...ఇదే..అడుగుతున్నాను!

మా ఇంటి ఇనప్పెట్టె తాళాలు పొరపాటున నా హ్యాండ్ బాగ్‌లో వేసుకొని తెచ్చేసానని నిన్ననే చూసుకొన్నాను. వాటిని నా టేబుల్ సొరుగులో పేపరు కింద జాగ్రత్త చేశాను.

ఇరవై ఏళ్ళలోనే...నూరేళ్ళ జీవితానందాన్నీ పొంద గలిగాననిపించేంత అల్లారు ముద్దుగా అపురూపంగా పెంచిన అత్తమ్మ, మామయ్యల ముందు ప్రణమిల్లి... నన్ను మన్నించమని మరోసారి కోరుతున్నాను.

బావా...వెళ్ళిరానా...

రావటమంటూ ఏం ఉంటుందని అనుకుంటున్నావా? మరుజన్మలనేవి ఉండటం నిజమైతే తప్పకుండా నేను మళ్ళీ మీ మధ్యకు వస్తాను!

బావా...ఇక..సె..ల..వ్..!

శ్రీలక్ష్మి.

విష్ణుతో పాటు నా కళ్ళూ చెమ్మగిల్లాయి రెండోసారి చదవటం అయినా!

విష్ణు ఏం మాట్లాడలేనట్లుగా కాసేపు అలాగే ఉండిపోయారు. తర్వాత ఆ ఉత్తరం నాకెలా వచ్చిందని అడిగారు. వివరంగా చెప్పాను!

"శ్రీలక్ష్మి ఆత్మ...స్వామీజీ మాటలు...నాకేం నమ్మకం లేకపోయినా దీని వెనుక కోదండంగారు ఉన్నారా అని అనుమానం వచ్చింది. ఆరోజు అవుట్ హౌస్ వరండాలో కూర్చుని ఆలోచిస్తోంటే...కొన్ని విషయాలు గుర్తుకు వచ్చాయి. నేను శ్రీనిలయానికి వచ్చాక గురుస్వామి ఆ ప్లాటు అమ్మనని చెప్పటం... తర్వాత రజిత గృహ ప్రవేశం చేశాక...మళ్ళీ మనకే ఇస్తానని అనటం....ఇదంతా కోదండంగారే అతనికి అదనంగా డబ్బాశ చూపించి నాటకం ఆడించారని... గురుస్వామి రజితకు చేసిన ఫోన్ కాల్‌ను అనుకోకుండా నేను వినటంతో నాకు తెలిసింది! నాది నష్టజాతకమని నిరూపిస్తే ఆయనకు ఒనగూడే లాభమేమిటో అప్పుడు అర్థం కాలేదు.

ఒకసారి కోదండంగారు రజితను "ఎవర్ని బయటకు పంపిస్తే ప్రయోజనం కలుగుతుందో వాళ్ళను పంపించాలి గానీ...పనిచేసే ముత్యాలునెందుకూ పంపించటం?" అని మందలించటం విన్నాను. స్వామీజీ నాటకం చూశాక...నన్నే బయటకు పంపించాలని అప్పటి మాటలకి అర్థం తెలిసింది.

కానీ..ఎందుకు...దీని వలన ఏం ప్రయోజనం కలుగుతుంది?

నా సందేహాలకి సమాధానంగా అప్పుడు జరిగిన సంఘటన నిజంగా నా పాలిట వరమే అయింది!

నేను కూర్చున్న వసారా చివర కర్రల మధ్య పిచ్చుకలు గూడు పెట్టినట్లున్నాయి...మా అలికిడికి కాబోలు అవి కిచకిచమంటూ శబ్దం చేస్తుంటే...ముత్యాలు వచ్చి చీపురుతో అదిలించి మళ్ళీ గది తుడవటానికి వెళ్ళిపోయింది. చీపురు తగిలో, పిచ్చుకలు కదలటం వలనో తెలియదుగానీ...పెంకు, గడ్డిపరకలతో పాటు ఒక కవరూ కింద పడ్డాయి. బాగా మాసిపోయి ఉన్న కవరును తీసి చూశాను. పోస్టు చేయని ఆ ఉత్తరం మీద మీ పేరే ఉంది. రామబ్రహ్మంగారి ఇంటి అడ్రసుకు శ్రీలక్ష్మి మీకు రాసిన ఉత్తరమని అర్థమైంది.

చదివాక... నా సందేహాలకు సమాధానాలు దొరికాయి.

మామయ్యగారికి కోదండంగారితో వ్యాపార విషయాలన్నీ చర్చించే అలవాటు ఉందిగా...అది ఆయనకు బాగా ఉపయోగపడింది. మామయ్యగారు ఏదైన సమస్య గురించి ఆలోచిస్తున్నప్పుడు స్వామీజీయే అది గ్రహించినట్లుగా రావటం...సలహాలివ్వటం..కోదండంగారి ద్వారానే జరిగేవన్నమాట! స్వామీజీ మహిమగా భ్రమపడి నమ్మకం పెంచుకున్న మామయ్యగారు...ఈ ఇల్లు అవీ...మీ పేర పెట్టారు. అనుకోని విధంగా కృష్ణప్రసాద్ అల్లుడవటంతో...ఈ శ్రీనిలయం కృష్ణప్రసాద్ పేరుకు మార్పించే మార్గం గురించి ఆలోచించి...మనల్ని బయటకు పంపించే పరిస్థితి కల్పించాలనుకున్నారు.

మీరు మన పెళ్ళి ప్రస్తావన చేస్తూ ఉత్తరం రాసినప్పుడే శ్రీలక్ష్మి చనిపోవటం...మామయ్యగారి ఆరోగ్యం పాడవటం...ఈ పరిస్థితులకు జతగా నేను రాగానే ఇంకా నష్టాలు జరిగాయని నమ్మించటం కోసం...గురుస్వామితో నాటకం ఆడించారన్నమాట!

రజిత చాలా సార్లు తనకి అన్యాయం జరిగిందన్నట్లుగా మాట్లాడేది. అందుకేనేమో అప్పుడప్పుడు అసహనంగా ప్రవర్తించేది. పెద్ద కొడుకు మీద అభిమానంతో శ్రీనిలయం మీ పేర పెట్టారని రజితకు కోదండంగారు చెప్పి ఉంటారు. అందుకనే కాబోలు ఒకసారి 'మేనకోడలివి...నీకు అన్యాయం జరిగితే మీ అత్తయ్య ఊరుకోదులే' అని రజితను అనునయించారు!

మనల్ని బయటకు పంపించటానికే మీరు లేని సమయంలో స్వామీజీని రప్పించారు. తను కూడా లేకపోతేనే....తనకేం తెలియనట్లుగాఉంటుందనీ, కృష్ణప్రసాద్‌తో ప్రయాణం పెట్టించి కూడా తనూ వెళ్ళారు.

కోదండంగారు చెప్పిన ఇంట్లో జరిగిన విషయాలేవో స్వామీజీ చెప్పేసరికి అత్తయ్య వాళ్ళంతా ఆయన మహిమగా ఆశ్చర్యపోయి ఉంటారు. స్వామీజీ అటు తిరిగి కూర్చున్నా గానీ, రెండు వైపులా కనిపించేట్లే ఆయనకు విసురుతున్న శిష్యులు కూర్చున్నారు. వాళ్ళే నా రాకను...ముందే అనుకున్న ఏ సంకేతం ద్వారానో తెలియజేస్తే...అదీ స్వామీజీ మహిమగా అందరూ భ్రమపడ్డారు! ఏం ఉందీ...నేను రాగానే విసరటం ఆపేయటమనే గుర్తు పెట్టుకున్నా సరిపోతుందిగా!

స్వామీజీ మహిమల్ని చూసిన ఇంట్లో వాళ్ళకు... ఆత్మ ద్వారా ఆయన చెప్పిన మాటలూ నిజమేనేమోనని భ్రాంతి ఆ సమయంలో కలగటం సహజమే! నేను కూడా అందుకే అందరి ఆందోళనని గమనించి బయటకు వచ్చేశాను. అనుకోకుండా అవుట్ హౌస్‌కి వెళ్ళటం..శ్రీలక్ష్మి ఉత్తరం కనుపించటంతో నిజాలు తెలిసాయి.

ఆ ఉత్తరం అత్తయ్యకు చూపిస్తే సరిపోతుంది. కానీ ఆత్మ అంటూ వంచించిన వాళ్ళని నేనూ ఓ ఆట ఆడించాలనే కోరికతో..స్వార్థంతో ప్రవర్తించిన కోదండంగారికి ఘాటుగా సమాధానం చెప్పాలనే కోపంతో ఆయన ఉపయోగించిన శ్రీలక్ష్మి ఆత్మ అనే ఆయుధాన్నీ నేనూ నా చేతిలోకి తీసుకున్నాను. ఉత్తరంలోని సంగతుల్నే సందర్భానుసారంగా చెబితే...ఇంట్లో వాళ్ళంతా నమ్మేశారు. అందుకే ఆ జగ్గడు కోదండంగారి ద్వారా తెలుసుకున్న విషయాలనవు చెప్పి...మహిమగల స్వామీజీగా పేరు సంపాదించి...మామయ్యగార్నీ, ఊళ్ళోవాళ్ళనీ తేలికగా నమ్మించగలిగాడు.

కృష్ణ ప్రసాద్ తన ఫ్రెండ్‌కి ఆత్మల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉందని నా దగ్గరకు తీసుకు వస్తానంటే... అప్పుడు అసలు విషయం చెప్పేద్దామా అనుకునీ మళ్ళీ ఆ ఆలోచన విరమించుకున్నాను. శ్రీలక్ష్మి ఆశయం నెరవేరాలంటే...కోదండంగారి అనుమతి అవసరం అవుతుందనిపించి...ఆయన సంతకాలు తీసు

కునే వరకూ ఎవరికీ ఈ సంగతి తెలియ పరచక పోవటమే మంచిదనిపించింది. నయానమాట వినని వాళ్ళని భయపెట్టటమే మార్గం అనుకున్నాను.

ఇంట్లో విషయాలు అందరికీ తెలియటం ఇష్టం లేదంటూ...కృష్ణప్రసాద్ ఫ్రెండ్‌కి ఈ ఆత్మ వ్యవహారం నిజం కాదని నేను చెప్పమనటం రజిత విని నా మీదకు ఎదురుదాడి చేయాలనే ఉద్దేశంతో....శ్రీలక్ష్మి ఆత్మ తనకీ కనిపించిందంటూ మొదలు పెట్టింది. ఆ మాటలకు రుజువుగా ముత్యాలును నమ్మించటానికి ప్రయత్నం చేసింది! పాపం తనకేం తెలుసూ, నేనిలాంటి తిరుగులేని ఆయుధాన్ని నా దగ్గరుంచుకున్నానని!

కాగితాల మీద సంతకం చేయటానికి కోదండం గారు ఒప్పుకోకపోతే... నేను ఆయనకీ వినిపించేట్లుగా...శ్రీలక్ష్మి ఆత్మ చెప్పమంటోందంటూ..గురుస్వామికి అదనంగా డబ్బు ఆశ చూపి స్థలం విషయంలో అబద్ధం చెప్పించటం..రాజుది యాక్సిడెంట్ కాదని, తన మనుష్యులతో మరిడమ్మ బావి దగ్గర హత్య చేయించని విషయం....జగ్గడిని జోగీంద్ర స్వామిగా మభ్యపెట్టిన వైనం...అన్నీ తెలుసునని అనటంతో ఇక లాభం లేదనుకుని సంతకాలు చేసేశారు!

కొందరికి కొన్ని అతీత శక్తులుండడం నిజమే కావచ్చునేమో! కాని చాలా మంది మాత్రం మహిమల పేరుతో ప్రజల్ని మభ్యపెట్టే వాళ్ళే! ఏ పుట్టలో ఏ పాముందో అనే నమ్మకంతో జనం ఎక్కడ ఏ విడ్డూరం కనిపించినా, ఆధ్యాత్మికత పేరుతో జాతకాలు చెబుతామన్నా దాసోహం అయిపోతారు! ఈ నమ్మకాల్ని ఆధారం చేసుకుని డబ్బు సంపాదించే వాళ్ళు అందుకే పెరిగిపోతున్నారు!

ఏదైనా ప్రయోజనకరమైన వ్యాపకం ఉండాలని కోరుకుంటున్న నాకు...శ్రీలక్ష్మి ఒక మంచి మార్గాన్ని చూపించింది. తన ఉత్తరం చదువుతోంటే...కొన్ని చోట్ల నా మనసులోని మాటల్నే శ్రీలక్ష్మి చెబుతున్నట్లుగా అనిపించింది! నేనెప్పుడూ చూడకపోయినా, పరిచయం లేకపోయినా...శ్రీలక్ష్మి నాకు ఆప్తురాలైనట్లుగా ఆత్మీయ భావన కలిగింది! ఎంత కష్టమైనా సరే...ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎదుర్కొని 'మలయ సమీరం' నిర్మించాలని గట్టిగా అనుకున్నాను. అత్తయ్యా, మీరు అభ్యంతరం చెప్పకుండా సహకరిస్తారని నాకు తెలుసు. అందుకే నేను అనుకుంటున్న ఒక ప్రాజెక్టుకు ఒకరు పదెకరాలు వాగ్దానం చేసారని...శ్రీలక్ష్మి పొలాన్ని దృష్టిలోపెట్టుకునే మీతో అలా చెప్పాను. మిమ్మల్ని, నాన్నగార్ని సంప్రదించి అమ్మ ద్వారా వచ్చిన ఆస్తి, నగల్ని కూడా దీనికోసమే ఖర్చు పెట్టాలని నా ఉద్దేశం. 'మలయ సమీరం' వృద్ధాశ్రమంలో కేవలం పెద్ద వాళ్ళనే కాకుండా, ఎవరూ లేని అనాథ పిల్లల్ని కూడా చేర్చుకుంటే బావుంటుంది! ఆశ్రమానికి అనుబంధంగా ఒక స్కూలు, హాస్పిటల్ కూడా ఉండాలి! నా ఆలోచన ఎలా ఉంది..?''

విష్ణు ప్రశంసగా చూసి ఆలోచిద్దాం అన్నట్లుగా తల ఊపారు.

విష్ణు మాత్రమే కాదు..అత్తయ్య అందరూ కూడా ఆనందంగా అంగీకరిస్తారు..శ్రీలక్ష్మి ఆఖరి కోరిక కదా!

''శ్రీలక్ష్మి ఈ ఉత్తరాన్ని ఎందుకు పోస్టు చేయలేదు..? అవుట్ హౌస్ చూరులోకి ఎలా వెళ్ళింది..?'' సాలోచనగా అన్నారు.

''ఉత్తరం ముందు ఆతృతగా చదివేశాక..నాకూ ఈ సందేహం వచ్చింది. ముత్యాలును శ్రీలక్ష్మి గురించి అడుగుతూ...చనిపోయిన ముందు రోజు ఎలా ఉందీ ఆ...ఏం చేసిందీ అని వివరాలు ఆరాగా అడిగినప్పుడు తను చెప్పిన మాటల్లోనే నాకు ఆధారం దొరికింది! ఆరోజు తొందరగా భోజనం చేసేసి తన గదిలోకి వెళ్ళిపోయిన శ్రీలక్ష్మి రాత్రి తొమ్మిదింటికి ముత్యాలకు కవరు ఇచ్చి పోస్టు బాక్సులో వేయమని చెప్పింది. అవుట్ హౌస్ పక్కనున్న గుమ్మం నుండి వెళ్తే అక్కడే డబ్బా ఉంటుంది గదాని ఇటు వస్తున్న ముత్యాలను రుక్మిణమ్మగారు నవారు మంచం బిగించటానికి సాయం రమ్మని పిలిచారు. ఆవిడ లోపలకి వెళ్ళి మంచం తెచ్చే లోపున ఈ ఉత్తారాన్ని తర్వాత పోస్టు బాక్సులో వేద్దామని ముత్యాలు అక్కడ చూరులో పెట్టి...ఆ తర్వాత మర్చిపోయి పడుకోవటానికి వెళ్ళిపోయి ఉంటుంది. ముత్యాలు ఒక్కోసారి ఎప్పటివో సంగతలు చెబుతూ ఉంటుంది గానీ ఒక్కోసారి అప్పుడు చెప్పిన పనినే మరిచిపోతూ ఉంటుందని తెలుసుకదా! రుక్మిణమ్మగారు కూడా ముత్యాలు చేతిలో కవరు చూసి ఉండరు. నేను రెండు మూడు సార్లు 'శ్రీలక్ష్మి ఇచ్చిన కవరును డబ్బాలో వేశావా?' అని తరిచి అడిగినా తనకి జ్ఞాపకం రాలేదు. 'వేయకుండా ఎందుకుంటానూ' అంది. ముత్యాలు మాటల్ని బట్టీ ఇది జరిగిన సంగతని నాకు అర్థమైంది!'' అన్నాను.

''అవును..అలాగే జరిగి ఉంటుంది...'' విష్ణు అంగీకరించారు.

''సరిగ్గా ఆ సమయంలో...దేముడు అనుగ్రహించినట్లుగా శ్రీలక్ష్మి ఉత్తరం నా చేతిలో పడటం వలన కోదండం గారికి తగినట్లుగా సమాధానం చెప్పగలిగాను!'' నిట్టూరుస్తూ అన్నాను.

విష్ణు చిరునవ్వు నవ్వారు. ''నువ్వు పైకి కనిపించేటంత మెత్తన కాదు! నీలో ఛమక్ చాలా ఉంది! ఒకటికి రెండింతలు బదులు తీర్చుకున్నావు!''

''నిష్కారణమైన నిందారోపణల్ని భరించాల్సిరావటం...ఎంత ఆవేదననీ, అవమానాన్నీ కలిగిస్తుందో నాకు తెలిసింది. ఆ అవమానాన్నీ, బాధను అనుభవించాను కాబట్టి నాకు లభించిన అవకాశాన్ని వదిలిపెట్టబుద్ధి కాక...కోదండంగారు నా మీదకు విసిరిన ఆయుధాన్ని అందుకుని తిరిగి ఆయన మీదకే ప్రయోగించాను! అత్తయ్యను...అందర్నీ కూడా మభ్యపెట్టినందుకు...అపార్థం చేసుకోవద్దని మీరే నచ్చజెప్పాలి. ఆ బాధ్యత మీదే...!'' అన్నాను.

శ్రీలక్ష్మి తన ప్రేమ గురించి చెప్పిన తర్వాత....రాజు మాటలు గుర్తుకొచ్చి నవ్విందే తప్ప తమాషా చేయటం కాదని విష్ణుకూ తెలిసి మనసు తేలికపడినట్లయింది!

***

ఉత్తరం చదివాక అసలు నిజాలు అందిరకీ తెలిసాయి.

శ్రీలక్ష్మి కోరిక 'మలయ సమీరం' నిర్మాణానికి అందరూ ఉత్సాహం చూపించారు. నా అభిప్రాయాల్నీ ఆనందంగా అంగీకరించారు. ఊరికి కొంచెం దూరంగా తన పేరనున్న ఆరు ఎకరాలు భూమినీ అత్తయ్య ఇస్తానని అనటంతో 'ఎక్కడ' అనే ప్రశ్న తీరిపోయింది.

శ్రీలక్ష్మి సిబ్బంది అందరికీ కానుకగా ఇచ్చిన...తమ వాటాని శాంతమ్మ, ముత్యాలు కూడా విరాళంగా ఇచ్చేస్తానని అనడం నిజంగా గొప్ప విషయం! అందరం ఉన్న దానిలో నుండి కొంత మాత్రమే ఇచ్చాం గానీ వాళ్ళిద్దరూ తమకున్నదంతా ఇచ్చేసినట్లే. కొద్ది మొత్తమైనా వాళ్ళ విరాళాలే ఘనం!

స్కూలు స్థాపన గురించి చెప్పినప్పుడు ఆ బాధ్యత తను స్వీకరించడానికి నాన్నగారూ, నారాయణరావు గారూ అంగీకరించటం శుభ పరిణామం అనిపించింది. నాన్నగారి పర్యవేక్షణ, నారాయణరావుగారి తోడ్పాటు ఉంటే ఇంకేం ఆలోచించనక్కర్లేదు...నిశ్చింతే!

గురుస్వామి దగ్గర్నుండి కొన్న ప్లాటులో కృష్ణప్రసాద్ కట్టాలనుకుంటున్న హాస్పిటల్‌తో పాటు 'మలయ సమీరం' లోని హాస్పిటల్ నిర్వహణా చూస్తానని అన్నాడు. హాస్పిటల్ నిర్మాణం, నిర్వహణ పూర్తిగా రంగా, కృష్ణప్రసాద్‌లదే అని నిర్ణయించాం. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగం గురించి వెతుక్కోవలసిన అవసరం లేకుండా...ఒక యజ్ఞం లాంటి మంచి పనిలో పాలు పంచుకునే అవకాశం లభించటం నిజంగా తన అదృష్టమని రంగా అన్నాడు.

కృష్ణప్రసాద్ హాస్పిటల్ శ్రీనిలయానికి దగ్గర కాబట్టి శ్రీనిలయం అతనికే చెందేటట్లుగా, మేం 'మలయ సమీరం'కి దగ్గరగా ఇల్లు కట్టించుకోవటానికి నిర్ణయించుకున్నాం. అత్తయ్య అంగీకరించి మాతో పాటు తామూ వస్తామని అన్నారు. అంతకన్నా ఆనందం ఇంకేముంటుందీ అనిపించింది!

మామయ్యగారి ఆరోగ్యం క్రమేపీ మెరుగుపడుతోంది. తొందరలోనే పూర్తిగా ఆరోగ్యం చేకూరుతుందని డాక్టర్లు అన్నారు. మామయ్యగారికి ప్రతీరోజూ


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్ : 040 - 23747777, 9391999999

FREE online Registration &
Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

అమీర్‌పేట — నెల్లూరు
కూకట్‌పల్లి — తిరుపతి
దిల్‌షుఖ్‌నగర్ — కర్నూలు
విజయవాడ — (చెన్నయ్) టి.నగర్
గుంటూరు — బెంగుళూర్
తెనాలి — సేలం
విశాఖపట్నం — మధురై
రాజమండ్రి — వెల్లూరు
కాకినాడ — తిరుచి
ఖమ్మం — పాండిచ్చేరి
ఒంగోలు — ఈరోడ్
ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

శ్రీలక్ష్మి పాటల్ని వినిపిస్తున్నారు. మామయ్యగారి ఆరో గ్యానికి ఆ పాటల ప్రభావమే ఎక్కువ అనుకుంటాను!

అరుంధతమ్మ గారిలోనూ ఆశ్చర్యంగా మంచి మార్పే వచ్చింది. విషయాలన్నీ ఆమెకూ అవగత మయ్యాయి. మందుల వాడకంతో పాటు ఇంట్లో వాళ్ళంతా అభిమానంగా, జాగ్రత్తగా చూసుకోవటం కూడా ఆమె ఆరోగ్యం బాగుపడటానికి దోహద పడింది. తన కొడుకు జ్ఞాపకార్థంగా వెలిసే 'మలయ సమీరం'లోనే తన నివాసమూ అని చెప్పారు.

ఇక కోదండంగారి సంగతి. హాస్పిటల్ నుండి డిస్చార్జి అవటానికి ముందు రోజే ఎవరికీ తెలియ కుండా, చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయారు. ఆ తర వాత ఎక్కడి నుండో ఫోను చేశారు....తన శేష జీవి తాన్ని ఏదో ఆశ్రమంలో గడపదలుచుకున్నాని, అడ్రసూ, వివరాలు మాత్రం చెప్పలేదు.

నేను, విష్ణు చెన్నూరు వెళ్ళి విష్ణు అత్తయ్యకు ధైర్యం చెప్పాం. వినుత పెళ్ళి బాధ్యత తనదేనని విష్ణు అన్నారు. వినుత పెళ్ళి అయ్యాక తను కూడా 'మలయ సమీరం'కు వచ్చేసి నిర్వహణా బాధ్యతల్లో పాలు పంచుకుంటానని విష్ణు అత్తయ్య చెప్పటం... ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ కలిగించింది!

ముత్యాలు హుషారు చెప్పనే అక్కర్లేదు! శ్రీనిల యంలాగే మలయ సమీరం కూడా తనదేనని సర దాగా చెప్పుకోవటమే కాదు, నిర్మాణం మొదలుపెట్ట గానే తన మకాం అక్కడేనని హడావుడి చేస్తోంది.

శ్రీలక్ష్మి తల పెట్టిన మంచి పనికి ఇలా ఎంత మందో స్వచ్ఛందంగా తమ సహాయ సహకారాల్ని అందిస్తున్నారు!

***

విష్ణు శ్రమకు ఫలితం కనిపించింది. బిజినెస్ వ్యవ హారాలన్నీ ఒక గాడిలో పడ్డాయి. కొంచెం తీరుబడి దొరకటంతో అనుకున్నట్లుగా ఇద్దరం నాన్నగారి దగ్గ రకు వెళ్ళాం. చాలానాళ్ళకు ఇద్దరం కలిసి ప్రయాణం చేయటం...అదీ నాన్నగారి దగ్గరకే అవటం...నాలో ఉత్సాహం ఉరకలు వేసింది! పెళ్ళయిన తర్వాత మొద టిసారి పుట్టింటికి వెళ్తున్నప్పుడు ఆడపిల్లకు కలిగే అపు రూపమైన ఆనందం...నాకూ అనుభవమైంది!

నాన్నగారు, నాన్నమ్మ, నేను, విష్ణు...అందరం కూర్చుని కబుర్లు చెప్పుకోవటం...కలిసే భోజనాలు చేయటం...ఎంత ఆనందమో!

మేం ఇద్దరం ఆ చుట్టు పక్కల ప్రదేశాలన్నీ కూడా చూసి తిరుగు ప్రయాణమయ్యాం. వారం రోజులూ క్షణాల్లా గడిచిపోయాయి.

ఇంటికి తిరిగి వచ్చిన రోజు అత్తయ్య గుమ్మం దగ్గరే ఎదురయ్యారు.

నాకు అప్రయత్నంగా...మేమిద్దరం నూత వధూ వరులుగా శ్రీనిలయానికి వచ్చిన రోజు గుర్తుకు వచ్చింది.

అప్పుడు అత్తయ్య చూపుల్లో ఏదో నిర్వేదం...నిర్లిప్తత...!

ఇప్పుడు అత్తయ్య..అహా...కాదు...అత్తమ్మ చూపు ల్లో...అభిమానం...ఆప్యాయత, ఆహ్వానం కనిపిస్తున్నాయి.

నాకు చాలా సంతృప్తిగా, ఆనందంగా మనసు నిండిన అనుభూతి కలిగింది!

***

నాకు ఆరో నెల వచ్చింది. స్కానింగ్‌లో అమ్మా యని తెలిసి...అత్తమ్మ సంబరం అంతా ఇంతా కాదు! "మా శ్రీలు మళ్ళీ మా మధ్యకే వచ్చేస్తోంది..."అని ఉప్పొంగిపోతున్నారు! మరణించిన ఆత్మీయులు మళ్ళీ తమ మధ్యకి పిల్లలుగా వస్తారని అనుకోవటం...ఆనం దకరమే! ఎవర్నీ నొప్పించని నమ్మకాల పట్ల అభ్యంతర మేమీ ఉండదు. నష్టజాతకం, కోడలొచ్చిన వేళ...మన సుల్ని గాయపరిచే ఇలాంటి మాటలకు నమ్మకాలకు స్వస్తి చెప్పాల్సిందే! 'వెధవముండ' అనే మాట ఎంత అవమానకరం! భర్తను పోగొట్టుకున్న స్త్రీ దురదృష్టవం తురాలే గానీ హత్య చేసిన హంతకురాలు కాదుగా... ఎదురొస్తే చెడు జరుగుతుందని అనుకోవటానికి! పరి స్థితులు, అవసరాల్ని బట్టి కట్టు,బొట్టు, అలవాట్లు... అన్నీ మార్చుకుంటున్నాం. అయినా ఇంకా కొంతమం ది..ఎంతో ఆధునికమైన వేషభాషలతో కనుపించే వాళ్ళే 'వెధవముండ శకునం' అనటం విని నిర్ఘాంత పోయాను! ఆ మాటనూ పూర్తిగా తొలగించాలి!

ఏ మనిషి శకునమైనా అశుభమని నిర్ణయించే హక్కు ఎవరికీ లేదు!

ఇంకో ఆనందకరమైన సంగతి ఏమిటంటే...నీర జకు పెళ్ళి నిశ్చయమైంది. హాస్పిటల్ స్టాఫ్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నప్పుడు జయశంకర్ అనే డాక్టరు అందరికీ నచ్చాడు. అన్ని విషయాలూ కూడా కలవటంతో పెళ్ళి నిశ్చయమైంది. ఈ పనుల హడా వుడి కొంత తగ్గాకనే పెళ్ళి ముహూర్తం నిశ్చయించాలని అనుకున్నారు.

'మలయ సమీరం' దగ్గరగానే డాక్టర్లు, ఇతర సిబ్బందికీ, టీచర్లకు క్వార్టర్సు కట్టించాలని అను కున్నాం. పెళ్ళయ్యాక ఎక్కడికో దూరం వెళ్ళకుండా మా అందరికీ దగ్గరగానే ఉంటుంది కాబట్టి నీరజకూ సంతోషంగా ఉంది.

అత్తయ్య నాకు ఇచ్చిన శ్రీలక్ష్మి నగలు విష్ణు తీసుకు వచ్చారు. ఈసారి అత్తయ్య తనే స్వయంగా నాకు ఇచ్చారు. ఆ నగల వెనక అత్తయ్య అభిరుచి, శ్రద్ధ ఉన్నాయి. నగల పట్ల నాకు ఆసక్తి లేకపోయినా అత్తయ్య మనవరాలికి అందించాల్సిన బాధ్యత ఉందని అనటంతో అత్తయ్య మాట ప్రకారం తీసుకున్నాను.

***

సూర్యాస్తమయ శోభని చూస్తూ వెనుక బాల్కనీలో మెల్లగా పచార్లు చేస్తున్నాను.

"సుజీ..." విష్ణు పిలుపుకు తిరిగి చూశాను. ఎందు కనో ఆరోజు తొందరగా వచ్చేశాను.

"క్యా...జీ.." సరదాగా అంటూ దగ్గరకు వెళ్ళి "రవి గారు ఇంటికి చేరుకుంటున్న సమయానికే సరిగ్గా మీరూ వచ్చేశారే...ఏమిటి విశేషం?" అడిగాను.

"ఏం చేయనూ...సుజన...సుజన...అని మనసు చేసే భజన మితిమీరి పోతోంటే...వచ్చేశాను..." అంటూ భుజాలెగురేశారు." ఇంటికి తొందరగా వచ్చే స్తూ...నిన్ను జాగ్రత్తగా చూసుకోవాలని అమ్మ ఆర్డరు కూడా వేసిందిలే...!"

"అవును...అత్తమ్మ చాలా గారాబం చేసేస్తున్నారు. నన్ను క్రిందికి దిగి రావద్దంటూ అన్నీ పైకే పంపించేస్తు న్నారు! డాక్టర్లేమో నడకే మంచిదంటారుగా...అం దుకే ఇక్కడే ఇలా తిరుగుతున్నాను.

ఇద్దరం గదిలోకి వచ్చాక...బెడ్ మీద వెనక్కి ఆను కుని స్థిమితంగా కూర్చుని విష్ణు నాతో "మీ నాన్నమ్మ గారినీ, నాన్నగారినీ ఇక్కడకోసారి రమ్మనమని అమ్మ పిలవమంటోంది" అన్నారు.

"డెలివరీ టైముకి వస్తామని అన్నారు" అన్నాను. అంతలోనే నాకో ఆలోచన వచ్చింది.

"పుట్టబోయే పాపకి శ్రీలక్ష్మిలోని మొదటి అక్ష రాన్నీ, మా అమ్మపేరులోని చివరి అక్షరాన్ని కలిపి 'శ్రీజ'గా పేరు పెడితే ఎలా ఉంటుందీ..బావుంటుంది కదూ!"

విష్ణు కోపాన్ని అభినయిస్తూ వేళాకోళంగా "అంతా నీ ఇష్టమేనా...? పెద్దవాళ్ళున్నారుగా అత్తగారంటే... నీకు బొత్తిగా భయం భక్తి లేకుండా పోయింది!" అన్నారు.

"నిజమే...అత్తగారంటే...భయం రవ్వంతే, అభి మానం, గౌరవమే మరింత!" అన్నాను చిరునవ్వుతో.

"మరి నేనంటే...?" ప్రశ్నార్థకంగా చూశారు.

విష్ణుని అనుకరిస్తూ చూపుడు వేలితో గాలిలో రాశాను.

"ప్చ్...." అన్నారు అర్థం కాలేదన్నట్లుగా.

విష్ణు భుజాలపై చేతులు వేసి "మీరంటే రవ్వంత భయం కూడా లేదు! అంతా...మనసంతా అనురాగ మే...హద్దుల్లేని ముద్దు మురిపమే!" అంటూ నవ్వేశాను.

విష్ణు నావేపు ఇష్టంగా చూసి నా చెంపలపై చేతులు వేసి దగ్గరకు తీసుకొని నా నుదురు మీద తన పెదవులు ఆనించారు.

నా మాటల భావాన్నే విష్ణు కూడా చెప్పకనే చెప్పి నట్లయింది!

ఆ క్షణాలలో...ఒక మృదు మధుర భావన మలయ సమీరంలా మనసు అలరించింది!

**(అయిపోయింది)**




టాల్‌స్టాయ్

# మరణోపనిషత్

వచ్చే వారమే ప్రారంభం

స్వేచ్ఛానువాదం : ముక్తవరం పార్థసారథి